Cat-228

# అంబేడ్కర్ తత్వశాస్త్రం

(అంబేడ్కర్, సోక్రటీస్, ప్లేటో, బుద్ధుడు-తులనాత్మక పరిశీలన)




కత్తి పద్మారావు

లోకాయత ప్రచురణలు

# అంబేడ్కర్ తత్వశాస్త్రం

(సోక్రటీస్, బుద్ధుడు, ప్లేటో, అంబేడ్కర్
తులనాత్మక అధ్యయనం)

కత్తి పద్మారావు

లోకాయత ప్రచురణలు
2006

**అంబేడ్కర్ తత్వశాస్త్రం**

లోకాయత ప్రచురణలు నెం. 77

ప్రథమ ముద్రణ: 2006 జనవరి

ప్రతులు: 2,000

హక్కులు రచయితవి ©

రచయిత: కత్తి పద్మారావు

ముఖచిత్రం: అక్బర్

వెల - 100 రూపాయలు

మేలు ప్రతి - 200 రూపాయలు

కాపీలకు -

**కత్తి స్వర్ణకుమారి**
లోకాయత ప్రచురణలు
లుంబినీవనం, అంబేడ్కర్ కాలని
పొన్నూరు - 522 124,
గుంటూరు జిల్లా
సెల్: 9849741695

ఈ క్రింది వారి వద్ద కూడా కాపీలు లభిస్తాయి

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
4-1-435, బ్యాంక్ వీధి,
విజ్ఞాన్ భవన్, హైదరాబాద్ మరియు
అన్ని బ్రాంచీలు

**నవోదయ బుక్ హౌస్**
3-3-865, ఆర్య సమాజ్ ఎదుటి వీధి
కాచిగూడ క్రాస్ రోడ్స్, హైదరాబాద్ - 27,


**దిశ పుస్తక కేంద్రం**
చిక్కడపల్లి, హైదరాబాద్ - 500 020

**సమాంతర దళిత బుక్ సెంటర్**
లుంబిని గ్రాఫిక్స్, 11-6-868/10, ఫస్ట్ ఫ్లోర్,
లకిడీకపూల్, రెడ్‌హిల్స్ రోడ్, హైదరాబాద్

---

ముద్రణ: సృజన ఆఫ్‌సెట్ ప్రింటర్స్ - పొన్నూరు
పిన్: 522 124, సెల్ : 9346910080

75,521
C-5787



ఆత్మీయమైన తమ్ముళ్ళు

దళిత ఉద్యమ స్ఫూర్తి ప్రదాతలు

చైతన్య పూరిత వ్యక్తిత్వ శిల్పాలు

అకాలంగా మరణించిన అన్నదమ్ములు

**శ్రీ కొట్టే ప్రసాద్, కొట్టే ప్రభుదాసు** లకు

ప్రేమ పూర్వకంగా

శాశ్వత చిరునామా కోసం...

అంకితం

# కృతజ్ఞతలు

ఈ గ్రంథ రచనకు సంబంధించి మొదట కృతజ్ఞత చెప్పవలసింది ప్రపంచ మేధావి విల్‌డురంట్‌కి. నేను మా పెద్దోడు చేతన్ హైదరాబాద్ అబిడ్స్ పాత పుస్తకాల షాపుల్లో తిరుగుతుంటే 'ది లైఫ్ ఆఫ్ గ్రీస్' పుస్తకం కంటబడింది. ఫుల్‌స్కేప్‌లో 800 పేజీల పుస్తకం అది. అది చదివాక విల్‌డురంట్ గ్రీకు చరిత్రపై సమగ్రమైన కృషి చేశారనిపించింది. రాబర్ట్ బ్రిఫాల్ట్స్ 'ది మదర్స్' ప్రభావంతోనే 'పితృస్వామ్య వ్యవస్థలో స్త్రీ' పరిశోధిత గ్రంథం వ్రాయగలిగాను. విల్‌డురంట్ పుస్తకం చదివాక గ్రీకు తాత్వికులకు, బుద్ధునికి, అంబేద్కర్‌కు చాలా సామ్యం వుందనిపించింది. ఈ తాత్వికులను సమన్వయం చేద్దామనే వుద్దేశ్యంతో యీ రచన ప్రారంభించాను. అంబేద్కర్ మీద కృషి చేసిన వారిలో ధనంజయ్ కీర్‌కి, కుబేర్, లోఖాండే, డా॥డి.ఆర్. జాతవలకు కూడా కృతజ్ఞతలు చెప్పుకోవాల్సి వుంది.

ఈ పుస్తకానికి వ్రాతప్రతి లేదు. నేను చెప్తుండగా ఉమ కంపోజ్ చేసింది. రోజూ ఉదయం 10 గంటలకు డిక్టేషన్ ప్రారంభిస్తే మధ్యాహ్నం ఒకటిన్నరకు ఆపేవాణ్ని. మధ్యలో 11 గంటలకు ఒకసారి స్వర్ణకుమారి మా ఇద్దరికి టీ ఇచ్చేది. మధ్యాహ్నం రెండుగంటల రెస్టు. తరువాత రాత్రి 11.30 వరకు మరుసటి రోజు డిక్టేషన్‌కు ప్రిపేర్ అవ్వడం. ఇదీ పని, ఇలా సంవత్సరం ఆరు నెలలు జరిగింది. డిక్టేషన్ పూర్తైన తరువాత పెద్దగా చదివి, సబ్‌హెడ్డింగ్స్ పెట్టి, మరోసారి కంప్యూటర్ స్క్రీన్‌పైనే రచనను పెద్దగా చదివాను. డి.టి.పి వర్కు చేసిన ఉమకు కృతజ్ఞతలు. అప్పుడు పుస్తకాన్ని చంద్రశేఖర్ గారి చేతుల్లో పెట్టాను. రెండు, మూడు సార్లు చదివి ఫైనల్ కాపీ తయారు చేశారు. దుర్గం సుబ్బారావు రెండు రోజులు వుండి మొత్తం ఒకసారి చూశారు. వారిద్దరికి కృతజ్ఞతలు.

ఇక ఆర్థిక సహకారం అందించిన కె. విజయలక్ష్మి, ఎన్.గంగాధర్, డా॥ వరికూటి అమృతపాణి, లయన్ హాజి షేక్‌బాబుసాహెబ్ గార్లకు కృతజ్ఞతలు. వీరందరి సహాయ సహకారాలపై పుస్తకం చివరలో వివరణాత్మక విశ్లేషణలను ఇచ్చాను. ఇది చరిత్రకు ఉపకరిస్తుంది. పుస్తకంతోపాటు దీన్ని వెలువరించిన వీరు చరిత్రలో వుంటారు. ఇక ఆత్మీయులు కట్టా వినయ్‌కుమార్ గారు, నాగేశ్వరి గారి సహకారం మరువలేనిది.

వారు వెన్నుదన్నుగా వుండి నన్ను నడిపిస్తున్నారు. 25 సంవత్సరాలుగా స్నేహం, ఆత్మీయత, మార్గదర్శకత్వాలను అందిస్తున్న మాన్యులు శ్రీ దేవరపల్లి మస్తాన్‌రావు గారికి కృతజ్ఞతలు. ఉఇక ఫోన్‌లో బి.ఎస్.రాములు గారు ఇచ్చే స్ఫూర్తి మరువరానిది. ఏ పత్రికలో వ్యాసం, కవిత కన్పించినా ఆయన వెంటనే ఫోన్‌చేసి అభినందన చెబుతారు. మిత్రులు వేమూరి సాయిగారు యీ కృషిని ప్రోత్సహిస్తూ వచ్చారు. లుంబినీవనానికి అండగా నిలబడే సోదరుల్లో సామాజిక చరిత్రకారుడు బొనిగల రామారావు ముఖ్యుడు. డబ్బులు పంపగానే ఆయన స్వయంగా రాజమండ్రి వెళ్ళి సూపర్‌ఫైన్ క్వాలిటీ మ్యాప్‌లితో పేపర్ బుక్ చేశాడు. పొన్నూరులో అండగా నిలుస్తున్న ఆత్మీయులు లయన్ మిరియాల బసవ కోటేశ్వరరావు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. తమ్ముళ్లు వేము మాధవ్, పి. సుధాకర్, అక్కిదాసు జాషువాలకు కృతజ్ఞతలు. ప్రముఖ చిత్రకారుడు అక్బర్ బొమ్మగీసి ఇచ్చారు. ముద్రణా బాధ్యతను సృజనా ప్రింటర్స్ కె.చార్వాకుడు, అన్నవరపు రాజు, అందె రవి, అయ్యప్ప నిర్వహించారు. వీరందరికి కృతజ్ఞతలు. ముఖ్యమైన రిఫరెన్స్ పుస్తకాలు అందించిన సెంట్రల్ యూనివర్సిటి పొలిటికల్ సైన్స్ లెక్చరర్ ఎ.యం.రత్నం గారికి కృతజ్ఞతలు. ఈ రిసెర్చివర్కులో స్వర్ణకుమారి పాత్ర అద్వితీయమైంది. నిజంగా ఆమె కోపరేషన్ లేనిదే ఒక అడుగు ముందుకు వేయగలిగేవాణ్ణి కాదు. ఎందుకంటే ఈ రెండు సంవత్సరాలు నేను పెద్దగా బయటకు వెళ్ళలేదు. ఇంట్లో నిద్రపోయే టైమ్ తప్ప, కొన్ని పత్రికలకు వ్యాసాలు, కవితలు రాసినప్పుడు తప్ప, రోజంతా ఈ పనే చేశాను. మా అమ్మాయి సృజన, చేతన్, లోకాయత్ సెలవులకు వచ్చినప్పుడల్లా బుక్ రిఫరెన్స్‌కు సహకారం అందించారు.

ఈ పుస్తక రచనకు ఎందరో మేథావుల రచనలను పరిశీలించాను, వారందరికి కృతజ్ఞతలు. ఆసక్తి కలిగిన వారి కోసం ఆ పుస్తకాల వివరాలన్నీ చివర్లో ఇచ్చాను. ఈ మేథావుల కొటేషన్స్‌కు స్వేచ్ఛానువాదాలు ఇచ్చాను.

07-01-2006

కె.పి.ఆర్

# విషయసూచిక


| | |
|---|---|
| పీఠిక | 1 |
| సోక్రటీస్ స్థాయిలో అంబేద్కర్ | 17 |
| అంబేద్కర్ తాత్విక మూలం - సామాజిక వ్యథ | 18 |
| ప్లేటోలా మనోవిశ్లేషకుడు | 18 |
| ఒత్తిడులకు లొంగని తాత్వికుడు | 19 |
| బహుముఖ వ్యక్తిత్వం | 19 |
| గ్రీకు తత్వవేత్తలు - అంబేద్కర్ | 20 |
| భావజాలంపై యుద్ధప్రకటన | 21 |
| సత్యాన్ని నిర్భయంగా చెప్పగలవాడే తత్వవేత్త | 24 |
| మేథోనగరం | 24 |
| సోక్రటీస్‌పై విల్‌డురంట్ విశ్లేషణ | 25 |
| జ్ఞానమనే తేనెతుట్టె | 27 |
| భారతీయ సోక్రటీస్ | 27 |
| మనుస్మృతిని దగ్ధం చేసిన తాత్వికుడు | 29 |
| జీవిత సమరం | 32 |
| క్లిష్టతరమైన పరిశోధన | 32 |
| మానవవాదానికి అడ్డుగోడ కులభావం | 33 |
| సామాజిక తాత్వికుడు | 34 |
| ప్రజలంతా సంకరజాతే | 35 |
| కులం అమానవభావం | 35 |
| అస్పృశ్యులకు ఉద్యమావసరం | 40 |
| హిందూ మతంలో సంస్కరణ వాదాలు | 40 |
| అంబేద్కర్‌పై రెనడే ప్రభావం | 41 |
| నడుస్తున్న గ్రంథాలయం | 42 |
| అధ్యయనమే ఒక తపస్సు | 43 |
| దళిత విద్యార్థులకు అంబేద్కర్ జీవితం పాఠశాల | 44 |

కాలనిబద్ధుడు - అంబేద్కర్ 46
విద్యార్జనతో పాటు వ్యక్తిత్వ శిల్పం 47
భారతీయ మనో విజ్ఞానశాస్త్రం - అన్వయం 47
జ్ఞాన సముపార్జనకు అంబేద్కర్ మార్గం 49
లండన్‌లో అంబేద్కర్ 50
విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు 51
లండన్ నుంచి మూక్‌నాయక్ పర్యవేక్షణ 51
సత్యాన్వేషణలో అంబేద్కర్ 53
నాటక రంగంలో అంబేద్కర్ 54
ఇతర దేశాల విద్య - మెదడుకు పదును 56
అంబేద్కర్ ఎందుకు బౌద్ధాన్ని తీసుకున్నారు? 60
బౌద్ధంలో అంతర్గతంగా మార్క్సిజం అంశాలు 63
బౌద్ధం - ప్రయాణం - విస్తరణ 64
మానవ సంబంధాల నుండి తత్వశాస్త్రం 64
సామాజిక దుఃఖం - తాత్విక పరిష్కారం 65
మార్క్సిజం కంటే బుద్ధిజమే ఆచరణీయం 67
వ్యక్తిత్వ శిల్పం ఒక ఆదర్శం 69
వ్యక్తి - సమాజం - సమతుల్యత 70
ఆధునిక బుద్ధుడు 71
నియంతృత్వం జ్ఞానానికి శత్రువు 73
సోక్రటీస్, ప్లేటో స్థాయిలో అంబేద్కర్ 73
జ్ఞాన సముద్రం ప్లేటో 74
ప్లేటో అకాడమి 75
ప్లేటో సంభాషణా పద్ధతి 76
ప్లేటో, అంబేద్కర్ సామ్యం 77
జ్ఞానవంతుడైన అంబేద్కర్‌ని నిర్లక్ష్యం చేసిన హిందూ కమ్యూనిస్టులు 79
మూడు సామ్రాజ్యవాదాలకు భిన్నమైన ఆలోచన 80
సోక్రటీస్‌లా సత్యనిష్ఠ 81
అంబేద్కర్‌ని తాత్వికునిగా గుర్తించలేని అంధత్వం 83

అంబేద్కర్ కూడా సోక్రటీస్‌లా తత్వజిజ్ఞాసే 84
అంబేద్కర్‌కు ఎదురు నిలిచిన గాంధీ-సావార్కర్ 87
మానసిక విప్లవావసరం 90
పాశ్చాత్యులపై మనుస్మృతి-భగవద్గీతల ప్రభావం 91
వేదవాఙ్మయం-అంబేద్కర్ దృష్టి 93
గుజరాత్‌లో హిందూ హింసావాదం 95
మనుస్మృతి అధ్యయనం 97
రాజ్య హింస - భగవద్గీత ప్రేరణ 98
భగవద్గీత ప్రత్యామ్నాయంగా - బౌద్ధ ఉద్యమం 99
బౌద్ధ విప్లవానికి అంబేద్కర్ పిలుపు 100
బ్రాహ్మణవాదాన్ని అడ్డుకొన్న బౌద్ధ తత్వశాస్త్రం 101
బి.జె.పి - రాజకీయ హింస 101
ఆర్.యస్.యస్. సాంఘిక హింస 104
మనుస్మృతి-భగవద్గీతల హింసా బోధ 104
భగవద్గీతపై అంబేద్కర్ విశ్లేషణ 105
మనువాదం-విశ్లేషణ 107
ఆంధ్రలో ప్రజా ఉద్యమం 108
కులాల పరిధులను చెరిపి వేసిన బౌద్ధం 109
బౌద్ధ వాఙ్మయాన్ని తగుల బెట్టిన హిందూ హింసావాదులు 110
హిందూ వాదం - బానిసత్వం 110
అంబేద్కర్ బౌద్ధం - దళితుల పాఠశాల 111
అంబేద్కర్ తర్కం 112
రాజ్యాధికారం కీలకం-అంబేద్కర్ 113
రాజ్యాధికారంపై - అంబేద్కర్ ఆలోచన 114
అంబేద్కర్ సామాజిక రాజకీయ శాస్త్రం 116
హిందూ మత సంకెళ్ళు 117
మానసిక విప్లవ ప్రబోధం 118
కుల చట్రాన్ని బిగిస్తున్న వివాహ పద్ధతి 120
హిందూమతం నుండి బయటపడని బి.సిలు 121

సమాజంపై మాయావాదం ప్రభావం 121
బి.సిలు బౌద్ధం స్వీకరించాల్సిన అవశ్యకత 122
అంబేద్కర్ ఆశయాల్లో బి.సిలు నడవాలి 113
హిందూ రాజుల బాటలో ముస్లిం రాజులు 124
ప్రత్యామ్నాయ వాఙ్మయ సృష్టి 125
అంబేద్కర్ తాత్విక యుద్ధం 126
కపిలుని సాంఖ్య సిద్ధాంతం 128
దళితుల జీవన శైలిలో మార్పురావాలి 131
ప్రపంచ మానవులుగా ఎదగాలంటే? 132
నేను హిందువుణ్ని కాను 133
బౌద్ధాన్ని అనుకరించిన హిందూవాదం 135
అంబేద్కర్ ఆర్థిక దృక్పథం 137
అంబేద్కర్ జాతీయవాద పోరాటం 140
మహాయాత్రికుడు 141
గాంధీ మీద పాశ్చాత్యుల భ్రమలు 144
ధనాధిపతుల గుత్తస్వామ్యం 145
తిలక్ హిందూ జాతీయవాదం 147
భారతదేశ విముక్తికి అంబేద్కర్ మార్గం 148
అంబేద్కర్ - మార్క్స్ 149
సిద్ధాంతం-పోరాటం-సంఘర్షణ 151
'స్టేట్స్ అండ్ మైనార్టీస్' వివరణ 152
'రెనడే-గాంధీ-జిన్నా' పై విశ్లేషణ 153
అంబేద్కర్ లౌకిక దృక్పథం 154
గాంధీ కంటే రెనడే గొప్పవాడు 156
అంబేద్కర్ తిరుగుబాటు 157
ఉద్యమానికి మూలబీజం జీవితం 157
దళిత ఉద్యోగుల్ని ప్రశ్నించిన అంబేద్కర్ 159
అంబేద్కర్‌ని అభినందించిన నంబూద్రిపాద్ 161
దళిత ప్రజా ప్రతినిధులు కీలుబొమ్మలు 162

గాంధీ-జిన్నా మత రాజకీయాలు 163
అంబేద్కర్‌లో రెనడే గుణాలు 164
రాజ్యంగ పరిశోధనలో అంబేద్కర్ బహుముఖీనత 165
దళితులకు బి.సి, యస్.టిలతో కలసిన రాజకీయ పార్టీ అవసరం 167
గెయిల్ ఓమ్‌వెట్ విశ్లేషణలు 168
రెనడే-పూలే సమన్వయం 169
శూద్ర-అతిశూద్రుల ఐక్యత 171
బి.సిల్లో హిందూవాదం 173
అంబేద్కర్ పూలే బాటలో బి.సిలు 175
భూమి కొనుగోలు పథకం - అంబేద్కర్ ప్రతిపాదన 177
మహర్లు సైనిక జాతి 178
కబీర్ తత్వాలు పాడే అంబేద్కర్ తండ్రి 180
సౌశీల్యవతి అంబేద్కర్ తల్లి 181
అమ్మను కోల్పోయిన కుమారుడు 182
అంబేద్కర్ పై తల్లిదండ్రుల ప్రభావం 182
అంబేద్కర్ - మార్క్స్ పెరిగిన పరిస్థితుల విశ్లేషణ 184
సామాజిక న్యాయపోరాటానికి సమాయత్తం 186
దళితులకు కాంగ్రెస్ వలన ప్రయోజనం లేదు 189
యస్.సి, బి.సిల రాజకీయ ఐక్యతా ప్రతిపాదన 190
ప్రజాస్వామ్య సామ్యవాద సమన్వయకర్త అంబేద్కర్ 193
వ్యవసాయ విప్లవానికి పిలుపు 195
కుల పంచాయితీ రాజ్యం 196
స్టేట్ సోషలిజం 196
క్రమశిక్షణ కలిగిన త్యాగశీలి-వ్యక్తిత్వ శిల్పం 199
అంబేద్కర్ - సోక్రటీస్ 199
ప్రైవేటీకరణ పై విశ్లేషణ 200
అంబేద్కర్‌పై వివిధ మేథావుల ప్రభావం 201
రాజ్యాంగ సభలో అంబేద్కర్ 201
సోక్రటీస్‌తో పోలిన త్యాగం 202

విశ్వదార్శనికుడు - అంబేద్కర్ 203
అంబేద్కర్ ఆర్థికశాస్త్రం 204
పత్రికల ప్రభంజనం 207
నిర్మాణకర్త అంబేద్కర్ 207
వ్యవసాయంపై అంబేద్కర్ ఆలోచనలు 209
సామాజిక ఆర్థిక సమతుల్యత 211
కుల భావనలోని పట్టు 212
బ్రాహ్మణ వ్యతిరేక భావజాల రూపకర్త 213
బ్రాహ్మణులకు భూమి ఎలావస్తుంది? 214
రాజులు బ్రాహ్మణుల కిచ్చిన దానాలు 215
నేలబిడ్డలపై బ్రాహ్మణులకు ద్వేషం 217
ఆనాటి నుండి ఈనాటికీ బ్రాహ్మణుల దోపిడీ 218
ప్రజాస్వామ్య నీతి - బౌద్ధం 219
బౌద్ధం - కులనిర్మూలన 220
దక్షిణాపథం - విశిష్టత 221
స్మృతులు పేర్కొన్న దక్షిణాపథ చాతుర్వర్ణ్యేతరులు 221
సంకర వర్ణం స్మృతుల సృష్టి 223
అంబేద్కర్ పరిశోధనలో కులం 223
ఛత్రపతి సాహు మహరాజ్ - క్షత్రియుల్లో సంస్కృతి 225
అంబేద్కర్ రక్షకుడు సాహు 227
సాహు ప్రశంసలను అందుకున్న అంబేద్కర్ 227
దళిత జాతులపై అంబేద్కర్ ప్రకటన 228
స్వాతంత్ర్యం వచ్చాక కులమృగాలతో పోరాడటం కష్టం 228
సమాజానికి ఎదురీత నేర్పిన అంబేద్కర్ 230
రవిదాస్ బ్రాహ్మణవాద వ్యతిరేక పోరాటం 232
పోతులూరి వీరబ్రహ్మం జీవన సత్యాలు 234
మానవతా దార్శనికుడు - కబీర్ 235
సోక్రటీస్ తాత్విక నీతి 235
సోక్రటీస్ - అంబేద్కర్ - బుద్ధుడు 236

బుద్ధుడిని, సోక్రటీస్‌ని అంబేద్కర్ అన్వయించిన తీరు 237
అంబేద్కర్ బౌద్ధాన్ని ఎందుకు అనుసరించారు? 238
బౌద్ధమత స్వీకారానికి సమాయత్తత 239
బౌద్ధ రాజకీయ పోరాటం 241
బోధకుడే కాదు, పటిష్టమైన నిర్మాణకర్త కూడా 241
దీర్ఘకాలిక నిర్మాణాత్మక ఉద్యమం 242
పాశ్చాత్య తత్వవేత్తలు-అంబేద్కర్ అన్వయాలు 244
హిందూమతాన్ని పునాదులతో కూల్చే బౌద్ధం 245
సోక్రటీస్ స్థాయిలో అంబేద్కర్‌ను చూడలేని గుడ్డితనం 246
సోక్రటీస్ ఆత్మగౌరవం 247
'చచ్చిన జంతుమాంసం తినొద్దు!' అంబేద్కర్ ప్రబోధం 249
సోక్రటీస్ మరణంలో యుద్ధ ప్రియత 252
బౌద్ధాన్ని సమకాలీనం చేసిన అంబేద్కర్ 252
బౌద్ధ స్వీకారం ద్వారా ఆర్థికాభివృద్ధి 253
అంబేద్కర్‌ది దీర్ఘకాలిక ప్రణాళిక 254
బౌద్ధాన్ని అనుసరించిన క్రైస్తవ్యం 255
హిందూమతంలో ఉండటం అంటే అందులో బంధీలుగా ఉండటమే 256
బౌద్ధ నిర్మాణ సూత్రాలు - సామాజిక అవసరం 257
మార్క్సిజాన్ని అనుసరించేవారు కూడా బౌద్ధాన్ని అనుస రించాలి 257
విద్యాలయాల నిర్మాణం-అంబేద్కర్ 258
విమర్శను ఎదుర్కొని నిలిచిన అంబేద్కర్ 258
అంబేద్కర్ మార్గంలో భాగ్యరెడ్డివర్మ 259
నాయకత్వ నిర్మాణ దక్షత 260
శిష్యులు - విద్యావ్యక్తిత్వ శిల్పాలు 263
జాతిని ఉత్తేజపరిచిన అంబేద్కర్ సభలు 265
జ్యోతిభాపూలే ఉద్యమ స్ఫూర్తి 266
మార్క్సిస్టులు అంబేద్కర్‌ని అనుసరించాలి 267
దళితులపై ఈనాటికీ హిందూ మత ప్రభావం 268
దళితులు-వ్యసనాలు 268

బౌద్ధ తత్వవేత్తలు - జ్ఞానతృష్ణ 268
హిందూవాద దండనీతి 269
దళితులపై హిందూ పునరుద్ధరణవాద ప్రభావం 269
దళిత కవితోద్యమం - తాత్వికత 271
దళిత కవిత్వంపై ఫూలే, అంబేద్కర్ సిద్ధాంతాల ప్రభావం 272
దళితుల రాజకీయ పార్శ్వం 274
అంబేద్కర్ ఆర్థిక శాస్త్రం - ప్రామాణికత 277
దళితులు యుద్ధజాతి 278
అంబేద్కర్ దళితుల విముక్తిదాత - రామమనోహర్ లోహియ 279
హిందూ ఆలోచనా విధానాల వర్గీకరణ 280
హిందూ మేథావుల చోరత్వం 281
వేదాధికారాన్ని నిలదీసిన 'శూద్రులెవరు?' 282
షడ్దర్శనాలకు ఈశ్వరాన్వయం 283
'పురుషసూక్తం'లో సృష్టి సిద్ధాంతం 283
శూద్రులపై బ్రాహ్మణుల కఠిన శాసనాలు 285
శూద్రులను ఉక్కు పాదంతో అణచిన బ్రాహ్మణులు 287
శూద్రులు తప్పక అధ్యయనం చేయాల్సిన గ్రంథం 288
ఇప్పటికీ బ్రాహ్మణవాద భావజాలంలోనే శూద్రులు 289
శ్రమ శ్రామికులది - దక్షిణ బ్రాహ్మణులది 290
బి.సిలు మహాత్మాఫూలే సిద్ధాంతాల్లో నడవాలి 291
బి.సిల్లోనూ అస్పృశ్య భావం 292
బౌద్ధమే సరైన మార్గం 293
ప్రత్యామ్నాయ మేమిటి? 294
సోక్రటీస్ లానే అంబేద్కర్ కూడా త్యాగాల నిధి 296
అంబేద్కర్ తాత్విక శిబిరాలు 304
ప్రభుదాసు, ప్రసాదుల అంకిత గాథ 314
ఈ గ్రంథ రచనకు ఉపకరించిన గ్రంథాలు 332
కత్తి పద్మారావు గారి జీవిత విశేషాలు 340

# పీఠిక

'అంబేద్కర్ తత్వశాస్త్రం' అనే ఈ గ్రంథం కోసం ఒక ప్రక్క పాశ్చాత్య తత్వవేత్తలను, మరొక ప్రక్క భారతీయ తాత్వికుల్ని అధ్యయనం చేశాను. ఈ అధ్యయనం రెండు దశాబ్దాలుగా జరిగింది. అటు గ్రీకు తత్వశాస్త్రానికి దీపస్తంభాలుగా వున్న సోక్రటీస్, ప్లేటో ఆలోచనల్ని, ఇటు భారతీయ తాత్వికుల్లో హిమవత్ పర్వతంగా వున్న అంబేద్కర్‌ను సమన్వయం చేస్తూ, బుద్ధుని తత్వశాస్త్రాన్ని ఇందులో కూర్చడం ఒక శాస్త్రీయమైన పని అనక తప్పదు. రాసింది 320 పేజీలైనా చదివింది మాత్రం వేలాది పేజీలు. ఎన్నో గ్రంథాల అధ్యయనంతో పాటు కొన్ని భావాలు జీవితంలోనివి, అనుభవంలోనివి. ఎంతో ముఖ్యమైన అంశాల సమీకరణ ఈ పుస్తకంలో జరిగింది.

ఈ గ్రంథం తత్వశాస్త్రాన్ని అభిలషించే వారందరికి ఒక దిక్సూచిలా వుంటుంది. ముఖ్యంగా దళిత బహుజనులకు ఒక జీవన క్రమాన్ని, ఒక విశ్లేషణా పద్ధతిని, ఒక తాత్విక అధ్యయనాన్ని ఈ గ్రంథం కలిగిస్తుంది. అంబేద్కర్ తాత్విక రూపాన్ని పూర్తిగా ఆవిష్కరించడం కోసమే ఈ గ్రంథం రాయడం జరిగింది. సోక్రటీస్ వ్యక్తిత్వమే అంబేద్కర్‌ది కూడా. అయితే భారతీయులు కులతత్వం వల్ల అంబేద్కర్‌ని ఆ స్థాయిలో గుర్తించలేకపోయారు. ఫలితంగా భారతీయులు జ్ఞానపరంగా చాలా కోల్పోయారు. ఒక జ్ఞానసంపన్నుణ్ని అంచనా వేయడంలో భారతీయులు ఎప్పుడూ వెనుకబడే వున్నారు. ఆయన ఔన్నత్యాన్ని నిజాయితీతో చూపించటమే ఈ గ్రంథంలో నేను చేసిన పని. మొత్తం ప్రపంచంలో అత్యున్నతులైన ముగ్గురి తాత్విక అంశాలతో పాటు వారి వ్యక్తిత్వాలకు సమతుల్యంగా అంబేద్కర్‌ని ఇక్కడ విశ్లేషించాను. వారిలో ఒకరు సోక్రటీస్, ఇంకొకరు ప్లేటో, మరొకరు బుద్ధుడు. ఈ ముగ్గుర్నిగాక ఇంకా ఎన్నో తాత్విక అంశాలు, ఆయా దేశ కాల పరిస్థితులను నేను విశ్లేషించాను. ఇది క్లిష్టమైన పని అయినా అందులో నేనొక అనుభూతిని, ఒక జీవన సౌందర్యాన్ని అనుభవించాను. నన్ను నేను పునర్నిర్మించు కోవడానికి, నా వ్యక్తిత్వాన్ని పదును పెట్టుకోవడానికి ఈ గ్రంథ రచన ఎంతో ఉపయుక్తమైంది. గ్రంథం రాయటం అంటే గ్రంథంలో వుండే అంశాలకు ప్రభావితమవ్వటమని అర్థం. అంబేద్కర్ రాసిన 'గాంధీ, జిన్నా, రెనడే' వ్యక్తిత్వ నిరూపణలో గొప్ప పుస్తకం. ఒక వ్యక్తిత్వాన్ని ఎంతో నిష్పాక్షికంగా, వివేచనతో, హేతుబద్ధంగా అంచనా వేయాలి. అంబేద్కర్ విషయంలో భారతీయ కమ్యూనిస్టులు,

హిందూవాదులు, సాంప్రదాయక పార్టీల వారు ఈ పనిని నిజాయితీగా చేయలేకపోయారు. కారణం ఆయన మీద వారికి వున్న కులభావం. 'ఒక అస్పృశ్య కులం నుండి వచ్చినవాడు భారతీయ తత్వశాస్త్రానికి నిర్దేశకుడు ఎలా కాగలడు?' అనే భావం వారిని ఆయన వైపుకు కనులెత్తి చూసే నిష్పాక్షికత నుండి ప్రక్కకు తోసింది. ఈ కళ్ళతోనే పాశ్చాత్యులు కూడా అంబేద్కర్‌ని చూడవలసినంత వున్నత దృష్టితో చూడలేకపోయారు. తత్వశాస్త్ర గ్రంథాల్లో భారతీయ మేథావులు ఆయనకు చోటు కల్పించలేదు. ఈ విషయంలో వారు భావపరమైన అస్పృశ్యతను పాటించారు. ఒక వివేకానందుడికి, ఒక రామకృష్ణ పరమహంసకు, ఒక అరవిందుడికి, చివరకు జిడ్డు క్రిష్ణమూర్తికి ఇచ్చిన స్థానాన్ని కూడా వీరు అంబేద్కర్‌కి ఇవ్వలేదు. వేదాంతుల్ని తాత్వికుల్నిగా, తాత్వికుల్ని కేవలం సామాజిక తిరుగుబాటుదారులుగా హిందూ మేథావులు పేర్కొంటూ వచ్చారు. ఇది అభ్యుదయ బ్రాహ్మణవాదులు చేసిన ఉద్దేశ్యపూర్వక వక్రీకరణ. వారి ఈ తప్పిదం స్థాయిని మనం అంచనా వేస్తే ప్రాచీన భారత తాత్విక చరిత్రలో చార్వాకుల మీద జరిగిన దాడి అంబేద్కర్ మీద కూడా జరిగింది అనవచ్చు. కొన్ని సందర్భాల్లోనైనా చార్వాకుల్ని పేర్కొంటూ వచ్చారు, కాని అంబేద్కర్‌ని సందర్భం వచ్చినా కనీసం పేర్కొనడానికి కూడా వీరు ఇష్టపడటం లేదు. పేరు పేర్కొంటే ఆయన ఎక్కడ గుర్తింప బడతాడో అన్నంత అస్పృశ్యతను వీరు పాటిస్తున్నారు.

విశ్వవిద్యాలయ స్థాయిలో, ఆధునిక భారతీయ తత్వశాస్త్ర పాఠ్యాంశాల్లో అంబేద్కర్ లేరు. కమ్యూనిస్టులు తమ రాజకీయ పాఠశాలల్లో అంబేద్కర్‌ని ఒక బూర్జువా మేథావిగా చెప్పారు. ఇక ఆర్.ఎస్.ఎస్ అంబేద్కర్ భావజాలాన్ని హిందూకరించాలని పెద్ద ప్రయత్నం కొనసాగిస్తోంది. ఇటీవల ఒక టి.వి.చానల్ చర్చలో ఒక బ్రాహ్మణ వామపక్ష మేథావి అంబేద్కర్‌ని సంస్కర్త అని పేర్కొనడం నివ్వెరపాటు కలిగించింది. బ్రాహ్మణులుగా పుట్టిన చాలా మంది మేథావులు ఆయన మీద పుట్టుకతో ద్వేషాన్ని ఏర్పరచుకున్నారు. ఒక సామాజిక విప్లవమూర్తిని, ఒక తాత్విక పరిణామ కర్తని అధ్యయనం చేయకుండా ఆ విధమైన ప్రకటన చేయడానికి ఆ మేథావిలో దాగివున్న 'హిందూవాది' అలా ఉరకలు వేయడం చూసి నేను విస్తుపోయాను. కులం ప్రభావం ఏ తరగతిలో వున్న మేథావినైనా ఎంత సంకుచిత పరిధిల్లోకి తీసుకెళ్ళుతుందో అంబేద్కర్ ప్రస్తావన వచ్చినప్పుడే అతని స్వభావం మనకు అర్థమౌతుంది. అస్పృశ్య జాతులకు ఎంత చరిత్ర వుందో, అస్పృశ్యులుగా చెప్పబడుతున్న వారి తాత్విక భావాల నిరాకరణకు కూడా అంతే చరిత్ర వుంది. ఒక మనిషి చెప్పిన భావాలు, ఆలోచనలు సామాజిక పరిణామానికి ఎంత వరకు మూలభూతం అవుతాయో చూడకుండా, ఆయన ఏ

కులం నుంచి వచ్చాడో అని చూడటం కంటె భావదారిద్ర్యం మరొకటి లేదు. ఈ భావదారిద్ర్యాన్ని బద్దలు కొట్టడానికే ఈ గ్రంథం రాశాను. ఒక ప్రతిభా సంపన్నుడైన వ్యక్తి కులానికి అతీతంగా జీవిస్తాడు. కులం భారతీయ సమాజంలో గీతలు గీయడమే గాక మానసిక పరిధుల్ని కూడా సంకుచితం చేసింది. అందుకే అంబేద్కర్ వంటి జ్ఞానవంతుని జిజ్ఞాసను కూడా భారతీయ హిందువులు ప్రక్కన పెట్టారు. ఆయనది హేతుతత్వం. విషయ సేకరణలో, విశ్లేషణా శక్తిలో, వివేచనాతత్వంలో ఆయన భారతీయ మేధావుల్లో అగ్రగణ్యులు. మనిషి వ్యక్తిత్వానికి సంబంధించిన అనేక కోణాల్ని ఆయన జీవితంలోను, రచనల్లోనూ మనం చూస్తాం. ఈ అంశాల్ని ఈ గ్రంథంలో తీసుకురావడం వల్ల బహుజన, దళిత విద్యావంతులు పెక్కురు మేధావులుగా రూపొందే అవకాశం వుంటుందని ఈ బృహత్తర ప్రయత్నాన్ని చేసాను.

హేతువాద జ్ఞానంతో ఒక విషయాన్ని పరిశీలించే దృష్టిగల అంబేద్కర్ సామాజిక వాద అన్వయాలను యం.ఎన్.రాయిస్టులుగా వున్న హేతువాదులు కూడా అందుకోలేక పోయారు. కారణం ఆయన హేతువాదాన్ని సామాజిక తత్వానికి, సామాజిక విప్లవానికి అన్వయం చేయడంతో పూర్తిగా కృతకృత్యులయ్యారు. ఈ కోణం ఈ గ్రంథంలో విస్తృతంగా చర్చించబడుతుంది. దళితులకు, బహుజనులకు ఈనాడు హేతుతత్వం అవసరం. చార్వాక జైన బౌద్ధాలు భావవిప్లవాలు అయినా వాటి తాత్వికత మానవుణ్ని పునర్నిర్మించడానికి ఉపయుక్తమైంది. ఈ తాత్వికతని అంబేద్కర్ జీర్ణించుకున్నారు. చాలామంది పాశ్చాత్యులు తాత్విక జిజ్ఞాసులే, కాని భారతీయ తత్వశాస్త్రాన్ని సామాజిక విప్లవ ఆలోచన–ఆచరణలో భాగంగా అర్థం చేసుకున్న వారు తక్కువ. ఈ అవగాహనను ఈ గ్రంథం కలిగిస్తుంది. ఒక్కొక్కసారి శాస్త్రవేత్త ఎంతగొప్పవాడైనా సమకాలీనులు అతన్ని గుర్తించలేరు. కొపర్నికస్ సూర్యకిరణసిద్ధాంతాన్ని ప్రతిపాదిస్తూ 1543లో రాసిన గ్రంథం పెద్ద సంచలనం లేపింది. ఈ సిద్ధాంతాన్ని ప్రచారం చేసిన బ్రూనోని మతాధిపతులు దహించివేశారు. ఈ సిద్ధాంతాల్ని ప్రజల్లోకి తీసుకొచ్చిన గెలీలియోని జైలుపాలు చేశారు.

అలాగే బుద్ధుడు ఒక విప్లవాత్మక సిద్ధాంతాన్ని తీసుకొచ్చాడు. తరువాత ఆ సిద్ధాంతాన్ని భారతదేశంలో పునరుజ్జీవింప చేసిన అంబేద్కర్ని సజీవంగా దహనం చేయకపోయినా, ఆయన గ్రంథాల్ని నిర్లక్ష్యం చేయడం ద్వారా ఆయన ఆలోచనల్ని ప్రజల్లోకి రాకుండా చేయాలని ఎన్నోరకాలుగా ప్రయత్నిస్తున్నారు. ఆయనను కేవలం రాజ్యాంగకర్తగా ప్రచారం చేసి ఆయన సామాజిక శాస్త్రాన్ని నిర్లక్ష్యం చేయాలనే కుట్రను

భగ్నంచేసి ఈ గ్రంథం ఆయనను అగ్రగామి తత్వవేత్తగా మన ముందు నిలబెడుతుంది. ఒక తాత్విక విప్లవకారుని ఆలోచనలకు అడ్డుగోడ వేయటం దుస్సాధ్యం అని తేలుస్తుంది.

తత్వశాస్త్రం నిరంతరం మెదడుకు పదును పెడుతూనే వుంటుంది. మనిషిని, సమాజాన్ని పునర్నిర్మిస్తూనే వుంటుంది. మతోన్మాదం ఎంత పెద్ద పీఠమైనా దానిలో శాస్త్రీయత లేదు కాబట్టి అది కుప్పకూలుతుంది. ప్రపంచంలో ఈనాడు చెలామణి అవుతున్న మతాలన్నీ సంక్షోభంలోనే వున్నాయి.

అంబేద్కర్ వ్యక్తిత్వం ప్రచారం కాకుండా, ఆయన వారసులు దాని లోతును అందుకోకుండా వ్యతిరేకులు ఎంతో ప్రయత్నం చేశారు, చేస్తున్నారు. భారతీయ పాఠ్యగ్రంథాల్లో ఆయనను తాత్వికుడిగా పేర్కొనకపోవడమే కాక చివరకు రాజకీయ అర్థశాస్త్రంలో కూడా ఆయన పేరు రాకుండా చేశారు. ఈ క్రమంలో బ్రాహ్మణవాద పండితులు ఆయనను సంస్కరణవాదిగా నిగ్గుదేల్చి, అందుకు సామాజిక విప్లవవాదాన్ని కూడా సంస్కరణవాదంగా దిగజార్చి, చివరకు అంబేద్కర్ ఆర్థిక పునాది గురించి మాట్లాడలేదనే అసత్యాన్ని తమ శ్రేణులకు బోధించారు. 'అంబేద్కర్‌ని అర్థం చేసుకోకుండా సామాజిక విప్లవాన్ని విజయవంతం చేయలేము' అనే సత్యాన్ని వారు అప్పుడూ, ఇప్పుడూ అంగీకరించలేదు. ఈ కోణం నుంచి ఈ గ్రంథం అంబేద్కర్‌ని అనేక రూపాలలో మీకు చూపిస్తుంది. అంతేకాదు, తత్వశాస్త్ర ప్రాధాన్యతలను మీకు తెలియజేసే క్రమంలో గ్రీకు తత్వశాస్త్ర పరిణామాన్ని కూడా ఈ గ్రంథం తగిన మోతాదులో చర్చిస్తుంది. భారతీయ మూలవాసులు పూర్తిగా తాత్వికులు. వారు ఎన్నో ఆటుపోటుల్ని ఎదుర్కొని జీవించడానికి కారణం వారికి మరణభయం లేకపోవడమే. మరణాన్ని అర్థం చేసుకున్న జాతులు, మరణాన్ని జయించిన జాతులు, ప్రపంచ వ్యాప్తంగా తమను అణచివేస్తున్న శక్తుల్ని ఎదుర్కొని నిలబడ్డాయి. మరణాన్ని అర్థం చేసుకోలేని హిందూ అధ్యాత్మికవాదులు ఆదిమవాసుల తాత్విక జ్ఞానానికి వ్యతిరేకంగా తమ భావజాలాన్ని చిమ్ముతూనే వున్నారు.

హిందూ బ్రాహ్మణవాదులు ఎంత జటిలమైన వారంటే వారు కొపర్నికస్, చార్లెస్ డార్విన్, ఐన్‌స్టీన్‌లను తమ పాఠ్యగ్రంథాల్లో చదువుతారు. కళాశాలల్లో బోధిస్తారు. కాని వారి సూర్య నమస్కారాన్ని, సంధ్యావందనాన్ని, వారి భూమికేంద్ర సిద్ధాంతాన్ని, మత మూఢాచారాల్ని వారు వదలరు. ఇప్పటికీ విశ్వవిద్యాలయాల స్థాయి వరకు బ్రాహ్మణులే ఉపాధ్యాయులుగా వున్నారు. వారు శాస్త్రీయ జ్ఞానాన్ని తమ మెదడులకు ఎక్కించుకోరు, ఇతరులకు ఎక్కించరు. దాన్ని తరగతిలో పాఠం వరకే బోధిస్తారు.

జ్ఞానాన్ని తమ జీవన విధానాల్లోకి జొరబడకుండా తమ తాత ముత్తాతల భావాలకు దాసులయ్యే ఈ హిందూ బ్రాహ్మణవాదులకు 'అంబేడ్కర్ తత్వశాస్త్రం' జ్ఞానద్వారాలను తెరుస్తుంది. సందేహం లేదు. భావజాల రంగంలో వెనుకబడిపోతున్న దళిత బహుజనుల్ని మతం మత్తులో ముంచే పునరుద్ధరణ వాదం బలపడుతున్న ఈనాడు ఆర్థిక వెసులుబాటు ఒక్కటే జాతిని విముక్తి చేయదు. విముక్తికి తప్పనిసరిగా తాత్విక ఆలోచనా రంగాన్ని పరిపుష్టి చేయాలని ఈ గ్రంథం ప్రతిపాదిస్తుంది.

లక్షలాది పేజీలలో మతవాద భావజాలం, కులవాద భావజాలం అక్షరాలుగా ఈనాడు ముద్రించబడుతున్నాయి. ప్రతి కులం వారు తమ చరిత్రని చిలువలు పలువలు చేసి రాయించు కుంటున్నారు. అసత్యానికి అలంకార శాస్త్రాన్ని అన్వయించేసిన ఎంతో వాఙ్మయం మన ముందుకు వస్తోంది. ఇదంతా మన జీవన రంగాల నుండి మనల్ని ప్రక్కకు నెట్టివేస్తుంది. మన రాబోయే తరాల్ని మానసికంగా ఎదగనివ్వకుండా కులమత సంకుచిత భావాల్లోకి నెట్టివేయాలని ప్రయత్నం జరుగుతోంది. ఈ క్రమంలో వ్యక్తిత్వ రూపకల్పన లేని జాతులు అంతరిస్తాయని ఈ గ్రంథం హెచ్చరిస్తుంది. ఈ తాత్విక సంక్షోభాన్ని తొలగించడానికే తత్వవేత్తల వ్యక్తిత్వాలను మీ ముందుకు తీసుకొస్తున్నాను. వ్యక్తిత్వం వైయక్తికం కాదు. సోక్రటీస్ నుండి అంబేడ్కర్ వరకు వ్యక్తిత్వ నిర్మాణ అంశాలను మీకు సోదాహరణలతో వివరిస్తున్నాను. శైథిల్యం అవుతున్న వ్యక్తిత్వ అంశాలను చర్చకు పెట్టి, అవి ఏ సందర్భాలలో, ఏ పరిస్థితుల్లో అలా అవుతున్నాయో ధృవీకరించి, తత్వశాస్త్ర జిజ్ఞాస సహాయంతో మరలా ఎలా ముందుకు వెళ్ళాలో పునర్వివేచించుకునేందుకు మీకు ఈ గ్రంథం ఉపయోగపడుతుంది.

మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, మావో సిద్ధాంతాలతో సరిసమానంగా తత్వశాస్త్రాన్ని లిఖించిన అంబేడ్కర్‌ని వారికి ఇచ్చిన విలువతో ఎందుకు అధ్యయనం చేయడం లేదు? అటు రాజకీయ అర్థశాస్త్రంలో, ఇటు భారతీయ తత్వదర్శనంలో, భారతీయ సామాజిక శాస్త్రంలో హిందూ బ్రాహ్మణవాదులు రచనలు చేసేటపుడు అంబేడ్కర్ శీర్షికను ఎందుకు పెట్టడం లేదు? ఇది కేవలం కులతత్వం వల్లే జరిగింది. 'ఆ కులతత్వాన్ని అధిగమించి అంబేడ్కర్‌ని అధ్యయనం చేయండి' అని ఈ గ్రంథం పిలుపునిస్తుంది. ఈ ఆవేదన ప్రతి దళిత బహుజనుడికి కలిగిన రోజున వారు అధ్యయన తీవ్రతను వారసత్వంగా పొందగలుగుతారు. ఒక సామాన్య నవలా రచయిత్రి అయిన ముప్పాళ రంగనాయకమ్మ భారతదేశంలోని అత్యున్నత తాత్వికుడ్ని విమర్శిస్తే కొన్ని విప్లవపార్టీలని చెప్పబడేవి ఆ దుష్ప్రచారాన్ని ముమ్మరంగా మోసాయి అంటే ఈ దేశంలో దాగివున్న భావదారిద్ర్యాన్ని

మనం అర్థం చేసుకోవచ్చు. బుద్ధుణ్ని, కారల్‌మార్క్స్‌ని పోల్చి రాయగలిగిన ఒక అద్వితీయ ప్రతిభావంతుడ్ని తేలిక మాటలతో విమర్శించారంటే వారిని తిప్పికొట్టడానికి భారతదేశంలో అంబేద్కర్ తాత్విక భూమికను ఎంత విస్తృతం చేయాలో, మన ముందు ఎంత బాధ్యతాయుతమైన పనివుందో ఈ గ్రంథం మనకు తెలియజెప్తుంది.

నిజమే! 'శూద్రులు ఎవరో' ఎందరో చర్చించారు. కాని ఒక ప్రమాణబద్ధమైన శూద్రచరిత్రని ఎందుకు పాఠ్యగ్రంథంగా ఈనాటికీ సామాజికశాస్త్ర అధ్యయనంలో పొందుపర్చలేదో వారు ప్రశ్నించారా? విశ్వవిద్యాలయాల, కాలేజీల పాఠ్యాంశాలు రూపొందిస్తున్న వారు బ్రాహ్మణవాద దృక్పథంతో పాఠ్యగ్రంథాల్ని ఏర్పాటు చేస్తున్నారు. మనుస్మృతిని సమర్థించే గ్రంథాలను వీళ్ళు ఇంత బాహాటంగా పాఠ్యగ్రంథాలుగా పెడుతున్నారే! మనుస్మృతి పునాదుల్ని శాస్త్రీయ వివేచనతో కదిలించిన అంబేద్కర్ రచనల్ని పాఠ్యగ్రంథాలుగా స్వీకరించకపోవడం వలన విద్య పెరిగే కొద్ది దళిత బహుజన విద్యార్థులు ఏ భావజాలరంగంలో కొట్టుకుపోతారో! పాఠశాల, కాలేజీ, విశ్వవిద్యాలయాల విద్యలు వీరిని మరలా హిందూ సమాజంలో భాగం చేసే ప్రమాదం నుండి తప్పించి ఈ గ్రంథం మనదైన అంబేద్కర్ తత్వజ్ఞానాన్ని మనకు అందిస్తుంది. ఒక జాతీయ వ్యక్తిత్వాన్ని శిథిలం చేయడానికి ఎన్ని వైపుల నుండి దాడులు జరుగుతాయో, ఆ దాడుల తీవ్రత ఎలా వుంటుందో వివరించే ఈ గ్రంథం దళిత బహుజనులకు ఒక పాఠ్యగ్రంథమే అవుతుంది. ఇందులో జీవనచర్య, విశ్లేషణ, సమన్వయం, తర్కం, జ్ఞాన మీమాంస అన్నీ ఉంటాయి. అంబేద్కర్ జీవితం మొత్తం ఒక జ్ఞాన జిజ్ఞాసే. ప్రపంచంలో ఎందరో జ్ఞాన జిజ్ఞాసులు వున్నారు. వారెవరికీ తీసిపోని వ్యక్తిత్వం ఆయనది. ఆ వేపు నుంచి మనమే కాదు, ప్రత్యర్థులు కూడా ఆలోచించడానికి ఈ గ్రంథం ఒక మోటివేషన్ క్యాంపు నిర్వహిస్తుంది. ఏదో ఒకసారి చదివి అలా వదిలిపెట్టడం కోసం ఈ గ్రంథం రాయలేదు.

అంబేద్కర్ గురించి ఎంత చర్చ జరిగిందో బుద్ధుడి గురించి కూడా అంతే చర్చ జరిగింది. బుద్ధుడి గురించి ఎంత చర్చ జరిగిందో బౌద్ధ జీవన వ్యవస్థల పరివ్యాప్తి పై అంతే చర్చ జరిగింది. బుద్ధుడే కాదు, బుద్ధుడి వాఙ్మయం అంతా దళిత బహుజనులకు అవసరం. కారణం మనలను ఒక వ్యవస్థగా నడిపించే శక్తిని, హిందూవాదానికి ప్రత్యామ్నాయంగా నిలబడగల శక్తిని మనకు బౌద్ధం ప్రసాదిస్తుంది. బౌద్ధం ఒక వాదం కాదు, అది ఒక ఉద్యమం, అది ఒక తాత్విక శిబిరం. ఆ తాత్విక శిబిరానికి ఆధునిక ప్రవక్త అంబేద్కర్. ఆ దిశగా ఒక సుదీర్ఘమైన చర్చ ఇందులో

నడుస్తుంది. తత్వశాస్త్రమంటే కేవలం వైయక్తిక భావజాల రంగం కాదు. అనేక సమాజాల అధ్యయనాల, అనుభవాల సారం నుండి అభివ్యక్తమయ్యే భావజాలాన్ని అందుకోగల తాత్విక స్థాయి అంబేడ్కర్‌కి ఎలా వచ్చింది? పూర్వరంగం ఏమిటి? ఆ స్ఫూర్తిని ఈనాటి తరం ఎలా అందుకోవాలి? అనే ఒక తరగతి గదిలోని పాఠ్యాంశాల బోధన సారం ఈ గ్రంథంలో మనకు అభివ్యక్తమౌతుంది. ఒక గ్రంథాన్ని చదవడానికి సంబంధించిన నేపథ్యం కూడా అంతే తీవ్రమైంది. ఆ నేపథ్యాన్ని అందుకోవడానికి కూడా ఒక శాస్త్రం వుంది. ఈనాడు ప్రపంచవ్యాప్తంగా అంబేడ్కర్ మీద చర్చ జరుగుతోంది. సోక్రటీస్‌తో పోల్చి చర్చించినపుడు ఆయన వ్యక్తిత్వం ఏమిటి? అంబేడ్కర్ సోక్రటీస్ అంతటివాడా? అంబేడ్కర్ మీద ఇది ఆరాధనా లేక వాస్తవ పరిశీలనా? అని నిగ్గుదేల్చే పీఠికాకర్తలు కూడా ఇపుడు మనకు లేరు. అందుకే అంబేడ్కర్ ఎవ్వరిచేత పీఠికలు వ్రాయించలేదు. జాషువగారు కూడా ఎవరిచేత పీఠికలు వ్రాయించలేదు. ఒక పుస్తకాన్ని పరిచయం చేయడానికి మనం ఇస్తే దానిలో వుండే అంతర్‌శక్తిని దెబ్బతీసే పద్ధతిలో వ్యాఖ్యానాలు చేసే పీఠికాకర్తలున్నారు. అంబేడ్కర్ 'శూద్రులెవరు?', 'అస్పృశ్యులెవరు?' సైద్ధాంతిక గ్రంథాలకు తానే స్వయంగా పీఠికలు వ్రాసుకున్నారు. 'శూద్రులెవరు?' గ్రంథానికి ఆయన వ్రాసిన పీఠిక చరిత్రాత్మకమైంది. మొత్తం పీఠికా ప్రపంచంలో అటువంటి పీఠికను ఏ రచయిత వ్రాయలేదంటే ఆశ్చర్యం లేదు. ఒక పుస్తకాన్ని ఎందుకు రచయిత వ్రాస్తున్నాడో, పాఠకుల ముందుకు ఆ భావజాలాన్ని ఎందుకు తెస్తున్నాడో నిజానికి ఆ రచయితే బలంగా చెప్పగలడు. లేదు సహృదయంతో ఆ పుస్తకాన్ని చదివి విశ్లేషించిన వాడు చెప్పగలడు. అంబేడ్కర్ 'శూద్రులెవరు?'కు పీఠిక వ్రాస్తూ ఇలా పేర్కొన్నారు: "చాతుర్వర్ణ్య వ్యవస్థ శూద్రుల్ని అంతస్తుల దొంతరలో అట్టడుగున ఉంచడమే కాకుండా శాసనం నిర్దేశించిన ఆ స్థితి నుంచి అతడు పైకి రాకుండా లెక్కలేనన్ని అవమానాలకు, అయోగ్యతలకు గురిచేసింది. అంటరానివాళ్లు అనే పంచమకులం సృష్టి అయ్యేదాకా శూద్రులు హిందువుల దృష్టిలో అధమాధములు *(Lowest of the low)*. శూద్రుల సమస్య స్వభావాన్ని వారి పరిస్థితి తేటతెల్లం చేస్తుంది. ఈ సమస్య లోతులపై చాలామందికి కనీస అవగాహన లేదంటే అందుకు కారణం శూద్రుల జనాభా ఎంతో తెలుసుకోవాలన్న స్పృహ వాళ్లకు లేదు. దురదృష్టవశాత్తు, జనాభాలెక్కల్లో శూద్రులసంఖ్య విడిగా కనిపించదు. అస్పృశ్యుల్ని మినహాయిస్తే హిందువుల జనాభాలో శూద్రుల సంఖ్య 75 శాతం నుంచి 80 శాతం దాకా ఉంటుంది. ఇందులో సందేహం లేదు. కాబట్టి, ఇంతటి విస్తారమైన

జనాభా గురించి చర్చించే సిద్ధాంత గ్రంథాన్ని ఏదో ఒక అల్పసమస్యకు సంబంధించిందిగా పరిగణించలేము."

'శూద్రులెవరు?' నిగ్గుతేల్చడం కోసం అనంత పరిశోధనలు చేయడానికి కారణం శూద్రులు తమను తాము తెలుసుకున్నట్లైతే వారు అతిశూద్రులతో జతకడతారనేదే అంబేద్కర్ లక్ష్యం. ఈ సామాజిక ఐక్యత కోసం ఆయన ఎంతో శ్రమ తీసుకున్నారు. భారతదేశంలో బ్రాహ్మణులు ఆర్థిక విప్లవానికి, రాజకీయ విప్లవానికి ఇచ్చిన ప్రాధాన్యతను సామాజిక విప్లవానికి ఇవ్వలేదు. బ్రాహ్మణులలో పుట్టిన ప్రతివాడు సామాజిక విప్లవాంశం వచ్చినపుడు ఏదో ఒక సాకు చెప్పి ఎందుకు తప్పుకుంటున్నాడు? ఇది ప్రధానమైన సమస్యకాదని ఎందుకు వాదిస్తున్నాడు? పునాది అంశం కదలకుండా ఉపరితల సంస్కరణలే ఎందుకు జరుగుతున్నాయి? ఈ ప్రశ్నలకు జవాబుల కోసం ఆయన చాలా లోతైన పరిశీలనకు పూనుకున్నారు. ఈ క్రమంలో ఆయన బ్రాహ్మణుల మనఃప్రవృత్తిమీద వ్యాఖ్యానించారు. అందుకే బ్రాహ్మణ మేధావులు ఆయన రచనలను నొక్కిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రొఫెసర్ డెయసీ ఉద్ఘాటించిన ఈ సత్యం ఇండియాలోని బ్రాహ్మణుల పట్ల కూడా అక్షరాలా వర్తిస్తుంది. పోప్ అయినవాడు విప్లవవాది ఎలా కాదలచడో, బ్రాహ్మణుడుగా పుట్టినవాడు అలానే విప్లవవాది కాదలచడు. (ఏదో ఒక పరిస్థితిలో పోప్ అయినా విప్లవవాది కావచ్చునేమో కాని, బ్రాహ్మణుడుగా పుట్టినవాడు మాత్రం చచ్చినా విప్లవవాది కాడు.) సాంఘిక సంస్కరణలలో బ్రాహ్మణుడు విప్లవవాది కావాలనుకోవడం, వెస్లీ స్టేఫెన్ మహాశయుడన్నట్టు ఇంగ్లాండులో నీలికన్నుల శిశువు లందరిని హత్యచేయాలని బ్రిటిషు పార్లమెంటు చట్టం చేయాలని ఆశించడం వంటిది. ఇంతకంటే పిచ్చితనం మరొకటి ఉండదు." ఒక రాజకీయ విప్లవవాదిగా ప్రాణాన్నైనా ఇవ్వడానికి వెనుకాడని వాడు సామాజిక విప్లవం ఎందుకు ప్రధానం కాదు అంటున్నాడు? ఆ వైఖరే ఈనాటికీ ఎందుకు కొనసాగుతోంది? సాంప్రదాయ బ్రాహ్మణుల నుండి రాజకీయ విప్లవకారులైన బ్రాహ్మణుల దాక సామాజిక విప్లవాన్ని ఎందుకు వాయిదా వేస్తున్నారు? అంతేగాక ఆ దిశనుంచి వచ్చిన గ్రంథాలను కూడా ఎందుకు దుష్ప్రచారానికి గురిచేస్తున్నారు? ఎందుకు ఇతరులు చదవకుండా చేస్తున్నారు? ఆ పుస్తకాల వ్యాప్తిని ఎందుకు అడ్డుకుంటున్నారు? శూద్ర అతిశూద్రులలో వచ్చిన మేధావి వర్గాన్ని ఎందుకు మేధావులుగా గుర్తించడం లేదు? బ్రాహ్మణుడిగా పుట్టినవాడిని మాత్రమే ఎందుకు మేధావిగా గుర్తిస్తున్నారు? భావజాల రంగంపై వాళ్ళ ప్రభావం ఎంత వుంది? ఈ ప్రశ్నలకు అంబేద్కర్ సమాధానాలు వెతికారు. ఈ అంశాలన్నిటినీ ఆయన పూర్తిస్థాయిలో

చర్చించారు. "ఇండియాలో మేథావి వర్గం అంటే, అది బ్రాహ్మణ కులానికే మరొక పేరు. మేథావి వర్గం ఒక్క బ్రాహ్మణ కులానికే పరిమితం కావడం, ఆ వర్గం ఒక్క బ్రాహ్మణుల బాగోగులను, అభివృద్ధిని మాత్రమే పట్టించుకోవడం దురదృష్టకరం. దేశ క్షేమానికి బాధ్యత వహించ వలసిన మేథావి వర్గం, ఒక్క బ్రాహ్మణ కులక్షేమాన్ని మాత్రమే కాంక్షించేదిగా ఉంది. ఇది ఎంతో విచారకర పరిస్థితి. ఐనప్పటికీ హిందువులలో ఈ మేథావి వర్గం బ్రాహ్మణులే అనేది మాత్రం పచ్చి నిజం." ఇప్పటికీ అంబేడ్కర్ వాఙ్మయాన్ని నిరోధిస్తున్న శక్తులు బ్రాహ్మణులే. వారి ప్రచార ప్రభావం దళిత బహుజనుల మీద కూడా వుంది. అంబేడ్కర్ సామాజిక విప్లవం గురించి చెప్పినంత ఆర్థిక విప్లవం గురించి చెప్పలేదని వీరు ప్రచారం చేస్తుంటారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కొలంబియా విశ్వవిద్యాలయం(న్యూయార్క్) అచార్యుడు ఎడ్విన్ ఆర్. ఎ. సెలిగ్‌మన్ 'ఈస్ట్ఇండియా కంపెనీ పరిపాలనా ఆర్థిక విధానం' అనే అంబేడ్కర్ పరిశోధితాంశానికి ముందు మాట వ్రాస్తూ "ప్రపంచమంతటా ఆసక్తిని రేకెత్తిస్తున్న సమస్యను గురించి అంబేడ్కర్ తన అద్భుత సిద్ధాంత వ్యాసంలో చర్చించారు. వాస్తవాలను యథాతథంగా పునరుల్లేఖిస్తూ, స్వదేశంలో జరుగుతున్న పరిణామాలను నిష్పాక్షికంగా విశ్లేషిస్తూ అంబేడ్కర్ ఈ విషయానికి సంబంధించిన చర్చకు అత్యంత విలువైన తోడ్పాటును అందించారు. ఆయన తన సిద్ధాంత వ్యాసంలో పేర్కొన్న గుణపాఠాలు ఇతరదేశాలకు కూడా వర్తించేవే. ఈ విషయంలో అంతర్లీనంగా ఉన్న సూత్రాలకు సంబంధించి ఇంత వివరణాత్మకమైన అధ్యయనం నాకు తెలిసినంతవరకు మరెక్కడా జరగలేదు." అంబేడ్కర్‌పై సెలిగ్‌మన్ కురిపించిన ఈ ప్రశంసలు భారతదేశంలో ఏ బ్రాహ్మణ మేథావుల నుంచైనా ఆశించగలమా? అది దుస్సాధ్యమైన విషయం. అందుకే హిందూ మేథావులచేత ఆయన ఏ పీఠికా వ్రాయించలేదు. అది ఆయన దూరదృష్టికి, మనోవిజ్ఞాన శాస్త్ర అధ్యయనానికి, సమాజం పట్ల, వ్యక్తుల పట్ల ఆయన అవగాహనకి గుర్తు. మహారాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా వున్న కమల్ కిషోర్ కథమ్ అంబేడ్కర్ 12వ సంపుటం గురించి ఇలా ప్రశంసించారు...

"ఇంతకు మునుపు ప్రచురితమైన సంపుటాలలో మాదిరిగానే, డాక్టర్ అంబేడ్కర్ వ్యక్తిత్వంలోని వివిధ కోణాలు మనకు చూపే పలు ఉద్ధరణలు ఈ సంపుటంలో కూడా ఉన్నాయి. ఆయన ఆచరణవాది. అంతకు మించి ఆయన ఉన్నత శైలి కలిగిన వ్యక్తి. నిస్సారమైన భావజాలం, పిడివాదాలకు లొంగని, లోతైన ఆలోచనలుగల గొప్ప సామాజిక తత్వవేత్త. ఆయన ఒక గొప్ప దేశభక్తుడు, జాతీయవాది. కులమతాల విభేదాలతో విభజితమైన భారత సమాజ సంక్షేమం పట్ల ఆయనకు గల నిబద్ధత పైన

ఉదహరించిన ఉద్ధరణలలో మాదిరిగా ఆయన రచనలు, ప్రసంగాలన్నిటిలోను కళ్ళకు కట్టినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. జీవన గమనంలోని వివిధ వైవిధ్యాలను, సంక్లిష్టతలను ఆ నిబద్ధత మనముందు ఆవిష్కరిస్తుంది."(అంబేద్కర్ రచనలు-ప్రసంగాలు-6 పరిచయంలో)

అంబేద్కర్ ఆర్థికాంశాలను కమల్ కిషోర్ కధమ్ సరిగ్గా అర్థం చేసుకున్నట్లు మనకు అర్థమౌతుంది. అంబేద్కర్ ఆర్థికశాస్త్రం భారతదేశంలో ప్రచారం కావలసినంత కాలేదు. అంబేద్కర్ అర్థశాస్త్రం భారతదేశంలో పాఠ్యగ్రంథమైన రోజున భారతదేశం సుసంపన్నమౌతుంది. 'ది ఎవల్యూషన్ ఆఫ్ ప్రొవిన్షియల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటిష్ ఇండియా'పై డబ్ల్యూ. ఎస్. థాచర్ ఇలా వ్యాఖ్యానించారు... "ఈ తరహాకు సంబంధించిన వాటిలో రెండు పుస్తకాలు మాత్రమే భారతదేశం పట్ల మనకు గల అవగాహనను పెంపొందించగలవని చాటుకోగలిగినవి. మిగిలినవన్నీ భారతీయ విద్యార్థులకు పాఠ్యపుస్తకాల లాంటివే. పాఠకులకు మింగుడుపడని అంశాలను ఆసక్తికరంగా మలచి చదివించేరీతిలో అంబేద్కర్ ఈ పుస్తకాన్ని రాశారు. ఆర్థికశాస్త్ర రచయితలు ఇప్పటివరకూ భారతదేశంలో రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని నిర్లక్ష్యం చేస్తూ వచ్చారు. ప్రభుత్వం ప్రచురించిన నివేదికలు, దానికి సమర్పించిన మెమొరాండాలు మినహా ఈ అంశం మీద పుస్తకాలు దాదాపు లేవనే చెప్పాలి. 'ది ఎవల్యూషన్ ఆఫ్ ప్రొవిన్షియల్ ఫైనాన్స్ ఇన్ బ్రిటిష్ ఇండియా' చారిత్రక దృక్పథం నుండి రాసిన ఉపయుక్తమైన పరిచయ రచన అనే చెప్పుకోవాలి. ఇది సమగ్రమైనది కాకపోయినప్పటికీ, ఇది ఖచ్చితంగా ఒక అగ్రగామి రచన అనే చెప్పుకోవాలి. అత్యంత వివాదాస్పదమైన అంశాన్ని నిష్పాక్షిక పద్ధతిలో చర్చించినందుకు రచయితను అభినందించాల్సిందే." (అంబేద్కర్ రచనలు-ప్రసంగాలు-6, పేజి:323)

1926లో ఈ అభినందనని థాచర్ అంబేద్కర్‌కి ఇచ్చారు. అప్పటికి అంబేద్కర్ వయస్సు 31 సంవత్సరాలు. లండన్‌లోని పి.యస్.సన్స్ ఈ పుస్తకాన్ని (285+15) ప్రచురించింది. అంత చిన్న వయస్సులో ఆర్థికశాస్త్రం మీద సిద్ధాంత గ్రంథం భారతదేశంలో ఎవరూ వ్రాయలేదు. ఆ గ్రంథంలో గుజ్జునంతా వాడుకొని అంబేద్కర్ పేరు పేర్కొనకుండా హిందూ బ్రాహ్మణవాదులు తమ సొంతం చేసుకున్నారు. డా॥బి. ఆర్.అంబేద్కర్ ఆర్థికశాస్త్రాన్ని ఒక పాఠ్యగ్రంథంలా వివరించలేదు. దానిలో అంతర్గర్భితంగా దాగివున్న సామాజిక వ్యవస్థల పరిణామాన్ని ఆయన బయటపెట్టారు. ఆయన అర్థశాస్త్రం సామాజిక నేపథ్యం కలిగింది. ఇప్పటికీ ఆ పరిశోధన పత్రం

అనుసరణీయమైంది. 'ఈస్ట్ ఇండియా కంపెనీ పరిపాలనా ఆర్థిక విధానం' అనే పత్రాన్ని అంబేద్కర్ మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ డిగ్రీ కోర్సులో సమర్పిస్తూ (1915 మే 15) అందులో ఐదవ భాగంలో భారతదేశ సామాజిక పరిష్కారాన్ని గూర్చి విశ్లేషిస్తూ మహోదాత్తమైన వాఖ్యానం చేసారు.

"ఇది భారతదేశంలోని రాజకీయ అతివాదులు, సామాజిక మితవాదులు చేసే వాదనే. ఈ వర్గాలవారు సామాన్య ప్రజలపట్ల చూపుతున్న అమానుష, క్రూర, కఠిన ప్రవర్తనను పక్కన పెడితే, సత్యం వారి వైపే ఉంటుంది. ప్రతిదేశంలోనూ సామాజిక అణచివేత, సామాజిక దురన్యాయాల కారణంగా అణచివేయబడుతున్న తాడిత పీడిత ప్రజలు ఉంటూనే ఉన్నారు. అయితే ఈ కారణంగా రాజకీయాధికారం లేని దేశమంటూ ఏదీ లేదు. ఈ వాదనను చేసేవారు ఒక వాస్తవాన్ని మరచిపోతున్నారు. నీగ్రోలతో ఉన్న అమెరికా, హిటాస్‌తో ఉన్న జపాన్ సామాజిక అసమానతను రూపుమాపకనే రాజకీయాధికారాన్ని కలిగి ఉన్నాయి. ఆ దేశాలు సైనికశక్తిని కలిగి ఉండటమే దానికి కారణం. సైనికశక్తి, నైతికశక్తి అనేవి రాజకీయ స్వేచ్ఛకు రెండు ప్రధాన సాధనాలు. సైనికశక్తి పెంపొందించుకోలేని దేశం నైతికశక్తిని పెంపొందించుకోవాల్సిందే. ఆ విధంగా భారత రాజకీయ సమస్య పూర్తిగా సామాజిక సమస్యే. అందువల్ల భారత సామాజిక సమస్య పరిష్కారాన్ని వాయిదా వేసే కొలదీ తన సొంత ప్రజల అభిమతానికి, అధికారానికి లోబడే స్వేచ్ఛాయుత ప్రభుత్వాన్ని పొందే రోజు వాయిదాపడుతూ ఉంటుంది." ( అదే పుస్తకం పేజి: 321)

1915లో ఈ విషయాలు వ్రాసేటప్పటికి ఆయనకు 24 సంవత్సరాలు. ఆ చిన్న వయస్సులో ఇంత జటిలమైన అంశాన్ని తాత్వికంగా వ్యాఖ్యానించడం అంటే ఆయన మేథస్సు, అనుభవం ఆ వయస్సులోనే ఎంతగా మమేకమైనవో మనకు అర్థమౌతుంది. భారతదేశ ఆర్థికవ్యవస్థ వెనుక తాత్వికత వుంది. అందుకే భారత రాజకీయ సమస్య పూర్తిగా సామాజిక సమస్య అనగలిగారు అంబేద్కర్. ఇప్పటికీ భారత రాజకీయ సమస్య ఆయన అన్నట్లు పూర్తిగా సామాజిక సమస్యే. సామాజిక పునాదుల్ని అర్థం చేసుకోకుండా ఉపరితల రాజకీయాలు ఎంత నడిచినా అట్టడుగు సామాజంలో మార్పు సాధ్యం కాదని అంబేద్కర్ చెప్పారు. అట్టడుగు సమాజం మారకుండా భారతదేశంలో వస్తున్న పరిణామాలకి అర్థం లేదని ఆయన చెప్పారు. అంబేద్కర్‌ని ఆర్థిక సామాజిక శాస్త్రవేత్తగా ప్రచారం చేయకుండా ఆయన గ్రంథాల్ని నిర్లక్ష్యం చేయటం వల్ల హిందూ సమాజం ఎన్ని విలువలు కోల్పోయిందో ఈనాడు

దళిత బహుజనులు ఆయనను అధ్యయనం చేయకుండా అంతకంటే ఎక్కువ కోల్పోతున్నారు. ఆయన అర్థశాస్త్రాన్ని చూసే కోణం హిందూ మార్క్సిస్టులకు అర్థంకాక ఆయన్ని కేవలం ఆర్థికశాస్త్ర పరిశోధకుడిగానే చెప్పటం వల్ల వారు సరైన జ్ఞానాన్ని అర్థశాస్త్రంలో పొందలేక పోయారు. భారతదేశంలో రాజకీయ అర్థశాస్త్రం సామాజిక పునాదుల మీద నిలబడి వుంది. అస్పృశ్యులు రూపాయి నుండి ఎందుకు దూరంగా నిలబడ్డారు? అనే విషయాన్ని చర్చించకుండా భారత అర్థశాస్త్రం ఒక్క అడుగు కూడా ముందుకు వెళ్ళలేదు. అర్థశాస్త్రానికి మూలభూతమైన అంశాల నుండి వారు ఎందుకు నెట్టబడ్డారు? బంగారం, భూమినుండి ఎలా నెట్టబడ్డారో అంతర్గర్భితంగా అంబేద్కర్ చర్చించారు.

అంబేద్కర్ పీఠికలు చాలా విలువైనవి. ఒక గ్రంథానికి ఉపోద్ఘాతం వ్రాసేటప్పుడు ఆయన ఆ గ్రంథసారాన్ని పిండి చూపించడానికి ప్రయత్నం చేస్తారు. ఆ గ్రంథంలో ఏమి చెప్పదలచుకున్నది నిర్మొహమాటంగా ముందే చెప్పేస్తారు. రచనల్లో ఆయనకు మార్మికత లేదు. స్పష్టమైన శైలి ఆయనది, ఏ విషయానికి సంబంధించైనా ఆయన మొదట ఆ భాషా సంపద మీద పట్టు సాధిస్తారు. ఆయన అత్యున్నతమైన గ్రంథాల్లో 'హిందూమతంలో చిక్కుముడులు (రిడిల్స్ ఆఫ్ హిందూయిజం)' ఒకటి. అది ఆయన మరణానంతరం గాని ముద్రణ కాలేదు. ఈ వ్యాసాలను బయటకు తీయటంలో వి.డబ్ల్యు. మూన్ కృషి అద్వితీయమైంది. 18-9-1981న అంబేద్కర్ కుటుంబం నుంచి ఆయన అముద్రిత గ్రంథాల్ని స్వాధీనం చేసుకున్నారు. ఆయన బ్రతికున్న కాలంలోనే ముద్రణ కావాల్సిన గ్రంథాలు అవి. డా॥బాబాసాహెబ్ అంబేద్కర్ సోర్స్ మెటీరియల్ పబ్లికేషన్ కమిటీ 1987 అక్టోబర్ 2న 'చిక్కుముడులు' గ్రంథాన్ని బయటకు తీసుకువచ్చింది. ఈ గ్రంథాన్ని ఎందుకు వ్రాశారో అంబేద్కర్ చెప్తూ హిందూ ఆధ్యాత్మికవాదంలో వున్న మార్మికతని ఇలా బయటపెట్టారు..."బ్రాహ్మణమత సిద్ధాంతాలుగా పరిగణనలో ఉన్న విశ్వాసాలను వ్యాఖ్యానించి బహిర్గతం చేసే గ్రంథం ఇది. బ్రాహ్మణులు తమను ఎలాంటి రొంపిలో ఉంచారో తెలుసుకోవలసిన హిందూజన సామాన్యాన్ని జాగృతులను చేసి వారిని హేతుబద్ధమైన ఆలోచనా మార్గంలోకి నడిపించడం ఈ గ్రంథం లక్ష్యం.

హిందూ నాగరికత సనాతనమైనది, నిత్యమైనది, మార్పులేనిది అనే అభిప్రాయాన్ని ప్రచారం చేశారు బ్రాహ్మణులు. హిందూ నాగరికత స్థిరమైనది అని చెప్తూ చాలామంది ఐరోపా పండితులు కూడా ఆ అభిప్రాయాన్ని బలపరిచారు. ఈ

అభిప్రాయం వాస్తవాలకు అనుగుణంగా లేదనీ, హిందూ సమాజం కాలగతిలో తీవ్రమైన మార్పులకు గురయ్యిందని ఈ గ్రంథం ద్వారా రుజువు చెయ్యడానికి పూనుకున్నాను. ఈ సందర్భంలో 'హింస నుంచి అహింసకు' (అహింస చిక్కుముడి) 'అహింస నుంచి మళ్ళీ హింసకు' అనే చిక్కుముడులను పోల్చి చూడండి. హిందూమతం సనాతనమైనది కాదని ప్రజలు తెలుసుకొనేలా చేయడమే నా కోరిక.'' (అంబేడ్కర్ రచనలు-ప్రసంగాలు-4, పేజి: ఉపోద్ఘాతం.) హిందూ బ్రాహ్మణవాదులు ఎవరూ తాము రచిస్తున్న బ్రాహ్మణవాదం గురించి చెప్పరు. ఒక పుస్తకానికి ఉపోద్ఘాతం ఎలా వ్రాయాలి? ముందు మాట ఎలా వ్రాయాలి? అనే ప్రాథమిక పాఠాలను భారతదేశ రచయితలకి అంబేడ్కర్ నేర్పించారు. పుస్తకాన్ని గురించి చెప్పేటప్పుడు తన్ను తాను పొగుడుకోవటం, అతిశయోక్తులు వల్లించడం అంబేడ్కర్ ఎప్పుడూ చేయలేదు. ఆయన విశ్లేషణలన్నీ శాస్త్రీయంగా వుంటాయి, ఆత్మవిశ్వాస పూరితంగా వుంటాయి. కారల్‌మార్క్స్ తాను చెప్పదలచుకున్న నూత్న ప్రతిపాదనలకు ఎన్ని ప్రమాణాలైతే చూపించారో అంబేడ్కర్ కూడా అంతకు మినుమిక్కిలి ప్రమాణబద్ధుడిగా కృతకృత్యులయ్యారు. ఆయనకు మూడు లక్షణాలు ప్రధానంగా వున్నాయి. ఒకటి, కాంట్-హెగెల్‌లా ఒక నిర్దిష్టమైన అధ్యయనం. రెండు, సోక్రటీస్-బుద్ధుడిలా ఒక ప్రవక్తకుండే తాత్వికప్రవచనం. మూడు, లెనిన్-మావో లాగా ప్రజాఉద్యమాల నిర్వహణ. ఈ మూడు లక్షణాలు వున్న మేథావులు మనకు అరుదు. వుంటే అధ్యయనం లేదా ప్రవచనం లేదా పోరాటం. ఈ మూడు అంశాలను ముప్పేటపేనిన ఒక గొప్ప మేథో సంపత్తి అంబేడ్కర్ సొంతం. ముఖ్యంగా బ్రాహ్మణసమాజ పరిణామం మీద బ్రాహ్మణులకే అంత అవగాహనలేదు. బ్రాహ్మణులు దేవుణ్ని వ్యాపార వస్తువుగా మార్చేవరకు ఎదిగిన క్రమాన్ని అంబేడ్కర్ చెప్పిన పద్ధతి ఎంతో చారిత్రక అవగాహనతో వుంది. ఈ విశ్లేషణ చూడండి... "బ్రాహ్మణులు ఎలా మారుతూ, మార్పులు చేస్తూ, దారి చేసుకుంటూ పోయారో గమనించాలి. ఒకప్పుడు వారు వైదిక దేవతలను కొలిచేవారు. తరువాత ఆ దేవతలను వదిలేసి అవైదిక దేవతలను కొలవడం మొదలుపెట్టారు. వేదాలలో పేర్కొన్న ఆ దేవతలంతా ఏరి? ఇంద్రుడెక్కడ? వరుణుడెక్కడ? బ్రహ్మ ఎక్కడ? మిత్రుడెక్కడ? - అని వారిని అడగవచ్చు. ఇప్పుడా దేవతలంతా వీరి దృష్టి నుంచి అదృశ్యులయ్యారు. ఎందుకంటే ఇప్పుడా ఇంద్రాది దేవతలను కొలవడం లాభదాయకంగా లేదు కనుక! బ్రాహ్మణులు వేదదేవతలను ఆరాధించడం వదిలి వెయ్యడమే కాదు, మహమ్మదీయ పీర్లను సేవించిన అనేక సందర్భాలూ ఉన్నాయి. ఈ సందర్భంలో ఒక స్పష్టమైన ఉదాహరణ చెబుతాను - బొంబాయి సమీపంలో

కల్యాణ్ దగ్గర గుట్టపైన 'బావామలాంగ్షా' అనబడే పీర్ (ముస్లిం మతగురువు) సమాధి ఉంది. అది చాలా ప్రఖ్యాతి గలది. ప్రతి సంవత్సరం అక్కడ ఉర్సు (జాతర) జరుగుతుంది. ఆ సందర్భంలో కానుకలు ఇవ్వడం కూడా ఉంటుంది. ఆ దర్గాలో పురోహితుడుగా వ్యవహరించే వ్యక్తి బ్రాహ్మణుడు. ముస్లింల దుస్తులు ధరించి అక్కడే కూచుని దక్షిణలు అందుకుంటుంటాడు. ఇంతా డబ్బు కోసమే చేస్తున్నాడు! మతమో గీతమో – బ్రాహ్మణునికి కావలసింది దక్షిణ! ఇలా బ్రాహ్మణులు మతాన్ని వ్యాపారంగా, వాణిజ్య విషయంగా మార్చేశారు. బ్రాహ్మణుల ఈ విశ్వాసరాహిత్యాన్ని యూదులకు వాళ్ళ దేవుని వల్ల గల విశ్వాసంతో పోల్చి చూడండి.'' (అంబేద్కర్ రచనలు–ప్రసంగాలు–పేజి: 5)

ఇటువంటి శాస్త్రీయమైన, చారిత్రకమైన విశ్లేషణలు భారతదేశంలో ఇవ్వగలిగిన చావ చాలా తక్కువ మందికి వుంటుంది. ఇక్కడ ఒక్కటే క్లిష్ట సమస్య. బ్రాహ్మణులను మనం విమర్శించామా ఇక మనల్ని అపకీర్తి పాలు చేయడం కోసం వాళ్లు సమాయత్తం అవుతారు. అన్ని కోణాల నుంచి మన వ్యక్తిత్వం మీద దాడిచేస్తారు. దాన్ని తట్టుకొని ముందుకెళ్ళే ధైర్యం ఆధునిక రాజకీయ యుగంలో ఒక్క అంబేద్కర్‌లోనే మనం చూస్తాం. ఈ సామర్థ్యం ఆయనకు విషయ సంపన్నత యిచ్చిన మేథస్సు నుండి ప్రభవించింది. తాను చెప్తున్నది సత్యం అనుకున్నప్పుడు, దానికి తగిన చారిత్రక ప్రమాణాలు దొరికినప్పుడు ఇక ఆయన వెనుకాడేవాడు కాదు. ఆయన ఆర్థికవ్యాపార వాణిజ్యశాస్త్రాలతో పాటు చరిత్ర చదవడంతో ఆయనకి ఒక విషయాన్ని చెప్పడంలో విస్తృతమైన జ్ఞానం, అవగాహన, అభివ్యక్తి వున్నాయి. ఎదుటి వ్యక్తిని జ్ఞానపరంగానే ఆయన అంచనా వేసారు గాని హోదాపరంగా, పదవిపరంగా, పేరు ప్రతిష్టల పరంగా ఆయన అంచనా వేయలేదు. అందుకనే సమకాలీన సమాజంలో అత్యంత ప్రతిష్ట గాంచిన గాంధీని, జిన్నాని ఆయన నిలవేయగలిగారు. ఆయన పుస్తకాన్ని ఆయన చూసేటప్పుడు కూడా ఆ పుస్తక స్థానాన్ని ఆయన నిర్ధిష్టంగా బేరీజు వేస్తారు. ఆయన ఉపన్యాసాలన్నీ గొప్ప పరిశోధనా గ్రంథాలే. ప్రతి ఉపన్యాసాన్ని, ప్రసంగ పాఠాన్ని రాసుకునే వెళ్ళేవారు. రాజకీయాలు నిత్యకృత్యంగా వుండేవాళ్ళు ఆ పద్ధతిని పాటించేవారు కాదు. ఎందుకంటే వాళ్ళు అనేక సందర్భాల్లో మాట మారుస్తుంటారు. నిర్ధుష్టమైన డాక్యుమెన్‌టేషన్ వాళ్ళకు తక్కువ. ఒక దీర్ఘకాలికమైన ప్రణాళికతో, సూత్రాలతో మాట్లాడిన అంబేద్కర్ ఆనాటి ఈనాటి రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయం. మౌఖికమైన సంభాషణని వ్రాతలోకి తెచ్చినప్పుడు అది నిర్ధుష్టంగా పరిపక్వం అవుతుంది. స్పష్టతకు వస్తుంది. విషయ ప్రతిపాదన, విషయ సమర్థన, గమ్యనిర్దేశం అన్నీ ఆయన

రచనలో ఒక క్రమంలో వుంటాయి. ఈ రచనా క్రమానికి ఆయన చదివిన విశ్వవిద్యాలయ విద్యాసంపత్తి, పరిశోధనా పద్ధతి ఎంతగానో ఉపకరించాయని మనం చెప్పుకోవచ్చు. నిజానికి మన భారతదేశంలో ఎందరో జాతీయ నాయకులు ఇతర దేశాల్లోనే చదివారు. కాని అంబేడ్కర్ క్రమశిక్షణ వారికి రాలేదు. ఆయన ప్రపంచంలో వున్న సామాజిక తాత్విక వ్యవస్థల యొక్క పరిణామాలన్నిటినీ ఒక కాలక్రమ పద్ధతిలో చదువుకున్నారు. ప్రజాస్వామ్య వాదం, జాతీయ వాదం, నియంతృత్వ వాదం, సామూహిక వాదం, తర్కం, మానవతా వాదం, మానవ వాదం, మానవ పరిణామ వాదం, ఉదారవాదం, సామ్యవాదం వంటి అనేక వాదాల ప్రభావాలు సమాజం మీద ఎలా వున్నాయి? వాటి వల్ల సమాజాలు ఎలా పరిణామం చెందాయి? ఈ వాదాల వెలుగులో భారతీయ సమాజాన్ని మనం ఎలా పునర్నిర్మించుకోవాలి? ఏవి నిరాకరించదగినవి, ఏవి స్వీకరించ దగినవి? ఈ రకమైన పరిశీలనలో అంబేడ్కర్ ఎంతో పరిణితి సాధించారు. ఆయన జీవనచిత్రాలను గీసిన ధనంజయ్‌కీర్, డబ్ల్యూ.ఎన్. కుబేర్, డా॥జాతవ, ఎండ్లూరి చిన్నయ్య మొదలగు వారందరూ ఆయన జీవితంలోని వైవిధ్యాన్ని, తీవ్రతని, సంఘర్షణని సమాజం ముందు సవివరంగా వుంచారు. డా॥జాతవ ఒక్క అడుగు ముందుకు వేసి డా॥బి.ఆర్.అంబేడ్కర్ తత్వశాస్త్రాన్ని విస్తృతంగా చర్చించారు. తెలుగులో అంబేడ్కర్ తత్వశాస్త్రం మీద నిర్మాణాత్మకమైన పరిశోధన జరగవలసి వుంది. దానికి ఈ గ్రంథం ప్రేరణ అవుతుందనే తపన నాకుంది.

అనేక చారిత్రక కారణాల వల్ల మార్క్సుమీద జరిగినంత తాత్విక చర్చ తెలుగునేలలో అంబేడ్కర్ మీద జరగలేదు. ఒక అంతర్జాతీయ స్థాయిలో అంబేడ్కర్‌ని గుర్తించడానికి హిందూ మేథావులు ఇప్పటికీ నిరాకరిస్తూనే వున్నారు. ఈ గ్రంథంలోకి చొచ్చుకొని పోయి ఇందులోని చర్చలో పాల్గొనగలిగితే హిందూ మేథావుల కులతత్వ మేథో వక్రభాష్యాలకు దళిత బహుజనులు తగిన సమాధానం చెప్పగలుగుతారనే ఆశ నాకుంది. అందుకనే ఈ గ్రంథాన్ని ఒక పాఠ్య గ్రంథంలా కాక ఒక విశ్లేషణాత్మక గ్రంథంగా వ్రాయడం జరిగింది.

దళితులు హిందూమతం నుండి బయటపడి ఏ మతం తీసుకోవాలి? ఇదీ అంబేడ్కర్ ఆలోచనలోని ప్రధాన పార్శ్వం. దళితుల మొత్తం జీవన వ్యవస్థకు మూలభూతమైన అంశం ఇదే. ఈ సమస్యను చాలా లోతుగా ఆలోచించిన ఆయన బౌద్ధ స్వీకార నిర్ణయ పూర్వాపరాల చర్చ ఈ గ్రంథంలో విశ్లేషణాత్మకంగా జరిగింది. ఈ చర్చ ఈనాటి మధ్యతరగతి దళితుల ఊగిసలాట, ఆలోచనలకు తెరదించి ఒక

దిశానిర్దేశం చేయగలుగుతుంది. దళితుల్లో మధ్యతరగతి రూపొందే కొద్దీ నయా బ్రాహ్మణవాదం, నయా వలసవాదం ప్రభావాలు వీరి మీద పడుతున్నాయి. ఏ జాతి అయినా ఎప్పటికప్పుడు తనను తాను సమీక్షించుకోవాల్సిందే. తాత్వికంగా సమీక్షించుకోవడం వల్ల మరింతగా జాతి బలపడుతుంది.

అంబేద్కర్ ఒక తాత్విక విశ్వవిద్యాలయం. సోక్రటీస్ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన త్యాగధనుడు. ఆయనను విశ్వజనీనం చేసినవాడు ప్లేటో. ముగ్గురి సమన్వయంతో పాటు ఐరోపా, ఆసియాలకు దారికట్టిన బుద్ధుడు. ఈ నలుగురి సిద్ధాంతాలు, ఆశయాల సమన్వయంతో సాగే ఈ పుస్తకం మీకు ఒక కరదీపికగా వుంటుందని ఆశిస్తున్నాను.

– కత్తి పద్మారావు

లుంబినీవనం

15-12-2005

# అంబేడ్కర్ తత్వశాస్త్రం
## (సోక్రటీస్, బుద్ధుడు, ప్లేటో, అంబేడ్కర్ తులనాత్మక అధ్యయనం)

బాబాసాహెబ్ డా॥ బి.ఆర్.అంబేద్కర్ వ్యక్తిత్వం బహుముఖమైనది. ప్రధానంగా అయన తాత్వికులు. తత్వశాస్త్ర అధ్యయనంలో ప్రసిద్ధుడైన వ్యక్తి మిగిలిన రంగాల్లో కూడా అదే సామర్థ్యాన్ని పొందేవరకు ఆగడు, నిద్రపోడు. తాత్వికుడైన వ్యక్తి ముందు తన్నుతాను తెలుసుకుంటాడు. తరువాత తన చుట్టూవున్న సమాజాన్ని కూడా తెలుసుకుంటాడు. తనకి, సమాజానికి ఉండే అంతఃసంబంధాలను అధ్యయనం చేస్తాడు. సమాజానికి అంతఃప్రకృతైన రాజ్యాన్ని, దాని అంగమైన ప్రభుత్వాన్ని, వాటి పునాదుల్ని పరిశోధిస్తాడు. వాటికి, తనకి వుండే వైరుధ్యాన్ని బయటకు తీస్తాడు. ఇదంతా నిరంతరంగా సాగిస్తాడు. ఈ దృష్టితో చూసినపుడు భారతావనిలో బుద్ధుని తరువాత అంత లోతైన వ్యక్తిత్వం అంబేద్కర్‌దే.

## సోక్రటీస్ స్థాయిలో అంబేడ్కర్

పోల్చితే అత్యున్నత గ్రీకు తత్వవేత్త సోక్రటీస్ స్థాయిలో అంబేద్కర్ మనకు కనిపిస్తారు. సోక్రటీసులో వున్న ప్రశ్న, ప్లేటోలో వున్న రచనా సమర్థత అంబేద్కర్‌లో మనకు కనిపిస్తాయి. 'జ్ఞానవంతుడైనవాడు తాను తెలుసుకున్నది ఇతరులకు చెప్పకపోతే మూర్ఖుడవుతాడు' అనే సత్యాన్ని సోక్రటీస్ చెప్పాడు. అందుకు రాజ్యానికి, దేశానికి భయపడని నిర్భీతితత్వాన్ని ఆయన ప్రదర్శించాడు. అదే తత్వం అంబేద్కర్‌లో మనకు కనిపిస్తుంది. అందుకు తత్వచింతన, సత్యాన్వేషణ, ధీశక్తి, శాస్త్రీయ దృక్పథం, హేతుబద్ధత అవసరం. వాటిని సోక్రటీస్ స్థాయిలో ఆధునిక యుగంలో వ్యక్తీకరించిన వారు డా॥బి.ఆర్.అంబేద్కర్.

ఒక తాత్వికుడు తన కాలానికి ఎదురుతిరుగుతాడు. సమకాలీన సమాజం అతని వాక్కుల్ని, చర్యల్ని నిరసిస్తుంది. అతను దానికి ఎదురీది సత్యాన్ని చాటిచెప్తాడు. సోక్రటీస్ ఏవిధంగా సామాజిక స్తబ్ధతను ఛేదించి సమాజాన్ని కదలికలోకి తెచ్చాడో, అదే క్రమాన్ని అంబేద్కర్ కూడా ఎక్కడా రాజీపడకుండా అనుసరించారు. సోక్రటీస్ మీద నిందలు వేశారు, అంబేడ్కర్ మీద కూడా నిందలు వేశారు. ఏథెన్స్ రాజ్యాధిపతులు

సోక్రటీస్‌ని, ఆయన అవిధేయతను శిక్షించడానికి పూనుకున్నారు. అంబేద్కర్ కులం మీద వేసిన ప్రశ్నను, ఆయన హిందూ మత వ్యవస్థను రద్దుచేయడానికి ఇచ్చిన పిలుపును హిందూ సమాజం తప్పుపట్టింది. సోక్రటీస్ కాలం క్రీ.పూ. 6వ శతాబ్దం, అంబేద్కర్ కాలం క్రీ.శ. 20వ శతాబ్దం. 2,500 సంవత్సరాల తర్వాత భారతదేశంలో సోక్రటీస్ అంతటి వివేకవంతుడు ఆవిర్భవించాడు. తన కర్తవ్యం పట్ల, తన హేతుదృక్పథం పట్ల నిష్కర్షగా వుండే ఒక జ్ఞానపిపాసి, ఒక అచంచల వివేకి, తనకు తానుగా మల్చుకొన్నవాడిగా అంబేద్కర్ దర్శితమయ్యారు. అందుకే అంబేద్కర్ వ్యక్తిత్వం ఈనాటి భారత సమాజానికి ఒక ఆదర్శం.

## అంబేద్కర్ తాత్విక మూలం - సామాజిక వ్యథ

అంబేద్కర్ తాత్వికతకు మూలం సామాజిక వ్యథ. చీకటి కుహరాల్లో వేల సంవత్సరాలుగా జీవిస్తున్న అణగారిన సామాజిక జీవుల వేదనా స్వరం ఆయన తాత్విక శృతి. ఆయనది సౌందర్యోపాసన కాదు, సామాజికేతరమైన మాయావాదం కాదు. సత్యం కోసం శోధన. న్యాయం కోసం సమరభేరి. తాత్వికుడు ఆవేశపరుడౌతాడా! అంటే ఆయనది ధర్మాగ్రహం అని చెప్పవచ్చు. మొత్తం హిందూ సమాజంలో మానవత్వానికి రూపుగట్టిన ఒక్క వ్యక్తిత్వాన్ని కూడా దర్శించలేని ద్వేషభావం ఆయనకు గోచరించింది. అందుకే ఆయన తన వ్యక్తిత్వ రూపకల్పనకు సంసిద్ధుడైయ్యారు. వ్యతిరేకిస్తున్న సమాజాన్ని ఎదిరించినాసరే. మనిషిని, మానవత్వాన్ని తనకు తానుగా రూపుదిద్దే ఒక వ్యక్తిత్వ శిల్పాన్ని అంబేద్కర్ ప్రపంచ తాత్విక అధ్యయన అవగాహనల నుండి సంతరించుకున్నారు. అందుకే గ్రీకు తత్వవేత్త సోక్రటీస్‌లో వున్న మహోన్నత వ్యక్తిత్వం అంబేద్కర్‌లో మనకు సాక్షాత్కరిస్తుంది. అంత పరిపూర్ణమైన వ్యక్తి బుద్ధుని తర్వాత మనకు భారతదేశంలో కనిపించదు.

## ప్లేటోలా మనోవిశ్లేషకుడు

అంబేద్కర్‌లోని మరొక కోణం సామాజిక వ్యక్తిత్వ మనోవిశ్లేషణ. ఈ ప్రత్యేకతను ప్లేటోలోని రచనావైవిధ్యం, జ్ఞానతృష్ణ, సంభాషణా ప్రావీణ్యత, అంతరాంతర పరిశీలనల నుండి ఆయన సంతరించుకున్నారు.

## వ్యక్తిత్వ శిల్పం

అంబేద్కర్‌కు సత్యదర్శనీయత పట్లవున్న తపన ఆయన్ని నిరంతర అన్వేషిగా మార్చింది. భారతదేశ నైతిక, సామాజిక వ్యక్తిత్వ పునాదుల్ని రాజకీయ ప్రజాస్వామ్యం

నుండి నిర్మించడంలో ఆయన ఒక సిర్దుష్టమైన పాత్రను నిర్వహించారు. ఆయన మేథోసంపద, పరిశీలనా పద్ధతి, చరిత్ర-సంస్కృతి పట్ల ఆయనకున్న నిబద్ధత ఆయనను మానవతావాద దార్శనికుడిగా మనముందు నిలబెడతాయి. ఒక తాత్వికుడు మాట్లాడిన మాటల్లోని సత్యబలాన్ని బట్టి, వాదనా సామర్థ్యాన్ని బట్టి, పదజాల ప్రయోగాన్ని బట్టి ప్రత్యర్థులు అతన్ని గుర్తించడాన్ని బట్టి, అనుకరించడాన్ని బట్టి అతని వ్యక్తిత్వాన్ని మనం నిర్ణయించవచ్చును.

## ఒత్తిడులకు లొంగని తాత్వికుడు

ఏథెన్స్‌లో సోక్రటీస్ ఎదుర్కొన్న స్థాయిలో తన సమకాలీన సమాజాన్ని అంబేద్కర్ ఇక్కడ ఎదుర్కొన్నారు. ఒక మనిషి వ్యక్తిత్వ పరంగా మరణశిక్ష విధించడానికి అర్హమైన స్థాయికి తాత్విక రంగంలో చేరడం ఒక దశ. ఈ స్థాయికి సోక్రటీస్ చేరుకున్నాడు. హిందూ సమాజం కూడా అంబేద్కర్ పట్ల ఈ దారుణమైన ప్రవర్తనను కనపర్చింది. సోక్రటీస్‌కి విధించిన మరణశిక్ష విధించలేదు, కాని ఆయన వ్యక్తిత్వం పట్ల అంతే నిషేధాన్ని పాటించింది. తత్వశాస్త్రానికి మూలబీజమైన మానవ దుఃఖనివారణ పట్ల సోక్రటీస్ ఎంత వేదన పడ్డాడో, అంబేద్కరూ అంత వేదన పడ్డాడు. దుఃఖం ఆయా సమాజాల్లో భిన్నరూపాలలో వుంటుంది. వ్యక్తిగతమైన దుఃఖాన్ని అధిగమించి, సామాజిక దుఃఖాన్ని గుర్తించి, దాని నివారణకోసం సిద్ధాంత పరంగా, ఆచరణపరంగా కృషిచేసినవారు సోక్రటీస్, అంబేద్కరు. తాత్విక స్థాయిలో అసాధారణమైన ఒత్తిడులు వచ్చినా లొంగలేదు వారు.

ఉన్నతశ్రేణి తాత్వికులు సమకాలీనంలో ఎదురైన రాజకీయ భావజాల నియంత్రణకు కూడా లొంగరు. ఎంత క్లిష్టతరమైన పరిస్థితులు వచ్చినా వారు సత్య నిరూఢత కోసం ముందడుగు వేస్తారు. ఆధునిక భారతంలో సోక్రటీస్ స్థాయిలో సత్యం కోసం నిలబడినవాడు డా॥ బి.ఆర్.అంబేద్కర్ అనుటలో సందేహంలేదు.

## బహుముఖ వ్యక్తిత్వం

ఇక్కడి నుండే ఆయన బహుముఖ వ్యక్తిత్వం ప్రారంభం అవుతుంది. హిందూ సమాజాన్ని పునర్నిర్మించాలనే ఆయన ప్రకటన ఐదువేల సంవత్సరాల సామాజిక వ్యవస్థకి ఛాలెంజ్ విసిరింది. ఎప్పుడూ జీవన వ్యవస్థలో 100కి 80 మంది సమాజంతో రాజీపడతారు. ఆ వ్యవస్థని శిథిలం చేయడానికి ఇష్టపడరు. అయితే తత్వవేత్తలు తాము నివసిస్తున్న సమాజంలో 100కి 90 మందికి దుఃఖం కల్గిస్తున్న అంశాన్ని

తొలగించి దాని స్థానంలో కొత్త, పురోగమన అంశాలను చేర్చడానికి వెనుకాడరు. అయితే ఆ క్రమం తమ కాలంలోనే జరగాలని వారు అనుకోరు. గ్రీకులు ఆనాడే పాడిన తమ పాటల్లో ఇలా బలంగా ఆశించారు:

"Equality, which knitteth friends to friends,
Cities to cities, allies unto allies.
Man's law of nature is equality

Measures for men equality ordained
Meting of weights and number she assigned."[1]

మనిషిలో వుండే ఆత్మీయసూత్రాన్ని, స్నేహబంధాన్ని ఎంతో ఔన్నత్యంతో ఆనాడు వారు చెప్పగలిగారు. ఆదిభారతీయులు తమ పాటల్లో ఇటువంటి భావాలనే ఎన్నో వ్యక్తం చేశారు. నిజానికి అంబేద్కర్ వచ్చిన తర్వాతే భారతీయ తత్వశాస్త్రం సరైన మదింపుకు గురైంది. ఆయన మానవతాదర్శన దృక్పథం నుంచి భారతీయ తత్వశాస్త్రాన్ని విశ్లేషించారు.

## గ్రీకు తత్వవేత్తలు - అంబేడ్కర్

అంబేద్కర్ తన మేధోసంపన్నత నుంచి, సామాజిక వాస్తవికత నుంచి భారతీయ తత్వశాస్త్రాన్ని చూశారు. అందుకే ఆయన ఆలోచనల్లో గ్రీకు తత్వవేత్తల ఆలోచనలు సమర్థవంతంగా ప్రతిఫలించాయి. ఒక్క సోక్రటీసునేకాదు, సోక్రటీసుకు ముందటి వాదాలను కూడా అంబేద్కర్ విశాల దృక్పథంతో అవగాహన చేసుకున్నారు.

ఆర్.ఆర్.బోలే భారతదేశంలోని అంబేద్కర్‌వాదుల్లో ప్రసిద్ధులు. 'భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్' అనే లోకాండే గ్రంథానికి పీఠిక రాస్తూ ఈ నిర్వచనం చేశారు... "ఒక వ్యక్తి సమకాలీనంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలంటే, అదీ హిందూ సమాజంలో ఎంతో వ్యక్తిత్వ నిష్టతో చేసినపుడే అది సాధ్యమౌతుంది." అంబేద్కర్ అంకిత భావం, జ్ఞాన దర్శనం, జ్ఞాన సంపత్తి, లిఖిత శిల్పం, అభివ్యక్తి ప్రావీణ్యత ఆయనకు ఒక వినూత్న రూపాన్ని కల్పించాయి. ఇతరులపై దుష్ప్రభావం చూపే భావజాలం ఎంత ప్రచారంలో వున్నా, దాన్ని నిషేధించవల్సి వుందని ఆయన మనుస్మృతిని దగ్ధంచేశారు. లోకాండే పుస్తకానికి రాసిన పీఠికలో ఆర్.ఆర్.బోలే ఒక్క మాటలో ఆయన్ను "...towering figure, of an astonishingly un-

1. A History of Political Theory, George H.Sabine, Thomas L. Thorson, Page: 39.

canny foresight, who manytimes lashed out against the social and economic inequality and the wretched Hindu Varnashram in this country."[2] అని ప్రశంసించారు.

## భావజాలంపై యుద్ధప్రకటన

సామాజిక ప్రజాస్వామ్య వ్యవస్థ నెలకొల్పాలనే ఆశయంతో అంబేద్కర్ మనుస్మృతిని దగ్ధంచేశారు. ఈ చర్య వలన ఆయన భావజాల రంగంపై జరిపిన యుద్ధప్రకటన ముందుకు వస్తుంది. బుద్ధుడు రాజ్యాన్ని నిరాకరించి సన్యాసాన్ని పుచ్చుకొన్నంత బలమైన చర్య ఇది. దీనితో హిందూ సామ్రాజ్యవాదం యొక్క ఆయువుపట్టును ఆయన నిరాకరించినట్టైంది. అంతే! హిందూ భావజాలరంగ యోధులంతా ఆయన ఎదురుగా నిలబడ్డారు. అంతటితో ఆయన తాత్విక యుద్ధభేరి మ్రోగించినట్టైంది. అప్పటివరకు శూద్ర, అతిశూద్రులు బ్రాహ్మణవాదంపై సమరానికి సిద్ధపడలేదు. అందుకే ఆర్.ఆర్ బోలే ఆయన్ని అత్యున్నత శిఖరాగ్ర వ్యక్తిత్వమని కొనియాడటం జరిగింది. ఎవరికీ లొంగని, ఏ విషయంలోను తలవంచని ఒక మహోన్నత వ్యక్తిత్వరూపం 1891లో భారతదేశానికి లభ్యమైంది. అందుకే బుద్ధునితో, సోక్రటీస్‌తో అంబేద్కర్‌ని పోల్చి ఇక్కడ చర్చిస్తున్నాం.

గ్రీకు తత్వశాస్త్రంలో సోక్రటీస్ ముందుకు తెచ్చిన 'ప్రశ్న' భారతీయ తత్వశాస్త్రంలో కూడా ఒకనాడు సుప్రసిద్ధంగా వెలుగొందింది. తాత్విక అంశాలన్నీ ప్రశ్నకు గురిజేయబడ్డాయి. ఆత్మ, పరమాత్మలకు సంబంధించి జరిగినంత చర్చ సామాజిక అసమానతలపై బుద్ధుని తర్వాత హిందూ భావజాల రంగంలో జరగలేదు, జరగనివ్వలేదు. ఇక్కడే అంబేద్కర్ గ్రీకు ఫిలాసఫీలోవున్న అంతఃశక్తిని, బుద్ధుని తత్వశాస్త్రంలో ఆచరణశక్తిని సమన్వయించి, నూత్న దృక్పథాన్ని భారతీయులకు అందించారు. ఆ జ్ఞాన ప్రపంచాన్ని నిర్లక్ష్యం చేసిన భారతీయులు ఇంకా మనోవైకల్యం చెందే వున్నారు. ఒక వ్యక్తి మీద నిర్లక్ష్యం, ఒక కులంపట్ల నిర్లక్ష్యంతో జ్ఞానాన్ని కోల్పోవటం భారతీయుల్లోనే మనం చూస్తాం. జ్ఞానం సామాజిక జన్యం. సామాజిక జీవులే నిజమైన జ్ఞానసంపన్నులవుతారు. వారు సమాజ దౌర్భల్యాలకు లొంగరు. సమాజం వారిపై దుష్ప్రభావాన్ని చూపినపుడు సమాజాన్ని వారు ఎదిరించి, నిలబడి తమ వ్యక్తిత్వాన్ని నిలుపుకుంటారు. అందుకే వారు సామాజిక బోధకులు కాగలుగుతున్నారు.

---

2. Bhimrao Ramji Ambedkar - A Study in Social Democracy, G.S Lokhande, Page: Foreword.



A.C No. 75,521

సోక్రటీస్ స్థాయిలో అంబేడ్కర్ ఎదగడానికి కారణం ఈ జిజ్ఞాసే, ఈ జ్ఞానతృష్ణే, ఈ నిర్మాణదక్షతే. ఆయన్ని ఈ గుణాలే మరో చరిత్ర నిర్మాతగా మలిచాయి. అంబేడ్కర్ భారతదేశంలో పరిశోధన ప్రారంభించక ముందు చరిత్ర, తత్వశాస్త్రం, సామాజిక శాస్త్రం సాంప్రదాయకంగా నడిచేవి. ఎప్పుడైతే ఆయన తన పరిశోధనను ప్రారంభించారో, అప్పటి నుండి సత్యదృష్టి, నూత్న గవేషణ ప్రారంభమైనాయి. అప్పటి వరకు మెదడులమీద పెత్తనం చేస్తున్న సాంప్రదాయక భావజాలం మొత్తాన్ని ఆయన పారద్రోలారు. శాస్త్రీయ దృక్పథానికి ఆయన పాదులు వేయడమేగాక ఊహాత్మకమైన చరిత్రను ఆయన నిరాకరించారు.

బౌద్ధం ఆయన పునర్వివేచనతో జీవాన్ని పూన్చుకుంది. మేథోవ్యవసాయం అంబేడ్కర్‌తోనే ఆధునిక భారతదేశంలో ప్రారంభమైంది. బీళ్ళు బీళ్ళుగా ఆలోచనలు మెదడుల్లో చిట్టెం కట్టుకుపోయినప్పుడు వాటిని దున్ని చాళ్ళుచేసి నీరు పెట్టి కొత్త విత్తనాలు వేశారు అంబేడ్కర్. ఈ క్రమాన్ని అంబేడ్కర్ మీద లోతైన పరిశోధన చేసిన లోకాండే తన 'భీమ్‌రావ్ రామ్‌జీ అంబేడ్కర్' గ్రంథంలో ఇలా విశ్లేషించారు:

"His experiences did not embitter Dr.Ambedkar against Hindus. But he worked actively against Hinduism, that is Brahmanism, because it stood in the way of the establishment of an egalitarian society. The aim of human society must be to enable every person to lead a rich, all round life involving as much the cultivation of the mind as also the satisfaction of basic physical wants. To create a cultured mind, the promotion of Pradnya, i.e, true knowledge, Maitri, Sila and Karuna are essential. The combination of Pradnya, Sila, Karuna and Maitri is called Saddhamma. To him Saddhamma meant the demolition of all social barriers between man and man; it also meant, that worth and not birth is the measure of man and must promote equality between man and man. Saddhamma kindles in man the spirit of brotherhood and brotherhood of men is morality. This is the way of life based on liberty, equality and fraternity. Thus Saddhamma is a cornerstone for a Government based on social democracy."[3]

("అంబేడ్కర్ పొందిన అనుభవాలు ఆయనను హిందువులకు వ్యతిరేకంగా చేయలేదు. కానీ ఆయన హిందూవాదానికి, అంటే బ్రాహ్మణవాదానికి వ్యతిరేకంగా

---

3. Bhimrao Ramji Ambedkar - A Study in Social Democracy, G.S Lokhande, Page: 19.

తీవ్ర కృషి చేశారు. ఎందుకంటే సమసమాజానికి ఆ వాదం పెద్ద అడ్డంకి. బుద్ధి వికసించి అన్ని భౌతిక అవసరాలు తీరే విధంగా వున్న సంపూర్ణ మానవుని సృష్టించడమే ప్రతి సమాజపు లక్ష్యం. ప్రజ్ఞ అంటే మంచి జ్ఞానాన్ని ప్రోత్సహించడం. మైత్రి, శీల, కరుణ వంటివన్నీ వికసిత బుద్ధికి అవసరం. ప్రజ్ఞ, శీలం, కరుణ, మైత్రిల కలయికనే సద్ధమ్మమని పిలుస్తాము. మనిషికి మనిషికి మధ్య వున్న అన్ని సామాజిక అడ్డంకులనూ తొలగించేదే ఆయన దృష్టిలో సద్ధమ్మం; మనిషి విలువ కొలమానం అవ్వాలి. మనిషి పుట్టుక కాదని చెప్పదే సద్ధమ్మం. మనుష్యుల మధ్య సమానత్వాన్ని ప్రోత్సహించేదే సద్ధమ్మం. మానవునిలో సౌభ్రాతృత్వాన్ని సద్ధమ్మం కలిగిస్తుంది. మానవుల్లోని సౌభ్రాతృత్వాన్నే నైతికత అని అంటాం. ఇదే స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం పునాదిపై ఆధారపడ్డ జీవనవిధానం. అందువల్ల సామాజిక ప్రజాస్వామ్యంపై ఆధారపడ్డ ప్రభుత్వానికి సద్ధమ్మం పునాదిరాయి.")

అంబేద్కర్ తన జీవితంలో శీలానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. మైత్రీ బంధాన్ని ఆయన ఆచరించి చూపారు. కరుణ ఆయన్ని నడిపించే శక్తి. బుద్ధుని మార్గాన్ని ఆయన అనుసరించకముందే ఆయనలో ఈ లక్షణాలన్నీ వున్నాయి. ఆయన ఆ లక్షణాలను బౌద్ధానికి సమన్వయించారు. అంబేద్కర్ తన మేథస్సుని నిరంతరం సాగు చేసేవారు. ఏ వ్యక్తి అయినా ఇతరుల మాటలే వల్లిస్తే బోధకుడు కాలేడు. తన్నుతాను సాగు చేసుకోవలసి వుంది. ఈనాడు మానసిక శాస్త్రంలో అత్యున్నతంగా ముందుకు వస్తున్న Learning, Self-discipline అనే అంశాల్ని ఆయన దినకృత్యంగా ఆచరించారు.

చదవడం వేరు, అధ్యయనం చేయడం వేరు. అంబేద్కర్ అధ్యయనానికే ప్రాధాన్యత ఇచ్చారు. అధ్యయనం అంటే మనం చదువుతున్న అంశాలకు ఎదురీదడం. అవి సత్యం కాకపోతే వాటిని నిరాకరించే సత్తువను కల్గివుండటం. అంబేద్కర్ సమకాలీనంలో చాలామంది చదువరులు వున్నారు కాని వారు నూత్న సిద్ధాంతాలు చేయలేకపోయారు. తత్వశాస్త్ర చరిత్రకారులు వేరు, వారు తత్వశాస్త్రాన్ని క్రోడీకరిస్తారు. సర్వేపల్లి రాధాకృష్ణన్, దాసుగుప్తా వంటివారు తత్వశాస్త్రాన్ని క్రోడీకరించారు. పాశ్చాత్యుల్లో చూసినపుడు విల్‌డురంట్ వంటి వారు. వీరు నూత్న సిద్ధాంతాలు చేయరు, అయితే వ్యాఖ్యానిస్తారు, విశ్లేషిస్తారు, సమన్వయిస్తారు. ఒక దశలో సోక్రటీస్ తత్వవేత్తా? కాదా? అనే చర్చ వచ్చింది. కొందరు వాది అన్నారు, కొందరు ప్రతివాది అన్నారు. వాద ప్రతివాదాలు కూడా తత్వశాస్త్రం కాదు. తత్వశాస్త్ర ప్రాదుర్భవానికి పునాదులు వాద ప్రతివాదాల నుండి పుడతాయి. ఈ పని చేసినవాడు సోక్రటీస్.

సోక్రటీస్‌లోని నిర్భయత్వం అంబేద్కర్‌లో కనిపిస్తుంది. " Dr. Ambedkar fought for human rights and social democracy till the end."[4]

## సత్యాన్ని నిర్భయంగా చెప్పగలవాడే తత్వవేత్త

'అంబేద్కరును ఎందుకు సోక్రటీస్‌తో పోల్చడం?' అని కొందరు అనవచ్చు. ఆనాటి ఏథెన్స్ నగరంలో సోక్రటీస్ కొన్ని ప్రశ్నలు వేశాడు. దానికి పౌరసమాజం, ప్రభుత్వం ఆగ్రహించాయి. అంబేద్కర్ బ్రాహ్మణవాద సమాజం మీద, దాని లిఖిత సాహిత్యం మీద అంతే తీవ్రంగా ప్రశ్నలు వేశారు. వారి మూల గ్రంథమైన 'భగవద్గీత'ను అదే లిఖిత సాహిత్యంతో ఎదుర్కొన్నారు. భగవద్గీతకు శంకరాచార్యులు, రామానుజాచార్యులు, మధ్వాచార్యులు వ్యాఖ్యానాలు రాశారు. ఆధునిక రాజకీయవేత్త తిలక్ కూడా వ్యాఖ్యానం చేశాడు. అంబేద్కర్ మాత్రం ఇది వ్యాఖ్యానించడానికి తగని గ్రంథం అన్నారు. ఇక్కడ ఆయనలో సోక్రటీస్ వ్యక్తిత్వం కనబడుతుంది. అంటే అంతవరకు అనూచానంగా ఒక అబద్ధం చలామణిలో ఉంటుంది. 'ఇందరు మేథావులు ఈ అబద్ధాన్ని చెప్తున్నారు. నేను ఖండించగలనా? ఖండిస్తే ప్రజలు నమ్ముతారా?' అనే శంకలేకుండా సత్యాన్ని వాక్రుచ్చేవాడే నిజమైన తత్వవేత్త. అందుకే ఆధునిక మనోవిజ్ఞానశాస్త్రం ఒక వ్యక్తిత్వనిరూపణకు చెప్తున్న ఐదు అంశాలు అంబేద్కర్‌లో మనకు కనిపిస్తాయి. శీలం, అంకితభావం, నిబద్ధత, కరుణ, ధైర్యం. ఈ ఐదు లక్షణాలు ఒకదానికి ఒకటి పరస్పర సంబంధితాలు. ధైర్యంలేని వ్యక్తిత్వం నిస్సారం అవుతుంది. వ్యక్తిత్వంలేని ధైర్యం అభాసుపాలవుతుంది. అంకిత భావం, ఆత్మవిశ్వాసం ఒక వ్యక్తిని తాత్వికునిగా మలుస్తాయి.

అంబేద్కర్‌లోని ఆత్మవిశ్వాసం ఆయన నిర్భయ వ్యక్తీకరణకు మూలమై ఆయనను ఆధునిక సోక్రటీస్‌గా మన ముందు నిలబెడుతుంది. సోక్రటీస్ వ్యక్తిత్వ నిరూపణ గురించి ఆనాడే మాట్లాడాడు. శాస్త్రం తప్పటడుగులు వేస్తున్న కాలంలో, క్రీ.పూ. 6వ శతాబ్దంలో తత్వశాస్త్రం పరిపక్వం అవుతున్న రోజుల్లో ఆయన భాషించాడు. ఆయన ముందటి ఆలోచనాపరులు ప్రాథమిక భావజాలాన్ని చర్వితచరణంగా, అసంపూర్ణంగా చెప్తూ వెళ్ళారు.

## మేథోనగరం

ఈ సందర్భంలో తత్వశాస్త్ర చరిత్రకారుడు విల్‌డురంట్ 'సోక్రటీస్ వెయ్యి ప్రశ్నలు లేవనెత్తాడు' అని అన్నాడు. 'ఆ వెయ్యి ప్రశ్నలకు ఆనాడు ఆయన సమాధానం

4. Ibid, Page: ix.

చెప్పఁగపోయినా వందలాది సంవత్సరాలు అవి ప్రపంచంలో అనేక మెదడుల్లో పడి మొలకలెత్తి గొప్ప భావజాల వృక్షసంపదను, ఫలసంపత్తినిచ్చి తత్వశాస్త్ర ఉద్యానవనాలను సృష్టించగల్గింది' అన్నాడు. అనాడు ప్రపంచ తత్వశాస్త్రానికి ముఖ్యపట్టణంగా ఏథెన్స్ నగరం చెలామణి అవుతోంది. అంటే అది సోక్రటీస్ నిర్భయంగా వెలువరించిన ప్రశ్నల గుంపుల వల్లనే జరిగింది. ప్రశ్న అంటే సోక్రటీస్ అయ్యాడు. విల్‌డురంట్ ఈ సందర్భంగా ఏథెన్స్ నగరాన్ని 'ఇంటలెక్చువల్ కాపిటల్' అని సంబోధించడం సముచితమనిపిస్తుంది. తనకు ముందున్న మతమౌఢ్యాన్ని ఛేదించి ప్రకృతికి, సమాజానికి ఉండే కార్యకారణ సంబంధాన్ని అన్వేషించే క్రమాన్ని సోక్రటీస్ ఉత్తేజపరిచారు. ఈ క్రమాన్ని మనం పరిశీలిస్తే క్రీ.శ.20వ శతాబ్దిలో భావజాలపరంగా భారతదేశం చీకటి కుహరాల్లో వుంది. క్రీ.పూ.6వ శతాబ్దిలో బుద్ధుని వంటి తాత్వికుణ్ణి అందించిన భారతదేశం మళ్ళీ ఎంతో వెనక్కి వెళ్లింది. అందుకే సోక్రటీస్‌లా అంబేద్కర్ వెయ్యి ప్రశ్నలు వేయవలసివచ్చింది. సమాధానాలు చెప్పవలసి వచ్చింది. అంబేద్కర్ ఆధునిక తత్వవేత్తగా ప్రశ్నలు వేయడమే కాదు, సమాధానాలు కూడా చెప్పారు. అయితే ప్రపంచం ఆయనను సోక్రటీస్ స్థాయిలో గుర్తించక పోవడం వల్ల ఆయన వేసిన విత్తనాలు వృక్షాలై నూత్న శాఖలుగా ఆవిర్భవించవలసిన ఆవశ్యకత ఇంకా మిగిలివుంది.

ఇటీవల కొలంబియా యూనివర్సిటీలో Nicholas B.Dirks చేసిన లోతైన పరిశోధన 'Castes of Mind' అంబేద్కర్ విస్తరణని, గుర్తింపుని మనకి తెలియజేస్తుంది. సోక్రటీస్ ఏథెన్స్‌లో ప్రారంభించిన ఆలోచనా ప్రవంతికి ముందే భారతదేశంలో అంతకంటే లోతుగా చార్వాకులు తాత్విక ఆలోచనలను తీసుకువచ్చారు. అయితే వారికి అంత గుర్తింపు రాలేదు. వారు ఆర్యరాజుల చేత చంపబడ్డారు కూడా. వారి తత్వశాస్త్రం శిథిలం చేయబడింది. సోక్రటీస్ తత్వశాస్త్రంతో విభేదించేవారు కూడా ఆయనకు వ్యతిరేకంగా ప్రచారం చేశారు. చార్వాకుల తత్వశాస్త్రాన్ని హిందువులు ద్వేషించడం వల్ల, అది ప్రపంచ విశ్వవిద్యాలయాల్లో పరిశోధించబడినంతగా, భారతీయ విశ్వవిద్యాలయాల్లో పరిశోధించబడటం లేదు. ఈ నిర్లక్ష్యం బ్రాహ్మణవాదానికి ఆయువు పట్టు. విద్యలో, వివేచనలో ఇంకా బ్రాహ్మణవాద మూలాలు బలంగా వున్నాయి అనడానికి తార్కాణం ఇది. అందుకే అంబేద్కర్‌ని బహుముఖంగా పరిశీలించవల్సిన బాధ్యత మనమీద వుంది. ఈ పరిశోధన ద్వారా భారతదేశం ఈనాడు ఎదుర్కొంటున్న సవాళ్ళను మనం ముందుకు తెస్తున్నాము.

## సోక్రటీస్‌పై విల్‌డురంట్ విశ్లేషణ

అంబేద్కర్‌లో సోక్రటీస్ గుణాలు మనకు కనిపిస్తున్నాయి అనడానికి Will Durant సోక్రటీస్‌పై చేసిన విశ్లేషణలను పరిశీలిద్దాం:

"They explored first the paths opened up by Socrates. While the Sophists relapsed for the most part into the teaching of rhetoric, and disappeared as a class, the pupils of Socrates became the storm centers of violently divergent philosophies. Eucleides of Megara, who had often traveled to Athens to hear Socrates, stirred up his native city with 'a rage of dispute,' as Timon of Athens phrased it, and developed the dialectic of Zeno and Socrates into an eristic, or art of argument, that questioned every conclusion, and led in the next century to the skepticism of Pyrrho and Carneades."[5]

("శిష్యులు సోక్రటీస్ తెరచిన అన్ని మార్గాలను మొదట అన్వేషించారు. ఈలోగా చాలాకాలంగా ఊకదంపుడును బోధిస్తున్న సోఫిస్టులు ఒక వర్గంగా పూర్తిగా అదృశ్యమైపోయారు. క్రమంగా సోక్రటీస్ విద్యార్థులు తీవ్రమైన, విభిన్నమైన తత్వశాస్త్రాలకు సంచలన కేంద్రాలుగా రూపొందారు. మెగరా పట్టణము నుండి యూక్లిడ్స్ ఏథెన్స్‌కు తరచూ వచ్చి సోక్రటీస్ బోధనలను వినేవాడు. అవి యిచ్చిన ఉత్తేజంతో యూక్లిడ్స్ తన సొంత నగరాన్ని చర్చల వివాదాలతో రగిల్చాడు. ఆయనే జెనో, సోక్రటీస్‌ల గతితర్కాన్ని అభివృద్ధి చేసి దాన్ని వివాదాస్పదమైన వాదనా కళగా మలిచాడు. ఆ తత్త్వశాస్త్రం ప్రతి సత్యాన్ని ప్రశ్నించింది. ఈ క్రమం తరువాతి శతాబ్దంలో పైరో, కార్నియడెస్ ప్రతి సత్యాన్ని అనుమానించడానికి దారి తీసింది.")

ఏ జాతి అయినా, దేశమైనా దాని అభివృద్ధికి మూలకర్తలు తాత్వికులే. తాత్వికుడికి సమాజాన్ని మార్చగల్గిన శక్తి వుంటుంది. డా॥బి.ఆర్. అంబేద్కర్ తన రచనల ద్వారా భారతదేశానికి ఇతర ఖండాల్లో గుర్తింపు తెచ్చారు. సోక్రటీస్ వేసిన ప్రశ్నల్లాగా 'హిందూ కోడ్‌బిల్లు' చర్చల్లో ఆయన లేవనెత్తిన ప్రశ్నలు ఇప్పటికీ భారత ప్రభుత్వానికి ఒక సవాలుగా నిలిచాయి. 1922 అక్టోబర్ యూనివర్సిటీ అఫ్ లండన్‌లో ఆయన తన మాస్టర్స్ డిగ్రీకోసం సమర్పించిన 'The Problem of the Rupee' అనే పరిశోధనా గ్రంథాన్ని చదివి పాశ్చాత్యులు ఆశ్చర్యపోయారు. అక్షరం నుంచి నిషేధించబడినవాడు ఒక్క అవకాశం కల్పిస్తే ఎంత గొప్ప పరిశోధానాత్మక విషయాలను వెలికితీస్తాడు అనే సత్యాన్ని వారు అర్థం చేసుకున్నారు. అప్పటివరకు వున్న 'భారతీయులు పాశ్చాత్య విద్యలో అద్వితీయులు కాలేరు' అనే అపప్రథను అంబేద్కర్ తొలగించి తత్వశాస్త్రంలో ప్రపంచ అధ్యయనపరుల సరసన కూర్చున్నారు. జ్ఞానసముపార్జనకు దేశ భేదము లేదు, కులభేదము లేదు. ఒక శాస్త్రాన్ని అధ్యయనం చేయడానికి అంబేద్కర్ ప్రారంభించారంటే దాని మూలాల్లోకి వెళ్ళి అనుపానులు తర్కించి, దాని విస్తృతిని పెంచేవారు.

5. A Story of Civilization-The Life of Greece, Will Durant, Page: 503.

## జ్ఞానమనే తేనెతుట్టె

1922కి ఆయన వయస్సు 30 సంవత్సరాలు. ఆ వయస్సుకే ఒక అస్పృశ్యుడు అన్ని అంతరాలను దాటి, ఒక సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించగలిగిన స్థాయికి వెళ్ళాడు. భారతదేశం ఏథెన్స్ నగరం కాదు. కులతత్వ పూరిత కారడవి. ఆ క్రమంలో చూస్తే సోక్రటీస్ కంటే సత్యం చెప్పడానికి అంబేద్కరే ఎక్కువ ప్రసవవేదన పడ్డారు. 1923లో ఆయన విద్యార్జన కోసం జర్మనీ వెళ్ళారు. అంబేద్కర్ గొప్పతనం మనం తెలుసుకోవాలి. వినోద విహార యాత్రలుగా ఎప్పుడూ ఆయన ప్రయాణాలను చేయలేదు. జర్మనీ వెళ్ళినపుడు ఆయనకు 32సంవత్సరాలు. సహజంగా ఒక కొత్త స్థలానికి వెళ్ళినపుడు సౌందర్యపూరితమైన ఉద్యానవనాలను, రాజకోటలను చూడడానికి వెళ్తారు. అంబేద్కర్ ఆ వయస్సులో కూడా గ్రంథాలయాల కోసం, విశ్వవిద్యాలయాల కోసం, పుస్తకాల షాపుల కోసం అన్వేషించేవారు. ఒక విశ్వవిద్యాలయంలో చదువుతున్నపుడే ఆయన మరొక విశ్వవిద్యాలయంలో చదవాలనే కోరికతో అందుకు పునాదులు వేసుకునేవారు. ఆ విషయాన్ని ధనుంజయకీర్ ఇలా చెప్పారు:

"Ambedkar was now a Barrister reinforced by a London Doctorate in Science, an American Doctorate in Philosophy and Studies at Bonn University. He was thus well equipped as a lawyer and authority to challenge the scholars of economics and sociology in India, and to storm the Indian citadel."[6]

అంబేద్కర్‌ది విద్యార్జనకాదు, ఆయనది జ్ఞానార్జన. అందుకే ఆయన తనకు సామాన్య విద్యనేర్పిన గురువుల్ని తన తాత్విక గురువులుగా ప్రకటించలేదు. ఆయన తాత్విక గురువులుగా బుద్ధుణ్ణి, కబీరుని, పూలేని ప్రకటించడంలోనే ఆయన సామాజిక విద్య, ఆయన జ్ఞానపిపాస వ్యక్తమౌతుంది. ఆయన పరిశోధనా పత్రాల కోసం చేసిన కృషి ఆయనకి అధ్యయన క్రమాన్ని రూపొందించాయి. ఆయన ఎక్కువపెట్టింది భారతీయ తత్వశాస్త్రం మీదే. ఆయన వేదాల మీద ఇచ్చిన తీర్పు ఆయన పరిణితికి అద్దం పడుతుంది.

## భారతీయ సోక్రటీస్

సంప్రదాయక బ్రాహ్మణవాద భావజాలాన్ని ఆయన తునుమాడిన పద్ధతిలో ఆవేశం కంటే జ్ఞానమీమాంస ఎక్కువ. ఆయన కార్యకారణ వివేచనను కొలబద్ధగా

6. Dr. Ambedkar Life And Mission, Dhananjay Keer, Page: 50.

తీసుకున్నాడు. ఇక్కడే మనకు సోక్రటీస్ గుర్తుకు వస్తాడు. ఒక నిర్భయమైన ప్రశ్న ఆయన్ని ఆకాశం అంత ఎత్తుకు పెంచింది. ద్వేష పూరితమైన మానవులు ఎవరూ తాత్వికులు కాలేరు. నిర్హేతువాదులు ఎవరూ చరిత్ర నిర్మాతలు కాలేరు. 'The Essential Writings of Dr.Ambedkar'ని కూర్చిన తన పీఠికలో Valerian Rodrigues అంబేద్కర్ రచనా పద్ధతిని ఇలా వివరించారు:

"Ambedkar rightly regarded his educational attainments as valuable and even a cursory reading of his work reveals the depth and range of his erudition. He was a bibliophile and a voracious reader. He also felt that the modern knowledge to which he had assiduously dedicated himself gave him an access to understanding which was superior to traditional forms of knowledge. There are some central assumptions in his approach to knowledge and understanding, particularly his belief that modernity is an advance over previous epochs, in that it opened the possibility of human emancipation. The modern approach may have its faults but had much of value too and its own inbuilt corrective measures."[7]

("అంబేద్కర్ పొందిన విద్య అత్యంత విలువైనది. ఆయన రచనలను ఏ కొద్ది చదివిన వ్యక్తి అయినా ఆయన విషయ పరిజ్ఞానంలోని లోతుతో పాటు, మేధోశక్తి గురించి తెలుసుకో గలుగుతాడు. ఆయనో విజ్ఞాన సర్వస్వం. నిరంతర చదువరి. సంప్రదాయిక జ్ఞానాల కంటే ఉన్నతమైన ఆధునిక జ్ఞానవిద్యతో వున్న సంబంధాలు ఆయన్ను ఆ స్థాయికి చేర్చాయి. జ్ఞానానికి, అవగాహనకు సంబంధించి ఆయనకున్న సంబంధాలతో కొన్ని ముఖ్య నిర్ణయాలకు ఆయన వచ్చారు. గతకాలాల కంటే ఆధునికత ముందంజ వేసిందన్నది ఆయన విశ్వాసం. తద్వారా మానవ విముక్తికి నూతన మార్గాలు వేసే అవకాశం లభించిందని ఆయన నమ్మారు. ఆధునిక దృక్పథంలో కొన్ని లోట్లు వుండవచ్చు కానీ అందులో కొన్ని చక్కని విషయాలున్నాయని ఆయన భావించారు.")

ఒక విషయాన్ని అంబేద్కర్ చూసే కోణం చాలా వైవిధ్యంగా వుంటుంది. హిందువులు ప్రిమిటివ్ ట్రైబ్స్‌ని నేరస్త జాతులుగా పేర్కొంటే, మూలవాసులైన వారిని దూరంగా వుంచిన హిందువులే నేరస్థులని ఆయన పేర్కొన్నారు. ఆయన జంధ్యధారణను ద్వితీయ జననంగా చెప్తున్న హిందూవాదాన్ని నిరాకరించారు. అది కల్పిత ఆచారమని నిరూపించారు. ఇక్కడే ఆయన భారతీయ సోక్రటీస్‌గా కన్పిస్తారు. లౌకిక భావంలేని

7. The Essential Writings of B.R.Ambedkar, Edited by Valerian Rodrigues,Page:13.

మతం నశిస్తుందని, విస్తృతి వుండదని ఆయన చెప్పారు. లౌకిక దృక్పథం కలిగిన బౌద్ధం 200 దేశాలకు వ్యాప్తికాగా హిందూమతం భారతదేశంలోనే కుంచించుకు పోయింది. ఒక ప్రక్క ప్రపంచంలో జ్ఞానం అభివృద్ధి చెందుతూనే వుంది. హిందువులు మాత్రం పాలసముద్రాన్ని తోడేస్తే పెరుగుసముద్రం అవుతుంది అని నమ్మేంత మూఢవిశ్వాసాల్లో కూరుకు పోయివున్నారు. భావజాలరంగంలో వీరు చీకటి గుహల్లో జీవిస్తున్న అనాగరికులుగా ఉన్నారు. అంబేద్కరు తన ధర్మశాస్త్ర నిర్ధారణలో హిందూ ఆచారాల్ని సగానికి పైగా పౌరనేరాలుగా నిర్ధారణ చేశారు. వీరి పండుగలు అన్నీ అస్పృశ్య గిరిజన జాతులను తునుమాడిన సంకేతాలు అని నిర్ధారించారు. ఆయన ఏదీ వ్యక్తి నిష్టతో చెప్పలేదు. సామాజిక శ్రేయస్సు నుంచే ఆయన ధర్మశాస్త్రం అభివృద్ధి చెందింది. ఆయన పుస్తకాలతో ఎంత సంబంధం కల్గివున్నారో ఆయన సామాజిక సంబంధాలు కూడా అంత చిక్కనివి. ఆయన 33 ఏండ్లప్పుడు అంటే 1924లో ఆయన 'బహిష్కృత హితకారిణి సభ'ను ప్రారంభించారు. అంటే బహిష్కరించబడిన వారి హితం కోసం సభ (అంటే) కాంగ్రెస్. ఆయన ఈ సభను సోలాపూర్‌లో వున్న దళిత విద్యార్థుల హాస్టల్స్‌లో ప్రారంభించారు.

అంత చదువు చదివిన అంబేద్కర్ కాంగ్రెస్‌లోకో లేక అప్పటికే నడుస్తున్న ఏ ఇతర రాజకీయ పార్టీలోకో వెళ్ళితే మంచి పదవులే ఇచ్చేవారు. ఆయన ఒక తాత్వికుడుగా పదవినిగాని, కీర్తిని గానీ ఎన్నడూ ఆశించలేదు. అయినా అణగారిన జాతుల గొంతుగా ఆయన భాషిస్తూనే వున్నారు. అప్పటికి ఇప్పటికి 'బహిష్కృత హితకారిణి సభ' భారతదేశంలో అస్పృశ్యుల కోసం పెట్టిన మొదటి సామాజిక సంస్థ. ఈ సభ ఆయన మొదట ఒక ఇరవై మందితో సమావేశమై ఆ తరువాత 3ఏండ్లలో ఐదు లక్షల మందితో సమావేశం జరిపారు. ఆయన ఆ సభను 1927లో ఒక ఉద్యమ దశకు తీసుకెళ్ళి మహత్తర 'మహద్ చెరువు' పోరాటం చేయగలిగారు. మొదటి నీటిపోరాటం అది. అప్పటికి ఆయన వయస్సు 36 సంవత్సరాలు. అదే వయస్సులో నెహ్రూని, గాంధీని, రాజాజీని, తిలక్‌ని మనం పరిశీలిస్తే వారు అపరిణిత స్థాయిలో తమతమ రంగాల్లో ఓడిపోయిన వారిగా జీవిస్తున్నారు. జీవితంలో ఓడిపోయినవారు ఎందరో భారతీయ రాజకీయ రంగంలో విజయం పొందారు. భారత రాజకీయ రంగానికి విద్య, విజ్ఞానాలు గీటురాళ్లు కావు. పుట్టుక మాత్రమే గీటురాయి.

## మనుస్మృతిని దగ్ధం చేసిన తాత్వికుడు

భారతీయులు మరచిపోరాని దినం, ప్రపంచమంతా పండుగ చేసుకోవాల్సిన దినం. 1927 డిసెంబరు 25న 36 సంవత్సరాల దళితమేధావి ఏ గ్రంథాన్ని

తగలపెట్టాలో, ఏ గ్రంథాన్ని చేతబూనాలో తేల్చివేశాడు. మనుస్మృతి12 అధ్యాయాలు. మొదటి అధ్యాయంలో 119 శ్లోకాలు. మునులు జగత్సృష్టి ఎలా జరిగిందని, కాలం ఎలా సృష్టించబడిందని, బ్రాహ్మణులు, స్త్రీలు ఎలా సృష్టించబడ్డారని, వేదములు ఎలా సృష్టించబడ్డాయని వేసిన ప్రశ్నలకు మనువు చెప్పిన సమాధానమే మనుస్మృతి. హిందూ ధర్మశాస్త్రాలు వేదాలు, వేదాంగాలు, మీమాంస, పురాణాలు, చతుర్దశ విద్యలు. ధర్మశాస్త్రాల్లో ప్రధానమైనవి వర్ణధర్మాలు, ఆశ్రమ ధర్మం. ఈ రెండింటిని కలిపి వర్ణాశ్రమధర్మాలు అంటారు. మనువు, పరాశరుడు, యాజ్ఞవల్క్యుడు ధర్మశాస్త్రాలు వ్రాశారు. వర్ణధర్మాన్ని మరింత పటిష్టం చేయడం కోసం మనుధర్మాన్ని మనువు కూర్చాడు. మనువు ఒక వ్యక్తా లేక హిందూ పీఠమా? అనేది ఒక చర్చ. అయితే భారతదేశంలో అసమ సమాజానికి రూపకల్పన ఈ మనువే చేశాడని, మనుస్మృతిని బహిరంగ దహనం చేయడం కర్తవ్యం అని అంబేద్కర్ ఆచరించారు. బ్రాహ్మణ జీవిత కర్మలలో వేదాధ్యయనం ప్రధానమైంది. యజ్ఞం చేయడం ద్వితీయమైంది. యాచన తృతీయమైంది. ఇవి చేయడం తప్పుకాదు కానీ వీటికి భిన్నమైన ఆచరణ కలిగిన వారిని తక్కువ వారిగా భావించడం జరిగింది. శ్రమజీవులను హీనంగా చూసిన మనుస్మృతిని దగ్ధం చేయడానికి అంబేద్కర్ అందుకే పూనుకున్నారు. మనువు బ్రాహ్మణ విధుల గురించి చెప్తూ:-

వేదయజ్ఞైరహీనానాం ప్రశస్తానాం స్వకర్మ సు,
బ్రహ్మచార్యాహరేద్భైక్షం గృహేభ్యః ప్రయతో న్వహమ్.
(మనుస్మృతి, రెండో అధ్యాయం, 183వ శ్లోకం, పేజి: 81)

(వేదాధ్యయనం, పంచయజ్ఞాదులు విడువక యాచరించునట్టివారును, స్వకర్మలందు నేర్పరులును నైన గృహస్థుల యిండ్ల నుండి బ్రహ్మచారి పరిశుద్ధుఁడై పక్వాన్న భిక్షను దేవలయును.)

హిందువుల జీవిత అంతస్సారమంతా మనుస్మృతిలోనే దాగుంది. మనుస్మృతి భారతసాహిత్యం మొత్తంమీద తన ప్రభావాన్ని నెరపింది. ఇంగ్లీషు అనువాదం 1794లో 'The laws of Manu' అను పేర ప్రచురించ బడిన తర్వాత మనుస్మృతి మీద చర్చ ప్రపంచ వ్యాప్తంగా జరిగింది. ఈ విషయాన్ని ప్రముఖ సామాజిక శాస్త్రవేత్త Nicholas B.Dirks తన పరిశోధన గ్రంథం 'Castes in Mind'లో యిలా వివరించాడు:

"The Manu text was self-evidently the compilation of Brahman scholars; it could hardly have been otherwise. But

the canonization of the text in colonial thought has both rendered caste by definition Brahmanic and opened the 'Hindu' social world to charges of the kind made by both Grant and Mill, namely, that caste society was under the exclusive domination of Brahmans who reserved for themselves not only pride of place in the caste hierarchy but such perquisites as the right to receive rather than give gifts and general exemptions from corporal punishment even if found guilty of serious crimes. Along with a text from the Rg.Veda that gives a canonical origin story for the caste system (the Brahman being born from the head of Purusa, the Kshatriya from the arm, the Vaisya from the thigh, and the Sudra from the feet), the Manu text has been trotted out for the last two hundred years as the classical statement of the caste system."[8]

("బ్రాహ్మణ పండితులు మనుస్మృతిని క్రోడీకరించారని ఆ గ్రంథమే తెలుపుతుంది. బ్రిటిషు వలసవాదుల కాలంలో జరిగిన ఈ సంకలనం వలన కులం అనేది బ్రాహ్మణీయ సృష్టి అని తెలియడమే కాక, 'హిందూ' సామాజిక ప్రపంచాన్ని గ్రాంట్, మిల్‌ల వంటి వారు బ్రాహ్మణాధిక్యతలో వుండే కులవ్యవస్థగా విమర్శిస్తుంటే అందరికీ తెలియవచ్చింది. కులనిచ్చెనమెట్ల వ్యవస్థలో బ్రాహ్మణులు తమకు ఉన్నత స్థానాన్ని కేటాయించుకొని తద్వారా తమకు దానాలు పొందే హక్కు, నేరస్తులైనప్పటికీ మరణశిక్ష వంటి తీవ్ర శిక్షల నుండి తప్పించుకునే హక్కు పొందారు. ఋగ్వేదంలో కులవ్యవస్థకు కారణభూతమైన శ్లోకాన్ని ప్రస్తావించడం ద్వారా (పురుషుని ముఖం నుండి బ్రాహ్మణులు, భుజాల నుండి క్షత్రియులు, తొడల నుండి వైశ్యులు, కాళ్ళ నుండి శూద్రులు పుట్టారన్నది ఈ శ్లోకం సారాంశం) వలసవాదుల పాలనలో మనుస్మృతి కులవ్యవస్థకు సంబంధించిన ఒక శాస్త్రీయమైన ప్రకటనగా గత 200 సంవత్సరాలుగా ప్రచారంలోకి వచ్చింది.")

ప్రపంచంలోనే ఏథెన్స్ నగరానికి ఒక ప్రతిష్ఠ వుంది. సోక్రటీస్ జీవితం ఏథెన్స్ నగరానికి ప్రపంచకీర్తి తెచ్చింది అనుటలో అత్యుక్తిలేదు. మరీ ముఖ్యంగా ఆయన మరణాన్ని ఆహ్వానించడం ఇప్పటకీ ప్రపంచంలో చర్చనీయాంశమే. అంతేకాదు ఆయన తర్వాత ఆయన అనుయాయులు ఆయన భావాలని క్రోడీకరించి వాటిని సమాజం ముందుకు తేవడంలో ఒక నిర్మాణాత్మకమైన పద్ధతిని అనుసరించారు. ఆ కృషిలో ప్లేటో గొప్పతనాన్ని మనం గుర్తించాలి.

8. Castes of Mind - Colonialism and the Making of Modern India, Nicholas B. Dirks, Page: 34,35.

# జీవిత సమరం

అంబేద్కర్‌ది కూడా ఒక యుద్ధజీవితం. ఆయన అధ్యయనం, ఆయన అవగాహన హిందూ సమాజానికి ఎదురీదాయి. 1916లో 24 ఏండ్ల యువమేధావిగా 'Castes in India, Their Mechanism, Genesis and Development' అనే పరిశోధనాత్మక పత్రాన్ని డా॥గోల్డెన్ విజర్ మానవశాస్త్ర సెమినార్‌లో సమర్పించటంతో ఆయన జీవితంలో మొదటి ముఖ్యమైన మలుపు తిరిగింది. ఆయన అధ్యయనపరుడి నుండి సిద్ధాంతకర్తగా పరిణామం చెందడం అక్కడ మనకు కనిపిస్తుంది. అంతవరకు హిందూవాదులు, మనుస్మృతి కర్తలు చెప్తున్న చతుఃవర్ణాల సంకరం నుండి పంచమవర్ణం ఆవిర్భవించిందనే సిద్ధాంతాన్ని ఆయన కొట్టివేశారు. ఈ విషయం మీద ధనుంజయ కీర్ ఇలా అన్నారు:

"According to him, a caste is an enclosed class and it existed before Manu whom he describes as an audacious person and a dare-devil. He adds that Manu simply codfied the existing caste rules. He concludes that caste in the singular number is an unreality; caste exists only in plural number."[9]

("తలుపులు మూయబడిన వర్గమే కులం అని అంబేద్కర్ అభిప్రాయపడ్డారు. మనువుకు ముందే కులం వుంది. మనువు సిగ్గుఎగ్గూలేని క్రూరుడు. అప్పటికే వున్న కుల నిబంధనలన్నింటినీ క్రోడీకరించడమే మనువు చేసిన పని. అంబేద్కర్ అభిప్రాయంలో ఒకే ఒక్క కులం అవాస్తవం; కులం బహు సంఖ్యలోనే వుంటుంది.")

డా॥బి.ఆర్.అంబేద్కర్ ఈ సిద్ధాంతపత్రాన్ని "నా దృష్టిలో నరవర్గశాస్త్ర విద్యార్థి ఒక విధంగా గైడ్ లాంటి వాడు. మానవ సాధ్యమైన వస్తుపర దృష్టితో మానవ వ్యవస్థలను అతి గంభీరతతోను, ఆత్మబోధన వాంఛతోను తన నమూనాలాగ చూస్తూ, వాటి మూలాన్ని, కార్యశీలతను పరిశోధిస్తాడు"[10] అని ప్రారంభించారు.

# క్లిష్టతరమైన పరిశోధన

దీన్ని బట్టి ఆయన ఊహాత్మక భావాజాలం నుండి కాక వాస్తవ అంశాల నుండి ఈ విషయాన్ని పరిశోధించి నివేదించడానికి పూనుకున్నట్లు అర్థమౌతుంది. డా॥బి.ఆర్.అంబేద్కర్ ఈ సందర్భంగా బహుగ్రంథాలు పరిశీలించారు. అందులో ప్రధానంగా కేట్‌కర్ చేసిన విశ్లేషణ..."As long as caste in India does exist, Hindus will hardly intermarry or have any social inter-

9. Dr. Ambedkar Life And Mission, Dhananjay Keer, Page: 29.
10. భారతదేశంలో కులాలు, డా॥బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు-ప్రసంగాలు, సంపుటం-1, పేజి: 5.

course with outsiders; and if Hindus migrate to other regions on earth, Indian caste would become a world problem."... అంబేద్కర్‌ని బలంగా ఆకట్టుకుంది. కేట్‌కర్ గ్రంథం ప్రసిద్ధమైంది. [Shridhar V.Ketkar, A.M.., The History of Caste in India, Ithaca, N.Y.., Messers Taylor & Carpenter,(1909).] అంబేద్కర్ తన పరిశోధనా పత్రంలో 'ఒక నూత్న సిద్ధాంతాన్ని వెలువరించగలుగుతున్నాను' అనే విశ్వాసాన్ని ఇలా ప్రకటించారు..."నేను వివరించాలని తలపెట్టిన ఈ అంశం ఎంత క్లిష్టమైనదో మీకు చెప్పనవసరం లేదు. కులం రహస్యాలను, బయట పెట్టటానికి నాకంటే కుశాగ్రబుద్ధులు, సమర్థవంతులైన రచయితలు ఎంతో కృషి చేశారు. కాని, దురదృష్టవశాత్తు అవి అర్థం కానివిగా, అవిశదంగా, వివరణలేని పరిధిలోనే ఉండిపోయాయి. కులం వంటి ప్రాచీన వ్యవస్థ విషయంలో ఉండే చిక్కుముడులు నాకు బాగా తెలుసు. కాని అదేదో అభేద్యమైనది అని పక్కకు పెట్టేసే నిరాశావాదిని మాత్రం కాను నేను. దానిని తెలుసుకొనగలననే నమ్మకం నాకున్నది." [11]

## మానవవాదానికి అడ్డుగోడ కులభావం

అంబేద్కర్ గొప్ప ఆత్మవిశ్వాసపరుడు. అటు పాశ్చాత్య గ్రంథాలను, ఇటు హిందూ ప్రాచీన గ్రంథాలను చదవడం ద్వారానే ఆయన తన సత్యాలను ప్రకటించ గలిగారు. "పాశ్చాత్యులు కులాన్ని కేవలం భారతదేశ సమస్యగానే తీసుకోకూడదు. కుల సంకుచితత్వం వల్ల ప్రపంచ మానవవాదానికి అడ్డుగోడలు ఏర్పడుతాయి" అని ఆయన ఆనాడే హెచ్చరించారు. ప్రపంచంలో రెండవ అతి పెద్ద జనాభా కలిగిన భారతదేశాన్ని, దాని కులస్వభావాన్ని అలానే వదిలివేసినట్లైతే అది ప్రపంచ మానవ సమైక్యతకే గొడ్డలిపెట్టు అవుతుందని ఆయన ఆనాడే పసికట్టారు. అందుకు ఆయన కేట్‌కర్ అభిప్రాయాన్ని తన అభిప్రాయంతో పాటు ఇలా జోడించారు:

"ఈ కులం సమస్య సిద్ధాంతపరంగాను, ఆచరణ రూపంలోనూ ఎంతో విస్తృతమైనట్టిది. ఆచరణరీత్యా అతి భయంకరమైన పరిణామాలను సూచించే వ్యవస్థ ఇది. ఇది ఒక స్థానిక సమస్యగానే కనిపించినా, పరిధికి మించి నష్టం చేయగల సత్తా ఉంది దీనికి, ఎందుకుంటే భారతదేశంలో కులం ఉన్నంతకాలం హిందువులు కులాంతర వివాహాలు చేసుకోరు, బయటివారితో ఎలాంటి సామాజిక సంబంధాలు పెట్టుకోరు. ప్రపంచంలో వేరే ప్రాంతాలలోకి హిందువులు వలసపోతే భారతీయ కులం ప్రపంచ సమస్య అవుతుంది."[12]

---

11. డా॥బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు-ప్రసంగాలు, సంపుటం-1, పేజి: 6.
12. అదే పుస్తకం, పేజి: 6.

ఆనాడు అంబేద్కర్ నిర్ధారించినట్లే ప్రపంచ వ్యాప్తంగా ఈనాడు భారతీయులు కులాన్ని వ్యాప్తిచేస్తున్నారు. పెద్ద పెద్ద దేశాల్లో కూడా వీరు కుల సంఘాలను, కులవీధులను నిర్మిస్తున్నారు. ఈ సత్యాన్ని అంబేద్కర్ చెప్పటం ఆయన క్రాంతి దర్శిత్వానికి నిదర్శనం. కులం మానవ సమాజంలో మానవతా భావానికి అవరోధంగా ప్రపంచం అంతా ప్రాకుతుందని ఎంతో ముందుగా చెప్పి ఆయన ఒక సామాజిక తత్వవేత్తగా రూపొందారు. ఆ రకంగా బుద్ధుని కంటే కూడా ఆయన కులంపై తన ప్రతిపాదనలను భారతదేశం ముందు స్పష్టంగా ఉంచారు.

## సామాజిక తాత్వికుడు

'మనిషి మౌలికంగా మానవ వ్యక్తిత్వం నుంచే సమాజాన్ని చూడాలని, సమాజంలో అంతరాలు ఆయా కాలాల్లో నిర్దేశించబడినవే కాని మనిషి స్వభావంలో సామాజికుడే' అని ఆయన నిర్వచించారు. డా॥బి.ఆర్.అంబేద్కర్ తత్వశాస్త్రంపై విశేషంగా కృషిచేసిన డా॥ డి.ఆర్.జాతవ అంబేద్కర్ సామాజిక తాత్వికుడని, ఆయన తత్వశాస్త్రం మానవతా పునాదుల మీద నిర్మించబడిందని ఇలా విశ్లేషించారు:

"His social philosophy - The Philosophy of Social Humanism - has grown and developed out of human life, and was not formulated in a cloistered atmosphere; neither it was revealed to him. The evolution of his ideas starts when he observed the inhuman conditions of the servile classes - the Shudras and the Untouchables - among whom he was born. These conditions definitely shaped his social, economic, political, moral and religious ideas and ideals."[13]

("సామాజిక మానవతావాద తత్వశాస్త్రం ఆయన సామాజిక తత్వశాస్త్రం. ఆ సామాజిక తత్వశాస్త్రం జనించిందీ, అభివృద్ధి చెందిందీ మానవ జీవితం నుంచే. ఆ తత్వశాస్త్రం యిరుకు కాలేజీ గదుల్లోనో, మఠాలలోనో తయారు చేసిందో లేక ఆయనకు హఠాత్తుగా సాక్షాత్కరించిందో కాదు. తానే బానిస జాతుల్లో పుట్టాడో, ఆ శూద్రుల, అంటరాని ప్రజలు జీవిస్తున్న అమానవీయ పరిస్థితులను పరిశీలించిన తరువాతే ఆయన భావాలు ప్రారంభమై పరిణామం చెందాయి. ఆ పరిస్థితులే ఆయన సామాజిక, ఆర్థిక, రాజకీయ, నైతిక, మత భావాలకు, ఆదర్శాలకు స్పష్టమైన రూపాన్నిచ్చాయి.")

కులం మీద పాశ్చాత్య సామాజిక శాస్త్రవేత్తలు ఎందరో కృషిచేశారు గాని అంబేద్కర్ వలె ఒక సామాజిక దార్శనికతతో వారు కులం మీద వ్యాఖ్యానించలేదు.

13. Social Philosophy of B.R. Ambedkar, Dr. D.R. Jatava, Page: 7.

కుల స్వభావాన్ని విస్తృతంగా చర్చించారు. కుల సంస్కృతి పరివ్యాప్తిని కూడా వారు విశ్లేషించారు. అంబేద్కర్ మానవవర్గ విశ్లేషణతో వారికి భిన్నంగా కులాన్ని వ్యాఖ్యానించారు. భౌగోళికతను బట్టి భారతదేశం వివిధజాతుల సమ్మిశ్రమం. ఆ జాతులు ఎలా వచ్చాయో చెప్తూ అంబేద్కర్ ఇలా అన్నారు..."సుప్రసిద్ధ నరవర్గ శాస్త్రవేత్తల ప్రకారం భారతదేశ జనాభా ఆర్యుల, ద్రావిడుల, మంగోలుల, స్కిథియన్ల సమ్మిశ్రమం. ఈ ప్రజల సముదాయాలన్నీ తెగల దశలో ఉన్నప్పుడు శతాబ్దాల క్రితం వివిధ దిశల నుండి వివిధ సంస్కృతులతో భారతదేశంలోకి అడుగు పెట్టాయి." [14]

## ప్రజలంతా సంకరజాతే

వీరందరూ అనేక సంవత్సరాలు ఒకరితో ఒకరు పోరాటం చేసి, తమ భిన్న సంస్కృతులను అధిగమించి, ఒక ఉమ్మడి సంస్కృతిని రూపొందించుకున్నారని అంబేద్కర్ అభిప్రాయపడ్డారు. ఆయన మానవ వర్గ విశ్లేషణ ప్రకారం ప్రజలంతా సంకరజాతి వారే అని నిర్ధారించారు. అయితే ఆయా దేశాల జాతీయత దేని నుంచి ఏర్పడుతుంది? 'ఈ సాంస్కృతిక ఐక్యత నుంచే' అని ఆయన ప్రతిపాదించారు. ఇది డా॥అంబేద్కర్ యొక్క మహోన్నతమైన పరిశోధన నుండి పుట్టిన విశ్లేషణ. ఈ విశ్లేషణను మీరు ఒకసారి గమనించండి. ఈనాడు జాతీయవాదులుగా చెప్పుకునే వారందరికి ఈ విశ్లేషణ కనువిప్పు అవుతుంది. "సాంస్కృతిక ఐక్యత సజాతీయతకు ప్రాతిపదిక అవుతుంది. ఈ మాటను అంగీకరిస్తే సాంస్కృతిక ఐక్యత విషయంలో భారత ఉపఖండాన్ని మించిన దేశం మరొకటి లేదని చెప్పటానికి సాహసిస్తున్నాను. భౌగోళిక ఐక్యత కలిగి ఉండటమే కాకుండా అన్నిటికి మించి ప్రగాఢమైన అత్యంత ప్రాథమికమైన ఐక్యత – ఈ చివర నుంచి ఆ చివర వరకు భూభాగాన్ని కలిపే ఒక నిస్సందేహమైన సాంస్కృతిక ఐక్యత – ఈ దేశం కలిగి ఉన్నది. ఈ జాతీయత వల్లనే కుల సమస్య విశదీకరించటానికి చాలా కష్టమవుతున్నది. పరస్పరం ప్రత్యేకంగా ఉండే గుంపుల సమాఖ్యగా గనుక హిందూసమాజం ఉండి ఉంటే, సమస్య కాస్త తేలిక అయ్యేది. కాని ఇదివరకే ఏక జాతిగా రూపొందిన గుంపుల బృందాన్ని కులం చీలుస్తున్నది. కులవ్యవస్థ పుట్టుకను విశదీకరించటం అంటే ఈ చీలిక విధానాన్ని విశదీకరించటమే అవుతుంది." [15]

## కులం అమానవభావం

ఒక జాతి దృక్పథాన్ని, ఒక సంస్కృతి దృక్పథాన్ని కులం విచ్ఛిన్నం చేస్తుందని డా॥బి.ఆర్.అంబేద్కర్ చెప్పారు. ఆయన ఈ సందర్భంగా కులానికి పూర్వం వున్న

14. డా॥బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు-ప్రసంగాలు, సంపుటం-1, పేజి: 6.
15. అదే పుస్తకం, పేజి: 7.

'సాంస్కృతిక ఐక్యత' అనే భావాన్ని ముందుకు తెచ్చారు. 'ఒకే జాతిగా రూపొందిన గుంపుల బృందాన్ని కులం చీలుస్తుంది' అనే ఆయన దృక్పథం మొత్తం భారతదేశ సామాజిక చరిత్రకు మూలమవుతుంది. కులం యొక్క ఆవిర్భావాన్ని ఇంత శాస్త్రీయంగా చెప్పిన సామాజిక శాస్త్రవేత్తలు లేరు. అంబేద్కర్ కులాన్ని మొదటి నుంచి వ్యతిరేకించారు. అంబేద్కర్‌వాదులం అనుకునేవారు పూర్తిగా ఆయన సిద్ధాంతాలకు భిన్నంగా కులాన్ని కలిగి వుండటం, కులం ఉండాలని వాదించడం ఆశ్చర్యాన్ని గొలుపుతుంది. ఇది మానవ వ్యక్తిత్వానికి, మానవ సంస్కృతికి భిన్నమైన విషయం. ఇప్పటికైనా అంబేద్కర్ మార్గంలో కులనిర్మూలనా భావాన్ని ముందుకు తెచ్చుకోవలసిన చారిత్రక అవశ్యకత భారతీయులకు తప్పనిసరి అవుతుంది. కుల నిర్మాణ విధానంలో అనేక వైరుధ్యాలను అంబేద్కర్ ఈ వ్యాసంలో వెలికి లాగారు. కులం అంతర్వివాహాల వల్లనే బలపడుతూ వస్తుంది. బాల్యవివాహాలు, సతీసహగమనాలు కులవ్యవస్థని మరింతగా సంఘటితం చేస్తున్నాయి. అంతేగాక కులంలో స్త్రీ అణచివేత, పితృస్వామిక బలప్రయోగం నిర్దాక్షిణ్యంగా సాగుతున్నాయి. కులం మూలాన్ని గురించి అంబేద్కర్ నిశితంగా పరిశీలించిన తర్వాత ఆ మూలం అంతర్వివాహపద్ధతిలో వుందని ఆయన చాలా స్పష్టంగా చెప్పారు. మనం ఎంత బయటపడుదామని ప్రయత్నించినా తిరిగి తిరిగి అంతర్వివాహపద్ధతి దగ్గరకే చేరతామని అంబేద్కర్ ఇలా వివరించారు:

"భారతదేశంలో కులం సృష్టి, దానిని కాపాడటం గురించిన విశదీకరణ అయిన తర్వాత సహజంగానే దాని పుట్టుక గురించి ప్రశ్న ఉత్పన్నమవుతుంది. దీని మూలాన్ని గురించిన ప్రశ్న ఎప్పుడూ చికాకు కలిగించే ప్రశ్నగానే ఉన్నది. విచారించదగిన విషయమేమిటంటే కులంపై జరిగిన అధ్యయనంలో ఆ ప్రశ్నను చాలామంది ఉపేక్షించారు. కొంతమంది చూసీచూడనట్టు ఊరుకున్నారు. మరికొందరు ప్రశ్నను దాటవేశారు. 'అసలు కులానికి మూలం అంటూ ఒకటి ఉంటుందా?' అని కొందరు కలవరపడ్డారు. 'మూలం' అనే పదం మీద వ్యామోహాన్ని (ఆసక్తిని) మనం అదుపులో పెట్టుకోలేకపోతే దాని బహువచన రూపం అంటే 'కులం మూలాలు' అని వ్యవహరించటం మంచిదని కూడా సలహా చెప్పారు. నా విషయానికి వస్తే భారతదేశంలో కులం అనే దానిని చూసి నేనేమీ కలవరపడటం లేదు. ఎందుకంటే, అంతర్వివాహ పద్ధతి ఒక్కటే కులానికి మూలం అని ఇంతకు ముందే నేను నిర్ధారించి ఉన్నాను గనుక 'కులం మూలం' అని నేను అన్నప్పుడు 'అంతర్వివాహ పద్ధతి ఏర్పాటు మూలం' అనే నా ఉద్దేశం." [16]

16. అదే పుస్తకం, పేజి: 17,18.

కులం మీద ఎన్ని వ్యతిరేక ఉద్యమాలు చేసినా సంపూర్ణ ఫలితాలు సాధించలేకపోయాయి. కారణం ఆ వుద్యమాలు అంతర్వివాహ పద్ధతిని ఛేదించలేకపోయాయి. పట్టణాలలో ఎన్నో అపార్టుమెంట్‌లలో, ఎన్నో సవర్ణ కులాల వారు కలిసివుంటారు. అయితే పెండ్లి వచ్చే సందర్భానికి కులం లోపలి మనుష్యులనే చేసుకుంటారు. ఉపరితలంలో వచ్చిన అపార్ట్‌మెంట్ జీవితం కులాన్ని ఛేదించలేక పోవడంతో కులం ప్రతి వివాహంతో బలపడుతుంది. భావజాల పరంగా కులం మీదవాదన చేసినవాడు పెండ్లివచ్చే సమయానికల్లా తన కులంలోనే కూరుకుపోతున్నాడు. వివాహానికి కులం ఒక కేంద్ర బిందువుగా వుండి కుల వ్యతిరేక వివాహాలు ఆచరించిన వారిని సామాజికంగా బహిష్కరిస్తుంది. వారి సంరక్షణ పట్ల, ఆశ్రయం పట్ల కూడా కులం నిరాసక్తతను చూపిస్తుంది. కులాన్ని వ్యతిరేకించి పెండ్లి చేసుకుందామని అనుకునే యువతీయువకులు కూడా ఈ సామాజిక వ్యతిరేకతని తట్టులేక కుల వ్యతిరేక వివాహాలని ఆచరించలేక పోతున్నారు.

ఒక అమ్మాయి కులాన్ని వ్యతిరేకించి వేరే కులం అబ్బాయిని చేసుకుంటే వాళ్ళకు ఇవ్వాల్సిన ఆస్తిని ఇవ్వరు, కాన్పులకు ఇంటికిరానివ్వరు, చుట్టుపక్కల వారు వచ్చి నూతన దంపతులను ఆయా సందర్భాల్లో పలకరించరు. ఇవన్నీ వాళ్ళని ఒంటరివాళ్ళని చేస్తున్నాయి. 'మేము మా వాళ్ళను పోగొట్టుకుంటున్నాం' అనే సామాజిక అనుబంధ రాహిత్యాన్ని కులవ్యతిరేక వివాహం చేసుకున్నవాళ్ళు ఎదుర్కోవలసి వస్తుంది. దానితో కుల వివాహపద్ధతిని ఎదిరించి, నిలిచేవారి సంఖ్య తగ్గుతోంది. కులం పట్టు అంతర్వివాహ పద్ధతిలో బిగవడానికి కారణం హిందూమతం.

మానవ సమాజ పరిణామానికి మూలాలు స్త్రీ పురుష సంబంధాలనుంచే రూపొందుతాయి. స్త్రీ పురుష సంబంధాలను నియంత్రిస్తే మొత్తం సమాజం స్తబ్దీకృతం అవుతుంది. సమాజ స్తబ్దతను స్థిరీకరించడం హిందూభావజాల పూర్ణరూపం. ఇది సామాజిక స్వేచ్ఛను నియంత్రిస్తుంది. ఒక స్త్రీ ఒక పురుషుణ్ని లేక ఒక పురుషుడు ఒక స్త్రీని ప్రేమించినప్పుడు కులాన్ని చూసి, మతాన్ని చూసి ప్రేమించుకోరు. ప్రేమ మానవ స్వభావం. అయితే వారిద్దరు పెండ్లి చేసుకోవాలని అనుకున్నప్పుడు, వారు సామాజిక వాస్తవికతలోకి వచ్చినప్పుడు 'మా నాన్న', 'మా అమ్మ', వారిని కన్నవారు, బంధువులు, సమాజం, సంబంధాలు, రక్షణ, సామాజికవనరులు అన్నీ చర్చనీయాంశాలు అవుతాయి. అప్పుడు వారు ఒక అడుగు వెనక్కు వేస్తారు. వారి ప్రేమకు అనుకూలంగా సమాజం పరివర్తితమవుతూ సమాజం తన్ను తాను పునర్వివేచించుకుంటూ వెళ్ళితే కులం పోతుంది. కాని మనుష్యులు వ్యక్తిగతంగా ఎంత దూరంవెళ్ళినా, ఎంత ఎదిగినా

కులం వారిని మళ్లీ కట్టివేస్తుంది. వారికి సమాజాన్ని దాటలేమేమో, ఎదిరించి బ్రతకలేమేమో అనే భయం, అభద్రత వారిని వెంటాడడమే అందుకు కారణం.

సమాజం మనుష్యులను కొత్త భావాల్లో ప్రయాణించడానికి వీల్లేదని నియంత్రిస్తుంది. అందుకే హిందూ సమాజం విజయాన్ని సాధిస్తుంది. డమురుక మ్రోగిస్తుంది. తన మంత్ర ధ్వని ద్వారా మళ్ళీ ఈ సమాజాన్ని పూర్వ భావజాలంలోకి నెడుతున్నాననే అహాన్ని ప్రదర్శిస్తుంది బ్రాహ్మణవాదం. ఉపరితలంలో చూస్తున్న వాడు మాత్రం భారతదేశం ఆధునికతకు గురి అవుతోందని భావిస్తున్నాడు. కాదు, ప్రతి వివాహము వారిని పూర్వవ్యవస్థకు తీసుకెళుతూనే వుంది. ప్రతి వివాహంలో వంశ పారంపర్య తత్వాన్ని హిందూ సమాజం కొనసాగిస్తూనేవుంది. ఈ క్రమాన్నే అంబేద్కర్ గుర్తించారు. అంబేద్కర్‌ది లోతైన వివేకవంతమైన విశ్లేషణ. ఆయన సమాజ మూలాల్లోకి వెళ్ళి తాత్విక అంశాలను చర్చించి, సమాజ భవితవ్యానికి అవసరమైన అంశాలని బయటకు తీశారు. అంబేద్కర్ వెలికి తీసిన సామాజిక సత్యానికి ముసుగు వేసి మాట్లాడిన వారందరూ కులం చుట్టూ తిరిగారు కాని కులం మూలాన్ని కనుక్కోలేక పోయారు.

కులం మూలం అంతర్వివాహ పద్ధతిలో వుంది. అందుకే అంబేద్కర్ వాదం పట్ల గాంధీ చాలా త్రీవమైన వ్యతిరేకతను ప్రకటించాడు. వర్ణ వ్యవస్థపోతే భారతసమాజం నిలవదని చెప్పాడు. వర్ణవ్యవస్థలో గ్రామీణ ఆర్థికవ్యవస్థ కూడా దాగివుందని చెప్పాడు. హిందూవాదం ప్రతి శతాబ్దిలోను తన భావజాల ప్రవక్తగా ఒక్కొక్కరిని నిర్ణయించు కుంటుంది. గాంధీని తన సామాజిక రాజకీయ ప్రబోధకునిగా హిందూసమాజం గుర్తించింది. అంటే రాజకీయ నిర్మాణం ద్వారా హిందూ సామాజిక వ్యవస్థను కాపాడకల్గినవాడు అని అర్థం. ఇక్కడే భారతదేశ సామాజికశాస్త్రం ఏర్పడుతుంది. ఈ శాస్త్రానికి ఇద్దరు ప్రతినిధులు. ఒకరు మహాత్మాగాంధీ, మరొకరు డా॥బి.ఆర్.అంబేద్కర్. ఒకరు వ్యవస్థను కాపాడటం కోసం, మరొకరు కుల వ్యవస్థను పునర్వివేచించడం కోసం. పాశ్చాత్య దేశాల్లో రాజకీయ అర్థశాస్త్రం బలమైంది. భారతదేశంలో రాజకీయ సామాజికశాస్త్రం ప్రధానమైంది. ఈ వాస్తవాన్ని డా॥అంబేద్కర్ అప్పుడే గమనించి 'What Congress and Gandhi have done to Untouchables' అనే సామాజిక రాజకీయ దర్శన గ్రంథాన్ని ఆయన రూపొందించారు. ఇటువంటి గ్రంథం ఇంతవరకు భారతదేశంలో రాలేదు. ఆ గ్రంథం పునాదిగా రాజకీయ సామాజిక శాస్త్రాలపై విశ్వవిద్యాలయాల్లో చర్చ జరగక పోవడం క్షమించరాని నిర్లక్ష్యానికి గుర్తు. ఇక్కడ అంబేద్కర్ యొక్క ప్రతిభాసంపత్తి అవగతమౌతుంది. నూటికి

80 మంది గాంధీని ఆరాధిస్తున్న రోజుల్లో, రాజకీయ పురోహితుడుగా ఆయన వెలుగొందుతున్న రోజుల్లో ఆయనను అంబేద్కర్ నిలవేశారు. రాజకీయ పోరాటం సామాజిక పునర్నిర్మాణానికి దోహదం చేస్తుందా, అలా కానపుడు అది స్వాతంత్ర్య పోరాటం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. ఈ విషయాన్ని Valerian Rodrigues తన పుస్తకంలో ఇలా ధృవీకరించారు:

"Caste, Class and Democracy is taken from 'What Congress and Gandhi have done to the Untouchables', published in 1946. The chapter from which it is excerpted has the title, 'A plea to the foreigner', referring to foreigners in general and the Labour Government, led by Clement Atlee in particular, who, Ambedkar felt, sympathized with the Congress, Ambedkar refuted the belief that the Congress was fighting for the freedom of the country. He advanced a class analysis of India and in the process made a double critique - how an inadequate conception of democracy made the foreigner embrace the Congress because it represented the upper castes and the upper classes in India." [17]

డా॥ బి.అర్.అంబేద్కర్ ఒక వ్యక్తికి అనాడు వుండే ప్రాధాన్యతను బట్టి ఆ వ్యక్తిని గౌరవించ లేదు, విశ్లేషించ లేదు. గాంధీని ఆయన హిందూ బ్రాహ్మణవాద రాజకీయవేత్తగా గుర్తించడంతో మొత్తం భారతీయ రాజకీయ సామాజిక శాస్త్ర నిర్మాణానికి మూలకర్తగా ఆయనను చూడగలిగే అవకాశం మనకు కలిగించారు. పాశ్చాత్యదేశాల్లో అభ్యసించిన రాజకీయ నీతిశాస్త్రం ఆయనకు ఈ విశ్లేషణ చేయడానికి ఎంతో బృహత్తరంగా సహకరించింది. ఆయన చేసిన విశ్లేషణలు భారతదేశంలోని అస్పృశ్య సమాజంలోని ఆర్థిక సామాజిక స్థితిగతుల నుండే వెలువడ్డాయి. అంబేద్కర్ అస్పృశ్య సమాజంలో జన్మించిన నాటికి ఆ సమాజాన్ని బాధిస్తున్న నిరక్ష్యరాస్యత, పేదరికం, నిరుద్యోగం, అనారోగ్య పరిస్థితులు మిక్కుటంగా వున్నాయి. వీరు ఆ పరిస్థితుల్లో ఉండటానికి కారణాలను ఆయన అన్వేషించారు. అంతకు ముందు హిందూమతేతరంగా కొన్ని ప్రాంతాల్లో వచ్చిన మతాల్లో క్రైస్తవ్యం మానవతా వాదాన్ని ముందుకు తెచ్చినా అది ఒక మతంగానే మిగిలిపోయింది. చీకటిగుహల్లో నిలిచిపోయిన అస్పృశ్యులను విముక్తి చేయలేకపోయింది. ఎఫ్.జి.థామస్ 'క్రిస్టియన్ ఎథిక్స్, మోరల్ ఫిలాసఫీ'లో చెప్పినట్లు ఈ క్రింది విధంగా జరగలేదు:

"It is said that Christianity is based on love, sympathy and democracy. As it is claimed, democracy based on Chris-

17. The Essential Writings of B.R.Ambedkar, Valerian Rodrigues, Page:118.

tian faith and love offers to mankind both a sober and a revolutionary hope."[18]

## అస్పృశ్యులకు ఉద్యమావసరం

అస్పృశ్యులు మతం మీద ఆధారపడటం కంటె రాజకీయ సామాజిక ఉద్యమాన్ని నిర్మించుకోవల్సిన చారిత్రక అవసరం ఎంతైనా వుందని అంబేద్కర్ ప్రతిపాదించి ఉద్యమాన్ని ప్రారంభించారు. బ్రిటీష్‌వారు తమ రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ప్రచారం చేసిన క్రైస్తవ మతం వల్ల ఉపరితలంలో కొన్ని సంస్కరణలు జరిగినా, పునాది అయిన కులచట్రం కదలలేదు. ఆర్థిక దోపిడి, రాజకీయ బానిసత్వం పోలేదు. అందువల్ల అస్పృశ్యులు తమకు తాము ఒక సామాజిక చైతన్యపూరితమైన ఉద్యమాన్ని నడుపుకోవడం వల్లనే తమని తాము విముక్తి చేసుకోగలరనే సిద్ధాంతాన్ని అంబేద్కర్ ప్రతిపాదించారు. మతం ఏదో ఒక దశకు వచ్చి ఆగిపోతుంది. అనేక సందర్భాల్లో అది ప్రభుత్వానికి తొత్తుగా కూడా వ్యవహరిస్తుంది. అందువల్ల రాజ్య నిర్మాణం ఎప్పుడూ సెక్యులర్‌గా ఉండాలనేది అంబేద్కర్ ప్రతిపాదన. హేతువాద లౌకిక దృక్పథంలేని రాజ్యం మత బానిసత్వానికి మూలం అవుతుంది. విశ్వజనీన భావం అందులో ఉండదు. మానవుడు కేంద్రంగా ఆలోచన ఉండదు. మతం కేంద్రంగా ఆలోచన ఉంటుంది. అందుకే అంబేద్కర్ సామాజిక పునాది నుండి తన రాజకీయ నీతిశాస్త్రాన్ని రూపొందించారు.

## హిందూ మతంలో సంస్కరణ వాదాలు

బ్రహ్మసమాజం, సతీసహగమనం, బాల్యవివాహాల నివారణోద్యమాలు హిందూ సమాజాన్ని సంస్కరించడానికి వచ్చిన ఉద్యమాలు. రుగ్మతలకు మూలమైన హిందూమత ధార్మిక వ్యవస్థను ఆ మత సంస్కర్తలు ఎన్నడూ ప్రశ్నించలేదు. అంబేద్కర్ 'ఈ సామాజిక సంస్కరణలు హిందూమతం మరలా పునరుజ్జీవించడానికి మాత్రమే సహకరించాయి' అని విశ్లేషించారు. కాబట్టి హిందూ సామాజిక వ్యవస్థను రాజకీయ చైతన్యం నుంచి పునరుజ్జీవింపచేయాలని ఆయన కోరారు. ఆయన వచ్చేవరకు సమస్యను ఉపరితలం నుండి చూడడమే జరిగింది. అంతకుముందు జస్టిస్ రెనడే కూడా కులభావాన్ని, అస్పృశ్యతని నిర్మూలించడానికి కృషిచేశారు. ఆ కృషి అంబేద్కర్ ఆలోచనా విధానానికి అధునిక పునాదుల్ని వేసింది. ఈ విషయాన్ని చెప్తూ డా॥ జాతవ తన 'సోషల్ ఫిలాసఫీ'లో ఇలా అన్నారు:

"The Prarthana Samaj was also one of the Hindu reform movements, the main object of which was the breaking of

18. Social Philosophy of B.R.Ambedkar, Dr. D.R. Jatava, Page:11.

castes and the removal of untouchability. Its founder Justice Ranade sought to rationalize and modernize Hindu society. He struggled to create 'rights' and wished to vitalize the conscience of Hindu society. His was the aim of cleansing the old order, if not that of building a new one, and, therefore, he insisted upon reforming the moral tone of Indian society." [19]

("కులవ్యవస్థను, అంటరానితనాన్ని నిర్మూలించే లక్ష్యంతో హిందూ సంస్కరణ ఉద్యమంగా 'ప్రార్థనా సమాజం' ఏర్పడింది. ఈ సంస్థ వ్యవస్థాపకుడు జస్టిస్ రెనడే హిందూ సమాజాన్ని హేతుబద్ధీకరించాలని, ఆధునీకరించాలని ప్రయత్నించారు. 'హక్కుల' భావనను పెంపొందించాలని, హిందూ సమాజ అంతరాత్మను మేల్కొలపాలని ఆయన పోరాడారు. నూతన వ్యవస్థను రూపొందించే కంటే పాత వ్యవస్థను ప్రక్షాళన చేయడానికి తపించారు. భారతీయ సమాజ నైతికత సంస్కరింపబడాలని రెనడే బలంగా వాదించారు.")

## అంబేడ్కర్‌పై రెనడే ప్రభావం

అంబేడ్కర్ రాసిన 'రెనడే, గాంధీ అండ్ జిన్నా' చాలా విలువైన గ్రంథం. ఆ పుస్తకంలో ఆయన రెనడేకి అత్యున్నత స్థానాన్ని ఇచ్చారు. 'రెనడే భావాలైన ప్రజాస్వామ్య లౌకిక హేతువాదాలు భవిష్యత్తు భారత నిర్మాణానికి ఉపకరిస్తాయి' అని చెప్పారు. రెనడే వ్యక్తిత్వం అంబేడ్కర్‌ని అధికంగా ప్రభావితం చేసింది. మేధావుల గురించి తెలుసుకోవడంలో ఆయన ఎంతో ఆసక్తి వున్న ఆలోచనాపరులు. ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన లండన్ మ్యూజియం లైబ్రరీని ఆపోషనబట్టిన కారల్‌మార్క్స్, మాజినీ, లెనిన్, సావార్కర్ సరసన అంబేడ్కర్ 1920-1923 కల్లా కూర్చోగలిగారు. ఈ విషయాన్ని ధనుంజయ కీర్ ఇలా చెప్పారు:

"On his arrival in London, Ambedkar resumed his studies in Economics from September 1920 at the London School of Economics and Political Science and also kept terms for the Bar at the Grays Inn. He now turned his attention to the London Museum where the relics of saintly and scientific thoughts are preserved, where the ruins of the antique world are displayed and where Karl Marx, Mazzini, Lenin and Savarkar had dug for knowledge and digested it. In the Museum Ambedkar poured over books whenever possible, often from 8 a.m. to 5 p.m." [20]

19. Ibid, Page: 12.
20. Dr. Ambedkar Life and Mission, Dhananjay Keer, Page: 44.

("సెప్టెంబరు 1920లో లండన్ రాగానే అంబేద్కర్ లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్‌లో తన చదువు ప్రారంభించారు. అదే కాలంలో గ్రేస్ ఇన్‌లో న్యాయవిద్యను అభ్యసించారు. పవిత్రమైన, శాస్త్రీయమైన భావజాల గ్రంథాలను భద్రపరచిన, పురాతన ప్రపంచ శిథిలాలను ప్రదర్శిస్తున్న లండన్ మ్యూజియం (లైబ్రరీ)పై ఆయన దృష్టి సారించారు. కార్ల్‌మార్క్స్, మజ్జిని, లెనిన్, సావార్కర్‌లు ఇక్కడే తమ జ్ఞాన పిపాసను తీర్చుకున్నారు. ఆ లైబ్రరీలో అంబేద్కర్ పుస్తకాల దొంతరల మధ్య తరచూ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ అధ్యయనాన్ని కొనసాగించేవారు.")

## నడుస్తున్న గ్రంథాలయం

అంబేద్కర్ జ్ఞానతృష్ణ ఆయనకు భారతీయ సామాజిక రాజకీయవేత్తల్లో అత్యున్నత స్థానాన్ని సముపార్జించింది. ఆయన ప్రత్యర్థులు కూడా ఆయన విషయ సేకరణ పద్ధతిని మెచ్చుకునేవారు. ఆయన విద్యార్థి దశలోనే ఒక ప్రపంచ ప్రసిద్ధ గ్రంథాలయాన్ని, అందలి సారాన్ని జీర్ణించుకోవడానికి విపరీతంగా శ్రమించారు. ఆయన మేథావిగా ఎదిగినతర్వాత ఆ సారాన్ని తన సిద్ధాంత రూపకల్పనకు ఎంత సమన్వయ పూర్వకంగా వాడుకున్నారో ఆయన రాసిన గ్రంథాలు నిరూపిస్తాయి. ఆయన గ్రంథాలను కీర్తికోసం, ప్రచురణ కోసం, ధనం కోసం రాయలేదు. సమాజ పరిణామం కోసం రాశారు. అందునా భారతీయ రాజకీయ సామాజిక శాస్త్రం రాయటానికి సాక్ష్యాధారాలు ఎన్నో అవసరం. ఆ ఉపపత్తులను సేకరించడం కోసం తన ఆర్థిక వనరులన్నింటిని ఆయన వెచ్చించారు. జ్ఞానం కోసం ధనాన్ని ఖర్చుపెట్టారు కాని ఆయన ధనం కోసం జ్ఞానాన్ని కుదువబెట్టలేదు. ఆయన ఇతర దేశాల్లో చెడు అలవాట్లు నేర్చుకురాలేదు. తన టైంటేబుల్‌ను తనే నిర్ణయించుకునేవారు. ఒక్క లండన్ మ్యూజియం లైబ్రరీలోనే కాక భారతీయ ఆఫీసు లైబ్రరీ, లండన్ యూనివర్సిటీ లైబ్రరీ, సిటీ లైబ్రరీలలో ఆయన రాజకీయ అర్థశాస్త్రాన్ని చదివారు. ఆయన దగ్గర ప్రమాణబద్ధమైన నోట్సు ఎప్పుడూ ఉండేది. ఆయన రోజూ తీసుకునే ఆహారం అతి స్వల్పమైంది. ఆయన విద్యార్థి దశలోనే దీక్షాపరుడుగా జీవించారు.

డా॥బి.ఆర్.అంబేద్కర్ తన విద్యను పూర్తి చేసుకోవడానికి అనుసరించిన పద్ధతిని, ఆయనకు సహాయం చేసిన స్నేహితుని గురించి ధనుంజయర్ కీర్ ఇలా క్లుప్తీకరించారు:

**"At last, the young professor saved some money, got some help from the Maharaja of Kolhapur, took a loan of Rs.5,000 from his friend Mr. Naval Bhathena, and again left for London in July 1920 to complete his studies in Law and Economics."[21]**

21. Ibid, Page: 44.

## అధ్యయనమే ఒక తపస్సు

అంబేద్కర్ తన జీవితంలో చిన్న సహాయం చేసినవారిని కూడా మరచిపోలేదు. ఆయన ప్రేమపూర్వకమైన, వినయపూర్వకమైన జీవనవిధానం ఆచరణీయమైంది. ఆయన బౌద్ధం తీసుకోకముందే ఆయనొక బుద్ధుడిగా జీవించారు. వ్యక్తిత్వం పట్ల ఆయన ఎంతో నిబద్ధంగా ఉన్నారు. మళ్ళీ రాత్రి 10 గంటలకు ఆయన అన్నం తినేటప్పుడు పుస్తకాల జ్వలిత జ్వలనంతో పాటు ఆకలి మంట కూడా రగులుతూనే వుండేది. ఆయన లండన్ వీధుల్లో అర్ధాకలితో తిరిగారు. ఆయన ధనాన్ని జ్ఞానానికి ఎక్కువ ఖర్చుచేశారు. ఆకలికి తక్కువ వాడేవారు. కాల్చిన రొట్టెముక్కలను ఒక కప్పు టీలో ముంచి తిని అనంత అధ్యయనం చేసిన త్యాగశీలి. ఆయన ఈ రోజు స్కాలర్‌షిప్‌తో చదువుకుంటున్న దళిత విద్యార్థులు తమ ఉపకారవేతనాన్ని విలాసాలకు వాడుతున్న వైనం చూస్తుంటే అంబేద్కర్ నుంచి వీరు ఎంత నేర్చుకోవాలో ఆయన విద్యార్జన కథనం మనకి సాక్షాత్కరింపజేస్తుంది. తెల్లవార్లు విద్యాపఠనంలోనే గడపడం, ఆయన రూంమేట్ అస్నోత్కర్ తెల్లవారినాక చూసినా ఆయన చదువుతూనే కనబడటం వంటి సత్యదృశ్యాలు ఎప్పుడో పరీక్షల సమయంలో తప్ప మనం మన విద్యార్థుల్లో చూడలేము.

డా॥బి.ఆర్.అంబేద్కర్ పరీక్షకోసం చదవలేదు. విజ్ఞానం కోసం, అవగాహన కోసం, సిద్ధాంత నిర్మాణం కోసం, సాక్ష్యాధారాల కోసం ఆయన చదివారు. రూంమేట్ 'ఇకనైనా చదువు ఆపు' అన్నప్పుడల్లా ఆయన "నా పరిస్థితులు, నా పేదరికం, నేను ఎంత త్వరగా విద్యార్జన పూర్తిచేస్తే అంత మంచిది. నా కాలాన్ని నేను ఎంత విద్యార్జనలో గడిపితే, ఎంత సద్వినియోగం చేసుకుంటే అంత మంచిది" అని చెప్పేవారు. ఆయన నిబద్ధతని ఈనాటి మన దళిత విద్యార్థిలోకం అనుసరించినట్లైతే మేధోసంపన్నత వీరి సొంతమై వీరు భారతదేశ పునర్నిర్మాణానికి ఆయువులుగా ముందుకు వచ్చి ఉండేవారు. విద్యను విద్యగా గాక సామాజికవిద్యగా, సామాజిక రాజకీయవిద్యగా ఆయన అభ్యసించారు. అంబేద్కర్ విద్యార్థి దశలో ఎంతో కష్టపడేవారు. విద్యార్జనకోసం ఖర్చుచేయడానికి వెనుకాడేవారు కాదు. ఈ సందర్భంలో నావల్ భథెనా సంఘటనని ధనుంజయ్ కీర్ ఇలా వివరించారు:

"Now and then Ambedkar turned to his friend, Mr. Naval Bhathena, for help. He responded splendidly and on one such occasion the scholar wrote with a moving touch to Bhathena: 'Believe me, I extremely regret to see you bothered on my account. I fully realise that the worries which I have thrown

on you are more than even the thickest friend can bear. I only hope that my constant asking for something or other does not break your back, and alienate you from me the only and dear friend of mine.' He pressed Bhathena for a sum of Rs.2,000 as he desired to buy German exchange in advance which was then very low but was likely to look up after some days."[22]

డా॥బి.ఆర్.అంబేడ్కర్ ఎవ్వరి నుండి సహాయం తీసుకున్నా అది విద్యార్జనకే, జ్ఞానార్జనకే. సుఖభోగాలకు ఆయన ఎప్పుడూ ధనాన్ని ఆర్జించలేదు. ఎంత తక్కువ ఖర్చుతో జీవించగలిగితే అంత తక్కువ ఖర్చుతో జీవించారు. అందుకే ఆయన ఆదర్శనీయమైన వ్యక్తి అయ్యారు. ఈనాటి దళిత విద్యార్థులకు అంబేడ్కర్ జీవితం ఒక ఆదర్శం. ఆయన జీవితాన్ని ఎన్ని సార్లు మననం చేసుకుంటే మనలో అంత పరిపూర్ణత వస్తుంది. ఆయన జీవితంలో ముఖ్యంగా పాటించిన అంశాలను మనమూ పాటించాలి. మనం ఎంచుకున్న లక్ష్యానికి భిన్నమైన సుఖభోగాలు మనల్ని ఆకర్షిస్తూ వుంటాయి. వాటిని 'మనం అనుభవిద్దాం' అనుకుంటే మన లక్ష్యసాధనలో ముందుకు వెళ్ళలేము. ఏ పనికైనా పట్టుదల, కృషి, త్యాగం అవసరం. వాటిని నిర్బంధించే అంశాలు, ఆకర్షణలు మనిషి గమనాన్ని అడ్డుకుంటాయి. అందుకే వాటికి మనం దూరంగా వుండాలి. అప్పుడు మన లక్ష్యం మన దగ్గరకు చేరుతుంది.

## దళిత విద్యార్థులకు అంబేడ్కర్ జీవితం పాఠశాల

దళిత యువకులు తాము జీవిస్తున్న దళితవాడల నుంచి కాలేజీలకు, విశ్వవిద్యాలయాలకు వెళ్ళిన తరువాత ఎదురయ్యే ఆకర్షణలకు బలి అవుతున్నారు. తమ లక్ష్యసిద్ధి నుంచి వారు తప్పుకుంటున్నారు. మనం పరుగు పందెంలో గెలవాలంటే ఎదురుగా వచ్చిన ఆకర్షణను గాక, మన లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకోవాల్సి వుంది. మనం ఒకవేళ యూనివర్సిటీ ఫస్టు రావాలని అనుకుంటే అందుకోసం మనం కృషి చేయాలి కాని విలాసాలకి, విందులకు మనం ప్రాధాన్యత ఇవ్వకూడదు. అంబేడ్కర్ ఇంగ్లాండులో కాని, జర్మనీలో కాని ఎక్కడా విందులకు, వినోదాలకు హాజరు కాలేదు. అందువల్లే ఆయన తన లక్ష్యాన్ని ఛేదించ కలిగారు. అంబేడ్కర్ దగ్గర ఒక నిర్మాణాత్మకమైన జీవిత ప్రణాళిక వుంది. భారతదేశంలో ఎవరూ సాధించలేని విద్యాప్రమాణాలను సాధించాలనేది ఆయన మొదటి లక్ష్యం. ఆయన అందుకు ఒక నిర్దిష్టమైన జీవిత క్రమాన్ని రూపొందించు కున్నారు. మన విద్యార్థులే కాదు, ఉద్యోగ వర్గం కూడా అధ్యయన క్రమంలో అంబేడ్కర్ని తమ జీవితానికి అన్వయించుకోవల్సి

22. Ibid, Page: 46.

వుంది. మనం ఎక్కడ వైఫల్యం చెందుతున్నామో, మొదట గుర్తించి ఆ వైఫల్యాన్ని సరిచేసుకోవల్సి వుంది. మనం ఒక భాష నుండి మరో భాషకు మారేటప్పుడు, ఒక విషయాన్నుండి మరొక విషయానికి మారేటప్పుడు ఈ అడ్డంకులు మనలను ఆపుతాయి. వాటిని మనం అధిగమించలేమని బెంబేలు పడకూడదు. ఈ విషయంలో మనస్తత్వశాస్త్రవేత్తలు ఇలా చెప్పారు:

"If you think you are beaten, you are.
If you think you dare not, you don't !
If you like to win, but think you can't,
It's almost a cinch you won't.

If you think you'll lose, you're lost;
For out in the world we find
Success begins with a fellow's will;
It's all in the state of mind.

If you think you are outclassed, you are,
You've got to think high to rise,
You've got to be sure of yourself before
You can ever win a prize

Life's battles don't always go
To the stronger and faster man,
But sooner or later the man who wins
Is the man who thinks he can."[23]

ఇక్కడ మానవ శాస్త్రజ్ఞుడు 'నీ మనస్సులో వున్న అంకితభావం మీదే నీ విజయం ఆధారపడి వుంటుంది' అంటున్నాడు. "నీవు ఓటమి వైపు చూడవద్దు, నేను ఇది గెలవలేను అనుకోవద్దు. నాకు ధైర్యం లేదు అనుకుంటే నీకు ధైర్యం ఉండదు. నేను ధైర్యం కలవాణ్ని అనుకుంటే నీకు ధైర్యం వస్తుంది. నీకు విజయం చేకూరుతుంది." అంబేడ్కర్ ఈ సూత్రాల మీద తన విద్యాసౌధాన్ని నిర్మించారు. ఆ సూత్రాలను గ్రహించే కొలది వాటిలో అనుభూతి దొరుకుతుంది. ఒక మరాఠీ అస్పృశ్య విద్యార్థి 25 సంవత్సరాల కల్ల అమెరికా మేధావుల మధ్య ఇంగ్లీషులో ఒక సెమినార్ పేపరు చదివాడంటే ఎంత పట్టుదల కావాలో చూడండి! ఇక్కడ అంబేడ్కర్‌న్ని మనం అనుసరించాలి. మనం సాధించలేనిది లేదు. ఇంగ్లీషు భాషలో మానవశాస్త్రంలో (యాంత్రోపాలజీ) ఒక కొత్త సిద్ధాంతాన్ని ఆయన ప్రతిపాదించ గలిగారు. విజయాన్ని

23. You Can Win (Winners Don't do Different Things They Do Things Differently), Shiv Khera, Page: 55,56.7

నిశ్చలత్వం, నిర్భయత్వం నిర్ణయిస్తాయి. అపజయం ఆలోచనల్లో వుంటే చర్యల్లోకి ప్రవహిస్తుంది. మన కార్యదీక్ష మన ముందు విజయ గంటికలు మ్రోగిస్తుంది. 'అంబేడ్కర్ ఎందుకు అప్పుచేశారు? అప్పుచేసి జర్మనీలో చదవాల్సిన అవసరం వుందా?' అని అప్పుడు అనుకున్నారు. కాని ఆయన రాజ్యాంగం రాసేటప్పుడు జర్మనీ చదువు ఎంత ఉపయోగపడిందో అందరికీ తెలిసింది. అంతేకాదు, అంబేడ్కర్ కళ్ళ ముందు ఎందరో విద్యావేత్తల జీవన దృశ్యాలు నిరంతరం మెదులుతూ వుండేవి. ఇక్కడే ధనంజయ్ కీర్ బెంజిమెన్ ఫ్రాంక్లిన్ ప్రసక్తి చేశారు:

"Benjamin Franklin, who entered life as a very poor boy and concluded as an eminent man, said that success in life depended on two things - Industry and Frugality."[24]

## కాలనిబద్ధుడు - అంబేడ్కర్

ఇక్కడ అంబేడ్కర్ జీవితాన్ని మనం కొంత అవలోకిద్దాం. అంబేడ్కర్ కాల నిబద్ధులు. జీవితంలోని ప్రతి క్షణానికి ఆయువు పోశారు. మనం జీవించడం కాదు, మనం జీవించిన కాలాన్ని జీవింప జేయాలి. అంటే మనం జీవించిన కాలం ప్రతి క్షణం చరిత్రలో ఘటన కావాలి. ప్రపంచ ప్రసిద్ధి చెందిన బెంజిమెన్ ఫ్రాంక్లిన్ అతి తక్కువ ఖర్చుతో జీవించాడు. నెలకు 20 పౌండ్లతో ఆయన జీవిస్తే అందరూ ఆశ్చర్యపోయారు. అంబేడ్కర్ 8 పౌండ్లతోనే జీవించారు. ఈ వాస్తవం ఎంత మందికి తెలుసు? సాదాగా జీవించడం ఆయన తెచ్చిపెట్టుకుంది కాదు. చిన్నప్పటి నుంచి ఆయన క్రమశిక్షణలో భాగం అది. ఇప్పటి విద్యార్థులు తమ ఉపకారవేతనాన్ని ఎంతో విలాసపూరితంగా ఖర్చుపెడుతున్నారు. ప్రభుత్వం కేటాయించిన ఆ విలువైన ధనాన్ని అంబేడ్కర్‌లా జ్ఞానార్జన దిశగా వీళ్ళూ ఖర్చుపెడితే మనకు ఎందరో అంబేడ్కర్‌లు జనించేవారు. మనం ధరించే బట్టలు మనలో ఒక ఔన్నత్యాన్ని చూపించాలి, ఒక నిర్మలత్వాన్ని ప్రదర్శింపజేయాలి. ఒక వ్యక్తిత్వాన్ని రూపు గట్టాలి. అంబేడ్కర్ చిన్నప్పటి నుండి ఎంతో పరిశుభ్రంగా వుండేవారు. పరిశుభ్రమైన బట్టలు ధరించేవారు. ఆయన ఖరీదైన బట్టలు వేయరు. వున్న బట్టల్ని తానే ఉతుక్కొని చక్కగా ధరించేవారు. ఈ విషయాన్ని ధనంజయ్ కీర్ మాటల్లో చూడండి:

"Ambedkar lived so sparingly that he subsisted on a small sum of eight pounds a month and he was clearer in head and healthier in body! He hardly spent on dress, rarely on fares and trudged along from one place to another in the great metropolis. No money or time for restaurants, no feasts, excursions or the theatre! Few lives in history illustrate so

24. Dr. Ambedkar Life and Mission, Dhananjay Keer, Page: 46.

eloquently how one should build up one's future and personality, how difficulties arouse the powers of a great man. Long hours of hard labour, intense hardships and high thinking alone have crowned with success the great men of the world."[25]

("అంబేద్కర్ చాలా పొదుపుగా జీవించారు. నెలకు కేవలం 8 పౌండ్ల ఖర్చుతో ఆయన బుద్ధి జీవిగా, ఆరోగ్యశాలిగా మెలిగారు. దుస్తులపై చాల తక్కువ ఖర్చుపెట్టేవారు. ప్రయాణ ఖర్చులలోనూ పొదుపే. విందులు, వినోదాలు, విహారయాత్రలు, థియేటర్లకు సమయం కేటాయించేవారు కాదు. చరిత్రలో కేవలం అతి కొద్దిమంది మాత్రమే ఇలా తమ భవిష్యత్తును, వ్యక్తిత్వాన్ని శిల్పించుకున్నారు. అష్టకష్టాల నుంచి ఒక గొప్ప వ్యక్తి శక్తులు వికసించాయి. నిరంతర శ్రమ, కష్ట జీవితం, ఉన్నత ఆలోచన అనే అంశాలే ప్రపంచంలో గొప్పవారి విజయాలకు దారితీసాయి.")

## విద్యార్జనతో పాటు వ్యక్తిత్వ శిల్పం

జీవిత నిర్మాణం విద్యార్థి దశలోనే సమర్థవంతంగా రూపొందుతుంది. అంబేద్కర్ విద్యార్థి జీవితం ఒక్క దళితులకే గాక ప్రపంచ విద్యార్థి లోకానికి ఆదర్శనీయం. విద్యార్థి అంటే విద్యని అభ్యసించేవాడు కాదు. వ్యక్తిత్వాన్ని రూపొందించుకునే వాడు. కార్పొరేట్ విద్య వచ్చిన తరువాత భారతదేశంలో విద్య వ్యాపారీకృతమైంది. విద్యార్థులు తమ విద్య జ్ఞానార్జనకు కాక తమ విలాసాలకు ఎలా ఉపయోగపడుతుంది అని ఆలోచిస్తున్నారు. దానితో జ్ఞానార్జనను విద్య గెంటివేసి వ్యాపార సంస్కృతి వైపు, ఆ సంస్కృతిని ముందుకు తీసుకెళ్ళే పద్ధతుల వైపు పరుగెడుతోంది. డా॥బి.ఆర్.అంబేద్కర్ విద్యా వ్యక్తిత్వం లోని సూత్రాలను మనం విశ్లేషణాత్మకంగా అధ్యయనం చేయగలిగితే ప్రపంచ పునర్నిర్మాణానికి ఎందరో వ్యక్తిత్వ పూర్ణులను సమర్పించ గలుగుతాం.

ఈనాడు మనం సోక్రటీసును నిర్భయానికి గుర్తుగా, సత్యానికి గుర్తుగా ఎలా తీసుకుంటున్నామో అదే విధంగా వ్యక్తిత్వానికి, కాలనిబద్ధతకి, పరిపూర్ణమైన జీవన విధానానికి, పంచేంద్రియోన్మాద వ్యతిరిక్తతకు, జీవన నియమ నిబద్ధతకు గుర్తుగా అంబేద్కర్‌ని మనం ఆదర్శంగా తీసుకోవాలి. బౌద్ధసూత్రాల్ని విద్యార్థులు తమ జీవితానికి అన్వయిస్తే ఆయన జీవనచిత్రాన్ని వారిలో మనం చూడవచ్చు.

## భారతీయ మనో విజ్ఞానశాస్త్రం - అన్వయం

భారతీయ మనోవిజ్ఞాన శాస్త్రవేత్తలు పంచేంద్రియాలను బౌద్ధ న్యాయ వైశేషిక ధర్మాలను అనుసరించి అవి మానవ జీవితానికి ఎలా అన్వయమౌతాయో విశ్లేషించారు. పంచేంద్రియాలను అదుపులో వుంచుకోవడమే తత్వశాస్త్ర ప్రధాన ఉద్దేశ్యం. వాటిని

25. Ibid, Page: 46.

మానవ జీవితానికి అన్వయించుకొని ఉపయుక్తం చేసుకోవడం మీద బౌద్ధం ఎక్కువ కృషి చేసింది. 'The Central conception of Buddhsim' అనే బృహత్తర బౌద్ధ పరిశోధనలో మానసిక అంశాలు చర్చించ బడ్డాయి. 'బుద్ధిస్టు ఫిలాసఫీ' అనే గ్రంథంలో ఎ.బి.కీత్ మానసిక ప్రపంచాన్ని బౌద్ధం ఎలా విశ్లేషించిందో వివరించాడు. అలాగే భారతీయ దర్శనాలుగా చెప్పబడుతున్న వైశేషిక న్యాయదర్శనాలు మనోవిజ్ఞాన శాస్త్రాన్ని లోతుగా చర్చించాయి. ఈ విషయాల మీద విస్తృతంగా చర్చిస్తూ జాదునాథ్ సిన్హా తన 'ఇండియన్ సైకాలజీ' మొదటి సంపుటిలో మనోవిజ్ఞానశాస్త్రం, పంచేంద్రియాల పరికల్పన, పరివర్తన, జీవితానికి వాటి ఉత్తేజ సమన్వయాలు మనల్ని ఎంతో జ్ఞానవంతుల్ని చేస్తాయని ఇలా వివరించారు:

"Leaving out the mind, there are five sense-organs. They are the end-organs (golaka). They are the eye, the ear, the nose, the tongue, and the skin. They are made up of a kind of translucent subtle matter. The five sense-organs are made up of five different kinds of atoms. Thus the sense-organs are material but invisible. They are divided into two classes, viz. Prapyakari and aprapyakari sense-organs. The former apprehend their objects when they come into direct contact with them. The latter apprehend their objects without coming in contact with them. The organs of smell, taste, and touch are prapyakari; they must be in immediate contact with their objects. The organs of vision and audition are aprapyakari; they apprehend their objects at a distance. The Buddhists do not hold with the Nyaya-Vaisesika that the sense-organs are different from the peripheral organs, and the visual organ and the auditory organ come into contact with their objects in order to apprehend them."[26]

మనం వినే చెవులు, మనం చూసే కళ్ళు, మనం మాట్లాడే నాలుక, మనం ఆఘ్రాణించే ముక్కు మనకు స్పృశ్యమానమైన చర్మం వీటిని పంచేంద్రియాలు అంటాం. మనం సంపాదించే జ్ఞానానికి కూడా ఇవే మూలాలు. ఐదు పంచేంద్రియాలు అణువుల యొక్క వివిధ కలయికలతో రూపొందించబడ్డాయి. ఈ పంచేంద్రియాలు కనిపించకుండానే తమ పనిని చేస్తూవుంటాయి. వీటిని రెండు వర్గాలుగా విభజించవచ్చు. ప్రాప్యకారి, అప్రాప్యకారి. ఈ పంచేంద్రియాలు ఒకదానికొకటి అనుసంధానాలుగా ఉంటాయి. పరస్పరం ప్రతిస్పందించు కొంటూ వుంటాయి.

26. Indian Psychology, Volume-I, Cognition, Jadunath Sinha, Page: 2.

మనం ఏదైనా తియ్యని వస్తువు తినేటప్పుడు నాలుకతో పాటు మిగిలిన పంచేంద్రియాలు ప్రతిస్పందిస్తాయి. అలాగే మనం సంగీతం విన్నప్పుడు కళ్ళు ఆర్పుతున్నాం. మనం ఇలా పంచేంద్రియాలు అనుసంధానం అవటం చూస్తున్నాం. స్పృహ, సువాసన, రుచి, స్పృశ్యత మనకు ఇంద్రియాల ద్వారా లభిస్తున్నాయి. వాటిని ప్రాప్యకారి అంటాం. చూపు, వినికిడిల నుండి వెంటనే లబ్ది పొందడాన్ని అప్రాప్యకారి అన్నారు. వైశేషిక దర్శనం ప్రకారం సెన్స్ఆర్గాన్స్, పెరిఫెరీ ఆర్గాన్స్, విజువల్ ఆర్గాన్స్, ఆడిటరీ ఆర్గాన్స్ ఇవన్నీ వాటి సంబంధాలను అనుసంధానం చేసుకుంటూ వుంటాయి.

## జ్ఞాన సముపార్జనకు అంబేడ్కర్ మార్గం

అయితే ఈ పంచేంద్రియాల మొత్తాన్ని జ్ఞానకేంద్రంగా మలుచుకోగలిగితే మనిషి జ్ఞానవంతుడు అవుతాడు. అంబేడ్కర్ ఆ పనిచేశారు. ఆయనకు పంచేంద్రియాలు అనుసంధానంగా వున్నాయి, అదుపులోవున్నాయి. ఇప్పటి విద్యార్థులు ఆయనలోని ఈ ప్రత్యేకతను గమనించలేక పోతున్నారు. వారు ఏదో ఒక ఇంద్రియ లోనత్వానికి తమను తాము బలిపెట్టుకుంటున్నారు. ఈ పతనానికి ప్రేమనో, డెడికేషన్ అనో, మ్యానియా అనో పేరు పెడుతున్నారు. నిజానికి ఈ పంచేంద్రియాలు సమర్థవంతంగా పనిచేసేవి విద్యార్థి దశలోనే. ఆ సంవత్సరాలలో జ్ఞానవాహికకు అనుకూలంగా మలుచుకోగలిగిన ఎక్కువ జ్ఞానసంపత్తిని పొందగలరు. దీనికి భూమిక వ్యక్తిత్వం. వ్యక్తిత్వరహితమైన విద్య బలహీనతకు బలి అవుతుంది. జ్ఞానం ఒక శక్తిగా మారాలంటే ముందు జ్ఞానం రావాలి. జ్ఞానం రావాలంటే పంచేంద్రియాలు అదుపులో వుండాలి. పంచేంద్రియాలు అదుపులో వుండాలంటే పంచేంద్రియాల అనుసంధానం తెలిసివుండాలి. ఆ క్రమాన్ని తెలుసుకున్నవారే డా॥.బి.ఆర్.అంబేడ్కర్. అప్పటికి ఆయన ఇవన్నీ చదివివున్నారని మనం అనుకోనక్కరలేదు. కాని ఆయన జీవితం, ఆయన నిబద్ధత ఆయనకు సాధనను నేర్పాయి. నిజానికి ప్రతి జీవితం ఒక పాఠశాల. నివేదించబడేవాటి కంటే నిద్రాణమైన వాటిని ఉత్తేజితం చేయడంలోనే మనిషి గొప్పతనం వుంది. 'నాలో ఈ ప్రతిభ వుంది' అని తన ప్రతిభను తాను గుర్తించినంత తేలికగా ఇతరులు గుర్తించలేరు. ఇతరులు గుర్తించడంలో ద్వేషం వుండవచ్చు, మాత్సర్యం వుండవచ్చు. 'అందుకే నిన్ను నువ్వు గుర్తించుకో.' దళిత విద్యార్థులు తప్పకుండా అంబేడ్కర్‌ని నమూనాగా తీసుకోవాలి. ఎందుకంటారా? వీరు ఉపకారవేతనం పొందుతున్న విద్యార్థులు. అంటే ప్రభుత్వం తన వార్షిక బడ్జెట్టులో కొంత ధనాన్ని అణగద్రొక్కబడిన ప్రజల విద్యాసముపార్జన కోసం వెచ్చిస్తుంది. విద్యాసముపార్జన ఆ ధనం ద్వారా జరుగుతోందా లేదా? లేక పంచేంద్రియలోలురై తమకు కలిగిన

అవకాశాన్ని దళితులు నిరుపయోగం చేసుకుంటున్నారా? అలా చేసుకుంటే విద్యావ్యక్తిత్వ రూపకల్పన కుంటుపడుతుంది కదా! ఇక్కడ దళితులు తమకుతాము పునరాలోచన చేయాల్సిన ఒక చారిత్రక అవసరం ముందుకు వచ్చింది. నిజానికి పునర్వివేచన దళితులకు బాగా తగ్గింది. అందుకే మరోసారి అంబేడ్కర్ జీవితంలోకి వెళ్ళి, ఆయన్ని పునర్వివేచించి మన జీవితాలకు అన్వయం చేసుకోవాల్సిన చారిత్రక అవసరం వుంది. ఇక్కడ ధనంజయ్‌కీర్ అంబేడ్కర్ విద్యా జీవితాన్ని మన ముందు ఇలా ఉంచారు:

"Yet in his struggle for academic eminence, Ambedkar had not forgotten the real aim in life. A great man develops not for enjoyment but for action. On his arrival in London he had seen Montagu, the then Secretary of State for India, and Mr.Vithalbhai Patel who then happened to be in London, and had talks with them in respect of the grievances of the Untouchables in India." [27]

## లండన్‌లో అంబేడ్కర్

డా॥బి.ఆర్.అంబేడ్కర్ సుందరమైన, నాగరికమైన లండన్ నగరంలో తన జీవితాన్ని ఒక విద్యాపిపాసిగా గడపడంలో విజ్ఞతను చూపారు. ఆయన లండన్ నగరాన్ని అంతరంగికంగా ఎక్కువ చూశారు. ఆయన రాజ్యాంగం రాయటానికి ఆ అంతర్ దృష్టి ఎంతో ఉపయోగపడింది. నగరాలు ఎలా ఏర్పడ్డాయి? నాగరికతలు ఎలా ఏర్పడ్డాయి? చారిత్రకంగా వాటి ప్రాధాన్యత ఏమిటి? అవి ఎప్పుడు ఎలా అత్యున్నత స్థాయికి వెళ్ళాయి? ఎలా శైథిల్యం అయ్యాయి? అందుకు గల అంతరంగిక, బహిరంగ కారణాలు ఏవి? ఈ దృష్టితో అంబేడ్కర్ తను నివసించిన నగరాలను చూశారు. ఆయన లండన్‌లో కూడా మాన్‌టేగ్, విఠల్‌బాయ్ పటేల్ వంటి వారితో మాట్లాడే సందర్భంలో కూడా అస్పృశ్యుల సమస్యను మరువలేదు. అంటే ఆయన విద్యార్జన గమ్యం అస్పృశ్యుల ఉద్ధరణ. అదీ దళిత విద్యావంతులలో వుండాల్సిన ఆదర్శం. దళిత విద్యార్థులు ఆ నిర్దేశత నుండి తప్పితే అంబేడ్కర్ మార్గాన్ని నిరోధించిన వారే అవుతారు. ఈ సత్యాన్ని ప్రతి అంబేడ్కర్‌వాది గుర్తుంచుకోవాలి. ఆయన లండన్‌లో వున్నప్పుడు కూడా ఆయన మనస్సు భారతదేశ అస్పృశ్య సమాజం మీదే వుండేది. భారతదేశంలో అస్పృశ్యుల కోసం పనిచేస్తున్న సంఘాలు ఏమి చేస్తున్నాయని ఆయన ఎప్పటికప్పుడు తెలుసుకొంటూ వుండేవారు.

27. Dr. Ambedkar Life and Mission, Dhananjay Keer, Page: 46.

## విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు

అంబేడ్కర్ విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను సంతరించుకున్నారు. నాయకుడు కేవలం తన వ్యక్తిగత జీవితం గురించి ఆలోచించడు. తన జాతి గురించే ఆలోచిస్తాడు. త్యాగపూరితంగా పనిచేయడం ద్వారా వారి మనసులను చూరగొంటాడు. నాయకుడు తన భావజాలాన్ని జాతికి అందించడానికి వాహికను రూపొందించు కుంటాడు. అది ఉత్తరాల ద్వారా గావచ్చు, పత్రికల ద్వారా గావచ్చు, సభలు, సమావేశాల ద్వారా గావచ్చు. ఆ సందేశం వ్యక్తిగతమైంది కాక, స్వార్థపూరితమైంది కాక జాతి శ్రేయస్సుకొరకు అయితే ఆ జాతి ప్రజలు ఆ నాయకుడిని గుర్తిస్తారు. అతని కృషిని శత్రువులు సైతం అవలోకిస్తారు. అందుకే నాయకుని జీవితం జాతికి నిరంతర పఠనీయ గ్రంథం అవుతుంది. అంబేడ్కర్ జీవితాన్ని గురించి చెప్తూ ఒక్క దళితులకే కాదు యావత్ భారతదేశానికి ఆయన జీవితగాథ ఎలా పునరుజ్జీవనం ఇస్తుందో Valerian Rodrigues ఇలా అన్నారు:

"The role played by Bhimrao Ramji Ambedkar has left its imprint on the social tapestry of the country after Independence, and shaped the political and civic contours of India today. It would have been a different India without him and, in all probability, a much more inequitable and unjust one. He attempted to forge India's moral and social foundations anew and strove for a political order of constitutional democracy that is sensitive to disadvantage, inherited from the past or engendered by prevailing social relations. He became deeply aware of the resources that history and culture offered for an emancipatory project but argued that they can become effective only through the matrix of the present."[28]

## లండన్ నుంచి మూక్‌నాయక్ పర్యవేక్షణ

అంబేడ్కర్ జీవిత అధ్యయనం యొక్క అవసరాన్ని పాశ్చాత్యులు కూడా బలంగా గుర్తించారు. ఆయన చదువుకునే రోజుల్లోనే 'మూక్‌నాయక్' అనే పత్రికను స్థాపించి, తన సహచరుడు యస్.ఎన్. శివార్కర్‌కు అప్పజెప్పి, లండన్ నుంచి కూడా దాని ప్రచురణను పరివేక్షిస్తూ వచ్చారంటే ఎంత క్రాంతి దర్శిత్వం వున్న నాయకుడో మనం

28. The Essential Writings of B.R.Ambedkar, Valerian Rodrigues, Page: Introduction.



75, 521

అర్థం చేసుకోవలసి వుంది. ఆ పత్రిక కొన్ని కారణాలచేత ఆగిపోతే ఆయన చాలా బాధపడ్డారు. దాన్ని పునఃప్రారంభించడానికి అక్కడి నుంచే సన్నాహాలు చేసి పత్రిక కొనసాగించడానికి దోహదకారి అయ్యారు. ఆయన చదువుకునే రోజుల్లోనే కీర్తి గౌరవాలపట్ల ఖచ్చితమైన అభిప్రాయం కలిగివున్నారు. "అవి నీ వ్యక్తిత్వ వికాసంలో భాగమే కావాలి తప్ప వాటి వెనుక నీవు పరుగెత్తకూడదు" అని చెప్పేవారు. ఆయన లండన్ నుంచే 'మూక్‌నాయక్' సంపాదకీయాలు రాసేవారు. ఆనాటి అస్పృశ్యుల్లో వున్న బలహీనతలను ఎత్తిచూపిస్తూ, అణగారిన కులాల ఐక్యతను నిర్దేశిస్తూ, కులనిర్మూలనా తత్వాన్ని బోధిస్తూ సంపాదకీయాలు రాసేవారు. ఆయనకి ఇంగ్లీషు భాషలో ఎంత ప్రావీణ్యం వుందో, మాతృభాష అయిన మరాఠీలో కూడా అంత కంటె ఎక్కువ ప్రావీణ్యం వుంది.

ఆయన శక్తివంతమైన, సమర్థవంతమైన మరాఠీ రచనలను చదివి ప్రజలు చైతన్యవంతులు అయ్యేవారు. మరాఠీ భాష సంస్కృత పదభూయిష్టమైంది. మరాఠీ భాషతో, సాహిత్యంతో ఆయనకు వున్న సంబంధం సంస్కృత అధ్యయనానికి ఉపయోగపడింది. మాతృభాషలో సామర్థ్యం పొందినవాడే ఇంకో భాషను కూడా స్వాయత్తం చేసుకోగలడు. తన మనసులో వున్న భావాన్ని మౌఖికంగా, లిఖితంగా అభివ్యక్తి చేయగల్గినవాడే నాయకుడు అవుతాడు. భారతీయ నాయకుల్లో కొందరు కూతగాళ్ళు, కొందరు రాతగాళ్ళు అయితే రాతని, కూతని కూడా స్వాయత్తం చేసుకున్నవారు అంబేడ్కర్. ఈ జమిలి సామర్థ్యం ఆయన్ని తిరుగులేని నాయకుడిగా రూపొందించింది. ప్రతి మనిషికి రెండు పార్శ్వాలు ఉంటాయి. ఒకటి బహిరంగంగా తిరగకల్గినశక్తి, రెండు కూర్చోని రాయగలిగిన అంతరంగికశక్తి. ఒక జీవితకాలంలో ఒక పార్శ్వం బలంగా, మరొక పార్శ్వం ద్వితీయంగా సాగుతాయి కాని రెండు పార్శ్వాలని శక్తివంతంగా ఉపయుక్తం చేయగలిగినవాడే పరిపూర్ణ నాయకుడు అవుతాడు. అంబేడ్కర్ ఎంత మాట్లాడారో అంత రాశారు. ఎంత రాశారో అంత విశ్లేషించారు. అందుకు ఆయన జీవితం ప్రతి క్షణం లిఖితంగాను, మౌఖికంగాను ప్రజలకు ఉపయోగపడుతూ వచ్చింది. ఆయన 'మూక్‌నాయక్' పత్రిక ప్రభావం గాంధీ మీద పడింది. కాంగ్రెస్ అంత పెద్ద పార్టీకి అధికార పత్రికగా 'హరిజన్' పత్రికను గాంధీనే స్వయంగా నడపాల్సి వచ్చింది. అంటే మేథావి అయిన నాయకుడు శత్రువు మీద తన ప్రభావాన్ని వేయగల్గుతాడు. *గాంధీలోని ప్రతి కదలిక అంబేడ్కర్ చూపుడు వేలు నుంచి* కనిపిస్తుంది. దాన్ని అందుకో గలిగిననాడు దళితుల్లో జాతిని మార్గదర్శకత్వం చేయగలిగిన నాయకులు ఉద్భవిస్తారు.

ఒక నాయకుడికి స్నేహస్వభావం, పెద్దల యెడల ప్రేమ, బంధువుల యెడల అనురక్తత, బిడ్డల యెడల శ్రద్ధ చాలా అవసరం. అంబేడ్కర్ లండన్ నుండే ఈ స్వభావాన్ని ఎలా చూపించారో ధనంజయ్ కీర్ ఇలా వివరించారు:

"This was his repeated advice. In those days Ambedkar, as all great leaders do in the early part of their career, used to take deep interest in the sorrows and joys of his colleagues and their personal difficulties. Often he inquired after the health of the senior leaders of his community like D.D.Gholap, and condoled with those who lost their relatives. One thing caused him anxiety. It was the education of his son and his nephew. He wrote to Shivtarkar about it, asking him to engage a tutor to look after their studies."[29]

ఈ విధంగా డా॥బి.ఆర్.అంబేద్కర్ విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను సుస్థిర పరచుకున్నారు. ఏ నాయకుడికైనా కరుణార్ద్రత ముఖ్యం. పెద్దల యెడల ప్రేమలేనివాడు పిన్నల్ని ప్రేమించలేడు. సమకాలీనుల యెడల స్నేహభావంలేనివాడు సమూహాన్ని రూపొందించలేడు. లండన్‌లో చదువుకున్నా ఎందరో ఇతర భారతీయ నాయకుల జీవితచరిత్రల్లో విద్యార్థి దశలో కరుణ భావం, అనురక్తత మనకు కనిపించవు.

## సత్యాన్వేషణలో అంబేద్కర్

అంబేద్కర్ చిన్ననాటి నుండి ఉత్తరప్రత్యుత్తరాల్లో అతి మెలకువ కల్గి వున్నారు. ఉత్తరాలంటే జాతికి సంబంధించినవి. వ్యక్తిగత భావవాదంతో ఆయన ఎప్పుడూ ఉత్తరాలు రాయలేదు. ఆయన దృష్టిలో ఉత్తరం ఒక విజ్ఞానం, ఒక కదలిక, ఒక ప్రభావిత అంశం. ఉత్తరాల్లో కొన్నిసార్లు వ్యక్తులలోని లోపాలను ఎత్తిచూపడానికి ఆయన ఎప్పుడూ వెనుకాడలేదు. సత్యాన్ని రోజూ చెప్పినా *సౌందర్యపూరితంగానే* ఉంటుంది. అబద్ధాన్ని మాత్రం రెండుసార్లు చెప్పలేం. అందుకని ఆయన వాక్కుల్లో ఎప్పుడూ సత్యాలు ఉంటాయి. సత్యం *పరిమళ భరితమైంది.* అంబేద్కర్‌కి చిన్నతనంలోనే ఆ పరిణితి రావడానికి కారణం ఆయన తులనాత్మక అధ్యయనం. బ్రాహ్మణవాదంలో వల్లివేయడం ప్రధానమైనది. తులనాత్మకత తక్కువ. తులనాత్మకత అంటే అది జీవితం నుండే ప్రారంభం అవ్వాల్సిన అవసరం వుంది. *అంబేద్కర్ లండన్‌లో అనుసరించిన జీవన విధానాన్ని పరిశీలిస్తే అది స్వచ్ఛంగా, నిరాడంబరంగా, లోతుగా, నిబద్ధంగా కనిపిస్తుంది. ఇంతేగాక వ్యాఖ్యానబద్ధంగా, పునర్వివివేచితంగా కూడా కనిపిస్తుంది. తన ప్రజలకు మార్గదర్శకంగా వుండాలనుకుని ఆయన ఇంత క్లిష్టమైన జీవిత మార్గాన్ని ఎన్నుకున్నారు.* అందుకే ఆయన చిన్న రెస్టారెంట్‌కు వెళ్ళి నలుగురితో కూర్చొని వినోద కాలక్షేపం కూడా చేయలేక పోయారు.

---

29. Ambedkar Life and Mission, Dhananjay Keer, Page: 47.

లక్ష్యశుద్ధి వుండటం వల్లే ఆయన తన అధ్యయనాన్ని నిర్విఘ్నంగా కొనసాగించారు. ఇక్కడే మన విద్యార్థిలోకం ఒక్కసారి అంబేడ్కర్ వైపు చూడాలి. గాంధీలాగో, నెహ్రూలాగో ఆనువంశికంగా నాయకత్వాలు మనకు రావు. నాయకత్వం మనకు బాల్యం నుండే రూపొందాలి. బాల్యంలో ఉండే స్మృతులు, జీవిత ముద్రలు మనం ఎంత ఎదిగినా చెరగిపోవు. దీన్నే జ్ఞాపకం అంటాం. చిన్ననాటి ఘటనలు కథనాత్మకంగా మన మనస్సులో ముద్రించబడతాయి. మనం ఎదిగిన తరువాత మనం చెప్పేటప్పుడు ఆ జ్ఞాపకాలు వర్ణనతో పాటు అభివ్యక్తమౌతాయి. అక్కడ చిన్ననాటి పరిసరాలు మనకు గుర్తు వస్తాయి. మనం పెరిగే కొద్దీ మన జ్ఞాపకాలలో పరిసరం విస్తరిస్తుంది. ఒక దశకు వచ్చిన తరువాత మనకు మనం మాట్లాడుతాం. మన పరిసరాలు మాట్లాడుతాయి. *చిన్ననాటిని గుర్తుపెట్టుకున్నవాడు తన సమాజాన్ని, పరిసరాల్ని, తల్లిదండ్రుల్ని, బంధుమిత్రుల్ని, సుఖదుఃఖాల్ని,* వారి స్థాయిని, వారు ఇప్పుడు వున్న పరిస్థితులను, తాను ఎదిగిన స్థాయిని, తాను ఉన్న పరిస్థితిని అధ్యయనం చేసి భాషిస్తాడు. ఇక్కడ *జీవితం* పండుతుంది. ఆ సత్యసందేశం నుంచి ఇతరులకు ఆదర్శప్రాయమైన జీవనదర్శనాన్ని యివ్వగలుగుతాడు. దర్శించినవాడు తమను తాము తీర్చిదిద్దుకోగలగుతారు. ఇటువంటి దర్శనాన్ని అంబేద్కర్ జీవితాంతం తన ప్రజలకు ఇస్తూనే వచ్చారు. ఆయన చిన్నప్పటి జ్ఞాపకాలు ఆయన్ని జీవితాంతం వెంటాడాయి. తను ఎదుర్కొన్న అస్పృశ్య సంఘటనలు మరో తరానికి ఎదురుకాకుండా ఆయన కృషి చేశారు.

## నాటక రంగంలో అంబేడ్కర్

డా॥బి.ఆర్.అంబేద్కర్ మరాఠి సాహిత్యాన్ని అవలోడన చేసిన సాహితీవేత్త. ముఖ్యంగా మరాఠి నాటక రంగాన్ని ఆయన లోతుగా చూశారు. ముఖ్యంగా లండన్ లైబ్రరీలో భద్రపరచబడిన భారతీయ భాషా గ్రంథసమూహం ఆయనకు అతి సునాయాసంగా దొరికింది. 'గత్కారి' అనే నాటకం గురించి శివతార్కర్‌కి తెలియజేయడమే గాక అటువంటి మంచి మంచి నాటకాలను సేకరించి పంపమని ఆయన చెప్పారంటే లండన్ లైబ్రరీలో దొరకని గ్రంథాల పట్లకూడా ఆయన ఆసక్తిని మనం గమనించవచ్చు. ఏ వ్యక్తి జ్ఞానసంపత్తినైనా అతని పుస్తక అధ్యయన నేపథ్యం నుంచి మనం చూడాలి. సహజంగా నాటక రచయితలు, నాటక అధ్యయనపరులు ఎదుటివారి మనస్తత్వాన్ని మనోవిశ్లేషణతో చూడగలరు. షేక్స్‌పియర్ మనుష్యుల వైవిధ్యాన్ని లోతుగా చూడగలిగినట్లు సామాన్య కవులు చూడలేరు. నాటక రచనలతో

సంబంధం వుంది కాబట్టే అంబేద్కర్ గాంధీలో వున్న కపట నాటకాన్ని, నాటక దృశ్యాలను అంకాలు అంకాలుగా బయటికి తీయగలిగారు.

సాహిత్యం అంటే కేవలం సామాన్యశాస్త్రం కాదు. ముఖ్యంగా కాల్పనిక సాహిత్యంతో కూడా చాలా సంబంధ బాంధవ్యాలు వుండాలి. స్థానిక సాహిత్యాన్ని చూడగలగాలి. జ్ఞాపకశక్తి అంటే ఏ పుస్తకాలషాపులో ఏ పుస్తకం చూశాం, ఏ పుస్తకంలో ఏ అంశాలు చూశామనేదే కాదు. వాటిని సందర్భోచితంగా ఉపయుక్తం చేసుకోగలగాలి. శివతార్కర్‌కి అంబేద్కర్ బాంబే పాతపుస్తకాల షాపులో కొన్ని నెలల క్రితం తను చూసిన మెకాలే రచన Ricardo's Works గురించి ప్రస్తావించి ఆ పుస్తకం దొరికితే తీసుకొమ్మని ఉత్తరంలో రాశారు. అంబేద్కర్ సూటులో ఆ పుస్తకాల షాపుకు వెళ్ళడం వల్ల షాపుయజమాని ఎక్కువ ధర చెప్పాడు. అప్పుడు ఆ పుస్తకాన్ని తీసుకోలేక ఆ విషయాన్ని ఆయన ఉత్తరంలో రాశారు. ఈ గుణం పాశ్చాత్య రచయితలలో కారల్‌మార్క్స్‌లో కనిపిస్తుంది. కారల్‌మార్క్స్‌లో పుస్తకధ్యాస మిక్కుటంగా కనిపిస్తుంది. మార్క్స్ కూడా కాల్పనిక సాహిత్యాన్ని చాలా విస్తృతంగా చదివాడు. ఆయన లండన్‌లో జీవించింది అక్కడ పుస్తక సమాచారం కోసమే. అదేవిధంగా *లండన్ జీవితం అంబేద్కర్ ని విస్తృత పరిచింది. ఆయన అవగాహనా కోణాల్ని పదును పెట్టింది. ఆయనకు సంయక్‌దృష్టిని కలిగించింది.* భారతీయ కులసమాజం నుండి ఒక మనిషి అంత విస్తృతంగా ఎదగడం కష్టం. ఇక్కడ బ్రాహ్మణ గురుత్వం మెదడును ఎదగనివ్వదు. హ్రస్వదృష్టిని ప్రసాదిస్తుంది. కుంచించుకు పోవడం నేర్పినంతగా విస్తరించడం నేర్పదు. అన్వయం కంటే అహంభావం ఎక్కువ. ఆత్మీయత కంటే అభివ్యక్తి ఎక్కువ. అంబేద్కర్ ప్రతివిషయాన్ని వాస్తవదృష్టి నుండి చూసి సాక్ష్యాధారాలతో ప్రమాణబద్ధంగా మాట్లాడటం లండన్ విద్యాభ్యాసంలో అభివృద్ధి చేసుకున్నారు. అందుకే గాంధీ రాజకీయ ప్రవేశం మీద సరైన అవగాహనతో అంబేద్కర్ నిర్వచించారు. ఈ విషయాన్ని ధనంజయ్ కీర్ ఇలా రాశారు:

**"The political scenes in India were changing with dramatic suddenness. A short while after Ambedkar's arrival in London, India mourned the saddest death of her great son, Lokmanya Tilak. In the wake of this misfortune, surged up and spread the politics and influence of the Gandhian movement. Ambedkar described these times, a few years later, as 'the dark age of India.' "[30]**

---

30. Ibid, Page : 48.

అంబేద్కర్ విద్యార్థిదశలోనే నిశితంగా భారత రాజకీయాలను పరిశీలిస్తూ వచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పరిణామాల్ని భారతదేశంలో జరుగుతున్న జాతీయోద్యమంతో పోల్చి ఆ ఉద్యమంలోని హిందూ దృక్పథాన్ని ఆనాడే పసికట్టారు.

అంబేద్కర్ లండన్‌కు వెళ్ళిన కొన్నాళ్ళకు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ మరణించాడు. తరువాత ప్రారంభమైన గాంధీ రాజకీయాలను 'చీకటి యుగం'గా ప్రస్తావించడంలోనే ఆయన గొప్పతనం వుంది. తాత్వికుడైన ఒక రాజకీయవేత్త జరుగుతున్న పరిణామాలను ఉపరితలంలో చూడడు. వాటి నేపథ్యాన్ని చారిత్రక దృక్కోణం నుంచి పరిశీలిస్తాడు. భారత రాజకీయాలను మదింపు వేస్తూ అంబేద్కర్ చేసిన ప్రతి వ్యాఖ్యానం ఇప్పటికీ ఆయన విశిష్టతను చాటుతోంది. లోకమాన్య తిలక్ పేరున వసూలు చేసిన నిధిలో అస్పృశ్యతా నివారణకు కొంత ఉపయుక్తం చేసి కాంగ్రెస్‌పార్టీ ఆ కార్యక్రమాల్లో పాల్గొనేది. తిలక్ మరణించే నాటికి ఆ నిధి కోటి రూపాయలు వరకు ఉంటుంది. గాంధీ కాంగ్రెస్‌పార్టీ పగ్గాలు చేపట్టాక కార్యవర్గం అంతా కూర్చుని అస్పృశ్యతా నివారణ అంశాన్ని హిందూ మహాసభకు అప్పజెప్పి చేతులు దులుపుకున్న విషయాన్ని అంబేద్కర్ పసికట్టి బయటపెట్టారు. * నిజానికి గాంధీకి ముందు కాంగ్రెస్‌కు సామాజిక దృష్టి ఉండేది. తరువాత రాను రాను సామాజిక దృష్టి నుండి పూర్తిగా బ్రాహ్మణీయ రాజకీయాలవైపు ఆ పార్టీ మళ్ళింది.

## ఇతర దేశాల విద్య - మెదడుకు పదును

ఒక పక్క ఇలా జరుగుతుండగా డా॥బి.ఆర్ అంబేద్కర్ తన విద్యా సంపన్నతను భారత రాజకీయాలను పునరుజ్జీవింప జేసేందుకు లండన్‌లో, జర్మనీలో పదునుపెట్టారు. 1922లో ఆయన డాక్టరేట్ డిగ్రీలు పొందారు. ఆయన రాసిన పేపరును బట్టి, 1923లో ఆయన చేసిన పరిశోధనల్ని బట్టి ఆయన్ని భారతీయ విప్లవకారుడుగా విదేశీయులు భావించారు. అంబేద్కర్ దృష్టిలో విప్లవం అంటే అది సమూలమైన మార్పు. ఆయన భారతదేశాన్ని సమూలంగా పునర్నిర్మించే కోణంలోనే అధ్యయనం చేశారు. 1919 నుండి 1923 వరకు ఆయన చేసిన కృషి మామూలు విద్యార్థులకు, కేవలం విద్యకోసమే ఇతర దేశాలకు వెళ్ళిన వాళ్ళకు సాధ్యం కాదు. చాలా లోతైన దృష్టితో ఆయన ఈ కృషి కొనసాగించారు. ఆయన పాశ్చాత్య దేశాల్లో విద్యను అభ్యసించే కాలంలో ఎందరో జీవితాలని ఆదర్శంగా తీసుకొని, అధ్యయన విధానాల్ని ఆపోషణబట్టి, రచనా పద్ధతుల్ని అవగాహన చేసుకొని, అనేక ఉద్యమాలు, వాటి ప్రభావాలు, వాటి వైఫల్యాలను పరిశోధించి ఒక పరిపూర్ణమైన మానవుడిగా తీర్చిదిద్దబడ్డారు. ఆయన ఏ తత్వవేత్తనూ నిర్లక్ష్యం చేయలేదు. చివరకి తను విభేదించిన మార్క్సుని, మార్క్సిజాన్ని కూడా క్షుణంగా అధ్యయనం చేశారు.

డా॥ బి.ఆర్ అంబేద్కర్ మార్బ్ ప్రతిపాదించిన వర్గపోరాట సిద్ధాంతాన్ని లోతుగా పరిశీలించారు. ఇతర దేశాల్లో మాదిరి కాక భారతదేశంలో ధనికులు, పేదవారేకాదు, ఐదు వేలకు పైగా కులాలు కూడా ఉన్నాయి. కులం ఇచ్చిన పేదరికం వుంది. దాన్ని సామాజిక దృష్టితో చూస్తే తప్ప అర్థం కాదని అంబేద్కర్ చెప్పారు. ఆయనపై మార్బ్ ప్రభావాన్ని విశ్లేషిస్తూ ప్రముఖ అంబేద్కర్‌వాది జి.యస్.లోకాండే ఈ విధంగా వ్యాఖ్యానించారు:

"Karl Marx also influenced Dr. Ambedkar. The theory of class struggle was critically appreciated by him. He was aware of the ruthless exploitation of the poor going on all over the world. In India the poor were exploited by not only the rich but also by the so-called caste Hindus. While pointing out the differences between class and caste he observed that the downtrodden people in India were the last to be hired and the first to be fired. He was of the opinion that only those who were under the fetters of slavery could themselves remove their slavery. Those on whom exploitation is imposed should unite with the realization of being slaves and revolt against it. But he differed from Marx on one point: that the suffeing is not only due to economic exploitation but also due to social exploitation." [31]

("కార్ల్‌మార్బ్ కూడా అంబేద్కర్‌ను ప్రభావితం చేశాడు. వర్గపోరాట సిద్ధాంతాన్ని అంబేద్కర్ విమర్శనాత్మకంగా ప్రశంసించారు. ప్రపంచవ్యాప్తంగా క్రూర అణచివేతకు గురవుతున్న పేదల కష్టాలు అంబేద్కర్‌కు తెలుసు. ఇండియాలో పేదప్రజలు ధనికులచేతే కాక అగ్రకుల హిందువులచే కూడా దోపిడీకి గురవుతున్నారు. కులం, వర్గాల మధ్య తేడాను తెలుపుతూనే ఇండియాలో ఉద్యోగాలను యిచ్చేటప్పుడు అణగారిన ప్రజలను చిట్టచివర్లో వుంచుతారని, ఉద్యోగాల్లోనుంచి తీసేసేటప్పుడు వారిని మొట్టమొదట నిరుద్యోగులుగా గెంటి వేస్తారని ఆయన వివరించారు. బానిస సంకెళల్లో నలిగిపోయే ప్రజలే వారి బానిసత్వాన్ని నిర్మూలించుకోగలరని ఆయన విశ్వసించారు. ఎవరిపైనైతే దోపిడీ రుద్దబడిందో వారు తమ బానిసత్వాన్ని గ్రహించి ఐక్యమై తిరుగుబాటు చేయాలి. మార్బుతో ఒకే ఒక అంశంలో ఆయన విభేదించారు. కేవలం ఆర్థిక దోపిడీ వలన మాత్రమే కాక సాంఘిక దోపిడీ వలన కూడా దుఃఖం కలుగుతుంది.")

31. Bhimrao Ramji Ambedkar - A Study in Social Democracy, G.S. Lokhande, Page: 11.

అంబేద్కర్ సామ్యవాద దృక్పథంతోనే భూమి, పరిశ్రమల జాతీయాకరణ వంటి విప్లవాత్మక భావజాలాన్ని తన 'స్టేట్స్ అండ్ మైనారిటీస్'లో అందించారు. ఆయన యొక్క విస్తృత అధ్యయనం, రాజకీయ అవగాహన రాజ్యాంగ నిర్మాణానికి ఉపకరించింది. ప్రపంచంలో కారల్‌మార్క్స్ గొప్ప మేథావి. అత్యున్నత వ్యక్తిత్వం కలవాడు. అపారమైన పాండిత్యం ఆయనది. జ్ఞానం కోసమే ప్రవాసంలో వున్న మొదటి ప్రపంచ మానవుడు. దేశాల నుండి వెళ్ళగొట్టబడిన పాత్రికేయుడు. ఆకాశం నుంచి ప్రేమమూర్తిని దించుకున్న తపస్వి. ప్రపంచ స్నేహానికి వారధి కట్టిన మంచుకొండ. అంతటి మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్‌ని ప్రభావితం చేయకుండా వుంటాడా? తప్పకుండా ప్రభావితం చేశాడు. 'అయితే మార్క్స్ సూత్రాలు భారతదేశానికి ఎంతవరకు అన్వయిస్తాయి?' అని ప్రశ్నించి అంబేద్కర్ ఒక తాత్వికునిగా ఆలోచించి సమన్వయం చేశారు.

ఈ వాస్తవాన్ని భారతీయ కమ్యూనిస్టులు గమనించలేదు. ఆయనను కమ్యూనిస్టు వ్యతిరేకిగా చిత్రించి దుష్ప్రచారం చేశారు. మార్క్స్ 'క్యాపిటల్'లో కార్మికుడి గురించి చేసిన విశ్లేషణ ఎంత గొప్పదో అంబేద్కర్ అస్పృశ్యుల గురించి చేసిన విశ్లేషణ కూడా అంతే గొప్పది. మార్క్స్‌కు వచ్చిన ప్రచారం అంబేద్కర్‌కు రాలేదు. కులానికీ, అస్పృశ్యతకీ వున్న సంబంధాన్ని ఆయన శాస్త్రీయంగా చెప్పిన తీరు భారత ఉపఖండాన్నే మార్చేదిగా వుంది. ఆ శాస్త్రీయతను డా॥ డి.ఆర్. జాతవ 'సోషల్ ఫిలాసఫి ఆఫ్ డా॥బి.ఆర్.అంబేద్కర్' గ్రంథంలో ఇలా వివరించారు:

"We have considered so far the social, historical and religious background, which served to shape Ambedkar's life and thought. The inhuman social conditions of the servile classes - the Shudras and the Untouchables - naturally, stirred his sensitive mind. So he anxiously devoted the earlier part of his life to the work of discovering the causes, which led to the development of the social system in India with its attendant evils of caste and untouchability." [32]

కులానికీ, అస్పృశ్యతకు ఉండే అంతస్సంబంధాలను విశ్లేషిస్తూ అంబేద్కర్ అత్యున్నత సామాజిక శాస్త్రవేత్తగా ఎదిగారు. ఈ పరిశోధనా క్రమంలో ఆయనలో మార్క్స్ వ్యక్తిత్వ ఔన్నత్యాన్ని చూడవచ్చు. శాస్త్రాన్ని వివేచించే విషయంలో తన గురువైన హెగెల్‌ను తత్వశాస్త్రాన్ని తలక్రిందులు చేసినవాడిగా మార్క్స్ చూశాడు. తత్వశాస్త్రం ఎంత పూర్వకాలికమైందో అంత సమకాలికమైంది కూడా. చరిత్ర, సాహిత్యం,

32. Social Philosophy of B.R.Ambedkar, Dr. D.R. Jatava, Page: 33.

సంస్కృతులను అన్వయించుకోవడంలో విఫలమైన మార్క్సిస్టు భావదారిద్ర్యాన్ని ఎత్తిచూపిన అంబేద్కర్ సామర్థ్యాన్ని మనం తక్కువ అంచనా వేయరాదు. అప్పటి నుండి ఇప్పటి వరకు భారతీయ మార్క్సిస్టులకు అంబేద్కర్‌వాదులకు మధ్య వాగ్యుద్ధం కొనసాగుతూనే వుంది. ఇక్కడ అంబేద్కర్ గౌతమబుద్ధుని, ఆయన సూత్రాలను పరిగణనలోకి తీసుకున్నారు. గౌతమబుద్ధుని వ్యక్తిత్వాన్ని, సిద్ధాంతాల్ని సామాజిక శ్రేయస్సు కోసం తీసుకోవాలి అన్నారు. ఇక్కడ బుద్ధుడు చెప్పిన మాట చూడండి:

" నువ్వు విన్న దానిని నమ్మవద్దు
ఎన్నో తరాల నుండి అనుసృతంగా వచ్చిందని ఏ అలవాట్లను, ఆచారాలను నమ్మవద్దు
పదే పదే చాలా కాలం చెప్పారని దేనినీ నమ్మవద్దు
ఎవరో ఒక గొప్ప వ్యక్తి వ్రాశాడు కదా అని వాటిని నమ్మవద్దు
ఊహాగానాలను నమ్మవద్దు
*పెద్దలు, ఉపాధ్యాయులని గాని, ఎవరైనా అధికారంతో చెప్పారు కదా అని నమ్మవద్దు*
*జాగ్రత్తగా పరిశీలించి, పరిశోధించి, విశ్లేషించి, అది హేతుబద్ధమైతే*
*అది ప్రతి ఒక్కరికి లాభదాయకం, క్షేమదాయకం అయితే*
*అప్పుడు దానిని అంగీకరించి, దానిని ఆచరించి అనుసరించాలి."*

బుద్ధుని యొక్క సత్యనిర్ధారణ దృక్పథం అంబేద్కర్‌ను ప్రభావితం చేసింది. కారల్‌మార్క్స్ గొప్ప సిద్ధాంతాన్ని చెప్పి వుండవచ్చు. కాని దాన్ని భారతదేశానికి అన్వయించడంలో ఎందుకు భారతీయ మార్క్సిస్టులు విఫలమయ్యారనేది ఆయన ప్రశ్న. అందుకు ఆయన వారిని నిశితంగా నిలవేయడానికి వెనుకాడలేదు. కారల్‌మార్క్స్ సిద్ధాంతానికి ముందే ఆసియాలో బౌద్ధదర్శనం తన శక్తివంతమైన ప్రభావాన్ని చూపింది అనే చారిత్రక సత్యాన్ని అంబేద్కర్ గుర్తించారు.

## బౌద్ధ విప్లవం - సమకాలీనం

సామాజిక వాస్తవికతలను పరిశీలించి, బౌద్ధవిప్లవంలోని అనేక అంశాలను సమకాలీనం చేసి, సమన్వయించితే ప్రపంచంలోనే అత్యున్నతంగా మనం భారతదేశాన్ని తీర్చిదిద్దవచ్చు అనేది అంబేద్కర్ ఉద్దేశ్యం. బుద్ధిజం ఆసియాలో తీసుకొచ్చిన మార్పు గురించి చెప్తూ ప్రసిద్ధ రచయిత ట్రెవర్లింగ్ తన 'ది బుద్ధా' అనే గ్రంథంలో ఇలా విశ్లేషించారు:

"Buddhism has its own long and noble tradition of scholarship, and of education of the young, with the result that some of the traditionally Buddhist countries of South-East Asia have an unusually high rate of literacy for Asia. It has encouraged equality of social opportunity but without frantic economic competition. Buddhist values have inculcated a respect for the environment and a realistic attitude towards the importance of material things, an attitude which sees the folly of plundering and extravagantly wasting what cannot be replaced. For Buddhism has not encouraged ideas of dominance, in the sense that man should, by some divine sanction, dominate either his environment, or his fellowmen."[33]

("యువతకు చదువు, జ్ఞానం నేర్పే మహత్తర, ఉన్నత చారిత్రక సంప్రదాయం బౌద్ధానికుంది కాబట్టే బౌద్ధదేశాలైన దక్షిణాసియా దేశాల్లో సహజంగా అక్షరాస్యతా శాతం చాలా ఎక్కువగా వుంది. దురాశాపూరిత ఆర్థిక పోటీతత్వాన్ని ప్రోత్సహించకుండా సాంఘిక అవకాశాల్లో సమానత్వాన్ని బౌద్ధం అభివృద్ధి చేసింది. భౌతిక వస్తువుల పట్ల సహజ దృక్పథాన్ని, ప్రకృతి పర్యావరణాల పట్ల గౌరవాన్ని పెంపొందించుకునేందుకు బౌద్ధ విలువలు ఎంతగానో తోడ్పడ్డాయి. ఇటువంటి బౌద్ధ విలువలు సంతరించుకోవడం వలన దోపిడీపట్ల, తాము తిరిగి సృష్టించలేని వస్తువును వృథాగా నాశనం చేయడం పట్ల ప్రజలకు ఒక వ్యతిరిక్త దృక్పథం ఏర్పడుతుంది. దేవుని వరం మూలంగా మానవుడు తాను ఇతర మానవుల పైన లేదా సమస్త చరాచర ప్రకృతి పైన అధికుడనే భావాన్ని బౌద్ధం తిరస్కరించింది. దోపిడీకి, వలసవాదానికి బౌద్ధ నాగరికతలో స్థానం లేదు; అన్ని వేళలా, ప్రజలందరిలో 'సహకారం' అనే భావనకే బౌద్ధం పునాది వేసింది.")

ట్రెవర్లింగ్ చెప్పినట్టు బౌద్ధం ఒక సామాజిక తాత్విక విప్లవం. భావజాల పరంగానే గాక వ్యవస్థీకృతంగా కూడా బౌద్ధం తన గొప్పతనాన్ని చాటిచెప్పింది. బుద్ధుడు తాను చెప్పిన సమాజాన్ని తన సమకాలీనంలో చర్చించి, ఆచరించి చూపించాడు. మానవతా దర్శనంగా దాన్ని నిగ్గుతేల్చాడు.

## అంబేడ్కర్ ఎందుకు బౌద్ధాన్ని తీసుకున్నారు?

బౌద్ధం ఆసియాదేశాల్లో విద్యానాగరికతలను పెంచింది. మానవవాదాన్ని రూపొందించింది. క్రైస్తవమత వ్యాప్తికి కూడా బౌద్ధంలోని కరుణభావమే మూలమని ట్రెవర్లింగ్ అభిప్రాయపడుతున్నారు. బౌద్ధంలో వున్న సౌహార్ద్ర భావం, తాత్విక నేపథ్యం

33. The Buddha, Buddhist Civilization in India and Ceylon, Trevor Ling, Page: 15.

వల్లే అంబేద్కర్ బౌద్ధాన్ని స్వీకరించారనేది స్పష్టం అవుతుంది. సహజంగా లండన్‌లో, అమెరికాలో, జర్మనీలో విద్యాభ్యాసము చేసిన తరువాత అంబేద్కర్ క్రైస్తవ మతం వైపు మొగ్గు చూపవలసి వుంది. కానీ భారత ఉపఖండంలోని వాస్తవికత ననుసరించి ఆయన బౌద్ధం వైపు మొగ్గుచూపారు.

అంబేద్కర్ బౌద్ధం తీసుకునేనాటికి అది పూర్తిగా హిందూ భావవాదజాలంతో నిండివుంది. దాన్ని ఒక సామాజిక దర్శనంగా రూపుదిద్దే బాధ్యతను కూడా అంబేద్కర్ స్వీకరించారు. బుద్ధిజం మీద పరిశోధన చేసిన తత్వవేత్తలు 'అది ఆధ్యాత్మిక భౌతికవాద సమ్మిశ్రిత భావాలతో ఉన్నది' అని వ్యాఖ్యానించారు. మానవునికి ఉపయుక్తమయ్యే అంశాలు బౌద్ధంలో ఎక్కువగా ఉన్నాయని అంబేద్కర్ అన్నారు. ఆ అంశాలు మానవ దర్శనంగా రూపొందాయి అని, ఒక సామాజిక శాస్త్రవేత్తగా బుద్ధుడు తత్వశాస్త్రాన్ని సమాజానికి అన్వయించి, అప్పటివరకు మనిషిలో దాగివున్న యుద్ధసంస్కృతిని నివారించి, మానవుణ్ని మానవుడు ప్రేమించే ఒక మానవతోద్యమాన్ని బౌద్ధం ద్వారా నిర్మించాడని, ఇది ఇస్లాం, క్రైస్తవ, హిందూరాజ్యస్వభావానికి భిన్నమైన పద్ధతిలో రూపొందిందని ఆయన చెప్పారు. మానవ జీవితం కేంద్రంగా రూపొందిన బౌద్ధం దళితులకూ, వారి విముక్తికి మహోన్నతమైన మార్గమని అంబేద్కర్ విశ్లేషించారు. 'మనుష్యులు కలిసి జీవించాలి' అనేది బుద్ధిజంలో వున్న మూలసూత్రం. "ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి అడ్డు వస్తున్న అంశాలను తొలగించుకోవాలి. అది మానవ చైతన్యం మీద ఆధారపడివుంటుంది. మనుష్యులు నిరంతరం చైతన్యంతో వుండాలి. సాంప్రదాయబద్ధంగా మన మీద పెత్తనం చేస్తున్న భావజాలాన్ని హేతుదృక్పథంతో తర్కించాలి" అని ప్రబోధించే బౌద్ధం హిందూమతం చేత అణగద్రొక్కబడిన జాతులకు విముక్తి మార్గం అవుతుందని అంబేద్కర్ భావించారు.

బౌద్ధం 'ఒక మతమా? ధర్మమా? నీతిశాస్త్రమా?' అనే చర్చ వచ్చినప్పుడు 'అదొక ధర్మం' అని అంబేద్కర్ చెప్పారు. అంబేద్కర్ బౌద్ధాన్ని పరిశీలించే నాటికి మహాయాన బౌద్ధం ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలో వుంది. అయితే అంబేద్కర్ గౌతమ బుద్ధుని కాలంలో ఆయన ప్రతిపాదించిన తేరవాద బౌద్ధంలోని నైతిక విలువల నుంచి మానవుని 'వ్యక్తినిర్మాణాన్ని' ప్రధానంగా స్వీకరించారు. బౌద్ధసంస్కృతిలో దాగివున్న సామాజిక అంతస్సంబంధాలను ఆయన ప్రధాన సూత్రంగా తీసుకున్నారు.

అంబేద్కర్ ఇస్లామ్‌లోకి ఎందుకు వెళ్ళలేదు? లేక ఆయన క్రైస్తవంలోకి ఎందుకు వెళ్లలేదు? ఆయన కమ్యూనిజంలోకి ఎందుకు వెళ్ళలేదు? ఇవి ముఖ్యమైన ప్రశ్నలు.

ఈ మూడు వాదాలను లేక మతాలను అంబేద్కర్ లోతుగా పరిశీలించారు. 'ఏ మతం దళితులకు విముక్తిని, చైతన్యాన్ని, సంఘదృష్టిని, వ్యక్తిత్వాన్ని కలుగజేస్తుంది?' అని ఆలోచించారు ఆయన. ఆనాడు ప్రపంచం మొత్తం మార్క్స్ భావజాలంతో కూడా ప్రభావితమై వుంది. దోపిడిని ఎదిరించే ఏ వ్యక్తైనా, ఏ ఉద్యమకారుడైనా మార్క్స్ ప్రభావం నుండి తప్పించుకోలేడు. అయితే అంబేద్కర్ మార్క్సిజంలో మూలభూతమైన 'దుఃఖనివారణ' అనే అంశాన్ని బౌద్ధంలో గుర్తించారు. మార్క్స్ గుర్తించని అనేక అంశాలు బౌద్ధంలో వున్నట్లు ఆయన తేల్చి చెప్పారు. ముఖ్యంగా మానవ సంబంధాలు అంటే కేవలం ఆర్థిక అంశం ఒక్కటేకాదు. సామాజిక, తాత్విక, మానసిక అంశాలు కూడా మానవ సంబంధాలలో బలంగా వున్నాయని ఆయన భావించారు. అందువల్ల మార్క్సిజం కంటే కూడా బౌద్ధం విస్తృతమైందని ఆయన ఆలోచన. ఆ క్రమంలో ఆయన ఉధృతమైన ప్రచార ప్రభావాల నుంచి కాక దీర్ఘకాలికమైన సామాజిక పునర్నిర్మాణం మీద దృష్టితో ఆయన బౌద్ధాన్ని స్వీకరించారు.

బౌద్ధంపై కృషి చేసిన యూరోపియన్ తత్వవేత్తలు మార్క్సిజానికి, బౌద్ధానికి ఉండే అంతఃసంబంధాలను చర్చించారు. బౌద్ధం కంటే మార్క్సిజం విస్తృతమైందా? లేదా బౌద్ధమే విస్తృతమైన ఎజెండాను కలిగివుందా? తాత్విక పునాదిని కలిగివుందా? అనే అంశాలను తత్వశాస్త్ర చరిత్రకారులు లోతుగానే చూశారు. ఈ విషయంపైన పరిశోధకులు విస్తృతమైన చర్చ చేశారు. ఇక్కడ ట్రెవర్లింగ్ విశ్లేషణ చూద్దాం:

"The Buddhist prescription was a plan for dealing with those other factors, psychological, social and political. Similarly Karl Marx insisted that it was the disease of which nineteenth-century European religion was the symptom which had to be dealt with, not merely the symptoms themselves. Both Buddhism ad Marxism are based on a philosophical rather than a theological view of the human situaton, and both envisage the solution in terms of 'cells' or growth-points, characterized by the respective principles of corporate existence which each sets out, and devoted to the dissemination of these principles in theory and in action. Both envisage a stage at which the growth of these revolutionary cells will enable the centre of political and economic power to be brought whithin the revolutionary sphere. In the Marxist case this is a clearly defined aim and constitutes 'the revolution' par excellence, to be achieved if necessary by violence; in the Buddhist case it is less clearly defined as a conscious aim of the Sangha's

existence and growth, but the conversion of the pilitical ruler to the attitudes entailed in the Buddhist revolution is obviously regarded in the early texts as highly desirable."[34]

("మతం పట్ల మార్క్స్ చూపిన కఠినత్వాన్ని బుద్ధుడు చూపలేదు. బుద్ధుడు మతాన్ని తప్పుపట్టినా మతచట్రంలో, ప్రజల మూఢనమ్మకాలలో, తీవ్ర రాగద్వేషాలలో నలుగుతున్న ప్రజలను వ్యర్థమైన వాదనలతో మార్చలేమని భావించాడు. అసలు సమస్యకు ముందు సమాజంలోని మానసిక, సాంఘిక, రాజకీయాల వంటి ఇతర అంశాలను కూడా పట్టించుకోవాలని, వాటి పరిష్కారానికి బుద్ధుడు మార్గం చూపాడు. ఈ ఇతర అంశాల జబ్బు లక్షణంగా 19వ శతాబ్దం యూరప్ మతాన్ని మార్క్స్ చూశాడు. అయితే బౌద్ధం, మార్క్సిజం మానవ సమస్యల పట్ల మతపరమైన దృక్పథం కాక తాత్విక పరమైన దృక్పథాన్ని అవలంబించాయి. రెండు ఆలోచనలు తమ తమ సిద్ధాంతం-ఆచరణకు సంబంధించిన సూత్రాల పరివ్యాప్తికి అంకితమై ఆ క్రమాన్ని సాధించడానికి 'అభివృద్ధి కేంద్రాలను' సమస్యల పరిష్కారానికి సమకాలీన సమాజాలకు అందించాయి. రెండు ఆలోచనలు రాజకీయ, ఆర్థిక అధికారాలను విప్లవ పరిధిలోకి తీసుకురావాలని వ్యూహరచన చేశాయి. మార్క్స్‌కున్న స్పష్టమైన అవగాహన ప్రకారం అత్యున్నతమైన విప్లవాన్ని అవసరమైతే హింస ద్వారా సాధించగలగాలి. ఇదే విప్లవాన్ని బౌద్ధం చైతన్యపూరితమైన సంఘం ఉనికి, అభివృద్ధి, పరివ్యాప్తిగా నిర్వచించింది. అయితే తొలి గ్రంథాలు బౌద్ధ విప్లవానికి పాలకుడి దృక్పథంలో మార్పు కూడా అవసరమని భావించాయి.")

## బౌద్ధంలో అంతర్గతంగా మార్క్సిజం అంశాలు

మార్క్సిజం లేవనెత్తిన అంశాలు బుద్ధిజంలో అంతర్గతంగా వున్నాయి. ఆ అంశాలను సమకాలీనానికి అన్వయం చేయడం మన పని అని అర్థం అవుతుంది. బౌద్ధంలో వున్న సమతను దెబ్బతియ్యడానికి మనుస్మృతిని, కౌటిల్యుని అర్థశాస్త్రాన్ని రూపొందించిన బ్రాహ్మణవాద భావజాల పునాదుల్ని కూల్చాలంటే మార్క్సిజం చాలదు, బౌద్ధవాదమే సరియైన ఆయుధమని అంబేడ్కర్ విశ్వసించారు. అంబేడ్కర్‌లోని దీర్ఘకాలిక దృక్పథం చాలామంది మార్క్సిస్టులకు ఇప్పటికీ అర్థం కాలేదు. ఇక్కడే అంబేడ్కర్‌లో ఒక తాత్విక దృక్పథం కల్గిన రాజకీయవాదిని చూస్తాం. ఒక రాజకీయానికి ఒక తత్వశాస్త్రం అవసరం. కొన్ని సామాజిక తాత్విక ఉద్యమాలు రాజకీయాల అంతః సూత్రంగానే నడుస్తాయి. అయితే అవి రాజకీయంగా కనిపించవు. బౌద్ధం అటువంటిది. బౌద్ధ స్వరంలో రాజకీయ ఆధిపత్యంపై తీవ్రమైన నిరసన వుంది.

34. Ibid, Page: 152.

## బౌద్ధం - ప్రయాణం - విస్తరణ

బుద్ధుడు బ్రాహ్మణవాద ఆధిపత్యాన్ని ఎంత ఎదిరించాడో రాజకీయ ఆధిపత్యాన్ని కూడా అంతే ఎదిరించాడు. బౌద్ధవాదంలో 'యానా' అనే పదం మనకు ఎక్కువగా సాక్షాత్కరిస్తుంది. 'బోధిసత్వయానా' అని 'మహాయానా' అనే పేరును బట్టి 'యానం' అంటే 'ప్రయాణం', 'మార్గం' అనే అర్థాలు వస్తాయి. ఒక తత్వవేత్త చెప్పిన సిద్ధాంతం ఇతరులకు మార్గదర్శకం కావాలి.

## మానవ సంబంధాల నుండి తత్వశాస్త్రం

బుద్ధుడు వచ్చేవరకూ ఆత్మకూ, పరమాత్మకూ మధ్య అనుసంధానమే తత్వశాస్త్రంగా ప్రచారం అవుతుండగా, బుద్ధుడు మానవ సంబంధాల మధ్య, స్నేహభావానికి, ప్రేమభావానికి మధ్య తత్వశాస్త్రాన్ని అన్వయించాడు. ఈ విధానాన్ని అంబేద్కర్ స్వీకరించి 'బౌద్ధం కేవలం మతం కాదు, అది ఒక తాత్విక జిజ్ఞాస' అని ప్రకటించారు. బౌద్ధంలోని మానవతా దృక్పథాన్ని బుద్ధుడు తన మాటల్లోనే విశ్లేషణాత్మకంగా చెప్పాడు. ఒకసారి ఓ బ్రాహ్మణుడు 'ఓ పూజనీయుడైన గౌతమా! యజ్ఞాన్ని మీరు ప్రశంసిస్తారా?' అని అడిగాడు. అందుకు బుద్ధుడు ఇచ్చిన సమాధానం ఈ విధంగా వుంది :

"కాలానుగుణంగా కారుణ్యతను జూపి
క్రూరకృత్యాలను దరిజేరనీక
మానవుడు భవ్యుడై కడుమన్ననల పొంది
పుడమిపై ప్రాణాలు నిలుచునందాక
బ్రతుకు ధన్యతపొందు బాటలో నడచి
త్యాగనిరతినిజూపి పేరుగడియించి
సత్కార్య నిర్వహణకై తాను త్యజించి
బ్రతుకుబాటకు సార్థకతను జేకూర్చి
కరుణామయుండవై కాలంబు గడిపి
పరుల నాదుకొనంగ ప్రజ్ఞను జూపి
భువిలోన బాధలు సమయింపజూడు
అందులోనే కలదు సౌఖ్యధామంబు." [35]

---

35. డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు-ప్రసంగాలు, సంపుటం-11, బుద్ధుడు మరియు అతని ధమ్మం, పేజి: 239.

కారుణ్యత, త్యాగం, ప్రజ్ఞ కలిగి, ఇతరుల బాధలను నివారించడంలోనే మానవ వికాసం వుంటుందని, హింసలో లేదని బుద్ధుడు చెప్పిన ఈ సామ్యవాద సిద్ధాంతం మార్క్సుకు ముందే భారతదేశంలో మననంలో వుందని, ఆచరణలోనూ ప్రతిఫలించిందని అంబేద్కర్ విశ్లేషించారు. బౌద్ధంలో 'దుఃఖనివారణ' ప్రధానభూమిక. అందుకే అంబేద్కర్ ఆ మతాన్ని తీసుకున్నారు.

## సామాజిక దుఃఖం - తాత్విక పరిష్కారం

అస్పృశ్యులు సామాజిక దుఃఖంలో వున్నారు. వారు ఆర్థికంగా ఉన్నతి పొందినంత మాత్రాన పూర్ణవ్యక్తులుగా రూపొందలేరు. "ఒక వ్యక్తి తనలోని కామాన్ని, అపకార బుద్ధిని విజ్ఞానం ద్వారా పోగొట్టుకోవాలి. అప్పుడు ఎదుటివారిలో ఆ రుగ్మతల నిర్మూలనకు అతడు పూనుకుంటాడు. అతడు తన క్షేమంకోసం పాటుపడుతూ ఎదుటివారి కోసం కూడా పాటుపడతాడు" అని అంబేద్కర్ విశ్లేషిస్తూ 'వ్యక్తి తన నుండి సమాజానికి విస్తరించుకోవడానికి బౌద్ధం ఒక సోపానం' అని, అందుకనే బుద్ధుడు 'ఓ బ్రాహ్మణుడా! నన్ను బోధిసత్వునిగా గ్రహించు' అని అంటాడని, అనగా వ్యక్తి నుంచి సమాజానికి విస్తరించుకున్న మనిషిగా, ఒక బోధకునిగా తనని చూడమని బుద్ధుడు కోరాడని వివరణ ఇచ్చారు. అందుకనే అంబేద్కర్ 'బౌద్ధదర్శనం' నుంచి 'తన మేలును లెక్కచేయక పరులకోసం పాటుపడేవాడే శ్రేష్ఠుడు' అని చెప్తారు. 'తన కోసం, పరులకోసం పాటుపడినవాడు మధ్య పేడపూసి రెండువైపులా కాలుతున్న కర్రలాంటి వాడని, ప్రపంచానికి వ్యర్థుడని, అంతేకాక తనకు తానే వ్యర్థుడు' అని బుద్ధుని మాటల్ని ఆయన ఉటంకిస్తారు. ఇక్కడ అంబేద్కర్ 'మార్క్సు వాదం కంటే బౌద్ధవాదంలో రెండు ప్రత్యేకతలు ఉన్నాయి' అంటారు. బౌద్ధంలో మార్క్సు ఆర్థికవాదం, సామ్యవాదంతో పాటు అదనంగా వ్యక్తిత్వ శిల్పాన్ని, సామాజిక ఐక్యతను, పరస్పర సహకార సౌమనస్యాన్ని, పౌరసత్వాన్ని అంబేద్కర్ గుర్తించారు. అందుకే 'భారతీయ దళితులు ప్రపంచ మానవులు కావాలంటే తప్పకుండా బౌద్ధం తీసుకోవాలి, బౌద్ధాన్ని ఆచరించాలి, బౌద్ధ భిక్షువుకు ఉండే నైతిక శక్తిని పొందాలి' అని ఆయన నిగదించారు. *కౌటుంబిక జీవనులు కాక కొందరు భిక్షువులుగా సమాజానికి అర్పించుకోవడం సామాజిక ధర్మమనే బుద్ధుని ఆలోచనలను అంబేద్కర్ సర్వదా సమర్థించారు.* హిందూ సమాజంలో వున్న వ్యక్తి స్వార్థాన్ని, కుటుంబ స్వార్థాన్ని భిక్షువుల జీవితదర్శనం కకావికలం చేసింది. పుత్రసంతానం కోసమే వివాహమని, పున్నామ నరకం నుండి పుత్రుడు రక్షిస్తాడని, ఆస్తికి, ఇంటి పేరుకి, వంశానికి, అన్నింటికి పుత్రుడే ముఖ్యుడని, అతనికోసం సమాజాన్ని దోచుకుని, ఆస్తి సంపాదించుకునే విధానానికి స్వస్తి చెప్పి,

ఇంటిపేరును, కుటుంబాన్ని త్యజించి కొత్త నామాన్ని ధరించి, ఒక సామాజిక సేవకుడిగా పరిణామం చెంది, గృహస్త ఆశ్రమమును విడనాడి ముందుకు నడుస్తున్న భిక్షువులు తమ శిరోముండనంతో, తాము ధరించిన భిక్షాపాత్రతో హిందూ గృహస్తాశ్రమ పద్ధతిని ఒకతోపు తోశారు. ఇందులో ఎటువంటి సందేహం లేదు. బుద్ధుడు ప్రవచించిన ఈ మహోన్నత విప్లవమార్గాన్ని క్షత్రియులతో పాటు ఎందరో బ్రాహ్మణులు అనుసరించారు. ఈ విధంగా బౌద్ధ జీవన విధానం భారతీయ సమాజాన్ని పునరుజ్జీవింపజేసిందని ట్రెవర్‌లింగ్ ఇలా చెప్తున్నారు:

"The reason for the Buddhist community life is inherent in the nature of the Buddha's teaching. We have seen that this teaching consists of diagnosis and prescription: diagnosis of the human malaise as consisting essentially of the disease of individualism, and prescription for its cure as consisting primarily of the undermining or erosion of the notion that individuality is something permanent and of great importance. It is in the life of the Sangha that the prescription can most effectively be applied. Here is the community of being which comes into existence when the walls of individuality are completely and permanently broken down. And here, too, are found the optimum conditions for those who are seeking to achieve that state of life and consciousness where individuality is no more, but who have not yet arrived at that state."[36]

("బౌద్ధుల సామాజిక జీవితానికి పునాది బుద్ధుని బోధనా తత్వంలోనే అంతర్లీనంగా వుంది. ఆయన బోధనలో సమస్య గుర్తింపు, సమస్య పరిష్కారం వున్నాయి. సమస్య గుర్తింపు అంటే మనిషి ముఖ్యంగా గురౌతున్న వ్యక్తివాదం అనే జబ్బును గుర్తించడం. వ్యక్తివాదం గొప్పది, వ్యక్తివాదం శాశ్వతం అనే భావనను తక్కువ చేయడమో లేక తొలగించడం అనే చికిత్స సమస్య పరిష్కారం అవుతుంది. బౌద్ధ సంఘ జీవనంలో ఈ సమస్యకు పరిష్కారాన్ని ప్రతిభావంతంగా అమలు చేయవచ్చు. వ్యక్తివాద గోడలను పూర్తిగా, శాశ్వతంగా ధ్వంసం చేసే సంఘ అస్తిత్వం ఉనికిలోకి వస్తుంది. వ్యక్తివాదం లేని జీవనాన్ని, చైతన్యాన్ని పొందగోరే వారికి, ఇంకా పొందలేని వారికి బౌద్ధ సంఘ జీవనంలో ఎంతో అనువైన పరిస్థితులు కనిపిస్తాయి.")

బుద్ధుడు నూత్న సంఘనిర్మాణంలో ఒక కొత్త పద్ధతిని ప్రవేశపెట్టాడు. మెదడులో ఉద్భవిస్తున్న భావజాలాలను అదుపుచేయడం కోసం సమాధి ధ్యానం ప్రవేశపెట్టాడు.

36. The Buddha, Buddhist Civilization in India and Ceylon, Trevor Ling, Page: 124.

మనిషి యొక్క ప్రజ్ఞ తనను తాను పునర్విచించు కోవడంలోనే వుంటుందని చెప్పాడు. అందుకే సార్‌నాథ్ బుద్ధ విగ్రహం జ్ఞాన నిమగ్నుడైన బుద్ధునిగా మనకు కనిపిస్తుంది.

బుద్ధుడు అనిత్యవాహాన్ని, దుఃఖవాదాన్ని, అనాత్మవాదాన్ని ప్రవేశపెట్టాడు. 'విశ్వమంతా అనిత్యమైందని, ఏది ఉన్నదో అది అనిత్యం, ఏది అనిత్యం కాదో అది లేనేలేదు' అని బౌద్ధం చెప్పింది. ఈ అనిత్యవాదంలో వారు సంసారిక సుఖాన్ని త్రోసిపుచ్చారు. సంసార సుఖం కూడా నిత్యం కాదని, సంసార సుఖమే జీవిత ధ్యేయం కాకూడదని బౌద్ధులు చెప్పారు. బ్రాహ్మణవాదానికి గుండె అయిన ఆత్మవాదాన్ని బౌద్ధం పూర్తిగా నిరాకరించింది. 'ఆత్మ అనేది అభూత కల్పన అని, నిర్వాణం మానవుని జీవితానికి ముగింపు' అని బౌద్ధం చెప్పింది. అలాగే దుఃఖాన్ని గుర్తించింది. దుఃఖ నివారణ మానవుని ధ్యేయంగా ఉండాలని భాషించింది. ఈ సిద్ధాంతాల ప్రభావం అంబేద్కర్ మీద బాల్యంలోనే పడింది. ఆయన ఎదిగే కొద్దీ తన జీవితానుభవంతో వాటిని పునర్విచించి పరిపుష్టి చేశారు.

## మార్క్సిజం కంటే బుద్ధిజమే ఆచరణీయం

అంబేద్కర్ నేపాల్ సభలో ప్రసంగిస్తూ ఆసియాలో వుండే సామాజిక జీవన పరిస్థితులను బట్టి బౌద్ధం వలన నూత్న విప్లవం వస్తుందని, విప్లవం అంటే అది జీవితాన్ని, సమాజాన్ని, సామాజిక ప్రకృతిని మార్చేదిగా ఉండాలని, దళిత బహుజనులు మార్క్సిజాన్ని అనుసరించడం కంటే బుద్ధిజాన్ని అనుసరించడమే సరియైన మార్గమని ఇలా సందేశమిచ్చారు:

"Now with this introduction, I propose to give you a few salient points in Buddhism and in Marxism or Communism in order to show you where the similarity of ideals lies and where the differences arise between Buddhism and Marxism. And thirdly, whether the Buddhist way of the life of reaching the goal which Communism has is a lasting one, or whether the Communist way of bringing about the goal is the lasting one. Because there is no use in pursuing a certain path, if that path is not going to be a lasting path, if it is going to lead you to jungle, if it is going to lead you to anarchy, there is no use pursuing it. But, if you are assured that the path that you are asked to follow is slow, may be devious, may be with long detours, yet if it ultimately makes you reach a safe, sound ground, so that the ideals you are pursuing are there to help you, to mould your life permanently, it is much better, in my

judgement, to follow the slower path, and the devious path rather than to rush up and to take what we call short cuts. Short cuts in life are always dangerous, very dangerous."[37]

("ఈ ఉపోద్ఘాతం తరువాత బౌద్ధానికి, మార్క్సిజం లేదా కమ్యూనిజానికి గల లక్ష్యాలలో ఉన్న కొన్ని ముఖ్య పోలికలను, తేడాలను వివరిస్తాను. కమ్యూనిజం చెబుతున్న లక్ష్యాన్ని చేరడానికి బౌద్ధ జీవన విధానం చక్కనిదా, శాశ్వతమైనదా లేక కమ్యూనిస్టు పద్ధతి ద్వారా చేరిన ఆ లక్ష్యం శాశ్వతంగా మనగలదా అనే విషయాన్ని పరిశీలించాలి. ఒక మార్గం మంచిది, శాశ్వతమైనది కాకపోతే ఆ మార్గం నిన్ను అడవిలోకో, అరాచకానికో తీసుకువెళ్లేదయితే ఆ మార్గంలో వెళ్లి ప్రయోజనం లేదు. నీవు ప్రయాణించే మార్గంలో ప్రయాణం నెమ్మదిగా సాగినప్పటికీ, దీర్ఘకాలం పట్టినప్పటికీ, సుదూరమైనప్పటికీ ఆ మార్గంలో ప్రయాణం శ్రేయస్కరం అయితే, నీవు అన్వేషిస్తున్న లక్ష్యాలు ఫలించి నీ జీవితాన్ని శాశ్వతంగా తీర్చిదిద్దగలిగితే, ఆ నెమ్మది సుదూర దీర్ఘకాల ప్రయాణమే మంచిదని నా అభిప్రాయం. జీవితంలో హడావుడిగా ప్రయాణించి అడ్డదారుల్లో వెళ్లడం చాలా ప్రమాదకరం, ఎంతో ప్రమాదకరం.")

ప్రపంచంలో అనేక తాత్విక, విప్లవ సిద్ధాంతాలు వచ్చాయి. అయితే అవి భారతదేశ పరిస్థితులకు ఎంతవరకు అన్వయమవుతాయి అనేది ప్రధానం. భారతదేశ పరిస్థితులను అంబేద్కర్ లోతుగా చర్చించారు. ముఖ్యంగా అస్పృశ్యుల జీవితంలో ఆర్థిక విప్లవానికి ఎంత ప్రాధాన్యత వుందో మానసిక విప్లవానికి అంతే ప్రాముఖ్యత వుంది. అనేక సందర్భాల్లో వీరు మానసిక దౌర్బల్యంలోకి నెట్టబడ్డారు. బానిసత్వంలో ఉండే అన్ని వలయాలు వారిని కమ్మి వున్నాయి. ఈ దశలో దళితుడు కేవలం ఆర్థికంగా లబ్ధిదారుడైనా తనను తాను విముక్తి చేసుకోలేడనేది సత్యం. ఇక్కడ అంబేద్కర్ బౌద్ధంలోని మానసిక విప్లవ భావాన్ని దళితులకు అన్వయించి మార్క్సిజం కంటే బుద్ధిజమే వీరికి విప్లవమార్గం అవుతుందని భావించారు. మనిషి అనేక చారిత్రక పరిస్థితుల వల్ల అణగద్రొక్క బడతాడు. అతను పుట్టేనాటికి సమాజంలో ఏ శ్రేణిలో ఉంటాడో అతను నిర్ణయించలేడు. కాని అక్కడ నుండి అతను ప్రయాణాన్ని ప్రారంభించిన తరువాత అది విజయవంతంగా నడపాల్సివుంది. దానికి మనోధైర్యం అవసరం. దొంతర్లు దొంతర్లుగా ఎదురవుతున్న చీకటి సమూహాలను ఛేదించే మనోశక్తి అతనికి తత్వశాస్త్రం ద్వారానే వస్తుంది.

ఎక్కువ మంది దళితులు అధిభౌతికులుగా వున్నారు. తాము ఎవరిని పూజిస్తున్నారో, ఆ పూజలకు అర్థం ఏమిటో వారు తెలుసుకునే స్థితిలో లేరు. వారు

37. B. R. Ambedkar Statesman and Constitutionalist, S.R.Bakshi, Page:110.

నివసిస్తున్న చీకటిగుహ వారికి అర్థం కావటంలేదు. అనేక సందర్భాల్లో ఆర్థికంగా విముక్తి చెందిన దళితులు మరలా హిందూ సాంప్రదాయ జీవన వ్యవస్థలో కూరుకు పోతున్నారు. కనీసం ఉపకుల భేదాన్ని దాటలేని అశక్తతలో వారు ఉన్నారు. మాల, మాదిగ, మాస్టిన్ వంటి పేర్ల చుట్టూ వారు తిరుగుతున్నారు. అస్పృశ్య సమాజాల నుండి విముక్తై, మానవ సమాజాల నిర్మాతలుగా మారలేక పోతున్నారు. ఏదో ఒక బలహీనత వారిని పెనుభూతమై వెంటాడుతూనే వుంది. అంబేద్కర్ ఐదు దోషాలకు దూరంగా ఉండమని దళితులకు చెప్పారు. ప్రాణహాని చేయకూడదని, ఇతరుల ఆస్తి దొంగిలించకూడదని, నీతిగా ఉండమని, అసత్యం చెప్పకూడదని, తాగుడుకు బానిసలు కాకూడదని 'ఈ పంచశీలతో మీరు ప్రజ్ఞావంతులు అవుతారు' అని దీవించారు. ప్రజ్ఞావంతుడు సమాజాన్ని నడిపిస్తాడని చెప్పారు. 'ప్రజ్ఞ' మానసిక బానిసత్వం నుండి మనిషిని విముక్తి చేస్తుందని చెప్పారు. 'వ్యక్తి నిరంతరం తన్ను తాను పునర్వివేచించుకోవాలి, సంఘజీవిగా మెలగాలి' అని చెప్పారు. ఈ భావాలు మార్క్సిజంలో స్పష్టంగా లేవు. అంబేద్కర్ ఈ సూత్రాలను బౌద్ధం నుండి తీసుకున్నారు. ఈనాడు దళితులలో ఆర్థికంగా లాభం పొందినవారు ఈ 'పంచశీల'ను అనుసరించకే మళ్ళీ పతనం అవుతున్నారని మనకు అర్థం అవుతుంది. ఇవ్వాళ దళిత గ్రామాలు తాగుడులో మునకలేస్తున్నాయి. త్రాగుడు వారి కుటుంబాల్లో వ్యథను కల్గిస్తోంది. వారిని ఇంటి దొంగలుగా మారుస్తోంది.

## వ్యక్తిత్వ శిల్పం ఒక ఆదర్శం

అందుకే అంబేద్కర్ వ్యక్తిత్వం పట్ల ఎంతో శ్రద్ధ పెట్టారు. వ్యక్తి తన్ను తాను శిల్పించుకోవడం ఒక విప్లవంగా భావించారు. ఇందుకే ఇప్పటికీ భారతీయ మార్క్సిస్టులు అంబేద్కర్‌ను అర్థం చేసుకోలేక పోతున్నారు. మనిషికి ఇతరులు కలిగించే దుఃఖం కంటే తనకు తాను కలిగించుకునే దుఃఖమే ప్రమాదకరమైంది. ఒకడు త్రాగుబోతుగా మారాడనుకోండి. అతడు రోజూ తన స్వయం నిర్మిత దుఃఖమనే ఊబిలోకి కూరుకు పోతూనే వుంటాడు. అతనికి మనం కొంత ధనమనే వెసులుబాటు కల్పిస్తే ఆ ఊబిలోకి మరింత కూరుకు పోతాడు. అందుకే దుఃఖనివారణ కేవలం ఆర్థికం వల్ల కలగదు. దుఃఖనివారణ మనిషి తన్ను తాను పునర్నిర్మించుకోవడం వల్లే కలుగుతుందని కారల్ మార్క్సు పుట్టక ముందు, 2300 సంవత్సరాలకు ముందే బుద్ధుడు ఈ సత్యాన్ని చెప్పాడని, అందువల్లే మనిషి దుఃఖానికి మూలభూతమైన తాత్విక అంశాన్ని గుర్తించిన బౌద్ధం భారతీయులందరికి ఆచరణీయమైందని అంబేద్కర్ ఇలా చెప్పారు:

"With regard to the question of property, you will again find some very close affinity to the doctrine of the Buddha and the doctrine preached by Karl Marx. Karl Marx said that in order to prevent exploitation, the state must own the instrument of production, that is property. Land must belong to the state, industry must belong to the state, so that no private owner might intervene and rob the worker of the profits of his labour. That is what Marx said."[38]

("ప్రైవేటు ఆస్తి సమస్యమీద కూడా బౌద్ధ సూత్రాలు, కారల్‌మార్క్స్ సిద్ధాంతం ఒకే పరిష్కారాన్ని చూపుతాయి. దోపిడిని అరికట్టాలంటే ఉత్పత్తి సాధనమైన ఆస్తిని రాజ్యం హస్తగతం చేసుకోవాలని కారల్‌మార్క్స్ చెప్పాడు. భూమి రాజ్యానికే చెందాలి. పరిశ్రమలు రాజ్యానికే చెందాలి. కార్మికుడి శ్రమ ఫలితాలను, లాభాలను ప్రైవేటు యజమాని దోచుకోకుండా వుండాలంటే ఈ చర్యలు తప్పవు. కారల్ మార్క్స్ చెప్పింది ఇదే.")

కారల్‌మార్క్స్ చెప్పిన సూత్రాలన్నీ బుద్ధిజంలో వున్నాయి. అదనంగా ఎంతో తత్వశాస్త్రం వుంది. బౌద్ధ భిక్షువుకు వ్యక్తిగత ఆస్తి వుండటానికి వీలులేదని చెప్పబడింది. ఇందుకు భిన్నంగా కొద్దిమంది బౌద్ధ భిక్షువులు ఆస్తిగల్గి వున్నట్లు అంబేద్కర్ గుర్తించారు. అధిక సంఖ్యలో బౌద్ధ భిక్షువులు వ్యక్తిగత ఆస్తిని నిరాకరించారని ఆయన చెప్పారు.

## వ్యక్తి - సమాజం - సమతుల్యత

అందుకే వ్యక్తిని, సంఘాన్ని సమతుల్యంగా చూసిన బౌద్ధం మాత్రమే హిందూ మతవాదం నుండి బయటపడడానికి మార్గమని అంబేద్కర్ చెప్పారు. ఈ రోజుల్లో దళితుల్ని పీడిస్తున్న మానసిక రుగ్మతలను బట్టి చూస్తే వ్యక్తి నిర్మాణం, వ్యక్తి వికాసం, వ్యక్తి సౌజన్యం ఎంత అవసరమో, ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి వలస వస్తున్న అనేక దురలవాట్ల నుండి వ్యక్తిని రక్షించడం బౌద్ధంలోనే సాధ్యమౌతుందని మనకు అర్థం అవుతుంది. అనాడు ఎందుకు అంబేద్కర్ దళితులకు బౌద్ధాన్ని సూచించారో దాని ప్రాధాన్యత రానురాను మనకు స్పష్టం అవుతుంది. వ్యక్తి ప్రాధాన్యతతో పాటు వ్యక్తి స్వేచ్ఛని అంబేద్కర్ ఉద్బోధించారు. 'ఒకడు యుద్ధంలో వేలమందిని చంపవచ్చును. అది గొప్పకాదు. తనను తాను జయించినవాడే వీరుల్లో గొప్పవీరుడు. వీరత్వం అనేది ఆయుధం తిప్పటంలో లేదు. తన్నుతాను నిర్మించుకోవడంలో వుంది' అని బుద్ధుడు చెప్పిన సూత్రాన్ని ఈనాడు వాడవాడలా గోడల మీద రాయించవలసి వుంది. మనిషి ఒక వ్యసనం నుండి విముక్తి అయ్యేలోపు మరొక వ్యసనాన్ని సమాజం అతనిపై

38. Ibid, Page: 112.

రుద్ధుతోంది. ఆధిపత్యభావం, హింస ఒకరి నుండి మరొకరికి పరివర్తిత్వం అవుతూనే వుంటాయి. ఈనాడు దళిత కుటుంబాల్లో పురుషపెత్తనం మనకు కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. రాజ్యంలో ఆధిపత్యభావం బలపడుతోంది. ఒకడు రాజ్యానికి రాకముందు ఓట్లు అడిగేవాడిగా కనిపిస్తాడు. రాజ్యానికి వచ్చిన తరువాత తన ఉక్కుపాదాన్ని మోపుతాడు. ఎలక్షన్‌కి ముందటి స్వభావం, ఎలక్షన్ తరువాత స్వభావం మనం ఆలోచిస్తే ఆధిపత్యభావం యొక్క కఠినత్వం మనకు అర్థమౌతుంది. అంబేద్కర్ నిరంకుశత్వాన్ని ఏ రూపంలో వున్నా వ్యతిరేకించారు. ప్రజాస్వామ్య తాత్వికతను ఆయన బౌద్ధంలో చూశారు. ఈ క్రమంలో ఆయన జె.జె.రూసో (1712-78) చెప్పిన మానవ స్వేచ్ఛా దృక్పథాన్ని అధ్యయనం చేశారు. రూసో రాసిన 'సోషల్ కాంటాక్ట్'ని అధ్యయనం చేశారు. మానవ స్వేచ్ఛను గౌరవిస్తూనే వ్యక్తి, సమాజం తమను తాము నిరంతరం పునర్వివేచించుకుంటాయనే బౌద్ధ సూత్రాన్ని ఆయన అన్వయించారు.

## ఆధునిక బుద్ధుడు

అంబేద్కర్‌లోని నిరంతర జ్ఞానజిజ్ఞాస ఆయన్ని ఆధునిక బుద్ధునిగా మన ముందుకు తెస్తుంది. అంతేకాదు, మార్క్స్‌తో సమతుల్యంగా భారతదేశంలో తత్వశాస్త్ర అధ్యయనం చేసినవారు అంబేద్కర్. అంతేకాక మార్క్స్ అధ్యయన పద్ధతిలో ఉన్న నిశితత్వాన్ని కూడా అంబేద్కర్ అందుకున్నారు. అంబేద్కర్ ఒక తత్వవేత్తను నిరాకరించాడంటే ఆయన తత్వాన్ని నిరాకరించాడనేకాని అధ్యయన పద్ధతిని కాదు. చాలామంది భారతీయ మార్క్సిస్టులు నినాదాలకు ఆకర్షితులైనంతగా అధ్యయనం పట్ల కనీస ఆశక్తి చూపటంలేదు. వారిలో ఒక సిద్ధాంతంలోని మూలభూత అంశాలను పరిశీలించగల్గిన సత్తువ తక్కువ. అందుకే భారతీయ మార్క్సిస్టులు చాలామంది ఆర్థిక అంశాల పట్ల తీవ్రంగా వుండి, సామాజిక అంశాలపట్ల అధ్యయనరహితంగా వుంటారు. తాము ఏ కులాల్లో పుట్టారో ఆ కులాలను అధిగమించలేరు. ఆ కుల కుటుంబజీవనం వారిని నిరంతరం వెంటాడుతూనే వుంటుంది. నినాదదశ నుంచి తాత్వికదశకి హిందూ మార్క్సిస్టుల్లో 10 శాతం కూడా చేరుకోలేక పోయారు. అంబేద్కర్ కమ్యూనిస్టు వ్యవస్థలో వున్న ఆధిపత్యభావాన్ని నిర్ద్వంద్వంగా నిరాకరించారు. కార్మికవర్గ నియంతృత్వాన్ని కూడా ఆయన ప్రశ్నించారు. నియంతృత్వం ఏదైనా అది దీర్ఘకాలికం మనజాలదని, సమాజమైనా, వ్యక్తులైనా తాత్వికంగా మారవలసిందే కాని ఆధిపత్యాల ద్వారా మారరని ఆయన ఉద్బోధించారు. ఈ నిజాన్ని ఆయన ఇలా వెల్లడించారు:

"You go on with your ideology, you go on with your way of doing things. The Buddha's way, as I said, is a long way,

perhaps some people may say, a tedious way, but I have no doubt about it that it is the surest way.

"There are two or three questions which I have always asked my Communist friends to answer and which, I must frankly say, they have not been able to answer. They establish by means of violence what they call the dictatorship of the proletariat. They deprive all people who have property of political rights. They cannot have representation in the legislation, they cannot have right to vote, they must remain what they call second grade subjects of the state, the ruled, not sharing authority or power. When I asked them, 'Do you agree that dictatorship is a good method of governing people?' they say, 'No, we don't like dictatorship.' Then we say, 'How do you allow it?' But they say, 'This is an interim period in which dictatorship must be there.' You proceed further and ask them, 'What is the duration of this interim period? How long ? Twenty years? Forty years? Fifty years?' No answer. They only repeat that the proletarian dictatorship will vanish, some how automatically." [39]

(“మీ సిద్ధాంతం ప్రకారం మీ మార్గంలో మీరు పయనించండి. నేనింతకు ముందే చెప్పినట్టు బుద్ధుని మార్గం సుదూరమైనది, కష్టమైనది కూడా, కానీ అదే అసలైన మార్గమని మాత్రం నేను చెప్పగలను.

నా కమ్యూనిస్టు మిత్రులను నేనెప్పుడూ రెండు, మూడు ప్రశ్నలడుగుతుంటాను. కానీ వారు సమాధానమీయరు. హింస ద్వారా వారు శ్రామికవర్గ నియంతృత్వాన్ని స్థాపిస్తారు. ఆస్తిపరులకు రాజకీయ హక్కులు నిరాకరిస్తారు. ధనికులకు చట్టసభల్లో ప్రాతినిధ్యముండదు. వారికి ఓటుహక్కు వుండదు. రాజ్యంలో రెండో శ్రేణి పౌరులుగా వారు జీవించాలి. వారికి అధికారంలో వాటా వుండదు. కమ్యూనిస్టులను నేను ప్రశ్నించాను, ‘ప్రజలను పరిపాలించడంలో నియంతృత్వ విధానం మంచి పద్ధతేనా?’ వారన్నారు, ‘లేదు, మేం నియంతృత్వాన్ని ఇష్టపడం.’ మళ్లీ మనం ప్రశ్నిస్తాం, ‘మరి నియంతృత్వాన్ని ఎలా అనుమతిస్తారు?’ వాళ్లంటారు, ‘ఇది మధ్యంతర దశ. ఈ దశలో నియంతృత్వం తప్పనిసరి.’ మనం అడుగుతాం, ‘ఈ మధ్యంతర దశ ఎన్నాళ్లు? ఇరవై సంవత్సరాలా? నలభై సంవత్సరాలా? ఏభై సంవత్సరాలా?’ వాళ్లు సమాధానం చెప్పరు. ఈ శ్రామికవర్గ నియంతృత్వం ఎలాగోలా దానంతటదే మాయమౌతుందని వారు వల్లె వేస్తారు.”)

39. Ibid, Page: 114.

## నియంతృత్వం జ్ఞానానికి శత్రువు

నియంతృత్వం ఏదైనా నియంతగా మారినవాడిని భయస్తుడిగా మారుస్తుంది. ప్రతి నియంత జ్ఞానానికి భయపడినవాడే. జ్ఞానం పట్ల శతృత్వమే ఒకడు నియంతగా ఆవిర్భవించడానికి మూలహేతువు. కమ్యూనిస్టు సిద్ధాంతంలో వున్న ఆ నియంతృత్వ భావజాలం పట్ల అంబేద్కర్ పూర్తి వైముఖ్యాన్ని చూపించారు. అందుకే ఆయన బౌద్ధాన్ని బహుముఖ విప్లవకేంద్రంగా భావించి ఆ ధర్మాన్ని స్వీకరించమని దళితులకు బోధించారు. ఈ కార్యక్రమాన్ని ఈ ఆధునిక యుగంలో మరింత వేగవంతం చేయవలసిన చారిత్రక అవసరం వుంది. ఎందరో రిటైర్డు ఉద్యోగస్తులు, రిటైర్డు సైనికులు, రిటైర్డు పోలీసులు బౌద్ధులుగా మారి, బౌద్ధ భిక్షువులుగా అవతరించి సమాజ వికాసానికి, సమాజ పునరుజ్జీవనానికి కృషిచేయవల్సిన అత్యవసరతను బౌద్ధస్వీకారం బోధిస్తుంది.

బౌద్ధునిగా మారినవాడు ముందు కులాన్ని పరిచ్ఛేదించాలి. మహారాష్ట్రలో అంబేద్కర్ మార్గంలో బౌద్ధులుగా మారినవారు కులాన్ని విడనాడలేకపోతున్నారు. అందువలన బౌద్ధం ఉపరితల ఆచరణాంశంగా మిగిలిపోతోంది. అంబేద్కర్ చెప్పిన మార్గాన్ని ఈనాటి విద్యావంతులైన దళితులు ఆచరిస్తే ఒక నూత్న సమాజానికి మార్గం సుగమమౌతుంది. ఆర్థికంగా విముక్తి చెందిన దళితుడు మానసిక రుగ్మతలకు బానిస అవుతున్న వాస్తవాన్ని ఈనాడు మనం గమనించాల్సివుంది. అది తత్వశాస్త్రం లేనపుడే జరుగుతుంది. ఆర్థికంగా విముక్తి చెందిన దళిత ఉద్యోగి 'నేను హిందూ సమాజంలో భాగం అవ్వాలి' అని అనుకుంటే హిందూ సమాజం అతన్ని కుల మత ఛాందస భావాల ఒడిలోకి లాక్కుంటుంది. మళ్ళీ అతను మౌఢ్యభావాల్లోనే పెరుగుతాడు. అందుకే అంబేద్కర్ కేవలం ఆర్థిక విముక్తి దళితులను సామాజిక చీకట్ల నుండి విముక్తి వెలుగులోకి తేలేదని ప్రకటించారు. ఆయన అటు గాంధీయిజాన్ని, ఇటు మార్క్సిజాన్ని నిశితంగా విమర్శించి ఒక కొత్త మార్గాన్ని దళితులకు చూపించారు. బౌద్ధం నుంచి మహోన్నతమైన సూక్తినిధిని బయటకి తీశారు. ఇదే మార్గం బహుజనులకు కూడా వర్తిస్తుంది.

## సోక్రటీస్, ప్లేటో స్థాయిలో అంబేద్కర్

'మనిషి తనకు తానే ప్రియంగా అనిపిస్తే తనపై తానే నిఘా వేసుకోవాలి' అని అంబేద్కర్ హెచ్చరించారు. 'ఇంద్రియాలు అదుపు తప్పి, ఆహారం నియమం తప్పి, సోమరిగా, దుర్బలంగా ఉండేవారు బలహీనమైన చెట్టు గాలికి కూలిపోయినట్లు

కూలిపోతారు' అని కూడా హెచ్చరించారు. ఈ సూత్రాలను ఆయన బౌద్ధం నుంచి తీసుకున్నా వాటిని పదును బెట్టి ఆయుధాలుగా మార్చారు. మానసికశక్తిలో స్వయం నియంత్రణని ఆయన అభ్యసించారు, ఆచరించారు, బోధించారు. వాటిని సామాజిక నీతిశాస్త్రంగా, రాజకీయ నీతిశాస్త్రంగా మలిచారు. అందుకే సోక్రటీస్, ప్లేటోస్థాయిలో ఆసియా ఖండంలో నిలబడ్డారు. ప్లేటో కూడా సోక్రటీస్ మాటలకి, ప్రశ్నలకి, బోధనలకి, సూక్తులకి పదును పెట్టి సమాజంలోకి వెళ్ళాడు. తాత్వికుల్లో ఉత్తరోత్తరం బలీయం అవుతుంటారు.

## జ్ఞాన సముద్రం ప్లేటో

ఇక్కడ ప్లేటో గురించి మనం చర్చించాలి. అంబేద్కర్ ఎలా బుద్ధుని సూత్రాలకు చిత్రిక పట్టారో ప్లేటో కూడా సోక్రటీస్‌ను ప్రపంచం ముందు అలానే ఉంచాడు. ప్లేటో క్రీ.పూ. 428లో ఏథెన్స్ నగరంలో జన్మించాడు. సోక్రటీస్ క్రీ.పూ 399లో మరణించాడు. సోక్రటీస్ మరణించే సమయానికి ప్లేటోకి సుమారు 30 యేండ్లు. సోక్రటీస్ బోధనలను విన్నవారిలో ప్లేటోకూడా ఒకరై ఉండవచ్చు. తన 40వ ఏట ఆయన సిస్లీ, ఇటలీ దేశాలను సందర్శించాడు. క్రీ.పూ. 387లో ఆయన స్వదేశానికి తిరిగివచ్చి 'అకాడమీ' అనే విశ్వవిద్యాలయాన్ని స్థాపించాడు. ప్రపంచంలో ఈ అకాడమీ 900 సంవత్సరాలు గ్రీసు మేథో కేంద్రంగా జ్ఞానాన్వేషణకు ప్రసిద్ధమైంది. ఇందులో గణిత శాస్త్రం, ధర్మశాస్త్రం, దర్శన శాస్త్రం, ప్రకృతి శాస్త్రం అన్ని శాస్త్రాలు బోధించబడ్డాయని చరిత్ర చెప్తున్న సత్యం. ప్రసిద్ధ తత్వశాస్త్ర చరిత్రకారుడు విల్‌డురంట్ ప్లేటో అకాడమీ స్థాపించిన పరిణామాలను ఇలా వివరించాడు:

"Then, when Plato was twenty-three, came the Tory revolution of 404, led by his own relatives; the tense days of the oligarchic terror, and the brave defiance of the Thirty by Socrates; the death of Critias and Charmides, the restoration of the democracy, the trial and death of Socrates all the world seemed to collapse about the once carefree youth, and he fled from Athens as if it were a haunted city. He found some comfort at Megara in the home of Eucleides, and then at Cyrene, perhaps with Aristippus; thence he appears to have gone to Egypt and studied the mathematical and historical lore of the priests. About 395 he was back in Athens, and a year later fought for the city at Corinth. About 387 he set forth again, studied the Pythagorean philosophy with Archytas at Taras and with Timaeus at Locri, passed over to

Sicily to see Mt. Etna, formed a friendship with Dion of Syracuse, was introduced to Dionysius, was sold into slavery, and was back safe in Athens in 386. With the three thousand drachmas raised to reimburse his ransomer, and which Anniceris refused, Plato's friend now bought for him a suburban recreation grove named from its local god Academus; and there Plato founded the Univerisity that was destined to be the intellectual center of Greece for nine hundred years."[40]

("ప్లేటోకి 23 ఏండ్లు వున్నప్పుడు 404లో టోరీ విప్లవం జరిగింది. ఆ విప్లవానికి ఆయన బంధువులే నాయకత్వం వహించారు. 30 మంది రాజ్యాధినేతల దుర్మాగపు పాలనలో, వారిని ధిక్కరించిన సోక్రటీసు, క్రిటియాస్, కార్మిడెస్ మరణాలు, ప్రజాస్వామ్య పునరుద్ధరణ, సోక్రటీస్ విచారణ, మరణం – ఏ బాధలు లేక స్వేచ్ఛగా కాలం గడుపుతున్న యువకుడు ప్లేటో చుట్టూ ప్రపంచం కూలిపోతున్నట్లు అయింది. దయ్యపు నగరంలా అనిపిస్తున్న ఏథెన్స్ నుండి ఆయన పారిపోయాడు. మెగరా పట్టణంలో యూక్లిడ్స్ ఇంట్లో, సైరిన్ పట్టణంలో అరిస్టిప్పస్ సమక్షంలో ప్లేటో కొంత విశ్రాంతి పొందాడు. అక్కడ నుండి ఈజిప్టుకు వెళ్ళి పూజారుల చరిత్ర కథనాలను, ం గణితాన్ని అధ్యయనం చేశాడు. 395లో ఏథెన్స్‌కు తిరిగి వచ్చాడు. ఒక సంవత్సరం తరువాత కొరింత్ నగరం కొరకు పోరాడాడు. 387లో తారస్ నగరానికి వెళ్ళి అక్కడ అర్చితాస్‌తో, లోక్రిలో తిమయస్‌తో పైథాగరస్ తత్వశాస్త్రాన్ని అధ్యయనం చేశాడు. అక్కడ నుండి ఎట్నా పర్వతాన్ని చూడడానికి సిసిలీ వెళ్ళాడు. అక్కడే సిరక్యూస్ డియాన్‌తో స్నేహం, డియానిసియస్‌కు పరిచయం ఏర్పడింది. అక్కడే బానిసగా కూడా అమ్మబడ్డాడు. తిరిగి 396లో ఏథెన్స్‌కు సురక్షితంగా చేరాడు. బానిసత్వ విముక్తికి మూడువేలు ద్రచ్‌మాస్ మూల్యంగా చెల్లించిన స్నేహితుడు అన్నిసెరిస్‌కి ఆ డబ్బును సేకరించి ఇవ్వబోతే తిరస్కరించాడు. పైగా అతనే ఆయనకు ఏథెన్స్ శివార్లలో ఒక విశ్రాంతి వనాన్ని కొనిపెట్టాడు. ఆ వనానికి ప్లేటో స్థానిక దేవుడు అకాడెమస్ పేరుపెట్టి ఆ పేరు మీదే ఒక యూనివర్సిటీ స్థాపించాడు. అకాడెమస్ విశ్వవిద్యాలయం తొమ్మిది వందల సంవత్సరాలు గ్రీస్ మేథో కేంద్రంగా ప్రకాశించింది.")

## ప్లేటో అకాడమి

ప్లేటో స్థాపించిన 'అకాడమి' పేరు స్థానిక దేవుడు 'అకాడెమస్' నుండి వచ్చింది. ఈ విద్యాలయానికి వచ్చే విద్యార్థులు ఉన్నత వర్గాలకు సంబంధించిన వారై ఉండేవారు.

40. The Life of Greece, Will Durant, Page: 510.

ఫీజులు కూడా పెద్ద మొత్తంలో ఉండేవి. నిర్దిష్టమైన ఆహార్యం, ప్రవర్తన ఇక్కడ నేర్పబడేవి. స్త్రీలను కూడా విద్యాలయంలో చేర్చుకొని పురుషులతో సమానంగా చూసేవారు. లెక్కలకు, తత్వశాస్త్రానికి ఎక్కువ ప్రాధాన్యత ఉండేది. మేథమేటిక్స్‌లో కూడా విభిన్న విభాగాలు చెప్పబడేవి. అర్థిమెటిక్, అడ్వాన్సుడు జామెట్రీ (spheric), య్యాస్ట్రానమీ బోధించబడేవి. దీనితో పాటు సంగీతం, సాహిత్యం చరిత్రతోటి చెప్పబడేవి. తర్కశాస్త్రం, రాజకీయనీతిశాస్త్రం ప్రధానంగా బోధించబడేవి. విల్‌డురంట్ పైథాగరస్ నడిపిన విద్యాశ్రమం తర్వాత ఆ ప్రాంతాల్లో ప్లేటోదే ప్రసిద్ధమైన విద్యాలయంగా పేర్కొన్నాడు. ప్లేటో విద్య యొక్క ప్రాధాన్యాన్ని సోక్రటీస్ పేరిట బలంగా చెప్పాడు. జీవితాన్ని తీర్చిదిద్దే ముఖ్యమైన సూత్రాలు చిన్నతనంలోనే రూపొందాలని వాటిని విద్యాలయాల్లోనే మనం పిల్లల మనస్సుల్లో వేయాలని ప్లేటో విశ్వసించేవాడు. మనిషికి శరీరదారుఢ్యం ఎంత అవసరమో జ్ఞాన సముపార్జన కూడా అంతే అవసరమని ప్లేటో అభిప్రాయం. ఎవరు నీతిమంతుడో వాడు శక్తివంతుడని సోక్రటీస్ భావించాడు. మానవునికి జ్ఞానం ఎంత అవసరమో నైతికశక్తి కూడా అంతే అవసరం అనే సోక్రటీస్ భావాలను ప్లేటో ప్రచారం చేశాడు.

## ప్లేటో సంభాషణా పద్ధతి

ప్లేటో తన విద్యాబోధనలో కూడా సంభాషణా పద్ధతినే అనుసరించాడు. అందువల్ల విద్యార్థులకు ఆయన బోధనలు బాగా అర్థమయ్యేవి. ప్లేటో ఈ సంభాషణా పద్ధతిలో అనేక తాత్విక, మానసిక చిక్కుముడులను విడదీశాడు. తత్వశాస్త్రంలో ఉండే జటిలత్వాన్ని ఆయన సులభతరం చేశాడు. ఆయన సంభాషణలు శిష్యులను ఎంతగానో ఆకట్టుకునేవి. ఆ విద్యాసంస్థలో చదివిన వారిలో అరిస్టాటిల్ మహోన్నతమైన తాత్వికుడిగా ప్రసిద్ధి చెందడం ప్లేటో విశ్వవిద్యాలయానికి ఘనతను చేకూర్చింది. ప్లేటో రచించిన వాటిలో 'ది అపాలజీ ఆఫ్ సోక్రటీస్' గొప్ప రచన. మరో గొప్ప రచన యువతను పెడత్రోవ పట్టిస్తున్నాడనే నేరారోపణతో శత్రువులు కోర్టుకు ఈడ్చినప్పుడు సోక్రటీస్ తన ఆత్మరక్షణకోసం చేసిన ప్రసంగం. ఏథెన్స్ న్యాయాధిపతులు సోక్రటీస్‌కి మరణదండన విధించిన తరువాత సోక్రటీస్‌కి, క్రీటోకి మధ్య జరిగిన సంభాషణ అది. ఆ సంభాషణ జైలుగోడల మధ్య జరిగింది. అప్పుడు సోక్రటీస్ చెప్పిన విషయాలు చారిత్రాత్మకమైనవి. మూడవది సోక్రటీస్ విషం త్రాగడానికి ముందు ఫేడోతో చేసిన సంభాషణ. సోక్రటీస్ ఫేడోకి చెప్పిన విషయాల్ని ఎచేక్రిటస్ వివరిస్తాడు. ఆ గ్రంథం పేరే 'ఫేడో'. ఇందులో ప్లేటో భావాలు కూడా సమ్మిశ్రితమై ఉన్నాయని అనుకుంటారు. తరువాత ప్రసిద్ధ రచన 'అయోన్'. అయోన్ అనేవాడు ఒక గాయకుడు. ఇతడు

హోమర్ కావ్యాల్ని సుప్రసిద్ధంగా గానం చేస్తాడు. కవులకు, తాత్వికులకు మధ్య, గానానికి, జ్ఞానానికి ఉండే సంబంధబాంధవ్యాలు ఆ రచనలో చర్చించబడతాయి. తరువాతది 'మెనో'. మెనో శ్రీమంతుడైన యువకుడు. అతనికీ, సోక్రటీస్‌కి 'సుగుణం' పై చర్చజరిగినట్లు ప్లేటో వివరిస్తాడు. ఈ గ్రంథాలు ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న తత్వశాస్త్రాన్ని మరింత సుసంపన్నం చేసేయనడంలో అతిశయోక్తిలేదు. ఈసంభాషణల గురించి విల్‌డురంట్ తన 'లైఫ్ ఆఫ్ గ్రీస్' లో ఇలా అభివ్యక్తీకరించారు:

"The earlier Dialogues are excellent examples of the youthful 'eristic' condemned in the passage quoted a while back, but they are redeemed by the charming pictures they give of Athenian youth. The Symposium is the masterpiece of its genre, and the best introduction to Plato; its dramatic mise en scene ('Imagine', says Agathon to his servants, 'that you are our hosts, and that I and the company are your guests'), its living picture of Aristophanes, 'hiccoughing because he had eaten too much,' its lively episode of the drunken and scandalous Alcibiades, above all, its subtle combination of merciless realism in the portrayal of Socrates with the loftiest idealism in his conception of love-these qualities make the Symposium one of the peaks in the history of prose. The Phaedo is more subdued, and more beautiful; here the main argument, however weak, is honest, and gives its opponents a fair chance; the style flows more smoothly over a scene whose noble calm overcomes its tragedy, making the death of Socrates come as quietly as the turn of a river out of sight around a bend."[41]

ప్లేటో రచనాపద్ధతిని విల్‌డురాంట్ మన కళ్ళకు కట్టినట్లు చూపించారు. సోక్రటీస్ పేరుమీదే ప్లేటో రచనలు చేయడంలోనే ఆయన ఔన్నత్యం వుంది. గురువు నుంచి జ్ఞానాన్ని తస్కరించి ఆ గురువుని నామరూపాలు లేకుండా చేయాలనే మనస్తత్వం వున్న భారతదేశ శిష్యవర్గానికి గురువు పేరటే రచనలు చేసిన ప్లేటో ఎంత ఆదర్శనీయుడో! చరిత్ర మనకు సాక్ష్యం చెప్తోంది.

## ప్లేటో, అంబేడ్కర్ సామ్యం

అంబేడ్కర్ కూడా 'బుద్ధ అండ్ దమ్మా' లో బుద్ధుని జ్ఞానంతో తన జ్ఞానాన్ని సంమిశ్రితం చేసి అభివ్యక్తీకరించారు. సోక్రటీస్ మీద ప్లేటో ఎంత ప్రేమాభిమానాలు

---

41. Ibid, Page: 514.

చూపుతాడో, బుద్ధుని మీద అంబేడ్కర్ అంతే ప్రేమాభిమానాలు చూపిస్తారు. అంతేకాకుండా విద్యకి, జ్ఞానానికి తన రచనా క్రమంలో పెద్ద పీటవేసారు. 'విద్యావంతులు కండి, బోధించండి, సమీకరించబడండి' అని ప్రబోధిస్తూ ఆయన జ్ఞానమార్గాన్ని అనుసరించారు. సోక్రటీస్‌పై, అంబేడ్కర్‌పై గిట్టనివారు ఒకేరకంగా నిందలు వేసారు. సోక్రటీస్ మీద ఎటువంటి ఆరోపణలైతే ఏథెన్స్ నగరవాసులు చేశారో అంబేడ్కర్ మీద కూడా అవే ఆరోపణలను హిందూసమాజం చేయడం మనకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. తన మీద ఆరోపణలు చేసిన వారి గూర్చి సోక్రటీస్ తన 'అపాలజీ'లో ఇలా సమాధానం చెప్పాడు:

"మరో విషయం, ధనవంతుల పిల్లలు కొంతమంది నా దగ్గరకు తమంత తామే వస్తారు. వారికి చేయడానికి పెద్దగా పని ఉండదు. జ్ఞానులమనుకున్న వాళ్లను నేను పరీక్షిస్తున్నప్పుడు వారు శ్రద్ధగా గమనిస్తారు. తరచుగా ఈ యువకులు నన్ను అనుకరిస్తారు. తాము కూడా కొంతమందిని నాలాగే పరీక్షించారు. తమకు తెలుసని అనుకునేవాళ్లు చాలామంది ఉన్నారని వారికి అర్థమైంది. వారిని ఈ యువకులు పరీక్షించారు. జ్ఞానులమని అనుకున్నవాళ్లకు ఏమీ తెలియదని వారు రుజువు చేశారు. ఇలా పరీక్షలకు గురైన వాళ్లు తమను తాము కోపగించుకోవడానికి బదులు నా మీద కోపం పెంచుకున్నారు. దుష్ట సోక్రటీస్! యువకులను తప్పుదోవ పట్టిస్తున్న ఈ దుర్మార్గపు సోక్రటీస్ ఇదంతా చేస్తున్నాడని వారనుకుంటారు. సోక్రటీస్ ఏ దుష్ట కార్యాలను చేస్తున్నాడు? ఏ దుష్ట విషయాలను అతడు బోధిస్తున్నాడు? ఇలా ఎవరైనా వారిని అడిగితే వారు ఏమీ చెప్పలేరు. వారికి ఏమీ తెలియదు. అయితే తమ బుకాయింపు బయటపడకుండా ఉండేందుకు గాను ఇంతకుముందు తాత్వికులందరిపైన చేసిన ఆరోపణలనే వారు మరోసారి చేస్తారు. మేఘాలలోనూ, భూగర్భంలోనూ ఉన్న విషయాలను సోక్రటీస్ బోధిస్తున్నాడు అంటారు. అతనికి దేవతలు లేరని వారు ఆరోపిస్తారు. చెడ్డ విషయాలను మంచి విషయాలుగా నమ్మజూపుతాడని ఆరోపిస్తారు. అంతేగాని తాము జ్ఞానులమని చెప్పుకున్నామని, ఆ బండారాన్ని సోక్రటీస్ బయటపెట్టాడని వారు చెప్పరు. కాని అసలు సంగతి అదే. వారు అనేకులు, శక్తిమంతులు, జీవితంలో ఏవేవో సాధించడానికి నడుం కట్టినవారు, యుద్ధాలు చేయగలవారు, సంభాషణా చతురులు కనుక మీ చెవులను, మీ మనసులను వారు తమ దారుణమైన ఆరోపణలతో నింపివేశారు." [42]

42. ఐదు సుప్రసిద్ధ ప్లేటో రచనలు, సోక్రటీసు ఆత్మరక్షణ, క్రిటో, ఫెడో, అయోన్, మెనో తెలుగు: గాంధి, పేజి: 8,9.

సోక్రటీస్‌ను ఎలాగ ఆనాటి సమాజంలోని మిడిమిడి జ్ఞానులు దుయ్యబట్టారో అంబేద్కర్‌ను కూడా బ్రాహ్మణవాదులు అలాగే దుయ్యబట్టారు. అనేకమార్లు సోక్రటీస్ పద్ధతుల్లోనే ఆయన కూడా సమాధానం చెప్పారు.

## జ్ఞానవంతుడైన అంబేద్కర్‌ని నిర్లక్ష్యం చేసిన హిందూ కమ్యూనిస్టులు

సమకాలీనంలో జ్ఞానవంతుడైన అంబేద్కర్‌ని బ్రాహ్మణవాద కమ్యూనిస్టులు కూడా అర్ధశతాబ్దం వరకు చదవకుండా పక్కన పెట్టారు. ఆయన కులంపై లేవనెత్తిన ప్రశ్నలకు అప్పుడూ ఇప్పుడూ హిందూ సమాజం సమాధానాలివ్వలేదు. కమ్యూనిస్టులు ఈ సత్యాన్ని గమనించడానికి నిరాకరిస్తూ ఇప్పటికీ మార్క్సిజాన్ని నెత్తిపై పెట్టుకుంటున్నారంటే అంబేద్కర్‌కి, సోక్రటీస్‌కి ఎంత సామ్యముందో మనం అర్థం చేసుకోవాలి. ప్లేటోలో వున్న ఎన్నో సుగుణాలని అంబేద్కర్ తన జీవితంలో ఆచరించారు. విశ్వవిద్యాలయ నిర్మాణం ఆయన చేసిన కార్యక్రమాల్లో అత్యుత్తమైంది. 'మిలిందా' విశ్వవిద్యాలయాన్ని రూపొందించడంలో ఆయన చూపిన చొరవ, చేసిన కృషి అంబేద్కర్‌కు విద్యపట్ల, విద్యాలయాలపట్ల, విద్యా సంస్కృతి వ్యాప్తిపట్ల వున్న అంకిత భావం మనకు తెలియజేస్తుంది. జ్ఞానాన్ని పూర్తిగా పాతివేసి కులవర్ణ తత్వంతో చెలామణి అవుతున్న హిందూ ఫాసిజాన్ని అంబేద్కర్ విద్యతోనే ఎదుర్కోవడానికి సిద్ధపడ్డారు. ఒక వ్యవస్థ పరిణామం ఆ వ్యవస్థలో ఎంత మంది విద్యావంతులు, జ్ఞానవంతులు వున్నారనే దానిమీద ఆధారపడి వుంటుంది. ఈ సత్యాన్ని ఆయన ప్రపంచ తాత్విక జ్ఞానం నుంచి అర్థం చేసుకున్నారు. అందుకే ఆయన ప్లేటో స్థాయిలో విద్యానిర్మాణం, విద్యావ్యాప్తి గురించి ఆలోచించారు. సోక్రటీస్‌ని, ప్లేటోని మనం అధ్యయనం చేసిన కొద్దీ అంబేద్కర్ ఎందుకు మిగిలిన విషయాల కంటే జ్ఞానానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు అనేది మనకు నిశితంగా అర్థం అవుతుంది.

ఒక ప్రపంచ స్థాయి తాత్వికుణ్ని కేవలం ఒక సంస్కర్తగానో, ఒక కులవాదిగానో భావించి నిరాకరించడం వల్ల ఎంత జ్ఞానాన్ని భారతదేశం కోల్పోయిందో మనం పశ్చాత్తాప పడాల్సిన విషాదం. మతం అనేది మానవత్వాన్ని బోధించాలి కాని అది మనుష్యుల్ని విడదీయకూడదని అంబేద్కర్ నమ్మారు. ఒక వేళ ఆ మతం మనిషిని మనిషిగా గుర్తించక పోతే ఆ మతాన్ని వదిలివేయమని ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ తన భావాలను ప్రకటించగానే హిందువులు ఆయన్ని తీవ్రవాదిగా చూసారు. ఆయన 'నేను హిందూ మతాన్ని వదులుతున్నాను' అనటంతో మొత్తం హిందూ సమాజం ఆయనను శత్రువుగా పరిగణించింది. అయినా ఆయన పట్టుదల వదలలేదు.

పైగా హిందూ భావజాలంతో వున్న ఏ మతంలో చేరడానికి ఆయన ఇష్టపడలేదు. ఇస్లాంలో, క్రైస్తవ మతంలో ఎందుకు చేరడంలేదు అంటే ఆయన స్పష్టమైన సమాధానం 1936 జులై 24న ఇచ్చారు. ఆ సమాధానాన్ని 'టైమ్స్ ఆఫ్ ఇండియా' ప్రచురించింది. ఆయన వ్యక్తిత్వానికి దర్పణంపట్టే ఆ సమాధానాన్ని అవలోకించండి:

"Ambedkar further observed: 'The second question is, looking at these alternative faiths purely from the standpoint of the Hindus, which is the best - Islam, Christianity or Sikhism? Obviously, Sikhism is the best. If the Depressed Classes join Islam or Christianity, they not only go out of the Hindu religion, but they also go out of the Hindu culture. On the other hand, if they become Sikhs they remain within the Hindu culture. This is by no means a small advantage to the Hindus.

" 'What the consequences of conversion will be to the country as a whole, he continued, is well worth bearing in mind. Conversion to Islam or Christianity will denationalize the Depressed Classes. If they go over to Islam, the number of Muslims would be doubled; and the danger of Muslim domination also becomes real. If they go over to Christianity, the numerical strength of the Christians becomes five to six crores. It will help to strengthen the hold of Britain on the country. On the other hand, if they embrace Sikhism, they will not only not harm the destiny of the country but they will help the destiny of the country. They will not be denationalized. On the contrary, they will be a help in the political advancement of the country. Thus it is in the interests of the country that the Depressed Classes, if they are to change their faith, should go over to Sikhism.' " [43]

("సిక్కువాదాన్ని తామెందుకు ఎంచుకున్నారో అంబేద్కర్ ఇలా వివరించారు: 'హిందువుల దృక్కోణం నుంచి ఇతర ప్రత్యామ్నాయ విశ్వాసాలను పరిశీలించినట్లయితే – ఇస్లాం, క్రైస్తవం, సిక్కు వాదాల్లో ఏది అత్యుత్తమం అనేది రెండవ ప్రశ్న అవుతుంది. వీటిలో సిక్కువాదమే గొప్పది. అంటరాని ప్రజలు ఇస్లాం లేదా క్రైస్తవంలో చేరినట్లయితే

43. Dr. Ambedkar Life And Mission, Dhananjay Keer, Page: 279,280.

వారు హిందూమతం నుంచే కాక హిందూ సంస్కృతి నుంచి బయటకు వెళ్ళిపోతారు. మరోవైపు వారు సిక్కులైనట్లయితే వారు హిందూ సంస్కృతిలోనే ఉంటారు. ఇందువల్ల హిందువులకు కలిగే ప్రయోజనం తక్కువేమీ కాదు.

అంటరానివారి మతాంతీకరణ వలన మొత్తంగా దేశంలో సంభవించే పరిణామాలేమిటన్నవి మనం దృష్టిలో ఉంచుకోవాలి. అంటరానివారు ఇస్లాం లేదా క్రైస్తవంలోకి మారినట్లయితే వారు జాతీయతను కోల్పోతారు. వారు ఇస్లాంలోకి వెళితే ముస్లిం జనాభా రెట్టింపవుతుంది; ముస్లిం ఆధిక్యత అనే ప్రమాదం వాస్తవ రూపం దాల్చుతుంది. ఒకవేళ వారు క్రైస్తవం స్వీకరిస్తే క్రైస్తవ జనాభా ఐదారుకోట్లు అవుతుంది. తద్వారా బ్రిటీషువారి పట్టు దేశంపై పెరిగే అవకాశం ఉంటుంది. అలా కాక అంటరాని ప్రజలు సిక్కులైతే వారు దేశభవితవ్యానికి ప్రమాద సూచికగా కాక దిక్సూచిగా మారుతారు. వారు విజాతీకరణ కాకుండా జాతీయత నిలపగలుగుతారు. అంతేకాక, దేశం రాజకీయంగా ముందుకెళ్లడానికి సహాయపడుతారు. ఒకవేళ అంటరానివారు తమ విశ్వాసాన్ని మార్చుకోదలుచుకుంటే దేశ ప్రయోజనాల కోసం సిక్కు ధర్మం స్వీకరించవలసి ఉంటుంది.' ఈ వాక్యాలు చదివాక అంబేద్కర్ తన విజ్ఞత, తెలివితో భారతదేశానికి నిజమైన మానస పుత్రుడయ్యాడని ఎవరికైనా అనిపించక తప్పదు.")

క్రైస్తవ్యం, ఇస్లాంల కంటే భారతీయ దళితులకు సిక్కు ధర్మం కొంత ఆత్మ స్థైర్యం యిస్తుందని ఆయన ఒక సందర్భంలో భావించారు. ఒక జాతిని నడిపించే విషయంలో అంబేద్కర్ ఎంత దీర్ఘంగా ఆలోచించారో ఇక్కడ మనకు అర్థమౌతుంది. సమాజం ఆయన్ని ఎదిరిస్తున్నా సత్యం పట్ల ఆయన ఎంత నిష్కర్షగా వున్నారో పై విశ్లేషణ మనకు బోధపరుస్తుంది. తాత్కాలిక ప్రయోజనాల్ని ఆశించి లేక బహుసంఖ్యాకుల మద్దతుకోరి లేక బ్రిటిష్‌వారి ప్రాపకం కోసం ఆయన మత మార్పిడిని కోరుకోలేదు. మతం అనేది మానవుని ప్రేమించడానికి, గౌరవించడానికి, ఉత్తేజపరచడానికి, ఉపయుక్తంగా వుండాలిగాని కించపర్చడానికి, అవమానించడానికి, నెట్టివేయడానికి, త్రోసివేయడానికి సాధనంగా వుండకూడదని, దళితజాతుల పట్ల అటువంటి అమానుష ప్రవర్తన కల్గివున్న హిందూ మతాన్ని ఆయన విడనాడారు.

## సోక్రటీస్‌లా సత్యనిష్ఠ

మానవతా స్పృహ లేని మతం మనిషికి హాని చేస్తుందని, మతమైనా, దర్శనమైనా మనిషిని మేలుకొలిపి, సద్భావనకు పురికొల్పి, సద్గుణాలు కలిగించాలని ఆయన స్పష్టం చేసారు. 'నీతివర్తన లేని హిందూమతాన్ని నేను విడనాడుతున్నాను' అని అంబేద్కర్

ప్రతినపూనారు. అందుకు మొత్తం హిందూ సమాజం ఆయన్ని వ్యతిరేకించింది. ఆయన జంకలేదు. పైగా ఆయన సోక్రటీస్ చెప్పినట్లు ఎన్నో సమాధానాలు చెప్పారు. ప్రతి సమాధానంలో ఆయన తర్కాన్ని, న్యాయశాస్త్రాన్ని, రాజనీతి శాస్త్రాన్ని జోడించారు. ఈ సందర్భంగా ఆయన 'మతం' అంటే ఏమిటి అనే వివేచనను ఈవిధంగా చేశారు:

"I tell you, religion is for man and not man for religion. If you want to organize, consolidate and be successful in this world, change this religion. The religion that does not recognize you as human beings, or give you water to drink, or allow you to enter the temples is not worthy to be called a religion. The religion that forbids you to receive education and comes in the way of your material advancement is not worthy of the appellation 'religion'. The religion that does not teach its followers to show humanity in dealing with its co-religionists is nothing but a display of force. The religion that asks its adherents to suffer the touch of animals but not the touch of human beings is not religion but a mockery. The religion which precludes some classes from education, forbids them to accumulate wealth and to bear arms, is not religion but a mockery. The religion that compels the ignorant to be ignorant and the poor to be poor, is not religion but a visitation."[44]

("మనిషి కోసమే మతం, కానీ మతం కోసం మనిషి కాదని నేను చెప్పదల్చుకున్నాను. ఈ ప్రపంచంలో మీరు ఐక్యమై, సంఘటితపడి, విజయం సాధించాలంటే మతం మార్చుకోండి. మిమ్ములను మనుష్యులుగా గుర్తించని, మీకు తాగడానికి మంచినీళ్లు ఇవ్వని, దేవాలయాలలోకి రానివ్వని మతానికి మతంగా పిలువబడే అర్హత లేనేలేదు. మీకు చదువు నిషేధించిన, మీ భౌతిక పురోగతికి అడ్డంగా వున్న మతం మతమే కాదు. సాటి మతస్తులతో మానవత్వంతో వ్యవహరించమని చెప్పని మతం ఒక బల ప్రదర్శనే తప్ప మతం కానేకాదు. జంతువులు తాకితే సహించి, మనుష్యులు తాకితే సహించనని ఘీంకరించే మతం ఒక నవ్వులాట మతం. సమాజంలో కొన్ని వర్గాలకు విద్యను నిరాకరించి, సంపదను, ఆయుధాలను నిషేధించి, పేదలను పేదలుగానే వుండమని, అమాయకులను అమాయకత్వంలోనే వుండమని చెప్పే మతం భరించలేని బాధ అవుతుంది.")

44. Ibid, Page: 275.

ఇంతలోతుగా మతాన్ని విశ్లేషించినవారు ప్రపంచంలోనే అరుదు. అంబేద్కర్ చేసిన జ్ఞానపరమైన తర్కానికి బ్రాహ్మణవాదులు సమాధానం చెప్పలేకపోయారు. ఆయన్ను పిడివాదిగా నిందించారు. అడుగడుగునా ఆయన కార్యక్రమాల్ని నిరోధించారు. అయితే ఆయన భయపడలేదు. ప్రాణహాని తలపెడుతున్నప్పుడు కూడా ఆయన భయపడలేదు. సోక్రటీస్ స్థాయిలో ఆయన తన మీద వచ్చిన ఆరోపణలకు సమాధానాలు చెప్తూ వెళ్ళారు. ఏథెన్స్ వాసులకు తన మరణానికి ముందు సోక్రటీస్ ఇచ్చిన వివరణ మనం చూసినట్లైతే అంబేద్కర్ వ్యక్తిత్వం మన కళ్ళలో మెదులుతుంది. ఏథెన్స్ వాసులతో ఆయన తన్ను తాను ఇలా వ్యక్తీకరించుకున్నాడు:

"ఏథెన్స్‌వాసులారా, నన్ను ఆటంకపర్చకండి. వినండి. నేను చెప్పేది మీరు ఆసాంతం వింటామనే ఒప్పందం ఒకటి మన మధ్య ఉంది. నేనిప్పుడు చెప్పబోయే విషయం మీకు మేలు చేస్తుంది. నేను మిగతా జనం లాంటి వాడినే అయివుంటే నా సొంత వ్యాపకాలన్నింటినీ ఇంతగా నిర్లక్ష్యం చేసి ఉండను. ఇన్నేళ్ళుగా నా వ్యాపకాలను వదులుకుని ఇలా మీ వ్యాపకాలకు, మీ మంచిచెడులకు నేను హాజరై ఉండను. ఒక తండ్రిలాగా, ఒక అన్నలాగా మీ దగ్గరకు వచ్చి పాపపుణ్యాల గురించి, గుణదోషాల గురించి మిమ్మల్ని హెచ్చరించి ఉండను. ఇది సామాన్య మానవుని సహజ స్వభావం కాదు. దీనివల్ల నాకేమైనా వ్యక్తిగతంగా లభించిందా? మీ దగ్గర నేను డబ్బు వసూలు చేశానా? పోనీ నేను అలా చేసి ఉంటే మీకు నా స్వార్థం కనిపించి ఉండేది. కాని ఆ మాట నా శత్రువులు కూడా అనడానికి సాహసించరు. నేను ఎవరి నుంచైనా డబ్బులు వసూలు చేసినట్టుగానీ, డబ్బుల కోసం పీడించినట్టుగానీ సాక్ష్యం లేదు. దానికి విరుద్ధమైన సాక్ష్యం మాత్రం ఉంది. ఆ సత్యానికి నా పేదరికమే సాక్ష్యం."[45]

## అంబేద్కర్‌ని తాత్వికునిగా గుర్తించలేని అంధత్వం

సోక్రటీస్ లాగే అంబేద్కర్ కూడా చాలా వివరణలు ఇచ్చారు. ఏ తత్వవేత్తకైనా ఈ ఘర్షణ అనివార్యంగా ఎదురవుతుంది. పాశ్చాత్య దేశాల్లో ఎదిరిస్తున్న వాడిని అతను ఆలోచనలు ఎంత తీవ్రంగా వున్నా తత్వవేత్తగా గుర్తిస్తారు. భారతదేశంలో ఆ తాత్విక స్థాయి దళితులకు నిరాకరింపబడింది. అందుకే సోక్రటీస్ నుండి మార్క్స్ వరకు తత్వవేత్తలకు వ్యతిరేక అనుకూల ప్రచారాలు వారి వ్యక్తిత్వాన్ని ఇనుమడింప చేశాయి. అయితే అంబేద్కర్‌ను ప్రతికూల ప్రచారాన్నే చూసారు. ఆ ప్రచారం ఆయనను కుంగదీసింది. ఆయన్ని, ఆయన తత్వశాస్త్రాన్ని సమర్థిస్తూ మాట్లాడిన

45. పేట్లో రచనలు, పేజి: 19,20.

వారు చాలా అరుదు. ఒక వేళ మాట్లాడినా అది మౌఖిక స్థాయిలోనే కాని రచనాపరంగా జరగలేదు. భారతీయుల మనసుల్లో వున్న కులతత్వం అంబేడ్కర్‌ని తాత్వికుడిగా గుర్తించడానికి నిరాకరించింది.

## అంబేడ్కర్ కూడా సోక్రటీస్‌లా తత్వజిజ్ఞాసే

ఒక తాత్వికుడు ఎక్కడ పుట్టాడు అని కాక అతను ముందుకు తెచ్చిన అంశాలను, చెప్తున్న దానిలో సత్యం ఎంత అని పరిశీలించినట్లైతే సోక్రటీస్, ప్లేటో స్థాయిలో అంబేడ్కర్ మన ముందు సాక్షాత్కరిస్తారు. తత్వశాస్త్రానికి, మిగిలిన శాస్త్రాలకు ఉండే అనుసంధానం గురించి ప్లేటో, అరిస్టాటిల్ అభిప్రాయాల్ని విల్‌డురంట్ ఇలా సమీక్షించారు:

"All mathematical forms are Ideas, eternal and complete; everything that geometry says of triangles, circles, squares, cubes, spheres would remain true, and therefore 'real', even if there had never been, and never woud be, any such figures in the physical world. Abstractions also are real in this sense; individual acts of virtue have a brief existence, but virtue remains as a permanent reality for thought, and an instrument of thought; so with beauty, largeness, likeness, and so forth; these are as real to the mind as beautiful, large, or like things are real to the sense. Individual acts or things are what they are by partaking of, and more or less realizing, these perfect forms or Ideas. The world of science and philosophy is composed not of individual things, but of Ideas; history, as distinct from biography, is the story of man; biology is the science not of specific organisms, but of life; mathematics is the study not of concrete things but of number, relation, and form independently of things and yet as valid for all things. Philosophy is the science of Ideas." 46

("అన్ని గణితశాస్త్ర రూపాలు భావాలు, అవి శాశ్వతం, సంపూర్ణం. త్రికోణాలు, వృత్తాలు, చతురస్రాలు, క్యూబ్స్, స్పియర్స్ గురించి జామెట్రి చెప్పేదంతా నిజం, కనుక అవి 'వాస్తవాలు', ఒకవేళ భౌతిక ప్రపంచంలో అటువంటి రూపాలు గతంలో లేనప్పటికీ, భవిష్యత్తులో ఉండనప్పటికీ. అవ్యక్తాలు కూడా ఈ విధంగా ఆలోచిస్తే నిజమైనవే; సుగుణంతో నిండిన వ్యక్తిగత చర్యలకు మనుగడ స్వల్పం, కానీ ఆలోచనకు ఈ సుగుణత్వం శాశ్వత వాస్తవంగానూ, ఆలోచనా పరికరం గానూ వుంటుంది.

46. The Life of Greece, Will Durant, Page: 516.

'అందం, పెద్దది, ఒకేపోలిక...' మొదలైన అంశాలు బుద్ధికి ఏంత వాస్తవమో 'అందమైన, పెద్దదైన, ఒకే విధమైన వస్తువులు' వంటి అంశాలు ఇంద్రియాలకు అంతే వాస్తవమైనవి. విడివిడి చర్యలు, వస్తువులు అవి పాల్గొనే, సాధించే వాటిని బట్టి ఈ పరిపూర్ణ రూపాలే. శాస్త్రజ్ఞానం, తత్వశాస్త్రాలు ఈ విడివిడి వస్తువులతో కాక భావాల సంచయంతో వుంటాయి; చరిత్ర అంటే మానవజాతి కథ. చరిత్ర జీవితచరిత్ర కాదు. జీవశాస్త్రం కొన్ని నిర్దిష్ట జీవుల గురించి కాక మొత్తం జీవం గూర్చి తెలుపుతుంది. గణితం కేవలం కొన్ని నిర్దిష్ట వస్తువుల గురించి కాక సంఖ్య, సంబంధం గూర్చి తెలుపుతూ వస్తువులతో సంబంధం లేకుండా వుంటూనే అన్ని వస్తువులకూ వర్తించే విధంగా వుంటుంది. భావసంచయ శాస్త్రమే తత్వశాస్త్రం.")

సోక్రటీస్, ప్లేటోలపై వారి ముందుతరాల తాత్వికుల ప్రభావం బలంగా వుంది. 'రిపబ్లిక్' రాసేనాటికి ప్లేటో తన సొంతభావాల్ని పరిపూర్ణంగా ప్రకటించాడు. ప్లేటో జీవితానికి సంబంధించిన అనేక కోణాలను చూశాడు. ఆయన ఏథెన్స్‌కు చేరకముందు డయానసిస్ ఆయనను బంధించి ఇజీనా నగరానికి పంపినపుడు ఆయన కొంతకాలం బానిసగా జీవించాడు. ప్లేటోను కొంత మంది గుర్తించి ఆయనను ఏథెన్స్ నగరానికి పంపారు. క్రీ.పూ. 357లో సిరిక్యూస్‌లో మొదటి డయానిసిస్ చనిపోయాడు. అతని కుమారుడు రెండవ డయానిసిస్ రాజ్యానికి వచ్చాడు. అతనికి విద్య చెప్పించడం కోసం ప్లేటో రాజాస్థానానికి పిలువబడ్డాడు. రాజకుమారుడి మేనమామ డైయన్‌కు, ప్లేటోకు సరిపడలేదు. ప్లేటో ఏథెన్స్‌కు వచ్చాడు. మళ్ళీ పిలువబడ్డాడు. వాళ్ళ బందీగా కూడా ఒక సంవత్సరం గడిపాడు. 'రిపబ్లిక్' గ్రంథాన్ని పూర్తి చేశాడు. ఇలా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కున్న ప్లేటోకి, అంబేద్కర్‌కీ పోలికలున్నాయి. అంబేద్కర్ కూడా తన జీవితంలో ఎక్కడా రాజీపడలేదు. పదవుల కోసం సిద్ధాంతాల్ని వదులుకోలేదు. ఇతరుల మెప్పుకోసం ఏనాడు ఆయన భావజాలంలో వాస్తవాలను వెలుపుచ్చడానికి వెనుకాడలేదు. అవి ఎంత క్లిష్టమైనవి అయినా ఆయన చెప్తూనే వచ్చారు. హిందూకోడ్ బిల్లును అంగీకరించనప్పుడు ఆయన రాజీనామ చేసిన సంఘటనను ప్లేటో రాజ్యాన్ని విడిచి వచ్చిన సంఘటనగా మనం చెప్పుకోవచ్చు. ప్లేటోతో వైరుధ్యాలు వున్నా ఆయన్ని ఆనాటి రాజకుమారులంతా రాజగురువుగా, రాజనీతిజ్ఞుడుగా గుర్తించారు. కాని అంబేద్కర్ రాజనీతిజ్ఞుడని తెలిసి కూడా భారతీయ రాజకీయ నాయకులు ఆయనను ద్వేషించారు. కాంగ్రెస్ రాజకీయవాదుల్లో అంబేద్కర్ అంత రాజనీతిజ్ఞుడు లేడని తెలిసి కూడా ఆయన భావజాలాన్ని స్వీకరించడానికి, ఆయన గురుత్వాన్ని అంగీకరించడానికి నిరాకరించారు. ఇప్పటికీ ఆయన గ్రంథాలను

పఠించడానికి నిరాకరిస్తున్నందు వల్లే భారతదేశం ఎదుర్కొంటున్న సవాళ్ళను రాజకీయ నాయకులు పరిష్కరించలేక పోతున్నారు. ప్లేటో, అంబేద్కర్ జీవితాలను పోల్చి చూసినట్లైతే ప్లేటో ఆనాడు ఎదుర్కొన్న ఛాలెంజ్‌ని, రాజ్యవ్యవస్థ తన చుట్టూ బిగిస్తున్న చిక్కుముడుల్ని అంబేద్కర్ కూడా ఎదుర్కొన్నారు. భారత పాకిస్తాన్లు విడిపోవల్సి వచ్చిన సందర్భంలో అంబేద్కర్ 'పాకిస్తాన్ ఆర్ ది పార్టిషన్ ఆఫ్ ఇండియా' అనే రాజకీయ పరిశోధనా పత్రంలో తన అభిప్రాయాలను ఎంతో సమర్థవంతంగా వ్యక్తీకరించారు. ఈనాడు భారత ఉపఖండం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఆయన ఆనాడే అంచనా కట్టి చెప్పారు. ఆయన చేసిన కృషిని Valerian Rodrigues ఇలా విశ్లేషించారు:

"Ambedkar was probably the first to grapple with the implications of the Lahore resolution of the Muslim League, in 1940, for a separate Pakistan in a full-length study, 'Pakistan or the Partition of India'. He felt that the appeal of Pakistan for the Muslim masses was on account of the failure of the Congress to strive for social reforms and democratize society. He repeated these concerns in an important paper presented on the 101th birth anniversary of Ranade at the Gokhale Institute, Poona, in 1943. He argued that once an identity becomes a political force then the consequences of its formation have to be faced. Once Muslims constituted themselves on a separate platform, in a decisive sense, he saw no alternative to forging an identity-based front to demand a share of power. It led to the founding of the Scheduled Caste Federation (SCF) in July 1942 in the wake of the Cripps Mission, in that year. Ambedkar began to project the Scheduled Castes as a third party, other than Hindus and Muslims, in the constitutional developments sought in India." [47]

అంబేద్కర్ స్థాపించిన 'ఇండిపెండెంట్ లేబర్ పార్టీ' కాంగ్రెస్ వలే ద్వంద్వ వైఖరి కాక ఒక నిర్దిష్టమైన ఎజెండాను ప్రకటించాలని నిర్ణయించింది. అప్పటి ఇండిపెండెంట్ లేబర్ పార్టీ కార్యవర్గంలో ప్రతిభావంతులైన మేధావులు వున్నారు. వారందరూ బి.ఆర్.అంబేద్కర్ శిష్యులే. ప్లేటోకు ఎలాగ ప్రతిభావంతులైన శిష్యులున్నారో అంబేద్కర్‌కి తన సమకాలీనంలోనే పేర్కొనదగిన శిష్యులు ఉన్నారు. అది ఆయన గురుత్వానికి చిహ్నం. వారిలో "ఎం.వి.దోండే బి.ఎ, ప్రిన్సిపల్ ఛైర్మన్, ఎస్.సి.జోషి

47. The Essential Writings of B.R.Ambedkar, V. Rodrigues, Page:13.

ఎం.ఎ.,ఎం.ఎల్.బి, అడ్వొకేట్ ఓ ఎస్.ఎం.ఎం.సి, ఆర్.ఆర్.భోలే బి.యస్సీ, ఎల్.ఎల్.బి, ఎం.ఎల్.బి, డి.జి.జాధవ్ బి.ఎ, ఎల్.ఎల్.బి, ఎం.ఎల్.ఎ, ఎ.వి.చిత్రే బి.ఎ, ఎం.ఎల్.ఎ ముఖ్యులు."[48]

వీరందరి గురించి అంబేడ్కర్ స్వయంగా పేర్కొన్నారు. రాజనీతిజ్ఞుల్ని రాజకీయ నాయకులుగా రూపొందించడం అంబేడ్కర్ అప్పుడే ప్రారంభించారు. గాంధీ, నెహ్రూ వంటి వారు మేథావుల్ని ప్రోత్సహించలేదు. వారు మేథోవర్గాన్ని నిరాశపరుస్తూ వచ్చారు. అంబేడ్కర్ అలా కాక నైతికవిలువలు వున్న రాజకీయ సిద్ధాంతకర్తలను రాజకీయ నాయకులుగా రూపొందించాలని శిక్షణా తరగతులు నిర్వహించేవారు. ఆయన సమకాలీనంలోనే ప్రముఖ దళితులు రాజకీయ మేథావులుగా, నాయకులుగా ముందుకు వచ్చారు. పూనా ఉమ్మడి నియోజకవర్గాల ఒప్పందం జరగకుండా, ప్రత్యేక నియోజవర్గాలు అమలైవుంటే ఈనాడు ఎందరో దళిత మేథావులు నిజమైన దళిత రాజకీయ నాయకులుగా భారతదేశానికి సేవచేసి వుండేవారు.

## అంబేడ్కర్‌కు ఎదురు నిలిచిన గాంధీ-సావార్కర్

ఇక్కడ అంబేడ్కర్ భావజాలానికి గాంధీ పెద్ద దెబ్బకొట్టాడు. ఉమ్మడిగా సభ్యులను ఎన్నుకోవడం అనే ప్రాతిపదిక వలన అగ్రకులాలకు తొత్తులైన అభ్యర్థులనే హిందూ పార్టీలు ప్రమోట్ చేస్తున్నాయి. హిందూ రాజకీయవాదం ఇతర మైనార్టీల నుండి, ఇతర భారతీయ జాతుల నుండి హిందువులను ఎలా వేరు చేస్తుందో అంబేడ్కర్ ఇలా వ్యాఖ్యానించారు:

"హిందూ ఉద్యమ భావజాలాన్ని వ్యాఖ్యానించాలంటే ఈ మూడు పదాల అర్థాన్ని సరిగ్గా అవగతపరుచుకోవాల్సిన అవసరం ఖచ్చితంగా ఉంది. 'హిందూ' అనే పదం నుండి ఆంగ్లంలో 'హిందూయిజం' అనే పదం ఏర్పడింది. 'హిందూయిజం' అంటే హిందూమతం. హిందూవులు అనుసరించే మతం లేదా సంప్రదాయ మార్గాలు. హిందువుల మత దృక్పథాల్ని సూచించే పరిమిత పదమే నేటి 'హిందూత్వం'. ఇది హిందువుల సాంస్కృతిక, భాషా, సామాజిక, రాజకీయ కోణాలను కలుపుకొనే విస్తృతార్థం ఇస్తుంది. ఇది దాదాపు 'హిందూ రాజ్య తంత్రం' అనే పదానికి సన్నిహితంగా ఉంది. దీనికి సరైన సన్నిహితమైన అనువాదం 'హిందూనెస్'(Hinduness) అంటే 'హైందవం' అనిచెప్పవచ్చు. ఇక మూడవపదం 'హిందూడం'(Hindudom) అంటే

48. డా॥బాబాసాహెబ్ అంబేడ్కర్ రచనలు-ప్రసంగాలు, సంపుటం-8, పాకిస్తాన్ లేదా భారతదేశ విభజన, పేజి : viii.

సామూహికంగా హిందువులను సూచించే పదం. హిందూ ప్రపంచాన్ని సూచించే సమిష్టి పదం ఇది. ముస్లిముల ప్రపంచాన్ని 'ఇస్లాం' అనే పదం సూచించినట్లే ఇదీనూ."[49]

అంబేద్కర్ సావర్కర్ యొక్క హిందూ రాజ్య నిర్వచనాన్ని మన ముందుంచారు. హిందూవాదం భారతీయ సమాజాలన్నింటికి ప్రాతినిధ్యం వహించదు. అది చాలా సంకుచితమైన భావం. ఆ భావాన్ని పాశ్చాత్యులు కూడా భారతదేశంలో నివసించే ప్రజలందరి భావజాలానికి అన్వయించాలని చూశారు. అనేక సందర్భాల్లో ఆదిమ జాతుల తాత్విక భావజాల సముచ్ఛయాన్ని హిందూ భావజాలంలో భాగంగా వారు పేర్కొన్నారు. నిజానికి బ్రాహ్మణవాద భావజాలానికి మరో పేరు హిందూవాద భావజాలం. అంబేద్కర్ ఎంతో విస్పష్టంగా 'హిందూవాదం భారతీయులందరికి ప్రాతినిధ్యం వహించదు' అని తేల్చారు. ప్లేటో, అరిస్టాటిల్ స్థాయిలో భారతదేశం మీద ఆయన ప్రచురించిన 'పాకిస్తాన్ లేదా భారతదేశ విభజన' అనే రాజకీయ పరిశోధనాపత్రం ఈనాడు భారతదేశాన్ని సంక్షోభం నుంచి బయటికి తీయడానికి ఒక ఖచ్చితమైన సైద్ధాంతిక మార్గాన్ని సూచిస్తుంది.. ఒక మారు ఆ గ్రంథాన్ని చదివితే మనకీ వాస్తవం తెలుస్తుంది.

భారతదేశ తత్వశాస్త్రానికి పునాది అయిన సాంఖ్య దర్శనాన్ని రూపొందించిన వారు ఆదిభారతీయులనేది స్పష్టమైన విషయం. అంతేగాక కఠోపనిషత్తు, కేనోపనిషత్తు, ప్రశ్నోపనిషత్తు, బృహదారణ్యకోపనిషత్తులలోని తాత్విక చర్చలపైన ఆదిభారతీయుల తాత్విక జిజ్ఞాస ప్రభావం వుంది. అసలు ప్లేటో మీదే భారత తాత్విక చింతనల ప్రభావం వుందని, ఆ ప్రభావం ఫ్రాయిడ్ వరకూ కొనసాగుతూ వచ్చిందని విలియం బి. పార్సన్స్ తన 'ఫ్రాయిడ్స్ ఎన్‌కౌంటర్ విత్ హిందూయిజం యాన్ హిస్టారికల్ టెక్స్టువల్ ఓవర్ వ్యూ' అనే వ్యాసంలో చర్చించారు.

పాశ్చాత్య తత్వశాస్త్ర చరిత్రకారులంతా భారతీయ తత్వశాస్త్రంలోని అన్ని శాఖల్ని హిందూ తత్వశాస్త్రంగా 19,20వ శతాబ్దాలలో పేర్కొనడం ఒక పెద్ద తాత్వికమైన తప్పిదం. ఎవరు హిందూవాదాన్ని వ్యతిరేకిస్తున్నారో వారే నిజమైన తత్వశాస్త్రాన్ని భారతదేశంలో చెప్పారు. ఎవరు కేవలం ఆధ్యాత్మికవాదాన్ని బలపరుస్తున్నారో వారే హిందువులుగా చెలామణి అవుతున్నారు. ఒక రకంగా హిందువులకు తత్వశాస్త్రం లేదు. వారు చేసింది ఆత్మ-పరమాత్మపై చర్చ మాత్రమే. ఆదిభారతీయులు ఆత్మ-

49. అదే పుస్తకం, పేజి: 123.

పరమాత్మ పై చర్చ చేయలేదు. వారు పదార్థానికి, ప్రకృతికి, మనిషికి మధ్య వున్న సంబంధాలను విశ్లేషించారు.

ప్లేటోపై భారతీయ తాత్విక ఆలోచనల ప్రభావం వుందని, అది బృహదారణ్యకోపనిషత్తులోనిదై వుండవచ్చని ఫ్రాయిడ్ అభిప్రాయపడ్డాడు. ఫ్రాయిడ్ వెలుగులోకి తెచ్చిన మానసికశాస్త్రంలోని 'ఈగో, ఇడ్ (Ego, Id 1923)' మీద భారతీయ తత్వశాస్త్ర ప్రభావం వుందని ఆయన అనుయాయులు చెప్తున్నారు. భారతీయ వైద్యశాస్త్రాల్లో ముఖ్యమైన చరక, సుశ్రుత సంహితలలో ఆదిభారతీయుల మానసిక వ్యవస్థల్ని దెబ్బకొట్టడానికి, వారి జ్ఞానసంపదను, వివేచనను, వారి ఉత్తేజాన్ని దెబ్బకొట్టడానికి ప్రకృతి పట్ల, ఆహారం పట్ల వారికి పెట్టిన నియమాలు, నిషేధాలు మనలను దిగ్భ్రాంతులను చేస్తాయి. వారిని ఎక్కువ చీకట్లో వుండమన్నారు. వెలుగును చూడవద్దని అన్నారు. ఇది మానసికస్తంభనకి మూలమౌతుంది. వీరికి ఉత్తేజకరమైన ఆహారాలను నిషేధించారు. మెదడుకు ఉత్తేజాన్ని కల్గించే నెయ్యి, పప్పు, సన్నబియ్యము మరియు సుగంధద్రవ్యాలు యాలుక, లవంగం, దాల్చినచెక్క మొదలైన శరీరానికి, మనస్సుకు ఉత్తేజాన్ని కలిగించే ఆహారాలను నిషేధించారు. ఇప్పుడు ఆధునిక వైద్యశాస్త్రం పేర్కొంటున్న సమతుల ఆహారంలో ముఖ్యమైనవి వారు ప్రకృతి నుండే అందుకున్నారు. ఊరి నుంచి వెలివేయబడ్డారు గాని ప్రకృతి నుంచి కూడా వెలివేయాలనే హిందూ సమాజ దుర్వ్యూహాన్ని వీరు ఛేదించారు. ప్రాకృతిక జీవనాన్ని మరింత పరిపుష్టం చేసుకున్నారు. సూర్యకిరణాల వెలుగు, వెన్నెల, చీకటి, చెట్లకు కాసిన కాయలు, కాల్చిన ఎండుమాంసం, చేపలు, సహజసిద్ధమైన ప్రకృతి జీవనం వారిని ఆనాడు జీవింప చేసాయి. అయితే నిరంతరం అస్పృశ్యుల్ని నిర్వీర్యయం చేయాలని, సంఘాన్ని చీకటిగుహల్లోకి నెట్టాలని హిందూ మేథోవర్గం తీవ్రంగా కృషి చేసింది. హిందూ సమాజం రానురాను ప్రకృతికి దూరమౌతూ వచ్చింది.

ఫ్రాయిడ్ మానసికశాస్త్రాన్ని మనం కొంత పరిశీలించవచ్చు. ఫ్రాయిడ్ ముందుకు తెచ్చిన 'ఈగో, ఇడ్' రెండూ చాలా ప్రధానమైనవి. 'ఈగో' విచక్షణ కలిగి వుంటుంది. 'ఇడ్' విచక్షణారహితమైంది. ఈ రెండింటి సమతుల్యతలోనే మనిషి జీవన వర్తనం వుందని ఫ్రాయిడ్ తత్వశాస్త్రాన్ని వివరిస్తూ అన్నపరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ఇలా వివరించారు:

"ఇడ్ అనేది పుట్టుకతోనే వస్తుంది. ఇది వారసత్వంగా వచ్చిన మానసిక శక్తుల, సహజాతాల రిజర్వాయరు. ఫ్రాయిడ్‌కు ఇది నిజమైన మానసిక వాస్తవికత.

ఎందుకంటే అది అంతరంగ ప్రపంచాన్ని, ఆత్మగత అనుభవాన్ని ప్రతిబింబిస్తుంది. దీని మీద పరిసరం ప్రభావం ఏమీ ఉండదు. ఇది సుఖ సూత్రాన్ని పాటిస్తుంది. అంటే దానికి ఏది సుఖంగా ఉంటే, దానిని అది మంచి అయినా, చెడు అయినా, కావాలంటుంది. ఇందులో రెండు రకాల ప్రాథమిక సహజాతాలుంటాయి. ఒకటి జీవసహజాతాలు లేదా లైంగిక సహజాతాలు. రెండు మరణ లేదా దౌర్జన్య సహజాతాలు. వీటికి లభించే శక్తిని లిబిడో అంటారు.

రెండో వ్యవస్థ ఈగో. ఒక ప్రక్క సమాజం విధించే నియమాలకు, ఇడ్ తృప్తి చెందించుకోవాలనే వాంఛలకు మధ్య న్యాయనిర్ణేతగా ఈగో పని చేస్తుంది. ఇది వాస్తవికతా సూత్రాన్ని అనుసరిస్తుంది. మనకు అన్ని కోర్కెలు ఎక్కడ పడితే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడు తీర్చుకోవడానికి వీలుకాదు. మూత్రవిసర్జన, లైంగిక కార్యం ఎప్పుడు పడితే అప్పుడు, ఎక్కడ పడితే అక్కడ తీర్చుకోవడం సాధ్యం కాదు. సమాజనియమాలు అంగీకరించవు. సరైన సమయం, స్థలం, వ్యక్తి, సమాజం - ఇవి సమకూరే దాక కోర్కెను, వాయిదా వేసుకోమంటుంది. వాస్తవికతా సూత్రాన్ని అనుసరించేది ఈగో, అంటే ఇడ్ వాంఛలకు ఈగో కళ్ళెం వేస్తుంది. ఈగో విచక్షణా జ్ఞాని, ఉచితానుచితాలు తెలిసింది. ఇది రీజన్-హేతువు-కు సమానం. ఇడ్ గుర్రం మీద స్వారి చేసే రౌతు. రౌతు మెత్తనైతే గుర్రం తలాడిస్తుంది. ఇక్కడ వ్యక్తిలో గనుక బాగా రీజన్ అభివృద్ధి చెందకపోతే, ఇడ్ తలవంచి తన కోర్కెలు తీర్చుకొంటుంది. అప్పుడప్పుడు జరిగే మానభంగాలను, దుర్మార్గాలను మనం ఈ విధంగానే వివరించాల్సి ఉంటుంది.

ఇడ్ కోర్కెలు సామాజిక వాస్తవికతతో విరోధించినప్పుడు వ్యక్తి వ్యాకుల చిత్తుడవుతాడు, భయకంపితుడవుతాడు. అప్పుడు ఈగో తనకున్న ఆయుధ సంపత్తితో వ్యక్తిని వ్యాకులత నుంచి కాపాడుతుంది. ఈగో చేతిలో ఉన్న ఈ ఆయుధాలను రక్షక యంత్రాంగాలు (defense machanisms) అంటారు."[50]

ఫ్రాయిడ్ తత్వశాస్త్రంలోని మౌలిక సూత్రాల్ని అన్నపరెడ్డి వెంకటేశ్వరరావు సులభ తరంగా వివరించారు. ఆయన ఫ్రాయిడ్ మీద ప్రామాణిక గ్రంథాలు రచించడమే కాక ఫ్రాయిడ్‌ను అన్వయించి భారతీయ సమాజాన్ని విశ్లేషిస్తున్నారు.

## మానసిక విప్లవావసరం

ఇక్కడ ఫ్రాయిడ్ చెప్పిన ఈగో, ఇడ్‌ల పోరాటం, సమన్వయం చాలా ముఖ్యమైనవి. సమాజ భవితవ్యానికి ఈ విశ్లేషణలు చాలా అవసరం. ముఖ్యంగా

---

50. మిసిమి మాసపత్రిక, ఫిబ్రవరి 2004, అన్నపరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, పేజి: 36.

అణగదొక్క బడుతున్న కులాలు ముందు మానసికంగా అణగదొక్క బడుతున్నాయి. ఈనాడు భారతదేశంలో దళిత బహుజనులు తమ మానసిక వ్యవస్థల్ని నియంత్రించుకోలేక పోతున్నారు. అందువల్లే వారు ఆర్థికంగా, సాంస్కృతికంగా పైకి రాలేకపోతున్నారు. త్రాగుడు దళితుల సంపాదనలో సగానికి పైగా హరిస్తుందంటే ఆధునిక మానసికశాస్త్ర బోధన పల్లెల్లో ఇప్పుడు ఎంత అవసరమో మనం ఆలోచించాలి. ఈనాడు దళిత బహుజనుల్లో రావాల్సింది మానసిక విప్లవం. ఏ సమాజం అయితే జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోగలుగుతుందో ఆ సమాజం ముందుకు నడుస్తుంది. ఏ సమాజం బలహీనతలో కుంగిపోతుందో ఆ సమాజాన్ని మనం లేవనెత్తలేం.

అంబేడ్కర్ 'అస్పృశ్యులెవరు?'లో అస్పృశ్యజాతుల మానసిక వ్యవస్థను అగ్రవర్ణాలు ఎలా దెబ్బకొట్టాయో వివరించారు. ఏ జాతికైనా సామాజిక వ్యవస్థ ఎంత ముఖ్యమో మానసిక వ్యవస్థ కూడా అంతే ముఖ్యం. అంబేడ్కర్ కొన్ని సామాజిక సత్యాలను ముందుకు తెచ్చే క్రమంలో ఆయన పాశ్చాత్యుల వాదనలను కూడా ఖండించారు. నిజానికి పాశ్చాత్యులు కూడా మాక్స్‌ముల్లర్ రాసిన 'సేక్రెడ్ బుక్స్ ఆఫ్ ఈస్ట్'లో తూర్పుదేశ మతగ్రంథాలను అనువదించిన తరువాత కొంతకాలం ఆ మత్తులో ఉండిపోయారు. సంస్కృతంలో వున్న వాఙ్మయం అంతా హిందూ మేధావుల వాఙ్మయంగానే వారు అనుకున్నారు. సంస్కృతంలో రాయబడిన భారతీయ వాఙ్మయంలో అధిక భావాలు ఆదిభారతీయులవి వున్నాయి. వారు మౌఖిక దశలో వెలిబుచ్చిన భావాల్ని వీరు లిఖితం చేశారు. సాంఖ్య, వైశేషిక, న్యాయ, యోగ, దర్శనాలు ఆదిభారతీయ తాత్వికులవే అనేది నిర్వివాదాంశం. వాటికి ఈశ్వరుణ్ని చేర్చడమే హిందూ వేదాంతులు చేసిన అదనపు పని.

## పాశ్చాత్యులపై మనుస్మృతి-భగవద్గీతల ప్రభావం

అంబేడ్కర్ చెప్పినట్టు హిందువుల మెదళ్ల మీద మనుస్మృతి, భగవద్గీతల ప్రభావం మిక్కుటంగా వుంది. మనమీదే కాదు పాశ్చాత్య తత్వవేత్తల మీద కూడా ఈ భావజాల ప్రభావం చాలా తీవ్రంగా వుంది. ఈ విషయాన్ని ఫ్రాయిడ్ ఒక సందర్భంలో వెలిబుచ్చాడు. భగవద్గీత మీద Schroeder యిచ్చిన ఉపన్యాసాలను Goetz విని ఉత్తేజితుడై ఆ ప్రభావంతో ఫ్రాయిడ్‌తో చర్చిస్తాడు. ఆ సందర్భంగా Goetzతో ఫ్రాయిడ్ అన్న మాటలు ఇవి:

"Take care, young man, take care......You are quite right to be enthusiastic. For out of the abundance of the heart

the mouth speaketh. Your heart will always win the day, but keep that cool head which, fortunately, you still have. Don't be taken off your guard. A clear, sparkling intellect is one of the greatest gifts. The poet of the Bhagavad Gita would be the first to affirm that very thing. Always be on the look-out, always keep your eyes open, always be aware of everything, always be of unswerving courage, but never let yourself be dazzled, never let yourself get tied up in knots. Emotion must not become auto-anaesthesia. Dostoyevsky's principle: 'Head first, head over heels into the abyss' is all very fine, but the enthusiasm which it has aroused in Europe is based on a sad misunderstanding. The Bhagavad Gita a great and profound poem with awful depths. 'And still it lay beneath me hidden deep in purple darkness there' says Schiller's diver, who never returns from his second brave attempt. If, however, without the aid of a clear intellect you become immersed in the world of the Bagavad Gita, where nothing seems constant and where everything melts into everything else, then you are suddenly confronted by nothingness." [51]

("జాగ్రత్త, కుర్రవాడా, జాగ్రత్త...నీవు చాలా ఉత్సుకతతో వున్నావు. హృదయం నిండి పొర్లుతుంటేనే నోరు మాట్లాడుతుంది. నీ హృదయం ఈ రోజు నీకు విజయాన్ని సాధించిపెట్టవచ్చు కానీ నీ బుద్ధిని కూడా ఉపయోగించు. బుద్ధి అనే రక్షణను, విచక్షణను కోల్పోకు. నిజమైన, తేజస్సు కలిగిన మేధస్సు ఒక వరం. భగవద్గీతను రచించిన కవే స్వయంగా ఈ విషయాన్ని ధృవీకరిస్తున్నాడు. నిరంతరం దూరదృష్టి కలిగివుండు. నిరంతరం జాగరూకునివై వుండు. నిరంతరం సడలని ధైర్యాన్ని కలిగివుండు, అయితే దృష్టిని మసకబారనీకు, నిన్ను నీవే తాళ్లతో బంధించుకోకు. నీ ఉద్వేగాలు నిన్ను మత్తులోకి జారనీయకూడదు.

డోస్టోవ్స్కీ సూత్రం: 'అఖాతంలో కాళ్లున్నా తలపైనే వుంటుంది' అనేది చక్కని సూత్రం, కానీ భగవద్గీతపై యూరప్‌లో వున్న ఆసక్తి అంతా ఒక విషాద అపార్థం పైన ఆధారపడి వుంది. భగవద్గీత గొప్పదైన, లోతైన అర్థం గల పద్యం. భగవద్గీత పద్యంలో భయానకమైన దురార్థాలున్నాయి. 'అయితే అది నాకు కానరాని చీకట్లో దాగున్న అగాథ లోతులను తెలిపింది' అని Schiller అంటాడు. సునిశిత బుద్ధి వుపయోగించ కుండానే నీవు భగవద్గీతలో కూరుకుపోయావు. భగవద్గీతలో ఏదీ

51. Vishnu On Freud's Desk, A Reader in Psychoanalysis & Hinduism, Edited by T.G.Vaidynathan and Jeffery J.Kripal, Page :44.

స్థిరం కాదు. ప్రతీ విషయమూ ఇంకొకదాన్లో కలిసి కరిగిపోతుంది, చివరకు నీకు హఠాత్తుగా శూన్యం ఎదురవుతుంది.")

భగవద్గీత తీసుకొచ్చిన మార్మికవాదానికి భారతీయులే కాక పాశ్చాత్యులూ గందరగోళపడ్డారు. భగవద్గీతను ఆధారం చేసుకొనే త్రిమతాచార్యులైన శంకరాచార్యులు, మధ్వాచార్యులు, రామానుజాచార్యులు భారతీయుల మీద మరింత మార్మికతను, మాయావాదాన్ని రుద్దగలిగారు. అంబేడ్కర్ భగవద్గీతను భారతీయుల్లో హింసా ప్రవృత్తిని రెచ్చగొట్టిన గ్రంథంగా పేర్కొన్నారు. హింసకు మాయావాదాన్ని జోడించి మార్మిక సూత్రాలను గుప్పించి అప్పటికే మానసిక నిస్సత్తువులుగా వున్న జాతుల్ని తునుమాడటానికి భగవద్గీతను ఆయుధంగా చేశారని అంబేడ్కర్ పేర్కొన్నారు. ఫ్రాయిడ్ కూడా భగవద్గీత విషయంలో అంత తొందరగా ఒక నిర్ణయానికి రావద్దని Goetzకి రాసిన లేఖల్లో సలహా యిచ్చారు. ఈనాటి హిందూ రాజ్యవాదం అంతా భగవద్గీత నుంచి తీసుకున్నదే అన్నది స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు. హిందూ రాజకీయవాదులు రోజుకొక నినాదాన్ని యివ్వగలుగుతున్నారంటే, తమ హింసాత్మక ప్రవృత్తిని సంస్కృత శ్లోకాలలో వల్లించగలుగుతున్నారంటే దానికి భగవద్గీతే మూలకేంద్రమని మనకు అర్థమౌతుంది. దళిత బహుజనులు ఈ హిందూరాజ్య వాదన ప్రచారం చేసే మర్మాన్ని తెలుసుకోవాలంటే జ్ఞానవాదులుగా ముందుకు రావాలి. అందుకు అంబేడ్కర్ చెప్పిన తత్వ సిద్ధాంతాల్ని, ఆయన ప్రపంచ దేశాల నుంచి మనకు అందించిన తాత్విక విలువలను మనం అధ్యయనం చేయవలసిన అవసరం వుంది.

## వేదవాఙ్మయం-అంబేడ్కర్ దృష్టి

వేద వాఙ్మయ ఆవిర్భావం మీద వైదిక ఋషులు విభిన్న అభిప్రాయాలు తెలిపారు. వేదాలు యజ్ఞము నుండి ఉద్భవించినవని, వెంట్రుకలు, నోటి నుంచి వచ్చాయని, ఇంద్రుని నుండి ఉద్భవించాయని, కాలం నుండి ఉద్భవించాయని, అగ్ని నుండి ఉద్భవించాయని, ప్రజాపతి నుంచి, జ్వాలల నుంచి ఉద్భవించాయని, బ్రహ్మనిశ్వాసగా వచ్చాయని, మనస్సు అనే సముద్రం నుంచి దేవతలు తవ్వితీశారని, ప్రజాపతి గడ్డం నుంచి వచ్చాయని, అవి వచశ్యసంపత్తి అని పలు వాదాలు వున్నాయి. అలాగే భగవద్గీత కూడా భారతంలో ప్రక్షిప్తం (తరువాత రాసి చేర్చిందని అర్థం). అందుకే తిక్కన తన అనువాదంలో భగవద్గీతను తీసుకోలేదు. సంక్షిప్తంగా మాత్రమే చెప్పాడు. అంత మహాయుద్ధంలో ఇద్దరు ఎదురెదురుగా నిలబడి అంత పెద్ద తత్వశాస్త్రాన్ని, అంత విస్తృతంగా ఆధ్యాత్మిక వాదాన్ని చర్చించడం సాధ్యమౌతుందా అనేది ఒక ప్రశ్న? ఒక యుద్ధాన్ని గురించి, యుద్ధానికి మూలమైన అంశాల గురించి, యుద్ధ ఆవశ్యకతను

గురించి భగవద్గీత చర్చించింది. అర్జునుడిలో 'మన బంధువుల్ని మనమే చంపుకోవడం వల్ల ప్రయోజనం ఏమిటి?' అనే ప్రశ్న నలుగుతుంది. ఆ ప్రశ్నని ఆయన ఇలా వ్యక్తం చేశారు:

"నకాంక్షే విజయం కృష్ణ న చ రాజ్యం సుఖానిచ
కిం నో రాజ్యేన గోవింద కిం భోగైర్జీవి తేన వా ॥ శ్లో॥32

యేషామర్థే కాంక్షితం నో రాజ్యం భోగాః సుఖానిచ ।
త ఇమే వస్థితా యుద్ధే ప్రాణాం స్త్యక్త్వా ధనానిచ ॥ శ్లో॥33

ఆచార్యాః పితరః పుత్రా స్తథైవచ పితామహాః ।
మాతులాశ్వశురాః పౌత్రాః శ్యాలాః సంబంధినస్త దా॥ శ్లో॥34

*(కృష్ణా! నాకు విజయం వద్దు. రాజ్యం వద్దు, సుఖం వద్దు. మన బంధువులంతా మరణించిన తరువాత మనకీ రాజ్యమెందుకు? భోగాలెందుకు? అసలీ బ్రతుకే ఎందుకు? ఈ రాజ్యము, ఈ భోగములు, ఈ సుఖాలు ఎవరికోసం కావాలనుకున్నామో ఆ ఆచార్యులు, తండ్రులు, తాతలు, పుత్రులు, పౌత్రులు, మేనమామలు, బావమరదులు, మామలు, వియ్యంకులు మొదలైన మన బంధువులు అందరూ ధనం మీద, తుదకు ప్రాణాల మీద కూడా ఆశ వదలి ఇదిగో మనముందరే నిల్చున్నారు.)"*[52]

అర్జునుడిలో మానవతా స్పృహ మేల్కొన్నపుడు తన బంధువర్గాన్ని, తనకు జన్మనిచ్చిన తాత ముత్తాతల్ని, గురువుల్ని తునుమాడటం ధర్మమా అనే ప్రశ్న ముందుకు వచ్చింది. "ధర్మమే రాజ్యానికి ముఖ్యం. అసలు చంపేవాడివి నీవు కాదు. చనిపోయేవాడు వాడు కాదు. చంపినది, చచ్చునది నేనే. పైగా వారిని చంపినందువల్ల నీకు త్రిలోకాధిపత్యం వస్తుంది, వారిని చంపకపోతే వర్ణసంకరం జరిగి నీ వంశం నాశనం అవుతుంది" అని కృష్ణుడు రాజ్యహింసను ఇలా బోధిస్తున్నాడు:

"సంకరో నరకాయైవ కులఘ్నానాం కులస్య చ।
పతంతి పితరో హ్యేషాం లుప్తపిండోదక క్రియాః ॥ శ్లో॥42

(ఈ విధంగా వర్ణసంకరం ఆ వంశమును, నాశనం చేసినవారిని కూడా నరకమున పడదోస్తుంది.)

దోషై రేతైః కులఘ్నానాం వర్ణ సంకరకారకై ః ।
ఉత్సాద్యంతే జాతిధర్మాః కులధర్మాశ్చ శాశ్వతాః ॥ శ్లో॥43

(వర్ణసంకరము చేసే ఈ కులధ్వంసకుల దోషముల ద్వారా శాశ్వతములైన వర్ణ ధర్మాలు, కులాచారాలు నశిస్తున్నాయి.)

---

52. శ్రీ మద్భగవద్గీత - ప్రథమాధ్యాయము, వ్యాఖ్య స్వామి చిన్మయానంద, పేజి: 20.

ఉత్పన్న కుల ధర్మాణాం మనుష్యాణాం జనార్దన ః
నరకే వియతంవాసో భవతీత్యను శుశ్రుమ ॥ శ్లో॥44

(ఇట్లు వంశాచారాలను నాశనం చేసిన మనుజులకు శాశ్వతంగా నరకం ప్రాప్తిస్తుందని వినియున్నాము.)"[53]

ఇక్కడే మనం ఫ్రాయిడ్ మానసిక శాస్త్రాన్ని అన్వయించవలసి వుంది. మనిషిలో వున్న ఒక అభద్రతాభావం వల్ల ఒక యుద్ధం జరిగింది. 'మనం చనిపోతే మన భార్యలు ఇతర వర్ణాలతో సంబంధం పెట్టుకుంటే వర్ణసంకరం జరుగుతుంది కాబట్టి, వర్ణాన్ని, కులాన్ని రక్షించుకోవడం కోసం మనం యుద్ధంలో ఏమి చేసైనా గెలవ వలసి వుంది' అనేది కృష్ణుని గీతలోని సారాంశం. దీని మీద ఫ్రాయిడ్ రెండు మూడు ప్రశ్నలు లేవనెత్తాడు. భగవద్గీత ఒక కావ్యమని, అది ఒక భావాన్ని నిర్మాణాత్మక పద్ధతిలో చెప్పదు అని చెప్పాడు. అంబేద్కర్ అన్నట్టు భగవద్గీత ఒక రాజకీయ మార్మిక వాదం. మనిషినీ, వ్యవస్థనీ నాశనం చేయడానికి చెప్పిన ఒక ఆధ్యాత్మిక ప్రహసనం. హేతుతర్కంతో వివేచిస్తే అందులో ఏమీ మిగలదు. *అందుకే గాంధీ విషయాలను మార్మికంగా చెప్పాల్సి వచ్చినప్పుడు భగవద్గీతను ఆయుధంగా వాడేవాడు.* మనిషిని *యుద్ధోన్మాదిగా మార్చి, ఉన్మత్తతను కలిగించి, మోక్షాపేక్షను లేపి, రక్తపాతోన్మాదాన్ని కలిగించి దాన్ని కర్తవ్యంగా నిర్వర్తించడం భగవద్గీతలో జరిగింది.* ఇక్కడ కృష్ణుడు ఏమి అంటున్నాడో చూడండి:-

"క్లైబ్యం మాస్మగమః పార్థ నైతత్త్వయ్యుప పద్యతే ।
క్షుద్రం హృదయ దౌర్బల్యం త్యక్త్వోత్తిష్ఠ పరంతప ॥ శ్లో॥3

(ఓ అర్జునా! భయపడకుము. నీకిది ఉచితముకాదు. శత్రువులను తపింప జేయి అర్జునా! ఈ తుచ్ఛమైన పిరికితనమును విడిచి యుద్ధమునకు లెమ్ము.)"[54]

## గుజరాత్‌లో హిందూ హింసావాదం

అదే యుద్ధనీతితో ఈనాడు గుజరాత్‌లో కోటి మానవుల్ని చంపి ఆనంద పడ్డారు. మానవుడిని చంపడంలో ఆనందాన్ని గురించి ఏ తత్వశాస్త్రం చెప్పలేదు. ఒక్క భగవద్గీత మాత్రమే ఇటువంటి అమానుష చర్యను బలంగా సమర్థిస్తుంది. నూతన భగవద్గీతల్ని నరేంద్ర మోడీ లాంటివారు వల్లిస్తున్నారు. ఈనాడు భారతావనిలో జరుగుతున్న హింసకు భగవద్గీతే ప్రేరణ. ఫాసిస్టు హిందూత్వ మతోన్మాదాన్ని గురించి ఎం.ఎ.అజీజ్ ఇలా కవితా నిరసన తెలుపుతున్నారు:-

53. అదే పుస్తకం, ప్రథమాధ్యాయము, పేజి: 26,28.
54. అదే పుస్తకం, ద్వితీయాధ్యాయము, పేజి: 38.

"ఫాసిస్టు హిందుత్వ
మతోన్మాదుల హింసకి,
నిర్దాక్షిణ్యంగా బలి
గుజరాత్‌లో ముస్లింలు
చంపండ్రా ! నరకండ్రా వీర్ని
వీరు సుఖంగా ఉంటే...
ఈ రాష్ట్రంలో మళ్ళీ మనకు
అధికార పీఠం కల్ల
విశ్వహిందూ పరిషత్
భజరంగ్‌దళ్, సంఘ్‌పరివార్
ముస్లిం సమాజంపై
ఏకపక్షంగా దాడులు
వారి దుర్మార్గానికి సాక్ష్యంగా
పునరావాస శిబిరాలలో
రెండు లక్షల మంది ముస్లింలు
దుర్భర దారిద్ర జీవనం."[55]

హిందూ రాజకీయ మారణహోమం జరిపేవారికి భగవద్గీత ఏమి చెప్తుంది అంటే 'ఇది మీ కర్తవ్యం' అని చెప్తుంది. అందుకే వారు ఇతరులను చంపినందుకు బాధపడటం లేదు, పైగా దాన్ని దైవకార్యంగా భావిస్తున్నారు. అయితే ఇలాంటి హింసాప్రవృత్తి వీరిని ఇతర దేశాలకు తాకట్టు పెడుతోంది అనేది ఒక చారిత్రక సత్యం. మనువుని, భగవద్గీతని అనుసరించినప్పుడల్లా వీరు తాకట్టులోకి వెళుతూనే వున్నారు. పాశ్చాత్యులు ఆసియా దేశాల మీద పెత్తనం చేయడానికి కారణం ఆ దేశాల ప్రజల బలహీనతలను వారు క్షుణ్ణంగా అధ్యయనం చేయడమే. ప్రపంచ ప్రసిద్ధి చెందిన సామాజిక శాస్త్రవేత్తల్లో ఎడ్వర్డ్ డబ్ల్యూ.సయ్యద్ అతి ముఖ్యులు.[56]

55.గుజరాత్ గాయం, నిరసన కవిత్వం, ఫాసిస్టు హిందూత్వ మతోన్మాదం, ఎం.ఎ.అజీద్, పేజి: 6.

56. ఎడ్వర్డ్ డబ్ల్యూ. సయ్యద్ కొలంబియా యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. 1935లో జెరుసలెం (Jerusalam)లో పుట్టారు. కైరోలోని విక్టోరియా కాలేజీలో, అమెరికా Massachusettsలోని మౌంట్ హెర్మన్ స్కూలులో, ప్రిన్సిటన్ మరియు హార్వర్డ్ విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించారు. సయ్యద్ 1974లో హార్వర్డ్ విశ్వవిద్యాలయంలోనే 'కంపేరటివ్ లిటరేచర్' ప్రొఫెసర్‌గా చేరారు. 1975-76ల మధ్య Stanford Universityలోని Centre for Advanced Study in Behavioural Scienceలో పరిశోధకుడిగా, పరిశోధక సలహాదారుడిగా వున్నారు.

## మనుస్మృతి అధ్యయనం

ఆయన భారతదేశాన్ని పాశ్చాత్యులు అధ్యయనం చేసిన పద్ధతిని లోతుగా సమీక్షించారు. భారతదేశాన్ని భారతదేశ మానసిక రాజకీయ పద్ధతుల నుంచి పరిపాలించడానికి వారు సంస్కృతాన్ని అధ్యయనం చేశారు అని ఇలా చెప్పారు:-

"Jones's official work was the law, an occupation with symbolic significance for the history of Orientalism. Seven years before Jones arrived in India, Warren Hastings had decided that Indians were to be ruled by their own laws, a more enterprising project than it appears at first glance since the Sanskrit code of laws existed then for practical use only in a Persian translation, and no Englishman at the time knew Sanskrit well enough to consult the original texts. A company official, Charles Wilkins, first mastered Sanskrit, then began to translate the Institutes of Manu; in this labour he was soon to be assisted by Jones. (Wilkins, incidentally, was the first translator of the Bhagavad-Gita.)"[57]

విలియం జోన్స్ వృత్తిరీత్యా చట్టాలను అధ్యయనం చేసాడు. అతని వృత్తి ప్రాచ్య దేశాలచరిత్ర పరిశోధనకు ఉపకరించింది. జోన్స్ భారతదేశానికి రావడానికి ఏడు సంవత్సరాల పూర్వమే వారెన్ హేస్టింగ్స్ భారతీయులను భారతీయ చట్టాల ఆధారంగానే పరిపాలించాలని ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదనకు అనుకూలంగా 1784లో Asiatic Society of Bengal అనే పరిశోధనా సంస్థ స్థాపించబడింది. ఒక కంపెనీ అధికారి అయిన చార్లెస్ విల్కిన్స్ [Charles Wilkins] మనుధర్మశాస్త్రాన్ని ఇంగ్లీషులోకి ప్రప్రథమంగా అనువదించాడు. అతనికి జోన్స్ సహాయపడ్డాడు. విల్కిన్సే భగవద్గీతని ఆంగ్లంలోకి మొట్టమొదట అనువదించిన వ్యక్తి. అయితే ఈ చరిత్ర క్రోడీకరణ వలన మనం నేర్చుకోవలసిన అంశం ఏమిటంటే ఇంగ్లీషు పాలకులు భారతదేశాన్ని అంతకాలం పాలించ గలగడానికి కారణం వారి మనుస్మృతి, భగవద్గీతల అధ్యయనం. మనుస్మృతిలో వున్న వర్ణతత్వాన్ని, భగవద్గీతలో వున్న రాజ్యహింసని జోడించి వారు భారతదేశాన్ని అంత కాలం పాలించగలిగారు.

అర్జునుడు తన బంధువర్గాన్ని చంపడానికి వెనుకాడినపుడు కృష్ణుడు క్షత్రియునికి రాజ్యం ముఖ్యం, బంధువులు ముఖ్యంకాదని బోధిస్తాడు. అయితే రాజ్యసుఖముల ఆశ వలన 'మనం మన బంధువుల్ని పోగొట్టుకుంటాం' అని అర్జునుడు ఇలా విలపిస్తాడు:-

57. Orientalism, Edward W. Said, Page: 78.

"అహోబత మహత్పాపం కుర్తుం వ్యవస్థితావయం ।
యద్రాజ్య సుఖలోభేన హంతుం స్వజనముద్యతాః ॥ శ్లో॥45

(మనమిప్పుడెంత పాపం చేయడానికి పూనుకున్నాము! అకటకటా! రాజ్యసుఖముల మీది ఆశతో మనబంధువులనే చంపుకోడానికి సిద్ధమయాము కదా!)"[58]

## రాజ్య హింస - భగవద్గీత ప్రేరణ

అర్జునుడిని కృష్ణుడు రెచ్చగొట్టినట్లు ఈనాడు భారతదేశంలో జరుగుతున్న హిందూ హింసాత్మక మారణకాండ అంకాలు అంకాలుగా ఒక నాటకం పక్కీలో జరుగుతున్నాయి. తెరవెనుక వున్నవారంతా యుద్ధానికే సన్నద్ధం అవుతున్నారు. చంపబడుతున్నవాడు భారతీయుడైనా వాడు ముస్లిమో, క్రైస్తవుడో అయితే చంపేవాడికి కరుణలేదు. చంపడం వాడి ధర్మంగా భావిస్తున్నాడు. హిందూ రాజ్యపాలకులు హింసను తమ వీరత్వానికి సంకేతంగా ప్రకటించుకుంటున్నారు. ఈ విధమైన మనస్తత్వాన్ని భగవద్గీతే ప్రచారం చేసింది. ఈ దుర్మార్గాన్నే తన కవితలో దివికుమార్ ఇలా వర్ణించారు:-

"నాటకం ఇంకా ముగియలేదు
కొత్త అంకానికి తెర లేచింది
హద్దులు ఎరుగని హింసాద్వేషం, విధ్వంసం, హత్యాచారం
సరిహద్దుల అంచుల్లోకి చేరింది
రక్తస్నానాల క్షుద్ర దేహాలు
దేశభక్తి రసంతో పరిశుభ్రం కావాలి
విరామం లేకుండా దృశ్యం తర్వాత దృశ్యం
జాతి నిర్మూలన వెంటనే జాతి రక్షణాదీక్ష
రంగం యుద్ధానికి సిద్ధమైంది
యుద్ధానికి ఆయుధాలు కాదు యుద్ధమే ఆయుధమైంది
కుహనా దేశభక్తుల జేబులో తురుపుముక్కయింది
దర్శక ప్రభువులు నియంత్రించిన హద్దుల పరిధిలోని ఆటయింది
కనికట్టు దాని పర్యాయ పదమైంది
మిత్రమా! నాటకం యింకా ముగియలేదు
కొత్త అంకానికి తెరలేచింది.....అంతే!!"[59]

---

58. శ్రీ మద్భగవద్గీత, ప్రథమాధ్యాయము, పేజి: 29.
59. గుజరాత్ గాయం, నిరసన కవిత్వం, పేజి: 145.

దివికుమార్ తన కవితలో హిందూ రాజకీయ హింసా స్వభావాన్ని బయట పెట్టారు. హింస చేయడం ఒక ఎత్తైతే దానితో భయోత్పాతాన్ని సృష్టించి మానవతా రహిత సంస్కృతిని ఒక అభ్యాసంగా చేయడంలో హిందువులకు ఆత్మస్థైర్యాన్ని భగవద్గీత ఇస్తుంగి. హింస చేయడం వేరు హింసను తత్వశాస్త్ర పరంగా సమర్థించడం వేరు. హింసా ప్రవృత్తిని, రాజ్యకాంక్షల్ని పెనవేసిన ఆధ్యాత్మికవాదమే భగవద్గీత. ఇది మానవతా వాదానికి పూర్తిగా భిన్నమైంది. మనిషి ఎదుటి మనిషిని ప్రేమించి, అభిమానించి, ఆత్మీయుణ్ణి చేసుకొనే బౌద్ధసూత్రాలను దెబ్బకొట్టడానికే భగవద్గీత ఈ హింసావాదాన్ని బలంగా ప్రచారం చేసింది.

## భగవద్గీత ప్రత్యామ్నాయంగా - బౌద్ధ ఉద్యమం

అందుకు డా॥బి.ఆర్.అంబేద్కర్ 'బౌద్ధానికి ప్రత్యామ్నాయంగా వచ్చిన భగవద్గీతకు మళ్లీ ప్రత్యామ్నాయం బౌద్ధమే' అని పేర్కొన్నారు. ఈనాడు బౌద్ధ జాతీయవాదాన్ని హిందూ రాజకీయ హింసావాదానికి ప్రత్యామ్నాయంగా ముందుకు తీసుకెళ్ళవలసిన అవసరం వుంది. రాజకీయ నాయకులు చెప్తున్న సెక్యులర్‌వాదానికి ఒకేఒక నిర్మాణాత్మక మార్గం బౌద్ధమే అనేది చారిత్రక సత్యం. భగవద్గీత ప్రవచించిన హింసావాదంలో మూర్ఖంగా క్షత్రియులు కొట్టుకు పోతున్నపుడు బుద్ధుడు 'క్షత్రియ సమాజానికి హింస రాజకీయ మార్గం కాదని ఏ వ్యవస్థకైనా మానవత్వమే గీటురాయి' అని ప్రబోధించాడు. అంతేకాక ఆయన ఆ క్రమాన్ని ఆచరించి చూపడం అనాడు నూత్న సామాజిక విప్లవానికి మార్గం వేయగలిగింది. అనాడు బౌద్ధం తీసుకొచ్చిన సామాజిక పరిణామాలకు క్షత్రియులు, మిగిలిన వర్ణాలు ఎలా ప్రతిస్పందించాయో చెప్తూ డా॥జి.సి.పాండే తన 'స్టడీస్ ఇన్ ది ఆరిజిన్స్ ఆఫ్ ది బుద్ధిజం'లో ఇలా పేర్కొన్నారు:

"**Buddhism and the various social classes** - It appears thus that geographically the sphere of Buddha's activities embraced principally the kingdoms of Kosala and Magadha. Among the lay disciples an important part was played by the moneyed and ruling classes. Women too figured prominently, as nuns and as lay-devotees. The religious pretensions of the Brahmanas were attacked, but the opposition was ideological and sectarian, not social. In fact, an attempt was made to reinterpret the word 'Brahmana' in a spiritual manner. Many Brahmanas joined the new order, and there were followers from the lower classes too." [60]

60. Studies in the Origins of Buddhism, G.C.Pande, Page: 390,391.

బౌద్ధంలోని కరుణాభావం, జీవన విధానంలో నైతికత, మానవ సంబంధాలో సౌజన్యత సమాజంలోని అన్ని వర్గాలను ఆకర్షించింది. దుఃఖం ఎందుకు కలుగుతుంది? ఒక మనిషిని మరో మనిషి ఏ పేరుతో చంపినా అది దుఃఖాన్నే కలిగిస్తుంది. అందుకే ముందు చంపడాన్నే నివారించాలని బుద్ధుడు బోధించాడు. కృష్ణుడు చంపడం కర్తవ్యంగా చెప్పాడు. భగవద్గీత మానవ ప్రవృత్తిలో హింసను రెచ్చగొట్టి మనిషిని క్రౌర్యునిగా మలిచింది. ఇదంతా బౌద్ధాన్ని దెబ్బకొట్టడానికి హిందువులు ప్రవేశపెట్టిన హింసావాదం. తరువాత ఆ హింసను ముస్లింల మీద రుద్దారు. ముస్లింల కూడా హింసావాదులే కావడంతో దేశం రాజకీయ హింసకు నెలవుగా మారింది.

## బౌద్ధ విప్లవానికి అంబేడ్కర్ పిలుపు

అందుకే అంబేడ్కర్ సరియైన సమయంలో బౌద్ధ విప్లవానికి పిలుపునిచ్చారు. బౌద్ధంలో ప్రధాన సూత్రమైన కరుణను గురించి జి.సి.పాండే ఇలా వ్యాఖ్యానించారు:-

"Buddha attained to the end of his quest through knowledge (Sambodhi) born of the practice of Jhana. It is logical to infer that it must have been a similar Path he taught to others. It was the force of Compassion (Karuna) which laid on him the mission to preach the Dhamma which stood for transcendent as well as empirical truth, and for the moral and religious life appropriate to its realization." [61]

ఒక దశలో హిందూమతం 'మనిషి కత్తిలేనిదే జీవించలేడు, మరొకడ్ని వధించని వాడు వీరుడు కాదు' అని ప్రబోధించి మనిషిని అభద్రతా భావానికి గురిచేసింది. అటువంటి దుర్భర పరిస్థితుల నుండి బౌద్ధం భారతసమాజాన్ని లేవనెత్తింది. బుద్ధుడు చెప్పిన సూత్రాల్ని ప్రపంచ సువార్తగా తాత్వికులు కొనియాడారు. ఒక ప్రాంతాన్ని, దేశాన్ని అధిగమించి ఖండాంతరాలకు బౌద్ధం ప్రవహించ గలిగింది. మానవ జీవితాన్ని భగవద్గీత హింసాత్మకం చేస్తే బౌద్ధం కరుణాత్మకం చేసింది. బుద్ధుని యొక్క వ్యక్తిత్వం ఆనాడు ప్రపంచ శిల్పంగా నిలబడిన బుద్ధుని వ్యక్తిత్వాన్ని జి.సి.పాండే ఇలా వర్ణించారు:-

"**Buddha's personality** - A few individual traits of Buddha's personality stand out unmistakably. He was of a meditative turn of mind - Jhayin, Jhanasilin. His love of silence was most noticeable. The Paribbajakas are often made to refer to him as 'Appasaddakamo. His assemblies were no-

61. Ibid, Page: 394.

tably free from noise. He recommended to his disciples the Noble Silence (Ariyo Tunhibhavo)."[62]

## బ్రాహ్మణవాదాన్ని అడ్డుకొన్న బౌద్ధ తత్వశాస్త్రం

బుద్ధునిలో వున్న మరొక కోణం మానసిక శాస్త్రం, ఆచరణ వాదం. తాత్వికుడు ఏది చెప్తున్నాడో అది చేసినపుడే అతను బోధకుడు అవుతాడు అనేది బుద్ధుని వాదం. అందుకే ఆయన జీవితమే సందేశంగా మారింది. జీవితం ఒక బోధ, జీవితం ఒక అక్షయ పరిజ్ఞాన కేంద్రం, జీవిత పరమార్ధంగా శాంతి, సంతోషం ఉండాలని బుద్ధుడు ప్రతిపాదించాడు. బుద్ధుని దుఃఖనివారణ సిద్ధాంతాన్ని గురించి రైస్‌డేవిడ్స్ తన గ్రంథాల్లో విస్తృతంగా చర్చించారు. బౌద్ధ వాఙ్మయ నిర్మాణంలో రైస్‌డేవిడ్స్ పాత్ర అనిర్వచనీయమైంది. బుద్ధుని బోధనలు జీవిత సిద్ధాంతం అవ్వడంతో అవి ప్రజలకు చేరువ అయ్యాయి. మౌఖిక జాతులకు, లిఖిత జాతులకు సమతుల్యంగా ఈ భావజాలం అందడానికి అవకాశం వుంది. అందుకే అంబేద్కర్ నూత్న సామాజిక విప్లవం పతాకగా బౌద్ధాన్ని స్వీకరించారు. బౌద్ధ తత్వశాస్త్రం ప్రపంచ దేశాల్లో విస్తరించింది. బౌద్ధ తత్వశాస్త్రం బ్రాహ్మణవాదాన్ని అడ్డుకోగలిగింది. పాశ్చాత్య దేశాల్లో భారత ఉపఖండానికి ఒక గుర్తింపు తీసుకొచ్చింది. మౌఖిక భాషలోకి తత్వశాస్త్రాన్ని తీసుకెళ్ళకలిగింది. మానవతావాద దర్శనానికి భాషని, భావాన్ని, సూత్రాన్ని, ధర్మాన్ని కూర్చ గలిగింది. భగవద్గీత హింసావాదం తప్పు అనే ఆలోచన ముందు రాజాంతఃపురాల్లోకి ప్రవహించింది. రాణులు తమ భర్తలు జీవించి ఉండాలనే కోరుకుంటారు. సమాజాన్ని ప్రేమతో జయించాలి గాని హింసతో కాదనేది బౌద్ధం ద్వారా అంతఃపుర స్త్రీలు తెలుసుకున్నారు. ధీరోధాత్తత అనేది కోరికల్ని జయించడం ద్వారా వస్తుంది కాని మానసిక ఉన్మాదం వల్ల రాదనే నూత్న సిద్ధాంతాన్ని బౌద్ధం ఎజెండాలో పెట్టింది. బౌద్ధం ప్రపంచ దేశాల్లోకి ఎందుకు ప్రవహించింది? హిందూమతం ఎందుకు ప్రవహించలేకపోయింది? అని ఆలోచిస్తే బౌద్ధంలో దాగివున్న మానవతావాద సూత్రం ఆ మతాన్ని విశ్వవ్యాప్తం చేయగా హిందూవాదం భారతదేశంలోనే కుంచించుకుపోయింది.

## బి.జె.పి - రాజకీయ హింస

ఈనాడు భగవద్గీతలో వున్న రాజకీయ హింసను మరలా పైకి తీస్తున్నారు అనడానికి బి.జె.పి అధికారం వున్నపుడు చేసిన రాజకీయ హింసను సాక్ష్యంగా

62. Ibid, Page: 391.



75,521

చూపవచ్చు. ఈ విషయం పరిశోధన చేసి అస్గర్ అలీ ఇంజనీర్ (Asghar Ali Engineer) 'కమ్యూనల్ రైట్స్-2003' అనే వ్యాసంలో ఇలా పేర్కొన్నారు:-

"Communal riots have been the bane of this country, thanks to our politicians and their selfish interests. And ironically most of the riots are engineered by those politicians who claim to be the most patriotic. Their patriotism is designed to win power by propagating hate politics against minority communities. The year 2003 too, like previous years, saw its own quota of communal violence.

"1) Communal violence began in Gujarat early in the new year. Gujarat witnessed series of communal clashes on January 2, 2003. Most of these incidents occurred in central Gujarat, the region from where the BJP won maximum number of seats in December 2002. And no wonder most of the victims were from minority community. The police officials admit that stray cases of communal violence have not stopped even after the Gujarat carnage. After the election results, more than dozen cases of violence, including murders, stone pelting and arson, occurred in 10 different places, most of them in central Gujarat.

"On January 2 Darbhanga, Bihar witnessed a communal riot in Lalbagh area in which eight persons were injured including two policemen and police had to impose curfew. The same day communal violence took place in Ahmadnagar, Maharashtra, in which five persons were injured including one 70-year-old woman. The violence broke out on the question of burialground land (qabrastan). Police 'bandobast' was tightened after these clashes between the two communities."[63]

("మన రాజకీయ నాయకుల స్వార్థప్రయోజనాల వల్ల మతఘర్షణలు పుట్టాయి. దేశభక్తి గల నాయకుల ద్వారానే మత దాడులు ప్రేరేపించబడటం విషాదకరం. మైనారిటీ వర్గాలకు వ్యతిరేకంగా ద్వేషాన్ని రెచ్చగొట్టి అధికారం సాధించడమే వారి దేశభక్తి. ఇంతకు ముందులానే 2003 సంవత్సరం కూడా ఎక్కువ మతహింసను చవి చూసింది.

గుజరాత్‌లో మత హింస 2003లో జరిగింది. జనవరి 2న అనేక మతదాడులు జరిగాయి. 2002 డిసెంబరు ఎన్నికల్లో మధ్య గుజరాత్‌లో బి.జె.పి ఎక్కువ సీట్లు

63. Economic And Political Weekly, January 3-9, 2004, Page: 21.

గెలుచుకున్న ప్రాంతాల్లోనే ఇవి అధికంగా జరిగాయి. బాధితుల్లో అత్యధికులైన మైనార్టీలపై దాడులు జరుగుతూనే వున్నాయని పోలీసు అధికారులు అంగీకరిస్తున్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం హత్యలు, గృహదహనాలు, రాళ్లు విసరడం వంటి సంఘటనలు దాదాపు 12కు పైగా 10 ప్రాంతాల్లో జరిగాయి.

బీహార్‌లోని దర్భంగాలో లాల్‌బాగ్ ప్రాంతంలో జనవరి 2న జరిగిన మతదాడిలో ఇద్దరు పోలీసులతో సహా 8మంది గాయపడ్డారు. కర్ఫ్యూ విధించారు. అదేరోజు మహారాష్ట్రలో అహ్మద్ నగర్‌లో జరిగిన హింసలో 70 ఏళ్ల వృద్ధురాలితో సహా ఐదుగురు గాయపడ్డారు. శ్మశానస్థలం గురించి ఘర్షణ జరిగింది. ఇరువర్గాల మధ్య ఘర్షణ జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.")

భారతీయ జనతాపార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత హిందూముస్లింల మధ్య శత్రుత్వం బాగా పెరిగింది. ముస్లింలు ఈ దేశవాసులే కానట్టు ఆ పార్టీ ప్రచారం చేసి ముస్లింల ప్రతిచర్యను దేశ వ్యతిరేక చర్యగా, వారికి జాతీయతత్వం లేనట్టుగా ప్రచారం చేస్తోంది. పండగల్లో, ఆటల్లో, ఉత్సవాల్లో, పెండ్లిండ్లలో, ప్రార్థనలో చిన్న తేడా వచ్చినా పెద్ద మారణహోమానికి అది దారితీస్తోంది. ముస్లింల అభద్రతాభావాన్ని విశ్వ హిందూ పరిషత్, ఆర్.యస్.యస్ నిరంతరం పెంచుతూనే వున్నాయి. ఫిబ్రవరి 19న మధ్యప్రదేశ్ ధార్‌లో భజరంగ్‌దళ్ కార్యకర్తలు సృష్టించిన బీభత్సాన్ని అస్ఘర్ ఆలీ ఇంజనీర్ ఇలా చిత్రీకరించారు:

"On February 19 there was trouble in Dhar, MP when some Bajrang Dal members tried to enter the Kamalmoula mosque forcibly. When the police did not allow them there was call for bandh and violence erupted. There were incidents of violence and some one threw a petrol bomb on police; in police firing two persons were injured. Another police station was gheraoed and some motor vehicles were set afire. One police van was also set on fire. The RPF was brought in. Fifteen policemen were also injured. A BJP MLA alleged that two persons died in police firing, which the police denied. It maintained no one was even injured. Thirty-five persons were arrested in the whole district and more than 25 persons were injured during the disturbances who included 15 policemen."[64]

("మధ్యప్రదేశ్‌లోని ధార్‌లో ఫిబ్రవరి 19న కమల్‌మౌలా మసీదులో భజరంగ్‌దళ్ కార్యకర్తలు బలవంతంగా చొచ్చుకొనిపోయారు. పోలీసులు వారిని నిరోధించడంతో

64. Ibid, Page: 21.

బంద్‌కు పిలుపునిచ్చారు. పోలీసులపై బాంబులు విసిరారు. పోలీసు కాల్పుల్లో ఇరువురు గాయపడ్డారు. మరో పోలీసుస్టేషన్‌ను ఘెరావో చేశారు. వాహనాలకు నిప్పంటించారు. పోలీసువ్యాన్‌ను తగలబెట్టారు. ఆర్‌పిఎఫ్ బలగాలు వచ్చాయి. 15మంది పోలీసులు గాయపడ్డారు. ఇద్దరు చనిపోయారని బి.జె.పి ఎమ్మెల్యే ఆరోపించగా పోలీసులు ఆ ఆరోపణను ఖండించారు. 35 మంది అరెస్టు అయ్యారు. 15 మంది పోలీసులతో సహా 25 మంది గాయపడ్డారు.")

## ఆర్.యస్.యస్. సాంఘిక హింస

దళిత ఆదివాసి ముస్లింలకు వ్యతిరేకంగా ఇటు కేరళ నుండి అటు కాశ్మీర్ వరకు బలపడుతున్న ఆర్.యస్.యస్ తన కత్తికి పదును పెడుతోంది అనేది నడుస్తున్న చరిత్ర. రోజురోజుకు రక్తపాతాన్ని సృష్టిస్తున్న భారతీయ జనతాపార్టీ, దాని అనుబంధ సంస్థల హిందూవాదం ఆదిభారతీయుల జీవన విధానానికి గొడ్డలిపెట్టు అని మనం అర్థం చేసుకోవాల్సివుంది. అనేక సందర్భాల్లో దళితులపై దాడులు చేస్తున్న అగ్రకులాలకు విశ్వ హిందూ పరిషత్, ఆర్.యస్.యస్ మద్దతు యిచ్చాయి. 1991లో చుండూరులో మారణహోమం చేసిన అగ్రకులాలకు ప్రత్యక్షంగా ఆర్.యస్.యస్ మద్దతు యిచ్చింది. ఇన్ని పరిణామాలు జరుగుతున్నా భారతదేశంలో దళితులు ఇంకా పూర్తిగా హిందూమతాన్ని వదలలేదు. కారణం వారు అంబేద్కర్‌ని అర్థం చేసుకోలేక పోతున్నారు.

## మనుస్మృతి-భగవద్గీతల హింసా బోధ

అంబేద్కర్ స్పష్టంగా చెప్పారు, హిందూ భావజాలమంతా మనువాద భావజాలమే అని. బ్రాహ్మణులు భగవద్గీతలో మనువాదాన్నే కృష్ణుని చేత ఇలా చెప్పించారు:

> "ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహమవ్యయమ్ ।
> వివస్వాన్ మనవే ప్రాహ మనురిక్ష్వాకవే బ్రవీత్ ॥ శ్లో॥ 1

శ్రీభగవానుడు చెబుతున్నాడు.

(నాశంలేని ఈ యోగ విద్యను సూర్యునికి నేనుపదేశించాను. సూర్యుడు తన కుమారుడైన వైవస్వత మనువుకు ఉపదేశించాడు. ఆ మనువు దీన్ని ఇక్ష్వాకు మహారాజుకు ఉపదేశించాడు.)"[65]

అంతకు ముందు చెప్పిన శాస్త్రాలన్నిటినీ మళ్ళీ మనువుతో చెప్పించి హిందూ వాదానికి భగవద్గీతతో కొత్త శక్తిని తేవాలని బ్రాహ్మణవాదులు కృషిచేశారు. ఇదే

65. శ్రీ మద్భగవద్గీత, నాలుగవ అధ్యాయము, పేజి: 191.

క్రమంలో 'గుణకర్మలను బట్టి నేను నాలుగు వర్ణాలను ఏర్పాటుచేశాను. చాతుర్వర్ణ్యం నాచేతే సృష్టించబడింది' అని, చాతుర్వర్ణ్యానికి కొత్తభాష్యాన్ని కృష్ణుని చేత ఇలా చెప్పించారు:-

> "చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మ విభాగశః।
> తస్య కర్తారమపి మాం విద్ధ్యకర్తారమవ్యయమ్ ॥ శ్లో॥ 13

(వారి వారి గుణాలను, కర్మలను అనుసరించి నాలుగు విధాలైన జాతులను నేను సృష్టించాను. వాని కర్తను నేనైనప్పటికి, నేను అకర్తను, అవికారిని.)"[66]

గుణకర్మలను బట్టి మనుష్యుల్ని విభజించినపుడు అంతకు ముందు మనుస్మృతి వర్ణవ్యవస్థకుచెప్పిన జన్మపద్ధతి రద్దు అవుతుంది కదా! కాని భగవద్గీత వచ్చిన తరువాత కూడా, ఇప్పటికీ గుణాన్ని, ప్రతిభని గుర్తించడానికి నిరాకరించి జన్మకి పట్టం కట్టారు హిందువులు. గుణకర్మల్ని బట్టి మనం ఆలోచించినట్లైతే శ్రమజీవులైన ఆదిభారతీయులు నిష్కల్మషమైన వారు, ఉన్నతమైన గుణసంపత్తి కల్గిన వారు. తమ శ్రమకు ప్రతిఫలాన్ని తప్ప ఇతరులను ఇంకేమీ కోరనివారు. అట్టి ఆదిభారతీయులు గుణములను బట్టి గొప్పవారు కదా! మరి ఎందుకు ఇప్పటికీ హిందువులు అస్పృశ్యతను పాటిస్తున్నారు. వారు భగవద్గీతలో పై శ్లోకాన్ని అనుసరించినట్లైతే బ్రాహ్మణులు కులాన్ని బట్టి ఎందుకు జంధ్యాలు ధరిస్తున్నారు? వారి గుణాల్నిబట్టే కదా వారికి ఔన్నత్యం రావాలి. ఇటువంటి ప్రశ్నలన్నీ మన ముందుకు వస్తాయి. ఈ ప్రశ్నలకు హిందూవాదులు సమాధానం చెప్పడానికి సిద్ధంగా లేకపోగా వారు భగవద్గీతను చేతిలో పట్టుకొని వర్ణవాదాన్నే సంఘటితం చేస్తున్నారు. భగవద్గీతలోని వర్ణవాదానికి సంబంధించి అంబేద్కర్ శాస్త్రీయమైన విశ్లేషణ చేశారు.

## భగవద్గీతపై అంబేద్కర్ విశ్లేషణ

భగవద్గీతను హేతు దృక్పథంతో పరిశీలించిన మేధావుల్లో అంబేద్కర్ ముఖ్యులు. హేతు దృక్పథంతో ఆలోచించినట్లైతే మానవుని కుండే రజస్సు, తమస్సు, సత్వగుణాలను బట్టి మూడే వర్ణాలు వుండాలి కదా అని ఆయన ఇలా ప్రశ్నించారు:

"హిందువుల దేవుడైన కృష్ణుడు తానే ఈ చతుర్వర్ణాలను సృష్టించానని చెప్పుకున్నాడు. గుణాన్ని బట్టి ఈ విభజన జరిగిందనే సిద్ధాంతాన్ని ప్రవచించాడు. ఈ గుణ విభేద సిద్ధాంతం కపిలుని సాంఖ్య సిద్ధాంతం నుంచి వచ్చింది. కృష్ణుడు ఈ చతుర్వర్ణ సిద్ధాంతాన్ని ఒక తిరుగులేని ఆజ్ఞగా ఆదేశించాడు. సాంఖ్య సిద్ధాంతం

66. అదే పుస్తకం, నాలుగవ అధ్యాయం, పేజి: 205.

వస్తువుకు రజస్, తమస్, సత్వ అనే మూడు గుణాలు ఉంటాయనే ప్రాథమిక సిద్ధాంతాన్ని వక్కాణించిన మాట నిజమే. వస్తువు జడంకాదు. మూడు గుణాలు సమాన శక్తిలో ఉన్నపుడు అది అస్థిర సమతూకంలో ఉంటుంది. ఒక గుణం మరొక గుణంపై ఆధిపత్యం చెలాయించినపుడు సమతూకం చెందటం వల్ల పదార్థం చైతన్యవంత మవుతుంది. కృష్ణుడు తెలివిగా సాంఖ్య సిద్ధాంతమైన గుణధర్మాన్ని వర్తింప చేయటం ద్వారా వర్ణవ్యవస్థకు శాస్త్రీయమైన వివరణ ఇవ్వటానికి ప్రయత్నించాడు. అయితే అలా చేయటంలో కృష్ణుడు తన తెలివి తక్కువతనాన్ని బయటపెట్టుకున్నాడు. వర్ణాలు నాలుగు ఉండగా గుణాలు మూడు ఉండటాన్ని కృష్ణుడు గ్రహించలేదు, తనకు ఎంత తెలివి ఉన్నదని భావించినా, మూడు గుణాల కంటె ఎక్కువ (అవసరం) లేని సిద్ధాంతంలో నాలుగు వర్ణాలు జోడించి సమాధానం చెప్పలేదు. హేతుబద్ధమైన వివరణగా అనిపించినప్పటికీ అది ఉత్త అసంగతమైన వివరణ. ఇది చిక్కుముడిని విడదీయదు. మరొక చిక్కుముడి వేస్తుంది. చతుర్వర్ణ సిద్ధాంతాన్ని సమర్థించుకోవటానికి బ్రాహ్మణులు ఎందుకింత తిప్పలుపడుతున్నారు?"[67]

భగవద్గీతలోని గుణకర్మలను బట్టి వర్ణాల నిర్ణయంపై అంబేద్కర్ విశ్లేషణ శాస్త్రీయమైనది. వేదాలలోని 'పురుషసూక్తం'లో మొదట వర్ణవ్యవస్థను ప్రకటించారు. వర్ణవ్యవస్థను బతికించడం కోసం వేదాల్లో వాళ్ళు అనేక వివరణలు ఇచ్చారు. మనువు నుంచి ఉద్భవించాయని, ప్రజాపతి నుంచి ఉద్భవించాయని, సోముని నుండి ఉద్భవించాయని చెప్పడానికి వేదాలు ప్రయత్నించాయి. తైత్తరేయ బ్రాహ్మణం బ్రాహ్మణులు దేవతల నుంచి, శూద్రులు అసురుల నుండి పుట్టారని చెప్తుంది. మనిషి నుండి మనిషి పుడుతాడనే శాస్త్రీయ అంశాన్ని వక్రీకరించి వర్ణాలకు మనుష్యులు పుడుతారు అని నిరూపించడం కోసం మనువాదులు ఇప్పటికీ ప్రయాసలు పడుతున్నారు. వారు వర్ణధర్మానికి ఆశ్రమధర్మాన్ని కూర్చి దాన్ని వర్ణాశ్రమ ధర్మం అన్నారు. బ్రహ్మచర్యం, గృహస్థాశ్రమం, వానప్రస్థం, సన్యాసం అని నాలుగు ఆశ్రమాలను నిర్ణయించారు. ఈ ఆశ్రమాలను బట్టి చూస్తే శరీరం ముడతలు పడిన వెంటనే సన్యాసాశ్రమం స్వీకరించాలి. ఇప్పుడు హిందు మనువాద పార్టీ బి.జె.పి లో ముఖ్యులందరు శాస్త్రప్రకారం సన్యాసంలోకి వెళ్ళవలసిన వారే. సన్యాసాశ్రమాన్ని ఈ విధంగా వివరించారు అంబేద్కర్:

"గృహస్థు తన ముడుతలు పడిన చర్మాన్ని, నెరసిన జుట్టును, మనుమలను చూడగానే అడవులకు బయలుదేరవచ్చు.

---

67. హిందూమతంలో చిక్కుముడులు,
డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు – ప్రసంగాలు, సంపుటం-4, పేజి:284.

ఈ విధంగా జీవితంలో మూడో దశ అడవుల్లో ముగించిన వెంటనే ఐహిక బంధాలను తెగతెంపులు చేసుకొని సన్యాసి వలె తన జీవితపు నాలుగవ దశ గడపవచ్చు.

ఆశ్రమ ధర్మ క్రమంలో యజ్ఞయాగాది క్రతువులు చేసి, ఇంద్రియ చాపల్యాన్ని అధిగమించి దానధర్మాదికాలతో అలసిన తరువాత సన్యాసిగా మారినవాడు మరణానంతరం అలౌకికానందం పొందుతాడు."[68]

## మనువాదం-విశ్లేషణ

పైన పేర్కొన్న ఉదాహరణలను మనుస్మృతి నుంచి ఆయన తీసుకున్నారు. మనుస్మృతి చెప్పిన ప్రకారం వర్ణానికి ఆశ్రమ ధర్మాన్ని ఎందుకు ఈనాటి హిందువులు జోడించడం లేదు అని మనం ఆలోచిస్తే మనువాదం పచ్చి అవకాశవాదంగా తేలిపోతుంది. కాలానుగుణంగా బ్రాహ్మణవాదులు తమను తాము నిలబెట్టుకోవడానికి, శ్రమరహిత జీవులుగా జీవిస్తూ శ్రమజీవులపై ఆధిపత్యం వహించడానికి ఈ వాదాలను ముందుకు తెచ్చారని ఆదిభారతీయ మేధావులు అర్థం చేసుకోవాలి. హిందూవాదం ఒక దోపిడీవాదం, దోపిడీ ఆర్థికవాదం, దోపిడీ రాజకీయవాదం. దీనికి ప్రత్యామ్నాయంగా బౌద్ధాన్ని తీసుకురావాలన్నదే అంబేద్కర్ ఆశయం. బౌద్ధం ఒక సామాజిక సాంస్కృతిక తాత్విక విప్లవ వాదం. మర్లా బౌద్ధాన్ని పునరుజ్జీవింప చేయడం వల్లే భారతదేశంలో నూత్న విప్లవానికి మనం పునాదులు వేసిన వారం అవుతామని అంబేద్కర్ భావించినట్లు, ఆ దిశగా పయనించినట్లు ధనంజయ కీర్ ఇలా చెప్పారు:

"Ambedkar now stepped up his campaign for the propagation of Buddhism. He wrote to D. Valinsinha that he had prepared a formula of certain rites called 'Dhamma Diksha Ceremony', which everyone embracing Buddhism would be required to undergo; for it was his confirmed belief that conversion of the laity was no conversion at all; it was only a nominal thing. Buddhism disappeared from India because of the wavering attitude of the laity which worshipped along with the Buddha many other gods and goddesses set up by Brahmins to destroy Buddhism. So there should be a ceremony for initiation into the Dhamma."[69]

బౌద్ధాన్ని నాశనం చేయడం కోసం హిందూమతం తన దేవుళ్ళ చేతుల్లో వున్న ఆయుధాలకు పదును పెట్టింది. సామరస్యాన్ని, సౌమరస్యాన్ని బోధించిన బౌద్ధాన్ని

68. అదే పుస్తకం, పేజి: 285.
69. Dr. Ambedkar Life and Mission, Dhananjay Keer, Page: 483.

దయారహితంగా నాశనం చేసింది. బౌద్ధాన్ని నాశనం చేసిన హిందూమతం ప్రజల జీవన విధానాన్ని మొత్తం గుడిచుట్టే తిప్పుతోంది. ఆర్థిక వ్యవస్థనంతా బ్రాహ్మణులు దేవాలయం చుట్టు తిప్పుకున్నారు. అర్థరహితమైన ఆచారాలను ప్రజల్లో వ్యాపింప చేశారని జైన మహాకవి సోమదేవ సూరి ఈ విధంగా అధిక్షేపిస్తున్నారు:

"సూర్యార్ఘ్యో గ్రహణస్నానం సంక్రాంతౌ ద్రవిణవ్యయః
సంధ్యాదేవాగ్ని సత్కారో గేహ దేహార్చనోవిధిః
నదీనద సమేద్రేషు మజ్జనం ధర్మచేతసామ్
గోపుష్టాన్తనమస్కారౌ తన్మూత్రస్య నిషేవనమ్
రత్నవాహన భూయక్ష శస్త్రకాలాదిసేవనమ్."[70]

రాచరిక వ్యవస్థల్లో మరింతగా మూఢాచారాలు ప్రబలాయి. ఈ మూఢాచారాల ప్రభావం జైనుల మీద కూడా పడి వారు పంచయజ్ఞాలకు పూనుకున్నారు. పితృదేవతలకు పిండాలు పెట్టారు. క్షురకర్మకు బదులు జుట్టు పీక్కున్నారు. సల్లేకనవ్రతంతో ప్రాయోపవేశం చేసి మరణించడం ప్రారంభించారు. రాజులు జైనం స్వీకరించినా హిందూమతంలో వున్న మూఢాచారాలను నమ్ముకొని బ్రాహ్మణుల ఆధీనంలో వుండి పోయారు. రాచరిక వ్యవస్థ హిందూ హింసావాదంగా మారిపోయింది. ఇటువంటి ఈ హింసలో భాగంగానే వారు 'బౌద్ధమతాన్ని భారతదేశం నుంచి పారద్రోలాలి' అని కృతనిశ్చయులయ్యారు. మర్లా దుఃఖాన్ని భారతదేశానికి మోసుకొచ్చారు. ఒకరి విజయం మరొకరికి అపజయమని, ఒకరి హింస మరొకరికి దుఃఖమని వీరు గ్రహించలేకపోయారు.

## ఆంధ్రలో ప్రజా ఉద్యమం

అందుకే అంబేద్కర్ మర్లా బౌద్ధాన్ని పునర్జీవింపచేయాలని ఆలోచించారు. అందుకు కార్యక్రమాన్ని కూడా రూపొందించారు. అస్పృశ్యుల దుఃఖం పోవాలంటే వీరికి బౌద్ధం తప్ప మరొక మార్గం లేదు. బౌద్ధ మార్గం ఒక సామాజిక మార్గం. దానిలోని సంఘ దృక్పథం మళ్ళీ భారతదేశాన్ని పునర్నిర్మిస్తుందని అంబేద్కర్ విశ్వసించారు. ఆ దిశలో ఆయన నిర్మాణాత్మకమైన కార్యక్రమాలను చేపట్టారు. హిందూవాదాన్ని మనం ఎదిరిస్తున్నపుడు ప్రత్యామ్నాయ తత్వశాస్త్రాన్ని రూపొందించి నప్పుడే ఇప్పటి ప్రజల్లో నూత్న జీవితానికి మార్గం ఏర్పడుతుంది. ఆంధ్రదేశంలో

70. ఆంధ్రుల చరిత్ర (ప్రాచీన, మధ్య, ఆధునిక యుగాలు), డాక్టర్ బి.యస్.యల్.హనుమంతరావు. పేజి: 183.

ముఖ్యంగా శాతవాహన, ఇక్ష్వాక రాజులు ప్రజలు బౌద్ధాన్ని అనుసరించడంతో ఆ మతాన్ని ఆదరించక తప్పలేదు. ఈ క్రమాన్ని ప్రసిద్ధ చరిత్రకారులు హనుమంతరావు ఇలా వివరించారు:

"బ్రాహ్మణ మతానికి ఎంతటి రాజాదరణ వున్నా శాతవాహన–ఇక్ష్వాకు యుగం దాక్షిణాత్య బౌద్ధమత చరిత్రలో స్వర్ణయుగమని చెప్పవచ్చు. శాతవాహన చక్రవర్తులు బౌద్ధాన్ని ఆదరించలేదు; బాలశ్రీ మినహాయించి శాతవాహన రాణులు కూడా బౌద్ధాన్ని పోషించినవారు లేరు. వాస్తవానికి ఆంధ్రదేశంలో బౌద్ధం ప్రజా ఉద్యమంగా విస్తరిల్లింది. నాటి శాసనాల వల్ల వర్తకులు, పాటకజనం, స్త్రీ జనం బౌద్ధాన్నే పోషించినట్లు, స్తూపచైత్య విహారాదులు నిర్మించినట్లు తెలుస్తున్నది. వాణిజ్య పారిశ్రామిక కేంద్రాలైన పట్టణ, నగరాల సమీపంలోనూ, రహదారుల మీద బౌద్ధ క్షేత్రాలుండడం గమనించదగింది. చర్మకారులతో సహా సామాన్య ప్రజానీకం బౌద్ధం పట్ల శ్రద్ధ వహించారు. ఇంతటి ప్రజాదరణ ఉన్నందునే బౌద్ధంపట్ల శాతవాహనులు సహనం వహించి, అప్పుడప్పుడు బౌద్ధ సంస్థలను పోషించారు. గౌతమీపుత్ర శాతకర్ణి, అతని కుమారుడు పులోమావి బౌద్ధులకు దానధర్మాలు చేశారు. అయితే, అందుకు రాజకీయాలు కారణమై వుండవచ్చు. శ్రీ యజ్ఞశాతకర్ణి నాగార్జునుని పోషించినాడని ఐతిహ్యం. శ్రీ విజయశాతకర్ణి శాసనం నాగార్జున కొండలో ఇటీవల దొరికింది. కాని, అది అసంపూర్ణమయింది."[71]

## కులాల పరిధులను చెరిపి వేసిన బౌద్ధం

భారతదేశం ఏ కాలంలో సుసంపన్నంగా ఉందని పరిశీలిస్తే అది బౌద్ధకాలమే అని అంబేద్కర్ కూడా తేల్చి చెప్పారు. బౌద్ధుల కాలంలో వ్యాపారం కూడా విస్తరించింది. మూఢాచారాలను తొలగించి విస్తృత సమాజంలో మనుష్యులు ఒక్కటిగా జీవించడానికి బౌద్ధం దోహదం చేసింది. కులాలు తమ పరిధులను దాటి తమ జీవన వ్యవస్థలను విస్తరించుకోగలిగాయి. మానవ అభ్యుదయం కొండలు, మిట్టలను దాటి ఆకాశంలోకి వచ్చిన సూర్యుడిలా ప్రకాశించింది. బౌద్ధకాలంలోనే విస్తృత సమాజాలు ఏర్పడ్డాయి. బౌద్ధ సాహిత్యాన్ని కులమత భేదాలు లేకుండా అందరూ రాశారు. పద్యరూపంలోనే కాకుండా గద్యములోనూ, పాటలోనూ తమ భావాలను వినిపించారు. హిందూ ధార్మిక గ్రంథాలు బోధించే బ్రాహ్మణవాద ధర్మాలు రహస్య పత్రాలుగా వారి భాషలోనే వారికి తెలుపుకుంటూ పోగా బౌద్ధం ప్రజలభాషలో విస్తృతంగా తన భావాల్ని ప్రచారం చేసింది. పాళీభాషలో విస్తృత సాహిత్యం బౌద్ధంలోనే వచ్చింది. పాళీభాషలో వున్న బౌద్ధసాహిత్యాన్ని చైనావారు తమ భాషలోకి విస్తృతంగా అనువదించారు. భారతదేశ భావజాలం బౌద్ధ

71. అదే పుస్తకం, పేజి: 78.

వాఙ్మయం నుండే ఇతర దేశాలకు విస్తృతంగా ప్రవహించింది. అంబేడ్కర్ ఈ విషయాలన్నింటిని సమగ్రంగా అధ్యయనం చేశారు. ఒక మతం, ఒక ధర్మం, ఒక జాతిలోని భాషని, సంస్కృతిని మరింత శక్తివంతం చెయ్యాలి గాని ఆ జాతిని నిర్వీర్య పరచకూడదు. హిందూవాదం, బ్రాహ్మణవాదం నిర్వీర్యం చేస్తూ వచ్చాయి. అంబేడ్కర్ ఈ చారిత్రక అవగాహనతోనే బౌద్ధాన్ని పునర్నిర్మించ దలచారు. దళితులు తమ జీవన వ్యవస్థల్ని తాత్వీకరించు కోవాలంటే తప్పకుండా బౌద్ధ అనుయాయులు కావాలని, హిందూ మతాన్ని సంపూర్తిగా వదిలిపెట్టాలని అంబేడ్కర్ తలచారు.

## బౌద్ధ వాఙ్మయాన్ని తగుల బెట్టిన హిందూ హింసావాదులు

హిందూ హింసావాదులు బౌద్ధసాహిత్యాన్ని తగులబెట్టారు. ఎంతో బౌద్ధసాహిత్యం వారి ద్వేషాగ్నిలో దగ్ధమైంది. బౌద్ధయుగం ఎపుడు, ఎక్కడ ఆవిర్భవించినా, బౌద్ధాన్ని ఎవరు పునరుద్ధరించినా ఆ యుగాన్ని, ఆ వ్యక్తిని అంతం చెయ్యడానికి హిందువులు ఎంత కిరాతకం చేయటానికైనా సంశయించరు. అశోకుడి తరువాత మౌర్య సామ్రాజ్యం అంతరించడానికి వీరే కారణమని ఎ.ఎల్.భాషం ఇలా పేర్కొన్నారు:

"The manual of politics by Chanakya describes a purely Brahman society; and it may perhaps not be too hazardous to infer from this fact that the first rise of the Maurya dynasty may have marked an attempt to restore the Brahman power and so check the rising influence of the heterodox communities. If so, this policy was certainly abandoned by Asoka whose zeal for Buddhism may have been one of the main causes for the downfall of his great empire immediately after his death."[72]

## హిందూ వాదం - బానిసత్వం

అశోకుడు బ్రతికున్న కాలంలో బ్రాహ్మణులు తలలు వంచి జీవించారు. ఆయన మరణించిన వెంటనే వాళ్ళు తలలను ఎత్తారు. బ్రాహ్మణవాదంలో ప్రధానాంశం పునరుద్ధరణవాదం. వారు తమకు అవకాశం లేనపుడు తలలు వంచి వుంటారు. తమకు అవకాశం వచ్చినపుడు ఇతరుల తలలను తునుమాడుతారు. దయారహితంగా ప్రవర్తిస్తారు. ఈ వెసులుబాటు ఉండటం వల్లనే బ్రాహ్మణవాదాన్ని క్షత్రియులు తమ భుజానికెత్తుకున్నారు. బ్రాహ్మణవాదం వున్న చోట ప్రజాస్వామ్యం వుండదు. బౌద్ధం ప్రజాస్వామ్య బద్ధమైన మతం. బుద్ధుడు బోధించిన ఈ మతాన్ని ప్రజాసమూహాలు

72. Bhimrao Ramji Ambedkar - A study in social democracy, G.S.Lokhande, Page:89.

స్వేచ్ఛగా ఆ మతాన్ని స్వీకరించే అవకాశాన్ని కలిగివున్నాయి. హిందూ పునరుద్ధరణవాదులు ఇపుడు బౌద్ధుల్ని, క్రైస్తవుల్ని శుద్ధిచేసి తమ మతంలోకి తిరిగి తీసుకుంటున్నారు. తమ మతం నుండి వెళ్ళిపోతున్నారని, మత సంఖ్యని పెంచడమే కాని హిందూమతంలో వున్నవారికి సమానంగా హక్కులు కలిగించే బాధ్యతను వీరు స్వీకరించరు. అక్కడ కుల భావమే పునరుద్ధరించబడుతుంది. కర్మభావాన్ని వారి మెదడుల్లో నాటి 'మా జీవితం ఇంతే' అనే భావాన్ని కల్గిస్తుంది. ఈ హిందూ పునరుద్ధరణవాదాన్ని అంబేద్కర్ ఎదుర్కొన్నారు. హిందూ పునరుద్ధరణ వల్ల దళితులకు ఏమీ పురోగమనం వుండదని ఆయన తేల్చి చెప్పారు. 'ఆ మతం మళ్ళీ వెనక్కు తీసుకెళ్ళి పాత ఊబిలోనే మనల్ని కూరుస్తుంది' అని ఆయన ఉద్బోధించారు. చైనాలో, జపాన్‌లో అభివృద్ధి చెందిన బౌద్ధం గొప్ప స్వభావాన్ని ఆయన భారతీయులకు తెలియ చెప్పారు. ఒక దళితులకే కాక బి.సి, ఓ.బి.సిలకు, ఇతర సామాజిక తెగలకు కూడా ఆయన హిందూమత పునరుద్ధరణ ప్రమాదాన్ని గూర్చి హెచ్చరించారు. హింసని, నియంతృత్వాన్ని, అణచివేతని, దారిద్ర్యాన్ని దావానలంలా హిందూవాదం ఎలా రగిలిస్తుందో ఆయన విశ్లేషిస్తూ వెళ్ళారు. 1954 డిసెంబరు మూడవ వారంలో అప్పటి భారతదేశ అధ్యక్షుడు డా॥రాజేంద్రప్రసాద్ కాశీలో బ్రాహ్మణ పురోహితుల పాదాలు కడిగిన సంఘటననే ఆయన పేర్కొన్నారు. హిందూవాదం మనిషిని ఎంత బానిసత్వంలోకి తీసుకెళుతుందో, మనిషి వ్యక్తిత్వాన్ని ఆచారాలకు, నమ్మకాలకు ఎలా తాకట్టుపెడుతుందో, మనిషిని అత్యున్నత స్థానం నుంచి అథోగతికి ఎంత దిగజారుస్తుందో ఆయన ఈ సందర్భంగా వివరించారు.

## అంబేడ్కర్ బౌద్ధం - దళితుల పాఠశాల

అంబేద్కర్ బౌద్ధ పునరుజ్జీవనానికి పూనుకోవడం ఒక చారిత్రాత్మక మలుపు. దాన్ని ఈనాటికైనా దళిత బహుజనులు గుర్తించాల్సి వుంది. బౌద్ధాన్ని ఒక మతంగా కాకుండా ఒక సామాజిక, రాజకీయ, ఆర్థిక ఉద్యమంగా మనం చేపట్టవలసివుంది. అంబేద్కర్ బౌద్ధ ధర్మసూత్రాల్ని ఈనాటి సమాజానికి అనుగుణంగా మలిచే క్రమంలో ఆయన ఎంతో శిల్పపరమైన కృషిచేశారు. మరీ ముఖ్యంగా 'బుద్ధుడు అతని ధర్మం' పుస్తక రచనలో ఆయన చేసిన కృషి అపారమైంది. బౌద్ధాన్ని పాతవాసనల నుండి విడగొట్టి ఒక నూత్న రూపాన్ని తీసుకురావడానికి ఆయనచేసిన కృషిని ధనంజయ్ కీర్ ఇలా వర్ణించారు:

"The type-script of the book on Buddha and Buddhism was corrected and recorrected several times. The para-

graphs were arranged and rearranged, numbered and renumbered several times; and cut away and pasted at their proper places. Sometimes a whole chapter was recast. It was a tremendous task, which his honorary private secretary Nanak Chand Rattu and his colleague Parkash Chand had to perform for a month, Rattu never having his meals before midnight."[73]

అంబేడ్కర్ బౌద్ధం మీద చేసిన రచనలు దళితులకు పాఠ్యగ్రంథాలు. ఆయన అంత క్లిష్టమైన సూత్రాలను దళితుల నాలుకల మీదకి ప్రవహించేటట్లు చేయగలిగారు. అందుకు ఆయన చేసిన శ్రమ జ్ఞాన సంపన్నమైంది. దళితులు తాము ప్రతిభావంతులు కావాలంటే విద్యావంతుల నుంచి జ్ఞాన సంపన్నులుగా రూపొందవలసిన అవసరం వుంది. తిండి, బట్ట, ఆహారసేకరణ, నివాసం, వినోదం వరకే పరిమితమైతే, సమాజాన్ని ముందుకు తీసుకెళ్ళే మేథోశ్రమకు దూరమైతే వారిని మేథో అలసత్వం ఆవరిస్తుంది. మేథస్సు నిత్య అధ్యయనం వల్లే చేకూరుతుంది. అంబేడ్కర్ బుద్ధుని జీవితాన్ని ఎంత అధ్యయనం చేశారో ఆయన సిద్ధాంతాన్ని కూడా అంతే పరిశోధించారు. అప్పటికే అది ప్రపంచ మతం. అంబేడ్కర్ బౌద్ధాన్ని గురించి చెప్తూ దేవుడు, దెయ్యం, పూజారి, మత గ్రంథం, దేవాలయం మొదలైన మత సామాగ్రిలేని నైతిక జీవనవిధానమే బౌద్ధం అంటారు. అల్డస్ హక్సలీ బౌద్ధం విశిష్టతను వివరిస్తూ "Alone of all the great world religions, Buddhism made its way without persecution, censorship or inquisition" అని అన్నారు. బౌద్ధం ప్రపంచ దర్శనంగా విస్తరించడానికి కారణం దానిలోని మానవతా అంశం. మానవత్వానికి వ్యతిరిక్తమైన ప్రతి అంశాన్ని బుద్ధుడు చర్చకు పెట్టాడు.

## అంబేడ్కర్ తర్కం

అంబేడ్కర్ తర్కం వేదాంత పరమైంది కాదు. తత్వశాస్త్రంలోని మౌలిక విధానాల్ని అంబేడ్కర్ చర్చించారు. అంబేడ్కర్ సామాజిక వాస్తవానికి, సామాజిక గౌరవానికి ఎంతో విలువిచ్చారు. జీవితం హేతుబద్ధమైందని, తర్కబద్ధమైందని ఆయన నమ్మారు. స్నేహితులకి ఆయన ఒక తాత్వికుడుగానే కనిపించారు. వారికి అంబేడ్కర్ 'హిందూమతం పిడికిలి నుండి బయటపడే వరకు మీకు విముక్తిలేదు' అని స్పష్టంగా చెప్పారు. ఈ విషయాన్ని చెప్తూ లోఖాండే ఇలా విశ్లేషించారు:

"Then one day came the news of Dr.Ambedkar exhorting his fellowmen not to serve under the Police Patil, not to beg, not to collect animal excreta, not to eat carcass, not to

73. Dr. B.R.Ambedkar Life and Mission, Page: 488.

believë in the Hindu religious books such as, Ramayana and Mahabharata, and not to perform 'Satyanarayan Puja' and so on. Ambedkar also asked his followers to give up Hinduism and embrace Buddhism, the one true secular religion free from the supernatural trappings characteristic of all religions, monotheist or pantheist. What a tremendous impact this exhortation of Dr.Ambedkar had on the minds of his followers can be easily imagined. Even the proud Watandar was touched by Ambedkar's appeal and he along with a number of his relatives and friends travelled all the way to Nagpur and embraced Buddhism in the presence of their leader, friend, philosopher and guide. From then on they started giving education to their children in order to prepare them for jobs and professions other than the traditional ones." [74]

దళితుల జీవన విధానాల్లో దాగివున్న హిందూ ఆచారాలను, హిందూ భావజాలాన్ని అంబేడ్కర్ ఆనాడే ఎద్దేవా చేశారు. "ఏ మతం అయితే మిమ్మల్ని బానిసలుగా వుంచిందో ఆ మతం సాంప్రదాయాల్ని, ఆచారాల్ని మీరు పాటిస్తున్నారంటే మీరు తప్పకుండా వర్ణవ్యవస్థని సమర్థిస్తున్నట్టే. దాని నుండి వచ్చే అస్పృశ్యతను మీరు కూడా సమర్థిస్తున్నట్టే" అని అంబేడ్కర్ స్పష్టీకరించారు. అంబేడ్కర్ దళితుల జీవితంలోని ప్రతి కోణాన్ని అధ్యయనం చేశారు. దళితుల ఆత్మగౌరవం ప్రదీప్తం చెందాలంటే తప్పక వారు హిందూమతాన్ని వదిలిపెట్టాలని నిక్కచ్చిగా చెప్పారు.

## రాజ్యాధికారం కీలకం-అంబేడ్కర్

అంబేడ్కర్ తాత్విక అంశాన్నే కాకుండా రాజకీయ అంశాన్ని కూడా బాగా విశ్లేషణ చేశారు. 'మొత్తం ఆర్థిక వ్యవస్థని నియంత్రించే రాజకీయ అధికారాన్ని ఇతరుల చేతిలో పెట్టి మనం మన జీవితాలను ముందుకు తీసుకెళ్ళలేము' అని ఆయన నొక్కి చెప్పారు. సామాజికంగా అణగదొక్కబడిన వర్గాలకు రాజకీయంగా అధికారం వచ్చేవరకు విముక్తి లేదని ఆయన చాటి చెప్పారు. ఆయన మరీమరీ చెప్పిన ఈ సత్యాన్ని లొఖాండే ఇలా వ్రాశారు:

"Dr. Ambedkar considered that unless the Indian people secure political power and this political power concentrates in the hands of the socially suppressed sections of the Indian

74. Bhimrao Ramji Ambedkar-A study in social democracy, G.S.Lokhande, Page: 175.

society, it is not possible to completely wipe out all social, legal and cultural disabilities, from which this section suffers."[75]

రాజకీయ అధికారం బహుజనులకు కీలకమైందనే విషయం అంబేద్కర్ ఆనాడే వెల్లడించారు. ఆయన దార్శనికతలోని మౌలిక అంశాల్లో రాజకీయ అధికారం కూడా కీలకమైంది. ప్రజాస్వామ్య దేశాల్లో రాజకీయ అర్థశాస్త్రం ఒక నియంత్రణ శక్తిగా ముందుకు వస్తుంది. ఈ దశలో అణగద్రొక్కబడిన జాతులు తమ రాజకీయ శక్తిని అగ్రకులాల వారికి ధారబోసి వారిని ఆర్థికంగా అడుక్కోవడం ప్రారంభించినట్లైతే ఆర్థిక సంస్కరణలను క్రిందవారికి భిక్షగా ఇచ్చి రాజకీయ అధికారం వల్ల కలిగే అన్ని సౌకర్యాలను అగ్రకులాలు అనుభవిస్తాయని ఆయన విశ్లేషించారు. అంబేద్కర్ జీవితంలో రెండవదశ రాజకీయాల వైపు నడిచిందని 'సోషల్ ఫిలాసఫీ ఆఫ్ అంబేద్కర్' లో డి.ఆర్.జాతవ విశ్లేషించారు:

"About the year 1930 begins the second period of his life, in which, he reconstructed his thought in the light of the political situation in the country. He asserted, along with social reform, the urgency of political awakening, because of the grovelling condition of the servile classes. He encouraged these classes to care more for their 'material good' than for 'spiritual food'. For they did not get 'food to eat', 'clothes to wear', 'opportunities for educating their children', and 'medical help', for want of money. They should, therefore, be watchful of the 'political gains' and must develop their 'strength' and 'struggle' for gaining 'material advancement' in life."[76]

## రాజ్యాధికారంపై - అంబేద్కర్ ఆలోచన

హిందూ రాజకీయవాదులు కూడా రాజకీయ అధికారాన్ని ముఖ్య సాధనంగా మొదటి నుండి భావించారు. ఆ వైపుగా వారి ప్రయాణాన్ని కొనసాగిస్తున్న రోజుల్లోనే అంబేద్కర్ దళితుల రాజకీయ చైతన్యాన్ని మెరుగు పరుస్తూ వచ్చారు. అధికారం అనేది అనేక విషయాలపై పట్టుకలిగి వుంటుంది. ముఖ్యంగా పరిపాలనా విభాగాల్లో వున్న ప్రభుత్వ అధికారులు రాజకీయ అధికారం వున్న వారు చెప్పినట్టే చేస్తారు. అనుకూల అధికారులను రాజకీయ నాయకులే తమ ప్రాంతాలకు తెచ్చుకున్న సందర్భాలు వున్నాయి. ఒకవేళ వాళ్ళు స్వతంత్రంగా వ్యవహరిస్తే ఎక్కడ ట్రాన్స్‌ఫర్లు

75. Ibid, Page: 179.
76. Social Philosophy of B.R.Ambedkar, D.R.Jatava, Page: 17.

చేస్తారో, ఎక్కడ అణచివేస్తారో అని ఎక్కువ మంది అధికారులు రాజకీయ అధికారానికి లోబడి వుంటారు. వారు రాజకీయ నాయకులకు భయపడే చట్టాలను అమలు చేయడం లేదు. వారికున్న అనేక వసతులు ఎక్కడ లేకుండా పోతాయో అని వారు అభద్రతా భావంలో రాజకీయ అధికారానికి తమ శిరస్సులు వంచుతారు. రాజకీయ నాయకులకు లోబడి బతుకుతారు. ఈ విధంగా ప్రభుత్వ యంత్రాంగం రాజ్యాధికారానికి బానిసగా వున్నప్పుడు చట్టాల అమలు జరగాలంటే రాజ్యాధికారాన్ని దళితులు సొంతం చేసుకోవాల్సిన అవసరం వుంది. రాజకీయ వెనకబాటుతనం జాతిని నిర్వీర్యం చేస్తుంది. వెనుకబడిన కులాలను అగ్రకులాలకు తాకట్టు పెడుతుంది. ఈ వెనకబాటుతనమే క్రింద కులాల మానవ హక్కులను కాలరాయడానికి అవకాశం యిచ్చింది. మరీ ముఖ్యంగా హిందూ రాజకీయ అధికారంలో మనుస్మృతి యొక్క ప్రభావం బలంగా వుంటుంది. హిందువులు రాజ్యాధికారంలో వున్నంత వరకు వాళ్ళు మనుస్మృతినే ఆచరణలో పెడతారు. ఈ నేపథ్యంలోనే అంబేద్కర్ ప్రత్యేక నియోజక వర్గాలను డిమాండ్ చేసారని ప్రముఖ మేథావి జాతవ ఇలా అన్నారు:

"When the idea of social reform could not get much support, Dr. Ambedkar thought that the social sufferings of the servile classes were as horrible as their political backwardness; and they could not be eliminated, unless a 'separate electorate' was granted to them. In theory, separate electorate meant the political separation of the servile classes from the rest of the so-called high caste Hindus." [77]

రాజకీయ అధికారాన్ని చేతిలో పెట్టుకున్న పార్టీలు అమలు చేస్తున్న బూటకపు సామాజిక సంస్కరణలు క్రింది కులాల్ని భావజాల పరంగా అణగద్రొక్కుతున్నాయి. క్రింద కులాలు ఓటు విలువ తెలుసుకొని 'మన ఓటు మన వారికే వేసుకోవాలి' అనే స్పృహ రావాలంటే రాజకీయ చైతన్యం ఆ కులాల్లో పెరగాల్సిన అవసరం వుంది. మొదట ఉద్యోగవర్గం, విద్యార్థులు, మేథావులు ఈ వాస్తవాన్ని ఆలోచించినట్లైతే సామాన్య ప్రజలు వీరి ద్వారా ఈ మూలాన్ని గుర్తిస్తారు. 'రాజకీయ అధికారం మొత్తం మన జీవన గమ్యాన్ని నిర్దేశిస్తుంది' అనే చైతన్యం ముఖ్యం. ఓటును అమ్ముకోవడం, తాత్కాలిక ప్రయోజనాలకు ఓటును అగ్రకులాలకు తాకట్టు పెట్టడం వల్ల రాజ్యాంగం ప్రసాదించిన హక్కులన్నీ వీరు పోగొట్టుకుంటున్నారు. డా॥బి.ఆర్ అంబేద్కర్‌కి గాంధీతో ఈ సమస్యపైనే వైరుధ్యం వచ్చింది. అంబేద్కర్ ఎంత ఉన్నతస్థితిలో వున్నా అస్పృశ్య కులాల హక్కుల కోసమే ప్రధానంగా ఆయన ఆలోచించారు, పరితపించారు.

77. Ibid, Page: 17.

తరతరాలుగా అణగద్రొక్కబడినవారు, ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తూ ఎలా వెళ్ళాలో ఆయన ఈ జాతికి నేర్పారు. అనేకసార్లు వాళ్లు తప్పటడుగులు వెయ్యడమే కాక కుప్పకూలిపోయారు కూడా. అయినా అంబేడ్కర్ 'భవిష్యత్తు మీదే' అని ధైర్యం చెప్తూ అస్పృశ్యులను ముందుకు నడిపిస్తూ వచ్చారు.

## అంబేడ్కర్ సామాజిక రాజకీయ శాస్త్రం

హిందూ సామాజిక అంతరాలను పూడ్చడానికి కూడా రాజకీయ అధికారం అవసరమని ఆయన భావించారు. ఈ సందర్భంగా ఆయన హిందూ రాజకీయ నాయకులతో విభేదానికి దిగారు. దళితుల సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కుల సాధనలో ఆయన వాదన పదునెక్కింది. ఈ క్రమంలో ఆయన ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించారని జాతవ ఇలా విశ్లేషించారు:

"When the actual plan of Dr.Ambedkar's social and political reforms could not reach the level of success, this evoked in him an intensive feeling of revolt against the Hindu social order and he came in sharp conflict with Gandhiji and others. Soon, the leader of the Untouchables became a target of criticism, but he did not lose his courage and conviction and sought to find some other alternative for removing the ills of his people. He felt that his approach lacked mass appeal. Naturally, a feeling grew in him to discard the one-sided approach and to start a movement in the interests of both, the untouchable classes in particular and the masses in general."[78]

అణగారిన సమాజాల నుండి ఔన్నత్యం పొందవలసిన జాతులు అనేక కోణాల్లో, రంగాల్లో వెనకబడి వున్నాయి. అందుకే అంబేడ్కర్ రాజకీయ సిద్ధాంతాలను, బోధనలను ముమ్మరం చేశారు. ఎన్నో వేల సభల్లో ఆయన మాట్లాడారు. తరగతులను నిర్వహించారు. పత్రికల్లో వ్యాసాలు రాశారు. చర్చల్లో పాల్గొన్నారు. గ్రంథాలను రచించారు, పార్టీలను నిర్మించారు. మంతనాలు జరిపారు. గాంధీ, పటేల్, నెహ్రూ, డాంగే, లోహియా, జిన్నా వంటి నాయకులందరితో అనేక సందర్భాల్లో చర్చలు చేశారు. ఆయన తన రాజకీయ పోరాటంలోని సామర్థ్యం అంతా 'పూనా ఒడంబడిక'లో చూపించారు. ఆయన డిమాండ్ చేసిన ప్రత్యేక నియోజక వర్గాలు ఏర్పడి వుంటే భారతదేశం పరిస్థితి,

78. Ibid, Page: 18.

చరిత్ర ఈనాడు ఇలా వుండేది కాదు. వాటి ఏర్పాటును గాంధీ అడ్డుకున్న తరువాత రాజకీయ రంగంలో దళితులు మోసానికి గురయ్యారని అంబేద్కర్ బాధపడ్డారు. అగ్రకులాల మీద ఆధారపడి వుండటం వల్ల వాటికి తొత్తులైన వారే పార్టీల్లో సీట్లు పొందే ప్రమాదం వుందని, మిగిలిన కులాలను కలుపుకొని కొత్త పార్టీని నిర్మించవలసిన అవసరం దళితులకు వుందని అంబేద్కర్ అప్పుడే చెప్పారు. జాయింట్ ఎలక్టొరేట్స్ (సంయుక్త నియోజక వర్గాలు) వల్ల దళితుల స్వభావం ఆధారితంగా మారుతుందని గుర్తించిన అంబేద్కర్ దళితులు బి.సిలతో కలసి సొంతపార్టీ పెట్టవలసిన అవసరాన్ని బోధించారు. సామ్యవాద ప్రజాస్వామ్యం ఎంత అవసరమో సామాజిక ప్రజాస్వామ్యం కూడా అంతే అవసరమని, రాజకీయ అధికారం ప్రజల్లో సామాజిక అసమానతలను తొలగించాలని అంబేద్కర్ సిద్ధాంతీకరించారు. రాజకీయ సంస్కరణల కంటే భారతదేశంలో సామాజిక సంస్కరణలకు అధిక ప్రాముఖ్యత వుందని, ఈ సమస్యను భారతీయ కమ్యూనిస్టులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆనాడే అంబేద్కర్ స్పష్టంగా చెప్పారు.

కమ్యూనిస్టులు భారతీయ సమాజాన్ని కులం పునాదుల నుండి అర్థం చేసుకోకపోవడం వారి భావ దారిద్ర్యానికి నిదర్శనమని అంబేద్కర్ నొక్కి వక్కాణించారు. అందుకే అంబేద్కర్ భారతదేశంలో రాజకీయ పునర్నిర్మాణం ఎంత అవసరమో తాత్విక విప్లవం కూడా అంతే అవసరమని నొక్కి వక్కాణించారు. ఆయన బౌద్ధ సాహితీ అధ్యయనం నుంచి ఎన్నో కొత్త వెలుగులను బయటికి తీసి హిందూ సమాజానికి ప్రత్యామ్నాయాన్ని ప్రతిపాదించారు. ముఖ్యంగా సామాజిక వ్యక్తిత్వానికి అంబేద్కర్ బౌద్ధవాద సూత్రాలను అన్వయించారు. తన జీవితాన్ని బుద్ధుని అంత ఉదాత్తంగా తీర్చిదిద్దుకొని ఆయన తనను ఆధునిక సమాజానికి సమర్పించుకున్నారు.

## హిందూ మత సంకెళ్ళు

భారతీయ సమాజంలో మనిషి మీద ఆర్థిక అంశాలకంటే బలంగా మతం ప్రభావం వుందనీ, హిందూ మతం సంకెళ్ళను బౌద్ధమతం తెంచివేస్తుందని, అందువల్ల రాజకీయ ఉద్యమానికి ఎంత ప్రాధాన్యత వుందో తాత్విక ఉద్యమానికి అంతే ప్రాధాన్యత వుందని ఆయన అభిప్రాయం. ఈ విషయాన్ని ఆయన అనేక సందర్భాల్లో నొక్కి వక్కాణించారు. 1951 డిసెంబర్ 23న 'స్టేట్స్‌మెన్' వార్తాపత్రికలో వచ్చిన ఆయన అభిప్రాయాన్ని క్రోడీకరిస్తూ 1947కీ, 1951కి ఆయనలో వచ్చిన పరిణామాన్ని డి.ఆర్.జాతవ ఇలా వ్యక్తీకరించారు:

"The last, but not the least, phase of the evolution of Dr. Ambedkar's thought, mainly associated with rational insight and empirical approach to life may be said to have started about the year, 1947; and by 1951, there developed in his mind a strong feeling that social emancipation and political aspiration must be subordinated to religious reform. So he entirely turned to the religious awakening of his people. He found refuge in the Buddha's Dhamma as a real remedy for the ills of all people in Indian society and he wished to incorporate social and political reforms in his synthetic and comprehensive religious programme."[79]

("సిద్ధాంత పరిణామ క్రమంలో అంబేద్కర్ జీవితంలో హేతుబద్ధ జ్ఞానదృష్టి, అనుభవవాద దృక్పథాలకు సంబంధించిన చివరి దశ 1947లో ప్రారంభమైంది. 1951లో సామాజిక విముక్తి, రాజకీయ లక్ష్యాల కంటే మత సంస్కరణపైనే ఎక్కువ కేంద్రీకరించాలనే బలమైన అభిప్రాయం ఆయనకు కలిగింది. అందుకే తన ప్రజలలో మత చైతన్యం కలిగించడానికి మొత్తం దృష్టి సారించారు...భారత ప్రజలందరూ ఎదుర్కొంటున్న సమస్యలకు వాస్తవ పరిష్కారం బుద్ధుని ధమ్మమార్గంలోనే వుందని ఆయన విశ్వసించారు. అందుకే ఆయన తన సృజనాత్మక, సమగ్ర మత కార్యక్రమంలోకి సామాజిక, రాజకీయ సంస్కరణలను చొప్పించడానికి ప్రయత్నించారు.")

తాత్విక జిజ్ఞాస, తత్వశాస్త్రం మనిషి మెదడుకు పదును పెడుతాయని అంబేద్కర్ నమ్మారు. తత్వశాస్త్రం మానవ జీవన విధానాన్ని పరివర్తనకు గురిచేస్తుంది. మనిషిని మానసికంగా బలిష్టం చేస్తుంది. హిందూ మతవాదుల్లో తాత్విక జిజ్ఞాస మృగ్యం. తాత్విక బలం లేకపోవడం వల్ల వర్ణవ్యవస్థమీద ఆధారపడాల్సి వస్తుంది. అంబేద్కర్ ఈ తత్వజిజ్ఞాసను బౌద్ధం నుండి స్వీకరించారు. భారత సమాజ పరివర్తనకు మూలభూతమైన బౌద్ధాన్ని ఒక విప్లవంగా అంబేద్కర్ భావించారు. విప్లవం అంటే పరిణామం. సామాజిక, మానసిక పరిణామానికి దారితీయటాన్ని మనం విప్లవం అంటాం.

## మానసిక విప్లవ ప్రబోధం

దళితుల్లో మానసిక విప్లవం ఎంతో బలంగా రావలసివుంది. బ్రాహ్మణవాదాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్న బౌద్ధం తప్పకుండా దళితుల్ని మానసిక బానిసత్వం నుంచి

79. Ibid, Page: 19.

విముక్తి చేస్తుందని అంబేద్కర్ విశ్వసించారు. ఈ క్రమంలోనే డి.సి.విజయవర్ధన్ 'ది రివోల్ట్ యిన్ ది టెంపుల్' గ్రంథంలో బ్రాహ్మణవాదాన్ని బౌద్ధం ఎలా ఎదుర్కొందో ఇలా చెప్పారు:

"It is said that the Buddha liberated man from the domination of Priests, 'from the idea of institutionalized mediation between man and God, and from the spiritual and liturgical dogmatism of priesthood. By rejecting the caste system, the Buddha became the greatest social reformer of his age. His teachings were directed to all men, and not to a given caste or group. He opposed the blood sacrifice of animals which was characteristic of Brahmanism.' "[80]

బౌద్ధం బ్రాహ్మణవాదంపై తిరుగుబాటు జెండా ఎగురవేసింది. ఆ స్థాయిలో ఆధునిక కాలంలో బ్రాహ్మణవాదంపై తిరుగుబాటు చేశారు అంబేద్కర్. దళితుల్లో చాలా మంది ఉద్యోగస్తులు అయిన తరువాత హిందూ సాంప్రదాయాల మత్తులోకి దిగజారుతూ, హిందూ పౌరోహిత సాంప్రదాయాన్ని ప్రోత్సహిస్తున్న సందర్భాలు అనేకం వున్నాయి. దళితుడు బౌద్ధుడిగా మారినట్లైతే అతనికి పరిపూర్ణ మానవత్వం వస్తుంది. అతనిలో తాత్విక జిజ్ఞాస పెరుగుతుంది. 'నేను నా కుటుంబం' అనే పరిధిలో నుంచి సామాజిక జీవనం, సామాజిక వ్యక్తిత్వం వైపు దళిత ఉద్యోగులు, విద్యార్థులు మళ్ళవలసిన చారిత్రక అవసరం వుంది. సమాజాన్ని మార్చాలంటే ముందు విద్యావంతులే ఆ పనికి పూనుకోవాలి. విద్యంటే అంబేద్కర్ దృష్టిలో అక్షరవిద్య కాదు. అది సామాజిక విద్య. 2500 సంవత్సరాల క్రిందటి సమాజంలో సంక్లిష్ట పరిస్థితుల నుంచి బౌద్ధం పుట్టింది. అంత కంటే జటిలమైన పరిస్థితుల్లో ప్రస్తుత దళితుల జీవన వ్యవస్థ వుంది. వందకి ఇరవై మంది ప్రస్తుత రిజర్వేషన్ల వల్ల వెసులుబాటు పొందినా మిగిలినవారు పాత జీవితాన్నే గడుపుతున్నారు. ఆ జీవితం నుంచి వారిని బయటకి తీసుకురావాలంటే బలమైన తాత్విక ఉద్యమం ఈనాటి అవసరం. బౌద్ధం ప్రపంచ మతంగా ఎదగడానికి కారణం దానిలో దాగివున్న మానవతా అంశం. బౌద్ధం మీద ఎంతో కృషి చేసిన ట్రెవర్లింగ్ 'ది బుద్ధా' గ్రంథంలో బౌద్ధం ఒక తత్వశాస్త్రమని ఇలా పేర్కొన్నారు:

"Thus, in one sense of the word 'religion', denoting beliefs and practices connected with spirit-beings, Buddhism

80. The Buddha And Karl Marx, Dr.D.R.Jatava, Page: 2.
(The Revolt in the Temple, D.C.Vijayavardhan, Page: 76)

was in origin not a religion, but a non-religious philosophy. In the other, more sophisticated meaning of the word 'religion', which indicates awareness of that which is sacred, that which sanctions every individual existence, Buddhism in its Asian setting remains in certain respects what it was in origin, a way of attempting to restructure human consciousness and the common life of men in accordance with the nature of what it conceives to be the sacred reality."[81]

## కుల చట్రాన్ని బిగిస్తున్న వివాహ పద్ధతి

ఒక సమాజం నుండి మరొక సమాజానికి మారుతున్నపుడు మనం కొన్ని సూత్రాలను పాటించాలి. హిందూ సమాజం నిరంతరం వర్ణతత్వాన్ని, కులతత్వాన్ని బోధిస్తుంది. ముఖ్యంగా వీటిని వివాహంలో చెక్కుచెదరకుండా ఆచరింప చేస్తుంది. వీటిని క్రింద కులాల ప్రజలు కూడా ఆచరిస్తున్నారు. అందుకే దళితులు తమ కులచట్రాన్ని దాటలేకపోతున్నారు. కులం మళ్ళీ వీళ్ళని హిందూ సమాజంలోకి, హిందూ విశ్వాసంలోకి, నిర్వీర్యతలోకి, నిర్ప్రాణతలోకి నెట్టివేస్తుంది. కులం ఒక సంకుచిత భావం. కులం నుంచి బయటపడాలంటే మానవుడు, మానవ సమాజాలు తమను తాము చారిత్రకంగా వివేచించుకొని, విస్తృత సమాజంలోకి పరివర్తితం కావడం కోసం వేగిర పడవలసి వుంది. అందుకు అంబేద్కర్ బౌద్ధాన్ని ఒక సంస్కరణ వాదంగా కాకుండా ఒక సామాజిక విప్లవవాదంగా స్వీకరించారు. ఇప్పటికీ కమ్యూనిస్టులు అర్థం చేసుకోలేని ఈ గతితర్కం అంబేద్కర్‌ని అంచనా వేయడంలో వారి వెనుకబాటు తనాన్ని మనకు చూపిస్తూనే వుంది. ఒక కమ్యూనిస్టు ఆర్థిక సంస్కరణలను కోరుకుంటున్నాడు గాని జీవిత విధానంలో నూత్నమైన మార్పుకోసం హిందూ బ్రాహ్మణవాదాన్ని ఎదిరించలేకపోతున్నాడు. తన కుటుంబంలో పుట్టుక, పెండ్లి, మరణం వంటి సందర్భాలను అనివార్యంగా అతను హిందూ సాంప్రదాయక చట్రంలోనే ఆచరిస్తున్నాడని అర్థం చేసుకోలేక పోతున్నాడు. తన భార్య, పిల్లలు హిందువులుగా జీవిస్తున్నపుడు తానొక్కడు మార్క్సువాద విప్లవకారుడిగా జీవించడం కపటత్వమని హిందూ కమ్యూనిస్టులు తెలుసుకోలేక పోతున్నారు. మార్క్సిస్టు ఆర్థికవాదానికి బౌద్ధ తాత్వికవాదాన్ని మనం కలుపుకున్నట్లైతే ఆసియా ఖండంలోని విప్లవాలకు ఒక స్పష్టత ఏర్పడుతుంది అని ఇప్పటికైనా మార్క్సిస్టు విప్లవకారులు గుర్తించవలసిన అవసరం ఎంతైనా వుంది. ఒకపక్క పెట్టుబడిదారీ సామ్రాజ్యవాదాన్ని, మరొక ప్రక్క బ్రాహ్మణవాద

81. The Buddha, Trevor Ling, Page: 22.

వర్ణవాదాన్ని జంటగా ఎదిరించాలి అంటే తప్పకుండా బౌద్ధ తాత్విక విప్లవాన్ని మార్పువాదులు జోడించుకోవాల్సిన అవసరం వుంది.

## హిందూమతం నుండి బయటపడని బి.సిలు

ఆదిశంకరాచార్యుల హిందూ పునరుద్ధరణవాదం బి.సి కులాల్లోకి బాగా ప్రవహించింది. దానివల్ల వాళ్ళు మౌఢ్యభావజాలంలో మరింతగా కూరుకుపోయారు. వారిలో క్రింది కులాలు హిందూ భావజాలంలోనే బలంగా వున్నాయి. హిందూమతాన్ని పోషిస్తున్న వారిలో కూడా బి.సిలే ప్రధానంగా వున్నారు. హిందూమతం అస్పృశ్యుల్ని ఒక రకంగా అణగద్రొక్కితే, బి.సిల్ని మరొక రకంగా అణగద్రొక్కింది. ఇంటాబయటా అణచివేతలో బి.సిలు ఒక బానిస వర్గంగా మూడు వర్ణాలకు పనిచేస్తూ వచ్చారు. ఇప్పటికీ మానసిక బానిసత్వంలో వీరు మగ్గిపోతున్నారు. స్వాములు, బాబాలు, అమ్మలు, సన్యాసులు, మఠాధిపతులు, పీఠాధిపతులు వీరి మూఢనమ్మకాలను ఆసరా చేసుకొని జీవిస్తున్నారు. వీరిలో హేతువాద దృక్పథం పూర్తిగా కొరవడింది. కులచట్రం వీరిని మరింత బిగిస్తుంది. స్త్రీలు పురుషపెత్తనం క్రింద మరింత నలిగిపోతున్నారు. అవిద్య, నిరక్షరాస్యత, నిర్భాగ్యత, అనారోగ్యం, అమాయకత్వం, మూఢత్వం వీరికి సంకెళ్ళుగా వున్నాయి. బి.సిలు కూడా బౌద్ధ తాత్విక విప్లవాన్ని చేపట్టినట్లైతే ఒక నూత్న సమాజ ఆవిర్భావానికి పునాదులు పడుతాయి. ఆదిశంకరాచార్యులు సృష్టించిన మాయాజాలంలో కొత్త బ్రాహ్మణవాదం ఎలా ముందుకు వచ్చిందో చెప్తూ 'ది బుద్ధా అండ్ కారల్‌మార్క్స్' లో డి.ఆర్.జాతవ ఇలా వ్యాఖ్యానించారు:

"The rise of Sankara, too, greatly helped Hinduism in intensifying its reactionary role against Buddhism. Sankara was the leader of the orthodox Hindus and he firmly established the roots of Neo-Brahmanism among the illiterate masses. He borrowed certain ideas from Buddhism and absorbed them into his Vedanta philosophy. What the Buddha preached in the form of social equality for human beings, Sankara made it a metaphysical dogma. That is why he is known as a Buddhist in disguise in Indian philosophical tradition."[82]

## సమాజంపై మాయావాదం ప్రభావం

శంకరాచార్యులు తన అద్వైత సిద్ధాంతంలో మాయావాదాన్ని చేర్చి బౌద్ధ వాస్తవిక వాదాన్ని దెబ్బతియ్యడానికి ప్రయత్నం చేశారు. శంకరాచార్యులు ఈ విధమైన హిందూ

82. The Buddha And Karl Marx, Page: 5.

వాదాన్ని పునరుద్ధరించకుండా వుంటే భారతదేశంలోని క్రింది కులాలన్నీ బౌద్ధాన్నే స్వీకరించి వుండేవి. అప్పటికి బౌద్ధం ప్రభావం క్రింది కులాల మీద బలంగా వుంది. వృత్తి కులాలన్నీ బౌద్ధాన్ని ఆశ్రయించి వాణిజ్యాన్ని పెంపొందించినట్లు చరిత్ర చెపుతుంది. పురోహిత వర్గం తన స్వార్థప్రయోజనాలను కాపాడుకోవడం కోసం హిందూవాదం ద్వారా ఎప్పుడూ ఎత్తుగడలు వేస్తూనే వుంది. ఈ హిందూ పునరుద్ధరణవాదం కేవలం కులాన్నే కాకుండా మూఢనమ్మకాల్ని, మూఢాచారాల్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసింది. సామాజిక జీవనంలో శాస్త్రజ్ఞానాన్ని చొరబడనీకుండా చేయగల్గింది. విజ్ఞానార్జనలో బడుగుజీవుల జిజ్ఞాస కనబడకుండా అడ్డుకుంది. 'హిందూ పునరుద్ధరణ వాదం భారతదేశ అభివృద్ధికి గొడ్డలిపెట్టు' అని జస్టిస్ చిన్నపరెడ్డి తన వాదనలని వ్యాసాలుగా ప్రకటించారు. విస్తృత సామాజిక శ్రేణులైన ఎస్.సి, బి.సిలు హిందూ మతం ఉచ్చులో ఇరుక్కుపోతే భారతదేశంలో అభ్యుదయం ఎక్కడి నుండి వస్తుంది, ఎప్పుడు వస్తుంది అనేవి పెద్ద ప్రశ్నలుగా మిగిలిపోయాయి. ఈ నేపథ్యంలో అటు యస్.సిలు, బి.సిలు, మార్క్స్‌వాదులు బౌద్ధ తాత్విక వాదాన్ని సామాజిక పునరుద్ధరణ జీవనోద్యమానికి ఆయుధంగా ఎలా మలచుకోవాలో అంబేద్కర్ తన పరిశోధనల నుండి అనేక విలువైన అంశాలను అందించారు.

## బి.సిలు బౌద్ధం స్వీకరించాల్సిన అవశ్యకత

బౌద్ధవిప్లవం సమాజ భవితవ్యానికే కాకుండా వ్యక్తిలో నైతికత్వం రూపొందడానికి కూడా సోపానం అవుతుందని అంబేద్కర్ విశ్లేషించారు. హిందూ పునరుద్ధరణవాదులు భారతదేశంలో బౌద్ధాన్ని మట్టుపెట్టడానికి హింసను కొనసాగిస్తూనే ఉన్నారు. వృత్తికారులు బౌద్ధ సంస్కృతి వల్లే పట్టణీకరణం చెందారని, బౌద్ధకాలంలో సంపదతో తులతూగిన మన నగరాలు తరువాత కాలంలో అవి మురికి కూపాలుగా మారాయన్నది చరిత్ర మనకు చెప్తున్న సత్యం. బి.సి మేథావులు తక్షణం ఆలోచించాల్సిన ప్రధానాంశం బౌద్ధాన్ని స్వీకరించడం వల్ల వాళ్ళు తమ పూర్వ వైభవాన్ని మళ్ళీ పునరుద్ధరించుకోగలరు.

హేతువాదం, మానవతావాదం, లౌకిక వాదం, సామ్యవాదం క్రింది కులాలకు శాస్త్రీయంగా బోధపడాలంటే అది బౌద్ధం వల్లే సాధ్యమౌతుంది. క్రైస్తవ వాదం దళితుల్లో కులాన్ని, కులనమ్మకాల్ని కదిలించలేకపోయింది. నూత్న జీవనవిధానానికి మార్గం చూపలేకపోయింది. హిందూవాదంలో వున్న వ్యక్తి స్వార్థం, కుటుంబస్వార్థం, కుల వివాహం, సుఖజీవనం, స్త్రీ అణచివేతలకు ప్రత్యామ్నాయాలను చూపలేకపోతోంది. బౌద్ధాన్ని ఒక మతంగా కాక ఒక సామాజిక విప్లవంగా ఈ అణగద్రొక్కబడిన కులాలు

స్వీకరించినట్లైతే కులసమాజ చక్రం నుంచి వీరు విముక్తి కాగలరు. ఈ దిశని అంబేద్కర్ శక్తివంతంగా మన ముందుకు తెచ్చారు. అలా తేవడమేకాక ఆయన ఆచరించి చూపించారు. ఈ క్రమంలోనే అంబేద్కర్ ఎస్.సిలకే కాక బి.సిలకు కూడా నాయకులు అవుతున్నారు. బి.సిలు ఈ విషయం గుర్తించడం లేదు.

## అంబేద్కర్ ఆశయాల్లో బి.సిలు నడవాలి

అంబేద్కర్ బ్రాహ్మణుల ఆధిపత్యాన్ని ఎదిరించారు. వీఠాధిపత్యాన్ని నిరాకరించారు. వేదాల అధికారాన్ని ధిక్కరించారు. హిందూ దేవుళ్ళను హంతకులుగా ప్రకటించారు. అస్పృశ్యతా భావజాలంపై యుద్ధం చేసారు. బి.సిలని యస్.సి సోదరులుగా పేర్కొన్నారు. ఆయనను బి.సిలు కూడా తమ సొంతం చేసుకున్నట్లైతే ఆయన తాత్విక గురుత్వం ఆధునిక కాలంలో మెజారిటీ ప్రజలకు ఏర్పడుతుంది. బహుసంఖ్యాకులు రాజకీయంగా కలవడం ఎంత అవసరమో తాత్వికంగా మమేకం అవ్వడం కూడా అంతే అవసరం. అది బౌద్ధం నుండే సాధ్యమని అంబేద్కర్ పేర్కొన్న విషయాన్ని మనం మరచిపోకూడదు. అణగద్రొక్కబడిన కులాలు హిందూమతాన్ని స్వీకరించడం వల్లే ఈనాడు హిందూవాదులు హింసాత్మక దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. బౌద్ధాన్ని ఒక మతంగా కాకుండా సామాజిక విప్లవంగా, ఆర్థిక పరిణామ శాస్త్రంగా, రాజకీయ ఐక్యతా కేంద్రంగా భావించి యస్.టి, యస్.సి, బి.సిలు అంబేద్కర్ మార్గంలో తమను తాము పునర్నిర్మించుకోవాల్సిన అవసరం వుంది. బౌద్ధం ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఆయా దేశాల్లో సామాజిక రాజకీయ పరివర్తనకు మూలకారణం అయ్యిందని మనం గుర్తించాలి. బహుసంఖ్యాకులుగా వున్న బి.సిలను వివిధ తాంత్రిక విద్యల ద్వారా హిందూ స్వాములు ఆకట్టుకుంటున్నారు. కారణం వీరిలో శాస్త్రజ్ఞానం కొరవడింది. వీరందరూ ఏదో ఒక రూపంలో శంకరాచార్యుల అద్వైత మాయావాదంలోని మూఢభావాల్ని ప్రచారం చేసేవారే. నేపాలీ బౌద్ధ మేథావి ఓల్డ్‌ఫీల్డ్ బౌద్ధాన్ని భారత ఉపఖండంలో ఎలా నాశనం చేశారో చెప్తూ దానిలో శంకరాచార్యుల పాత్రని ఇలా వివరించారు:

"But his reaction against Buddhism greatly affected the future history of Buddhist thought in India. The ruthless suppression of Buddhism in India has been vividly described by Dr. Oldfield, a scholar of Nepalese Buddhism, 'The final catastrophe was brought about in the 9th century by Shankara charya, a bigot Brahmin, who was not content with refuting

their doctrine, destroying their literature, burning most of the finest temples and putting their priests and sages to the sword, induced a furious persecution against all persons of every age, and of either sex, who professed or protected the religion of Buddha.' "[83]

శంకరాచార్యులు భావపరంగా, భౌతికపరంగా, కుట్రతో, హింసతో రెండు వైపుల నుంచి దాడిచేశారు. ఆ కాలంలోనే బౌద్ధం ఇతర దేశాల్లో బాగా అభివృద్ధి చెందింది. ముఖ్యంగా చైనా, శ్రీలంక, బర్మా, మలేషియా, టిబెట్‌లలో గ్రామీణ సమాజంలోకి చొచ్చుకుపోయింది. అయితే వాళ్ళు తమ విశ్వాసాల్ని, సాంప్రదాయాల్ని బౌద్ధానికి జోడించారు. ముఖ్యంగా వారు అద్వైతాన్ని బౌద్ధంలో సమన్వయించుకున్నారు. అయితే బౌద్ధంలో వున్న మానవతావాదం దానికి జోడించబడిన అన్ని మూఢాచారాల్ని అధిగమించింది. ప్రజాసామాన్యంలోకి, వారి జీవితాల్లోకి ఒక మత సిద్ధాంతంగా గాక ఒక వాస్తవిక దృక్పథంగా బౌద్ధం ప్రవేశించింది. బౌద్ధ నాయకత్వం ఎక్కడో ఆకాశం నుండి దిగకుండా అక్కడికక్కడి సమాజంలో రూపొందడం ఒక వాస్తవాంశంగా జరిగింది. అంబేద్కర్ ఈ వాస్తవాంశాలను గుర్తించారు. శంకరుని మాయావాదంలో వున్న కుట్రను బట్టబయలు చేసి హిందూమతంలో ఎన్ని సంస్కరణలు వచ్చినా అంతిమంగా అవి కులంలోకి జారిపోతున్నాయని చెప్పారు. అంబేద్కర్‌లోని ఈ విశిష్టత ఆయనను మరో బుద్ధునిగా మన ముందు ప్రత్యక్షపరుస్తుంది.

## హిందూ రాజుల బాటలో ముస్లిం రాజులు

హిందూ రాజ్యవ్యవస్థలు ఎంత క్రూరంగా బౌద్ధం పట్ల ప్రవర్తించాయో ముస్లిం రాజ్యవ్యవస్థలు కూడా బౌద్ధం పట్ల అంతే క్రూరంగా వ్యవహరించాయి. జ్ఞాన సంపన్నమైన క్షేత్రాల్ని కత్తులతో తునుమాడాయి. నిర్దాక్షిణ్యంగా రక్తసిక్తం చేశాయి. ఆ దుష్ట చరిత్రను డా॥ జాతవ ఇలా వివరించారు:

"The Muslim rulers did not pay any attention towards the repair of Buddhist places and temples of historical importance. During the Muslim regime, particularly at the hands of Akhtiyar Khilji, Buddhism as a religion suffered in an unprecedented manner. The important Buddhist places of learning were destroyed. In this way, the uncompromising and militant spirit of Islam hastened the process of Buddhism's disintegration." [84]

83. The Buddha And Karl Marx, Dr. D.R. Jatava, Page: 5.
84. Ibid, Page: 7.

ముస్లిం పరిపాలకులు ఒక్క ఖురాన్ పఠనాన్ని తప్ప ఇతర ఏ వాఙ్మయాన్ని ప్రోత్సహించలేదు. ముఖ్యంగా బౌద్ధం అంటే వాళ్ళకు ఎనలేని భయం. ముస్లిం పాలకులు కత్తిని నమ్ముకున్నారు. కరవాలంతో వాళ్ళు ముందుకు దూకారు. క్రూరత్వాన్ని రాజ్యవ్యవస్థ వ్యాప్తికి మూలంగా వారు తీసుకున్నారు. అనేక రకాల హింసావాదాన్ని అనుసరించి ముస్లింలు, హిందువులు కలిసి ఎవరి స్థాయిలో వారు బౌద్ధాన్ని శిథిలం చేశారు. ఎంతో విలువైన వాఙ్మయాన్ని దగ్ధం చేశారు, చైత్యాలు కొనసాగకుండా చేశారు, ఆర్థిక సంపత్తిని కొల్లగొట్టారు. జ్ఞానం యొక్క, మానవత్వం యొక్క, మానవ సంబంధాల యొక్క విలువల్ని గుర్తించలేక పోయారు. మనిషిలో వుండే సున్నిత అంశాల పైన గొడ్డలివ్రేటు వేశారు. తత్వశాస్త్ర అభివృద్ధికి నిరోధకులుగా వ్యవహరించారు. ద్వేషం, మాత్సర్యం, క్రోధం, అమానుషత్వం, జూదం, తాగుడు, వ్యామోహం, అసహనం, అవిద్య, చోరత్వాలను అభివృద్ధి చేశారు. ఈ అమానుషత్వాన్ని ఎదుర్కొని మళ్ళీ బౌద్ధం భారతదేశంలో పునరుజ్జీవింప బడాలంటే ఒక తాత్వికుని యొక్క అవసరం వుంది. ఆ అవసరాన్ని అంబేద్కర్ తీర్చారు. ఈనాడు ఆర్.యస్.యస్, విశ్వ హిందూ పరిషత్ బౌద్ధం నిర్వీర్యతను బోధించిందని, హిందువులు శక్తివంతులు కావాలంటే బౌద్ధాన్ని పూర్తిగా నిరాకరించాలని ప్రబోధిస్తున్నాయి. భారతదేశంలో పుట్టిన ఒక విలువైన విజ్ఞానధునికి ఆనకట్ట వెయ్యాలని చూస్తున్నాయి. ఈ సంస్థల అకృత్యాలను అంబేద్కర్ 1940లోనే గుర్తించారు.

## ప్రత్యామ్నాయ వాఙ్మయ సృష్టి

బౌద్ధ పునరుజ్జీవన ఉద్యమమే భారతదేశాన్ని మళ్ళీ శక్తివంతం చేస్తుందని ఆయన నమ్మారు. ఆ దిశగా ఆయన ఎంతో చొరవతో వెళ్ళారు. ముఖ్యంగా అంబేద్కర్ వాఙ్మయ ప్రియులు. అది మానవత్వాన్ని నింపే వాఙ్మయమై వుండాలి. మానవత్వానికి వ్యతిరిక్తమైన వాఙ్మయాన్ని కూడా ఆయన చదివారు. నిజానికి బౌద్ధం తన సాహిత్యంతో భారతదేశాన్నే కాక ప్రపంచాన్ని కూడా ముంచెత్తింది. బౌద్ధం వాఙ్మయం యొక్క వెలుగును గురించి చెప్తూ ట్రెవర్‌లింగ్ ఇలా విశ్లేషిస్తున్నారు:

"The nature of the change which took place when Gotama sat meditating under the bodhi tree on the bank of the Nairanjana river is traditionally described by saying that he became the Buddha, that is, the Awakened. In later Buddhist literature, the transition is described in terms which make it literally an earth-shaking event, but the earlier literature gives a more prosaic and analytical account, and one which makes

the event described extremely difficult to fit into the categories of 'religious' or 'spiritual' experience." [85]

ఏ ధర్మానికైనా, తత్వశాస్త్రానికైనా సాహిత్యం ప్రాణం వంటిది. సాహిత్యాభివృద్ధిలేని మతాలు నిర్జీవమైనవి. బౌద్ధానికి ప్రాణం దాని వాఙ్మయం. హిందువులు భగవద్గీతను, క్రైస్తవులు బైబిల్‌ను, ముస్లింలు ఖురాన్‌ను నమ్ముకున్నట్లు కాక దైవానికి సంబంధంలేని ఒక విస్తృత మానవ జీవిత విశ్లేషణను బౌద్ధవాఙ్మయం మనకు అందించింది. మానవుడు తనకీ ప్రకృతికి, తనకీ సమాజానికి ఉండే అంతః సంబంధాన్ని వాస్తవ జ్ఞానం నుండి అర్థం చేసుకోగలుగుతాడు. వాస్తవేతర అంశాలు, అభూతకల్పనలు, ఆత్మపరమాత్మ చర్చలు వ్యక్తి నమ్మకాలకే పరిమితమైనవి గాని సమాజానికి చెందినవి కావు. ఈ మానవతా తత్వశాస్త్రాన్ని బౌద్ధం ప్రపంచ వాఙ్మయంగా ముందుకు తీసుకెళ్ళింది. ముఖ్యంగా మనిషికి ఉండాల్సిన నియమాలు, ధర్మాల పట్ల బౌద్ధ వాఙ్మయం చాలా యెక్కుపెట్టింది. మనిషిని ఏ రోజుకారోజు పునర్నిర్మించాల్సిన బాధ్యత తత్వశాస్త్రానిది. భూమిలో నుండి నీటిని వేరు వృక్షానికి ఎలా అందిస్తుందో తత్వశాస్త్రం కూడా మనిషికి కావాల్సిన జ్ఞానాన్ని అందిస్తుంది. మనిషి మేధోసంపత్తికి సంబంధించి హిందూమతం అందించకల్గింది ఏమీలేదు. అది మెదడులో ఉన్న జ్ఞానాన్ని హరించి మూఢాచారాల్ని గుప్పిస్తుంది. మూఢత్వం హిందూమతానికి కిరీటం. జ్ఞానానికి, జిజ్ఞాసకు, విచక్షణకు అందులో అవకాశం లేదు. ఎక్కడైనా పొటమరించినా వెంటనే మతమౌఢ్యం ఒక దావానలంలా వచ్చి దాన్ని దగ్ధం చేస్తుంది. హిందూమతం అంటే యుద్ధకాండ. యుద్ధ ప్రియత్వం కూడా ఒక ద్వేషపూరిత మార్గంలోనే నడుస్తుంది. అందుకే అంబేద్కర్ ముందు హిందూమతం మీద యుద్ధం ప్రకటించారు.

## అంబేద్కర్ తాత్విక యుద్ధం

ఆయనది తాత్విక యుద్ధం. మానవత్వానికి వ్యతిరిక్తమైందే హిందూవాదమని అంబేద్కర్ నిర్వచించారు. హిందూమతం ప్రతిపాదించిన ఆత్మవాదాన్ని ఆయన నిర్ద్వంద్వంగా త్రోసిపుచ్చారు. ఆయన ఎన్నో శాస్త్రీయమైన ఉప పత్తులు చూపించారు. 'బుద్ధుడు మరియు అతని ధర్మం'లో భారతీయ తత్వశాస్త్రాన్ని మదించి సారం పిండారు. వేదాలు అంటే ఏమిటి? మంత్రాలు అంటే ఏమిటి? ఆయన యిచ్చిన నిర్వచనాలు పాశ్చాత్య తత్వవేత్తలు కూడా చెప్పలేకపోయారు. బౌద్ధాన్ని ప్రతిపాదించే ముందు వేదాల్లో, వేదమంత్రాల్లో ఏమీ లేదని ఆయన చేసిన సూత్రీకరణలు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింపబడ్డాయి. వేదాలపై అంబేద్కర్ ఇలా జడ్జిమెంట్ ఇచ్చారు:

85. The Buddha, Buddhist Civilization in India and Ceylon, Trevor Ling, Page: 107.

"మంత్రాల సంకలనమే వేదాలు. మంత్రాలంటే ఋక్కులు. ఈ ఋక్కులను వల్లించే వారిని ఋషులు అంటారు. ఇంద్రుడు, వరుణుడు, అగ్ని, సోముడు, ఈశన, ప్రజాపతి, బ్రహ్మ, మహిద్ధి, యముడు మొదలైన దైవగణాలను వుద్దేశించి చేసిన ప్రార్థనలే ఈ మంత్రాలు. శత్రుబారి నుండి రక్షణ కల్పించమని, సిరిసంపదలను ప్రసాదించమని, భక్తులు అర్పించే ఆహారం, మాంసం, మద్యములను స్వీకరించమని చేసే ప్రార్థనలే ఈ మంత్రాలు."[86]

వేదాల గురించి అంబేద్కర్ వెల్లడించిన యీ వాస్తవికతలను మాక్స్‌ముల్లర్ లాంటి పాశ్చాత్య మేధావులు కూడా చెప్పలేక పోయారు. వేదాల్లో ఏదో వుంది అనే వారికి నాలుగు సూత్రాల్లో అంబేద్కర్ సమాధానం చెప్పారు. అందుకే ఆయన వేదాలకు ప్రత్యామ్నాయంగా మానవ వేదంగా బౌద్ధాన్ని పేర్కొన్నారు. బౌద్ధం వచ్చేనాటికే సాంఖ్యశాస్త్రం అభివృద్ధిలో వుందని, కపిలవస్తు అనే నగరం కపిలుని పేరుమీదే నిర్మించబడిందని అంబేద్కర్ పేర్కొన్నారు. సాంఖ్యాన్ని అంబేద్కర్ ఇలా విశ్లేషించారు:

"భారతదేశపు ప్రాచీన తత్త్వవేత్తలలో మిక్కిలి ప్రసిద్ధుడు కపిలుడు. అతని తాత్విక దృక్పథం అసమానమైనది. తనదంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్న తత్త్వవేత్త అతడు. అతడు రూపొందించినదే సాంఖ్యతత్వం. అతని తత్త్వసూత్రాలు అద్భుతమైనవి. నిరూపించబడనిదేదీ వాస్తవం కాదనేది అతని సాంఖ్య పద్ధతిలోని మొట్టమొదటి ప్రబోధం. దృష్టాంతరం లేనిదేదీ వాస్తవం కాదు. వాస్తవాన్ని నిర్ధారించేందుకు కపిలుడు రెండే రెండు సాక్ష్యాలను ఆమోదించాడు. అవి 1. ఇంద్రియ గ్రాహ్యత, 2. రాబట్టేది. ఒక ప్రత్యక్ష వస్తువును మనోగతంగా గుర్తించి తెలుసుకోవడం ఇంద్రియ గ్రాహ్యత."[87]

భారతీయ తత్వవేత్తల్లో సాంఖ్యదర్శనాన్ని అధ్యయనం చేసిన వారు తక్కువ. తత్వశాస్త్రానికి, ఆధ్యాత్మికవాదానికి వున్న వైరుధ్యాన్ని స్పష్టంగా బయటపెట్టింది మొదట అంబేద్కరే. బౌద్ధ తత్వశాస్త్రం సమాజ పరిణామానికి మూలభూతమైంది. సమాజాన్ని మార్చగల్గిన శక్తి దానికి వుంది. దానికి పూర్వమే భారతీయ తాత్వికులు, కపిలుడు వంటి వారు వున్నారని అంబేద్కర్ ఎంతో చారిత్రక పరిశోధనతో సత్యవ్యాఖ్యానాలను వెలువరించారు. ఒక తాత్వికుణ్ని గుర్తించాలన్నా, విశ్లేషించాలన్నా మరో తాత్వికుడికే సాధ్యం. అంబేద్కర్ ఒక తాత్వికుడు గానే ఈ నిర్ధారణ చేయగలిగారు.

---

86. బుద్ధుడు మరియు అతని ధమ్మం, డా॥బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు-ప్రసంగాలు, సంపుటం-11, పేజి: 73.
87. అదే పుస్తకం, పేజి: 75,76.

## కపిలుని సాంఖ్య సిద్ధాంతం

కపిలుడు కార్యకారణ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. సృష్టివాదాన్ని త్రోసిపుచ్చాడు. తన సిద్ధాంతాన్ని కపిలుడు కొంత జటిలంగానే చెప్పాడు. కాని అంబేడ్కర్ కపిలుని సాంఖ్యశాస్త్రాన్ని అర్థం చేసుకొని సూక్ష్మంగా వివరించారు. సూక్ష్మంగా వివరించగల్గిన తత్వశాస్త్ర చరిత్రకారుడు భారతదేశంలోనే కాదు పాశ్చాత్యులలో కూడా లేరు. అంబేడ్కర్ కపిలుని సాంఖ్యం మూల సిద్ధాంతాన్ని ఇలా వివరించాడు:

"ఈ విశ్వసృష్టికి మూలాధారమేది? వ్యక్త వస్తువులు, అవ్యక్త వస్తువులు అని ఈ విశ్వంలో ఉన్నాయని కపిలుడన్నాడు. వ్యక్త వస్తువుల నుండి అవ్యక్త వస్తువులు ఉద్భవించవు. ప్రతి వస్తువునకు ఒక మిత పరిమాణమంటూ ఉంటుంది. ఈ విశ్వపు మూల స్వభావానికీ దానికీ పొంతన ఉండదు. సమస్త వస్తువులు ఒకదాని కొకటి సాదృశ్యత కలవే. అందుచేత ఒక దానికి మరొకటి మూలం కాజాలదు. పైగా అన్నీ ఒకే మూలం నించి రావటం వల్ల అవే మూలం కాజాలవు. కారణానికి, ఫలితానికీ తప్పకుండా వ్యత్యాసం ఉంటుంది అని కపిలుడు అంటాడు. కాకపోతే ఫలితంలో గర్భితంగా కారణం ఉంటుంది. అందుచేత విశ్వం దానికదే అంతిమ కారణం కాజాలదు. అది ఒక అంతిమ కారణపు ఉత్పాదన మాత్రమే. అవ్యక్తమైనవి మన కెందుకు గ్రాహ్యం కావు? మనకు గ్రాహ్యమయ్యే కదలికను అవి ఎందుకు చూపవు? అనే సందేహాలను కపిలుడు ఈ విధంగా నివృత్తి చేసాడు. దానికి కారణాలు అనేకం ఉండవచ్చు. అవ్యక్తమైనవి కొన్ని అత్యంత సూక్ష్మ రూపంలో ఉండడం చేత మనకు గ్రాహ్యం కాకపోవచ్చు. మరికొన్ని మరీ దూరంగా లేదా మరీ దగ్గరగా ఉండవచ్చు. మూడో వస్తువు జోక్యం ఉండవచ్చు. లేక దానికంటే మరింత శక్తివంతమైన అనుభూతితో అది మరుగు పరచబడవచ్చు. ఇంకా మన ఇంద్రియ మానసికలోపాలు ఉండవచ్చు. అయితే ఈ సమస్త సృష్టికి మూలపదార్థం ఏమిటనే ప్రశ్నకు కపిలుని సమాధానమేమిటి? ఈ విశ్వంలో వ్యక్తావ్యక్త భాగాలకు ఉన్న వ్యత్యాస స్వభావమేమిటి? ఈ విశ్వంలో వ్యక్త వస్తువులకు ఒక కారణం ఉంటుంది. అలాగే అవ్యక్తమైన వాటికి కూడా ఒక కారణం ఉంటుంది. అయితే ఈ రెండింటి మూలం స్వతస్సిద్ధం స్వతంత్రం అయినటువంటిది." [88]

బ్రాహ్మణవాదంలో మూలబీజమైన సృష్టి సిద్ధాంతాన్ని కపిలుడు ఎదుర్కొన్నాడు. బుద్ధునిపై కపిలుని ప్రభావం బలంగా వుంది. సాంఖ్యం ప్రభావం అంబేడ్కర్‌పై

88. అదే పుస్తకం, పేజి: 76,77.

కూడా బలంగా వుంది. ఆయన ప్రతి సందర్భంలోనూ కార్యకారణ సంబంధాన్ని శోధించి వెలికి తెచ్చారు. ఆయన కపిలుని సిద్ధాంతాన్ని సామాజిక శాస్త్రాలకు, రాజకీయ శాస్త్రాలకు కూడా అన్వయించారు. అయితే ఆయన తన రచనల్లోను, ఉపన్యాసాల్లోను బుద్ధుడినే ఎక్కువగా హైలైట్ చేశారు. కారణం బౌద్ధం ఒక సామాజిక విప్లవంగా పరిణామం చెందడం, దానివల్ల దళితులకు ఎక్కువ ప్రయోజనం ఉంటుందని అంబేడ్కర్ ఆలోచన. ఆయన బౌద్ధాన్ని మనసావాచాకర్మణా స్వీకరించినా ఆ మతంపై అంతర్గతంగా సాంఖ్యం ప్రభావం ఎంత బలంగా వుందో గుర్తించిన తాత్వికుడు. అంబేడ్కరే కాక పాశ్చాత్య తత్వవేత్తలు కూడా ఈ సాంఖ్యం ప్రభావాన్ని గుర్తించారు. సాంఖ్య, బౌద్ధం అంతస్సంబంధాల్ని 'జిరాల్డ్ జేమ్స్ లార్సన్' తన 'ఎన్‌సైక్లోపిడియా ఆఫ్ ఇండియన్ ఫిలాసఫీస్' నాలుగో భాగంలో ఇలా విశ్లేషించారు:

"My own view is that the Oldenberg/Frauwallner readings of the ancient literature are undoubtedly correct, namely, that Samkhya and Buddhist thought have some general affinities insofar as they emerge from the common intellectual heritage of post-Upanisadic thought but that they are really much more dissimilar than similar on a deeper level. Regarding ontology, epistemology, psychology, theory of causation, and theory of consciousness, the two traditions are notably divergent. There are some similarities in the areas of theory of values and yogic praxis, but such similarities likewise abound in almost all ancient Indian speculative traditions. The truly interesting point of contact between Samkhya and Buddhism is not regarding origins but relates, rather, to the polemical debates occurring between the two traditions in the early centuries of the Common Era, long after each had reached maturity and had numerous subvarieties. Moreover, what is remarkable are the striking differences between the two styles of philosophizing - Samkhya with its bold constructive and speculative system - building in contrast with the Buddhist fear of systematic thought and its predilection for critical, dialectical, and skeptical debunking." [89]

బౌద్ధానికి వచ్చినంత ప్రచారం సాంఖ్యానికి రాలేదు. కారణం అదొక వ్యవస్థగా ముందుకు నడవలేకపోయింది. భారతదేశంలో సాంఖ్యాన్ని శాస్త్రంగా గుర్తించిన

89. Encyclopedia of Indian Philosophies, Volume IV, Samkhya, A Dualist Tradition in Indian Philosophy, Edited by Larson & Bhattacharya, Page: 625.

వారంతా మేధావులుగా ఎదిగారు. ప్రపంచ మేధావులపైన కూడా సాంఖ్యదర్శన ప్రభావం బలంగా వుంది. మేధస్సు అనేది విశ్వాసాన్ని అధిగమించి వివేచనకి, తర్కానికి, జ్ఞానసంపత్తికి అవకాశం ఇస్తుంది. ఎప్పటికైనా సాంఖ్య సూత్రాలను భారతదేశంలో ప్రచారం చేయవలసిన చారిత్రక అవసరం వుంది. దానివల్ల మౌఢ్యభావాలు, సాంఘిక దురాచారాలు తగ్గి మనిషికీ పదార్థానికి, సంఘానికీ మనిషికి వున్న సంబంధాలు విస్తృతమవుతాయి. ఈ దిశగానే అంబేద్కర్ తన ప్రయాణాన్ని కొనసాగించారు. ప్రాచీన గ్రీకు తత్వశాస్త్రాన్ని అధ్యయనం చేయడానికి ఉత్సాహపడే భారతీయ మేధావులు ప్రాచీన భారతీయ తత్వశాస్త్రాన్ని అధ్యయనం చేయడంలో చొరవ చూపాల్సిన అవసరం వుంది. దీనికి అంబేద్కర్ పాదులు వేశారు. ప్రధానంగా అంబేద్కర్‌వాదులే ఈ కర్తవ్యాన్ని నిర్వర్తించాల్సి వుంది. బుద్ధుడు కపిలుణ్ని పూర్తిగా స్వీకరించలేదని అంబేద్కర్ చెప్పారు. అయితే కపిలుని సిద్ధాంతంలోని మూడు గుణాలను మాత్రం బుద్ధుడు స్వీకరించినట్లు అంబేద్కర్ ఇలా స్పష్టపరిచారు:

"తత్వవేత్తలందరిలోనూ కపిలుని సిద్ధాంతమే బుద్ధుని ఎక్కువగా ఆకర్షించింది. వాస్తవం, తర్కం మీద ఆధారపడి చెప్పినదే కపిలుని సిద్ధాంతమని బుద్ధుడు అభిప్రాయపడ్డాడు. అయితే కపిలుని సిద్ధాంతాన్ని బుద్ధుడు పూర్తిగా అంగీకరించలేదు. దానిలో మూడింటిని మాత్రమే అంగీకరించాడు. ఒకటి వాస్తవమని నమ్మేందుకు, ఒక ఋజువు ఉండాలన్నది మొదటిది. హేతుబద్ధమైన ఆలోచన ఉండాలి. దేవుడనే వాడొకడున్నాడని నమ్మేందుకు హేతుబద్ధమైన, వాస్తవమైన ఆధారమేదీ లేదు. దేవుడే విశ్వసృష్టికర్త అని అనటం కూడా యిలాంటిదే అన్న కపిలుని వాదనను బుద్ధుడు అంగీకరించాడు. ప్రపంచంలో దుఃఖం ఉందని గూడా బుద్ధుడంగీకరించాడు. అంతకు మించి కపిలుడు చెప్పిన మిగతా సిద్ధాంతమంతా తనకు పట్టనిదని బుద్ధుడు భావించాడు."[90]

అర్థిక సంపద వచ్చినంత మాత్రాన జాతులు బాగుపడతాయని పూర్తిగా చెప్పలేం. ఆర్థికశక్తి జీవన స్థాయిని పెంచుతుంది. కాని అర్థవంతమైన జీవనానికి ఒక సంస్కృతి, ఒక క్రమశిక్షణ, ఒక వివేచన చాలా అవసరం. అందుకే దళిత జాతికి కపిల సిద్ధాంతంలోని వివేచనతో కూడిన బౌద్ధమార్గాన్ని ఆయన చూపించారు. ఉద్యోగవర్గం ఏర్పడ్డాక జరిగిన పరిణామాలనుబట్టి చూస్తే, కుటుంబ జీవనంలో వ్యక్తివాదం బాగా పెరిగింది. ఒక ప్రభుత్వోగి 'నా కుటుంబం, నా పిల్లలు, నేను' అనే

90. బుద్ధుడు మరియు అతని ధమ్మం, డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు-ప్రసంగాలు, సంపుటం-11, పేజి: 78.

దానికి పూర్తి ప్రాధాన్యతను ఇస్తున్నాడు. ఇది అవసరమే. అయితే సామాజిక దృష్టి కూడా చాలా అవసరం. సమాజం ఎటు వైపు వెళుతోంది? ఏ సామాజిక శ్రేణులు సమాజంపై ఆధిపత్యం వహిస్తున్నాయి. ఏఏ చారిత్రక పరిస్థితుల నుండి ఈ అంశాలు ఏర్పడ్డాయి? అనేవి తమ విద్య నుండే దళితులు నేర్చుకోక తప్పదు.

## దళితుల జీవన శైలిలో మార్పురావాలి

ఇక్కడ బ్రాహ్మణుల ప్రస్తావన అవసరం. బ్రాహ్మణులు తమ సాంప్రదాయాలను అనుసరిస్తూనే మారుతున్న పరిణామాల కనుకూలంగా జీవన వృత్తులను మలుచుకొన్నారు. అయితే వర్ణవ్యవస్థ శాశ్వతంగా బ్రతికివుండాలని వారు బలంగా కోరుకుంటారు. దళితులు మారుతున్న జీవన వ్యవస్థలను అర్థం చేసుకోకుండా ఇంకా ప్రభుత్వోద్యోగాలనే ఆశిస్తున్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో ఒక ప్రక్క ప్రపంచీకరణకు వ్యతిరేకంగా పోరాడుతూనే మరోప్రక్క మన జీవన వ్యవస్థలను మెరుగు పరుచుకోవలసిన చారిత్రక అవసరాన్ని గుర్తించవలసివుంది. ఎందుకంటే దళితులు తరతరాలుగా అణగద్రొక్కబడి వున్నారు. ఇప్పటికీ అనేక గ్రామాల్లో అస్పృశ్యత రాజ్యమేలుతూనే వుంది. అస్పృశ్యతను ఎదిరించడానికి ఈ 50 యేండ్లు అంబేద్కర్ ఉద్యమమే సహకరించింది. అయితే అందులో నుండి వచ్చిన ఉద్యోగులు చాలా బాధ్యతతో ఆలోచించాల్సిన తరుణం ఇది. తెలంగాణా గ్రామాల్లో లంబాడీలు వారిని అస్పృశ్యులుగా పరిగణించినా, తక్కువ చేసి ఎవరు మాట్లాడినా ఊరుకోరు. వారు ప్రతిఘటిస్తారు. వారు వారి ఆర్థికస్థితి పెరగడంతోనే వారి జీవనరూపాన్ని మార్చివేస్తారు. కాపులతో, రెడ్లతో సమవుజ్జీలవుతున్నారు. అయితే దళితులు ఉద్యోగులుగా మారినా వారు అగ్రకులాలతో సమానులు కాలేక పోతున్నారు. పైగా ఆర్థిక సంపన్నుడైన ఒక గిరిజనుడు తన వూరిలోనే వుంటున్నాడు కానీ ఉద్యోగస్తుడైన ఒక దళితుడు పట్టణవాసి అవుతున్నాడు. పట్టణవాసంలో కూడా అతనికి ఎన్నో ఒడిదుడుకులు వున్నాయి. వీటిని తట్టుకొని మళ్ళీ గ్రామం వచ్చి, తన దళితవాడలో వున్న దళితులను లేవనెత్తలేక పోతున్నాడు. దీనికి ఒక ప్రణాళిక తప్పక అవసరం. పట్టణాల్లో దళిత నిరుద్యోగ యువత ఉద్యోగాలను వెతుక్కోవడానికి వసతులను (షెల్టర్స్) కల్పించడంపై మనం దృష్టి సారించాల్సిన అవసరం వుంది. తమ యువత కోసం వివిధ కులాలు ఈ వసతులను రూపొందించుకో గలుగుతున్నాయి. ఆ దిశగా కూడా దళితులు ఆలోచించవలసి వుంది. *దళితులకు ఈనాడు వున్న మహద్భాగ్యం అంబేద్కర్ తత్వశాస్త్రమే. అది మాత్రం తరగని గని, సమాజంలో రుగ్మతలను పోగొట్టి దాన్ని మార్చి శక్తివంతం చేయాలంటే అంబేద్కర్ తత్వశాస్త్రం మనకు ఒక ఔషధివనంలా ఉపకరిస్తుంది.*

ఆయన అంత శ్రమించి ఇన్ని విలువైన విషయాలను బయటకు తీసి మనకు అందించారు. ఈ జనం ఆనాడు అందుకొనే పరిస్థితుల్లో లేరని ఆయన తత్వశాస్త్రంలో వుండే చిక్కదనాన్ని, లోతుని, విశ్లేషణ శక్తిని ఇసుమంత తగ్గించలేదు. *మనిషికి శరీరపోషణే కాదు. మేథోసంపన్నత కూడా చాలా అవసరం. శరీర దారుఢ్యం గల పెద్ద పెద్ద సేనాధిపతులు కూడా చిన్న చిన్న మానసిక బలహీనతలకు లొంగిపోయి జీవితాలను భగ్నం చేసుకొన్నారు. మనిషి విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయేది పంచేంద్రియాలు రెచ్చగొట్టే మితిమీరిన కోరికల వల్లనే. వాటిని అదుపు చేయాలంటే తత్వజిజ్ఞాస తప్పనిసరి అవుతుంది.*

గ్రామాల్లో ఉండే దళితులకు కండపుష్టి ఒక్కటే సరిపోదు. ఉద్యోగవర్గం ఆహారం, నివాసం వరకు సమకూర్చుకోగలుగుతుంది. అందుండి ఉత్పత్తిరంగాల్లోకి చొచ్చుకుపోవలసిన ఒక చారిత్రక బాధ్యత వారిపై వుంది. సమాజాన్ని సమకాలీనంగా, లోతుగా అధ్యయనం చేయడానికి తత్వశాస్త్రం ఒక ఊతకర్రలా పనిచేస్తుంది. హిందువులు తమ వర్ణవ్యవస్థను పాదుకొల్పడానికి భగవద్గీతను వల్లిస్తున్నారు. దళితులు వర్ణ వ్యవస్థను కూల్చి వేయాలనుకుంటే అంబేద్కర్ తత్వశాస్త్రాన్ని ఆయుధంగా వాడాల్సిందే. అందుకు అక్షరవిద్యతో పాటు జ్ఞానసముపార్జనకు నడుంకట్టాల్సి వుంది. ప్రతి జిల్లా, మండల కేంద్రాల్లో అంబేద్కర్ తాత్విక విద్యాలయాలను నిర్మించవలసి వుంది లేదా తాత్విక ఆశ్రమాలను ఏర్పాటు చేయవలసి వుంది.

హిందూమతం అనేక మంది స్వాముల పేర ఈ ఆశ్రమాలను నిర్మిస్తోంది. మతకులతత్వాన్ని బోధిస్తూ వెళుతోంది. సమాజచట్రం మారకుండా దాని యజ్ఞం అది సాగిస్తోంది. ఒక్కొక్క దేవాలయానికి వస్తున్న లక్షల కోట్ల ఆదాయంతో అది మళ్ళీ మతసంస్కృతిని పునరుద్ధరిస్తోంది. దీనికి ప్రత్యామ్నాయం బౌద్ధవాదమే. బౌద్ధ ప్రచారం ప్రభుత్వాలు చేసే పనికాదు. సమాజాలు సమూహాలుగా రూపొంది అంబేద్కర్ ఆశ్రమాలను ఏర్పాటు చేయాలి. అంబేద్కర్ తన జీవిత కాలంలోనే ఈ క్రమానికి పునాది వేశారు. ఆయన నిర్మించినన్ని కాలేజీలు, లైబ్రరీలు మరే జాతీయనాయకుడు నిర్మించలేదు.

## ప్రపంచ మానవులుగా ఎదగాలంటే?

అంబేద్కర్ ప్రారంభించిన వ్యవస్థలన్నింటిని మనం కొనసాగించవలసి వుంది. 1950లో న్యూఢిల్లీలో జరిగిన బౌద్ధ వార్షికోత్సవ సభలో ఆయన ఇలా స్పష్టంగా వెల్లడించారు:

"Ambedkar attacked the godmen in Hinduism. He said that Buddha's religion was based on morality. It was based on ethics and the Buddha acted as a guide and not as a god whereas Krishna said that he was the god of gods; Christ said he was god's son and Mohammed Paigamber said that he was the last messenger of god. Except the Buddha all founders of religions claimed for themselves the role of mokshadata (deliverer) and claimed infallibility for themselves, while the Buddha was satisfied with the role of margadata (guide). According to him, the religion of the Buddha was morality. Dharma to Brahmins was yajnas and sacrifices to god. In place of karma the Buddha substituted morality as the essence of dharma. The social gospel of Hinduism was inequality whereas Buddhism was for equality." [91]

("హిందూవాదంలోని దైవవ్యక్తులపై అంబేద్కర్ దాడి చేశారు. బుద్ధుని మతం నైతికతపై ఆధారపడిందని ఆయన పేర్కొన్నారు. మంచి విలువలపై ఆధారపడి బుద్ధుడు మార్గదాతగా వ్యవహరించాడు తప్ప దేవునిగా వ్యవహరించలేదు. కృష్ణుడు తనను తాను దేవాధిదేవునిగా వర్ణించుకున్నాడు, క్రీస్తు తాను దేవుని కుమారుణ్ణని చెప్పుకున్నాడు. దేవుని చివరిదూతనని మహమ్మద్ పైగంబర్ తెలిపాడు. మిగిలిన మతస్థాపకులందరూ తమను తాము దోషరహితులుగా, మోక్షదాతలుగా అభివర్ణించుకుంటే బుద్ధుడు తనని తాను మార్గదాతగా తెలిపాడు. బుద్ధుని దృష్టిలో నైతిక విలువలే మతం. బ్రాహ్మణుల దృష్టిలో ధర్మమంటే యజ్ఞాలు, దేవునికి బలి అర్పణలు. ధర్మం సారాంశంలో కర్మ బదులు నైతిక విలువలను బుద్ధుడు ప్రవేశపెట్టాడు. హిందూవాద సామాజిక సువార్త 'అసమానత్వం' బౌద్ధ సామాజిక సువార్త 'సమానత్వం.' ")

## నేను హిందువుణ్ని కాను

అంబేద్కర్ తన ఉపన్యాసాలలో చాలా నిక్కచ్చిగా మాట్లాడేవారు. హిందూవాదం యొక్క సామాజిక సందేశం అసమానత అయితే బౌద్ధవాదం సమానత్వాన్ని బోధించిందని ఆయన స్పష్టపరచారు. హిందూవాదాన్ని తాత్వికంగా ఎదుర్కోవాలంటే దళితులు కేవలం ఉద్యోగవర్గంగా రూపొందడం వల్ల సాధ్యం కాదు. వారు తప్పక బౌద్ధులుగా మారాలి. గతంలో వారు బౌద్ధాన్ని స్వీకరించారనే కక్షతో హిందువులు వారిని గ్రామ బహిష్కరణ చేశారు. ఆయన 'అస్పృశ్యులు ఎవరు?' అనే పుస్తకంలో ఈనాటి అస్పృశ్యులు ఒకనాటి బౌద్ధులని స్పష్టంగా చెప్పారు. బుద్ధవాదం భారతీయుల

91. Ambedkar A Critical Study, W.N.Kuber, Page: 93.

మనస్తత్వం నుంచి పుట్టింది. అది దళితులకు దగ్గరగా వుందని ఆయన నొక్కిచెప్పారు. అనేక దమనకాండలను ఎదుర్కొని బౌద్ధం మనగల్గిందని, అందువల్లే అది ప్రపంచం మొత్తం వ్యాప్తి అయిందని, ఇపుడు దళితులు బౌద్ధంలో చేరితే ప్రపంచ మానవుల సోదరత్వాన్ని పొందుతారని అంబేద్కర్ ప్రబోధించారు.

దళితులు బౌద్ధస్వీకారం చేయాలనే అంబేద్కర్ ప్రకటన హిందువుల్ని, దేశాన్ని గజగజలాడించింది. 'హరిజన్' పత్రికలో గాంధీ 1936 మార్చి 21న అంబేద్కర్ నిర్ణయం మీద ఇలా స్పందించారు:

" 'It is an unfortunate event. But religion is a more integral part of one's own self than one's body. Change of faith will not serve the cause.' He remarked: 'Religion is not a matter of barter.' " [92]

మొత్తం భారతదేశం అంబేద్కర్ నిర్ణయానికి గజగజలాడింది. బి.డి.సావార్కర్ ఈ నిర్ణయాన్ని పునరాలోచించవలసిందిగా అంబేద్కర్‌ని కోరారు. కాంగ్రెస్‌లో వున్న నాయకులు విరుద్ధ ప్రకటనలు చేశారు. చివరకు వెనుకబడిన తరగతుల నాయకులు కూడా మతమార్పిడి ప్రకటనపై అంబేద్కర్‌ని సరిగా అర్థం చేసుకోలేకపోయారు. అంబేద్కర్ ఈ సందర్భంగా "I solemnly assure you that I will not die a Hindu" అని ప్రకటించారు. భారతదేశంలో 'నేను హిందువుగా మరణించను' అని ప్రకటించింది డా॥బి.ఆర్. అంబేద్కర్ ఒక్కరే. ఇది ఆయన మనోబలాన్ని, ఆత్మస్థైర్యాన్ని మనకు తెలియజేస్తుంది. డా॥ అంబేద్కర్ బౌద్ధం పుట్టుకని, విస్తరణని ఎంత బలంగా చెప్పారో ఆ మతం భారతదేశం నుండి మృగ్యం అయ్యేందుకు దారితీసిన అన్ని చారిత్రక, తాత్విక అంశాలను పరిశీలించారు. ముఖ్యంగా బౌద్ధం ఏఏ కాలాల్లో ఏఏ ఇతర మతాలశాఖల చేత వేటు వేయబడిందో 1950 జూన్ 10న 'జనతా' పత్రికలో ఆయన ఒక చారిత్రక ప్రకటనలా చేశారు. ముఖ్యంగా వీరశైవం, వీరవైష్ణవం, ముస్లింల ఉగ్రవాదం ఒకే కాలంలో భారతదేశంలో రాజ్యవ్యవస్థలను నిర్వహించాయి. మూడు శాఖలూ హింసనే నమ్ముకున్నాయి. కత్తిని ధరించాయి. ఈ మూడు శాఖలు తమకు భిన్నమైన బౌద్ధాన్ని మూడూ విడివిడిగా, ఐక్యంగా అణచివేశాయి. ఈ క్రమాన్ని భారతీయ చరిత్రకారులు అంబేద్కర్ చూసిన కోణంలో చూడలేదు. అంబేద్కర్ ఈ చారిత్రాత్మక ప్రకటనలో ఆ క్రమాన్ని ఇలా వివరించారు:

"In May 1950 Ambedkar told a representative of Janata that he was definitely inclined towards Buddhism. As regards Hinduism, he said that it went through three stages: the

92. Ibid, Page: 87 (Gandhi in 'Harijan', Page:38, 21 March 1936).

Vedic religion, Brahminism and Hinduism. It was during the period of Brahminism that Buddhism was born. Brahminism preached inequality, and Buddhism preached equality. It was not true that after the days of Shankaracharya, Buddhism was dead in India. It was going on for years together. In fact, Shankaracharya and his teacher were both Buddhists. According to him, the decline and downfall of Buddhism in India were due to the adoption of some rituals and practices from Buddhism by the Vaishnava and Shaiva cults which were vociferous in their propaganda against Buddhism. The Mohammedan invasions massacred Buddhist priests and as a consequence they left Bharat. The difficult practices of Buddhism and the unfavourable political atmosphere of India served as a brake to the advancement of Buddhism." [93]

భారతదేశంలో రాజకీయాలు ముమ్మరంగా నడుస్తున్న రోజుల్లో అంబేద్కర్ ఒక తాత్వికుడుగా వెలుగులోకి రావడం, బోధకుడుగా సందేశం ఇవ్వడం అందర్ని ఆశ్చర్యంలో ముంచింది. మన జాతీయ నాయకుల్లో మూడు శ్రేణులుగా వున్న హిందూ ఛాందసవాదులు, హిందూ సాంప్రదాయవాదులు, హిందూ రాజకీయవాదులు అంబేద్కర్‌ను మతమార్పిడిపై వ్యతిరేకించారు. అయినా ఆయన వెనుకాడలేదు. తాను చెప్తున్నది సత్యమైనపుడు ఆ సత్యాన్ని చెప్పడానికి వెనుకాడకూడదనేది ఆయన సందేశం. భారతదేశాన్ని ఇప్పుడు పరిపాలిస్తున్నది హిందూవాదమే, దాని ప్రత్యామ్నాయం బౌద్ధమే అని ఆయన ప్రతిపాదించడమే కాక ఈ దిశగా తన కదలికల్ని ముమ్మరం చేశారు. రాజాజీ, గాంధీ లేవనెత్తిన అభ్యంతరాలను ఆయన కొట్టివేస్తూ 'పూనా ఒప్పందం'లో వీరు చేసిన ద్రోహం దళితులు ఎన్నటికి మరచిపోరనీ, వారికి దళితులకు సలహా ఇచ్చే అర్హతలేదని స్పష్టం చేసారు. *ఈ సందర్భంగా అంబేద్కర్‌ని ఆయనకి అతి సన్నిహితులైన కొందరు మేధావులు 'బౌద్ధంలో చేరే బదులు మీరే ఒక మతాన్ని సృష్టించ వచ్చుకదా?' అని అడిగారు. 'నేను మహర్‌ని, శంకరాచార్యుణ్ణి కాదు. ఒక మహర్ రూపొందించిన మతంలో ఎంత మంది చేరతారు?' అని అడిగారు. కొత్త మతాన్ని మళ్ళీ సృష్టించడం వీలుకాదనే ఆయన బౌద్ధాన్ని పునరుజ్జీవింప చేశారు.*

## బౌద్ధాన్ని అనుకరించిన హిందూవాదం

1954 డిసెంబరు రంగూన్‌లో జరిగిన బౌద్ధ ప్రపంచ మహాసభలో ఆయన పాల్గొని ప్రసంగించడం ఒక చారిత్రాత్మక సంఘటన. బౌద్ధదేశాలుగా ముందుకు

93. Ibid, Page: 93, 94.

వస్తున్న సిలోను, బర్మాలను ఆయన అభినందించారు. అశోకచక్రాన్ని జాతీయ చిహ్నంగా అంగీకరింప జేయడంలో కూడా అంబేద్కర్ కృతకృత్యుడయ్యారు. రాజ్యాంగంలో పాళీ భాషకు గుర్తింపుతేవడంలో, రాష్ట్రపతి భవన్ ముఖద్వారంలో బౌద్ధ సూత్రాలు చెక్కిన రాతిపలకాన్ని పెట్టించడంలో ఆయన జయప్రదులయ్యారు. పునాలోని దేహూరోడ్డులో బుద్ధవిహార్ ముందు బుద్ధుని విగ్రహాన్ని కూడా ఆయన ఆవిష్కరించారు. పండరీపురంలో వెలసిన విఠోబా విగ్రహం నిజానికి బుద్ధుని విగ్రహమని ప్రకటించి హిందువుల గుండెల్లో గుబులు పుట్టించారు. 'పాండురంగ' పదం 'పుండరీకం' అంటే పద్మం నుండి వచ్చిందని, పాళీ భాషలో 'పాండురంగ' అంటే 'బుద్ధుడు' అని ఆయన రహస్యం ఇలా విప్పారు:

"While unveiling an image of Buddha in a newly constructed Buddha Vihar at Dehu Road near Poona, Ambedkar told his audience that the image of the god Vithoba at Pandharpur was in reality the image of the Buddha. He said further that the name of the god Panduranga was derived from Pundalik. Pundalik meant lotus and lotus was called Pandurang in Pali. So Pandurang was none other than Buddha. According to him, Buddhism disappeared from India because of the wavering attitude of the laity which worshipped many other gods and goddesses set up by Brahmins to destroy Buddhism." [94]

బుద్ధుడు రాకముందు విగ్రహాలు ఎక్కువగా లేవు. హిందూ దేవుళ్ళు నిరాకారంగా భావించబడ్డారు. బుద్ధుడికి ముందు రాళ్ళురప్పల్ని హిందువులు పూజించేవారు. బుద్ధుడి రూపాన్ని బయటపెట్టిన తరువాతే వీరు హిందూ దేవుళ్ళ పూర్ణ రూపాలను తయారుచేయడం ప్రారంభించారు. అందుకే రాముని శిల్పం, కృష్ణుని శిల్పం ప్రాంత ప్రాంతానికి వివిధ రకాలుగా వుంటాయి. ఇక అమ్మ దేవతల శిల్పాలకు కళ్ళు పెద్దవి పెట్టి వాటిలో ఏదో శక్తి వున్నట్లు భావసంకల్పాన్ని ఉద్దీపింపజేసేవిగా శిల్పించారు. బౌద్ధాన్ని అనుకరిస్తూనే, బౌద్ధాన్ని నాశనం చెయ్యాలనే దృఢసంకల్పంతో నడిచారు. క్రైస్తవ మతంలో రోమన్‌క్యాథలిక్స్ కూడా విగ్రహారాధనను ప్రోత్సహించారు. బౌద్ధులు బుద్ధుని విగ్రహం పెట్టినా ఆ విగ్రహాన్ని గౌరవించారు కాని పూజించలేదు. కాని తరువాత కాలంలో బ్రాహ్మణులు బౌద్ధంలో జొరబడేకొద్దీ ఆరాధనా క్రమం మరింత పెరిగింది.

94. Ibid, Page: 94.

విగ్రహాలు, దేవాలయాలు, పూజారులు, దేవాలయాలకు భూములు, ఈ వ్యవస్థ అంతా బ్రాహ్మణవాదం పునాదిగా గ్రామాన్ని తిరుగులేని విధంగా అభివృద్ధి చేశారు. గ్రామానికి దేవాలయం, వర్ణవ్యవస్థ, పురోహితులు, జ్యోతిష్యాలు, వాస్తు, తిథి, నక్షత్రాలు, కొలుపులు, జాతర్లు, బలులు, మూఢనమ్మకాలు, కొందరికి విద్య, మెజారిటీకి అవిద్య, కొందరికి భూమి, ఎక్కువ మందికి భూమి లేకపోవడం – ఈ దుర్లక్షణాలన్నింటినీ ఒక విగ్రహం చుట్టే తిప్పారు. ఆ నమ్మకాల పునాది మీద కొందరు నిర్భాగ్యులుగా, కొందరు సౌభాగ్యులుగా జీవించారు. ఈ కుట్రలను అంబేద్కర్ ప్రశ్నించారు. భారతదేశంలో జరిగినంత మతదోపిడి మరెక్కడా జరగటంలేదు. అందుకే కారల్ మార్క్స్ కూడా ఈ గ్రామదోపిడి దేవుని పునాదిగా జరుగుతోందని ఊహించలేక పోయాడు. వర్గంగా గాక వర్ణంగా, కులచట్రంలో ఇరుక్కొని సమాజం ఘనీభవించిందని అంబేద్కర్ బలంగా చెప్పారు. మార్క్స్ ఈ అసలు వాస్తవాన్ని అవగాహన చేసుకోలేక పోయాడు. ఈ వాస్తవాన్ని అంబేద్కర్ చరిత్ర నుండి చెప్పారు, అనుభవం నుంచి చెప్పారు. మత మౌఢ్యం నుంచి, కుల చట్రం నుంచి బయటపడాలంటే బౌద్ధంలోకి రావాలని ఆయన నిక్కచ్చిగా విశ్లేషించారు:

"Referring to Marx's philosophy, he observed, 'Man cannot live by bread alone. He has a mind which needs food for thought. Religion instils hope in man and drives him to activity. Hindu religion has watered down the enthusiasm of the downtrodden. And I found it necessary to change my faith and embrace Buddhism.' " [95]

మనిషి కేవలం తన భౌతిక అవసరాల కోసం మాత్రమే జీవించలేదని, మెదడు ఆలోచించడానికి కూడా ఆహారం అవసరమని, నైతిక జీవనవర్తన తప్పనిసరి అని ఆయన అభిప్రాయపడ్డారు. అణగారిన వర్గాల ఉత్సాహాన్ని హిందూమతం నీరుకార్చేసిందని, కాబట్టి "నా విశ్వాసాన్ని మార్చుకుని బౌద్ధంలోకి వెళ్లాల్సిన అవసరం నాకు కన్పించింది" అని ఆయన తెలిపారు. మనిషికి మతం అవసరం వుంది కాని ఆ మతం దేవుడినో, ఆత్మనో, మూఢనమ్మకాలనో బోధించేదిగా కాక మనిషికి క్రమశిక్షణ నేర్పేదిగా ఉండాలని అంబేద్కర్ చెప్పారు. బౌద్ధాన్ని ఒక తాత్విక విప్లవంగా ఆయన గ్రహించారు.

## అంబేద్కర్ ఆర్థిక దృక్పథం

అంబేద్కర్ బౌద్ధమత బోధనతో పాటు దళితులకు ఆర్థిక దృక్పథం కూడా స్పష్టంగా వుండాలని చెప్పారు. ఆయన పెట్టుబడిదారీ విధానాన్ని వ్యతిరేకించి 'స్టేట్

95. Ibid, Page: 95.

సోషలిజాన్ని' ప్రబోధించారు. ఆనాటి మన జాతీయ నాయకుల్లో స్పష్టంగా నిర్మాణాత్మకమైన సామ్యవాదాన్ని బోధించిన వారు లేరు. ఈ విషయాన్ని డి.ఆర్. జాతవ తన 'సోషల్ ఫిలాసఫి ఆఫ్ బి.ఆర్. అంబేడ్కర్'లో ఇలా స్పష్టం చేశారు:

"Dr.Ambedkar's suggestion of State socialism, or, of mixed social economy, elaborates the economic ideal, which may necessarily establish such economic human relationships, as may be profitable to all members of society. For this purpose, he proposes some restraints on capitalistic enterprise. Capitalism, according to him, cannot liquidate the gross existing inequalities among the people. He opposes capitalism in so far as it hinders radical changes in economic institutions; and he suggests some measure of State control for the benefit of the poor, the fallen and the weak."[96]

సమాజంలో ఆర్థిక విప్లవం తప్పనిసరిగా రాజకీయ విప్లవంతో ముడిపడి వుంది. అందుకే అంబేడ్కర్ ఆర్థిక సామాజిక రాజకీయ విప్లవాలను ఒకే కాలంలో ప్రారంభించారు. రాజకీయ విప్లవానికి ఇచ్చిన ప్రాధాన్యతను ఆయన తాత్విక విప్లవానికి కూడా యిచ్చి రెండింటిని ఏకకాలంలో నడిపించారు. బౌద్ధవిప్లవం రక్తపాతరహిత విప్లవమని బౌద్ధతాత్విక విప్లవం పునాదిగా చేసుకుని అంబేడ్కర్ ఏ కోణం నుంచైనా రక్తపాతాన్ని వ్యతిరేకించారు. రక్తపాతం లేకుండానే సమాజంలో మార్పు తీసుకురావాలనేది ఆయన దృఢనిశ్చయం. తన నిర్ణయానికి ఆయన వివరణ కూడా యిలా ఇచ్చారు:

"Buddhistic countries that have gone over to communism do not understand what communism is. Communism of the Russian type aims at bringing it about by a bloody revolution. The Buddhist communism brings it about by a bloodless revolution. The South-East Asians should give political form to Buddha's teaching... Poverty cannot be an excuse for sacrificing human freedom." [97]

ఈ ప్రతిపాదన భారతీయ మార్క్సిస్టు తత్వవేత్తలకు మింగుడు పడలేదు. ఒక సమాజాన్ని పునర్నిర్మించాలి అన్నపుడు ఆ లక్ష్యసాధనలో జాతికి మానసిక ఉత్తేజాన్ని కల్గించడానికి ప్రవక్త యొక్క నూత్నశక్తులు బయటికి వస్తాయి. ఆవేశం ఎన్నో శక్తుల్ని

96. Social Philosophy of B.R.Ambedkar, D.R.Jatava, Page: 235.
97. Ambedkar A Critical Study, W.N.Kuber, Page: 95.

అణచివేస్తుంది, ద్వేషాన్ని పెంచుతుంది, మాత్సర్యాన్ని కల్గిస్తుంది. అందుకే కరుణ, ప్రజ్ఞతో కూడిన పోరాటానికి అంబేద్కర్ పిలుపునిచ్చారు. ఆయనది ధర్మవీరం. ఆత్మగౌరవం ఆయన తత్వశాస్త్రానికి మూలశక్తి. అందుకని ఆయన 'సమతా సైనిక దళ్'ను ఏర్పాటుచేశారు. క్రమశిక్షణ కల్గిన కార్యకర్తల్ని ఆయన రూపొందించారు. 1928లో ఆయన ఈ వాలంటరీ దళం ఆవశ్యకతపై ఇలా మాట్లాడారు:

"There was a time when we wanted honourable place in Hindu fold; now we demand that our community shoud be reorganised as co-equal with Hindu society. Now we demand political equality. The Dal is pledged to establish political, social and economic equality." [98]

క్రమశిక్షణాయుతమైన ఒక సేన దళితులకు ఉండాలని అంబేద్కర్ 'సమతా సైనిక్ దళ్'ను నిర్మించారు. అర్.యస్.యస్, విశ్వ హిందూ పరిషత్ హిందూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతుంటే ప్రజల్లో సమతను తీసుకరావడం కోసం ఒక నిర్మాణాత్మకమైన సంఘాన్ని అంబేద్కర్ రూపొందించి ఒక నూతన సంస్కృతికి ఒరవడి దిద్దారు. రాయలసీమ ప్యాపిలి గ్రామంలో వినాయక విగ్రహాన్ని ఊరేగిస్తున్న దళితులపై దాడిచేసిన బి.సిలు, చేయించిన అగ్రకులాల వారు హిందూమతోన్మాదంతోనే ఆ పని చేశారనేది అర్థమవుతుంది. ఇటువంటి సంఘటనలు జరగకుండా వుండాలంటే తప్పక సమతా సైనిక దళ్ వంటి సేనల అవసరం ఎంతైనా వుంది. అంబేద్కర్ స్థాపించిన సంస్థలలో సమతా సైనిక దళ్ చారిత్రాత్మకమైనది. ఆయన సమతా సైనిక దళ్‌కు అహింసా మార్గాన్ని బోధించారు. అంబేద్కర్ 1942 జులైలో సమతా సైనిక దళ్ నిషేధంపై ఆగ్రహాన్ని యిలా వ్యక్తంచేశారు:

"Addressing the Samata Sainik Dal Conference in July 1942, he observed that he had love for non-violence, but he differentiated non-violence from abject surrender. Although love and kindness towards all creatures was a part of the principle of non-violence, to destroy all evil-doers was the principal element in the doctrine of ahimsa. After the assassination of Gandhiji in 1948, this organisation was banned. He remarked that to disband it was an act of cowardice." [99]

బౌద్ధంలోని కొన్ని మానవతా సూత్రాలను పొదిగి సమతా సైనిక దళ్‌ని ఏర్పాటు చేశారు. జీవులు ఒంటరిగానైనా, సమూహంగానైనా తమను తాము రక్షించుకుంటాయి.

98. Ibid, Page: 66.
99. Ibid, Page: 66.

అది వాటి ప్రధాన లక్షణం. ఈ ప్రక్రియ దళితుల్లో కొరవడిన నేపథ్యంలో అంబేద్కర్ నిర్మించిన సమతా సైనిక దళ్ ఒక రక్షణ శిబిరంగా ఏర్పడి దళితుల ఆత్మరక్షణ పోరాటానికి పతాకలు ఎత్తింది. ఇతరులను చంపడమో, హింసించటమో, అవమాన పర్చడమో సమతా సైనిక దళ్ లక్షణం కాదు. శిథిలం అవుతున్న మానవ విలువల్ని దళ్ పునరుజ్జీవింప చేసింది. ఆ దిశగా అంబేద్కర్ 'సమీకరించు, బోధించు, పోరాడు' నినాదాన్ని కూడా ఆచరణలో దళ్ ముందుకు తీసుకెళ్ళింది. అంబేద్కర్ జీవితంలో ఇదొక ముఖ్యమైన మలుపు.

దళితుల విముక్తికి ఆర్థిక పరమైన సంస్కరణలపై ఒక విధాన నిర్ణయం చాలా అవసరమని అంబేద్కర్ ప్రబోధించారు. 1945లో ఆయన అభిప్రాయాల్ని 'టైమ్స్ ఆఫ్ ఇండియా' ప్రచురించింది. 'సైమన్ కమీషన్' రిపోర్టు గురించి, దళితుల ఆర్థిక విముక్తి గురించి ఆయన ఇలా అన్నారు:

"Ambedkar blamed caste Hindus for untouchability. In the same vein he attacked government policy with regard to the Scheduled Castes. He was speaking on the Report of the Commission for Scheduled Castes and Scheduled Tribes. He suggested some measures for economic emancipation. He put a new two-nation theory - one is ruling nation and the other a subject nation. He accused the policy as very unsympathetic towards his community. Lastly, he said that the report was a doctored and tutored document." [100]

## అంబేద్కర్ జాతీయవాద పోరాటం

దళితజాతి విముక్తికి బహు పార్శ్వాల నుంచి పోరాడిన అంబేద్కర్ ఏ దశలోను తన పోరాటాలను హింసాత్మకంగా మలచడానికి ప్రయత్నించలేదు. ఆయన పోరాట దృక్పథంలో ముఖ్యంగా ఆత్మరక్షణ, ఆత్మబలం దాగివుంది. ఈ పద్ధతి అటు హింసావాదులైన ఆర్.యస్.యస్ వారికి, నిజాయితీ శూన్యులైన కాంగ్రెస్ వారికి ఆనాడు అర్థంకాలేదు. ఆయనలోని నిబద్ధమైన జాతీయవాదాన్ని కూడా వారు గుర్తించలేక పోయారు. 1933 మార్చి 11న ఆయన 'జనతా' పత్రికలో భారతదేశం ఎందుకు దిగజారుతుందో ఇలా వివరించారు:

"According to Ambedkar, the ideas of hero-worship, deification, and neglect of duty have ruined Hindu society and were responsible for the degradation of our country. At the appearance of a national calamity god was supposed to de-

100. Ibid, Page: 67 (The Times of India, Bombay, 17 May 1945).

scend down and save the people from danger. He remarked that the result of this ideology was that instead of taking a united action against their enemies people awaited the arrival of an incarnation to do this job for them." [101]

అంబేద్కర్ కొన్ని వందల వేల సభల్లో ఉపన్యసించారు. ఎన్నో విలువైన సత్యాలను సమాజానికి ఎరుకపరచారు. మానసిక విప్లవానికి, సామాజిక అవగాహనకు తోడ్పడే ఆయన ఉపన్యాసాలు వినడానికి వేలాది మంది ప్రజలు ఎడ్లబళ్ళు కట్టుకొని మీటింగులకు వచ్చేవారు. ఆనాటి పత్రికలు ఆయన ఉపన్యాసాలను సరిగా క్రోడీకరించి ప్రచురించక పోవడం వల్ల ఈనాడు ఆయన భావాలను మొత్తం తెలుసుకోలేక పోతున్నాం. ప్రపంచంలో అత్యున్నతమైన వ్యక్తిత్వాల్లో అంబేద్కర్ ఒకరు. కారల్‌మార్క్స్ స్థాయిలో అంబేద్కర్ తన తత్వశాస్త్రాన్ని విశ్లేషించినా ఆ స్థాయిలో ఆయనకు పేరు రాకపోవడానికి కారణం ఆయన యూదుడో, బ్రాహ్మణుడో కాకపోవడమే. మేథావి అత్యున్నత వర్గాల్లోను, కులాల్లోను పుట్టాలనే నమ్మకం ఇప్పటికీ హిందూ కమ్యూనిస్టుల్లో పాతుకుపోయింది. అందుకే వారు ఇప్పటికీ అంబేద్కర్‌ని మనస్సు పెట్టి చదవలేక పోతున్నారు. అంబేద్కర్ ఉపన్యాసాలను ఆనాటి ప్రముఖ పత్రికలు గాంధీ, జిన్నా స్థాయిలో ప్రచురించి వుంటే భారత స్వాతంత్రోద్యమంలో నిజంగా ఎవరు పోరాడారో అనే సత్యం బయటకు వచ్చేది. కులం భారతదేశంలో మనిషికి ఎదుగుదలకు అడ్డుగోడగా వుండి ప్రతిభా విపత్తుల్ని ప్రదర్శించడానికి ఒక వేదికను ఇవ్వడానికి నిరాకరిస్తుంది. అయినా వీటన్నిటినీ తట్టుకొని అంబేద్కర్ తన ఆలోచనలను, ఉపన్యాసాలను కొనసాగించారు. కొన్నిసార్లు ఆత్మరక్షణ గురించి, కొన్నిసార్లు రాజకీయ చైతన్యం గురించి, కొన్నిసార్లు మత విప్లవం గురించి ఆయన మాట్లాడుతూనే వచ్చారు.

## మహాయాత్రికుడు

అంబేద్కర్ విస్తృతంగా ప్రయాణించారు. సమస్య వున్నప్పుడు చిన్న గ్రామానికైనా వెళ్ళడానికి ఆయన వెనుకాడలేదు. తన ప్రజల కోసం ఆయన బుద్ధి పరంగా, భౌతిక పరంగా ఎంతో శ్రమ చేశారు. ఆయన అధ్యయనం, అవగాహన సమకాలీనంలో ఆయనను నిలబెట్టాయి. ప్రపంచంలోనే చాలా అరుదుగా అంబేద్కర్ వంటి వ్యక్తిత్వాలు ఆవిర్భవిస్తాయి. మచ్చలేకుండా జీవించడానికి ఆయనొక నమూనా. సున్నిత హృదయం కల్గిన ఆయన సమస్యని జ్ఞానపరంగానూ, హృదయ పరంగా అర్థం చేసుకోవడంలో దిట్టగా వుండేవారు. *ఉపన్యాసాలు చెప్పడం వేరు, వాటిని ఆచరణాత్మకంగా జీవితంలో ప్రతిఫలింప జేయడం వేరు.* మనిషికి వుండే నైతిక

101. Ibid, Page: 71.

విలువలే వాటికి కొత్త శక్తిని తీసుకొస్తాయి. అంబేద్కర్ తన బోధనల విషయంలో చాలా స్పష్టంగా వున్నారు కాబట్టి ఆయన చెప్పి అర్ధశతాబ్ది దాటినా ఆ బోధనల వన్నె తరగలేదు. భారతీయ సమాజంలో ఇప్పుడు వచ్చిన మార్పులు, మలుపులు అన్నీ అంబేద్కర్ ఆలోచనల నుండి ఆవిర్భవించినవే.

సమకాలీనాన్ని ఇంత చారిత్రాత్మకంగా ప్రభావితం చేసిన అంబేద్కర్‌ని కులతత్వం వల్లనే హిందువులు గుర్తించడానికి వెనుకాడారు. అయినప్పటికి ప్రపంచ వ్యాప్తంగా ఈనాడు అంబేద్కర్ మీద జరుగుతున్న పరిశోధనలు ఆయన్ని లోతుగా అవగాహన చేసుకోనిస్తాయి. అంబేద్కర్ ఆలోచనల ప్రభావం హిందూ సమాజం మీద ఎక్కడ పడుతుందో అని గాంధీ భయకంపితుడయ్యారు. అందుకే తన 'హరిజన్' పత్రికలో హిందూ మతాన్ని సమర్థిస్తూ అంబేద్కర్‌కి సమాధానం చెప్పడానికి ప్రయత్నం చేశారు. 1936 జులై 18వ తేదీ అంబేద్కర్‌ని ఉద్దేశించి గాంధీ 'హరిజన్' పత్రికలో అంబేద్కర్ హిందుమతానికి గొప్ప సవాల్ అని ఇలా కులసమాజాన్ని సమర్థించుకున్నారు:

"Religion does not live by learning. It lives in the experiences of saints and seers, in their lives and sayings. Caste has nothing to do with religion. Varna and ashrams are institutions which have nothing to do with castes. The law of varna defines not our right, but our duties. There is nothing in the law of varna to warrant a belief in untouchability. Ambedkar's profound mistake lies in his picking out the texts of doubtful authenticity and value, and the state of degraded Hindus who are no fit specimens of the faith they so woefully misinterpreted. In his able address, the Doctor has overproved his case. A religion is to be judged not by its worst specimens but by the best it might have produced." [102]

("నేర్చుకోవడం, చదవడం ద్వారా మతం అర్ధం కాదు. సాధువులు, ఆచార్యుల జీవితానుభవాలలో, వారి ప్రవచనాలలో మతం జీవిస్తుంది. కులానికి, మతానికి సంబంధం లేనేలేదు. వర్ణ మరియు ఆశ్రమ అనే రెండు సంస్థలకు కులాలకు పొత్తులేదు. వర్ణధర్మం మన హక్కులను కాక బాధ్యతలను తెల్పుతుంది... అంటరానితనాన్ని పాటించాలని వర్ణధర్మం చెప్పటం లేదు. ఎటువంటి ప్రాధాన్యత, విలువ లేని గ్రంథాలను ప్రస్తావించడం అంబేద్కర్ చేసిన పొరపాటు. హిందూమతంలో అణగదొక్కబడినవారి (అంటరానివారు) స్థితి గురించి కూడా వ్యాఖ్యానం సరిగాలేదు. తన ఉపన్యాసంలో అంబేద్కర్ చేసిన ప్రస్తావనలు అసంగతమైనవి. ఒక మతంలో

102. Ibid, Page: 49, (Gandhi in 'Harijan', 18 July 1936).

ఉన్న దుష్ట ఉదాహరణల నుండి కాక ఆ మతం నుండి వచ్చిన అతి శ్రేష్టమైన ఉదాహరణల ప్రాతిపదికగా మాత్రమే ఆ మతంపై మనం తీర్పు చెప్పాలి.")

గాంధీ వక్ర భాష్యానికి అంబేద్కర్ తీవ్రంగా ప్రతిస్పందించారు. హిందూ శాస్త్రాలను ఆచార్యులు మాత్రమే వ్యాఖ్యానించాలని గాంధీ అంటే, మహాత్ములు ఎవ్వరూ కుల వ్యవస్థను ఎదురించలేదని పైగా సమర్థించారని అంబేద్కర్ సమధానమిచ్చారు. దేవుని దృష్టిలో మానవులంతా సమానమే అని మహాత్ములు చెప్పారు. కాని వారు మనిషీ మనిషీ సమానమని చెప్పలేదని, మహాత్ముల పుణ్య జీవితాలు, పవిత్రాశయాలు లాంటివేమీ కులం, అంటరానితనంపై పోరాడలేదని ఆయన స్పష్టం చేశారు. అంతేకాక ధ్యానదేవ్, ఏక్‌నాథ్ వంటి సంతుల జీవితాలను ఉదహరిస్తూ గాంధీ బలహీనమైన వాదనను అంబేద్కర్ కొట్టి పడేశారు. ఇక గాంధీ 'దుఃఖార్తుల' ఉదాహరణను ప్రస్తావిస్తూ హిందూమతంలో పీడితులు అధికంగాను, లాభంపొందేవారు అతి తక్కువగా ఎందుకున్నారని గాంధీని అంబేద్కర్ ఎదురు ప్రశ్నించారు. ఒకవేళ ఈ దుఃఖితులే మత ఆదర్శాన్ని అర్థం చేసులేకపోయారా? లేక మత ఆదర్శమే లోపభూయిష్టమైనదా? – హిందూ మత ఆదర్శమే దుర్మార్గమైనదని అంబేద్కర్ విశ్వసించారు.

పూర్వీకుల వృత్తిని పాటించాలన్న గాంధీ ఆదర్శం ఆచరణాత్మకంగా అసాధ్యమైనదిగా, నైతికంగా నికృష్టమైనదిగా అంబేద్కర్ భావించారు. "నిజమైన బ్రాహ్మణులు దాన ధర్మాలతో జీవిస్తూ తమ ఆధ్యాత్మిక సంపదను ఉచితంగా పంచుతున్నారని" గాంధీ భావిస్తే, ఈ 'ఆధ్యాత్మిక సంపద' వారికి ఒక ఉన్నత వృత్తిని వ్యభిచారంలా మార్చటం ద్వారా వచ్చిందనీ, ఇది మత సేవ మాత్రమే అనీ అంబేద్కర్ నిక్కచ్చిగా ఎదురుదాడికి దిగారు.

అంబేద్కర్ దృష్టిలో వర్ణం, కులం అనేది దుర్మార్గమైన ఆదర్శాలు. వర్ణ వ్యవస్థను పునరుద్ధరించడం ద్వారా భగవద్గీత తీరని ద్రోహానికి పాల్పడింది. నిజానికి భగవద్గీతలో పుట్టుకపైనే వర్ణం ఆధారపడి ఉందని చెప్పలేదు. అందుకే అంబేద్కర్ ఇలా వ్యాఖ్యానించారు: "వర్ణం పుట్టుక పైన ఆధారపడిందని, ఒక వర్ణం యొక్క వృత్తి వంశపారంపర్య సిద్ధాంతంపై ఆధారపడిందనీ గాంధీ భావిస్తున్నారు. అందుకే వర్ణానికి గల మరో పేరే కులం."

ఈ మొత్తం వాదప్రతివాదాలలో రాజకీయవాది గాంధీలో దాగివున్న హిందూవాదాన్ని అంబేద్కర్ బట్టబయలు చేశారు. గాంధీ కథనం మార్మికంగా వున్నా అంబేద్కర్ తన శాస్త్రీయ దృక్పథం నుంచి చేసే వాదవివాదాల ద్వారా ఎన్నో అంతః

గర్భితమైన కపటత్వాలను బయటకుతీశారు. గాంధీ 'పూనా ఒప్పందం'లో ఒక హిందూ మనస్తత్వవాదిగా వ్యవహరించారు. మైనార్టీలు, షెడ్యూల్డు కులాలు, జాతులు గాంధీని సరిగా అర్థం చేసుకోవాలని అంబేడ్కర్ వారికి ఆయన మనస్తత్వాన్ని విశ్లేషించారు. సమాజంలో ఎంతో మంది వ్యక్తులు ప్రవక్తలుగా ముందుకు వస్తారు. వారి ఆంతర్యాన్ని సమాజం పట్టుకోలేదు. ఏదో ఒక కీలక చారిత్రక ఘటనలలోనే వారి మనస్తత్వం బయటకువస్తుంది. 'పూనా ఒప్పందం'పై, పాకిస్తాన్ విభజనపై అంబేడ్కర్‌కు వున్నంత స్పష్టత, స్వచ్ఛత గాంధీకి లేకపోయినా, భారతీయులు ఆయన ద్వంద్వ ప్రవృత్తిని అర్థం చేసుకోవడానికి ఆలస్యం పట్టినా, అంబేడ్కర్ మాత్రం గాంధీ మనస్తత్వాన్ని అద్దం పట్టి చూపిస్తూనే వచ్చారు. ఇక్కడ అంబేడ్కర్‌లో వున్న సామాజిక తత్వవేత్తే కాక, సామాజిక మానసిక తత్వవేత్త కూడా ముందుకు వచ్చాడు.

## గాంధీ మీద పాశ్చాత్యుల భ్రమలు

గాంధీ గురించి పాశ్చాత్యులు అత్యున్నతంగా చర్చించుకుంటున్న దశలో ఆయనకు సంబంధించిన ఎన్నో నూత్న సత్యాలను నిష్కర్షగా అంబేడ్కర్ బయట పెట్టారు. అంబేడ్కర్ చేసిన విశ్లేషణల వల్లే గాంధీ యొక్క మరో రూపం ప్రపంచానికి అర్థమయింది. అంబేడ్కర్‌కి ఇతరులలో లేని విశ్లేషణా శక్తి, సత్య పరిశోధనాశక్తి వుండటం ఆయన్ని ఒక ప్రవక్తగా ప్రజల ముందు నిలిపాయి. అంబేడ్కర్ వచ్చే వరకు అస్పృశ్యతా నిర్మూలనకు శాస్త్రీయమైన పరిష్కారం చెప్పిన వారు లేరు. ఆయన ఈ సమస్యని ఎంత లోతుగా చూశారో గాంధీ అదే సమస్యను అంత ఉపరితలంలో చూశారు. 'హిందూమతాన్ని కూల్చకుండా అస్పృశ్యత పోదు' అనే స్పష్టమైన అంబేడ్కర్ వైఖరి భారతీయ సామాజిక రంగాన్నే కాక రాజకీయ రంగాన్ని కూడా కుదిపేసింది. బ్రాహ్మణవాద వ్యతిరేక ఉద్యమాన్ని నడిపిన కులాలు మళ్ళీ బ్రాహ్మణవాదంలోనే యిమిడిపోవడాన్ని అంబేడ్కర్ నిరసించారు. 1944లో అంబేడ్కర్ అస్పృశ్యత మూలాలను ఇలా పట్టుకున్నారు:

"The root of the untouchability is the caste system; the root of the caste system is religion attached to varna and ashram; and the root of varnashram is Brahminical religion; and the root of the Brahminical religion is authoritarianism or political power." [103]

అస్పృశ్యతకు ఇంత శాస్త్రీయమైన నిర్వచనం ఇచ్చిన తత్వవేత్త భారతీయ సమాజంలో గత 2500 సంవత్సరాల్లో రాలేదంటే అతిశయోక్తిలేదు. "అస్పృశ్యతకు

103. Ibid, Speech by Ambedkar in Depressed Classes Conference, 1944 (Ambedkar Jayanthi Number), Page: 53.

మూలం కులం, కులానికి మూలాలు హిందూమతం, దాని వర్ణవ్యవస్థ, దాని ఆశ్రమ పద్ధతి. వీటన్నింటికి మూలం బ్రాహ్మణవాదుల ఆలోచన. ఈ సామాజిక మత పెత్తనానికి రాజకీయ అధికార దండం మూల హేతువు" అని చెప్పిన అంబేడ్కర్ మాట ఇప్పటికీ అనువర్తితం అవుతూనే వుంది. ఈనాడు భారతదేశంలో పేదరికంలో వున్న వారి సంఖ్య వంద మందికి యాభైమందికి కాగా, వారిలో బహుసంఖ్యాకులు దళితులే. భారతదేశంలో పేదలకు, ధనవంతులకు మధ్య అంతరం నానాటికి పెరిగి పోతోంది. ప్రపంచంలోని అత్యధిక ధనవంతులలో భారతదేశ అగ్రవర్ణాల్లో ఐదు కులాల వారే వున్నారు. ఇది కులపెత్తందారీ సమాజం. పెట్టుబడిదారి సామ్రాజ్య సమాజం కూడా.

## ధనాధిపతుల గుత్తస్వామ్యం

ప్రపంచంలో వంద కోట్ల డాలర్లకన్నా ఎక్కువగా ఆస్తులున్న వారిలో అయిదుగురు భారతదేశంలో వున్నారు. వారు విప్రో అధిపతి అజీం ప్రేమ్‌జీ (670 కోట్ల డాలర్లు), ముఖేష్ అండ్ అనిల్ అంబానీ (600 కోట్ల డాలర్లు), సునిల్ మిట్టల్ (270 కోట్ల డాలర్లు), గోద్రేజ్ కుటుంబం (200 కోట్ల డాలర్లు), శివనాడార్ (180 కోట్ల డాలర్లు), అనిల్ అగర్వాల్ (100 కోట్ల డాలర్లు). ఇదొక వైపు చిత్రమైతే, మరో వైపు ఇదే దేశంలో 26 శాతం మంది దారిద్ర్య రేఖ కింద మగ్గుతున్నారు. ప్రపంచంలో మూడింట ఒక వంతు పేదలకు, అంటే 35 కోట్లకు మన దేశమే నివాసం అని ఆర్థికవేత్తలు చెప్తున్నారు. నిజానికి ధనవంతుల్లో 95% అగ్రవర్ణాల వారే వున్నారు. ధనవంతులు అవ్వడానికి వారికే ఎక్కువ అవకాశాలు వున్నాయి. కొన్ని వేల సంవత్సరాలు ఆస్తి సంపాదించే హక్కునే దళితులకు ఇవ్వలేదు. భూమికి దూరంగా, పట్టాకి దూరంగా వారు బతికారు. కొన్ని వందల సంవత్సరాలు నాణేలను, రూపాయి కాగితాన్ని వారు చూడలేదు. శుభ్రమైన నీరు వారికి దొరకలేదు. ఆస్తి కొందరికి జన్మతః ప్రాప్తిస్తుండగా ఆస్తిని పొందే హక్కు దళితులకు లేకపోవడం వలన వారు పోరాడి ఆహారం, ఇల్లు సంపాదించుకునే స్థాయికి వారిలో 20 శాతం మంది కూడా గత 50 యేండ్లలో చేరలేకపోయారు. అంతేకాదు రాజ్యాంగ హక్కులు చట్టసభల్లోను, పార్లమెంటుల్లోను, గ్రంథాల్లోను లిఖించబడినవే కాని ఆచరణలో అవి ప్రతిఫలించడం లేదు.

డా॥బి.ఆర్.అంబేడ్కర్ ఆలోచనలను ముందుకు తీసుకుపోవాలంటే సామాజిక ఆర్థికశాస్త్రాన్ని కూడా మనం అధ్యయనం చెయ్యాలి. సమాజంలో కొన్ని కులాలకే ఆర్థిక వనరులపై గుత్తాధిపత్యం వుంది. అందుకే పునాది అంశాలపై చర్చ

జరగాల్సివుంది. ఈ చర్చను అంబేద్కరే ప్రారంభించినా అది విస్తృతంగా ముందుకు రాకపోవడానికి కారణం బ్రాహ్మణవాద ఆర్థికశాస్త్రం. బ్రాహ్మణవాద అర్థశాస్త్రం భారతదేశాన్ని రాను రాను తాకట్టులోకి నెట్టుతోంది. పేదరికం 'కర్మ'గా అది వీరికి రాసిపెట్టిన 'రాత'గా అభివర్ణించిన హిందూమతం 'కర్మ-రాత'ను పేదరికం పేరుకుపోవడానికి సాధనంగా వాడింది. అందుకే జాషువా కర్మ సిద్ధాంతాన్ని ఇలా శపించారు:

"కర్మ సిద్ధాంతమున నోరు కట్టివేసి
స్వార్థలోలురు నా భుక్తి ననుభవింత్రు
కర్మమననేమొ దానికీ కక్షయేమొ
యీశ్వరునిచేత ఋజువు చేయింపవమ్మ" (గబ్బిలము-జాషువా, పేజీ:17)

ఈ దేశంలో పాలకవర్గం 'కులం' ప్రాతిపదికగా ప్రజలకు వ్యతిరేకంగా ఆర్థిక స్వామ్యాన్ని అభివృద్ధి చేస్తోంది. స్వాతంత్రోద్యమ కాలంలో ఈ మార్గాన్ని ముందుకు తీసుకెళ్ళిన వాడు గాంధీ. ఈ విషయంపై చర్చిస్తూ రజనీ పామీదత్ 'ఇండియా టుడే' లో గాంధీ ఎలా సనాతన హిందూ ధర్మవాదో నిరూపించడానికి 1920 అక్టోబర్ 12న 'ఎంగ్ ఇండియా'లోని గాంధీ రాతలను ఇలా పేర్కొన్నారు:

"I call myself a Sanatani Hindu, because-

"1. I believe in the Vedas, the Upanishads, the Puranas and all that goes by the name Hindu scriptures, and therefore in avataras and re-birth.

"2. I believe in the Varnashrama Dharma, in a sense in my opinion strictly Vedic, but not in its present popular and crude sense.

"3. I believe in the protection of the cow in its much larger sense than the popular.

"4. I do not disbelieve in idol-worship."

(Gandhi, in Young India, October 12, 1921) [104]

("నన్ను నేను సనాతన హిందువుగా పిలుచుకుంటాను, ఎందుకంటే

1. వేదాలను, ఉపనిషత్‌లను, పురాణాలను, హిందూధర్మశాస్త్రాలను, అవతారాలను, పునర్జన్మను నేను విశ్వసిస్తాను.

104. India To-Day, R. Palme Dutt, Page: 471.

2. నేను వర్ణాశ్రమ ధర్మాన్ని విశ్వసిస్తాను. అయితే ఇది వేదాల ధర్మం. ఇపుడు చెబుతున్నది కాదు.
3. గోసంరక్షణను నేను విశ్వసిస్తాను.
4. విగ్రహారాధనను నేను సమర్థిస్తాను."

(గాంధీ, యంగ్ ఇండియా పత్రిక, అక్టోబర్ 12, 1921)

గాంధీ తన సనాతన నమ్మకాల వల్ల అంబేద్కర్ ప్రతిపాదించిన సామాజిక సామ్యవాద భావాలను వ్యతిరేకించారు. పైగా ఆనాడు ఆయన చెప్పిన మాటలన్నింటిని ఈనాడు ఆర్.యస్.యస్, బి.జె.పి నాయకులు తమ భావాలకు వీలుగా అన్వయిస్తున్నారు. వారు వీర్‌సవార్కర్ కంటే గాంధీనే ఎక్కువ ఉదహరిస్తున్నారు. ఆనాడు స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న కాంగ్రెస్ 'ఈ సంపదను దేవుడు సృష్టించాడు, ఇది ఎంత వరకు ఎవరికి ప్రాప్తం అవుతుందో వారికే దక్కుతుంది, ఎవరి వృత్తిని వారే చెయ్యాలి' అనే సనాతనాలకు కట్టుబడి వుంది. కాంగ్రెస్ నాయకులు ఇంగ్లీషువారిని రాజ్యాన్ని పాలించుకోవడానికి మాత్రమే స్వాతంత్ర్యాన్ని అడిగారు గాని ఇక్కడ వున్న ప్రజల్లో అసమానత పోవాలని వీరు కలలో కూడా కోరుకోలేదు. వీరికి నాయకత్వం వహిస్తున్న గాంధీ పూర్తిగా హిందూవాది కావడంతో సామ్యవాద దృక్పథం నుంచి ఆయన ఆలోచించ లేక పోయారు. మరోప్రక్క కమ్యూనిస్టులు భారతదేశాన్ని ఆర్థికంగా విముక్తి చేయ్యాలంటే తప్పకుండా కులం మీద, మతం మీద పోరాడాలనే దృక్పథాన్ని కలిగి లేకపోవడం వారి హిందూ మనస్తత్వానికి నిదర్శనం.

## తిలక్ హిందూ జాతీయవాదం

గాంధీతో పాటు జాతీయోద్యమంలో పాల్గొన్న ఇతర నాయకులు అయన భావాలే కల్గివున్నారు. ముఖ్యంగా తిలక్ ఎంత హిందూమత తీవ్రవాద జాతీయవాదో పామిదత్ యిలా వివరించారు:

"The alliance of radical nationalism with the most reactionary forces of orthodox Hinduism was signalised by Tilak when he opened his campaign in 1890 with a fight against the Age of Consent Bill, which sought to raise the age of consummation of marriage for girls from ten vears to twelve years. This Bill was supported by Ranade and the older progressive national leaders. Tilak led a ferocious campaign against it, voicing the demands of the most reactionary forces of Hindusim.

Later, he organised the 'Cow Protection Society' (the sacredness of the cow, according to the principles of Hinduism)."[105]

గాంధీ ముందు తిలక్ హిందూ సనాతన వాది. ఆయన భారతదేశ సామాజిక వ్యవస్థ చెక్కు చెదరకుండా వుండాలని తాపత్రయ పడ్డాడు. పెళ్లి వయస్సు 10 నుండి 12కు పెంచే బిల్లును తిలక్ తీవ్రంగా వ్యతిరేకించాడు. కాంగ్రెస్ నాయకుల్లో పెక్కురు హిందూవాదులే. ఈ రోజు ఆర్.యస్.యస్, బి.జె.పి నాయకులు 'గోరక్షణ సమితి'లు పెట్టడమే కాక, ఉద్యమం కూడా చేస్తున్నారంటే వాళ్లు తిలక్ ఉన్మాదపు ఆచరణనే తిరగతోడుతున్నారు. కాంగ్రెస్ హిందూ మతవాద జాతీయవాదుల నినాదాల్ని ఇప్పుడు ఆర్.యస్.యస్ వాళ్ళు మోస్తున్నారు. గోవధ నిషేధ ఉద్యమం ద్వారా ముస్లిం వ్యతిరేకతని, దళిత వ్యతిరేకతని ఆ రోజు నుండి ఈ రోజువరకు వారు ప్రకటిస్తూ వచ్చారు. ప్రతి పండగని మత ఉద్రేకానికి, మతరాజకీయాలకు వీరు వినియోగించుకుంటున్నారు. గణేష్ ఉత్సవాన్ని మహారాష్ట్రలో, కాళీ ఉత్సవాన్ని బెంగాల్లో, ఇలా ఎక్కడ ఉద్రేకపూరితమైన మతాంశం వున్నా హిందువులు దాన్ని రెచ్చగొట్టి వారికి అనుకూలంగా మలచుకొని వారి రాజకీయాలను, వారి ఆర్థిక ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నారు. ఈ లోతుల్ని అంబేద్కర్ ఆనాడే విశ్లేషించారు. అందుకే ఆయన ప్రత్యామ్నాయంగా బౌద్ధ స్వీకారాన్ని ప్రబోధించారు. జాతీయోద్యమ కాలంలో కాంగ్రెస్ నాయకులు దళితుల ఆర్థిక సామాజిక సమస్యను అర్థం చేసుకోలేక పోయారు. వారు గాంధీ బాటలోనే కొద్ది కొద్ది తేడాలతో నడిచారు. జాతీయోద్యమం హిందూ మతోన్మాదంతో ముడిపడి నడుస్తోందని అంబేద్కర్ చెప్పిన సత్యాన్ని ఆనాడు కమ్యూనిస్టులు కూడా అర్థం చేసుకోలేక పోయారు. ఈనాడు చెలరేగుతున్న హిందూ మతోన్మాద రాజకీయ వ్యవస్థను చూసి కమ్యూనిస్టులు వ్యాఖ్యానాలు చేస్తున్నారు కాని అంతే తీవ్రంగా ఆనాడు అంబేద్కర్ ఈ సంగతిని గుర్తించారనే చారిత్రక సత్యాన్ని వాళ్లు విస్మరించారు.

## భారతదేశ విముక్తికి అంబేద్కర్ మార్గం

అందుకే అంబేద్కర్‌ని అధ్యయనం చెయ్యడం పైనే భారతదేశ విముక్తి ఆధారపడి వుంది. ఈ అవగాహనకు రావడానికి భారతీయులు అంబేద్కర్ జీవితాన్ని, తత్వ శాస్త్రాన్ని లోతుగా అధ్యయనం చేయవలసి ఉంటుంది. భారతదేశంలో జీవితం లేకుండా ఏ అధ్యయనం సఫలీకృతం కాదు. ఆయన ఎదిగిన క్రమాన్ని చెప్తూ డబ్ల్యూ.యన్. కుబేర్ ఇలా చెప్పారు:

105. Ibid, Page: 325.

"But it could not be denied that he was one of the most erudite among Indian leaders. India, Britain, the USA, Germany - all these countries have showered their academic honours upon him. Economist and lawyer, professor and author, fighter and politician - there were several facets of his career. What Johnson said about Goldsmith may be said about Ambedkar. 'He touched nothing that he did not adorn.' " [106]

అంబేద్కర్ ఇలా బహుముఖంగా వ్యవహరించడానికి ఆయనలో వున్న అంకిత భావం ముఖ్యమైన పాత్ర వహించింది. పాశ్చాత్య తత్వవేత్తలలో ఎవరికీ తీసిపోని సృజనాత్మక ఆయన ఆలోచనా విధానంలో వుంది. ఒక నిర్దిష్టమైన భావసంపత్తి, ప్రణాళికబద్ధమైన జీవన విధానం ఆయనలో వున్నాయి. ఏదీ సులభంగా సాధించాలని ఆయన అనుకోలేదు. కఠినమైన చిక్కుముడులను ఆయన విడదీశారు. మార్క్స్ 'కాపిటల్' రాయడానికి ఎంత కష్టపడ్డాడో అంబేద్కర్ కూడా 'బుద్ధా అండ్ ధమ్మా' రాయడానికి అంతే కష్టపడ్డారు.

## అంబేద్కర్ - మార్క్స్

కారల్ మార్క్స్ జీవించిన పద్ధతికి, అంబేద్కర్ జీవించిన పద్ధతికి చాలా పోలికలు వున్నాయి. ఇద్దరూ ఒక సిద్ధాంతాన్ని తేలికగా అంగీకరించరు. ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థను మార్చడానికి కారల్ మార్క్స్ ఎంత సీరియస్‌గా ఆలోచించాడో భారతదేశ సామాజిక విముక్తికి అంబేద్కర్ అంతే సీరియస్‌గా ఆలోచించారు. కారల్ మార్క్స్ తన సిద్ధాంత పోరాటంలో దేనికీ రాజీపడకుండా అభిప్రాయాల్ని వ్యక్తీకరించాడని 'కారల్‌మార్క్స్ జీవితచరిత్ర'లో ఇలా చెప్పబడింది:

"Karl Marx had a hard life, but he never sought an easy one. He was above all a fighter. He devoted a lifetime to fighting for the freedom and happiness of men of labour, fighting against the exploiters and their servitors. At an early age, he threw himself into the fight against autocracy, obscurantism, and political and social oppression. Throughout his life he wielded the weapon of relentless criticism of erroneous ideas, spurious slogans, pseudoscientific theories, inertness, hypocrisy, and faint-heartedness, issuing a challenge to the ruling classes and their ideologists and political leaders."[107]

---

106. Ambedkar A Critical Study, W.N.Kuber, Page: 283.
107. Karl Marx-A Biography, Translations by Yuri Sdobnikov, Page:15.

కారల్ మార్క్స్ నూత్న సిద్ధాంతాల్ని రూపొందించడం కోసం ఎంత ఘర్షణ పడ్డాడో అంబేద్కర్ కూడా భారతదేశ వాస్తవిక పరిస్థితుల నుంచి నూత్న సిద్ధాంతాల్ని రూపొందించడానికి అంతే శ్రమ పడ్డారు. ఈ వాస్తవాన్ని భారతదేశంలోని కమ్యూనిస్టులు అర్థం చేసుకోలేక పోవడానికి కారణం అంబేద్కర్ అస్పృశ్యుల్లో పుట్టారనే చిన్నచూపు వారిలో దాగివుండడమే. ఏ సిద్ధాంతమైనా సమకాలీన పరిస్థితుల నుండే ఆవిర్భవిస్తుంది. భారతీయులలోని అస్పృశ్యతా భావానికి మూలం ఆర్థిక వ్యత్యాసాలు కావు. అస్పృశ్యతకు అసలు మూలం హిందూ బ్రాహ్మణీయ వ్యవస్థ. ఆ బ్రాహ్మణీయ వ్యవస్థ రూపొందించిన సామాజిక పునాది నుండి ఆర్థిక అంతరాలు కూడా పెరిగాయి. అందుకే అంబేద్కర్ చాలా స్పష్టంగా ఈ బ్రాహ్మణ వ్యవస్థను కూల్చివేయాలని పిలుపునిచ్చారు. *ఆయనది విప్లవాత్మకమైన ఆలోచన. విప్లవం అంటే పునర్నిర్మాణం కోసం జరిగే యుద్ధమే. ఆయన భారత సమాజంలో అట్టడుగున వున్న ప్రజల జీవన వ్యవస్థల్లో సమూలమైన మార్పును కోరారు. ఈ దిశగా తన సిద్ధాంతాన్ని నిర్మించి ఆచరణాత్మకంగా అభివృద్ధి చేశారు.*

మార్క్స్ సిద్ధాంతాన్ని భారతదేశానికి హిందూ మార్క్సిస్టులు ఈనాటికీ అన్వయించలేక పోయారు. కారణం, వారు బౌద్ధాన్ని, అంబేద్కర్‌ని లోతుగా అధ్యయనం చేయలేదు. అంబేద్కర్ మార్క్స్ వ్యక్తిత్వాన్ని ఎప్పుడూ విమర్శించలేదు. ఆయన సిద్ధాంత అన్వయాలను చర్చించారు. బుద్ధుని జీవితం, వ్యక్తిత్వం అంబేద్కర్‌ని ప్రభావితం చేసినంతగా మరొకరు చేయలేదనడం మాత్రం సత్యం. ఆయన భారతదేశ తాత్విక చరిత్రని లోతుగా అధ్యయనం చేసి బౌద్ధవాదంలో విప్లవ సిద్ధాంతాన్ని తీసి మనకందించారు. ఇక్కడే ఆయన సోక్రటీస్ అంత ఎత్తుకు ఎదిగి కనిపిస్తున్నారు. సమకాలీన సమాజం తనని చంపాలని తన ముందు నిలబడినా భయపడకుండా సత్యం చెప్పిన సోక్రటీస్ స్థాయి అంబేద్కర్‌ది. అందుకని అంబేద్కర్‌ది అత్యున్నత వ్యక్తిత్వం (టవరింగ్ పర్సనాలిటి) అన్నారు. ఈ నేపథ్యంలో మనం అంబేద్కర్ వ్యక్తిత్వాన్ని దర్శించవలసి వుంది. ఆయన వాస్తవిక వాదానికి అద్దం పడుతూ కుబేర్ ఇలా వ్యాఖ్యానించారు:

"Ambedkar's thinking arose out of his acute dissatisfaction with the anomalous treatment meted out to his community by the Hindus of the so-called higher castes. He was a champion of a revolution to be brought about by the dynamics of public opinion, through a change in the laws of the land. He was not a utopian, but a realist. He had a strong idealism, but it was not warped by wrong considerations." [108]

108. Ambedkar A Critical Study, W.N.Kuber, Page: 283,284.

## సిద్ధాంతం-పోరాటం-సంఘర్షణ

భారతదేశంలో అమలులో వున్న మనుధర్మ చట్టాలను మార్చాలని అంబేద్కర్ పూనుకున్నారు. రాజకీయవాదులలో ఎక్కువ మంది మనుస్మృతి అనుచరులు. అణగారిన సామాజిక తరగతులకు, స్త్రీలకు సమాన హక్కులు రావడం వీరికి ఇష్టం లేదు. ఈ దశలో మానవ హక్కుల పోరాటానికి పూనుకున్న అంబేద్కర్ సోక్రటీస్ స్థాయిలో నిలబడి వున్నారు. ప్రజలను వంచించి జీవితాలు గడుపుకుంటూ, శుష్క నినాదాలను సృష్టించే రాజకీయ నాయకులు కోకొల్లలుగా వున్న భారతదేశంలో సత్యం కోసం, సత్యవాక్య నివేదన కోసం జీవితాన్ని అర్పించిన మహోన్నత వ్యక్తి డా॥బి.ఆర్. అంబేద్కర్. ఆయన జీవితమంతా సంఘర్షణల మయం. నిజానికి ఏ ప్రొఫెసర్‌గానో, హైకోర్టు జడ్జిగానో ఆయనకు సుఖంగా జీవించే అవకాశం వుంది. అయితే పదవుల్ని అంటిపెట్టుకోకుండా ఒక పోరాట యోధుడిగా ఆయన జీవితాన్ని నడిపించారు. ఈనాటి ఉద్యోగులకు, విద్యార్థులకు ఆయన జీవితం, సిద్ధాంతం, పోరాటం, సంఘర్షణ, అవగాహన, ఆలోచనలు మార్గదర్శకాలు కావాలి.

ఆయన విగ్రహాలు నిర్మించి, ఆయన్ని ఆరాధిస్తున్నంతగా ఆయన సిద్ధాంత ఆచరణ దళితుల్లో లేదు. తమని తరతరాలుగా ఏ భావాలు అణగద్రొక్కాయో ఆ భావాలకే వారు అధీనులు అవుతున్నారు. హిందూ బ్రాహ్మణవాద సంస్కృతిలోకి మర్లా నెట్టబడుతున్నారు. సామాజిక పరిణామాన్ని, రాజకీయ విముక్తిని, ఆర్థిక దాస్య విముక్తిని ప్రవచిస్తూ అంబేద్కర్ వారికి యిలా హితవు చెప్పారు:

"I would advise the depressed classes to insist upon a complete overhauling of Hindu society and Hindu theology before they consent to become an integral part of Hindu society. I started temple entry satyagraha only because I felt that, that was the best way of energising the depressed classes and making them conscious of their position. I believe I have achieved that. Therefore I have no more use of temple entry. I want the depressed classes to concentrate their energy and resources on politics and education."[109]

హిందూ దేవాలయాల ప్రవేశం వంటి చిన్న చిన్న సంస్కరణల వల్ల ప్రయోజనం వుండదని విద్యపై, రాజకీయాలపై దళితులు తమ శక్తిని, వనరులను కేంద్రీకరించాలని ఆయన బోధించారు. ఈ సందర్భంగా ఆయన రాజకీయ సమీకరణలకు, రాజకీయ అవగాహనకు, ప్రత్యేక నియోజక వర్గాల డిమాండ్‌పై అసంఖ్యాకంగా ఉపన్యాసాలు

109. Ambedkar A Critical Study, W.N.Kuber, Page: 286.

చేశారు. 'పూనా ఒప్పందం' రోజులలో ఆయన చేసిన పోరాటం ప్రపంచంలో ఏ మానవహక్కుల పోరాట నాయకుడూ చేయలేదు. పూనా ఒప్పందానికి ముందు, తర్వాత కూడా ఆయన దళితుల రాజకీయ హక్కుల గురించి ఎంతో మధన పడ్డారు. అంబేద్కర్ పాశ్చాత్య తత్వవేత్తలయిన హాబ్స్ (Hobbes), హెగెల్ (Hegel), బోసన్క్వెట్ (Bosanquet) సమర్థించిన రాజ్యపరిపూర్ణతా సిద్ధాంతంతో విభేదించారు. 'రాజ్యం అంటే మానవులతో చేసిన నిర్మాణం (human organisation), అయితే అదే చివరిది కాదు' అని చెప్పారు. తన అవగాహనను 'స్టేట్స్ అండ్ మైనారిటీస్'లో మహోన్నతంగా విశ్లేషించారు. ఇప్పటి ప్రభుత్వాలు కూడా అంబేద్కర్ యొక్క ఈ నిర్వచనాన్ని అధ్యయనం చేయవలసిన చారిత్రక అవసరం వుందని కుబేర్ ఇలా నొక్కి చెప్పారు:

"He did not agree with Hobbes, Hegel, Bosanquet, the supporters of the absolute theory of the state. He accepted the idea of state as a human organisation, but not the final one, as its supporters believed, because there were many other sources of thought and action. To him, stability of the state rested on deference and sympathy. He was therefore against the doctrine of civil disobedience. He remarked, 'To believe in civil disobedience is to believe in anarchy.' "[110]

## 'స్టేట్స్ అండ్ మైనార్టీస్' వివరణ

తన రాజ్యనిర్మాణం నిర్వచనంలో జీవితంలోని అన్ని కోణాలని అంబేద్కర్ విశ్లేషించారు. వ్యక్తి స్వేచ్ఛ, మాట్లాడే స్వేచ్ఛ, సామాజిక రాజకీయ ఆర్థిక సమానత, జాతీయ దృక్పథం, భాషలు, విద్యావ్యాప్తి మొదలైన అత్యవసర అంశాలను 'స్టేట్స్ అండ్ మైనారిటీస్'లో విపులీకరించారు. ప్రభుత్వాలను, రాజ్యాలను నిర్మించేది మనుష్యులేనని ఆయన నొక్కివక్కాణించారు. మనుష్యులకు స్వేచ్ఛాసమానత్వాలు ఉన్నపుడు రాజ్యం మనగలుగుతుంది. ప్రభుత్వాన్ని, దాని మూల స్వరూపాన్ని మార్చుకునే హక్కు ప్రజలకు వుంటుందని ఆయన బోధించారు. అంబేద్కర్ చట్టం యొక్క ప్రాధాన్యతను కూడా నొక్కి చెప్పారు. సమాజంలో వివిధ తరగతుల తారతమ్యాలు తొలగేవరకు సామాజికంగా అణగద్రొక్కబడిన వారికి ప్రభుత్వమే అండగా నిలబడాలని ఆయన పేర్కొన్నారు. చట్టమే పూర్తిగా ప్రజల్ని రక్షించలేదని, ప్రజల్లో మానవవిలువలు వుండాలని, ప్రతి మనిషిని సమానంగా చూసే సౌహార్ద్రతా భావమే ఆ విలువలను ప్రోదిచేస్తుందని, ఈ మానవవిలువలు హిందూ సామాజిక జీవనంలో

110. Ibid, Page: 292.

లేవని ఆయన నిక్కచ్చిగా చెప్పారు. చట్టం ముందు అందరూ సమానులే అయినా వారివారి ఆర్థిక సామాజిక రాజకీయ ప్రాబల్యాలు వారికి అండ నిలుస్తాయని, అందువల్ల బలహీన వర్గాలపై దాడులు జరిగే ప్రమాదం వుందని ఆయన ఆనాడే హెచ్చరించారు. దళిత ప్రజలు కూడా తమ నైతిక విలువలను పెంచుకోవాలని, ఆత్మగౌరవం, ఆత్మస్థైర్యం, జాతిని శక్తివంతం చేస్తుందని మేల్కొలిపారు. నిర్వీర్యమైన సిద్ధాంతాలను వదిలి సజీవమైన ఉద్యమాల వైపు దళితులు నడవాలని ఆయన అనేక సందర్భాల్లో చెప్పారు. చట్టాల రక్షణ గురించి ఆయన 'రెనడే గాంధీ అండ్ జిన్నా' అనే ఉపన్యాస పాఠంలో చాలా స్పష్టంగా 'హక్కుల రక్షణ అనేది చట్టం వల్ల కాదు, అది సామాజిక నైతిక స్పృహ నుంచే ఎక్కువ సాధ్యపడుతుందని ఆయన ఇలా వివరించారు:

"Rights are protected not by law but by the social and moral conscience of society. If social conscience is such that it is prepared to recognise the rights which law choose to enact, rights will be safe and secure. But if the fundamental rights are opposed by the community, no law, no parliament, no judiciary can guarantee them in the real sense of the word." [111]

## 'రెనడే-గాంధీ-జిన్నా' పై విశ్లేషణ

'రెనడే, గాంధీ, జిన్నా' గ్రంథం అంబేద్కర్ అత్యుత్తమమైన మేధోసంపదతతో కూడుకొనివుంది. ఆయన మానవవిలువలకే కాక వ్యక్తి విలువలకు, వ్యక్తిత్వ శిల్పానికి ఈ గ్రంథంలో పునాది వేశారు. ఈనాడు రాజకీయాల్లో అడుగంటుతున్న నైతిక విలువల్ని దృష్టిలో పెట్టుకొని చూసినపుడు ఆ గ్రంథాన్ని పాఠ్యపుస్తకంగా రాజకీయ నాయకుల చేత చదివించవలసి వుంది. అంబేద్కర్ తన అపారమైన జ్ఞానాన్ని ఈ చిన్న గ్రంథంలో కుమ్మరిస్తూ ప్రపంచ ప్రసిద్ధి చెందిన చరిత్రకారుడు లేకీ అభిప్రాయాల్ని కూడా ఇలా సాధికారికంగా వ్యక్తీకరించారు:

"ఒక జాతి బల సంపదల పునాది - పవిత్ర గృహ జీవితంలో, వాణిజ్య నీతిలో, నైతిక విలువల ఔన్నత్యంలో, జనహితేచ్ఛలో, ఆడంబరం లేని అలవాట్లలో, ధైర్యంలో, రుజువర్తనలో, మేధనుంచీ, సచ్ఛీలత నుంచీ సమంగా ఉద్భవించే సమర్థ సమతుల్య నిర్ణయాత్మకతలో నిగ్నితమవుతుంది. ఒక జాతి భవిష్యత్తు ఎలా ఉంటుందో అంచనా వేయవలసి వస్తే ఈ లక్షణాలు క్షీణిస్తున్నాయా? వృద్ధి చెందుతున్నాయా? అని జాగ్రత్తగా

111. Ibid, Page: 29, Ambedkar, Ranade,Gandhi and Jinnah, Page: 31-35.

గమనించండి. జనజీవితంలో ఇలాంటి ధోరణులకు విలువ ఉంటోందా? అని జాగ్రత్తగా గమనించండి. సచ్ఛీలతకు ప్రాముఖ్యం పెరుగుతున్నదా? తరుగుతున్నాదా? జాతి జీవితంలో అత్యున్నతమైన పదవులు సంపాదించుకున్న వారి గురించి అంచనా వేయగల సామర్థ్యం కలవారు చాటుమాటు సంభాషణలో పార్టీలకు అతీతంగా ఏమని మాట్లాడతారు? అలాంటి ప్రముఖుల విశ్వాసాలలో చిత్తశుద్ధి ఉన్నదా? చెప్పే దొకటి చేసేది ఒకటి కాకుండా ఉంటున్నారా? వేలెత్తి చూపించటానికి వీలు లేనంత నిజాయితీ పరులా? ఇదిగో, ఈ ధోరణులను గమనించటం ద్వారానే ఒక జాతి జాతకాన్ని చెప్పగలుగుతారు."[112]

## అంబేడ్కర్ లౌకిక దృక్పథం

అంబేడ్కర్ తన రాజకీయ మనోభావాలను నిష్కర్షగా ఈ గ్రంథంలో విశ్లేషిస్తూ లేకీని తన వాదనలకి సమర్థనగా తోడు తీసుకొచ్చారు. లేకీ 'సచ్ఛీలతకు ప్రాముఖ్యత తగ్గుతోంది' అని ఆందోళన చెందాడు. 'సచ్ఛీలత అంటే ముఖ్యంగా జనహితేచ్ఛ' అని పేర్కొన్నాడు. అంటే జనానికి హితం కలిగేటట్లు జీవించడం. అదే విధంగా స్వార్థపూరితమైన జీవితాన్ని అంబేడ్కర్ వ్యతిరేకించారు. రెనడేలోని వివేకతని, తాత్వికతని, సాంఘిక సంస్కరణ దృష్టిని ఆయన కొనియాడారు. గాంధీని అనుసరించి రాబోయే కాలంలో ఎటువంటి రాజకీయవేత్తలు మన ముందుకు రాబోతున్నారో ఆయన ఈ గ్రంథంలో తెలియజేశారు. ఈనాటి రాజకీయ సంక్షోభాన్ని చూస్తే, రాజకీయ నాయకులు ఒక దోపిడీశక్తిగా పాతుకుపోవడాన్ని చూస్తే లేకీ, అంబేడ్కర్ ఆనాడే చేసిన భవిష్యత్ హెచ్చరికలు ఎంత సత్యనిర్ధారితమో! అవి ఈనాడు మన ముందు స్పష్టంగా బొమ్మగడుతున్నాయి. గుజరాత్‌లో మారణహోమాన్ని జరిపించిన నరేంద్ర మోడీని సమర్థిస్తూ గాంధీ పుట్టిన పోరుబందరులో తన రాజకీయ జైత్రయాత్రను (30-3-2004) లాల్‌కిషన్ అద్వాని ప్రారంభిస్తూ 'ఈ యాత్ర శాంతి కోసం చేస్తున్నాను' అనడం కంటే రాజకీయ మతోన్మాద అవకాశవాదం మరొకటి వుంటుందా? ఈ ప్రమాదాన్ని గుర్తెరిగి అనాడే 'రాజకీయాల్లో వ్యక్తిత్వం ముఖ్యం, సూటిదనం ముఖ్యం, స్పష్టత ముఖ్యం, నిజాయితీ ముఖ్యం, నిర్భయత ముఖ్యం' అని అంబేడ్కర్ ప్రబోధించారు. నరేంద్రమోడీ ముస్లింలను నిర్భయంగా ఊచకోత కోయించిన హిందూ హింసావాద నాయకుడు. ఆయన్ని ప్రోత్సహిస్తున్నవారు వాజ్‌పేయి, అద్వాని. వారు పెద్ద మనుష్యులుగా చెలామణి అవుతూ తమ హింసోన్మాద భావాలని, చర్యలను మోడీ,

112. రెనడే, గాంధీ, జిన్నా, డా॥ బాబాసాహెబ్ అంబేడ్కర్ రచనలు-ప్రసంగాలు, సంపుటం-1, పేజి: 282.

ఉమాభారతి వంటి వారిచేత అమలు చేయిస్తున్నారు. స్వాతంత్ర్యం రాకపూర్వమే రాజకీయ నాయకుల ఈ ద్వంద్వ ప్రవృత్తిని జస్టిస్ రెనడే కనిపెట్టారు. ఆనాడు ఆయన చేసిన హెచ్చరిక భవిష్యత్తులో కూడా రాబోయే ప్రమాదాన్ని గుర్తెరిగి చేసినట్టుగా మనకు అర్థం అవుతుంది. ఆనాటి రాజకీయ నాయకుల్ని ఉద్దేశించి జస్టిస్ రెనడే ఇలా హెచ్చరించారు:

"మీరు సగంసగం ఉదారవాదులుగా ఉంటామంటే కుదరదు. రాజకీయాల్లో ఉదార విధానమూ, మతవిశ్వాసాలలో మితవాదమూ అంటే సరికాదు. హృదయగతంగాను, మనోగతంగాను ఒకే విధమైన ఆలోచన చెయ్యాలి. ఒక వంక హృదయ కవాటాలను మూసివేసి, గుండెను బండబారేట్టు చేసి, మరొకవంక మేథకు పదును పెడదామనుకుంటే, ఆలోచనలను సుసంపన్నం చేద్దామనుకుంటే, మీ రాజకీయ హక్కులను, అవకాశాలను విస్తృతపరుచుకుందా మనుకుంటే అది సాధ్యం కాదు. పాలకుల నుంచి హక్కులను, అవకాశాలను, సాధించుకొనటానికి ఎంతో కష్టపడి పోరాటం సాగిస్తున్న వారు ఇంకా తమ మూఢవిశ్వాసాలలో, సాంఘిక దురాచారాలలో అలాగే శృంఖలాబద్ధులై పడి ఉండాలనుకోవడం పగటికలే అవుతుంది. అచిర భవిష్యత్తులోనే ఈ కలలు కల్లలు కాకమానవు."[113]

రెనడేలో ఒక ఆశావహమైన దృష్టి వుంది. సామాజిక హక్కుల కోసం పోరాడుతున్న వారు తమ శృంఖలాల్ని ఎప్పటికైన తెంపుకొని పాలకవర్గాలని నిలేస్తారనే బలమైన ఆశని ఆయన వ్యక్తం చేశారు. ఈ ఆశని నెరవేర్చాల్సిన బాధ్యత ఈనాటి దళిత బహుజన మేథావులపైన వుంది.

రాజకీయ ప్రజాస్వామ్యాన్ని సామాజిక వ్యవస్థలోని లోపాలను సరిదిద్దకుండా శాస్త్రీయంగా రూపొందించాలనుకోవడం పెద్ద పొరపాటు అవుతుందని అంబేద్కర్ పేర్కొన్నారు. 'హిందూ సమాజాన్ని నైతికంగా పునర్నిర్మించకుండా మీరు తీసుకొచ్చే స్వాతంత్ర్యం అసమానతలకే దారితీస్తుంది' అని ఆయన ఆనాడే హెచ్చరించారు. 'అసలు స్వాతంత్ర్యం రాకుండా ఇంతకాలం ప్రతిష్టంభన జరగడానికి కారణం కూడా అగ్రకుల రాజకీయ నాయకులే' అని యిలా స్పష్టంగా చెప్పారు:

"రాజకీయ ప్రజాస్వామ్యాన్ని రాజకీయమైన పునాదులపైనే నిర్మిస్తే అది ఎంతమాత్రమూ ప్రజాస్వామికం అనిపించుకోదు. అందుచేత అగ్రకులస్థులైన హిందువులు తప్పిస్తే మరెవరూ తీవ్రమైన సర్దుబాట్లు జరగకుండా రాజకీయ ప్రజాస్వామ్యం కావాలని అనరు. ఇది బ్రిటిష్ ప్రభుత్వం సృష్టించిన ప్రతిష్టంభన అని

113. అదే పుస్తకం, పేజి: 283.

కొందరు వాదించి సంతృప్తి పడుతుండవచ్చు. తాము మాత్రం హాయిగా ఉండి, బాధ్యతలను ఇతరుల మీద నెట్టివేయటం కొందరికి ఇష్టం. ఇది పలాయనవాద మనస్తత్వం. మతతత్వ సమస్య తలఎత్తటానికి కారణమై, ఇండియా రాజకీయాధికారాన్ని సాధించుకోవటానికి ప్రతిబంధకంగా నిలచింది ఈ సాంఘిక వ్యవస్థలోని లోపాలే అన్నది సత్యం. నింద బ్రిటిష్ వారి మీద వేస్తే పరిస్థితి మారదు.

రాజకీయాలకు, మతాలకు ఉండే అవినాభావ సంబంధం పైన అంబేద్కర్ మొదటి నుండి తీవ్రమైన విశ్లేషణలు చేస్తూ వచ్చారు. రాజకీయ సంస్కరణల విషయంలో ఆయన రెనడే అభిప్రాయాల్ని చెప్పి గౌరవించారు. ఒక తత్వవేత్త ఎంచుకున్న ఆదర్శాలు అతని కాలంలోనే నేరవేరాల్సిన అవసరం లేదు. కాని అవి దీర్ఘకాలంలోనైనా నెరవేరే శాస్త్రీయతను కలిగి వుండాలి. "ఆదర్శాలకు పూర్తిగా కార్యరూపం ఇవ్వటం అనేది సాధ్యం కాదని మనకు బాగా తెలుసు. అవి అలా దూరంగా ఉండేవే. ఈ దూరం దుస్సహం కాకపోతే అక్కడికి మనం ధన్యులమనే సంతృప్తి చెందవచ్చు" అని కార్లైల్ విశ్లేషించారు.[114]

## గాంధీ కంటే రెనడే గొప్పవాడు

తాత్కాలిక ప్రయోజనాల కోసం గాంధీ భారత సమాజాన్ని అనేక చిక్కుముడుల్లో ఇరికించారు. ముఖ్యంగా దళితుల్ని హిందువుల్లో భాగం చేయాలని, హిందువుల సంఖ్యని పెంచి, హిందువులకు మైనార్టీలనే ముద్రను తొలగించడానికి ఆయన దళితుల రాజకీయ హక్కులను బలిచేశారు. గాంధీ యొక్క ఈ సంకుచిత స్వభావాన్ని అంబేద్కర్ అనాడే బయటపెట్టినా ప్రజలు అర్థం చేసుకొనే స్థితిలో లేరు. హిందూ సమాజంలో అనేక సంస్కరణలను తీసుకొచ్చిన రెనడేను మహాత్మాపూలేతో అంబేద్కర్ పోల్చారు. ఆయన ప్రారంభించిన సంస్కరణోద్యమాల్లో ఎన్నో అసంపూర్ణంగా మిగిలిపోయాయి. కారణం ఆయనకు వ్యతిరేకంగా కరుడుగట్టిన బ్రాహ్మణవాదులు పోరాడారు. రెనడే సంస్కరణలను సమీక్షిస్తూ అంబేద్కర్ తాను ఎన్ని నిందల్ని ఎదుర్కొంటున్నాడో జస్టిస్ రెనడే కూడా తన జీవితంలో అంత పోరాటం చేసారని ఇలా శ్లాఘించారు:

"అయినా రెనడే సాధించినది బొత్తిగా ఏమీ లేకపోలేదు. రాయ్‌బహదూర్ పి. ఆనందాచార్లు సంఘసంస్కరణపై తయారు చేసిన నివేదిక ప్రకారం అప్పటి సంస్కర్తలు ఎదుర్కొన్న సమస్యలు ఐదు. అవి 1. బాల్య వివాహాలు, 2. విధవా పునర్వివాహాలు, 3. మన దేశస్థులు విదేశాలకు ప్రయాణించటానికీ, అక్కడ ఉండటానికీ స్వేచ్ఛ, 4. స్త్రీలకు ఆస్తిహక్కు 5. స్త్రీలకు చదువు. ఈ కార్యక్రమాలలో ఆయన చాలా భాగం సాధించారు. అన్నింటినీ సాధించలేక పోయారంటే అందుకు ఆయన ఎన్నో

114. అదే పుస్తకం, పేజి: 284.

ప్రతిబంధకాలను ఎదుర్కొనవలసి రావడం కారణమని మరచిపోకూడదు. పూర్వాచారాలను సమర్థిస్తూ రెనడేతో పోరాడటానికి కొందరు సిద్ధపడ్డారు. వారందరూ తెలివైనవాళ్లూ, దృఢచిత్తులూ, నిజాయితీలేని వాళ్లూ. ఆ దృశ్యాలు ఉత్తేజకరంగా ఉండేవి." [115]

## అంబేడ్కర్ తిరుగుబాటు

డా॥బి.ఆర్.అంబేడ్కర్ హిందూ సమాజంపై నిప్పులు చెరగటానికి ఆయన అధ్యయనమే కాదు, ఆయన జీవితం కూడా ఒక బలమైన కారణం. ఆయన చిన్నతనంలో తాగునీటి నుంచి త్రోసివేయబడినపుడే ఈ దేశం గుండెల్లో దాగివున్న అస్పృశ్యత వ్రణానికి శస్త్రచికిత్స అవసరం వుందని ఆయన భావించారు. అడుగడుగులో ఆయన చేసిన అక్షర అధ్యయనం ఆయన్ని దళిత ఉద్యమకారుడిగా మార్చిందని ప్రొఫెసర్ ఉపేంద్రభక్షి యిలా తెలిపారు:

"The first Ambedkar that we may recall is the young student who bore the full brunt of the practices of untouchability. A young boy, who with his brother, was denied on his way home in a bullock-cart a drop of water from evening till midnight; a young boy who was made to know that the razor of the barber would be defiled by contact with his hair while it could be used without fear of pollution in shaving buffaloes; a young schoolboy whose teachers would not touch his notebooks; a foreign-returned Ambedkar, required to serve Baroda State for ten years, being denied any accommodation in Baroda, and denied minimum dignity even from peons in the office who thought it morally wrong to hand over office papers and files to him, which they simply flung at him! This is the Ambedkar who understood existentially what it meant to be an untouchable in India."[116]

## ఉద్యమానికి మూలబీజం జీవితం

చెట్టు ఎంత ఎత్తుకు ఎదిగినా దాని వేళ్ళు ఎక్కడి నుండి పుట్టాయనేది ముఖ్యం. అంబేడ్కర్ జీవితంలోని దుఃఖ ఘటనలు ఆయన్ని వెంటాడుతూ వచ్చాయి. ముఖ్యంగా అస్పృశ్యత కారణంగా బాల్యంలో ఆయన పడిన వేదన ఒక నేపథ్యసంగీతంలా ఆయన్ని

115. అదే పుస్తకం, పేజి: 284.
116. Ambedkar And Social Justice, Vol-1, Emancipation As Justice, Babasaheb Ambedkar's Legacy and Vision, Page: 15.

వెంటాడింది. ఆ హింసను ఆయన వ్యక్తిగతంగా తీసుకోక అస్పృశ్యత చేత బాధించబడుతున్న ప్రజలందరి గుండె సొదల్ని తనవిగా భావించారు. బాల్యంలోనే కాక యుక్తవయస్సులో బరోడాలో రక్షణ మంత్రిత్వశాఖలో ఆయన పడిన అవమానాలు ఈ దేశంలో విద్యావంతుడైన దళితుడి చోటును నిర్ణయించాయి. తాత్విక సిద్ధాంత కర్తగా అంబేద్కర్ ఎదగడానికి ఈ జీవిత అనుభవాల పాత్ర ఉంది. ఒక దళిత మేధావి ఎన్ని క్లిష్టమైన పరిస్థితుల్ని దాటి ఆ దశకు చేరుతాడో తెలుసుకోవడం కష్టం. అడుగు అడుగులో తనని అవమానించే శక్తులను, వెనక్కితోసే శక్తులను తట్టుకొని తనకంటూ ఒక స్థానాన్ని అంబేద్కర్ రూపొందించుకొన్నారు. ఆయన బ్రాహ్మణులను వ్యతిరేకించలేదు, బ్రాహ్మణవాదాన్ని వ్యతిరేకించారు. ఆయనను బ్రాహ్మణులు వ్యతిరేకించారు. రెనడే, గాంధీ, జిన్నాలలో గాంధీ వైశ్యుడు, జిన్నా ముస్లిం, కాని రెనడేలోనే ఆయన సంస్కర్తను చూశారు. నిశిత దృష్టి, అధ్యయనం, జీవితానుభవాలు ఆయనను నిరంతరం పెనవేసుకున్నాయి. హిందూ సంస్కర్తల్లో అస్పృశ్యుల హక్కుల కోసం పోరాడిన వారిని ఆయన గౌరవించారు. గాంధీ చేసే సంస్కరణ కార్యక్రమాల్లో మోసకారితనం వుందని ఆయన బయటపెట్టారు. అందుకు ఆయన ఎన్నో నిందలు మోశారు. అయినా తన వాదనని ఆయన చివరి వరకు కొనసాగిస్తూనే వచ్చారు. పోతూ పోతూ ఆయన అనుయాయులకు కూడా ఆ ఆయుధాలను అందించి వెళ్ళారు. ఆయన జీవితం ఆయన ఎదుగుదలకి ఒక పాఠశాలగా ఉపకరించింది. ఆయన ఆశావాది. ఒక గిరిజన కవి చెప్పినట్లు తప్పకుండా ఈ 'బీడులు ఒక నాటికి పచ్చదనంతో ఓలలాడుతాయి':

"One day, the fields will stay green
and the earth black, sweet and wet
Our children will grow tall on that earth
and our children's children....
And they will be free as the mountain trees and birds
They will wake each day, happy to be alive
Knowing the land was conquered once more, for them
One day......
Now we plough dry fields
each furrow wet with blood." [117] - Zamora

అంబేద్కర్ జాతిని నిర్జీవత నుంచి సజీవతలోకి నడిపించడానికి ఎంతో చారిత్రక అవకాశం కల్పించారు. చరిత్ర మనిషిని, జాతిని ఉత్తేజపర్చడమే కాక అది నూత్న సామాజిక శక్తిగా మన ముందు ఆవిర్భవిస్తుంది. చారిత్రక అవగాహన లేని రాజకీయవేత్త

117. Ibid, Social Justice to Dalits And Soshits, Justice V.R.Krishna Iyear, Page: 36.

ప్రజలను అగాథంలోకి నడిపిస్తాడు. డా॥బి.ఆర్.అంబేద్కర్ చారిత్రక సామాజిక అవగాహన అత్యున్నతమైంది, అతులితమైంది. లోతైన అభివ్యక్తి గల్గిన వాస్తవాంశాలపట్ల తీక్షణత కల్గి, బానిసత్వాన్ని మాటల్లో కాక చేతల్లో నిర్మూలించడానికి ఆయన నిరంతరం తన పరిశోధనల్ని కొనసాగించారు. లియో. యన్. టాల్‌స్టాయ్ అన్నట్టు మన దేశంలో బానిసత్వ నిర్మూలన చట్టాలున్నా ఆచరణలో బానిసత్వ నిర్మూలన కావడం లేదు.

> "The abolition of slavery has gone on for a long time. Rome abolished slavery. America abolished it, and we did, but only the words were abolished, not the thing."
> - Leo N. Tolstoy [118]

## దళిత ఉద్యోగుల్ని ప్రశ్నించిన అంబేద్కర్

భారతదేశంలో బానిసత్వం అంటే అది అస్పృశ్యతతో కూడిన బానిసత్వం. అందుకే ఇతర ఖండాల్లో నిర్మూలించబడినా ఇక్కడ బానిసత్వ నిర్మూలన జరగలేదు. అస్పృశ్యులు మత బానిసలుగా, కులబానిసలుగా, ఆర్థిక, రాజకీయ, తాత్విక రంగాల్లో బానిసలుగా వున్నారు. వారిని విముక్తి చెయ్యడానికి అంబేద్కర్ బహుముఖ పోరాటాన్ని ఒకేసారి కొనసాగించవలసి వచ్చింది. ప్రధానంగా తాత్విక పోరాటం, రాజకీయ పోరాటం ఆయన రెండు చేతుల్లో ఆయుధాలుగా మారాయి. మనిషిని మానసికంగా విముక్తి చెయ్యకపోతే అతని ఆర్థిక బానిసత్వం పోదని అంబేద్కర్ స్పష్టమైన ఆలోచన. ఇందుకోసం ఆయన చేపట్టిన బౌద్ధ ఉద్యమం ఒక నూత్న సామాజిక విప్లవానికి మార్గం వేసింది. విలియం హట్టర్ అనే చారిత్రక పండితుడు కూడా 'బౌద్ధ పునరుజ్జీవనమే మళ్ళీ భారతదేశాన్ని విముక్తి చెయ్యడానికి అవకాశం ఇస్తుంది' అని అన్నారు. అదే క్రమంలో విద్య తన జాతి విముక్తికి మార్గం అవుతుందని కూడా అంబేద్కర్ ఆశించారు. కాని ఆయన తాను జీవించిన కాలంలోనే విద్యావంతులైన దళితులు స్వార్థపరులుగా ఎలా మారుతున్నారో ఆగ్రాలోని రామలీలా మైదానంలో 1956 మార్చి 18న జరిగిన సభలో యిలా వాపోయారు:

"The educated-highly educated class (from Dalit-Shoshit Samaj) have betrayed me. I had expected that after acquiring education - higher education, they will serve the society. But I see here a crowd of clerks who are engaged in feeding their own stomach. (Dr. B.R.Ambedkar March 18, 1956 at Ramlila Ground, Agra)" [119]

---

118. Ibid, Page: 37.
119. Ibid, Page: 40.

దళిత విద్యావంతుల్ని డా॥బి.ఆర్.అంబేద్కర్ తన జీవిత కాలంలోనే ప్రశ్నించారు. వ్యక్తిగత స్వార్థంతో తమ జాతి విముక్తికి వారు ముందుకు రావడం లేదని, దళితులు కేవలం అక్షర విద్యావంతులైనంత మాత్రాన వారిని వారు విముక్తి చేసుకోలేరని, తప్పకుండా వారికి చారిత్రక, సామాజిక అవగాహన, నిస్వార్థపూరిత జీవన అవగాహన వుండాలని ఆయన నొక్కి వక్కాణించారు. దళితుల పిల్లలలో ఎక్కువ మంది ప్రాథమిక స్థాయిలోనే అడుగంటడంతో వారు ఒక స్థాయికి రాలేక పోతున్నారని, దళితులు విద్యలో అత్యున్నతంగా వుండాలని, అత్యున్నత అవగాహన కలిగి వుండాలని అంబేద్కర్ ఈ సందర్భంగా యిలా హితవు చెప్పారు:

"I firmly believe in the efficacy of education as a panacea for our social evils. The problem of lower order in this country is not only economic but also cultural. It is not enough to house them, feed them and then to leave them to serve the higher classes as was the ancient ideal of this country. It is even more necessary to remove from them that feeling of inferiority which has stunted their growth and made them slaves of others and to create in them a consciousness of significance of life for themselves and for their country of which they have been cruelly robbed by the current social order of this country. I am convinced that nothing can achieve this except the spread of higher education." [120]

అంబేద్కర్ ఈ సందర్భంగా దళితులకు విద్యావకాశాలతో పాటు భూమి వసతి కల్పించాలని, కుటీర పరిశ్రమలు నిర్మించాలని, వెట్టిచాకిరిలో వున్న స్త్రీలను విముక్తి చెయ్యాలని, వ్యాపార రంగాల్లోకి ప్రవేశింప చెయ్యాలని ప్రతిపాదించారు. రాజకీయ రంగంలో కూడా వీరు చొరవగా ముందుకు వెళ్ళాలని, 'రాజకీయ అధికారం ప్రధానమైన తాళంచెవి, దాన్ని రాబట్టుకుని తీసినట్లైతే సమాజంలో అన్ని ద్వారాలూ తెరుచుకుంటాయి' అని ఆయన తన ప్రజలకు బోధించారు:

"Political power is the master key by which you can open each and every lock." [121]

1981 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో దళితుల (యస్.సి.) సంఖ్య 10,47,54,623. అప్పటికి దేశంలో వీరి శాతం 15.75%. అయితే జనాభాలో 48% మంది దారిద్ర్యరేఖకు దిగువ వున్నారు. దళితుల్లో మాత్రం 70% మంది

120. Ibid, Page: 39.
121. Ibid, Page: 41.

దారిద్ర్యరేఖకు దిగువ వున్నారు. దేశ జనాభాలో అక్షరాస్యత శాతం 36.32, కాని దళితుల్లో ఆ శాతం 21.38 మాత్రమే. యస్.సి, యస్.టిలు కాక మిగిలిన వారిలో 41.30% శాతం చదువుకున్నారు. దళితుల కంటె 17.64% ఎక్కువ చదువుకున్నారు. కుటుంబాల పరంగా చూసినపుడు దళితులలో అక్షరాశ్యత 10.93% మాత్రమే. అదే ఇతర వర్గాల్లో 29.40% వుంది. ఇక భూమి వసతిని చూసినట్లైతే 82.8% భూమి ఇతర కులాల చేతుల్లో వుండగా 7% భూమి మాత్రమే దళితుల చేతుల్లో వుంది. ఈ అంకెలను డా॥ బి.కృష్ణారెడ్డి 'Anthropological Perspectives on the Vision of Ambedkar for the Upliftment of Dalits' అనే వ్యాసంలో ఇలా వివరించారు:

"The economic position relating to landholdings further highlights the differences. While 82.8 per cent of land is owned by other communities, the SCs possess only seven per cent. Of them nearly 70 per cent have less than one hectare. In employment, the quotas of higher posts for them are rarely filled. Most often posts meant for SCs are dereserved and filled by others for want of suitably qualified candidates. For instance, against a quota of 15 per cent each, only 8.23 per cent of class I and 10.4 per cent of Class II posts were filled in 1987. However, the quota gets filled to the maximum in Class III and IV posts." [122]

కాంగ్రెస్, కాంగ్రెసేతర ప్రభుత్వాలలో అగ్రకులాలే పాలించటం వల్ల దళితుల అభివృద్ధి చాలా మందకొడిగా సాగుతూ వస్తోంది. దీనికి కారణం ప్రధానంగా దళితుల్లో అభివృద్ధి చెందిన విద్యావంతులు గ్రామాల్లో వున్న దళితుల జీవన వ్యవస్థలను మెరుగు పర్చడంలో వెనుకబడి వున్నారనేది మనకు అర్థం అవుతుంది.

## అంబేడ్కర్‌ని అభినందించిన నంబూద్రిపాద్

'అంబేద్కర్ కేవలం రిజర్వేషన్లను ప్రతిపాదించారు అనుకుంటే ఆయనను సరిగా అధ్యయనం చేయకపోవడం అవుతుంది' అని E.M.S. నంబూద్రిపాద్ గారు 'Multi-pronged attack against an outmoded system' అనే వ్యాసంలో అభిప్రాయపడ్డారు. అంబేద్కర్ సమకాలీనంలో గాంధీని ఎదురించిన నాయకుడని, భారత రాజ్యాంగ సభకు అధ్యక్షుడిగా వుండి రాజ్యాంగంలో సెక్యులర్ భావ నిర్మాణానికి ముఖ్యపాత్ర వహించిన గొప్ప మేధావని ఆయనను ఇ.యం.ఎస్. యిలా కొనియాడారు:

122. Ibid, Anthropological Perspectives on the Vision of Ambedkar for the Upliftment of Dalits, Dr. B.Krishna Reddy, Page: 74.

"Born in a community which, because of the centuries-long socio-economic, cultural and political oppression, came to be known as 'depressed classes', Ambedkar became the foremost law-giver for the entire Indian society, including those who for centuries dominated his own oppressed and depressed classes. It is, therefore, appropriate that on this occasion when we are observing his centenary, we take a look at the two major contributions made by him to the Indian polity. We have to assess where the struggle for the uplift of the depressed classes and for the construction of a modern democracy in the country stands today."[123]

నంబూద్రిపాద్ తన వ్యాసంలో అంబేద్కర్ మహోన్నత వ్యక్తిత్వాన్ని అభివర్ణించారు. ఆధునిక భారత ప్రజాస్వామ్య సౌధనిర్మాణానికి అంబేద్కర్ ఒక శిల్పకారునిగా ఎలా పనిచేశారో చెప్పారు. ఈ ప్రజాస్వామ్యంలో రాజకీయ అధికారానికి మెట్లు ఎక్కి వస్తున్న అగ్రకులాలు దళితుల్ని క్రింది స్థాయి నుంచి ఎదగనివ్వడం లేదనేది చారిత్రక సత్యం. అయితే దళిత యం.ఎల్.ఏలు, యం.పిలు గత యాభై సంవత్సరాల్లో ప్రతి జనరల్ ఎలక్షన్లలో ఎన్నికై స్వంత అభివృద్ధికి పాటుపడ్డారా లేక దళితుల అభివృద్ధికోసం పాటుపడ్డారా? అనేది ప్రధానమైన సమస్యగా మన ముందు నిలుస్తుంది. అంబేద్కర్ ఆశించిన సామ్యవాద సమాజం కోసం ఈ ఎన్నిక అవుతున్న రిజర్వుడు అభ్యర్థులు కృషి చేయలేక పోతున్నారనేది నగ్నసత్యం. అగ్రకులాలకు కీలుబొమ్మలై వారి ప్రయోజనాలకు వీరు ఉపయోగ పడుతున్నారనేది కూడా ఒక గొప్ప విషాదం.

## దళిత ప్రజా ప్రతినిధులు కీలుబొమ్మలు

భారత రాజకీయ వ్యవస్థ ధనం చుట్టూ తిరుగుతుంది. ధనాఢ్యుల చేతుల్లో దళిత ఎం.యల్.ఏలు, యం.పిలు కీలుబొమ్మలయ్యారని ఎన్నికల్లో గెలుస్తున్న దళిత అభ్యర్థులు నిరూపిసున్నారు. ఈ చేదు నిజాన్ని అంబేద్కర్ అప్పుడే పసిగట్టారు. 'రెనడే, గాంధి, జిన్నా' ప్రసంగంలో ఆనాటి రాజకీయ వ్యవస్థ ఎలా మురికికూపంగా మారుతుందో ఆయన వివరించారు:

"మనదేశంలో మొదటిసారిగా డబ్బు ఒక సమీకృత శక్తిగా రాజకీయ రంగంలో ప్రవేశించింది. అమెరికా ప్రజల ఆలోచన కోసం ప్రెసిడెంట్ రూజ్వెల్ట్ ప్రతిపాదించిన ప్రశ్నలు, ఇదివరకే ఉత్పన్నమై ఉండకపోతే, ఇక్కడ ఉత్పన్నమవుతాయి.

123. Ibid, Multi-pronged attack against an outmoded System, E.M.S. Namboodiripad, Page: 80.

పరిపాలించేదెవరు? సంపదా, మనిషా? దారిచూపే దెవరు? ధనమా, మేధస్సా? ప్రజారంగంలో పదవులను అధిష్టించే దెవరు? చదువుకొన్న, దేశభక్తి కలిగిన స్వతంత్ర వ్యక్తులా, పెట్టుబడిబలం కలిగిన సంస్థానాధీశులా? ప్రస్తుతానికి భారత రాజకీయాలు, హిందువులకు సంబంధించి నంతవరకైనా ఆధ్యాత్మికం కావడానికి బదులు విపరీతంగా వ్యాపారమయమై పోయాయి. ఎంతగా ఎలా మారిపోయాయంటే రాజకీయాలంటే అవినీతికి మారుపేరై పోయాయి. రాజకీయాలు దుస్సహ దుర్గంధ భరితమై, అపరిశుభ్రత గూడు కట్టుకొన్న మురికి కూపమై పోయాయి. రాజకీయవాది కావడం అంటే మురుగుకాలవలో పని చేయడానికి పోవడమే."[124]

## గాంధీ-జిన్నా మత రాజకీయాలు

గాంధీ, జిన్నా అనుసరించిన మతోన్మాద మార్గాలనే ఈనాడు హిందువులు, ముస్లింలు అనుసరిస్తున్నారు. ఈనాడు ఆర్.యస్.యస్, విశ్వ హిందూ పరిషత్, బి.జె.పి గాంధీ సిద్ధాంతాల్ని అనుసరిస్తున్నాయి. కారణం వాటిలో దాగివున్న హిందూ తత్వం. హిందూ అగ్రకులాల నాయకత్వంలో వున్న ఏ పార్టీ కూడా దళితులకి న్యాయం చేయదని అంబేద్కర్ నొక్కి వక్కాణించారు. ఇక్కడే అంబేద్కర్ ఒక తాత్వికుడిగా ముందుకు వస్తారు. వ్యక్తి ఆరాధన, వ్యక్తి పూజ, గుడ్డి నమ్మకాలు హేతువుని చంపుతాయని ఆయన చెప్పారు. బుద్ధిహీనత, స్తోత్ర పాఠాలు, గురుభక్తి పేరుతో బానిసత్వం మనిషిలోని, సంఘంలోని వ్యక్తిత్వాన్ని న్యూనత పరుస్తుందని ఆయన స్పష్టం చేసారు. రాజనీతి దారిద్ర్యానికి దేశాన్ని గురిచేసిన వ్యక్తి ఆరాధన, రాజకీయ వ్యాపారం, రాజకీయ ట్రస్టీలుగా మారిన ధనవంతులు, వారి ఆలోచనలకు అనుకూలంగా పార్టీలు మారడం, తీర్మానాలు చేయడం సర్వసాధారణం అయ్యింది. ఈ అవలక్షణాలన్నీ గాంధీ, జిన్నా ప్రవేశపెట్టిన స్వార్థపూరిత రాజకీయ ఫలితాలే. ఆ నాయకులిద్దరూ మతాన్ని, మత సంఖ్యను అడ్డుపెట్టుకొని ఎదిగినవారే. వారివురు నాయకులుగా ఎదగాలని పథకం ప్రకారం తమ సిద్ధాంతాలను, తమ నినాదాలను జ్ఞానరహితంగా రూపొందించుకుంటూ వచ్చారు. నాటకాల్లోలా రంగస్థలాలు రూపొందించుకొని, భజంత్రీలతో ప్రవేశించి, జేజేలు కొట్టించుకొని, మహాత్మునిగా చెలామణి అయిన గాంధీ, ముస్లిం నాయకుడిగా జిన్నా తమకు తామే గొప్పవారని ప్రకటించుకున్నారని, అటువంటి స్వీయ మానసిక ఉన్మాదమే హిందూ రాజకీయవాదులకు అనువంశికంగా వస్తోందని అంబేద్కర్ ఆనాడే వీరి మనస్తత్వాలను లోతుగా విశ్లేషిస్తూ రెనడే గొప్పతనాన్ని ఇలా వివరించారు:

124. రెనడే, గాంధీ, జిన్నా – డా॥బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు-ప్రసంగాలు, సంపుటం-1 పేజి: 288.

"అంతర్వాణి మీద ఆధారపడే మహాత్ముడనని ఆయన ఎన్నడూ చెప్పుకోలేదు. హేతువు ద్వారా, అనుభవం ద్వారా తన అభిప్రాయాలను పరీక్షకు పెట్టడానికి సిద్ధపడిన హేతువాది ఆయన. ఆయన గొప్పతనం స్వతస్సిద్ధమైనది. నాటకంలోవలె ఆయనకు రంగస్థలాన్ని సిద్ధం చేసి ఉంచవలసిన అవసరం లేదు. తెచ్చిపెట్టుకొన్న విపరీత లక్షణాలు అవసరం లేదు. ఎవరి డబ్బు ఆసరాతోనో నడిచే పత్రికా సాధనాలూ అక్కరలేదు. నేను చెప్పినట్లు రెనడే ప్రధానంగా సంఘ సంస్కర్త. రాజకీయాన్ని వ్యాపారంగా చేసుకొనే అర్థంలో ఆయన రాజకీయవాది కారు. అయినా, ఆయన భారత రాజకీయ పురోగమనంలో ఒక ముఖ్యపాత్ర నిర్వహించారు. గణనీయమైన విజయాలను సాధించి, తమ ప్రజ్ఞతో విమర్శకులకు అచ్చెరు వొందించిన కొందరు రాజకీయవేత్తలకు ఆయన గురువు. కొందరికి ఆయన మార్గదర్శి. కాని అందరిపట్ల ఆయన తత్వజ్ఞుడుగా వ్యవహరించేవారు." [125]

## అంబేడ్కర్‌లో రెనడే గుణాలు

రెనడే గుణాలు అంబేడ్కర్‌లో కూడా మనకు కనిపిస్తాయి. ముఖ్యంగా ఆయన హేతువాద దృక్పథం ఆయనను శాస్త్రీయమైన తాత్వికుడిగా మలిచింది. హిందూ రాజకీయవేత్తకు వుండే హింసాపూరిత లక్షణాలను, ఆత్మస్తుతితో కూడిన మోసపూరితమైన వ్యక్తిత్వ నిర్మాణాలను ఆయన వ్యతిరేకించడమే కాక అటువంటి వ్యక్తిత్వం దళిత రాజకీయ ప్రతినిధులకు వుండకూడదని, స్వచ్ఛమైన నిజాయితీ, మేథో సంపన్నత నిండిన రాజకీయ ప్రతినిధులు దళితుల నుండి రావాలని ఆయన కోరుకున్నారు. హిందూ మనస్తత్వం, హిందూ భావజాలం దళిత రాజకీయవేత్తలకు రాకూడదని, అటువంటి జీవనవిధానం దళితులకు మేలు చెయ్యదని అంబేడ్కర్ వాదన. అగ్రకుల పార్టీల, ముఖ్యంగా అధికార పార్టీల వత్తాసుతో గెలుస్తున్న దళిత శాసనసభ్యులు, పార్లమెంటు మెంబర్లు దళితులపై జరుగుతున్న అత్యాచారాలపై ఆయా సభలలో ప్రభుత్వాలను నిలదీయక పోగా వీరు అగ్రకుల రాజకీయ నాయకుల తొత్తులుగానే వ్యవహరిస్తున్నారే తప్ప దళిత ప్రతినిధులుగా వ్యవహరించడంలేదనేది స్పష్టమౌతుంది. ఈ వాస్తవాన్ని 'ది దళిత్ మూవ్‌మెంట్ ఇన్ ఇండియా' అనే వ్యాసంలో వి. సురేష్ ఇలా పేర్కొన్నారు:

"The numerous carnages against the Dalits in Bihar, Tamil Nadu, AP, Gujarat, Maharashtra, and elsewhere during the past two decades have given rise to little more than rhetoric

125. అదే పుస్తకం, పేజి: 289.

from SC legislators. Even though the Constitution unequivocally abolished untouchability and made its practice a crime, a long time elapsed before a suitable law (Untouchabilities Offences Act (1955)) was passed. The Prevention of Atrocities against SCs/STs Act (1989) was also passed after a long delay. SC legislators have not used their numerical strength to ensure rapid passage of these enactments. Neither have they been able to exert pressure on the government to rigorously apply these laws. Indeed, the authorities have invariably, in their implementation, made a farce of the stringent provisions of these laws. Even Chief Ministers of States who themselves belong to the SCs or STs, have been powerless to prevent the brutality of landlords, the rural rich, and police." 126

దళిత రాజకీయ ప్రతినిధులు దళితులపై జరుగుతున్న అమానుష చర్యల పట్ల తమ శక్తి సామర్థ్యాలను, తమ ఐక్యతను, తమ పోరాటస్ఫూర్తిని చట్టసభల్లో చూపలేకపోవడానికి కారణం వారు ఇప్పటికీ గాంధీ, జిన్నా మార్గాలను అనుసరిస్తున్నారు. *రాజ్యాంగం మీద దళిత అభ్యర్థులకు పట్టులేదు. అందుకే వారు చట్టసభల్లో అగ్రకుల ఆధిపత్యం మీద పోరాటం చేయలేకపోతున్నారు. రాజ్యంగ జ్ఞానాన్ని ఈనాటి దళిత రాజకీయవేత్తలు పూర్తిగా నిర్లక్ష్యం చేయటం వలన వారు అంబేడ్కర్‌లా నిరంతర చలనశీలురు కాలేక పోతున్నారు.* 'రాజకీయాలు వేరు, రాజకీయతత్వం' వేరు అని అంబేడ్కర్ చెప్పారు. రాజకీయతత్వం సమర్థమైంది కావాలని, కొంత ఆలస్యం అవ్వచ్చేమో కాని ఫలితాలు తప్పకుండా వస్తాయని ఆయన భావించారు. ఆయన ఈ సందర్భంగా రాజకీయ వ్యాఖ్యాతలు బిస్మార్క్, బాల్ఫర్, మోర్లీ వంటి వారి అభిప్రాయాల్ని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇంగ్లాండ్ రాజ్యాంగంపై గ్రంథాలు రాసిన బేగ్‌హాట్ రచనలకు పీఠిక రాసిన బాల్ఫర్ అభిప్రాయాలను క్రోడీకరిస్తూ మధ్యయుగాల రాచరిక వ్యవస్థ క్రమంగా ఆధునిక ప్రజాస్వామ్యంగా మార్పు చెందిందని, ఆ మార్పుకు సంబంధించిన గుణాలను, స్వభావాలను పరిశీలించవలసిందని అంబేడ్కర్ చెప్పారు.

## రాజ్యంగ పరిశోధనలో అంబేడ్కర్ బహుముఖీనత

బ్రిటీష్ రాజ్యాంగ సంస్కరణలను బోధించిన బిస్మార్క్, బాల్ఫర్, మోర్లీ కంటే ఎన్నో సంవత్సరాల ముందు రెనడే రాజ్యాంగ సంస్కరణలను ప్రతిపాదించారని, రెనడే

126. The Dalit Movement in India, V. Suresh, 'Region, Religion, Caste, Gender and Culture in Contemporary India' (Social Change & Political Discourse in India), Edited by T.V.Sathyamurthy, Vol-3, Page:381.

ఒక మార్గదర్శిగా, స్నేహితుడిగా, తత్వప్రదాతగా వర్తమానంలోనే కాక భవిష్యత్తులో కూడా నిలుస్తారని, గాంధీ జిన్నాల వలే రాజకీయ మాయావాదాన్ని కాక రెనడే వాస్తవాలను విశ్లేషించారని అంబేద్కర్ చెప్పారు. భారతీయ జాతులు తమ లోపాలను గుర్తించక పోవడం వల్లే వాళ్ళు బానిసలు అయ్యారని, గుర్తించిన తరువాత తమను తాము పునర్నిర్మించుకో గలుగుతున్నారని రెనడే చారిత్రాత్మకంగా ఇలా విశ్లేషించారు:

"భారతీయ జాతులకు ఎక్కడెక్కడ లోపాలు ఉన్నాయో అక్కడల్లా వాటిని తొలగించి, ప్రజలకు శక్తినీ, సకలసంపదనూ పెంపొందించడం విధి నిర్ణయం కాకపోతే, ఇండియాలోని ఇంతటి జనబాహుళ్యం శతాబ్దాల కాలం పరదేశీయుల అధీనంలో ఉంటూ, వారి ప్రభావాలకు లోనవుతూ, వారు పెట్టే నిర్బంధాలను భరిస్తూ ఉండేవారని ఒకంతట అనుకోలేము. ఒకటి మాత్రం ఖాయంగా చెప్పగలం. ఐదువందల సంవత్సరాలకు పైగా సాగిన మహమ్మదీయ సామ్రాజ్యం అంతరించి, పంజాబ్‌లో, మధ్య హిందూస్తాన్‌లో, దక్షిణ భారతంలో పూర్వస్వదేశీ జాతులు లోగడ మహమ్మదీయ విజేతలు దండయాత్రలకు వచ్చినప్పటి కంటె, ఎంతో దృఢమైన పునాదులపై, తిరిగి ఆధిపత్యాన్ని నెలకొల్పుకొన్నారన్న విషయం మనకు ఖాయంగా తెలుసు." [127]

రెనడే భావాలు అంబేద్కర్‌ని ఎంతో ప్రభావితం చేసాయి. ఈ క్రమంలోనే అంబేద్కర్ రాజకీయ అధికారాన్ని గురించి నొక్కి వక్కాణించారు. రాజకీయ అధికారంపై 'రౌండ్‌టేబుల్' సమావేశాలలో ఆయన విశిష్టమైన వాదనలు చేశారు. దళితులే పాలకులవ్వాలని, అప్పుడే ప్రజల ప్రజాస్వామ్యం దేశంలో వస్తుందని ఆయన చేసిన వాదనలను Gail Omvedt తన 'The Anti-Caste Movement and the Discourse of Power' అనే వ్యాసంలో ఇలా విశ్లేషించారు:

**"We do not want a little place in Brahman Alley. We want the rule of the whole country. Change of heart, liberal education will not end our state of exploitation. When we gather a revolutionary mass, rouse the people, out of the struggle of this giant mass will come the tidal wave of revoluton...To eradicate the injustice against Dalits, they themselves must become rulers. This is the people's democracy."[128]**

127. రెనడే, గాంధీ, జిన్నా – డా॥బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు-ప్రసంగాలు, సంపుటం-1, పేజి: 295.

128. The Anti-Caste Movement and the Discourse of Power, Gail Omvedt, 'Region, Religion, Caste, Gender and Culture in Con temporary India', Edited by T.V.Sathyamurthy, (Social Change & Political Discourse in India, Vol-3), Page:335.

("బ్రాహ్మల ఇరుకువీధిలో మాకు చాలీచాలని స్థలం వద్దు. మొత్తం దేశాన్ని మేము పాలించాలని కోరుతున్నాం. హృదయ పరివర్తన, ఉదార విద్య మా దుర్భర పరిస్థితులను మార్చలేవు. మేము విప్లవకర ప్రజానీకాన్ని సమీకరించినప్పుడు, ప్రజలను చైతన్య పరచినప్పుడు ఆ అశేష ప్రజల పోరాటం పెల్లుబికి విప్లవ కెరటం ఉవ్వెత్తున పైకిలేస్తుంది. దళితులకు జరిగే అన్యాయాల్ని రూపుమాపాలంటే వాళ్లకై వాళ్ళే పాలకులు అవ్వాలి. ఇదే ప్రజల ప్రజాస్వామ్యం అవుతుంది.")

## దళితులకు బి.సి, యస్.టిలతో కలసిన రాజకీయ పార్టీ అవసరం

అగ్రకులాల చేతుల్లోకి రాజ్యాధికారం వెళ్ళిన తరువాత వారిని 'మాకు అది చెయ్యండి, ఇది చెయ్యండి' అని అడగడం వలన ప్రయోజనం శూన్యమని, రాజకీయ అధికారంలో సరైన భాగస్వామ్యమే 'మన హక్కుల సాధనకు' స్పష్టమైన మార్గమని అంబేద్కర్ పేర్కొన్నారు. దళితులు తాము సొంతగా పార్టీని నిర్మించుకునే కంటే ఇతర అణగారిన వర్గాలతో కలిసి రాజకీయ పార్టీని స్థాపించి నడపడమే మంచిదని అంబేద్కర్ చెప్పారు. ఈ ఉద్దేశ్యంతోనే ఆయన ఇండిపెండెంట్ లేబర్ పార్టీని 1930లోనే స్థాపించారు. ఆయన భూసంస్కరణలపై కూడా ఎంతో పట్టుదలతో వున్నారు. తన పార్టీ ద్వారా ఆయన ఎన్నో ఉద్యమాల్ని నడిపారు. భూస్వామ్య విధానంపై, ఖోటీ విధానంపై ఇతర వ్యవసాయ కార్మికులతో కలసి ఉద్యమాలను నడిపారు. ఈ ఆందోళన మహర్స్‌ని, కుంబీల్ని ఏకం చేసి నడిచింది. 1938లో చేనేత మిల్లు కార్మికుల ఉద్యమంలో కూడా అంబేద్కర్ కమ్యూనిస్టు నాయకులతో కలిసి పనిచేశారు. అంబేద్కర్ తన జీవిత కాలమంతా మహారాష్ట్రలోని బ్రాహ్మణేతర ఉద్యమకారులకు 'కాంగ్రెస్‌లో చేరొద్దు, మనం కలిసి పోరాడుదాం' అని పిలుపునిస్తూనే వచ్చారు. ఇటు దక్షిణాదిలో పెరియార్ జస్టిస్‌పార్టీని పునర్నిర్మించారు. అటు బీహార్‌లో స్వామి సహజానంద వ్యవసాయ కూలీల రైతు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళారు. ఆ నాయకులతో కలిసి అంబేద్కర్ ఐక్య ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళడానికి ప్రయత్నించారు. అయితే బాబు జగ్జీవన్‌రామ్ బీహార్‌లో దళితుల్ని వేరు చేసి, కాంగ్రెస్‌లో భాగం చేయడానికి ప్రయత్నం చేశారని, వారిని అంబేద్కర్ ఖండించి దళితులు స్వతంత్రంగా ముందుకు వెళ్ళాలని పిలుపిచ్చారని Gail Omvedt ఇలా విశ్లేషించారు:

"But Ambedkar ignored Jagjivan Ram. His paper had been praising the militancy of the Swami Sahajananda's Kisan Sabha, which was becoming autonomous and moving away

from 'Gandhism'; but he urged that it should also move away from Congress and that 'peasants and workers must have their own political party'. When the two leaders met in Bombay, Ambedkar reiterated these points. The Swami argued that Congress was an 'anti-imperialist united front', and that the leadership could be changed; Ambedkar argued that it was simply a party of Brahmans and the bourgeoisie, and was not even truly 'anti-imperialist'. The alliance failed on this point of political strategy and not on 'class' or 'caste' differences between Dalits and non-Brahmans, agricultural labourers and peasants (See Janata 1937-8)." [129]

## గెయిల్ ఓమ్‌వెట్ విశ్లేషణలు

అంబేద్కర్‌ది విశాలమైన మనస్తత్వం. ఆయన తన గురువులుగా ప్రకటించిన వారిలో మహాత్మాఫూలే ఒకరు. మహాత్మాఫూలే మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చిన ఉద్యమకారుడు. ఫూలే వెనుకబడిన వర్గాలని, స్త్రీలని, దళితుల్ని ఏకం చెయ్యాలని తన ఉద్యమ కాలంలో కృషిచేశాడు. ఫూలే ప్రభావం అంబేద్కర్ మీద బలంగా వుంది. వీరిద్దరి కృషి యొక్క సమన్వయాన్ని గెయిల్ ఓమ్‌వెట్ ఎంతో లోతైన దృష్టితో పరిశోధించారు. స్వాతంత్ర్య పోరాటం నుండి ప్రారంభమై స్వాతంత్ర్య అనంతరం భారతదేశంలో ప్రతిమార్పు అంబేద్కర్-ఫూలేల ఆలోచనాధారల నుండే వచ్చాయి అనేది గెయిల్ ఓమ్‌వెట్ అభిప్రాయం. అంబేద్కర్ ముందు హిందూమత వాదంలో చిక్కుబడ్డ శూద్ర, అతిశూద్రుల్ని తన హేతువాద దృక్పథంతో బయటికి లాగాలని చూశారు. హిందువులు, ముస్లింలు మతోన్మాదంలో సమానులు. పైగా ప్రజాస్వామ్య వ్యతిరేకులు. అంతేగాక స్త్రీ విముక్తికి ఇద్దరూ శత్రువులే. ఈ మతోన్మాద శక్తులకు ఉన్నపళంగా రాజ్యాధికారం ఇచ్చినట్లైతే వారు విద్యాశూన్యులు కాబట్టి వారు తాము అణగద్రొక్కుతున్న జాతుల్ని మరింతగా అణగద్రొక్కుతారని, రాజ్యాధికారాన్ని పొందే క్రమంలో ఇరువురికీ కనీస ప్రజాస్వామ్య సూత్రాలు తెలియవలసిన అవసరం వుందని రెనడే వాదించారు. అందుకు ఆయన్ను కాంగ్రెస్ వాళ్ళు బ్రిటీష్‌వాళ్ళకు అనుకూలుడు అని నిందించారు. దీన్ని తిప్పి కొట్టి అంబేద్కర్ హిందువుల, ముస్లింల మతోన్మాదాన్ని, వారి ప్రజాస్వామ్య వ్యతిరేక ఆలోచనల్ని రెనడే సరిగానే పసిగట్టారని, కాంగ్రెస్ నాయకులు ఆయన మాటల్ని వక్రీకరిస్తున్నారని వాదిస్తూ రెనడే అసలు ఏమి చెప్పారో ప్రజలకు యీ విధంగా వెల్లడించారు:

129. Ibid, Page: 340.

"ఒక పద్ధతి, క్రమం ప్రకారం నడచుకోవాలనే అభిలాష, నియమబద్ధమైన అధికార వ్యవస్థలో వ్యక్తమయ్యే కొన్ని సద్గుణాలూ హిందువులలోనూ లేవు, మహమ్మదీయులలోనూ లేవు. స్థానికసంస్థలకు స్వేచ్ఛగా పనిచేసే అవకాశం కల్పించడంలో, పౌరజీవితానికి కావలసిన సద్వర్తనలో, యంత్రాంగశక్తి వినియోగ నైపుణ్యాన్ని పెంపొందించుకోవడంలో, విజ్ఞానంలో, పరిశోధనలలో, సాహసోపేతంగా కొత్త సత్యాలను కనుగొనడంలో ఉభయులకూ అనురక్తి లేదు. కష్టాలను ఓర్చి, వాటి నుంచి బయటపడాలన్న దృఢనిశ్చయంలో, స్త్రీత్వాన్ని గౌరవించే వీరలక్షణంలో ఉభయులూ వెనుకబడే వున్నారు. ప్రాచీన హైందవ నాగరికత, ప్రాచీన మహమ్మదీయ నాగరికత భారత దేశంలోని జాతులను పశ్చిమ యూరప్ దేశాల జాతులతో సమాన స్థాయికి పెంచే విధంగా ఈ మంచి లక్షణాలను పెంపొందించే స్థితిలో లేవు. ఇందుకు అవసరమైన విద్యాకృషిని తిరిగి మొదలెత్తుకోవలసి వచ్చింది. బ్రిటిష్ సంరక్షణలో గత శతాబ్దికాలంగా ఇప్పుడు అదే జరుగుతున్నది. ఫలితాలు మనకు మనమే ప్రత్యక్ష సాక్షులుగా చూస్తున్నాం." [130]

## రెనడే-ఫూలే సమన్వయం

రెనడే ఆలోచనల్ని అంబేద్కర్ విశ్లేషిస్తూ అబ్రహాంలింకన్ అభిప్రాయాల్ని కూడా పరిగణలోకి తీసుకొని "ఒక రాజ్యం స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకోవాలంటే దానికి సంబంధించిన జ్ఞాన సంబంధమైన, ప్రజాస్వామ్య సంబంధమైన పరిణితి అవసరమని, హిందువులకు, ముస్లింలకు ఆ పరిణితి లేదని, ఈ నేపథ్యంలో తప్పకుండా శూద్ర అతిశూద్ర జాతుల నుంచి రాజకీయ నాయకులు రావాలని, ఒక రాజకీయవేత్త ఆలోచించే పద్ధతి వేరు, ఒక తత్వవేత్త ఆలోచించే పద్ధతి వేరు" అని వివరించారు. రెనడే దీర్ఘకాలికమైన అవగాహనతో తన అభిప్రాయాల్ని వెలిబుచ్చారని, అందుకు ఆయనపై సమకాలీనంగా అజ్ఞానంలో వున్నవారు అప్రతిష్ఠాత్మక ముద్రలు వేసినా ఆయన భయపడలేదు. ఈ విధమైన విశ్లేషణతో అంబేద్కర్ తనని తాను కూడా పునః ప్రతిష్ట చేసుకున్నారు. రెనడే వలె అంబేద్కర్ వివేచనవంతుడు, హేతువాది. ఫూలే వలే అంబేద్కర్ సామాజిక విప్లవవాది. ఆయన హిందూ మతోన్మాదానికి, కులానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాలన్నింటినీ ఏకం చేశారు. అంతేకాదు, బ్రాహ్మణేతర ఉద్యమకారుల్లో వున్న తాత్విక గుణసముదాయాన్ని అంతా ఒకచోట సమీకరించారు.

భారతదేశ పరిణామానికి బుద్ధుడు ఎంత కృషి చేశాడో మహాత్మాపూలే కూడా అంతే కృషి చేశారు. మొదట బ్రాహ్మణాధిపత్య పునాదుల్ని మహాత్మాపూలే వెతికి

130. రెనడే, గాంధీ, జిన్నా - డా॥బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు-ప్రసంగాలు, సంపుటం-1, పేజి: 295.

పట్టుకున్నారు. మొత్తం బ్రాహ్మణవాద సాహిత్యాన్ని తిరగదోడి, సాహిత్యానికి, రాజ్యాధికారానికి వున్న సంబంధాన్ని నొక్కి వక్కాణించారు. పూలే మహోన్నతమైన కృషిని, అభివ్యక్తిని గెయిల్ ఓమ్‌వెట్ ఇలా విశ్లేషించారు:

"Phule took up the 'Aryan theory' which the Brahmanic and nationalist elite at the time was using to justify its ascendency and equivalence with Europeans, and turned it around to celebrate the middle and low-castes as descendents of an original non-Aryan peasant community, which had had its traditions of equality and prosperity until it was conquered by the cruel invading Aryans. For Phule, the history of caste in India is a history of violence, force majeure, and subjugation. The holding of state power, and the use of religious deception in order to consolidate their position, is the hallmark of Brahman-Aryan rule, or the bhatshahi." [131]

("పూలే బ్రాహ్మణవాద జాతీయవాద మేథావుల ఆర్య సిద్ధాంతాలను వారికి వ్యతిరేకంగా మలిచారు. బ్రాహ్మణవాద జాతీయవాద మేథావులు తమ ఆధిక్యతను నిలబెట్టుకోవడానికి తాము యూరపు ప్రజలతో సమానమని గొప్పలు చెప్పుకుంటూ ఆర్య సిద్ధాంతాన్ని సమర్థించారు. వారిని దెబ్బకొట్టడానికి పూలే మధ్య, క్రింది కులాలు మూలవాసులైన ఆర్యేతరశ్రామిక సమాజ వారసులని ప్రకటించారు. ఆర్యులు మూలవాసులను దుర్మార్గంగా జయించి వారి రాజ్యాలను ఆక్రమించుకునేంత వరకు వారి సమాజాలలో అభివృద్ధి, సమానత్వం సంప్రదాయాలుగా వర్ధిల్లాయి అని ఆయన చెప్పారు. పూలే ప్రకారం భారతదేశంలో కులచరిత్ర అంతా హింసాత్మక చరిత్ర, దురాక్రమణల చరిత్ర, బానిసత్వ చరిత్ర. చేతిలో రాజ్యాధికారం, మతపరమైన మోసాన్ని ఉపయోగించడం ద్వారా ఆర్యులు తమ దురాక్రమణను సంఘటితం చేసుకున్నారు. ఇదే బ్రాహ్మణ-ఆర్య పాలన కుండే గుడ్డి గుర్తు.")

మహాత్మాపూలే ఆగమనంతో బ్రాహ్మణవర్గం కకావికలమైపోయింది. బ్రాహ్మణులు శూద్ర అతిశూద్ర వర్గాలను ఎలా విడదీశారు, ఎలా దోచుకున్నారో మహాత్మాపూలే స్పష్టంగా చెప్పగలిగారు. ముఖ్యంగా 'బలి చక్రవర్తి' గురించి ఆయన చెప్పిన చారిత్రక వివరణ ప్రజల్ని ఆలోచింప చేసింది. బలి చక్రవర్తిని రాక్షసుడిగా ముద్రించి, వామనుణ్ని విష్ణువు అవతారంగా చిత్రించి, బలిని సజీవ సమాధి చేసి, ఆయనను వామనుడు భూమిలోకి తొక్కాడని వివరణ ఇచ్చి, బ్రాహ్మణులు చేసిన మోసపూరిత కథనాన్ని

131. Social Change & Political Discourse in India, Vol-3, Page:337.

సామాజిక చారిత్రక కోణం నుంచి విశ్లేషించి ఆర్యరాజులు ఎలా హంతకులో జ్యోతిరావు పూలే వివరించారు. నిజానికి మహర్లు, మాంగులు ధైర్యవంతులైన సైనికులని, చరిత్ర క్రమంలో వారు అణగద్రొక్కబడి, క్రిందకు నెట్టబడ్డారని పూలే వివరించారు. పూలే తన వివరణలో శూద్ర అతిశూద్రులకు వారధి కట్టారు. గెయిల్ ఓమ్‌వెట్ మాటల్లో:

"The Bravest of these were the Mahars and Mangs (the untouchable castes of Maharashtra) who, in return for their heroism, were thrown down into the lowest position in the system. For Phule, the crucial preconditions for the defeat of the exploitative bhatshahi are the rejection of the inegalitarian Brahmanic religion and the unity of the Shudras and ati-Shudras. He very often lists these, including Kunbis, Malis, Kolis, Dhangars...down to Bhils, Mahars and Mangs; in the process of denying the Kunbis the more status-claiming title of 'Maratha', and normally laying special emphasis on the (Dalit) Mahars and Mangs. He also explicitly opposes the Indian National Congress (INC), then in the days of its first formation, as Brahman-dominated, and raises the point that India can become a 'nation' only when caste is overcome and the masses of Shudras and ati-Shudras are able to come forward." [132]

## శూద్ర-అతిశూద్రుల ఐక్యత

శూద్రుల, అతిశూద్రుల ఐక్యతని ప్రతిపాదించడంలో మహాత్మాపూలే తన చారిత్రక విజయాన్ని చాటుకున్నారు. సార్వజనిక సత్యధర్మంగా ఈ ఐక్యతని ఆయన పేర్కొన్నారు. 'దళిత శూద్రుల ఐక్యత బ్రాహ్మణవాదాన్ని ఎదిరించడానికి అవసరం' అని ఆయన ప్రబోధించారు. కాంగ్రెస్ మొదటి నుంచి బ్రాహ్మణవాదుల పార్టీగా, తరువాత అది పెట్టుబడిదారుల పార్టీగా ముందుకు వచ్చిందని పూలే వ్యాఖ్యానించారు. ఆ విధంగా తన రాజకీయ చైతన్యాన్ని మహాత్మాపూలే, జస్టిస్ రెనడే సూత్రీకరణలు సమున్నతీకరించాయని అంబేద్కర్ తెలిపారు. వారిని ఆదర్శంగా తీసుకున్న ఆయన బ్రాహ్మణేతర వర్గాలను కలపడంలో, రాజకీయంగా ఏకం చేయడంలో ఎంతో కీలకమైన పాత్ర వహించారు. పంజాబ్‌లో 'ఆదిధర్మ' పోరాటనాయకులతో, బెంగాల్‌లో నామశూద్ర ఉద్యమనాయకులతో, ముస్లింలలో కృషిక్ ప్రజానాయకులతో ఆయన ఇండిపెండెంట్ లేబర్ పార్టీ గురించి చర్చించారు. ఆయన రిజర్వేషన్లు అడిగే సందర్భంలో కూడా దళితులకు, వెనుకబడిన వర్గాలకు కలిపి అడిగారు. నిజానికి ఆయన వెనుకబడిన

132. Ibid, Page: 337,338.

వర్గాలకు చేసిన కృషి చరిత్రలో అనుకున్నంతగా లిఖించబడలేదు. వెనుకబడిన వర్గాలు హిందూ మతం పిడికిలి నుంచి బయట రాకపోవడం వల్లనే బి.సిలు యస్.సిలతో కలవలేక పోతున్నారు. ఈ విషయాన్ని అంబేద్కర్ స్పష్టంగా గమనించారు. అందువల్లే ఆయన తరువాత షెడ్యూల్డు క్యాస్ట్ ఫెడరేషన్‌ను ఏర్పాటు చెయ్యాల్సివచ్చిందని గెయిల్ ఓమ్‌వెట్ అన్నారు. అంబేద్కర్ కృషి చేసిన రాజకీయ ఐక్యతా ఉద్యమాన్ని 1930లో విఫలం చేసిన కారణాలను ఆమె ఇలా వివరించారు:

"However, Ambedkar's radical strategy of a united struggle against brahmanism and capitalism in the 30s did not succeed. His political activities and much of his theoretical writing during the '40s must be seen in the light of this failure. Instead a revolutionary democratic political movement of workers and peasants, Dalits and Shudras, the Congress strategy won hegemony, for a time succeeding in co-opting elements from all sections, from 'Harijans' to many of the non-Brahman peasantry. It should also be noted that the post-Independence Congress political strategy (which has basically consisted of uniting 'Harijans, Adivasis and minorities' with the upper castes against the middle castes, or agricultural labourers with the bourgeoisie against the peasantry) had its first glimmerings in the organizing tasks that it had carried out during the '30s and the promotion of leaders such as Jagjivan Ram." 133

అందువల్లే డా॥బి.ఆర్.అంబేద్కర్ దళితుల్ని అయినా ఐక్యం చేద్దామని షెడ్యూల్డు క్యాస్ట్ ఫెడరేషన్‌ను ప్రారంభించారు. దానిలోనూ ఉపకుల భేదాలు లేవనెత్తడానికి కాంగ్రెస్ ప్రయత్నం చేసింది. అంబేద్కర్ తన రాజ్యాంగ రచన క్రమమంతటిలో యస్.టి, యస్.సి, బి.సిల ఉమ్మడి హక్కులకే ప్రాధాన్యత ఇచ్చారు. 1951 ఎన్నికల్లో పొందిన అనుభవాల్ని బట్టి ఆయన షెడ్యూల్డు క్యాస్ట్ ఫెడరేషన్‌కి విస్తృతమైన ప్రణాళికను అందజేశారు. కమ్యూనిస్టులు శూద్ర-అతిశూద్రుల సామాజిక వాస్తవాల్ని గమనించి కూడా వీరిని వ్యవసాయ కూలీలుగా, గ్రామీణ పేదలుగా వర్గీకరించి ఆ పేర్లతోనే పిలవడం ప్రారంభించారు. వీరి సామాజిక అంతరాలను తొలగిస్తూ వీరి ఐక్యతకు కృషిచేసిన వారు అంబేద్కర్. వీరి సామాజిక అంతరాలను కాంగ్రెస్ పార్టీ అసలు పట్టించుకోలేదు. కొన్ని సందర్భాల్లో వీరిని తన రాజకీయాలకు అనుకూలంగా వాడుకొంది. కొన్ని సందర్భాల్లో వీరిలో వైరుధ్యాలను కూడా కాంగ్రెస్ పార్టీ పెంచింది. కాని నిజమైన శాస్త్రీయమైన అవగాహనను మహాత్మాపూలే మార్గంలో అంబేద్కర్ మాత్రమే వీరి పట్ల కొనసాగించారు.

133. Ibid, Page: 341.

అంబేద్కర్ ఇచ్చిన చైతన్యంతో దళితులు భారత సామాజిక, రాజకీయ ఉద్యమాలలో కీలకపాత్ర వహించారు. ఆయన కొన్ని వేల సంవత్సరాల నిస్తబ్ధ సమాజాన్ని ఒక్కసారిగా కదిలించారు. 'హిందూ సమాజేతరంగా మనం జీవించాలి' అనే అంబేద్కర్ ఆలోచన దళితులకు అందిన స్థాయిలో పూలే ఆలోచనల్ని బి.సిలు అందుకోలేక పోయారు. బి.సిలు కూడా 'హిందూమతం నుంచి మనం బయటికి వెళ్లాలి' అనే నిర్ణయానికి వచ్చినట్లైతే భారతదేశంలో కదలికలు ఇంకా వేగవంతం అవుతాయి. నిజానికి హిందూమత పునాదిమీద యుద్ధం చేసిన యోధుడు మహాత్మాపూలే అని గెయిల్ ఓమ్‌వెట్ ఇలా విశ్లేషించారు:

"Jyotirao Phule provided a theoretical framework for such a perspective. He sought to relate the caste system to the production system in order to throw light on the roots of the exploitative process. Phule thus made a serious attempt to reinterpret the meaning of received ideas on culture and social relationships constituting the bedrock of upper caste domination which could be maintained and legitimized through structures of power which had no place for the religion of Hinduism or its orthodoxies (Omvedt, 1975; O' Hanlon, 1985)." [134]

("ఉత్పత్తి వ్యవస్థకు కులవ్యవస్థకు వున్న సంబంధాన్ని విశ్లేషించి దోపిడీ వ్యవస్థ మూలాలను ఒక సైద్ధాంతిక దృక్పథంతో జ్యోతిరావు పూలే వివరించాడు. అగ్రకుల ఆధిక్యతకు పునాదిగా వున్న సాంఘిక సంబంధాలు, సాంస్కృతిక భావాలను ఆయన పునర్నిర్వచించాడు. ఈ విషయాలు అధికార వ్యవస్థల ద్వారా ఎలా న్యాయబద్ధం చేయబడి కొనసాగుతున్నాయో ఆయన వివరించాడు.")

బి.సిలు మహాత్మాపూలేలోని అవైదిక దార్శనిక భావజాలాన్ని అందుకోలేక పోయారు. శూద్ర భూస్వామ్య కులాల తరువాత హిందూమతానికి ఆయువుపట్టుగా వున్నది బి.సిలే. ఆయా ప్రాంతాలను బట్టి, అక్కడ వుండే భూవనరులను బట్టి భూస్వామ్యానికి కొమ్ముకాస్తున్న కులాలు కూడా బి.సి.ల్లో వున్నాయి.

## బి.సిల్లో హిందూవాదం

బీహార్‌లో హిందూ భూస్వామ్య సంస్కృతిని అనుసరిస్తున్న యాదవుల గురించి అనేక సామాజిక శాస్త్ర పరిశోధనలు వెలువడ్డాయి. ఆ రాష్ట్రంలో ఒక ప్రక్క బ్రాహ్మణులు,

134. Ibid, On the Discourse of Communalism. Sujata Patel, 'Region, Religion, Caste, Gender and Culture in Contemporary India' (Social Change & Political Discourse in India, Vol 3), Edited byT.V.Sathyamurthy, Page: 157.

భూమిహోర్లు, రాజపుత్రులు, కాయస్తులు, బనియాలతో పాటు యాదవులు, కుర్మీలు, కొయిరీలు కూడా హిందూ భూస్వామ్యానికే కొమ్ముకాస్తున్నారని డా॥ప్రకాష్ లూయిస్ తన 'బ్యాక్‌వర్డ్ క్యాస్టు ఎసర్షన్ ఇన్ బ్యాక్‌వర్డ్ బీహార్' అనే వ్యాసంలో తెలియజేశాడు. వెనుకబడిన కులాల్లోనే బహి, భనక్, కహ, పందు, కుంబక్, లోహర్, మల్లా, నాయి, తత్వ, కెలి వంటి కులాలు యాదవ, కుర్మి తదితర ఓ.బి.సిలచే అణగద్రొక్క బడుతున్నాయని ఇక షెడ్యూల్డు కులాల పరిస్థితి మరీ నిర్భాగ్యంగా వుందని డా॥ ప్రకాష్ లూయిస్ తెలియజేశాడు. 1920 నుండే బీహార్‌లో అగ్రకులాలు తమ కుల భూస్వామ్య మహాసభలు జరిపాయని, అనేక పేర్లతో అవి సమీకరించబడ్డాయని, అగ్రవర్ణాలు చూపిన బాటలోనే వెనుకబడిన కులాలు నడిచాయని డా॥ ప్రకాష్ లూయిస్ ఇలా తెలియజేశాడు:

"Historical records bear testimony to the fact that in 1920s a new phenomenon was witnessed in Bihar, that is, different castes formed exclusive caste associations. But the process was not limited to Bihar alone, since some of these caste associations cut across regional boundaries. The forward castes were the first to begin the process of forming their own caste associations. The Kayasth Sabha was formed in 1887, followed by the Bhumihar Mahasabha in 1889. Then the Brahmins and the Rajputs formed their Sabhas in 1906, and the Marwadi Yuvjan Sabha was formed in 1907. The Backward and the Scheduled Castes did not lag behind. The Dusadh Sabha was constituted in 1911, the Gope Jatya Mahasabha, Kevat Sabha, and Kurmi Sabha were constituted in 1912. And finally, in 1914 the Kushwaha Mahasabha was formed (Srikanth; 1995)." [135]

మహాత్మాపూలే ఆలోచనలు, డా॥బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలు బీహార్ వంటి రాష్ట్రాల్లోకి ప్రవహించలేదు. ఎక్కడైతే మహాత్మాపూలే, అంబేద్కర్ ప్రభావం బి.సిల్లో లేదో అక్కడ అగ్రకుల హిందూ రాజకీయ నియంతృత్వ ధోరణిలోనే వారు ఉన్నారు. ఎస్.సి, బి.సిల ఐక్యత హిందూవాదాన్ని ఎదురించడం పైనే ఆధారపడి వుంది. అందుకే హిందుమతం పునాదులు బలంగా వున్నచోట అస్పృశ్యత పునాదులు కదలలేదు. బి.సిల్లో కూడా భూస్వామ్యవర్గం, భూస్వామ్య సేనలు ఏర్పడే పరిస్థితి వచ్చింది. ఎన్నో అనుభవాల

135. Backward Caste Assertion in 'Backward' Bihar VIKALP Alternatives Volume:XI/No.4-2003, Page: 57.

నుంచి ఒక తాత్వికుడు చెప్పిన ఆలోచనల్ని తరువాత తరం ముందుకు తీసుకెళ్ళవలసిన బాధ్యత వుంది. ఇంకా అంబేడ్కర్-ఫూలే ఆలోచనలు అనేక రాష్ట్రాలకు ప్రవహించవలసిన అవసరం వుంది. ఒక దేశం యొక్క భవిష్యత్తు ఆ దేశ తాత్విక రంగంపైనే ఆధారపడి వుంటుంది.

## అంబేడ్కర్ ఫూలే బాటలో బి.సిలు

ఈ దృష్టితో చూసినపుడు మహాత్మాఫూలే భావాల్ని యస్.సిలు, అంబేడ్కర్ భావాల్ని బి.సిలు అనుసరించవలసి వుంది. ఆనాడు ప్రతి చిన్న అంశంపై అంబేడ్కర్ చేసిన వాదనలు ఈనాటి సామాజిక వ్యవస్థలో మరింత ప్రతిధ్వనిస్తున్నాయి. ఈ సందర్భంగా సుజాతా పాటిల్ 'ఆన్ ది డిస్కోర్స్ ఆఫ్ కమ్యూనిజం' అనే వ్యాసంలో మహాత్మాఫూలే రాజకీయ సామాజిక సిద్ధాంతాల వ్యాప్తి భారతదేశంలో కొంతమేరకే జరిగిందని ఇలా విశ్లేషించారు:

"However, the political influence of Phule's ideology remained marginal. Even though it successfully mobilized a significant proportion of the lower caste population, its influence did not spread beyond Maharashtra, mainly because it did not focus on the central role assumed by the struggles between colonialism and nationalism. In a political context which gave overreaching importance to the question of nationalism, only ideologies concentrating on the construction of a nation could win political influence. Phule's ideology was therefore bound to remain marginal to the task of constructing the nationalist discourse." [136]

ఈ విశ్లేషణను బట్టి ఆలోచిస్తే మొత్తం భారతదేశ వ్యాప్తంగా అంబేడ్కర్-మహాత్మఫూలే ఆలోచనల్ని తీసుకెళ్ళాల్సిన బాధ్యత తమపై వుందని అంబేడ్కరైట్‌లు గుర్తించాలి.

డా॥బి.ఆర్ అంబేడ్కర్ భారతరాజ్యాంగంలో తన భావజాలాన్ని, సూత్రాలను పొందుపర్చడానికి ముందే 'స్టేట్స్ అండ్ మైనార్టీస్' అనే ఒక ఆర్థిక రాజ్యాంగ పత్రాన్ని విడుదల చేశారు. అందులో ఆయన ఐదు లక్ష్యాలను పేర్కొన్నారు. అవి మొత్తం ప్రపంచ రాజ్యాంగాల సారం అనవచ్చు. "1. భారత సంయుక్త రాష్ట్రాలు అంతటా

136. On the Discourse of Communalism, Sujata Patel, 'Region, Religion, Caste, Gender and Culture in Contemporary India' (Social Change & Political Discourse in India), Edited by T.V.Sathyamurthy, Page:157.

మనకు, మన భావితరాల వారికి స్వపరిపాలన, సుపరిపాలనా సౌలభ్యాలను అందించటం; 2. జీవించటానికి, స్వేచ్ఛకు, ఆనందాన్ని అందుకోవటానికి, భావస్వాతంత్ర్యానికి, స్వేచ్ఛగా మతాన్ని అవలంబించుకొనే హక్కును ప్రతిపౌరునికీ కలుగ చేయటం; 3. నిరుపేద వర్గాలకు చక్కటి అవకాశాలు కల్పించటం ద్వారా సాంఘిక రాజకీయ ఆర్థిక అసమానతలను తొలగించటం; 4. ఆకలి లేకుండా, భయం లేకుండా ప్రతిపౌరునికీ స్వేచ్ఛను అనుభవించటం సాధ్యం చేయటం; 5. అంతర్గత విభేదాల నుండి, విదేశీ దండయాత్రల నుండి రక్షణ కల్పించటం." [137]

భారతదేశ సౌభాగ్యానికి ఆయన మన ముందుంచిన ఈ ఐదు సూత్రాలు 'ఒక మహోజ్వల సమసమాజ భారతదేశాన్ని నిర్మించడానికి పునాదులు' అంటే ఎటువంటి అతిశయోక్తి లేదు. ఈనాటికైనా అంబేద్కర్ 'స్టేట్స్ అండ్ మైనార్టీస్'లో ప్రతిపాదించిన సూత్రాలను భారతదేశం అనుసరించాల్సి వుంది. హిందూ మతం రూపొందించిన అన్ని చిక్కుముడుల నుంచి, భయాల నుంచి, అడ్డుగోడల నుంచి ప్రజలను విముక్తి చెయ్యాలంటే అంబేద్కర్ చూపించిన రాజ్యాంగ సూత్రాల నిర్మాణంలో భారతదేశం నడవ వలసి వుంది. మానవతావాదం, సౌహార్ద్రం, స్నేహభావం, ఐక్యతా సూత్రం, సమతాస్వేచ్ఛా వాదాలు అందులో నిబిడీకృతమై వున్నాయి. సమాజాన్ని విడగొట్టడం తేలిక. కులమతోన్మాదాన్ని సృష్టించడం తేలిక. కాని సమాజంలో మనిషికి మనిషికి అడ్డు వస్తున్న అసమానతల ఉక్కుగోడల్ని కూలదోసి సమతా రాజ్యాన్ని నిర్మించడం కష్టం. దానికి ఒక బలమైన సిద్ధాంతం అవసరం. ఆ సిద్ధాంతాన్ని భారతదేశంలో ముందుకు తెచ్చిన దార్శనికుడే డా॥బి.ఆర్.అంబేద్కర్.

ఆయన రాజ్యాంగంలో వున్న ప్రాథమిక హక్కుల్ని గురించి మాట్లాడుతూ న్యాయమైన రక్షణ, అసమాన ఆదరణ నుంచి రక్షణ, వివక్ష నుంచి విముక్తి, ఆర్థిక దోపిడి నుండి రక్షణ లేకుండా ప్రాథమిక హక్కులను దళితులు పొందలేరని చెప్పారు. అల్పసంఖ్యాకుల రక్షణపై విశ్లేషిస్తూ కులాభిమానం కల్గిన కార్యనిర్వాహక వర్గం నుంచి రక్షణ, సాంఘిక అధికారిక నియంత్రణ నుంచి రక్షణ, సాంఘిక బహిష్కరణ నుంచి రక్షణకు బాటలు వేసారు. అల్పసంఖ్యాకుల ప్రయోజనాలతో సహా ప్రజా ప్రయోజనాల కోసం డబ్బు ఖర్చు పెట్టడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వున్న అధికారం, బాధ్యత మీద ఆయన నిబంధనలను రూపొందించారు. షెడ్యూల్డు కులాలకు రక్షణ హామీల గురించి మాట్లాడుతూ శాసనసభలలో ప్రాతినిధ్య హక్కు, కార్యనిర్వాహకతలో ప్రాతినిధ్య

137. భారత సంయుక్త రాష్ట్రాల రాజ్యాంగం, డా॥బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు-ప్రసంగాలు, సంపుటము-1, పేజి: 479.

హక్కు, ఉద్యోగాల్లో ప్రాతినిధ్య హక్కు కలిగించే హామీలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ బాధ్యతల గురించి చర్చిస్తూ వున్నత విద్యకోసం, ప్రత్యేక విద్యకోసం అవకాశం కల్పించాలని ఆయన విశ్లేషించారు. ముఖ్యంగా ఆయన దళితుల పౌరహక్కులు అన్ని సామాజిక వ్యవస్థల్లో విఫలం కాకుండా చూడవల్సిన బాధ్యత ప్రభుత్వానికి వుందని ఈనాడు అమల్లో వున్న 1989 S.C, S.T. Prevention of Atrocities Actకు మూలభూతమైన అంశాలను 'స్టేట్స్ అండ్ మైనారిటీస్'లో ఈ విధంగా పొందుపరచారు:

"పౌరుల హక్కులను, అభయాలను కుదించివేసేటటువంటి ఏ చట్టాన్ని గాని, ఆచారాన్ని గాని ఏ రాష్ట్రమూ చేయకూడదు, అమలు చేయకూడదు; న్యాయ కార్యపద్ధతి ప్రకారం తప్ప ఏ రాష్ట్రం కూడా ఏ వ్యక్తి ప్రాణాన్ని, స్వేచ్ఛను, ఆస్తిని హరించి వేయకూడదు.

అన్ని వర్గాల వ్యక్తులకు వర్తింపులోవున్న చట్టం చూపిన కారణాల వలన తప్ప ఏ వ్యక్తికి కూడా అతని సామాజిక హోదాకు సంబంధం లేకుండా ఏ వసతి, సదుపాయాన్ని గాని అనుభవించనీయకుండా, సత్రాలు, విద్యాసంస్థలు, రోడ్లు, రహదారి మార్గాలు, వీధులు, చెరువులు, బావులు, ఇతర జలాశయ స్థలాలు, భూమి, గాలి, నీటిపైన ప్రజా వాహనాల ఉపయోగాన్ని, రంగస్థలాలు, ఇతర ప్రజా మనోరంజక స్థలాలు, ప్రదేశాలు, వసతులు, వాటిని ప్రజోపయోగానికి సమర్పించినా, నిర్వహిస్తున్నా, అనుమతి ఇస్తున్నా పూర్తిగా అనుభవించనీయకుండా ఎవరు ఏమి చేసినా వారు నేరం చేసిన వారవుతారు." [138]

## భూమి కొనుగోలు పథకం - అంబేద్కర్ ప్రతిపాదన

షెడ్యూల్డు కులాల ప్రాతినిధ్యానికి సరైన అవగాహన ఉండాలని అంబేద్కర్ అభిప్రాయపడ్డారు. రాజ్యాంగంలో పొందుపర్చబడిన హక్కులను అల్పసంఖ్యాకులు పరిరక్షించుకోవాలంటే వారి జీవన వ్యవస్థకు నిర్దిష్టమైన భద్రత వుండాలని అంబేద్కర్ చెప్పారు. ప్రత్యేక గ్రామాలను నిర్మించి షెడ్యూల్డు కులాలకు కొత్త నివాసాలు ఏర్పాటు చెయ్యడం కోసం ప్రభుత్వ బంజరు భూమిని ధర్మకర్తృత్వం క్రింద వుంచడానికి సెటిల్‌మెంట్ కమిషన్ వుండాలని, ఈ కొత్త నివాసస్థలాల ఏర్పాటు పథకాల అమలుకోసం ప్రతి ఏట 5 కోట్ల రూపాయలు కేటాయించాలని, అమ్మకానికి వచ్చే ఏ భూమినైనా కొనుగోలు చేసి ఈ పథకాలకోసం ఆ భూమిని ఉపయోగించే హక్కు కమిషన్‌కు ఇవ్వాలని అంబేద్కర్ ప్రతిపాదించారు. నిజానికి అంబేద్కర్ ప్రతిపాదించిన

138. అదే పుస్తకం, పేజి: 484.

ఈ సూత్రం అమలు జరిగి వుంటే సమాజంలో ఎంతో మార్పు వచ్చేది. సమాజ పరిణామం త్వరితమయ్యేది. ఆయన భూమికి, దళితులకి వుండే అంతస్సంబంధాలను చాలా లోతుగా చర్చించారు. ఇండ్లస్థలాలకు భూమి, కాలనీల నిర్మాణానికి భూమి, జీవన భద్రతకు భూమి – ఇలా భూమి గ్రామీణ వ్యవస్థలో దళితులకు నూత్నఉత్తేజం ఇస్తుందని అంబేద్కర్ చెప్పారు. అంతేగాక ఆయన వివక్షకు వ్యతిరేకంగా దళితులకు తప్పనిసరిగా రక్షణ కల్పించాలని చెప్తూ ప్రాథమిక హక్కులనేవి నిజమైన హక్కులుగా వుండాలంటే వివక్ష ప్రమాదం నుండి రక్షణ కల్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. దోపిడీకి నిరాఘాటంగా, విస్తృత అవకాశాలున్న భారతదేశం వంటి దేశాలలో వివక్షకు వ్యతిరేకంగా రక్షణలు కల్పించకపోతే ప్రాథమిక హక్కులు అర్థం లేనివి అవుతాయి. నీగ్రోలపట్ల పాటిస్తున్న వివక్ష నుండి రక్షణ కల్పించే ఉద్దేశ్యంతో యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా కాంగ్రెస్‌లో ఆనాడు ప్రవేశపెట్టిన బిల్లులో పొందుపరచిన పద్ధతులను అనుసరించడమే భారతదేశంలో కూడా వివక్షను నిరోధించడానికి మార్గమని అన్నారు. ఈ విధంగా అంబేద్కర్ దళితుల రక్షణ విషయంలో పడిన తపన చారిత్రాత్మకమైనది, తాత్వికమైనది. తత్వశాస్త్రం అంటే జీవన వ్యవస్థలను మార్చగలిగినదై వుండాలి. హిందూమతం ఒక వ్యవస్థీకృత సమాజంగా ఏర్పడి అదే కులధనిక వర్గంగా రూపొందిందని యస్.కె.బిస్వాస్ తన 'క్యాస్ట్ సొసైటి అండ్ సోషల్ జస్టిస్'లో ఇలా చెప్పారు:

"Religion, when it appeared in human organised society at a certain stage, generally remained in the plane of ideology and values in the super-structure of society. In India, Hindu religion, however interfered in fixing relation of man with the means of production. Therefore, types of economic structures built up in India and other countries had different and distinct characteristics and impact. In India it is caste structure while rest of the world generally witnessed class structure." [139]

## మహార్లు సైనిక జాతి

భారతదేశంలో ప్రతి వ్యవస్థమీద హిందూ మత ప్రభావం వుంది. ఇక్కడ మతం నిర్ణాయశక్తిగా వున్న విషయాన్ని కారల్ మార్క్స్ కూడా పూర్తిగా అర్థం చేసుకోలేక పోయారు. కారణం వలసవాద రచనల మీద ఆధారపడి ఆయన విశ్లేషణలను

139. Dr. Ambedkar, Science and Society, S.K. Biswas, Dr. Ambedkar And Social Justice, Volume: I, Page: 123.

చేసారు. భారతదేశంలో స్వానుభవం చాలా ముఖ్యమైన పాత్ర వహిస్తుంది. ఒక అస్పృశ్యుడిగా జీవించడానికి సంబంధించిన స్వానుభవం నుండి వచ్చే భావాలు అస్పృశ్యేతరంగా వుండి ఆలోచించడం వలన రావు. ప్రపంచ దేశాల్లో వున్న ఏ బానిస వ్యవస్థలో ఇంత నికృష్టమైన అణచివేత లేదు. అందువల్లే బానిస వ్యవస్థ కంటే ఇది చాలా తీవ్రమైందని అంబేద్కర్ చెప్పారు. ముఖ్యంగా ఒక బానిస ఇంట్లో తిరగవచ్చు, మనిషిని అంటుకోవచ్చు, శ్వాసకు, తినేపదార్థాలకు అక్కడ 'అంటు' లేదు. కాని అస్పృశ్యుడు శ్వాస నుంచి, పదార్థాల నుంచి, పర్యావరణం నుంచి వెలివేయబడుతున్నాడు. ఊరికి సేవకుడిగా కూడా అతనిని అంగీకరించలేదు. ఊరి ప్రజల పవిత్రత అంతా ఇతణ్ణి తాకకుండా ఉండే అంశం మీద ఆధారపడి వుంటుంది. ఈ పరిస్థితిని ఒక తాత్వికుడుగా ఎదగక ముందే ఒక మానవుడిగా డా॥బి.ఆర్.అంబేద్కర్ అనుభవించారు. ఆయన పుట్టిన మహార్‌జాతి వారు మహారాష్ట్రలో భూమి పుత్రులే. ఎక్కడి నుంచో వారు వలస రాలేదు. మహారాష్ట్రకి ఆ పేరు రావడానికి కూడా వీరే కారణం అని భాషా చరిత్ర చెపుతుందని ధనంజయ్ కీర్ 'డా॥.బి.ఆర్.అంబేద్కర్ లైఫ్ అండ్ మిషన్'లో ఇలా తెలియజేశారు:

"It is held by some that the Mahars were the original inhabitants of Maharashtra, which, they say, was a Mahar-Rashtra! Yet the origin of the word Mahar is said to be Maha-Ari, the great enemy! The Mahars were the first to come in contact with the Europeans in India. They then formed a part of the Bombay Army of the East India Company just as the Dusads of Bihar and the Pariahs of Madras manned the armies of the Company in those provinces. Maloji Sakpal also was a retired military man. Of his children two survived. One was Ramji, the father of the hero of this biography and the other was a daughter named Mira." [140]

("మహారాష్ట్ర నిజమైన మూలవాసులు మహర్‌లు. వారి పేరు మీదే మహర్-రాష్ట్ర ఏర్పడింది. మహర్ అంటే అర్థం మహా, అరి అంటే గొప్ప శత్రువు! ఇండియాలో యూరోపియన్లతో తొలుత మహర్లే సంబంధాలు ఏర్పరచుకున్నారు. ఈస్టిండియా కంపెనీ వారి బొంబాయి ఆర్మీలో వారు చేరారు. బీహార్లో దుసద్‌లు, మద్రాసులో పరయాలు ఇలాగే సైన్యంలో చేరారు.. మాలోజీ సక్పాల్ ఒక మాజీ మిలటరీ ఉద్యోగి. ఆయన పిల్లల్లో ఇద్దరే జీవించారు. ఒకరు ఈ జీవితగాథ నాయకుడు భీమ్‌రావ్ రాంజీ, ఇంకొకరు కుమార్తె మీరా.")

140. Dr. Ambedkar Life And Mission, Dhananjay Keer, Page: 8.

భారతదేశ వ్యాప్తంగా మూలవాసులుగా వున్నవారిని అస్పృశ్యులుగా నెట్టివేశారు. ఈ చరిత్ర తెలియకుండా భారతదేశంలో అణగద్రొక్కబడిన ప్రజలను విముక్తిచేసే సిద్ధాంతాల్ని చెప్పడం దుస్సాధ్యం. మహర్‌లు బ్రిటీష్‌వారి హయాంలో ఒక సైన్యంగా వుండడాన్ని మనం పరిశీలించినట్లైతే ఆయా రాష్ట్రాల్లో వున్న అస్పృశ్య జాతులు సైనిక జాతులని మనకు చరిత్ర చెప్తుతుంది. అంబేడ్కర్ తండ్రి రాంజీ, తాత మాలోజి సైనిక అధికార్లు కావడం వల్ల, మొత్తంగా వారిది సైనిక కుటుంబం అవడంతో అంబేడ్కర్‌లో ధీరోదాత్త గుణాలు వెల్లివిరిశాయి. 'నేను ఇప్పుడు అస్పృశ్యతకు గురైనా ఒకనాడు యుద్ధవీర జాతికి చెందిన వాడ్ని. అనేక చారిత్రక కారణాల వల్ల మన జాతి ఇలా అణగద్రొక్కబడింది' అనే నిర్ణయానికి ఆయన వచ్చిన తరువాత ఆయన వెనుతిరిగి చూడలేదు. ఆ పరిశోధనను ముందుకు కొనసాగిస్తూనే వచ్చారు.

## కబీర్ తత్వాలు పాడే అంబేడ్కర్ తండ్రి

అంబేడ్కర్ తండ్రి ఎంత వీరుడో అంత ఆధ్యాత్మికవాది. ఆయన కబీర్ తత్వాలు పాడుతుండేవాడు. ఆ తత్వాల్లో మానవత, సౌజన్యం వెల్లివిరిసేవి. మానవులందరూ సమానమనే జీవననాదం కబీర్ వినిపించాడు. కబీర్ ప్రభావం అంబేడ్కర్ తండ్రి రాంజీ సక్పాల్ మీద బలంగా వుంది. ఆయన ఎంత పట్టుదలగల మనిషో అంత సాత్వికుడు కూడా. జీవితంలో ఎన్నో ఆటుపోట్లను స్వయంగా అనుభవించిన మనిషి. కులపరమైన, మతపరమైన, ఆర్థిక పరమైన, కుటుంబ పరమైన వడిదుడుకుల్ని ఆయన ఎన్నో తట్టుకొని నిలబడ్డాడు. రాంజీ సక్పాల్ 14 మంది పిల్లల్లో అంబేడ్కర్ చివరివాడు. ఆత్మాభిమానం గల తల్లికి అంబేడ్కర్ జన్మించారు:

"Ramji Sakpal had fourteen children. The hero of this biography was the fourteenth child born to this man from a very dutiful wife. Pious and gentle, she was a very self-respecting woman." [141]

సహజంగా తల్లిదండ్రులు మొదట పుట్టిన సంతానాన్ని ఎంతో శ్రద్ధతో పెంచుతారు. రాను రాను మిగిలిన వారిని నిర్లక్ష్యం చేస్తారు. కాని అంబేడ్కర్ చివరివాడిగా పుట్టినా భారతదేశ రాజ్యాంగకర్తగా అత్యున్నత స్థాయికి చేరారు. పట్టుదల, తండ్రి పెంపకం, సామాజిక పరిస్థితుల్లో వుండే ఘర్షణలు, నిరంతర అధ్యయనం, వ్యక్తిత్వ శిల్పం నుండే ఆయన అభివృద్ధి సాధ్యం అయింది. భారతదేశంలో ఏ కులంలో పుట్టామనే అంశమే జీవితక్రమాన్ని నిర్ణయిస్తుంది. అయితే దానికి ఎదురీది విజేతగా అంబేడ్కర్ నిలిచారు. ఈ క్రమంలోనే ధనంజయ్ కీర్ అంబేడ్కర్ పుట్టుకను గురించి ఇలా అన్నారు.

141. Ibid, Page: 9.

"The boon took effect at Mhow, on April 14, 1891, in the birth of a boy who was named Bhim and who became really a picturesque figure in the history of Hindustan." [142]

## సౌశీల్యవతి అంబేడ్కర్ తల్లి

అంబేడ్కర్ తల్లి 'భీమాబాయ్' బొంబాయి రాష్ట్రంలోని తానాజిల్లాలో ముర్బద్ గ్రామానికి చెందిన ముర్బద్కార్లు అనే గొప్ప కుటుంబం నుండి వచ్చారు. మేలైన మేలిమి ఛాయ, విశాల ఫాలభాగం, ఉంగరాల జుట్టు, గుండ్రని మెరిసేకళ్లు, చిన్న ముక్కుతో సౌభాగ్యవతి, సౌశీల్యవతి అయిన ఆమె కబీర్ సంప్రదాయంలో జీవిస్తున్న ఒక సైనిక కుటుంబం నుంచి వచ్చిందని చెప్తూ ధనంజయ్ కీర్ ఇలా వర్ణించారు:

"Bhim's mother, Bhimabai, came of the Murbadkars, an untouchable Hindu family. They were a rich family from the village of Murbad in the Thana District of Bombay State. Fair by complexion, she had a broad forehead, curly hair, round glowing eyes and a short nose. Her father and her six uncles were all Subhedar Majors in the Army. They also belonged to the Kabir cult and discussed hotly and keenly the philosophy of Kabir and theology at troupes." [143]

అంబేడ్కర్ తల్లిదండ్రులు ఇరువురూ ఉన్నతమైన సంస్కారం గలవారు. సహజంగా దళిత కుటుంబాల్లో తల్లిదండ్రులు ఎక్కువ మంది ఇలానే వుంటారు. పిల్లల పట్ల ఎనలేని ప్రేమ వీరి సంపద. ఒడిగట్టుకొని పొలంలో పనికి వంగుతారు. పుట్టినప్పుడే తల్లి రొమ్మునుంచి బిడ్డను వేరుపరచి ధనవంతులు పాలపీకలు అందిస్తున్నా, వారికి భిన్నంగా తమ మాతృత్వ సంస్కృతిని దళిత స్త్రీలు మాత్రం నిరంతరం సంరక్షించు కుంటూ వుంటారు. తల్లిదండ్రుల్లో వున్న గుణాలు పిల్లలకు రావడం దళిత గిరిజనుల్లో మనం ఎక్కువ చూస్తాం. కారణం వారిది మాతృస్వామ్య వ్యవస్థ. మాతృస్వామ్య విధానంలో బిడ్డలు తల్లిని అంటిపెట్టుకొని వుంటారు. సంరక్షక భావంతో పాటు, ప్రేమ, నీతి, కరుణ, ప్రజ్ఞ తల్లి నుండే వీరికి అలవడుతాయి. తల్లి దళిత కుటుంబాల్లో ఒక పాఠశాల. ఆమెలో భాష, సంభాషణ, పాట, సాత్విక వాచిక అభినయాలు, స్పందన, ప్రతిస్పందన, ఆవేశం, దుఃఖం, వీరత్వం కలబోసి వుంటాయి. వీటన్నింటినీ దళిత బిడ్డలు తల్లి నుండి అందుకుంటారు. సమాజం వీరిని అంటుకోక పోయినా వీరికి అంతర్‌నిర్మిత సమాజం వుంది. ఆ సమాజం వీరిని అంతర్గతంగా

142. Ibid, Page: 9.
143. Ibid, Page: 9.

నడిపిస్తుంది. హిందూ సమాజం బాహ్యంగా యుద్ధానికి పురికొల్పుతుంది. అందుకే అస్పృశ్య సమాజంగా చెప్పబడుతున్న దళితవాడల్లో ఒక అంతర్గత నీతి, ఒక సాంఘిక నీతి వెల్లువిరుస్తుంటాయి. అంబేడ్కర్ కూడా ఈ ప్రేమ కుటీరం నుంచే ఆవిర్భవించారు.

## అమ్మను కోల్పోయిన కుమారుడు

అంబేడ్కర్‌కు రెండు సంవత్సరాల వయస్సున్నపుడు అయన తండ్రి రాంజీ మిలటరీ సర్వీసు నుండి పదవీ విరమణ చేశాడు. అపుడు ఆయన కొంకన్‌లోని డఫోలీకి వచ్చి అక్కడ అంబేడ్కర్‌ని ప్రాథమిక పాఠశాలలో చేర్చాడు. అన్నతో పాటు డఫోలీలో విద్య ప్రారంభించిన అంబేడ్కర్ ఒక యుద్ధానికి దిగిన సైనికుడే. అలాంటి అంబేడ్కర్‌ది ఎంత గొప్ప చరిత్రో అయన్ని యుద్ధానికి సన్నద్ధం చేసిన రాంజీ సక్పాల్‌ది కూడా అంతే గొప్ప చరిత్ర. దుఃఖం, ప్రేమ, ఘర్షణతో అంబేడ్కర్ జీవితం ప్రారంభమైంది. తరువాత రాంజీ సక్పాల్ బిడ్డల విద్యకోసం డఫోలీ నుంచి బాంబేలోని మిలటరీ క్వార్టర్స్‌లోకి నివాసాన్ని మార్చాడు. ఆరు సంవత్సరాల అంబేడ్కర్ ప్రాథమిక స్కూల్‌లో చదువుతున్న రోజుల్లో అమ్మను కోల్పోయారు. ఆత్మగౌరవానికి ప్రతీక అయిన తల్లి మరణం, 14 మంది సంతానంలో ముగ్గురు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు మాత్రమే మిగలడం అటు భీంరావ్ పసిహృదయాన్ని, ఇటు వృద్ధాప్యంలో వున్న రాంజీ వయోభారాన్ని కృంగదీశాయని ధనంజయ్ కీర్ యిలా రాశారు:

"Soon after their arrival at Satara, a great misfortune befell the family. Bhimabai, a self-respecting and self-reliant and religious soul, gave up her spirit. The samadhi of Bhimabai is at Satara. At the death of Bhim's mother, who died when he was about six, only three sons and two daughters survived out of fourteen children." [144]

## అంబేడ్కర్ పై తల్లిదండ్రుల ప్రభావం

అంబేడ్కర్‌ని తండ్రి పెంచినా తల్లి గుణాలే ఆయనలో ఎక్కువగా వున్నాయి. మొత్తం ఆయన వ్యక్తిత్వంలో తల్లితనం, ఇతరుల కష్టాన్ని చూడలేని కారుణ్యం ప్రధానమైనవి. ప్రతి మనిషికి బాల్యం జీవిత పునాది. బాల్యంలో జరిగిన సంఘటనలే భవిష్యత్తు జీవితానికి మార్గదర్శకత్వం అవుతాయి. అంబేడ్కర్‌ను తల్లి మరణ శోకం జీవితాంతం వెంటాడింది. తండ్రి ఎంతో అంకిత భావంతో అంబేడ్కర్‌ని పెంచాడు, చదివించాడు. పిల్లల కోసం ఆయన ఉద్యోగాలు చేశాడు, పేదరికాన్ని అనుభవించాడు.

144. Ibid, Page: 10.

ఒక ఆశతో ఆశాదీపాన్ని వెలిగించాడు. ప్రపంచంలోనే రాంజీ సక్‌పాల్ వంటి వున్నత వ్యక్తిత్వం కలవారు చాలా అరుదు. ఆయన బిడ్డల కోసం అంకితమైన మనిషి. స్వంత సుఖాల్ని త్యాగం చేయగల్గిన తల్లిదండ్రులే పిల్లల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దగలుగుతారు. తమను వెన్నంటి వస్తున్న అనేక సామాజిక, ఆర్థిక చిక్కుముడుల్ని అధిగమించి, తాము అనుకున్న గమ్యాన్ని చేరాలంటే ఒక గొప్ప పట్టుదల అవసరం. దాన్ని నిరంతరంగా అంబేద్కర్‌కి ప్రోదిచేస్తూ వచ్చాడు రాంజీ. అంకితభావం, బాధ్యత, నిరంతరశ్రమ, దీక్ష, గమనం, లక్ష్యం, లక్ష్యనిర్దేశ్యాలను తండ్రి నుంచే అంబేద్కర్ నేర్చుకున్నారు. అంబేద్కర్‌కి తండ్రిమీద అపారమైన గౌరవం. అతులితమైన ప్రేమ. అందుకే తండ్రి కోర్కెలను నెరవేర్చడం కోసం ఎన్నో కష్టనష్టాల్ని ఎదుర్కొనే మానసిక స్థైర్యాన్ని సంపాదించుకున్నారు. అంబేద్కర్‌లో ఒక తాత్వికుడికి వుండే అంతర్‌బహిర్వీక్షణలు వున్నాయి. బాహ్య పరిస్థితులు, అంతర్గతమైన పరిస్థితులలో ఏవి సమాజాన్ని ఉద్దీప్తం చేస్తున్నాయో, ప్రభావితం చేస్తున్నాయో వాటిని ఆయన చిన్నప్పటి నుండే గమనించడం ప్రారంభించారు. ఆ క్రమంలో ఆయన తండ్రి ఆధ్యాత్మికతను అందుకొని తాత్విక దశకు ఎదిగారు. విద్య నుంచి వివేచనకు పరివర్తితం అయ్యారు. ఈ తండ్రి కొడుకుల సంబంధాలు, ఆశలు, ఆశయాలు, ప్రేరణలు, సంస్కృతులు, సమన్వయాలను మనం పరిశీలిస్తే ఒక తరం నుంచి మరొక తరం ఎలా ఎదగాలో మనం బాగా తెలుసుకోవచ్చు. నిరక్షరాస్యులు అక్షరాలను నేర్చుకోవడానికి అడ్డువస్తున్న అన్ని అంశాలను అంబేద్కర్ అనుభవించారు. ఆ సందర్భంలో తండ్రి భరోసా లేకపోతే ఆయన ఒక్క అడుగు కూడా ముందుకు వేయగలిగేవారు కాదు. బాల్యంలో ఒక్కొక్క అభ్యసనాన్ని సాధించడానికి ఆయన ఎన్ని ఆటుపోటులను ఎదుర్కొన్నారో కుబేర్ ఇలా వివరించారు:

"Being an untouchable by birth, Ambedkar was forced to sit aside in the school. He could not mix with other boys or play cricket and other games with them. The untouchables were prohibited to learn Sanskrit. The Sanskrit teacher was adamant and did not teach Sanskrit to the untouchables. Ambedkar was forced to take Persian as the second language in the high school. He said, 'Though I had the eager desire to learn Sanskrit, I was forced to leave it on account of the narrow attitude of our teachers.' The teacher never touched the notebooks of the untouchable students. Some of them did not even ask them to recite poems or put any questions to them for fear of being polluted. Ambedkar had to face humiliation.

"Ramji's service in Satara was terminated in 1904. He decided to shift to Bombay. The family began to stay in a one-room tenement in an old chawl at Parel. it accommodated the grindstone and a she-goat also." 145

("పుట్టుకతో అస్పృశ్యుడు అవ్వడం వల్ల అంబేడ్కర్‌ను క్లాసురూంలో వేరుగా ఒకప్రక్క బలవంతంగా కూర్చోబెట్టారు. ఇతర పిల్లలతో ఆయన కలవకూడదు. క్రికెట్టు, ఇతర ఆటలు ఆడకూడదు. అస్పృశ్యులకు సంస్కృతం బోధించరు. సంస్కృత ఉపాధ్యాయుడు అస్పృశ్య విద్యార్థులకు సంస్కృతం బోధించడానికి తిరస్కరించాడు. హైస్కూల్లో అంబేడ్కర్ 'పర్షియాభాషను రెండవ భాషగా తీసుకోవలసి వచ్చింది. 'నాకు సంస్కృతం నేర్చుకోవాలనే కోరిక బలంగా వుండేది. మా ఉపాధ్యాయుల సంకుచిత ధోరణి వల్ల ఆ కోరికను చంపుకున్నాను' అని ఆయన వాపోయారు. అస్పృశ్య విద్యార్థుల నోటు పుస్తకాలను కూడా ఉపాధ్యాయులు ఏనాడూ తాకలేదు. కొందరు టీచర్లు వారిని పద్యాలు అప్పచెప్పమని, ప్రశ్నలకు సమాధానాలను ఎన్నడూ అడగలేదు. అలాచేస్తే కలుషితమవుతారని వారి భయం. అంబేడ్కర్ ఈ అవమానాలన్నిటిని భరించారు.")

సతారాలో రాంజీని సర్వీసు నుండి తీసివేశారు. ఆయన బాంబేకి నివాసం మార్చాలని నిర్ణయించుకున్నాడు. ఫరైల్లో ఒక పాతపేటలో ఒక రూమ్ ఇంట్లో కుటుంబం నివసించ సాగింది. ఆ గదిలోనే ఒక రోకలి ఒక ఆడమేక కూడా వుండేది.)"

జీవితమే అంబేడ్కర్‌కి అనుభవాల పాఠశాలగా ఉపకరించింది. ఆయన అన్ని నిషేధాల్ని ఎదుర్కొన్నారు. అస్పృశ్యతా చీకటి దొంతర్లను ఎదిరించారు. ఆయన అనుభవాలు కార్ల్‌మార్క్స్‌కు, ఇతర తాత్వికులకు లేవు. బుద్ధుడు అనుభవించిన దుః ఖం వేరు, అంబేడ్కర్ అనుభవించిన దుఃఖం వేరు. అంబేడ్కర్ అనుభవం మనిషిని నిర్వీర్యం చేస్తుంది. అన్ని అవకాశాలకి ద్వారాలు మూస్తుంది. ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేమనే భావదారిద్ర్యాన్ని కల్గిస్తుంది. అటువంటి చీకటి కోణాలను అంబేడ్కర్ తట్టుకొని ముందుకు వెళ్ళారు.

## అంబేడ్కర్ - మార్క్స్ పెరిగిన పరిస్థితుల విశ్లేషణ

అంబేడ్కర్ జీవించిన విద్యా పరిసరాలు కుల సంకుచిత భావాలతో నిండి అస్పృశ్యుడిని చదువుకు అనర్హుడిగా చేసాయి. అతనికి అక్షరాలు నేర్పడం పాపమని అగ్రవర్ణాల ఉపాధ్యాయులు నమ్ముతున్న కాలం అది. పరిసరాలు, సామాజిక వ్యవస్థ వ్యక్తిలోని జ్ఞానసంపత్తికి పునాది వేస్తాయి. కార్ల్‌మార్క్స్ ఇటువంటి జీవితాన్ని

145 Ambedkar A critical Study, W.N.Kuber, Page: 13.

ఊహించడానికి కూడా అవకాశం లేదు. పేదరికాన్ని అనుభవించడం వేరు, అస్పృశ్యతను అనుభవించడం వేరు. అస్పృశ్యతను అనుభవించిన వాడికే ఆ లోతు తెలుస్తుంది. ఒక గదిలో అంబేద్కర్‌కు పడుకోవడానికి కూడా చోటులేదు. ఆయన మురికివాడలో జీవించారు. కార్ల్‌మార్క్స్‌కు చిన్న తనంలో ఈ పరిస్థితి లేదు:

"Karl Heinrich Marx was born in the town of Trier (Treves) on May 5, 1818, into the family of a lawyer, Heinrich Marx, who was then living in a small two-storey house at 664 Bruckengasse, which is now 10 Bruckenstrasse. Two years later they moved to a house in Simeonstrasse, where Marx lived until he left Trier in 1835."[146]

కార్ల్‌మార్క్స్ రెండంతస్తుల భవనంలో జీవించాడని చెప్పడం ఈ రచయిత ఉద్దేశ్యం కాదు. ఎవడైనా జీవించిన పరిస్థితుల నుంచి రూపొందుతాడని చెప్పడమే రచయిత ఉద్దేశ్యం. ఒకవేళ కార్ల్‌మార్క్స్ భారతదేశ అస్పృశ్యుల్లో పుట్టి, ఆ దుర్భర పరిస్థితులను అనుభవించి వుంటే, ఆయన అంబేద్కర్‌లా ఆలోచించక తప్పదు. అయితే ప్రతి తత్వవేత్త వెనుక తండ్రి పట్టుదల వుంటుంది. వారిపట్టు నుండి వీరు బయటపడటం కూడా కష్టమే. కార్ల్‌మార్క్స్‌కు తండ్రితో సంబంధం ఇలా వుండేది:

"To Karl he was gentle father who was constantly concerned with his son's spiritual development. Karl responded with a warm-hearted attachement, which did not weaken even when father and son found themselves at odds over Karl's choice of way in life. Throughout his life, he retained a profound respect for his father's memory and never parted with his photograph made from an old daguerreotype. When Marx died, Engels put this photograph in his coffin." [147]

కార్ల్‌మార్క్స్‌ను కూడా ఆయన తండ్రి ఎంతో ప్రేమతో పెంచాడు. మార్క్స్ కూడా తండ్రి పట్ల తన గౌరవాన్ని చివరిదాకా ప్రకటించాడు. విద్యాభ్యాసానికి ఆయనపై ఏ నిషేధం లేదు. స్కూల్లో అవమానం లేదు. విజ్ఞానాన్ని గ్రహించడానికి ఆయనకు బాల్యం అనుకూలంగా వుంది. ఆయన లెక్కల్ని అభ్యసించడానికి, తత్వశాస్త్రాన్ని అభ్యసించడానికి ఆయనకేమీ అడ్డంకులు లేవు. కాని అంబేద్కర్ పరిస్థితి అలా కాదు. ప్రతి అక్షరం నేర్చుకోవడానికి ఆయన ఇబ్బంది పడ్డారు. ప్రతి అడుగులో ఆయన అవమానాన్ని ఎదుర్కొన్నారు. అంబేద్కర్ పరస్థితి గ్రీకు, జర్మనీ తత్వవేత్తలలో ఎవ్వరికీ లేదు. అయితే మార్క్స్‌కు, ఆయన తండ్రికి మధ్య సిద్ధాంతపరమైన యుద్ధం జరిగింది.

146. Karl Marx A Biography, Page: 22.
147. Ibid, Page: 23.

కారల్‌మార్క్స్ నాస్తిక భావాలను తండ్రి ఖండించాడు. గొప్ప శాస్త్రవేత్తలైన న్యూటన్ (Newton), లైబ్‌నిజ్ (Leibniz) వంటి వారు దేవుడి మీద నమ్మకాన్ని వదులుకోలేదని ఆయన తండ్రి వాదించాడు. ఆయన్ని బాన్ యూనివర్సిటీలో, బెర్లిన్ యూనివర్సిటీలో విద్యాభ్యాసం చేయించాడు. అంబేద్కర్ కూడా బాన్ యూనివర్సిటీలో చదివారు. భారతదేశంలో అస్పృశ్యుడిగా పుట్టి ఖండాంతరంలో అంత వున్నత విద్యను అభ్యసించడం ఊహించలేని విషయం. 1835లో కార్ల్‌మార్క్స్ బాన్ యూనివర్సిటీలో చదివారు. 1922లో అంబేద్కర్ అదే యూనివర్సిటిలో చదివారు. ఒక అస్పృశ్యుడు ఈ గమ్యాన్ని చేరడం ఒక అద్భుతంగా ధనంజయ్‌కీర్ యిలా చెప్పారు:

"Ambedkar was now a Barrister reinforced by a London Doctorate in Science, an American Doctorate in Philosophy and studies at Bonn University." [148]

హిమాలయ పర్వతం ఎక్కిన సాహసం కంటె అంబేద్కర్ జర్మనీ విద్యాభాస్యం గొప్పసాహసం. ఇతర దేశాల్ని చూశాకే అంబేద్కర్‌కు భారతదేశం సరిగా అర్థమైంది. ఆయనకు ప్రపంచంలో ఎక్కడా అస్పృశ్యత, అమానవత కనిపించలేదు. భారతదేశంలో అస్పృశ్యతను అనుభవించాక అంబేద్కర్ ఇతర దేశాల్లో ప్రతిభకున్న గౌరవాన్ని తిలకించారు. పుట్టుకను బట్టి ఒక మనిషి జీవిత క్రమాన్ని నిర్ణయించడం ఏ దేశంలోనూ, ఏ ఖండంలోనూ లేదు. అంబేద్కర్ విద్యతోపాటు సాపేక్షిక జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకున్నారు. సామాజిక న్యాయపోరాటం చేయడానికి ముఖ్య పాఠాలను, సూత్రాలను విద్యాభ్యాసం ఆయనకు నేర్పింది.

## సామాజిక న్యాయపోరాటానికి సమాయత్తం

జ్ఞానసముపార్జన అనేది అపారమైందని, దాన్ని వ్యక్తిగత ప్రయోజనానికి కాక సామాజిక ధర్మం కోసం, న్యాయం కోసం ఉపయుక్తం చేయాలని ఆయన ఆనాడే నిర్ణయించారు. గొప్ప విద్యావంతుడై తిరిగి వచ్చిన తరువాత ఆయన పొందిన అవమానాలు ఆయన గుండెల్ని పిండివేసాయి. జన్మకు తప్ప విద్యాబుద్ధులకి విలువనివ్వని హిందువుల మనస్తత్వాన్ని ఆయన నిరసించడం అప్పుడే ప్రారంభించారు. ఆయనను బరోడా సంస్థానంలో మానసిక హింస పెట్టిన సంఘటనలను W.N. కుబేర్ ఇలా వర్ణించారు:

"In July 1917, he was appointed Military Secretary to the Maharaja of Baroda with a view to being groomed for the post of the state's Finance Minister. There was none to

148. Dr. Ambedkar Life and Mission, Dhananjay Keer, Page:50.

receive him. No hotel or hostel accepted him. He took shelter in a Parsi inn and stayed there incognito. He was treated by his staff and peons as a leper. As said earlier, peons flung files and hurled papers at his desk. Drinking water was not available to him in office. This mortifying atmosphere drove him to seek refuge in the Public Library. The Parsis drove him out. He sent a note to the Maharaja. The Dewan of Baroda expressed his inability to do anything in the matter. He realised that even with his personal attainment he could not soften the prejudices of the caste Hindus. 'He sat under a tree and burst into a flood of tears.' He left Baroda on account of the illtreatment meted out to him because of his low caste." [149]

("జులై 1917లో ఆయన బరోడా సంస్థాన మిలటరీ సెక్రటరీగా నియమితులయ్యారు. తరువాత ఆయన ఆర్థిక మంత్రి కావలసింది. ఆయన్ని ఆహ్వానించేందుకు ఎవరూ రాలేదు. ఏ హోటల్, హాస్టల్ ఆయనకు ఆశ్రయమీయలేదు. తానెవరో తెలియకుండా ఒక పార్సీ సత్రంలో తలదాచుకున్నారు. సిబ్బంది, బంట్రోతులు ఆయన్ను కుష్టురోగిలా చూశారు. ఆయన టేబుల్‌పై ఫైళ్ళు, కాగితాలను బంట్రోతులు విసిరికొట్టేవారు. కార్యాలయంలో తాగేందుకు ఆయనకు మంచినీరు కూడా లేదు. దాంతో ఎక్కువకాలం ఆయన లైబ్రరీలో గడిపేవారు. పార్సీలు సత్రం నుండి ఆయనను గెంటివేశారు. మహారాజుకు విన్నవించుకున్నా ఈ విషయమై తాము చేయగలిగిందేమీ లేదని దివాన్ తన అశక్తతను వెలిబుచ్చాడు. తానెంత ఉన్నతస్థాయికి ఎదిగినా అగ్రవర్ణ హిందువుల ప్రవర్తన మారలేదని ఆయన గ్రహించారు. ఒక చెట్టు కింద కూర్చుని కన్నీరుమున్నీరుగా విలపించారు. చివరకు నిమ్న కులం కారణంగా ఆయన అవమానాలపాలై బరోడా వదిలి వెళ్ళిపోవలసి వచ్చింది.")

అత్యంత ప్రతిష్టాత్మకమైన లండన్ డాక్టరేట్ పట్టాను పొందినవాడ్నే బరోడాలో ఒక బంట్రోతు అవమానించాడంటే ఈ దేశం గుండెల్లో దాగివున్న కులతత్వం ఎంత భయంకరమైందో మనకు అర్థమౌతుంది. విద్యార్థి దశలో అంబేడ్కర్‌ను అస్పృశ్యత వేటాడింది. అయితే ఒక మేథావిగా, విద్యావంతుడిగా, ఒక అధికారిగా ఎదిగిన తర్వాత కూడా ఒక బంట్రోతు ఆయనను అవమానించడం ఈ దేశ దౌర్భాగ్యం! అప్పటికే ఇతర దేశాల్లో మానవ సంబంధాల్లో వున్న చిక్కదనాన్ని, సౌహార్ద్రాన్ని రుచిచూసిన అంబేడ్కర్ తన అనుభవాల నేపథ్యంలో ఈ దేశంలోని కులవైషమ్యాన్ని అంచనా వేశారు. అస్పృశ్యులు ఎంత వున్నతంగా చదువుకున్నా సమాజం మారకుండా

149. Ambedkar A critical Study, W.N.Kuber, Page: 16.

ప్రయోజనం లేదని మొత్తం సమాజ పరిణామానికి కృషిచేయవలసిన సామాజిక బాధ్యత మనపైన వుందని ఆయన ఆ దిశగా కదిలారు. బరోడా అస్థానంలో జరిగిన సంఘటనలు ఆయనను మరింతగా కుదిపివేశాయి. ఉన్నత స్థానంలో వున్న పెద్దలు ఒకవేళ ఆదరించినా వారి బంట్లు, బంట్రోతులు ఆ హీనభావం నుంచి, కులభావం నుంచి బయటపడరని తెలుసుకున్నారు. ఈ కనువిప్పు ఆయన తరువాత చేసిన ప్రతి నిర్ణయాన్ని ప్రభావితం చేసింది.

అట్టడుగు చీకటి దొంతరల్లో వున్న దళితులు నిరంతరం అగ్రకులాలు నీచంగా చూస్తుంటే, నీచంగా పిలుస్తుంటే చెప్పనలవికాని మానసిక హింసకు గురి అవుతున్నారని ఆయనకు తెలుసు. దళితులలో సృజనాత్మక శక్తిని అగ్రకులాల వారు చంపుతున్నారని, లేకుంటే ఎందరో ప్రతిభావంతులు దళితుల నుండి ఆవిర్భవించి వుండేవారని ఆయన భావించారు. ఈ అవగాహన ఆయన హిందూ సమాజాన్ని మరింత లోతుగా అధ్యయనం చేయడానికి ఉపకరించిందని 'B.R. Ambedkar Statesman and Constitutionalist' లో S.R.Bakshi ఇలా చెప్పారు :

"B.R.Ambedkar always raised his voice for the upliftment of the untouchables in our society. Through his writings, speeches, mass contact and meetings with British bureaucracy he supported the cause of untouchables so that thier socio-economic life could be better. He felt unhappy to see the element of discrimination which greatly hindered their progress. Time and again, he threw a serious challenge to the custodians of Hindu society as well as the Raj. In this regard he sought the support and sympathy of enlightened sections of our society. The task indeed was difficult, but he never felt disheartened and throughout his career he aspired for thier basic rights in order to enable them to lead an honourable life." [150]

అంబేద్కర్ తాను ఎంత ఎత్తు ఎదిగినా తన ప్రజల దుస్థితిని మరచిపోలేక పోవడం ఆయనలోని గొప్పతనం. ఆయన విద్యాపరంగా సాధించిన అభివృద్ధిని బట్టి తన జీవితపథాన్ని నిర్ణయించుకోలేదు. ఆయన జీవిత నిర్మాణం తన ప్రజల అభ్యున్నతి కొరకే సాగింది. అది అస్పృశ్యుల జీవన భాగ్యం. ఆయన కొన్ని నిర్దిష్టమైన అభిప్రాయాల్ని వీరి అభ్యున్నతి కోసం ప్రకటించారు. దళితుల సామాజిక అభివృద్ధికి

150. B.R.Ambedkar Statesman and Constitutionalist, S.R. Bakshi, Page:5.

రాజకీయ అధికారం కీలకమైందిగా ఆయన ప్రకటించారు. ఆనాడే ఆయన తృతీయ ప్రత్యామ్నాయాన్ని రాజకీయ చైతన్యం నుంచి రాబట్టాలని అభిప్రాయపడ్డారు. అందుకు కావాల్సిన కార్యాచరణను కూడ కొనసాగించారు.

## దళితులకు కాంగ్రెస్ వలన ప్రయోజనం లేదు

'దళితులు కాంగ్రెస్‌లో చేరడం వల్ల అభివృద్ధి చెందరు' అని ఆయన స్పష్టంగా వెల్లడించారు. 'ఆ పార్టీ ఒక మహాసముద్రం, ఆ మహాసముద్రంలోకి మనం ప్రవేశించాక చిన్న బొట్టులా మారిపోతాం, మన ఉనికిని కోల్పోతాం' అని ఆయన చెప్పారు. 'మనం కాంగ్రెస్‌లో చేరడం వల్ల మన శత్రువుల యొక్క బలాన్ని పెంచిన వారమవుతాము' అని ఆయన నివేదించారు. కాంగ్రెస్ ఒక తగలబడుతున్న భవనమని, సోషలిస్టులు ఎప్పుడైతే బయటపడ్డారో అప్పుడే కాంగ్రెస్ బలం తగ్గిపోయిందని ఆయన ఇలా విశ్లేషించారు:

"మనం మూడో పార్టీగా ఆవిర్భవించినట్లైతే కాంగ్రెస్, సోషలిస్టులు తమకు మెజార్టీ రానప్పుడు వారు మన మీద ఆధారపడతారు. అప్పుడు మనం రాజకీయ నిర్ణాయక శక్తులుగా మనగలవచ్చు. నేను 12 సంవత్సరాలకు ముందు లూథియన్ కమిటీ మెంబరుగా వెళ్ళినప్పటికంటె ఇప్పుడు రాజకీయ చైతన్యం బాగా పెరిగింది. మీరు అనేక ఉద్యమాలు చేశారు. అస్పృశ్యత నిర్మూలన కోసం మీరు త్యాగాలు చేసినందుకు అభినందలు తెలుపుతున్నాను. మనం ఏదైనా ఎన్ని అడ్డంకులు ఎదురైనా సాధించడంలోనే మన పట్టుదల వుంది. పోరాటంలో ప్రధానమైన అంశం 'ఎప్పుడు మన శక్తిని ఉపయోగించాలి?' అని తెలుసుకోవడంలోనే వుంది. నేను నిరంతరం కాంగ్రెస్ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నప్పటికీ సామాజిక తాత్విక అంశాలకు అంతే ప్రాధాన్యం ఇవ్వడం వల్ల సందర్భం వచ్చినపుడు మాత్రమే రాజకీయ ప్రత్యర్థిత్వాన్ని ప్రదర్శించగలుతున్నాను. నేను అనేక పార్శ్వాలలో నా ప్రజలకి శక్తిని కుమ్మరిస్తున్న విషయం తెలిసిందే. అయితే మనం చేస్తున్న పోరాటం శాంతియుతంగా కనిపించడం వల్ల మనం ఎక్కువ సాధించలేమేమో అనే భ్రమ కొందరికి వుంది. మనకు కావాల్సినన్ని మనం పొందలేదు కాని ఇప్పటికే మనం ఎన్నో సాధించుకున్నామనేది మాత్రం సత్యం. మనం శాసనసభ్యులను ప్రత్యేక నియోజకవర్గాల ద్వారా ఎన్నుకోవడం ఒక్కటే సాధించలేదు, కాని మన శాసనసభ్యుల సంఖ్యను సాధించుకోవాలి. నేను కేంద్ర మంత్రివర్గంలో చేరినంత మాత్రాన కాంగ్రెస్‌లో చేరినట్టు కాదు. నేను కేంద్ర ప్రభుత్వంలో వున్నా నాకు నిబంధనలు ఏమీ లేవు. నేను ఎప్పుడైనా బయటకి రాగలను. పైగా నేను అక్కడ వున్నందు వల్ల ప్రయోజనం కనబడటం లేదు. అయితే ఎవరో ఒకరు ప్రభుత్వ నిర్మాణంలో వుండటం మాత్రం అవసరం.

అయితే మనకు చట్టాలు వున్నంత మాత్రాన ప్రభుత్వంలో ఏమీ జరగలేదు. వాటిని అమలు జరపాలన్న ఉద్దేశ్యం శాసనసభ్యులకి, ప్రభుత్వ నిర్వాహకులకు లేకపోతే అందువల్ల జరిగేది ఏమీలేదు. వెట్టిచాకిరికి సంబంధించిన చట్టాలను జమిందారులు తమకు అనుకూలంగా మలచుకుంటున్నా శాసనసభ్యుల్లో సరిగ్గా అడిగేవారు లేకపోవడం వల్ల ఆ చట్టాలు నిష్ప్రయోజనం అవుతున్నాయి. ఏ చట్టమైనా దాన్ని అడిగేవారు వుంటేనే అది ప్రతిఫలిస్తుంది. కాంగ్రెస్‌లో నేను చేరడం జరగదు. మిమ్మల్ని చేరమని చెప్పను. అటువంటి సందేశం కోసం మీరు ఎదురు చూడకూడదు."

## యస్.సి, బి.సిల రాజకీయ ఐక్యతా ప్రతిపాదన

వెనుకబడిన తరగతుల వారు తమ హక్కుల పోరాటంలో ఒంటరిగా వున్నారు. వాళ్ళ వైఫల్యం ఒంటరితనంలోనే వుంది. వారు విజయవంతం అవ్వాలంటే తప్పక ఇతరులతో వారి సంబంధాలు పెరగాలి. ఈ క్రమంలో ఒక ఐక్యసంఘటన రూపొందాలని అంబేద్కర్ చెప్పారు.

ఒక ఉత్తరప్రదేశ్‌లోనే ఓటు హక్కు ద్వారా కోటిన్నర మంది షెడ్యూల్డుక్యాస్ట్ ప్రజలు, కోటి మంది బి.సిలు ఓటు వేయగలుగుతున్నారు. ఈ క్రమంలో వీరిద్దరూ కలిస్తే 50% ఓట్లు వీరికే పడి రాజ్యాధికారం వస్తుందని అంబేద్కర్ ఆనాడే చెప్పారు. "దళితులతో కలిసి కాక వారు ప్రత్యేకమైన సంఘటనగా అగ్రకులాలకు వ్యతిరేకంగా ఏర్పడితే నాకు అభ్యంతరం లేదు. దళితులకు, బి.సిలకు రాజకీయ చైతన్యం లేకపోవడం వల్లనే అగ్రకులాలు రాజకీయంగా ముందుకు వస్తున్నాయి" అని అంబేద్కర్ చింతించారు.

అంబేద్కర్ ఏది ఆలోచించినా భారతీయ వాస్తవికత నుంచే ఆలోచించారు. అంబేద్కర్ ప్రజాస్వామిక వాది. రాజ్యాంగ నిర్మాణసభలో ఆయన మెజార్టీ ప్రజాస్వామ్య పద్ధతుల్ని అనుసరించే రాజ్యాంగ నిర్మాణం జరగాలని కోరుకున్నారు. అయితే ఆయన కోరుకున్న సమాజం సమసమాజం. ఆయనకి, కమ్యూనిస్టులకి సిద్ధాంతంలో తేడావుంది. అంబేద్కర్‌యొక్క అంతరంగం కమ్యూనిస్టులకు అర్థంకాలేదు. నియంతృత్వ పాలన వున్న దేశాల్లో పార్లమెంటరీ వ్యవస్థ వుండదు? నియంతకు ఎదురులేదు. ప్రజాస్వామ్యంలో పార్లమెంటరీ విధానాలు నిర్దిష్టంగా వుంటాయి. అయితే శాసనసభలను న్యాయవ్యవస్థ, రాజ్యాంగ అధినేతలు పర్యవేక్షిస్తారు కాబట్టి శాసనసభ పక్షాలు కొన్ని సార్లు నియంతృత్వానికి గురైనా మళ్లా వాటి పునర్ వ్యవస్థీకరణకు ప్రజాస్వామ్యంలో అవకాశం వుంటుందని అంబేద్కర్ చెప్పారు. పార్లమెంటరీ విధానంలో నియంతృత్వానికి

తావులేదు. నియంతృత్వం వున్నచోట పార్లమెంటరీ వ్యవస్థకు మనుగడలేదని అంబేద్కర్ అన్నారు. నియంతలు పాలిస్తున్న దేశాల్లో నియంతలే కాక నియంతృత్వం క్రింద నలుగుతున్న ప్రజలు కూడా పార్లమెంటరీ వ్యవస్థకు వ్యతిరేకంగా వుండటం ఆశ్చర్యమని అంబేద్కర్ అన్నారు. అయితే భారతీయ ప్రజాస్వామ్యంలో వున్న లొసుగుల్ని కూడా అంతే బలంగా అంబేద్కర్ ఎత్తి చూపించారు. ఈ సందర్భంగా ఆయన పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మనకు ప్రసాదిస్తున్న హక్కుల గురించి ప్రస్తావిస్తూ అందరికి ఓటు హక్కు, ఆర్థిక సామాజిక వెసులుబాటు మొదలైన అంశాలను ఇలా మన ముందు వుంచారు:

"It began with equality of political rights in the form equal suffrage. There are very few countries having parliamentary democracy which have not adult suffrage. It has progressed by expending the notion of equality of political rights to equality of social and economic opportunity. It has recognised that the State cannot be held at bay by corporations which are anti-social in their purpose. With all this, there is immense discontent against parliamentary democracy even in countries pledged to democracy." [151]

అంబేద్కర్ తన సిద్ధాంతాలపై రాజీపడ లేదు. తాను చెప్పదలచుకున్నవి ప్రపంచ జ్ఞానాన్ని పొందాకే ఆయన చెప్పారు. మొత్తం ప్రపంచంలోని నియంతృత్వ ప్రజాస్వామ్య దేశాలను ఆయన అధ్యయనం చేశారు. ఆ అధ్యయనం, అనుభవం నుండి 'ఈనాడు కాకపోయినా, చివరకు ప్రజాస్వామ్య పద్ధతే మేలుచేస్తుంది' అని చెప్పారు.

ఆర్థిక సామాజిక ప్రజాస్వామ్యం లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యం విజయవంతం అవుతుందనేది పెద్ద అబద్ధం. రాజకీయ ప్రజాస్వామ్యానికి ఆర్థిక సామాజిక అంశాలు మూలభూతమైన అంశాలని, మూలాన్ని వదిలి, నిరాకరించి, నిర్లక్ష్యం చేసి ఆలోచించిన సమస్య ఏదైనా పరిష్కరించబడదని అంబేద్కర్ స్పష్టం చేసారు. రాజకీయ ప్రజాస్వామ్యం కూడా అనేక సందర్భాల్లో విఫలమౌతూనే వుంటుంది. నిర్వాహకులదే ఆ తప్పు, సిద్ధాంతాలది కాదని ఆయన చెప్పారు. అన్ని రాజకీయ వ్యవస్థలు పాలకులు, పాలితులు అనే రెండు వర్గాల మీద ఆధారపడి వుంటాయి. అంబేద్కర్ ఈ రెండు పార్శ్వాలని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన సూటిగా ఇలా చెప్పారు:

"But the unfortunate part of it is that the division becomes so stereotyped and stratified that Rulers are always

151. Ibid, Page: 157.

drawn from the ruling class and the class that is ruled never becomes the ruling class." [152]

("దురదృష్టమేమిటంటే పాలక వర్గం నుంచి పాలకులు ఎల్లప్పుడూ వస్తారు. పాలితకులం ఎన్నటికీ పాలక కులం కాలేదు. ఈ విభజనే మళ్ళీ మళ్ళీ పునరావృతమై విసుగుతెప్పిస్తుంది. ఆ విభజన అలా ఘనీభవించింది.")

పాలకులు తమ ఆధిపత్యాన్ని ప్రజాస్వామ్య దేశంలో కూడా నిరంతరం నిలుపుకోవాలని ప్రయత్నిస్తూనే వుంటారు. పాలితులు తమ విలువ కట్టలేని హక్కులను చిన్న చిన్న ప్రలోభాలకు కుదువబెడుతూనే వుంటారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో కూడా అనేక లొసుగులు వున్నాయి. ప్రజలకిచ్చిన ఓటు హక్కును డబ్బు ద్వారా, మద్యం ద్వారా, ఆధిపత్యం ద్వారా, ప్రలోభాల ద్వారా పాలకవర్గాలు హరిస్తున్నాయి. ఓటు ఒక సరుకుగా మారిన తరువాత ఎన్నికలు ఒక ప్రహసనంగా, ఒక నాటకీయ దృశ్యంగా ప్రజల ముందు దిగజారాయి. డా॥బి.ఆర్.అంబేద్కర్ ఆనాడే ఈ లోపాలను గుర్తించారు. అయితే ప్రజలు యీ అవలక్షణాలను వదలి చైతన్యవంతులు అవుతారని ఆయన విశ్వసించారు. ఆయన 1943 సెప్టెంబర్ 17న ఢిల్లీలో జరిగిన 'ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ వర్కర్స్ స్టడీ క్యాంపు'లో పార్లమెంటరీ ప్రజాసామ్యంలోని లొసుగులపై ఇలా వ్యాఖ్యానించారు:

"This happens because generally people do not care to see that they govern themselves. They are content to establish a government and leave it to govern them. This explains why parliamentary democracy has never been a government of the people or by the people and why it has been in reality a government of a hereditary subject class by a hereditary ruling class. It is this vicious organization of political life which has made parliamentary democracy such a dismal failure. It is because of this that parliamentary democracy has not fulfilled the hope it held out to the common man of ensuring to him liberty, property and pursuit of happiness." (Delivered on the 17th Sep, 1943 to the All India Trade Union Workers Study Camp held in Delhi.)[153]

("ఈ విధంగా ఎందుకు జరుగుతుంది అంటే సామాన్యంగా ప్రజలకు తమను తాము పాలించుకోవాలనే ధ్యాస వుండదు. ఒక ప్రభుత్వాన్ని ఎన్నుకొని తమను పాలించడం ఆ ప్రభుత్వానికి వదిలిపెట్టడంతో తృప్తిపడిపోతారు. ఈ కారణం వల్లే

152. Ibid, Page: 158.
153. Ibid, Page: 158.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఎన్నటికీ 'ప్రజలయొక్క ప్రజల చేత ఏర్పడే' ప్రభుత్వం కాజాలాదు. వాస్తవంలో వారసత్వ పాలిత వర్గాన్ని పాలించే వారసత్వ పాలక వర్గ ప్రభుత్వమే ఏర్పడుతోంది. దేశ రాజకీయ రంగంలో ఈ దుర్మాగపు నిర్మాణమే పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఘోరంగా విఫలం చేసింది. సామాన్య మానవులకు హామీ ఇచ్చిన స్వేచ్ఛ, ఆస్తి, సంతోషాన్వేషణలను పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అందియ్యలేక పోయింది.")

ప్రజాస్వామ్యాన్ని అంగీకరిస్తూనే అంబేద్కర్ ఆ వ్యవస్థలో వున్న లోపాల మీద పూర్తిస్థాయి చర్చపెట్టారు. కమ్యూనిజంలో ఈ చర్చకు తావులేదని అంబేద్కర్ ఉద్దేశ్యం. ప్రజలు ఈనాడు కాకపోయినా ఏదో ఒకనాడు ప్రజాస్వామ్యంలో చైతన్యవంతులు అవుతారని, తాము ఏ స్థితిలో జీవిస్తున్నారో అర్థం చేసుకుంటారని, తమ శక్తిని తెలుసుకుంటారని అంబేద్కర్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా కార్మిక, కర్షక వర్గాలు తాము జీవిస్తున్న అణచివేత వ్యవస్థ నుంచి బయటపడటానికి ఈ ప్రజాస్వామ్యాన్ని సంస్కరించి, రక్షించుకుంటాయని ఆయన పూర్తిగా విశ్వసించారు. రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులను తెలుసుకోగల్గి, ఆ హక్కులను సాధించడానికి పోరాటం చేయగల్గితే ప్రజల చైతన్యానికి విస్తృత స్థాయిలో అవకాశం వుంటుందని, విద్య, స్వేచ్ఛ, పోరాటం అనేవి ఒక కాలానికి పరిమితమైనవి కావు, అవి నిరంతరం ఒక ప్రవంతిలా సాగుతూ వుంటాయని అంబేద్కర్ అభిప్రాయ పడ్డారు. ఆయన ఈ క్రమాన్ని ప్రపంచ దేశాల ఉద్యమాలతో సరిపోల్చి చర్చించారు. దళిత, వెనుకబడిన వర్గాలకి ప్రజాస్వామ్య సంస్కృతిలోనే విముక్తి సాధ్యమని ఆయన వాదించారు. అయితే మరో ప్రక్క ఆయన ప్రజాస్వామ్య సామ్యవాదం కూడా అవసరమని నొక్కిచెప్పారు.

## ప్రజాస్వామ్య సామ్యవాద సమన్వయకర్త అంబేద్కర్

భూమి జాతీయం, సహకార వ్యవసాయంపై ఆయన చెప్పిన సూత్రాలు భారతదేశంలో సమసమాజానికి బాట వేస్తాయి. 'మొత్తం భూమిని వర్గీకరించి, వ్యవసాయభూమి ఎంత, వ్యవసాయేతర భూమి ఎంత, నీటిపారుదలకు ఎంత అవకాశం వుంది' అని తేల్చి దళితులకు భూమివసతి కల్పిస్తేనే వారి విముక్తి సాధ్యమౌతుందని ఆయన చెప్పారు. అంబేద్కర్‌వి నిర్మాణాత్మకమైన సూత్రాలు. ఒక నియంతృత్వాన్ని తప్ప సామ్యవాద సూత్రాల్లో ఆయన వేటినీ వ్యతిరేకించలేదు. ఒక కమ్యూనిజమే కాదు, అన్ని వాదాల్ని ఆయన సమన్వయం చేశారు. మనిషి స్వేచ్ఛా సమానత్వాలను అనుభవిస్తూనే ఆర్థిక పునాదితో ఎలా జీవించాలో ఆయన చెప్పారు.

అంబేద్కర్ కేవలం దళితుల అభ్యుదయం గురించే కాక, మొత్తం భారతదేశ విముక్తికి, ఆర్థికాభివృద్ధికి అనేక అంశాలను మన ముందుకు తీసుకొచ్చారు. ఆయన వ్యాపార వాణిజ్య ఆర్థిక శాస్త్రాలలో నిష్ణాతులు. వ్యవసాయ విప్లవానికి శాస్త్రీయమైన మార్గాన్ని ఉద్దేశించారు. ఇప్పటికైనా అంబేద్కర్ శాస్త్రాన్ని పాలకవర్గాలు అమల్లో పెట్టవలసిన అవసరం వుంది. పేదరికం అనేది ఆత్మహత్యలు చేసుకొనే స్థాయికి చేరుకోకుండా ప్రభుత్వాలు జాగ్రత్తగా వుండాలని ఆయన ప్రబోధించారు. పేదరిక నిర్మూలన, సామాజిక మత సమస్యలు, గ్రామీణాభివృద్ధి, పారిశ్రామిక విధానం, కులనిర్మూలన, జనాభా నియంత్రణ వంటి అనేక సమస్యలకు పరిష్కారాలను ఆయన ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. మన కళ్ళముందు వున్న మానవ వనరుల్ని, ప్రాకృతిక వనరుల్ని అంచనా వేయడంలో, వాటిని సద్వినియోగం చేయడంలోనే ఏ ప్రభుత్వమైనా సాధించే అభివృద్ధి ఆధారపడి వుంటుందని ఆయన విశ్లేషించారు. అంబేద్కర్ వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేసే మార్గాన్ని చూపారు:

"As C. Sivarama Krishnarao observes: 'A perspective observation of Ambedkar that had been the hallmark of our development strategy is: If small and scattered holdings are the ills, from which our agriculture is suffering, to cure it of them is undeniably to industrialise.' Hence Ambedkar's views on small holdings are based on pragmatism and his understanding of the agrarian question and the remedies that he offered are highly relevant to present-day agriculture.

"In his opinion, the remedy for the ills of agriculture in India does not lie primarily in the matter of enlarging holdings, but in the matter of increasing capital and capital goods associated with land." [154]

("సి.శివరామ కృష్ణారావు చెప్పినట్లు: 'అంబేద్కర్ దృక్పథం మన అభివృద్ధి వ్యూహానికి చుక్కాని అవుతుంది. చెల్లాచెదరుగా వున్న చిన్నకమతాల వల్ల మన వ్యవసాయం విపరీతంగా నష్టపోతోంది. ఈ సమస్యకు పరిష్కారం పారిశ్రామీకరణే. ఇందులో సందేహం లేదు.' చిన్న కమతాలపై అంబేద్కర్‌ది వాస్తవిక దృక్పథం. వ్యవసాయంపై ఆయన అవగాహన, పరిష్కారాలు ఈనాటికీ ఉపయోగపడతాయి.

అంబేద్కర్ అభిప్రాయంలో వ్యవసాయ సమస్యకు పరిష్కారం కమతాల విస్తీర్ణం హెచ్చింపులో లేదు. భూమిపై మూలపెట్టుబడి, భూమితో ముడిపడ్డ మూల సరుకుల ఉత్పత్తి పెరుగుదలలోనే సమస్యకు పరిష్కారం వుంది.")

154. Economic measures and state socialism, Economic Philosophy of Dr. B.R. Ambedkar, Dr. M.L. Kasare, Page: 174.

# వ్యవసాయ విప్లవానికి పిలుపు

అంబేద్కర్ వ్యవసాయ విప్లవానికి మన దేశంలో పునాదులు వేసారు. తద్వారా ప్రజాస్వామ్య దేశంలో సామ్యవాద నిర్మాణానికి బాటలు వేసారు. ఈ విప్లవ భావాల్ని కమ్యూనిస్టులు గుర్తించలేక పోయారు. అంబేద్కర్ విప్లవంలో స్వదేశీయత వుంది. ప్రజాసమూహాల్ని పనికి, కార్యక్రమానికి తరలించడం ద్వారా వారిని కార్యోన్ముఖులుగా ఉపయుక్తుల్ని చేసి ఉత్పత్తి రంగాల్ని ప్రపంచ ఆర్థిక అభివృద్ధికి దీటుగా పెంపొందించే ప్రణాళికలను ఆయన అందించారు. భారతదేశంలోని మార్క్సిస్టులు అంబేద్కర్‌లోని ఆర్థిక విప్లవాంశాన్ని అందుకోలేక పోయారు. అయితే అంబేద్కర్ ఆలోచనలు వాస్తవాలకు దగ్గరగా వుంటాయి. భారతదేశ నదుల్లోని నీరు ఎక్కువ భాగం సముద్రంలో కలుస్తుంది. వ్యవసాయానికి ఉపయోగపడుతున్న నీరు తక్కువ. వ్యవసాయ దేశంలో నీటి ఉపయోగం అత్యంత ముఖ్యం. నీటి వినియోగం పైన అంబేద్కర్ పెట్టిన నొక్కు ఏ జాతీయ నాయకుడు పెట్టలేదు, పట్టించుకోలేదు. ఆయన మెరమెచ్చు మాటలతో జాతికి ద్రోహం చేయలేదు. ఆయన ప్రణాళికలు నిర్దిష్టమైనవి.

కార్మికుల అభివృద్ధి కోసం వ్యవసాయ, వ్యవసాయేతర కార్మికులకు ఉపాధి తప్పనిసరిగా కల్పించాలని ఆయన పోరాడారు. గ్రామీణ శ్రామికులను పారిశ్రామిక పనుల్లో ఉపయుక్తం చేస్తే పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. పరిశ్రమల ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పిస్తే వ్యవసాయం మీద పని వత్తిడిని తగ్గించవచ్చు. వివిధ రంగాలకు వారిని విస్తరింప చేయవచ్చునని అంబేద్కర్ అభిప్రాయపడ్డారు.

భారతదేశంలో అవసరానికి మించిన వ్యవసాయ కార్మికులు వున్నారు. వారికి భూమివసతి కల్పించక, పారిశ్రామిక వసతి చూపించక రెండు విధాలుగా ప్రభుత్వం గుడ్డిగా, కుంటిగా వ్యవహరిస్తోంది. అప్పటినుండి ఇప్పటివరకు ఈ ప్రభుత్వాలకు కాయకల్ప చికిత్స చేయగల్గినవారు లేరు. అంబేద్కర్ ఆనాడే నిర్మాణాత్మకమైన పథకాలను రూపొందించి ప్రభుత్వం ముందు, ప్రజలముందు వుంచినా ఈనాటికీ వాటిని పాలకులు స్వీకరించలేదు.

పంచాయితీ రాజకీయాల పట్ల అంబేద్కర్ పెద్ద సుముఖత చూపలేదు. గ్రామాలలో కులరాజ్యాలు ఏర్పడతాయని, కుల పెత్తందార్లే పెత్తనం చేస్తారని, జాతీయ దృక్పథం కొరవడుతుందని ఆయన నిర్ద్వంద్వంగా ప్రకటించి ఈ సందర్భంగా ప్రధాన్ అనే విశ్లేషకుడి అభిప్రాయాల్ని ఇలా ముందుకు తెచ్చారు:

"Indian villages were heaps of castes with one layer lying over the other. Upper castes were open to speak, and even suppress the lower castes; lower castes were open to speak, and even suppress the lowest castes; lowest castes were out on the outskirts of the villages." [155]

## కుల పంచాయితీ రాజ్యం

భారతీయ గ్రామాలు కులదొంతర్లుగా నిలబడ్డాయి కాబట్టి పంచాయితీ రాజ్యంలో ప్రజలకు మేలు జరగదు, కుల అసమానతలను పెంచే వ్యవస్థకు ప్రత్యామ్నాయం రూపొందించాలని అంబేద్కర్ అభిప్రాయ పడ్డారు. సమానత్వం, సౌభ్రాతృత్వం, స్వేచ్ఛ అని రాజ్యాంగంలో రాసుకున్నంత మాత్రాన అవి నెరవేరవు. స్వాతంత్ర్యానికి పూర్వం 50 యేండ్ల నాడు గ్రామాలు ఎలా వున్నాయో ఇప్పటికీ అలానే వున్నాయని అంబేద్కర్ విశ్లేషించారు. అధికార వికేంద్రీకరణ గురించి కూడా అంబేద్కర్ అంత సుముఖత చూపలేదు. పంచాయితీ రాజ్ బిల్లుకి అంబేద్కర్ వ్యతిరేకంగా ఓటు చేశారు. పంచాయితీ లోని కులపెద్దలు ధర్మాసనాలు పెట్టి న్యాయస్థానాలు నడిపే దశలో వున్నారు. అది అంబేద్కర్‌కి ఇష్టం లేదు. ఈ కులపెత్తందార్లతో కూడిన న్యాయస్థానాలు అస్పృశ్యులకు, బలహీనవర్గాలకు తప్పుడు శిక్షలు వేస్తున్నాయని అంబేద్కర్ చెప్పారు. కులకుంపట్లలా వున్న ఈ గ్రామాల్లో జరుగుతున్న రాజకీయ ఎన్నికలు ఒక పెద్ద పెత్తందారీ తంతుగా ఆయన వర్ణించారు. భారతీయ గ్రామాలు కులమత నీడల్లో, ధనం పెత్తనం కింద నలుగుతున్నాయని, మన ఎన్నికలు గ్రామ ఐక్యతను ప్రతిబింబించకుండా కులతత్వాన్ని పెంపొందిస్తున్నాయని అంబేద్కర్ నిరసించారు. సాంప్రదాయ కులాలు రాజకీయ సామర్థ్యం లేకుండానే కుల ఆధిపత్యంతో ఎన్నికల్లో నెగ్గుతున్నాయని ఆయన విశ్లేషించారు. మానసిక వ్యవస్థల మీద విశ్లేషిస్తూ మనిషి ఎదుటివారి ప్రేమని, సౌజన్యాన్ని పొందే దిశగా ప్రయాణం చేయాలని వ్యక్తి స్వార్థాన్ని, కులతత్వ స్వభావాన్ని విడనాడాలని ఆయన ప్రబోధించారు.

## స్టేట్ సోషలిజం

అంబేద్కర్ ఎంత శాస్త్రవేత్తో అంత మానసిక విశ్లేషకులు కూడా. కుల సమాజాన్ని, దాని స్వభావాన్ని నిష్కర్షగా ఎండకట్టారు. ఆయన భారతీయ ఆర్థిక విధానాలన్నీ కులం చుట్టూ, మతం చుట్టే తిరుగుతున్నాయని ప్రకటించడమే గాక దానికి సంబంధించిన ఉపపత్తులను బలంగా చూపారు. దీనికి సంబంధించి ఆయన

155. Ibid, Page: 176.

ఆరు సూత్రాలను రూపొందించారు:

1. "A condemnation of the existing social, political and economic order as unjust;
2. "An advocacy of a new order based on one man, one value, one vote;
3. "A belief that this ideal is realizable in state socialism and parliamentary democracy;
4. "The conviction that the established order is traceable to the attitude of corrupt social institutions;
5. "A programme of actions leading to the ideal to be achieved through constitutional means only; and
6. "A revolutionary will for establishing social democracy to carry out the programme of social solidarity. " [156]

("1. ప్రస్తుత సామాజిక, రాజకీయ, ఆర్థిక వ్యవస్థ అన్యాయమైనదని ఖండించడం.

2. బదులుగా 'ఒక వ్యక్తికి ఒక విలువ ఒక ఓటు' అనే నూతన వ్యవస్థను ప్రబోధించడం.

3. పైన పేర్కొన్న ఆదర్శాన్ని స్టేట్ సోషలిజం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ద్వారా సాధించగలమన్న విశ్వాసం కలిగివుండటం.

4. కుళ్లిపోయిన ప్రస్తుత సాంఘిక వ్యవస్థల ధోరణే ప్రస్తుత వ్యవస్థకు పునాది అని చెప్పడం.

5. చెప్పిన ఆదర్శాలను రాజ్యాంగ పద్ధతుల్లో మాత్రమే సాధించేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం.

6. సామాజిక సౌభ్రాతృత్వ కార్యక్రమాన్ని కొనసాగించేందుకు, సామాజిక ప్రజాస్వామ్యాన్ని (సోషల్ డెమోక్రసీ)ని స్థాపించేందుకు విప్లవాత్మక దృఢ నిశ్చయం కలిగివుండటం.")

ఈనాటికైనా అంబేద్కర్ సూత్రాల్ని అనుసరిస్తే భారతదేశ పునర్నిర్మాణం సమసమాజ దృక్పథంతో జరుగుతుంది. భారతదేశాన్ని పునాదుల నుంచి పునర్నిర్మించాలనే పట్టుదలతో ఆయన కృషిచేశారు. పాశ్చాత్య దేశాల్లో భారతదేశంపై అంచనావేస్తున్న వారంతా అంబేద్కర్‌ని సీరియస్‌గా అధ్యయనం చేస్తున్నారు. గాంధీని

156. Ibid, Page: 187.

ఎంత అధ్యయనం చేసినా రాజకీయ ఆధ్యాత్మిక వాదమే తప్ప ఒక భారతదేశ వాస్తవికత అందులో ప్రతిఫలించడం లేదని వారు అభిప్రాయ పడుతున్నారు. ప్రపంచ తత్వవేత్తల్లో ఎవరికీ అంబేద్కర్ తీసిపోరని, ఒక సామాన్య రాజకీయవేత్తగా కాక ప్రతి సమస్యని శాస్త్రీయంగా ఆయన విశ్లేషించారని, ఒక తత్వవేత్తకు వుండవలసిన పూర్తిస్థాయి మానసిక దృక్పథం ఆయనలో నిబిడీకృతమై వుందని పాశ్చాత్య పరిశోధకులు రాను రాను తెలుసు కుంటున్నారు. అందువల్ల వారు ప్రతి యూనివర్సిటీ రాజకీయ అర్థశాస్త్రంలో, సామాజిక శాస్త్రంలో ఆయనపై పరిశోధనలను ముమ్మరం చేశారు. ఈ విషయాన్ని చెప్తూ Valerian Rodrigues 'The Essential Writings of B.R.Ambedkar' పీఠికలో ఇలా అన్నారు:

"His intellectual incisiveness, and his realistic assessment of the social and political, issues that he sought to address. But the selection of 'the best' has been difficult as many other articles and excerpts not included here are as representative of his thoughts as those which finally found their place." 157

ఒక వ్యక్తి యొక్క ఔన్నత్యాన్ని మనం గుర్తించాలంటే అందుకు కులభేదం అడ్డురాకూడదు. అంబేద్కర్ యొక్క జ్ఞానాన్ని భారతీయులు ఉపయోగించుకోలేక పోవడానికి వారి కళ్ళకు కులం పొరలు కమ్మటమే కారణం. ఈ దేశమేధావులు ఒక సామాన్య పాశ్చాత్య రచయితని క్వోట్ చేయడానికి ఉబలాటపడతారు కాని, అంబేద్కర్‌ని క్వోట్‌చేసి సమన్వయం చేయడానికి ఇష్టపడరు. బ్రాహ్మణ రచయితలే కాదు మామూలు శూద్రరచయితలు కూడా అలాగే వ్యవహరిస్తున్నారు.

మేధావి అయిన అంబేద్కర్ మీద వుండే ఈ ద్వేషభావం హిందూ పండితుల చెవుల్లో సీసం పోసినంత పనిచేస్తోంది. అంబేద్కర్‌ని పాశ్చాత్యులు ఒక విజ్ఞాన గనిగా చూస్తున్నారు. విజ్ఞానం అనేది నిర్దుష్టమైన అవగాహన నుంచి, అనంతమైన పరిశోధన నుంచి ఆవిర్భవిస్తుంది. ఈ దేశంలో అది పొందాలనుకునే వారు మనస్సుల్లో అనేక ఇనుప అరలు కట్టుకున్నారు. విజ్ఞాన సాగరంలో దిగి ఈదడానికి సాహసించకుండా, ఒడ్డునే నిలబడి దాన్ని కులతత్వంతో నిందిస్తున్న వైనం వారిని మరింత సంకుచితం చేస్తోంది. ఇప్పటికైనా భారతదేశంలో ఈ సంకుచితమైన అరలు తొలిగితే ఒక గొప్ప వికాసం, ఒక నూత్న సూర్యోదయం కల్గడానికి ఆస్కారం వుంది. మనిషి బ్రతికి వున్నపుడు కంటే అతను పోయినపుడు ఎక్కువ గౌరవించే యీ దేశంలో అంబేద్కర్

157. The Essential Writings of B.R.Ambedkar, Valerian Rodrigues, Page: Preface.

నిర్వాణం తర్వాత కూడా ఆయన పైన ద్వేషాన్ని ప్రదర్శిస్తున్న హిందూ మేథావులు ఒకసారి తమ ఉన్మాదాన్ని పునరాలోచించుకోవాల్సిన అవసరం వుంది.

## క్రమశిక్షణ కలిగిన త్యాగశీలి-వ్యక్తిత్వ శిల్పం

ఒక తత్వవేత్తని సమకాలీనంలో అర్థం చేసుకోలేరు. ముఖ్యంగా అంబేడ్కర్‌ను బాధించిన అంశం - ఏ ప్రజల కోసం తాను అనేక సందర్భాల్లో దుఃఖానికి, అనారోగ్యానికి, వేదనకి గురయ్యాడో ఆ ప్రజలే 'మీరెందుకు ఇలా వ్యథచెందుతున్నారు?' అని ప్రశ్నించినపుడు వారి కఠినత్వానికి ఆయన వ్యథచెందారు. ఇంకొకరి దుఃఖాన్ని, సంతోషాన్ని తనవిగా భావించే సున్నితత్వం ఆయనను మహోన్నతుడిగా తీర్చిదిద్దింది. తనకీ, కఠినత్వానికి...తనకీ, నిరంకుశత్వానికి...తనకీ, జటిలత్వానికి...తనకీ, సమాజానికి...జరిగిన యుద్ధంలో తన ఆరోగ్యాన్ని పణంగా పెట్టారు అంబేడ్కర్. ప్రతి సమాజంలో ప్రతి తత్వవేత్తకి ఈ క్లిష్ట సందర్భం ఎదురౌతూనే వచ్చింది. ఆయన అనేక సార్లు కళ్ళనీళ్ళు పెట్టారని చరిత్ర మనకు చెప్తూనే వుంది. అంబేడ్కర్ ఎంత ధీరోదాత్తుడో అంత సౌమనస్యుడు, అంత శాస్త్రవేత్త, అంత హృదయనైర్మల్యం కలవాడు. ఒక తత్వవేత్తగా ఈ సమాజాన్ని చూశారు కాని, ఒక నాయకుడిగానో, ఒక అహంకారిగానో కాదు. *గాంధీలో* వున్న మూఢ అహంకార భావాలు, తిలక్‌లోని మత ఛాందస భావాలు, నెహ్రూలోని వినోద కాంక్షలు ఆయనలో మచ్చుకు లేవు. ఆయనది బౌద్ధ జీవనం.

అంబేడ్కర్‌లోని మరో ముఖ్య గుణం సాత్వికత. శరీరాన్ని, గృహాన్ని, హృదయాన్ని ఆయన రూపొందించుకున్నంత అలంకారికంగా మరెవరూ రూపొందించుకో లేరు. అమర్చబడిన పుస్తకాల మధ్య పరిశోధకుడిగా ఆయన కూర్చొని వున్న చిత్రాలు ఆయన వ్యక్తిత్వాన్ని మనకు ప్రదర్శిస్తాయి. *గాంధీవలె* అర్ధనగ్నుడు కాదు, నెహ్రూ వలె ఆడంబరుడు కాదు. అత్యున్నత క్రమశిక్షణ కలిగిన త్యాగశీలిగా ఆయన జీవించారు.

## అంబేడ్కర్ - సోక్రటీస్

డా॥బి.ఆర్.అంబేడ్కర్ ప్రజాస్వామ్య రక్షణ కోసం శ్రమించిన నిరంతర న్యాయవాది. ఆయన ఊహించిన ప్రజాస్వామ్యం కేవలం ఎన్నికల ద్వారా ప్రభుత్వాలు ఏర్పడటం కాదు. ఆయన ప్రతిపాదించిన ప్రజాస్వామ్యం ఒక జీవిత విధానం. ఆయన ప్రజాస్వామ్యంలో "ఒక మనిషికి ఒక ఓటే కాదు. ప్రతి మనిషికి ఒకే విలువను మనం ప్రతిపాదించాలి, రూపొందించాలి. అప్పుడే ప్రజాస్వామ్యం బ్రతుకుతుంది"

అని తపన పడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రతిమనిషికి ఒకే విలువ రాజ్యాంగ పరంగా, న్యాయపరంగా, ఆర్థికపరంగా సమకూరినపుడే అది వాస్తవమవుతుంది.

## ప్రైవేటీకరణ పై విశ్లేషణ

ప్రజాస్వామ్యంలో విపరీతమైన అణచివేత కూడా కనిపిస్తుంది. ప్రజాస్వామ్యంలో వ్యక్తి స్వేచ్ఛ ముఖ్యం. ప్రతి వ్యక్తికి రాజ్యాంగబద్ధంగా కొన్ని హక్కులు వుండాలి. ఒక వ్యక్తికి రాజ్యాంగపరంగా సంక్రమించే వెసులుబాటును హక్కుగా భావించి దాని మీదే ఆధారపడకూడదు.

ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు పరిపాలనలో భాగస్వామ్యం ఇవ్వకూడదు. ప్రైవేటీకరణ వలన ప్రజాస్వామ్యానికి దెబ్బతగులుతుందని తప్పక చెప్పగలం. ప్రాథమిక హక్కులను వదులుకుని కూడా, నిరుద్యోగులు తమ బ్రతుకు బాటలో శ్రమిస్తున్నారు. రాజ్యాంగాన్ని సంరక్షించే లాయర్లు కేవలం ప్రాథమిక హక్కుల సంరక్షణ పైనే నొక్కిపెడుతున్నారు. ప్రజలు రాజ్యాంగేతరంగా జీవించడానికి కారణమేమిటని ఆలోచించలేకపోతున్నారు. స్వేచ్ఛ ఎవరికోసం అంటే భూస్వాములకు భూమి రేటు పెంచడానికి, కూలిరేట్లు తగ్గించడానికి, పెట్టుబడిదార్లకి కార్మికుల పనిగంటలు పెంచడానికి ప్రస్తుతం ఈ స్వేచ్ఛ పనికొస్తోంది.

పనివాళ్ళ కోసం ఎవరో ఒకరు సార్వత్రిక నిబంధనలను రూపొందించ వలసి వుంటుంది. ప్రభుత్వ విధానాలు ప్రైవేటు రంగాన్ని అదుపులో పెట్టకపోతే ప్రజాస్వామ్యం నుండి నియంతృత్వపాలనలోకి వెళ్ళినట్లే అవుతుంది. నెహ్రూ ప్రవేశపెట్టిన భూసంస్కరణల ద్వారా సమ సమాజ నిర్మాణం జరగక పోగా ప్రభుత్వానికుండే సామ్యవాద లక్షణాలు పోయాయి. ఆ సందర్భంగా అంబేడ్కర్ ఇచ్చిన ప్రతిపాదనలని అడ్వయిజరీ కమిటీ అంగీకరించలేదు. రాజ్యాంగం మూడవ భాగంలోని ప్రాథమిక హక్కులను చర్చలో చేర్చాలనుకొన్నారు కాని, అదీ సాధ్యం కాలేదు. ఈ అంశాలను సమీక్షించడానికి ఒక అడ్వయిజరీ కమిటీని వెయ్యమని కోరితే ఆ ప్రతిపాదన కూడా తిరస్కరించబడింది. సామ్యవాదంలో భాగంగా అంబేడ్కర్ రెండు ప్రతిపాదనలను చేశారు. ముఖ్యమైన ఆర్థిక విభాగంలో స్టేట్ సోషలిజం ఉండాలని ఆయన ప్రతిపాదించారు.

అంబేడ్కర్ స్టేట్ సోషలిజం విషయంలో ఎంత నిబద్ధంగా ఉన్నారో, కాంగ్రెస్ నాయకులు పెట్టుబడిదారీ, సామ్రాజ్యవాద భావజాలానికి అంత నిక్కచ్చిగా కట్టుబడ్డారు. అంబేడ్కర్ ఒక తాత్వికుని స్థాయిలో రాబోయే సమాజానికి రూపకల్పన చేసి, అందుకు

పథకాలను మన ముందుంచారు. సమాజాన్ని దోపిడీ చేయాలనే శక్తుల చేతుల్లో అధికారం వుంది. పరిష్కారాలకు అంబేడ్కర్ పడిన తపన ఇతరులకు సాధ్యంకాదు. ఒక జిజ్ఞాస పరుడిగా ఆయన భారతీయ సమాజ భవితవ్యానికి బాటలు వేశారు.

## అంబేడ్కర్‌పై వివిధ మేధావుల ప్రభావం

అంబేడ్కర్ ఆర్థిక, సామాజిక, పరిపాలనా శాస్త్రాల మీద ప్రొఫెసర్ సెలిగ్మా, ప్రొఫెసర్ జాన్‌డ్యూయి, వోల్టేర్, జె.యస్ మిల్, ఎడ్మమండ్ బ్రూక్, ప్రొఫెసర్ హెరాల్ట్ లాస్కి ప్రభావాలు బలంగా వున్నాయి.

అంబేడ్కర్ విశిష్టతను గురించి జస్టిస్ రామస్వామి 'కొంత మంది పుట్టడమే గొప్ప వ్యక్తులుగా పుడతారు. కొంత మందిపై గొప్పతనం ఆపాదించబడుతుంది. మరికొంతమంది గొప్పతనాన్ని సంపాదిస్తారు. అలా గొప్పతనాన్ని సంపాదించుకొన్న వారిలో అంబేడ్కర్ ఒకరు' అని అన్నారు.

రాజ్యాంగం రాయడానికి కావలసిన అర్హతల్లో దేశ నిర్మాణం మీద పూర్తి అవగాహన ఉండాలి. మేధోసంపన్నత ఉండాలి, పరిశోధన కావాలి. దేశ, ప్రపంచ చరిత్రల పట్ల పూర్తి అవగాహన ఉండాలి. ప్రజాస్వామ్య ప్రభుత్వాల్లో, నియంతృత్వ రాజ్యాల్లో రాజ్యాంగ ప్రాధాన్యమేమిటో తెలియాలి. ఒక దేశానికి సంబంధించిన సమస్త రంగాలపై పూర్తి అవగాహన కలిగి, రకరకాల సమస్యలను విశాలతతో అర్థం చేసుకొనే సామర్థ్యం కావాలి. ప్రతి విషయాన్ని లోతుగా చూడగలిగిన అంతర్ దృష్టి. అదే విధంగా ప్రస్తుత అవసరాలకు సున్నితంగా ప్రతిస్పందించే గుణం కావాలి. విడిపోయిన భారత సమాజాన్ని సమైక్యంగా నడిపించ గలిగిన నేర్పు కావాలి. ఇన్ని అర్హతలున్న వ్యక్తి న్యాయబద్ధంగా ఒక చట్టమాలికను, సూత్రమాలికను రూపొందించాలి. ఈ ప్రత్యేకతలు అన్నీ వున్నవి ఒక్క అంబేడ్కర్‌లో మాత్రమే. ఆయన రాజ్యాంగాన్ని రూపొందించి భారత చరిత్రలో చిరస్థాయిగా వుండిపోయారు.

## రాజ్యాంగ సభలో అంబేడ్కర్

1935లో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్‌ను కాంగ్రెస్ పార్టీ పాస్ చేసింది. రాజ్యాంగసభకు అంబేడ్కర్ మహారాష్ట్ర కౌన్సిల్ నుండి పోటీచేశారు. అయితే గవర్నమెంట్ ఆయన్ని ఓడించింది. వెంటనే తూర్పు బెంగాల్ నుండి (షెడ్యూల్డ్ క్యాస్ట్ లీడర్) గెలిచిన మండల్ రాజీనామా చేసి అంబేడ్కర్‌కి రాజ్యాంగసభకు వెళ్ళడానికి మార్గం ఏర్పరచారు. ఆయన చిరకాల కోరికైన రాజ్యాంగసభ ప్రవేశం యస్.సిలకు పరిపాలనలో భాగస్వామ్యం, విద్య, ఉద్యోగ, అసెంబ్లీలలో వాటాలను కల్పించే ధ్యేయంగా నెరవేరింది.

రాజ్యాంగసభలో ఒక తీర్మానం ద్వారా డ్రాఫ్టింగ్ కమిటి 1947, ఆగస్టు 29న ఏర్పడింది. అందులో 315 ఆర్టికల్స్, 8 షెడ్యూల్స్ వున్నాయి. ఇంత పెద్ద రాజ్యాంగ చిత్తుప్రతి ఏ దేశానికీ లేదు. దీని ముఖ్య శీర్షికలని గుర్తించడం అంత తేలిక కాదు. రాజ్యాంగ ముసాయిదా ప్రతిని 8 నెలలు ప్రజల ముందు వుంచారు. ఆ కాలంలో వారి సలహాలని రాజ్యాంగంలో చేర్చడానికి అనుమతి ఇచ్చారు. రాజ్యాంగంపై వారికి ఉన్న సందేహాలకు సమాధానాలు, వివరణలు ఇచ్చారు. ఆ క్రమంలో ప్రధానంగా మూడు కమిటీల నివేదికలు తీసుకోవడం జరిగింది. ఈ మొత్తంలో అంబేద్కర్ కృషి అనన్యమైంది.

మొత్తం రాజ్యాంగ నిర్మాణంలో ఆయన నిర్వహించిన కీలకమైన పాత్ర ప్రపంచ వ్యాపిత కీర్తికి పతాకలెత్తింది. రాజ్యాంగ నిర్మాణంలో ఆయన ఎంతో శ్రద్ధ తీసుకున్నారు. భాష, శైలి, నిర్దుష్టత అన్నీ ఒక క్రమంలో నడిచాయి. అప్పటికే అనేక గ్రంథాలను రచించిన శక్తిసామర్థ్యాలు ఆయనకు రాజ్యాంగ శిల్పంలో ఉపయోగపడ్డాయి. గవర్నమెంట్‌లో వివిధ శాఖలను నిర్మించి, వాటిని సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా పాలనా సామర్థ్యాన్ని పెంచవచ్చునని అంబేద్కర్ పేర్కొన్నారు. ఆయన మనిషి యొక్క ప్రాథమిక హక్కులను కాలరాయకూడదని భావించారు. వ్యక్తి నియంతృత్వం ఎప్పటికైనా దేశాన్ని అపమార్గం పట్టిస్తుందని, బహుసంఖ్యాకుల ఆధిపత్యంలో ప్రజాస్వామ్యం ఉండాలని ఆయన కోరుకున్నారు. అయితే మెజార్టీ పాలనలో కూడా సమస్యలున్నాయి. వాళ్ళు మైనార్టీని అణగద్రొక్కే సమస్య ముఖ్యమైంది. 'వ్యక్తి స్వాతంత్ర్యానికి రక్షణ రాజ్యాంగంలో ప్రధానమైన అంశం. మానవ వ్యక్తిత్వాన్ని, హక్కులను ప్రజాస్వామ్యమే రక్షిస్తుంది' అని ఆయన నమ్మారు.

అంబేద్కర్ సుదీర్ఘ సిద్ధాంత చర్చచేశారు. అందులో ఆర్థిక సాంఘిక తాత్విక అంశాలు అన్నీ ఉన్నాయి. భారతదేశ సమగ్ర విప్లవానికి ఆయనొక నిర్దేశకుడు. ఒక సముజ్వల పతాక కూడా. ఆయన కేవలం ఊహాత్మకవాది కాదు. పుట్టిన దగ్గర నుండి ఆయన చూసిన జీవితాన్ని, అధ్యయనాన్ని, పోరాటాన్ని కలబోసి ఈ సమగ్ర సిద్ధాంతాన్ని తయారు చేశారు. మానవ జాతికి విముక్తి ప్రదాతగా మిగిలారు.

## సోక్రటీస్‌తో పోలిన త్యాగం

ప్రపంచ తత్వవేత్తల్లో ఆద్యుడైన సోక్రటీస్‌కు ఎంత జీవన సామర్థ్యం వుందో, అంబేద్కర్‌కీ అంతే జీవన సామర్థ్యం వుంది. ప్రత్యర్థులు విషపు పాత్రను తమ ముందు పెట్టినా ఇద్దరూ స్వీకరించడానికి వెనకాడలేదు. కాని సత్యాన్ని వదలలేదు. సత్యాన్ని,

ప్రశ్నని, ఆత్మీయతని అవగాహన చేసుకొని ముందుకు సాగారు. సమకాలిన సమాజం తమను నిరాకరించినా వీరు వెనకాడలేదు. త్యాగపూరితంగా ఎదురునిలిచి మానవతా శంఖారావాన్ని పూరించారు. వ్యక్తి స్వార్థాన్ని విడనాడి, సామూహిక జీవన వ్యవస్థకు పట్టం కట్టారు. మనిషిలోని చీకటిని పారద్రోలి వెలుగు దివ్వెలు నింపారు. ఆకాశ నక్షత్రాలను తమ వ్యక్తిత్వంతో వెలిగించారు.

## విశ్వదార్శనికుడు - అంబేద్కర్

అంబేద్కర్ పాశ్చాత్య తత్వవేత్తలను ఆపోషణ పట్టారు. ఆయన తత్వశాస్త్రంతో పాటు నీతిశాస్త్రాన్ని, రాజకీయ శాస్త్రాన్ని, రాజకీయ అర్థశాస్త్రాన్ని, రాజకీయ నీతిశాస్త్రాన్ని సమతుల్యంగా అధ్యయనం చేశారు. చరిత్రని, సామాజిక చరిత్రని దేశీయ అనుభవాల నుండి విశ్లేషించారు. ఒక తాత్వికుడిగా ప్రపంచ తత్వశాస్త్ర రంగంలో తన స్థానాన్ని ఆయన పదిలపరచుకున్నారు. ఆ ప్రామాణికతను ఆయన జ్ఞానశాస్త్ర బోధన వలన సాధించారు. ఒక తాత్వికుడికి ఉండవలసిన గుర్తింపు ఆయన పుట్టిన కులం వలన ఆయనకు రాలేదు.

సోక్రటీస్ నుండి అంబేద్కర్ వరకు సాగిన తాత్విక జిజ్ఞాసను పరిశీలిస్తే ఆ మొత్తం సారం అంబేద్కర్ రచనల్లో ప్రతిఫలించింది. సోక్రటీస్, ప్లేటో, అరిస్టాటిల్, స్పినోజా, లైబ్నిజ్, కాంట్, ఎంగిల్స్, మార్క్స్, జాన్‌డ్యూయి మొదలగు ఎందరో తత్వవేత్తలను ఆయన అధ్యయనం చేసారు. అంతేగాక బుద్ధుని ప్రభావం ఆయన్ని పునర్నిర్మించింది. అంబేద్కర్ జ్ఞానపరమైన చర్చకు ఎంతో విలువనిచ్చారు. చరిత్రలో వాస్తవ ప్రతిపాదనకు ఆయన బాటలు వేశారు. హేతువాదం, వాస్తవవాదం, విజ్ఞానవాదం, బుద్ధివాదం, తర్కశాస్త్రం, వివేచన ఆయన రచనల్లో ప్రతిఫలించాయి. భావబానిసత్వంపై ఆయన పోరాటం కొనసాగింది. జాన్‌లాక్, జార్జిబర్కిల్, డేవిడ్ హ్యూమ్ వంటి వారి జ్ఞానతర్కాన్ని కూడా అంబేద్కర్ అధ్యయనం చేశారు. అంబేద్కర్‌ది విశ్వ జ్ఞానదర్శనం. ఆయన అధ్యయనం చేయని తత్వవేత్త లేదు.

తత్వశాస్త్రాన్ని కేవలం తర్క మీమాంసకే కాక, జ్ఞాన సముపార్జనకే కాక ఆయన ఎంతో లోతైన సామాజిక అన్వయాలు చేశారు. సమాజంలో మనుష్యులందరూ ఎలా సమానులో ఆయన తాత్విక పునాది నుండి అభిభాషించారు. తాత్వికుడు కాని చరిత్రకారుడు సత్యనిష్ఠుడు కాలేడు. సామాజిక చరిత్రను వ్రాయలేడు. సామాజిక చరిత్రలో తాత్వికాంశం దాగుంది. ఏ సమాజాన్ని బానిసత్వంలోకి నెట్టాలన్నా ఆ సమాజం మెదడుమీద ముందు సమ్మెట దెబ్బవేయాల్సిందే. 'మీరు బానిసలు, మీరు

బానిసలు' అని పదే పదే ఏ జాతిని పిలిచినా వారు 'మేము బానిసలమే' అని అనుకునే స్థితికి దిగజారుతారు. బానిసత్వాన్ని భౌతికంగా అమలుచేయక ముందు మెదడు మీదే దాడి జరుగుతుంది. దోపిడిదారులు బాధితుల మెదడును బాగా లొంగతీస్తారు. ముఖ్యంగా భారతీయ అస్పృశ్యులమీద ఈ చర్య బలంగా జరిగింది. 'మీరు అస్పృశ్యులు, మీరు అవర్ణులు, మీరు నీచులు' అని నీచార్థాలను వాడి వారి సమాజ భవితవ్యం మీద గొడ్డలివేటు వేశారు బ్రాహ్మణవాదులు. ఈ నిద్రాణమైన సమాజాన్ని మేల్కొలిపి దాని భవితవ్యాన్ని అంబేద్కర్ తిప్పిరాశారు. అందుకు ఆయన చీకటి ప్రపంచంలో వెలిగించిన జ్యోతుల నన్నింటిని ఒక చోట చేర్చారు. అనంత కాంతిని సమకూర్చారు. చీకటి ప్రపంచాన్ని వెలుగు ప్రపంచంగా మార్చారు. ఒక తాత్వికుడిగా అంబేద్కర్ పరిశోధన జీవన వ్యథల నుండి ప్రాదుర్భవించింది, పుస్తకజ్ఞానం నుండి కాదు. అయితే సమకాలీన జ్ఞానాన్ని మనం మదింపు జేయడం అనేది ఒక ప్రాంతానికో, దేశానికో, ఖండానికో పరిమితం చేయకూడదు. జ్ఞానం అనంతమైంది. దానికి కులమత భేదాలు, ఎల్లలు లేవని అంబేద్కర్ నిరూపించారు.

## అంబేద్కర్ ఆర్థికశాస్త్రం

అంబేద్కర్ తత్వశాస్త్రంలో ఎంత ప్రావీణ్యుడో ఆర్థికశాస్త్రంలో అంతే ఘనుడు. అంబేద్కర్ అమెరికా నుండి వచ్చిన తరువాత నల్లజాతివారి ఉద్యమ ప్రభావంతో అస్పృశ్యుల ఉద్యమం నడపాలని నిర్ణయించారు. దీనికి స్ఫూర్తిదాతలైన ప్రొ॥ సెలింగ్‌మన్, బ్రోకర్ వాషింగ్‌టన్ వంటి ప్రముఖుల ఉద్యమ ప్రభావం ఆయనపై వుంది. జీవిత పాఠశాలలో ఒక్కొక్క మెట్టు ఎదుగుతూ వెళ్ళుతున్నపుడు అస్పృశ్యుడిగా భారతదేశంలో ఆయన ఎదుర్కొన్న అనేక అవమాన ఘట్టాలు ఆయనకి ఉద్యమ ప్రేరణని ఇచ్చాయి. ఆయన్ని విముక్తి ప్రదాతగా, మానవతా దార్శనికునిగా తీర్చిదిద్దిన అంశాలను ఆయన ప్రధానంగా తన జీవితం నుంచే అందుకున్నారు. ప్రజలు ఆర్థిక సంక్షోభంలో వున్నారని, ఎంత కష్టపడైనా వారిని లేవనెత్తాలని ఆయన భావించారు. ఆయన తన ఆర్థికాంశాలను 1924లో బర్సి జిల్లా సోలాపూర్‌లో ఇచ్చిన ఉపన్యాసంలో వ్యక్తపరిచారు. ఈ ఆలోచనల్ని కాసరే (Dr.M.L.Kasare) ఇలా వాఖ్యానించారు:

"The then existing circumstances led him to think about the migration of these people for jobs from the country. This realistic approach gave a new dimension to his ideology the sole aim of which was the welfare of the people discarded for no fault of theirs. (Such thoughts were expressed by Dr.

Babasaheb Ambedkar in his speech delivered in the year 1924 at Solapur, Barshi Dist.)" [158]

అంబేద్కర్ ఆ రోజుల్లోనే పనికోసం గ్రామాల్లో దిగబడక ఎక్కడికైనా వెళ్ళి పనిచేసుకోమని, ఇతర దేశాలకు వెళ్ళడానికి కూడా తన ప్రజలను ప్రోత్సహించారు. అంబేద్కర్ ఈ విషయాన్ని తన అనుయాయులకు ఇలా బోధించారు:

"It is better to go to Fiji, East Africa, New Guinea and far-off countries than to tolerate the inhuman treatment meted out to them by the so-called high caste people and that too for a piece of bread. It is true that the Indians living in foreign countries are not treated at par with the citizens of those countries. Yet I am certain that Indians in foreign countries are far better than what we suffer in our mother-land, although we are called Hindus. It is not only this, but because of the restrictions imposed upon us by Hindu religion that the avenues of economic progress are closed for us. It is possible to open all these avenues of economic upliftment of our people only through migration." [159]

చిన్న రొట్టె ముక్క కోసం కులతత్వాన్ని భరించే కంటె ఫిజి, తూర్పుఆఫ్రికా, న్యూగినియా వంటి దూరదేశాలు వెళ్ళి పని సంపాదించుకొని స్వేచ్ఛగా, మానవులుగా బ్రతకమని ఆయన 1924లోనే సలహా ఇచ్చారు. విదేశాల్లో భారతీయులు ఆ దేశాల ప్రజల కంటె తక్కువగా చూడబడినప్పటికీ ఒకే దేశంలో హిందువులుగా చెప్పబడుతున్న వారి చేత అస్పృశ్యులుగా చూడబడటం కంటె అది మెరుగే అని అంబేద్కర్ చెప్పారు. హిందువుల మతవాద ఛాందస భావాల వల్లే భారతదేశ ఆర్థికవ్యవస్థ కుప్పకూలిందని ఆయన ఆనాడే చెప్పారు. ఈ మత నిబంధనల్ని అస్పృశ్యులు ఉల్లంఘించి ముందుకు వెళ్ళాలంటే వలస ఒక్కటే మార్గమని అంబేద్కర్ చెప్పారు. 1919లోనే ఆయన సౌత్‌బరో కమీషన్ ముందు అస్పృశ్యుల యొక్క దుర్భర స్థితిగతులను వివరించి ప్రత్యేక నియోజక వర్గాలను వీరి కోసం ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. అణగ్రొక్కబడిన కులాలకు వారి జనాభా నిష్పత్తిని బట్టి సీట్లు ఇవ్వాలన్నారు. 1911లో అస్పృశ్యులు దేశ జనాభాలో 8% మాత్రమే వున్నారు. వందమంది అసెంబ్లీ సభ్యులకు 8 మంది అస్పృశ్యులను తీసుకోమని కోరారు. చరిత్రలో, రాజకీయ నిర్ణయాల్లో వీరికి ప్రాతినిధ్యం లేకపోవడం వల్లనే ఆర్థికంగా వీరు వెనుకబడి వున్నారని ఆయన వాదించారు.

158. Economic Philosophy of Dr. B.R.Ambedkar, Dr. M.L.Kasare, Page: 242.
159. Ibid, Page: 242.

అస్పృశ్యుల ఆర్థిక పరిస్థితుల్ని మెరుగు పర్చడానికి వారి నుండి ఎన్నికైన ప్రజాప్రతినిధులు కృషిచేస్తారని ఆయన ఉద్దేశ్యం. బొంబాయి ప్రెసిడెన్సిలోని రాజకీయ ప్రతినిధుల ద్వారా సౌత్‌బరో కమిషన్ సిఫార్సులు అమలవుతాయని ఆయన భావించారు.

1924లో ఆయన బొంబాయిలో 'బహిష్కృత హితకారిణి సభ' అనే నిర్మాణాత్మకమైన ఉద్యమాన్ని ప్రారంభించారు. ఆ సంస్థ యొక్క ఉద్దేశ్యాల్లో ముఖ్యమైనవి: విద్యావ్యాప్తి, విద్యార్థి వసతి గృహాల, గ్రంథాలయాల, సామాజిక కేంద్రాల, అధ్యయన కేంద్రాల ఏర్పాటు. ఈ విధమైన సామాజిక సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అస్పృశ్యతా తీవ్రతను తగ్గించి సామాజిక ఔన్నత్యాన్ని దళితులకి కలిగించడానికి 'హితకారిణి సభ'ను ఆయన దళితులకు అందించారు.

సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి అస్పృశ్యులు విద్యని ఆయుధంగా చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. విద్య చైతన్యాన్ని కలుగచేస్తే, చైతన్యం ఆత్మగౌరవాన్ని ప్రజ్వలింప చేస్తుందని అంబేడ్కర్ అన్నారు. ఆ సందర్భంగా ఆయన వెలిపుచ్చిన అభిప్రాయాలు ఈనాటి దళిత సమాజానికి మార్గనిర్దేశికాలు:

"Education leads to awakening and awakening inspires the spirit of self-respect and self-help. Education is essential to earn bread. Ambedkar was convinced that the economic status could be raised only through education. His American experiences made it very clear to him that education enlightens man and makes him aware about raising his status. He thought that education made lawyers, professors and officers who can understand the value of material life, and, therefore, he propagated that education was essential to earn bread and butter." 160

అంబేడ్కర్ దూరదృష్టి గల ప్రజానాయకుడు. చదువుకోవడానికి అవకాశం ఇవ్వడమే కాక బ్రిటీష్ ప్రభుత్వంలో, పోలీసుల్లో, మిలటరీలో, కోర్టుల్లో, వ్యాపార రంగాల్లో దళితులకు ప్రవేశం కల్పించాలని అని ఆయన డిమాండ్ చేసారు.

ఈ రంగాలన్నిటిలో అస్పృశ్యులు ప్రవేశించడం వల్ల అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వీరికి సముచిత స్థానం లభిస్తుందని ఆయన అన్నారు. 1924కు ముందు వీరిని ఆయా ప్రభుత్వరంగ సంస్థల్లో చేర్చుకోక పోగా విద్యాసంస్థల్లో కూడా వీరికి ప్రవేశం లేదు. ఉద్యోగ వసతి ద్వారా అస్పృశ్యతను పారద్రోలే మార్గాన్ని ఆయన సుగమం చేశారు.

160. Ibid, Page: 243.

మూసివేయబడిన అన్నిద్వారాలు ఒక్కటొక్కటే తెరచి ప్రధానస్రవంతి సమాజంలోకి వీరిని ప్రవేశ పెట్టడానికి ఆయన చేయవలసిన ప్రయత్నాలన్నీ చేశారు. 1927 కల్లా ఆయన సామాజిక న్యాయోద్యమాన్ని ఉధృతం చేసి దాన్ని అజన్మాంతం కొనసాగించారు. ఒక వైతాళికుడిగా ఆయన ఈ సిద్ధాంతాలకు అడ్డువచ్చిన మహానాయకుణ్ని, వాదాన్ని, మతాన్ని ఎవరైనా, ఏదైనా లెక్కచేయకుండా ముందుకు సాగారు.

## పత్రికల ప్రభంజనం

ఆయన 'మూక్‌నాయక్', 'జనతా', 'బహిష్కృత భారత్' పత్రికలను నడిపి వాటి ద్వారా సామాజిక న్యాయాన్ని ప్రబోధించారు. మానవహక్కుల పోరాటాన్ని వ్యతిరేకించిన ప్రగతి వ్యతిరేక శక్తులన్నింటికి ఆయన సమాధానం ఇస్తూ వెళ్ళారు. ఈనాడు పౌరహక్కుల కోసం, మానవ హక్కుల కోసం పోరాడుతున్న సంస్థలు, వాటి మేధావులు ఆయనను కనీసం తలచుకోకపోవడం వారిలోని కులతత్వానికి నిదర్శనం. ఏ యితర తత్వవేత్తనైనా వారు తలమీద పెట్టుకొని ఊరేగుతారు కాని, భారతీయ సమాజంలో అట్టడుగు వర్గాల నుంచి వచ్చిన వారు ఎంత బృహత్తర పోరాటం చేసినా ఈ మేధావులు గుర్తించడానికి నిరాకరిస్తారు.

ఇతరుల యొక్క సానుభూతి వలన అస్పృశ్యులు తమ హక్కుల్ని సాధించుకోలేరు. మానవహక్కుల పోరాటాన్ని తమకు తామే నిర్వహించుకోవాల్సిన చారిత్రక బాధ్యత వీరి మీద వుంది. 'మానవులుగా జీవించే ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని ఏ సందర్భంలోనూ మీరు వీడవొద్దు' అని అంబేడ్కర్ అస్పృశ్యులకు బోధించారు. ఐరోపా దేశాలలో వలే వర్గపోరాటం ఇక్కడ విజయ వంతంకాదని ఆయన స్పష్టం చేసారు.

## నిర్మాణకర్త అంబేడ్కర్

సామాజిక పోరాటమే ఇక్కడ శాస్త్రీయమైందని ఆయన చెప్తూ దానిలో కూడా బ్రాహ్మణవాదంపై చేసే పోరాటమే కీలకమైందని చెప్పారు. ఆయన యువకుడుగా వున్నప్పుడే కార్మికుల్లో సామాజిక సమానత్వాన్ని కలిగించే సంస్థని ఏర్పాటు చేశారు. అసమానతల్ని ప్రబోధించే, ఆచరించే అన్ని చర్యల్ని నిరోధించాలని ఈ సంస్థ ద్వారా పిలుపునిచ్చారు. ఈ సంస్థ రూపకల్పన గురించి చెప్తూ డా॥యం.ఎల్. కేసరే ఇలా విశ్లేషించారు:

"When Dr. Ambedkar was a young man, he formed an organisation of workers known as 'Social Equality Organisation'. Its main function was to remove those practices of man which

were full of inequalities. It was a human organisation and as such it was a justified protest against the inequality practised by all men, institutions and societies. Only the lovers of equality and humanity were invited to join such an organisation formed by a rebel and revolutionary." [161]

("యౌవ్వనంలో అంబేద్కర్ శ్రామికులతో 'సమాజ్ సమతా సంఘ్' స్థాపించారు. అసమానత్వాలతో నిండిన మనిషి ఆచరణలను నిర్మూలించడం ఈ సంస్థ ప్రధాన లక్ష్యం. అది ఒక మానవతావాద సంస్థ. అసమానత్వ విలువలను పాటించే మానవులకు, సంస్థలకు, సమాజాలకు ఆ సంఘం న్యాయబద్ధంగానే ఎదురుతిరిగింది. ఒక సాహసి, విప్లవకారుడు స్థాపించిన ఈ సంస్థలో మానవత్వాన్ని, సమతావాదాన్ని ప్రేమించేవారికి మాత్రమే ప్రవేశముండేది.")

పూర్తిగా మానవత్వాన్ని, సమానత్వాన్ని ప్రేమించే శక్తులకే ఈ సంస్థలో చోటు వుంటుందని ఆయన పిలుపు నిచ్చారు. ఆయన అస్పృశ్యుల పైనే కాక షెడ్యూల్డు తెగల సమస్యలపై కూడా పరిశోధన చేశారు. వారి కొరకు కూడా వాదించారు. 1929లో ఆయన బొంబాయి రెసిడెన్సీ మెంబర్‌గా వున్నప్పుడు వారి గురించి ప్రముఖంగా వాదించారు. గిరిజనులు కూడా సామాజిక బహిష్కృతిని మరొక రూపంలో అనుభవిస్తున్నారని, యితర పౌరులు అనుభవించే అనేక వసతులు వారికి దూరంగా వున్నాయని, హిందూసమాజం యొక్క అణచివేతలో వారూ భాగమేనని ఆయన నిర్ద్వంద్వంగా ప్రకటించారు. భారతదేశ మూలవాసులు బ్రాహ్మణవాద వ్యవస్థచే అణచివేయబడి, కించపర్చబడి, మానవవనరులకు దూరంగా జీవిస్తున్నారని, విద్యవారికి అందని ద్రాక్షగా వుందని, మానవ సౌభాగ్యాన్ని కొందరే అనుభవించే ఈ కుల దోపిడీ పెత్తందారీ విధానానికి చరమగీతం పాడాలని ఆయన పిలుపునిచ్చారు. మానవీయ విలువల్ని ధ్వంసం చేస్తున్న హిందూ బ్రాహ్మణవాద పెత్తందారి విధానం బ్రిటీష్ పాలనలో కూడా కొనసాగుతోందని ఆయన ఆనాడే గుర్తించి, దాని నిర్మూలన కోసం పిలుపునిచ్చారు.

పుట్టుక కంటె ప్రతిభ చాలా ముఖ్యమైందని, ఏ కులంలో పుట్టినా మనిషిలో వుండే ప్రతిభను బట్టే అతనికి గౌరవం ఇవ్వాలని ఆయన నిగదించారు. ఏ వ్యవస్థకైనా నిబంధన ముఖ్యం కాదని, మానవ ధర్మమే వ్యవస్థను నడిపిస్తుందని, కట్టుబాట్లు మానవ స్వేచ్ఛకు నిర్బంధం కాకూడదని ఆయన ఎలుగెత్తారు. అంబేద్కర్ తనకు తానుగా తన వ్యక్తిత్వాన్ని నిర్మించుకున్నారు. ఆయన తన అనుభవాల నుండి,

161. Ibid, Page: 244.

అధ్యయనం నుండి మరో బుద్ధునిగా అవతరించారు. ఆయన ఆలోచనలు స్వేచ్ఛాపూరితమైనవి. దళితుల ఆర్థిక అభివృద్ధి గురించి ఆయన బహుముఖంగా ఆలోచించారు. డా॥ డి.ఆర్.జాతవ్ ఆయన విప్లవానికి సంబంధించి ఇలా చెప్తున్నారు:

"His primary aim was to make the Dalits of India socially and politically conscious of their human rights. He inspired them to prepare themselves for a revolution through education, organisation and agitation." 162

దళితుల అభివృద్ధి ఒక వేపు నుంచి మాత్రమే జరిగితే అది నెరవేరదు. వారి అభ్యున్నతి బహుముఖంగా జరగాలనేదే అంబేద్కర్ ఉద్దేశ్యం. ఆర్థిక సంస్కరణలలో ఆయన వ్యవసాయ సమస్యలకు వినూత్న పరిష్కారాలను చూపారు. కౌలుదారులకి, ప్రభుత్వానికి మధ్య తాబేదారులు లేకుండా ప్రత్యక్ష సంబంధాలు ఉండాలని ఆయన ప్రతిపాదించారు. ఆ సందర్భంగా ఆయన వ్యవసాయ దేశంలో భూమి ప్రాధాన్యతని వివరించారు. చిన్న కమతాల వ్యవసాయదారుల పరిస్థితులను చక్కపరచినప్పుడే భారతదేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని, ఉత్పత్తిని పెంచడం ద్వారా జీవన ప్రమాణాల్ని పెంచాలంటే చిన్నకమతాల అభివృద్ధికి ప్రభుత్వం తప్పక కృషి చేయవలసి వుంటుందని ఆయన విశ్లేషించారు. మూడింట రెండు వంతుల ప్రజలు వ్యవసాయంపై అధారపడి వుండటం వల్ల వ్యవసాయాభివృద్ధి పైనే పాలకులు దృష్టి పెట్టవలసి వుంటుందని ఆయన ఈ విధంగా పేర్కొన్నారు.

## వ్యవసాయంపై అంబేడ్కర్ ఆలోచనలు

"జీవన ప్రమాణాలు తక్కువగా ఉండటం వల్లనే ప్రజలు చిన్న చిన్న కమతాలను సాగు చేయటం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో వాటిని సాగుచేయడం ఒక్కటే తప్పనిసరి కావడం వల్ల వారాపని చేస్తున్నారు. చేయడానికి అంతకంటే లాభదాయకమైనది మరొకటి ఉండి ఉంటే ప్రజలెప్పుడూ చిన్న కమతాలను సేద్యం చేయడానికి ఇష్టపడి ఉండేవారు కాదు. అందువల్ల చిన్న కమతాలు, లేదా అల్పవిస్తీర్ణంలో సేద్యం అనేది ప్రపంచవ్యాప్తంగా ఎందుకు ఉందో, భూమిపై ఉన్న తీవ్ర వత్తిడిని దృష్టిలో ఉంచుకునో చూస్తే సులభంగా అర్థం చేసుకోవచ్చు.

జీవన ప్రమాణ స్థాయి తక్కువగా వుండటం వల్లనే భారతదేశంలోని వ్యవసాయం ఇబ్బందులను ఎదుర్కొంటుందనే అభిప్రాయాన్ని ప్రొఫెసర్ జేవాన్స్ పాఠకులకు

162. Ibid, Page: 24?.

కలిగిస్తున్నారు. ఉన్నత జీవన ప్రమాణ స్థాయి ఒకసారి చేరుకుంటే చిన్న కమతాలను సాగుచేసే కంటే వలస పోవటానికే ప్రజలు ఇష్టపడతారనేది ఆయన వాదన. కమతాలు, జీవన ప్రమాణ స్థాయి ఒకదానితో మరొకటి సంబంధం కలిగినవన్న ఆయన వాదన బాగా ఆలోచించలేని పాఠకులను తప్పుదోవపట్టించేదిగా ఉంది. అందువల్ల దీనికి సంబంధించి ఒక వివరణను ఇవ్వడం అవసరమవుతుంది. జీవన ప్రమాణస్థాయి అనేది మనిషి అలవాట్లను బట్టి నిర్ణయించబడే ఒక వినియోగస్థాయి మాత్రమే. ఒక నిర్ణీత వినియోగ స్థాయిని నిర్ణయించే అంశమేమిటి? అది ఉత్పత్తి స్థాయే. జీవన ప్రమాణ స్థాయిలో పెరుగుదల అనేది ఉత్పత్తి అధికమవడానికి దోహద పడుతుందని అంగీకరించవచ్చు. అంతేకాని, కేవలం కోరిక ఉన్నంత మాత్రాన అది కార్యసాధనకు దారితీస్తుందనుకోవడం మూర్ఖత్వం. ఉత్పత్తిలో వాస్తవ పెరుగుదల మాత్రమే జీవన ప్రమాణస్థాయి పెరుగుదలకు దోహదపడుతుంది. అంతేగాని 'విద్యవల్ల లేదా మరొక చోటుకు వెళ్ళడం వల్ల' కాని కలిగే అభిలాష కారణంగా కాదు. ఉత్పత్తి పెరుగుదలకు గల అవకాశం ఉన్నత జీవన ప్రమాణస్థాయికి దారితీసి, చిన్న కమతాలను తోసిపుచ్చుతుందనేదే ప్రొఫెసర్ జేవాన్స్ అభిప్రాయ మైనట్లయితే మనం ఆయన వాదనను బలపర్చేవాళ్లలో ఒకరమవుతాం. కాని ఆయన చెప్పేది మనకు బాగా విశదంగా అర్థంచేసి చెప్పాలనుకుంటే జీవన ప్రమాణ స్థాయి అన్న అంశాన్ని వదలివేసి ఉత్పత్తి పెరుగుదల అన్న అంశం గురించి మాత్రమే మాట్లాడటం బాగుంటుంది. ఉత్పత్తిలో పెరుగుదల అనేది జీవన ప్రమాణాల పెరుగుదలకు దారితీస్తుంది అనే అంశాన్ని అందరూ అంగీకరిస్తారు. అంతేకాని, ప్రొఫెసర్ జేవాన్స్ అంటున్నట్లు జీవన ప్రమాణాల పెరుగుదల అనేది ఉత్పత్తి పెరుగుదలకైనా దారి తీసేదికాదు. కేవలం జీవన ప్రమాణాల పెరుగుదల అనేది ఉత్పత్తి పెరుగుదలకైనా దారి తీయవచ్చు లేదా మరొకరిని కొల్లగొట్టే స్థితికన్నా దారితీయవచ్చు. ఉత్పత్తిపై పెరుగుదల గురించి మాట్లాడకుండా జీవన ప్రమాణాల గురించి మాత్రమే మాట్లాడటమే అంటే అది ఉదాత్తమైన అభిలాషను వ్యక్తం చేయడమైనా అవుతుంది; తప్పితే అనర్థానికి దారితీయడమైనా అవుతుంది."[163]

చిన్న కమతాలకు సంబంధించి అంబేద్కర్ విస్తృత పరిశోధన చేశారు. వ్యవసాయ ప్రాముఖ్యతకు సంబంధించి సుదీర్ఘమైన పరిశీలనలో దాని విశిష్టతను గూర్చి విశ్లేషించారు. ఆడమ్ స్మిత్ ప్రకారం ఆస్తి పెద్ద కుమారునికే చెందాలనే దేశాలలో పెద్ద కమతాలు వుంటాయి. ఆస్తి భూమిగా వున్నప్పుడు అది అందరికీ చిన్న కమతాలుగా

163. భారతదేశంలో చిన్న కమతాలు వాటి నివారణోపాయాలు,
డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు – ప్రసంగాలు, సంపుటం-1, పేజి: 587.

రూపొందుతాయి. భారతదేశంలో అనేక వారసత్వ లక్షణాల వల్ల భూమి చిన్న కమతాలుగా విడిపోయింది. అన్ని అనర్థాలకు చిన్నకమతాలే కారణమని, వారు సహజంగా వాటి విస్తరణను కోరుకుంటారు. భూమిని ఎంతమంది కలిగి వున్నారనేది ముఖ్యం కాని భూమి కమతాల విస్తీర్ణం ఎంత అనేది ముఖ్యం కాదు. పైగా పెట్టుబడిదారి వ్యవసాయ పద్ధతిలో కూలీల సంఖ్య తగ్గుతుంది. భూమివిభజనకు కారణమైన విపరీతమైన వత్తిడిని పారిశ్రామీకరణ మాత్రమే తగ్గించగలుగుతుంది. మన వ్యవసాయాన్ని పట్టిపీడిస్తున్న ముఖ్య రుగ్మత చిన్న కమతాలు. అవి మరీ చిన్నవైనప్పుడు అవి కూడా చెదురుమదురుగా పడివుండటం అనేదే నిజమైతే, వాటికి చికిత్స పారిశ్రామీకరణే అనేది నిర్వివాదం.

## సామాజిక ఆర్థిక సమతుల్యత

దళితుల వికాసానికి అనేక అభివృద్ధి ద్వారాలు తెరవడానికే అంబేద్కర్ కృషి చేశారు. ఓటు హక్కు నుంచి భూమి హక్కు దాకా ఆయన తడవని అంశం లేదు. భూమి పునఃపంపకం కూడా ధర్మబద్ధంగా జరగాలని ఆయన చెప్పారు. ఇంతకు ముందు వ్యవసాయం చేస్తున్న వారిని తొలగించ వలసి వచ్చినప్పుడు వారికి నష్టపరిహారం ఇవ్వాలని సూచించారాయన. స్థానికమైన నేల, దుక్కు మొదలైన వాటిని దృష్టిలో పెట్టుకొని లాభసాటి కమతం ఏర్పడేలా ప్రతి కొత్త చెక్క పరిమాణంలో వుండాలని, అంటే భూమిలో ఒక చెక్క ఒక కుటుంబ సభ్యులకు సరిపోయేలా వుండాలనే కమిటీ సిఫార్సును ఆయన పేర్కొన్నారు. వ్యవసాయపరంగా ఆయన ఇచ్చిన సూచనలను, పాశ్చాత్యుల అభిప్రాయాలను మన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయి అనే వాస్తవం ఆ తరువాత కాంగ్రెస్ పరిపాలనలో మనకు స్పష్టమైంది. అంబేద్కర్ ఆర్థిక సంస్కరణలను ఒకసారి భారతదేశ ప్రభుత్వాలు పునఃపరిశీలించినట్లైతే అవి ఒక దళితులకే కాకుండా వ్యవస్థ మొత్తానికి ఎంతో మేలు చేస్తాయని స్పష్టమౌతుంది.

అంబేద్కర్‌ది నిష్పాక్షికమైన దృష్టి. ఆయన ఏ అంశాన్నీ ఒక వర్గాన్నే దృష్టిలో పెట్టుకొని ఎప్పుడూ చెప్పలేదు. ఆయన మేధోసంపన్నతలో సామాజిక, ఆర్థిక సమతుల్యతకు సంబంధించిన తాత్వికత ముఖ్యమైనది. ఆయన ఏమి చెప్పినా రక్తపాతం లేకుండా జరగాలని, దానికి సంబంధించిన ప్రజా ఉద్యమం, వత్తిడి, తర్కం, వాదం, విశ్లేషణలను ఆయన ముందుకు తీసుకెళ్ళారు. గాంధీకి ఈ విధమైన స్పష్టత లేకపోయినందువల్లే ఆయన తత్వవేత్త కాలేకపోయారు. తత్వవేత్త కాలేనివాడు సామ్యవాదానికి సంబంధించిన దిశానిర్దేశ్యం చేయలేడు. గాంధీకి భిన్నంగా అంబేద్కర్ అట్టడుగు ప్రజల సంవేదనల్ని చట్టబద్ధమైన, ధర్మబద్ధమైన వాదనల కింద మలిచారు:

"Ambedkar wrote several full-length studies during his life-time. He published a number of papers, addresses, and representations independently. Besides, he drafted umpteen memoranda and documents that shaped the constitutional developments in India." [164]

## కుల భావనలోని పట్టు

అంబేద్కర్ తన ప్రతిభా సంపత్తులను సమస్య యొక్క మూల కారణాన్ని వెతకడానికి వినియోగించి సఫలీకృతులయ్యారు. ఈ అసమానతలకు మూలం కులమని, అది భౌతికంగా లేదని, భావనలో, విశ్వాసంలో వుందని, కులానికి మూలమైన మతం, దాని పునాదుల్ని తొలిచివేయకుండా భారతదేశ విముక్తి సాధ్యం కాదని ఆయన స్పష్టంగా ఇలా చెప్పారు:

"కులం అనేది హిందువులను కలవకుండా చేసే ఒక ఇటుక గోడో, ముళ్ళతీగో కాదు సులభంగా తొలగించి పారవేయడానికి. హిందువులలో కులం అనేది ఒక భావన. ఒక విశ్వాసం. ఒక మనఃస్థితి. కులాన్ని తొలగించడం అంటే – భౌతికమైన ఒక అడ్డంకిని తొలగించడం కాదు. మనోభావనలోనే ఒక మార్పును సాధించడం. కులం చెడ్డదే కావచ్చు. మానవుడు మరొక మానవుడి పట్ల అమానుషంగా ప్రవర్తించేటంతటి దుష్ప్రవర్తనకు కారణం కులమే కావచ్చు. అయితే, ఒక సత్యాన్ని మనం గుర్తించవలసి ఉంది. హిందువులు కులంపట్ల ఎంత పట్టుదలగా ఉంటారంటే, అందుకు కారణం వాళ్ళు అమానుష ప్రవృత్తి కలవారో, తల తిరుగుడు మనుష్యులో కావడం వల్ల కాదు. వాళ్ళు కులాన్ని అంతగా ఎందుకు పట్టుకు వ్రేలాడతారంటే వాళ్ళు పూర్తిగా మతం అంటే పిచ్చినమ్మకం కలవాళ్ళు కనుక. హిందూ ప్రజలు కులమంటే పట్టింపు కలిగి ఉండడం తప్పేమీకాదు. నిజానికి, నా ఉద్దేశ్యంలో అసలు తప్పు ఏదంటే అది వాళ్ళ మతం. కులం అనే పిచ్చినమ్మకాన్ని వాళ్ళ మనస్సులో నాటిన వాళ్ళ మతం. అటువంటప్పుడు, మనం ఎదుర్కోవలసిన శత్రువు కులవ్యవస్థ ప్రజలు కాదు. అట్టి కులవ్యవస్థతో కూడిన మతాన్ని, వాళ్ళకు ప్రబోధిస్తున్న శాస్త్రాలను ఎదుర్కోవాలి."[165]

అంబేద్కర్ కులమతాలను అర్థం చేసుకున్నాక ఆయన ఆర్థిక రాజకీయ శాస్త్రాల మొత్తాన్ని ఈ పునాది నుండే చూశారు. మార్క్సిస్టులు ఈ అవగాహన నుంచి ఇంత

164. The Essential Writings of B.R.Ambedkar, Valerian Rodrigues, Page: 517.
165. కులనిర్మూలన, డా॥బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు - ప్రసంగాలు, సంపుటం-1, పేజీ: 89.

వరకు ఆర్థికశాస్త్రాన్ని చూడలేక పోయారు. భారతదేశంలో ప్రారంభమైన ఏ విప్లవం అయినా అది కులం ఊబిలోనే సతమతం అవుతుంది. కులానికి పునాది అయిన మతాన్ని విస్మరించి మనం ఉపరితలంలో ఎంత మాట్లాడుకున్నా మూలం ఘనీభవిస్తూనే వుంటుంది. మళ్ళీ భారతదేశాన్ని పునఃనిర్మించాలంటే అంబేద్కర్‌ని అధ్యయనం చేయాల్సిన అవసరం ఇక్కడే తప్పనిసరి అవుతుంది. కులాన్ని గురించి వాస్తవ దృక్పథంతో ఆయన చేసిన వ్యాఖ్యలు కఠినంగా వున్నా అవి భారతీయ సామాజిక వాస్తవికతకు నిలువెత్తు దర్పణాలు. కులాన్ని విమర్శించినప్పుడే బ్రాహ్మణులు, వారి అనుచరులు ప్రత్యర్థిని ఎంతవరకు తులనాడటానికైనా వెనుకాడరు. బ్రాహ్మణుల ఈ నిజస్వరూపాన్ని గురించి అంబేద్కర్ చాలా స్పష్టమైన వ్యాఖ్యానాలు చేశారు:

"నీతి, నిజాయితీ, వాస్తవదృష్టి, నిర్మల అంతఃకరణమూ కలిగి ఉండడం వల్ల తద్విరుద్ధమైన కులవ్యవస్థను, శాస్త్రాలను ఖండించగల సద్బ్రాహ్మణుడొకడుంటే, అందుకు ప్రతిగా – ప్రతిరోజూ కులాన్ని ధిక్కరిస్తూ, శాస్త్రాలను కాలరాస్తూ కూడ, కులవ్యవస్థనూ, శాస్త్రాలనూ ఎలుగెత్తిచాటే ఉన్మాదులైన బ్రాహ్మణులు వందల కొలది ఉన్నారు. ఈ కపట నాటకం ఎందుకు? ఈ ధూర్తత్వం ఎందుకు? ఎందుకంటే – ప్రజాసామాన్యం కులవ్యవస్థ అనే దుష్టభారం నుంచి విమోచన పొందితే, అప్పుడు మొత్తం తమ కులం యొక్క అధికార ప్రతిష్టతలకే గొడ్డలిపెట్టు కాగలదని బ్రాహ్మణులు భావించడం వల్ల. అశేష ప్రజానీకాన్ని ఆలోచనాహీనుల్ని చేసి తమ ఆలోచనా ఫలితాలను వారికి దక్కకుండా చేస్తున్న ఈ మేధావివర్గం (బ్రాహ్మణ కులం) యొక్క దగాకోరుతనం నిజంగా లోకంలోనే అపూర్వమైన ఒక లజ్జావిహీన విచిత్రసృష్టి."[166]

## బ్రాహ్మణ వ్యతిరేక భావజాల రూపకర్త

బ్రాహ్మణ వ్యవస్థను ప్రత్యక్షంగా విమర్శించినందుకే అంబేద్కర్ ఆలోచనల్ని భారత వ్యవస్థ పునఃనిర్మాణంలో జొరబడకుండా ఈ రోజు వరకు బ్రాహ్మణులు ప్రయత్నం చేస్తూనే వున్నారు. ఒక కులంలో వున్న మోసపూరితమైన స్వభావాన్ని ఇంత బహిరంగంగా బయటపెట్టిన వాడు మరొకడు లేడు. ఆయన చేసిన దాడి ఫలితంగానే బ్రాహ్మణవాదం యొక్క తీవ్రత భారతదేశంలో తగ్గుముఖం పట్టింది. ఆంగ్లేయ సామాజిక చరిత్ర కారులు కూడా బ్రాహ్మణ వర్గాన్ని విమర్శించడానికి పూనుకోలేదు. కాని అంబేద్కర్ బ్రాహ్మణులను విమర్శించడంలో ప్రమాదం వుందని తెలిసినా వెనకడుగు వేయలేదు. బ్రాహ్మణ జీవితంలోని, జీవన విధానంలోని సామాజిక, ఆర్థిక, రాజకీయ కోణాలను ఆయన విశ్లేషించిన తరువాతే బ్రాహ్మణ వ్యతిరేక పోరాటానికి పట్టు పెరిగింది. దేనికైనా

166. అదే పుస్తకం, పేజి: 132.

భావజాల రంగం ముఖ్యం. భావజాల రంగ రూపకల్పనలో తత్వవేత్త నిర్భయంగా వుండవలసిన అవసరం వుంది. ఈ నిర్భయతను అంబేద్కర్ ప్రదర్శించిన తీరు సోక్రటీస్‌లో కనిపిస్తుంది.

## బ్రాహ్మణులకు భూమి ఎలావస్తుంది?

ప్రాచీన చరిత్రను చూసినట్లైతే, భూమిని క్షత్రియులు బ్రాహ్మణులకు ఎలా ఇచ్చారో చూసినట్లైతే వారికి శ్రమద్వారా సాధించిన భూమి కంటె దానం ద్వారా ఇవ్వబడిన భూమే ఎక్కువ. ఈ విషయాన్ని ధృవీకరిస్తూ శరద్‌పాటిల్ తన 'దాస-శూద్ర స్లేవరీ'లో ఇలా వివరించారు:

"King Janaka of the Videhas is said to have obtained Sita as a result of such ritual ploughing

"When my field was being cultivated (for the piling of sacrificial fires), the plough raised up a girl, and as she was raised up (by the plough) during the purification of the field, she came to be known as Sita

"The Brạhmin village Opasada was held in Brahma-ḍeya grant by the Brahmin Canki, from which it can be inferred that the village Manasa-Kata must also have been held in Brahma deya grant by some Brahmin. That the Deva-vana belonged to the village Opasada becomes evident from the fact, that when some Brahmins objected to Canki's going to pay respects to Buddha who was at that time sojourning in the Deva-vana, he retorted,... Whosoever's ramana or Brahmin comes to our communal field becomes our guest. As deva-vana belonged to the Brahma-deya area, Amba-vana must also have belonged to a Brahma-deya grant." [167]

("విదేహరాజు జనకునికి సీత ఇటువంటి మతపరమైన దున్నే కర్మకాండ నుంచే దొరికింది (రామాయణం I.66.13). 'యజ్ఞహోమ వాటిక నిర్మించేందుకు నేను భూమిని దున్నుతుండగా నాగలికర్రుకు తగిలి ఒక బాలిక పైకి వచ్చింది, భూమి పరిశుద్ధపరచుచుండగా బయల్పడిన బాలిక కాబట్టి అమెకు సీత అనే పేరు వచ్చింది.'

ఒపసాద అనే బ్రాహ్మణ గ్రామం బ్రాహ్మణుడయిన కంకికి బ్రహ్మదేయ దానం ద్వారా వచ్చింది. కంకి దేవవనంలో విడిది చేసిన బుద్ధుడిని దర్శించడానికి

167. Dasa-Sudra Slavery, Sharadh Patil, Page: 52.

బయలుదేరినపుడు కొందరు బ్రాహ్మణులు వ్యతిరేకించారు. అపుడు కంకి 'రమణ లేక బ్రాహ్మణుడు ఎవరైనా మన కుల పొలంలోకి వస్తే అతను మనకు అతిథి అవుతాడు' అని స్పష్టం చేస్తాడు. దేవవనం బ్రహ్మదేయ ప్రాంతానికి చెందింది కాబట్టి అంబవనం కూడా బ్రహ్మదేయ దానానికి చెందినదై వుంటుంది.")

'బ్రహ్మదేయం' అంటే అర్థం ఏమిటి? ఆర్.యస్. శర్మ ఇలా అంటున్నారు: 'పురోహితులకు దానం ఇచ్చే విధానం మౌర్యులకు ముందు, మౌర్యుల కాలంలో ఉంది. బ్రహ్మదేయ విధానం ప్రకారం నూతనజనవాస ప్రాంతాలలో భూదానం చేయాలని, పన్నులు-శిక్షలు ఉండరాదని కౌటుల్యుడు సూచించాడు. గుప్తుల కాలంలో ఈ పరిస్థితి మారింది. తొలి పాళీ రచనల్లో ప్రస్తావించిన బ్రహ్మదేయ పదానికి అర్థాన్ని క్రీ.శ. 5వ శతాబ్దిలో నివశించిన బుద్ధఘోషుడు తెలిపాడు. అయన వివరణ ప్రకారం బ్రహ్మదేయ దానంతో సహా పూర్తి న్యాయ, అధికార (judicial, administrative) హక్కులు కూడా ఆ దాన గ్రహీతకు చెందుతాయి. ఈ విషయాన్ని శాసనాధారాలు కూడా ధృవీకరిస్తున్నాయి. మౌర్యకాలం నాటి బ్రహ్మదేయంతో కాక గుప్తుల కాలం నాటి బ్రహ్మదేయంతోనే పై అర్థాన్ని అన్వయించాలి. *గుప్తుల కాలంలో అత్యధికంగా ఇచ్చిన భూదానాల వల్ల బ్రాహ్మణ భూస్వాములు ఎక్కువగా పెరిగారు.* రాజాస్థానం అధికార నిర్వహణ క్రిందే ఉన్నట్టు కనిపించినప్పటికీ దాదాపు వీరు సర్వస్వతంత్రులు.

క్షత్రియులు బ్రాహ్మణులకి భూములు దానంగా ఇవ్వడానికి కారణం బ్రాహ్మణుల మీద వారికుండే గురి. తమకులేని జ్ఞానం వారికుందని, వారు జ్యోతిష్యశాస్త్రజ్ఞులు, భవిష్యత్తు చెప్తారని, ఏ క్షత్రియుడైనా పుట్టుకను బట్టే రాజు కాగల్గుతాడని, బ్రాహ్మణులను పోషించే రాజే వర్థిల్లుతాడని వారు విశ్వసించారు. అందుకని వారు గ్రామాలు గ్రామాలనే బ్రాహ్మణులకు దత్తత చేశారు. ఈ విషయాన్ని బుద్ధిస్టులు తమ సాహిత్యంలో ఇలా రికార్డుచేశారు:

## రాజులు బ్రాహ్మణుల కిచ్చిన దానాలు

"Buddhist canons have recorded among others, the following Bramha-deya grants:

1) Granter: King Pasenadi of Kosala country
Grantee: Brahmin Canki
Grant : Opasada, Brahmin Village

2) Granter: King Pasenadi of Kosala country

Grantee: Brahmin Pokkharasati
Grant : Ukkattha

3) Granter: King Bimbisara of Magadha country
Grantee: Brahmin Sonadanda
Grant : Campa, Anga country

4) Granter: King Bimbisara of Maghadha country
Grantee: Brahmin Kotadanta
Grant : Khanumata Brahmin Village

5) Granter: King Pasenadi of Kosala country
Grantee: Brahmin Lohicca
Grant : Salavatika

6) Granter: King Pasenadi of Kosala
Grantee: Rajanya Payasi
Grant: Setavya, a town." [168]

("బౌద్ధ రచనలు ఈ క్రింది బ్రహ్మదేయ దానాల గురించి తెలిపాయి:

1. భూదాత – కోసలరాజ్య రాజు పసేనాది
గ్రహీత – బ్రహ్మణుడైన కంకి
దానం – ఒపసాద అనే బ్రహ్మణ గ్రామం

2. దాత – కోసలరాజ్య రాజు పసేనాది
గ్రహీత – బ్రాహ్మణుడైన పొఖ్ఖర సాతి
దానం – ఉక్కత్థ

3. దాత – మగధరాజ్యరాజు బింబిసార
గ్రహీత – బ్రాహ్మణుడైన సోణదండ
దానం – చంప (అంగరాజ్యం)

4. దాత – మగధరాజు బింబిసార
గ్రహీత – బ్రాహ్మణుడైన కూటదంత
దానం – ఖానుమత బ్రాహ్మణ గ్రామం

5. దాత – కోసలరాజ్య రాజు పసేనాది
గ్రహీత – రాజన్యపాయసి
దాన – సేతవ్య పట్టణం

బ్రహ్మదేయ దాన గ్రహీతలందరూ బ్రాహ్మణులే, ఎందుకంటే ఆ పదంలోనే బ్రహ్మ – అంటే బ్రాహ్మణులు – అని ఉంది. ఫిక్ కూడా ఈ అర్థాన్నే బలపరిచాడు.")

168. Ibid, Page: 53.

ఈ శాసనాలను బట్టి ఎంతో భూమి ఉదారంగా బ్రాహ్మణులకు ఇవ్వబడిందని తెలుస్తుంది. బ్రాహ్మణులు ఈ భూములు చేయలేక కొన్ని శూద్ర కులాలను భూస్వామ్య వర్గంగా, కుల భూస్వామ్య వర్గంగా సృష్టించి వారికి భూములను సాగుకు యిచ్చారు. ఉత్తరాదిలో జాట్లు, ఆంధ్రలో కమ్మ భూస్వాములు అలా ఏర్పడిన వారే. తమకి శ్రమలేకుండా వచ్చిన ఈ భూమిని బ్రాహ్మణులు సామాజిక శ్రేయస్సుకు ఎప్పుడూ వాడలేదు. పైగా వీరు ఈ వచ్చిన సంపదతో వర్ణతత్వాన్ని, కులతత్వాన్ని, మూఢాచారాల్ని పోషించారు. అస్పృశ్యతను పాటించారు. బ్రాహ్మణవాదుల ఆర్థిక దోపిడివల్లే అస్పృశ్యులకు భూమిలేకుండా పోయింది. శూద్ర భూస్వాములు బ్రాహ్మణవాదాన్ని పోషించేవారిగా మారడానికి కారణం బ్రాహ్మణుల పొలాలను వారు సాగుచేయడం, కొంత కాలానికి ఆ పొలాన్ని వారే సొంతం చేసుకోవడం, ఇదంతా ఒక క్రమంలో సాగుతూ వచ్చింది. బ్రాహ్మణుల దోపిడీని బౌద్ధులు కొంతవరకు అరికట్టారు. బౌద్ధులకు కూడా విపరీతంగా దానాలు వచ్చాయి. అయితే ఆ దానాలను వారు చైత్యాల పోషణకి, బౌద్ధకట్టడాలకి ఉపయోగించారు. అసలు దానం అనేదాన్ని ఎక్కువ ప్రోత్సహించిన వారు బ్రాహ్మణులు. బ్రాహ్మణవాదం దాన స్వీకరణకు ఎక్కువ ప్రచారం ఇచ్చింది. ఒక దశలో బ్రాహ్మణులు రాజులవడానికి కారణం క్షత్రియులే, వారు చేసిన విపరీతమైన దానాలు, వరాలే. 'బ్రహ్మదేయ' అనే పేరు కల్గినటువంటి ఈ దానాలను కేవలం బ్రాహ్మణులే గైకొనేవారు.

## నేలబిడ్డలపై బ్రాహ్మణులకు ద్వేషం

బ్రాహ్మణులకు నేలబిడ్డలైన దళితులపైన వున్న కక్షకార్పణ్యాలు ఆనాటి నుండి ఈ నాటికీ కొనసాగుతున్నాయి. కృషి ద్వారా వ్యవసాయం ఆవిర్భవిస్తుంది. ఈ విషయాన్ని పాణిని, కాచ్చాయనులు, పతంజలి ధృవీకరించారు. వ్యవసాయంలో విత్తనాలు, పశువులు, మానవశ్రమ చాలా ముఖ్యమైనవి. వీటితో ప్రత్యక్ష సంబంధం వున్న భూమిపుత్రులను దూరంగా వుంచారు. ఆర్యరాజుల విస్తరణలో భాగంగా దశరథుడు రాజ్యమేలు తున్నపుడు ఈ బానిసవ్యవస్థకు పునాదులు పడ్డాయని శరద్‌పాటిల్ తన 'దాసా-శూద్ర స్లేవరీ' అనే గ్రంథంలో తెలిపారు:

"But, still Dasaratha complied with the wish of his favourite queen brought from the matrilineal Kekaya country by paying the bride-price of rajya - s'ulka and banished Rama from the kingdom for fourteen years in order to instal her son Bharata on the throne. Walter Ruben explains this radical turn as a conflict between Dasaratha, the upholder of the primitive tribal democracy, and Dasaratha, the despotic ruler of the rising slave state." [169]

169. Ibid, Page: 68.

గిరిజన జాతుల్ని అస్పృశ్యులుగా, బానిసలుగా మార్చడం, వారిని అధీనుల్ని చేసి తమ సేవలకు వాడుకోవడం ప్రధానంగా రామాయణ కాలంలో జరిగిందని శరద్‌పాటిల్ సిద్ధాంతీకరించారు. భారత మూలజాతుల మీద తీవ్రమైనట్టువంటి అణచివేతకు వీరు ఆ యుద్ధశక్తుల్ని, మోసపూరితమైన యుద్ధ ప్రక్రియల్ని ఉపయుక్తం చేశారు. బ్రాహ్మణ ఋషులు రక్తకాంక్షులైన క్షత్రియుల్ని తమ చేతుల్లో పెట్టుకొని మూలజాతుల మీద తీవ్రమైన దాడులు చేశారు.

## ఆనాటి నుండి ఈనాటికీ బ్రాహ్మణుల దోపిడీ

మానవతారహితమైన వాదనను బ్రాహ్మణులు చేశారు. ప్రధానంగా రాజసూయ యాగాల్ని, అశ్వమేధ యాగాల్ని తమ అర్థికాభివృద్ధికోసం ఎగదోలారు. ఈ యాగాల్లో బంగారం, వెండి, వస్త్రాలు, భోజన పదార్థాలను, మొదలైనవన్నిటినీ తమ హక్కుగా రాజుల దగ్గర నుండి బ్రాహ్మణులు పొందేవారు. ఇప్పటికీ పెండ్లిళ్లలో, మరణాల్లో బ్రాహ్మణులు ఇచ్చిన పట్టీ ప్రకారమే పదార్థాలు సమకూర్చవలసి వుంది. బ్రాహ్మణులు తమ ఆధిపత్యానికి ప్రధానంగా ఆర్థిక భూమికనే ఎంచుకున్నారు. శ్రమరహితంగా తాము జీవించడం కోసం కాలానుగుణంగా అనేక దోపిడీ ప్రక్రియల్ని వారు కొనసాగించారు. ఈ విషయంలో అంబేద్కర్ చేసిన పరిశోధనలు సత్యనిర్ధారితమైనవి. బ్రాహ్మణ జీవన విధానం మీద అంబేద్కర్ చేసిన నిర్ణయాలు చారిత్రక పరిణామాలను సంతరించుకోవడానికి కారణం ఆయన నిశిత పరిశీలనే. త్రిమూర్తులను కూడా తమకు బానిసలుగా చిత్రించుకొన్న బ్రాహ్మణులు రాజకీయ ఆధిపత్యం కోసమే ఈ వైరుధ్యాలను సృష్టించి, పెంచి పోషించారని అంబేద్కర్ ఇలా చెప్పారు:

"బ్రాహ్మణులు మొదట త్రిమూర్తులను ఎందుకు వదిలేశారు? ఆ దేవుళ్లను తిరస్కరించ వలసినంత ఒత్తిడి వారి మీద వచ్చిన సూచన ఏదీలేదు. అది లాభాపేక్షవల్లనా? లేక ధనాపేక్షవల్లనా?

రెండో ప్రశ్న ఏమిటంటే ఈ ముగ్గురు దేవుళ్ల బ్రాహ్మణ భక్తులూ 'తాము జీవించాలి ఇతరులను జీవించనివ్వాలి' అనే సూత్రాన్ని పాటించటం ఎందుకు మొదలు పెట్టారు? ఒక శాఖ మరొక శాఖను నిర్మూలించాలని ఎందుకు అనుకున్నారు? చెప్పుకోతగ్గ సైద్ధాంతిక విభేదం నిజానికి ఈ శాఖల మధ్య ఏదీలేదు. వారి (మత) ధర్మాలూ, విశ్వనిర్మాణ దృక్పథమూ, తాత్విక దృష్టీ అన్నీ ఒకటే. ఇదంతా ఆలోచిస్తే ఈ చిక్కుముడి మరీ జటిలమై పోతున్నది. శాఖాపరమైన ఈ కొట్లాట రాజకీయ

మైనదా? మతాన్ని బ్రాహ్మణులు రాజకీయం చేయాలనుకున్నారా? లేకపోతే ఈ పోట్లాటకు సంజాయిషీ ఏమిటి?"[170]

బ్రాహ్మణులు దేవుళ్ళ మధ్య కూడా వైరుధ్యాలు సృష్టించి మతద్వేషాన్ని పెంచారు. ఈనాటికీ భారతరాజకీయాల్లో అంతర్గతంగా వారి పట్టు తగ్గలేదు. రాజకీయాల్లో బ్రాహ్మణుల పట్టుపై అంబేద్కర్ ఇలా వాఖ్యానించారు:

"అంతే కాదు, తక్కిన హిందువులందరి నుండి కూడా గొప్ప పూజలందు కొంటున్న మేధావి వర్గం ఈ బ్రాహ్మణులే. బ్రాహ్మణులు భూదేవతలని హిందువుల కందరికీ బోధించారు. బ్రాహ్మణులు మాత్రమే గురువులుగా ఉండాలని హిందువుల కందరికీ చెప్పారు. 'వర్ణానాం బ్రాహ్మణో గురుః'

'ప్రత్యేకంగా పేర్కొనబడని ధర్మసూత్రాల విషయంలో ఏమి చెయ్యాలి? వాటి నెలా తెలిసికోవాలి? అని సంశయం వచ్చినప్పుడు నైష్టికులైన బ్రాహ్మణులు ఏది చెప్పితే దానినే న్యాయబద్ధమైన ధర్మంగా స్వీకరించాలి' అని మనువు అన్నాడు.

అనామ్నాతేషు ధర్మేషు కథం స్యాదితి చేద్భవేత్
యం శిష్టా బ్రాహ్మణా బ్రూయుః సధర్మః స్యాదశంకితః

అటువంటి మేధావి వర్గం - తక్కిన సమాజాన్నంతా తన గుప్పిటిలో పెట్టుకొని ఉన్న మేధావి వర్గం - కుల సంస్కరణలకు వ్యతిరేకమై ఉండగా, కులవ్యవస్థను నిర్మూలించే ఉద్యమం ఫలప్రదం అయ్యే అవకాశాలు చాలా తక్కువ అని నా అభిప్రాయం."[171]

## ప్రజాస్వామ్య నీతి - బౌద్ధం

అంబేద్కర్ గాంధీకి ఇచ్చిన సమాధానమే మొత్తం హిందూ సమాజానికి ఆయన ఇచ్చిన సమాధానంగా మనం తీసుకోవచ్చు. కాంగ్రెస్ హృదయంలో వున్న హిందూ మనస్తత్వం కులసమాజాన్ని పెంచి పోషించింది. నిజానికి భారతదేశ ప్రజాస్వామ్యం బౌద్ధధర్మం, సంస్కృతుల ప్రతిఫలం. మనిషిని ప్రేమించాలనే, ప్రతిభను, సంఘాన్ని గౌరవించాలనే మానవతా నీతి బౌద్ధంలో ప్రతిఫలించింది. అందుకే అంబేద్కర్ బౌద్ధాన్ని ముందుకు తెచ్చారు. ఇవ్వాళ భారతదేశంలో అశోకచక్రంతో పాటు బౌద్ధధర్మం

170. హిందూ మతంలో చిక్కుముడులు, త్రిమూర్తి చిక్కుముడి, అనుబంధం:3, డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు - ప్రసంగాలు, సంపుటం-4, పేజి: 201.
171. కులనిర్మూలన, డా॥బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు-ప్రసంగాలు, సంపుటం-1, పేజి: 94.

ప్రభుత్వధర్మంగా వున్నట్లైతే సమాజంలో నిజమైన ప్రజాస్వామ్యం పండి వుండేది. కుల ప్రాంతీయ తత్వాలు అడుగంటేవి. బౌద్ధ తాత్వికపీఠాల్లో కూడా బ్రాహ్మణ ఆధిపత్యానికి ప్రయత్నం జరిగినపుడు, బౌద్ధ ఆశ్రమాల్లో కూడా బ్రాహ్మణులు వర్ణతత్వాన్ని ప్రవేశ పెట్టాలనుకున్నపుడు బుద్ధుడు వారిని ప్రక్కన పెట్టి భిక్షువుల కులం, అర్హత, వయస్సు బట్టి కాక వారి దీక్షా కాలాన్ని బట్టి, నిబద్ధతను బట్టి వారికి ఆహారం, నీరు, నివాసం కల్పించమని చెప్పారు:

"It is this usage that was adopted by Buddha for his monastic order. In the Paccupanna-vatthu of the Tittira Jataka (37) Buddha asked his assembled fraternity - 'O bhikkhus! who should get priority in receiving seat, water and food? Some replied, 'One who hails from a Khattiya clan': others said, 'One hailing from a Brahmin clan; still others opined, 'one coming from a Gahapati clan; then alternatives of bhikkhus possessing various kinds of attainments and qualifications were put forward. Rejecting all these alternatives Buddha declared that only a bhikkhu initiated earlier should be served with seat, water, and food by those initiated later. Worldly age was not taken into consideration in Buddha's monastic order. A bhikkhu was born when he renounced the world and hence his 'other wordly' age was calculated on the basis of taking his 'second birth' as the starting point." [172]

## బౌద్ధం - కులనిర్మూలన

బౌద్ధసంస్కృతిలో కులతత్వాన్ని రూపుమాపాలని బుద్ధుడు ఆచరణాత్మకంగా ప్రయత్నం చేశాడు. దీనికి ఆయన ఎంతో ప్రతిఘటనను ఎదుర్కొన్నా తన సిద్ధాంతాల ద్వారా కొందరు బ్రాహ్మణులను కూడా మార్చగలిగాడు. మనిషి గీటురాయిగా బుద్ధుడు చేసిన తాత్వికచర్చలో ఆయన విజయం పొందుతూనే వెళ్ళాడు. వైదికవాదాన్ని బోధ ద్వారానే కాక ఆచరణ ద్వారా కూడా ఆయన ఎదుర్కున్నాడు. అందుకే బౌద్ధ ధర్మం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ప్రపంచాన్ని పునర్నిర్మించడం అని చెప్పాడు. మనిషి, సమాజానికి వుండే అంతస్సంబంధాన్ని బౌద్ధం ఒక తాత్వికచర్చగా కొనసాగించింది. మనిషి వస్తుతహా కరుణశీలి, ఆ కరుణని ఉద్దీప్తం చేయడం ప్రవక్త బాధ్యత. బౌద్ధం దేశంలో పరిఢవిల్లిన తర్వాత ఆస్తి సంబంధాల్లో చాలా మార్పులు వచ్చాయి. భావజాల రంగంలోవున్న పరిణామశక్తిని బౌద్ధం చాటి చెప్పింది.

172. Dasa-Sudra Slavery, Sharad Patil, Page: 85.

## దక్షిణాపథం - విశిష్టత

నిజానికి ఋగ్వేదకాలానికి దక్షిణాపథం గురించి ఆర్యబ్రాహ్మణులకు పరిజ్ఞానం లేదు. దేశ బహిష్కృతుల్ని పంపే భూములుగానే వారు దక్షిణాపథాన్ని గుర్తించారు. వాళ్లు దక్షిణాపథం వచ్చే నాటికి ఇక్కడ వర్ణతత్వం లేదు. ఈ విషయాన్ని 'ఆంధ్రుల చరిత్ర'లో బి.యస్.యల్ హనుమంతరావు గారు ఇలా వివరించారు:

"ఆర్యులు మధ్యదేశం వారి కార్యక్రమాలకు కేంద్రమైన తరువాతనే దక్షిణదేశాక్రమణపై వారు శ్రద్ధవహించినారు. అయినా చాలకాలం వరకు వింధ్యాద్రులే ఆర్యావర్తానికి సరిహద్దుగా ఉండేవి. 'ఆ సముద్రాత్తువై పూర్వాదా సముద్రాత్తు పశ్చిమా తయోరేవాంత రంగిర్యో ఆర్యావర్తం విదుర్బుధాః' అనీ 'తంమ్లేచ్ఛ విషయం ప్రాహుదార్యావర్తాదనన్తరమ్' అనీ సూత్రకారులు నిర్వచించినారు. అయితే బ్రాహ్మణాల కాలంనుండి దక్షిణాపథం ఔత్తరాహుల దృష్టి నెక్కువగా ఆకర్షించింది. ఐతరేయ బ్రాహ్మణం (క్రీ.పూ. 800) విదర్భ రాజ్యాన్ని, విదర్భేశుడు భీముని పేర్కొంటున్నది. వారి రాజ్యాలలో మిక్కిలి దాక్షిణాత్య రాజ్యమైన విదర్భ దక్షిణాపథంలో ఔత్తరాహుల విస్తరణకు కేంద్రంగా ఉపకరించింది; అదే బ్రాహ్మణంలోని శునస్సేఫదేవరాతుని కథ ఆర్యావర్తం సరిహద్దుల్లో నివసిస్తున్న ఆంధ్ర, శబర, మూతిబ, పుళింద, పుండ్ర తెగలతో పరిచయాన్నే గాక వారు దక్షిణంగా వలస రావడాన్ని సూచిస్తున్నది. క్రీ.పూ. 600 సం॥ ప్రాంతం వాడైన వయ్యాకరణి పాణిని తన 'అష్టాధ్యాయి'లో దక్షిణాపథంలోని కళింగ, అశ్మక రాజ్యాలను పేర్కొన్నాడు." [173]

## స్మృతులు పేర్కొన్న దక్షిణాపథ చాతుర్వర్ణేతరులు

ఆర్యులు ప్రవేశించే వరకు దక్షిణాపథం వర్ణతత్వానికి దూరంగా వుందనేది స్పష్టమైన విషయం. ఆర్యగ్రంథాల్లో ద్రావిడుల్ని, దాసుల్ని అవర్ణులుగా పేర్కొనడం వలన దక్షిణాది జాతులలో మనుస్మృతి, నారదస్మృతి పేర్కొన్న చాతుర్వర్ణేతరులు: 1. ఆంధ్ర (Andhra) (మనుస్మృతి), 2.అంబష్ట (Ambashtha) (మనుస్మృతి), 3. అభీర (Abhira) (మనుస్మృతి), 4. అయోగవా (Ayogava) (మనుస్మృతి), 5. ఆహింధిక (Ahindika) (వికానస), 6.ఉగ్ర (Ugra) (వికానస), 7.అంత్యావాస ఇన్ (Antavasayin or Antyavasayın) (యాజ్ఞవల్క్యస్మృతి), 8.ఉద్బంథక Udbondhaka (మనుస్మృతి), 9. కటకార (Katakara), 10. కరన

173. ఆంధ్రుల చరిత్ర, బి.యస్.యల్.హనుమంతరావు, పేజి: 31.

(యాజ్ఞవల్క్యస్మృతి) (Karana), 11. కర్మర (మనుస్మృతి) (Karmara), 12. కరవార (మనుస్మృతి) (Karavara), 13. కారుష (మనుస్మృతి) (Karusha), 14.కిరాట (మనుస్మృతి) (Kirata), 15. కాంభోజ (మనుస్మృతి) (Kamboja), 16. కామస్యకార (నారదస్మృతి) (Kamsyakara), 17.ఓడ్రా (Odra) (మనుస్మృతి) 18. కుక్కుత (మనుస్మృతి) (Kukkuta), 19.కుంద(మనుస్మృతి) (Kunda) 20. కుంభకరా (మనుస్మృతి) (Kumbhakara), 21. కృత (యాజ్ఞవల్క్యస్మృతి) (Krita), 22. కైవర్త (మనుస్మృతి) (Kaivarta), 23. క్షత్తా (మనుస్మృతి) (Kshatta), 24. కనక (మనుస్మృతి) (Kanaka), 25. కాస (Khasa Or Khasa), 26. గోజ (Goja), 27. గొలక (Golaka), 28. చక్రి (Chakri ), 29. చర్మకార (Charmakara), 30. చాక్రిక (Chakrika), 31. చండాల (Chandala), 32. చినా (China), 33. చుంచు (Chunchu), 34. చూచుక (Chuchuka), 35. చైలనిర్నేజక (Chailanirnejaka), 36. ఫల్లా (Fhalla), 37. డోంబా (Domba), 38. తక్షణ్ (Takshan), 39. తంతువాయ (Tantuvaya), 40. తామ్రోపజీవిన్ (Tamropajivin), 41. తున్నవాయ (Tunnavaya), 42. దర్దా (Darda), 43. దాస (Dasa), 44. ద్రావిడ (Dravida), 45. దిగ్వనా (Dhigvana), 46. ధీవరా (Dhivara), 47. నర్తక (Nartaka), 48. నాపితా (Napita), 49. నిషాద (Nishada), 50. నిచ్ఛివి (Nichchhivi), 51. నట (Nata), 52. పహ్లవ(Pahlava), 53. పాండుసోపకా (Pandusopaka), 54. పరదా (Parada), 55. పార్శవా (Parsava), 56. పులింద (Pulinda), 57. పుల్కస్వ (Pulkasva), 58. పుష్కర (Pushkara), 59. పుష్పధ (Pushpadha), 60. పౌండ్రక (Paundraka or Paundra), 61. భటా (Bhata), 62. భీషక్ (Bhishak), 63. బృజకాంతక (Bhrujakantaka), 64. బ్రిజ్జకాన్తా (Bhrijjakantha), 65. మద్గు (Madgu), 66. మనికర (Manikara), 67. మత్స్యబంధక (Matsyabandhaka), 68. మల్లా (Malla), 69. మాగధ (Magadha), 70. మార్గవా (Margava), 71. మలాకార (Malakara or Malika), 72. మాహిష్య (Mahishya), 73. ముర్ధవాసిక్తా (Murdhavasikta), 74. మేద (Meda), 75. మైత్ర (Maitra), 76. మైత్రేయక (Maitreyaka), 77. రావణ (Ravana), 78. రంగవతరిన్ (Rangavatarin), 79. రజక (Rajaka), 80. రంజక (Ranjaka), 81. రథకార (Rathakara), 82. లోహకార (Lohakara), 83. వ్రాత (Varata), 84. వాతధన (Vatadhana), 85. విజన్మాన్ (Vijanman), 86. వేన(వైన) (Vena or

Vaina), 87. వెనుక (Venuka), 88. వైదేహిక (Vaidehika), 89. వ్యాధ (Vyadha), 90. శక (Saka), 91. శూలిక (Sulika), 92. శైలిక (Sailusha), 93. శైఖ (Saikha), 94. శౌండిక (Saundika), 95. శ్వపచ లేదా స్వపాక (Svapacha or Svapaka), 96. శైవత (Saivata), 97. సుధాన్వచార్య (Sudhanvacharya), 98. సువర్ణ (Suvarna), 99. సువర్ణకార లేదా సౌవర్ణిక లేదా హేమకార (Suvarnakara or Sauvarnika or Hemekara), 100. సూచక (Suchaka), 101. సూచిక లేదా సౌచిక లేదా సూచి (Suchika or Sauchika or Suchi), 102. సుత (Suta), 103. సునిక లేదా సౌనిక (Sunika or saunika), 104. సైరింధ్ర (Sairindhra), 105. సోపక (Sopaka), 106. అశ్విక (Asvika), 107. గర్ధిభిల్, తురుష్క మరియు ముండా (Gardbhil, Turushka and Munda), 108. కైంకిల (Kainkila), 109. వ్రత్య (Vratya).

## సంకర వర్ణం స్మృతుల సృష్టి

అనులోమ, విలోమ పద్ధతులలో పై వర్ణాల పురుషులు క్రింద వర్ణాల స్త్రీలతో కలవడం, క్రింద వర్ణాల పురుషులు పై వర్ణాల స్త్రీలతో కలవడం వలన సంకరజాతులు ఏర్పడినట్లు స్మృతులు చెబుతున్నాయి. వారి ఉద్దేశ్యంలో చాతుర్వర్ణాలు సంకరం కాకూడదని, ఒకవేళ సంకరం అయితే అందువల్ల పుట్టిన సంతానం నీచకులస్థులని అలా వేల సంఖ్యలో కులాలను పెంచుతూ వెళ్లారు. దాని వలన సమాజంలో అసలు వర్ణాలు నాలుగు, వాటివల్ల వేలాది వర్ణాలు ఏర్పడినాయి. ఈ కులాల మధ్య మళ్లీ స్త్రీ పురుష సంబంధాలను బట్టి మళ్ళీ కొత్త కులాల ఆవిర్భావం, వాటికి ప్రత్యేక నిబంధనలు. ఇలా సమాజాన్ని చీల్చుకుంటూ వెళ్ళారు. నిజానికి ఈ ప్రక్రియ అశాస్త్రీయమైందే కాక భారతదేశం ఈనాడు సామాజిక ఆర్థిక రంగాల్లో వెనుకబడి వుండటానికి కారణం పూర్తిగా ఈ కులాల సృష్టే. డా॥బి.ఆర్.అంబేద్కర్ సామాజికశాస్త్ర రంగంలో పరిశోధన జరిపి ఈ కులాల అశాస్త్రీయతను చాటి చెప్పేవరకు వాటిపైన పూర్తి నమ్మకాన్ని కింది కులాలు కూడా కల్గివుండటం, వారిపై విధించిన నిబంధనల్ని తూచా తప్పకుండా పాటించడం సాధారణమై పోయింది. ఈ నమ్మకాలన్నిటికి మూలభూతమైన హిందూ ధార్మిక వ్యవస్థ మీద అంబేద్కర్ రాజీలేని యుద్ధం చేశారు.

## అంబేద్కర్ పరిశోధనలో కులం

అంబేద్కర్ ప్రారంభించిన సామాజిక ఉద్యమాల ప్రభావమే నేటికీ భారతీయ రాజకీయ వ్యవస్థను నిలదీసి, నడిపిస్తోందని ప్రసిద్ధ పరిశోధకుడు నికొలస్ బి. డిర్క్స్

తన 'క్యాస్ట్ ఆఫ్ మైండ్'లో విశ్లేషణాత్మకంగా పేర్కొన్నారు. భారతదేశంలో ఉద్యమం అనేది ఏదైనా అది కులాన్ని, కులతత్వాన్ని వ్యతిరేకించకుండా జరిగినట్లైతే తప్పకుండా ఆ ఉద్యమాన్ని కులం మింగేస్తుంది. ఇది చరిత్ర మనకు చెప్తున్న సత్యం. కొన్ని వేల సంవత్సరాలు అస్పృశ్యులు అనుభవించిన మూగవేదనని అంబేడ్కర్ బయటికి తీసుకొచ్చారు. ఆ తరువాత కులం, కులతత్వం బద్దలు అవడం ప్రారంభమైంది. హిందూ సామాజికశాస్త్రాల పునాది అంబేడ్కర్ రాకతో కకావికలమైంది. కులం ఆవిర్భావమే తప్పని ఆయన ఛాలెంజ్ చేశారు. కులం మీద లోతైన పరిశోధన చేసి, దాని క్రూరత్వాన్ని చూపించింది అంబేడ్కర్ ఒక్కడే. భారత కమ్యూనిస్టులు కులాన్ని పరిగణించటానికి నిరాకరించినపుడు కులం ప్రాధాన్యతని సామాజిక రాజకీయ రంగాల్లోనే కాక తాత్విక రంగంలో కూడా నిరూపించి ఆర్థికరంగంలో బ్రాహ్మణవాద దోపిడికి కులం ఎలా బహుగా తోడ్పడిందో ఆయన స్పష్టంగా చూపించారు. బ్రాహ్మణులు శ్రమ నుండి కాక దానదక్షిణల నుంచి జీవించడానికి ఒక కార్యాచరణను ఏర్పరచిన ధర్మశాస్త్ర పద్ధతిని అంబేడ్కర్ బయటపెట్టారు. భారతదేశ సామాజిక చరిత్రకారులందరు ఈ విషయాన్ని ధృవీకరించారు. రొమిలాథాపర్ 'ఏన్సియంట్ ఇండియన్ సోషల్ హిస్టరీ' అనే గ్రంథంలో పి. వి. కేన్ రాసిన 'హిస్టరీ ఆఫ్ ధర్మశాస్త్ర' ఆధారంగా ఇలా విశ్లేషించారు:

"The earliest literary sources refer to the giving of dana, daksina, etc. to priests and Brahmans. The occasions for making these gifts are mentioned and there is generally an itemization of the objects considered appropriate for each occasion. Gradually gift-giving ceased to be something arbitrary and became systemised. This is evident from the discussion in some of the smrti literature on the elements and aspects involved in the concept of dana. Reference is made to six distinct elements and these include the data (donor), the pratigrahita (recipient), sraddha, the appropriateness of the gift, and the place and the time, for making gift. Gift-giving gradually evolved its own rules and requirements and can therefore be examined as an important aspect of the social and economic life of the early period." [174]

("తొలిసాహిత్య ఆధారాలు దానదక్షిణలన్నీ పురోహితులకు, బ్రాహ్మణులకే వెళ్లాయని చెబుతున్నాయి. ఈ బహుమతులు ఇచ్చిన సందర్భాలలో, ప్రతి సందర్భానికీ

174. Ancient Indian Social History Some Interpretations, Romila Thapar, Ancient Indian Social History, Page: 105.

ఏ వస్తువును దానం ఇవ్వాలో తెలిపే వివరాలను కూడా తెలుపుతున్నాయి. చివరకు ఈ దానం ఇవ్వడం అనేది ఒక తప్పనిసరి వ్యవస్థగా మారిపోయింది. 'దానం' అనే సిద్ధాంతం గూర్చి స్మృతులలో జరిగిన చర్చ ఈ విషయాన్ని నిర్ధారిస్తుంది. 'దానం'కు ఉండవలసిన లక్షణాల గురించి వివరంగా ఈ గ్రంథాలలో చర్చించారు. 'దానం'కు ఆరు గుణాలు ఉండాలని వాటిలో దాత (దానం ఇచ్చేవాడు), ప్రతిగ్రహీత (దానం తీసుకునేవాడు), శ్రద్ధ (ఏ వస్తువు దానం ఇవ్వాలి), కాలం, సమయం వంటి అంశాలు వున్నాయి. దానం ఇవ్వడం అనే ప్రక్రియ నెమ్మదిగా తనదైన విధివిధానాలను రూపొందించుకుంది. కనుక ఈ ప్రక్రియను ప్రాచీన కాలంలోని సామాజిక ఆర్థిక వ్యవస్థలో కీలకమైన అంశంగా మనం పరిగణించాలి.")

హిందూ ధర్మశాస్త్రాల్లో నాలుగు వంతులు బ్రాహ్మణులు పొందే దానధర్మాల గురించే రాయబడి వుంది. అంతేకాక, దానం వల్ల వచ్చే ముక్తి, మోక్షం గురించిన వర్ణన, వాటిని నమ్మించడం అనే అంశాలు పూర్తిగా ఆక్రమించుకున్నాయి. బ్రాహ్మణులు క్షత్రియుల్ని కూడా తమ అధీనంలో పెట్టుకొని, ఎదిరించిన క్షత్రియులందరిని మానసికంగా హింసించి, వర్ణ తత్వానికి భిన్నంగా నడిచిన వారందరిపై దుష్ప్రచారం కొనసాగించి, వారిని హతమార్చి, మిగిలిన వారిని శూద్రవర్ణంగా దిగజార్చే వరకు నిద్రపోలేదు. అయితే బ్రాహ్మణులను ఎదిరించి పోరాడిన క్షత్రియుల చరిత్ర కూడా మనకు ఉత్తేజాన్ని కలిగిస్తుంది.

## ఛత్రపతి సాహు మహారాజ్ - క్షత్రియుల్లో సంస్కృతి

అంబేద్కర్‌ని ఉత్తేజపర్చిన చారిత్రక పురుషుల్లో శివాజి నుంచి సాహు మహారాజ్ వరకు అనేక మంది వున్నారు. ఛత్రపతి సాహు మహారాజ్ అంబేద్కర్‌ని ఉత్తేజపరచిన వారిలో ముఖ్యులు. అంతేకాదు, సాహు మహారాజే స్వయంగా ఉద్యమకారులు. చరిత్రలో దక్షిణ భారతదేశంలో కొల్హాపూర్‌కి ఒక ప్రత్యేక స్థానం వుంది. ఆ రాజ్య సాంస్కృతిక మత చరిత్ర మనకు అనేక పాఠాలను బోధిస్తుంది. అశోకుని తరువాత అత్యుత్తమ పరిపాలకుడిగా కీర్తి పొందిన శివాజి కొల్హాపూర్‌ని పాలించాడు. 1818 నుంచి ఆ రాజ్యం చరిత్రలో ఒక నూత్న అధ్యాయాన్ని సృష్టించింది. కొల్హాపూర్ చారిత్రక ప్రాశస్త్యం మరాఠా దేశంలో రాజకీయ సామాజిక పరిణామాలకు కేంద్రమైంది. 20వ శతాబ్దంలో సామాజిక సాంస్కృతిక కళా నాటక రంగాలకు కూడా గొప్ప గుర్తింపు తెచ్చింది ఆ నగరం. అందుకే దీన్ని 'కళాపూర్' అని కూడా అన్నారు. కొలహా అంటే మరాఠీలో 'తోడేలు' అని అర్థం. కొలహరా అంటే మరాఠీలో 'కుమ్మరి' అని కూడా అర్థం.

కుండలు చేయువారు నివసించు ప్రాంతం అని మరో అర్థం. కొన్ని కథల్లో కొలహాసూరుడు ఈ రాజ్యాన్ని పాలించాడని, కర్వీరుడు అనే వాడ్ని మహాలక్ష్మి దేవత చంపేసిందని, ఇది అనార్యుల ప్రాంతమని చెప్తారు. ఆర్యుల కంటె, ద్రవిడుల కంటె ముందే కొల్లాలు ఇక్కడ నివసించారని, వీరు ప్రాచీన భారతీయులనేది చారిత్రక కథనం.

క్రూరుడైన ఔరంగజేబు ఆ రాజ్యాన్ని ఆక్రమించి శివాజి కుమారుడు శంబాజీని చంపేస్తాడు. శంబాజీ భార్య, అతని కుమారుడు కొల్హాపూర్ రాజ్యపాలనను చేపడతారు. వీళ్లు మరలా కొల్హాపూర్‌ని తమ సొంతం చేసుకొన్నారు. ఆ యుద్ధాన్ని ధనంజయకీర్ ఇలా వర్ణించారు:

"The Maratha generals, Santaji Ghorpade and Dhanaji Jadhav and statesmen Prahlad Niraji, Khando Ballal and Ramachandrapant Amartya, all gloriously fought against Aurangzeb under Rajaram, younger son of Shivaji, for the independence of the Marathas. After Rajaram's death in March 1700, his twenty-five year old widow Maharani Tarabai took up the cause. She organized the Maratha chieftains and their armies and inspired them with courage, heroism and patriotism to repel the attacks which the mighty army of Aurangzeb had successively launched on them for twenty-three years. Thus by her action and deeds, she proved to be an outstanding administrator and a heroic commander. Under her dynamic leadership the Marathas regained their prestige and power, striking terror into the hearts of the Moghul forces. She was aptly called an angry goddess and a great destroyer. Aurangzed eventually became depressed, disappointed and frustrated and laid his bones at Ahmednagar. Maharani Tarabai with her brave generals proved to be the saviour of the Maratha kingdom." [175]

("శివాజి చిన్న కుమారుడు రాజారాం నేతృత్వంలో మరాఠా యోధులు శాంతాజీ ఘోర్పడే, ధానాజీ జాదవ్, రాజకీయస్రష్టలు ప్రహ్లాద్ నిరాజి, ఖండో బల్లాల్, రామచంద్రపంత్ అమర్త్య మొదలైనవారు మరాఠా సాతంత్ర్యం కోసం ఔరంగజేబుకు వ్యతిరేకంగా పోరాడారు. మార్చి 1700లో రాజారాం చనిపోయాక కూడా మరాఠాల పోరాటం కొనసాగింది. రాజారాం భార్య పాతికేళ్ళ మహారాణి తారాబాయి మరాఠా యుద్ధానికి నేతృత్వం వహించింది. దాదాపు 23 సంవత్సరాలు ఆమె ఇచ్చిన స్ఫూర్తితో, రగిలించిన దేశభక్తితో మరాఠా వీరులందరూ, వారి సైన్యాలతో పోరాటం చేశారు.

175. Shahu Chhatrapati, A Royal Revolutionary, Dhananjay Keer, Page: 2.

ఆమె ఒక గొప్ప యుద్ధనీతికర్త, పాలనాదక్షురాలు, వ్యూహ రచయిత్రి. మొగల్ సామ్రాజ్య మహానాయకుడు ఔరంగజేబును గడగడలాడించి తిరిగి తమ సామ్రాజ్యాన్ని ఆమె దక్కించుకుంది. ఆమెను 'ఉగ్రదేవత' అనీ 'మహా విధ్వంసకారి' అనీ ప్రజలు కొలిచేవారు. ఔరంగజేబు నిస్పృహతో అహ్మదాబాద్‌లోనే చనిపోయాడు. ఆ విధంగా మహారాణి తారాబాయి తన సాహసవంతులైన సేనాధిపతులతో మరాఠా రాజ్య రక్షకురాలిగా చరిత్రలో నిల్చింది.")

## అంబేడ్కర్ రక్షకుడు సాహు

అనేక పరిణామాల తర్వాత ఛత్రపతి వంశంలో చివరివాడైన సాహు ఇంగ్లీషు చదువుల వల్ల, సమాజంలో వచ్చిన పరిణామాల వల్ల ఒక సంస్కర్త రూపాన్ని సంతరించుకొన్నారు. భారతజాతి చరిత్రను ఆయన ఒక ముఖ్య మలుపు తిప్పారు. డా॥బి.ఆర్.అంబేడ్కర్‌కి ఆదర్శకుడు అయ్యారు. 'మూక్‌నాయక్' పత్రిక ద్వారా ఎంతో చైతన్యం తీసుకురావచ్చని సాహు మహరాజ్ భావించి ఆ పత్రిక ప్రచురణకు ఎంతో సహకారాన్ని అందించారు. సాహు మహరాజ్ 1920 మార్చి 22న అంబేడ్కర్ అధ్యక్షత వహించిన ఒక చారిత్రాత్మక సభలో మాట్లాడారు. ఆయన తన ఉత్తేజకరమైన ఉపన్యాసంలో దళితుల సమస్యల్ని ఎన్నో చర్చించారు. 'అస్పృశ్యతను అనుభవించడం కంటే భారతదేశంలో మరొక శాపం లేదు' అని అన్నారు. 'అంబేడ్కర్ వంటి నాయకులు ఈనాటి సమాజానికి అవసరం' అన్నారు. 'కాంగ్రెస్ నాయకుల్లో మోసపూరితమైన వాళ్ళు ఎక్కువ మంది వున్నారు,' ఏది చెప్తున్నాడో అది చేయగలిగిన వాడే నాయకుడు అవుతాడని అన్నారు. 'అస్పృశ్యుల్ని మానవులుగా పరగణించకుండా వారి ఓటును ఎలా కాంక్షిస్తున్నారు?' అని ఆయన కాంగ్రెస్‌ను అడిగారు.

## సాహు ప్రశంసలను అందుకున్న అంబేడ్కర్

అంబేడ్కర్ లాంటి మేథావులు, రాజకీయవేత్తలు, లాయర్లు అస్పృశ్యుల్లో నుంచి రావాలని సాహు పిలుపునిచ్చారు. ఈ సభలోనే సాహు అతి కీలకంగా అంబేడ్కర్‌పై భవిష్యత్ దర్శనం ప్రకటించారు:

**"Concluding his speech, Shahu said prophetically: 'You have found your saviour in Ambedkar. I am confident that he will break your shackles. Not only that a time will come when, so whispers my conscience, Ambedkar will shine as a front-rank leader of all-India fame and appeal."** [176]

("తన ఉపన్యాసాన్ని ముగిస్తూ సాహు మహరాజ్ తన భవిష్యవాణిని ఇలా వినిపించారు: 'అంబేడ్కర్‌లో మీ రక్షకుడిని మీరు కనుగొన్నారు. మీ దాస్య బంధనాలను

176. Ibid, Page: 401.

ఆయన ఛేదిస్తాడు అనే నమ్మకం నాకు వుంది. అంబేద్కర్‌లో అఖిల భారత స్థాయి అగ్రశ్రేణి నాయకుడిగా ప్రకాశించే కాలం వస్తుందని నా అంతరాత్మ చెబుతోంది.")

ముప్పది యేండ్లు నిండకముందే అంబేద్కర్‌కి ప్రజల్లోనే కాక సంస్కర్తల్లో కూడా గుర్తింపు వచ్చింది. కాంగ్రెస్ అనే మహాసముద్రంలో కొట్టుకు పోకుండా నిలబడటంలోనే అంబేద్కర్ యొక్క గొప్పతనం వుంది. అప్పటికి దళితుల్లో పెక్కురు కాంగ్రెస్ నాయకత్వాన్నే నమ్ముకున్నారు. కాంగ్రెస్‌పై విమర్శను కూడా వారు తట్టుకొనేవారు కాదు. ఆ సందర్భంలో అంబేద్కర్ దళితులను కాంగ్రెస్ ఎలా మోసగిస్తుందో నిర్భయంగా చెప్పగలిగారు. ఆయన విద్యను బట్టి, నిజాయితీని బట్టి దళితుల్లో మేథావులే కాక బ్రాహ్మణేతరుల్లో మేథావులు కూడా ఆయన మాటల్లోని సత్యాన్ని గ్రహిస్తూ వచ్చారు. ఆయన మొదట ప్రారంభించిన సాంస్కృతిక ఉద్యమం పత్రికా ప్రచురణకు సాహు మహరాజ్ చేసిన సహాయం మరువరానిది. అంబేద్కర్ ఉద్యమం ప్రారంభించే నాటికి భారతదేశంలో వున్న బ్రాహ్మణేతర ఉద్యమాలు, మరీముఖ్యంగా మహారాష్ట్రలో సాహు మహరాజ్ వంటి వారి ఔదార్యం వల్ల అభివృద్ధి చెందాయి. ప్రజాస్వామ్య పద్ధతుల్లో నడుస్తున్న అంబేద్కర్ ఉద్యమం దీర్ఘకాలికమైందిగా, ప్రజలను చైతన్యపరిచి సంఘటిత పర్చేదిగా ముందుకు నడిచింది.

## దళిత జాతులపై అంబేద్కర్ ప్రకటన

భారతదేశంలోని దళిత జాతులన్నిటినీ ఏకం చేస్తూ 1930 ఆగష్టులో ఒక అఖిల భారత మహాసభ జరిగింది. ఆ సభలో అంబేద్కర్ దళిత జాతుల విముక్తికి ఒక సుదీర్ఘ ప్రకటన చేశారు. ఆ సుదీర్ఘ ప్రకటన ఎంతో చారిత్రాత్మకమైంది. ఈనాటికీ ఆ ప్రకటన విలువ తరగనిది. ఆయన ఆవేదన, ఆయన చారిత్రక దృష్టి ఆ ప్రకటనలో అభివ్యక్తమయ్యాయి. ఈనాటికీ కాంగ్రెస్ మోజులో వున్న దళితులు ఈ క్రింది అంబేద్కర్ ప్రకటనను పునఃశ్చరణ చేయాల్సిన బాధ్యత వుంది:

## స్వాతంత్ర్యం వచ్చాక కులమృగాలతో పోరాడటం కష్టం

"ఈ దేశంలో ఆరు కోట్లకు పైగా, ఏడు కోట్లకు కొంత తక్కువగా అస్పృశ్యులనే వారు శాపగ్రస్తుల్లా అలమటిస్తున్నారు. ఇలాంటి శాపం, వేదన ప్రపంచంలో మరే దేశంలోనూ కానరాదు. మానవుడైన వాడికి లభించాల్సిన కనీస ప్రాథమిక హక్కులు, నాగరికతా సంస్కృతులు వారి కందలేదు. వారు బాగుపడేందుకు సమానావకాశాలు లేకపోవడంతో అట్టడుగు స్థాయిలో అలమటిస్తున్నారు. వీరుగాక మరికొన్ని కోట్ల ఆదిమతెగల ప్రజలు అడవుల్లో, కొండకోనల్లో నాగరికతా సంస్కృతులకు దూరంగా అర్ధనగ్నంగా సంచార జీవితాన్ని గడుపుతున్నారు.

దేశానికి స్వాతంత్ర్యం లభించేవరకు సాంఘిక సమస్యల జోలికెళ్ళరాదని కొందరంటున్నారు. తెలివైన వాడెవ్వడూ యీ వాదనకంగీకరించడు. ఏలాంటి అధికారం లేకుండానే దౌర్జన్యాలు సాగించే వారికి అధికారం సైతం తోడైతే యిక వారి దురాగతాలకు పట్టపగ్గాలుండవన్న విషయం తెలియకపోతే, తప్పక గ్రహించాలి. అధికారానికొచ్చాక తమంతట తాముగా వారికున్న అవకాశాలను వదులుకోరని ప్రతి ఒక్కరు తెలియకుంటే, తప్పక తెలుసుకోవాలి. ఒకసారి అధికారం దోపిడి శక్తుల హస్తగతమయ్యేందుకు నీవు తోడ్పడితే అ తరువాత నీ సాంఘిక సమస్యల పరిష్కారానికి గొప్ప విప్లవమే తేవాల్సి వుంటుంది.

ఈ కారణాల వల్ల నాకు తోచే క్షేమకరమైన మార్గం అధికారం ఒకరి నుండి మరొకరికి హస్తగతమయ్యే తరుణంలోనే మనకు ఆ అధికారంలో మన వాటా ఏర్పడాలి. అలా జరగాలంటే ముందుగా ప్రజా ప్రాతినిధ్య సభలన్నింటిలోను దళితులకు వారి జనాభా దామాషాతో వాటా భద్రపరచబడాలి. అలా జరిగినప్పుడు, అలా జరిగినట్లయితేనే అధికార వినియోగంలో మన స్థితి సురక్షితమై అభివృద్ధి సాధ్యమవుతుంది.

బ్రిటిష్‌వారు రాకపూర్వం నుండి మనం అస్పృశ్యులుగా జూడబడుతున్నాం. బ్రిటిష్ పాలనలో అస్పృశ్యతానివారణకు వారేమైన చేయగలిగారా? బ్రిటిష్‌వారు రాక పూర్వం వూరి బావుల్లో నీరు తోడుకోనిచ్చేవారు కాదు. బ్రిటిష్ పరిపాలనలో మనకా అవకాశం లభించిందా? బ్రిటిష్‌వారు రాకపూర్వం మనల్ని దేవాలయాల్లోనికి రానిచ్చేవారు గాదు. బ్రిటిష్ పాలనలో మనకా అవకాశం లభించిందా? బ్రిటిష్ వారు రాకపూర్వం మనల్ని పోలీసు శాఖలోకి తీసుకొనేవారు గాదు. బ్రిటీష్ పాలనలో మనకా అవకాశం లభించిందా? బ్రిటీష్‌వారు రాకపూర్వం సైన్యంలో మనకు ప్రవేశం లేదు. బ్రిటిష్ పాలనలో మనకా అవకాశం లభించిందా? సదస్యులారా! ఈ అన్ని ప్రశ్నలకు 'లేదు', అనే సమాధానము వస్తున్నది.

గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ అస్పృశ్యతను ఖండిస్తూ తీర్మానం జేసిన మాట వాస్తవమే. అయితే ఆ తీర్మానాన్ని కార్యరూపంలో పెట్టగలిగారా? కాంగ్రెస్‌లో చేరదలచిన ప్రతి ఒక్కడు విధిగా ఖద్దరు ధరించాలి అని ఆంక్ష బెట్టారే. అలాగే కాంగ్రెస్‌లో చేరదలచిన ప్రతి ఒక్కరు అస్పృశ్యత పాటించరాదనే షరతు ఎందుకు పెట్టలేకపోయారు? అలా చేయగలిగి వున్నట్టయితే అస్పృశ్యతా నివారణకు కాంగ్రెస్ ఎంతో జేయగలిగి వుండేది. అయితే యీ విషయంలో గాంధీ చేయగలిగిందేమిటి? ఎంతో పలుకుబడి, ప్రభావం, అవకాశాలున్నా గాంధీ ఆ పని ఎందుకు చేయలేకపోయాడు? ఖద్దరు వడికే కార్యక్రమంపై పలుమార్లు పలు ప్రాంతాలు

పర్యటిస్తూంటాడు గదా. అస్పృశ్యతా నివారణకై అలా ఎందుకు పర్యటన జరుపలేదు? మనలో కాంగ్రెస్ పట్ల అభిమానం జూపుతూ, కాంగ్రెస్‌లో జేరి తద్వారా సేవ చేయవచ్చని ఫ్రివర్తైన భావిస్తుంటే, స్వాతంత్ర్యం వచ్చాక మీరు జేసిన సేవకు గుర్తింపుగా కాంగ్రెస్ అస్పృశ్యతను వైదొలగిస్తుందని భావిస్తుంటే తీరా స్వాతంత్ర్యం వచ్చాక ఆ విషయంలో నిరాశ చెందక తప్పదు. అప్పుడు మళ్ళీ మనమే మన దాస్యవిముక్తికై పోరాడవలసి వుంటుంది. స్వాతంత్ర్యం లభించాక కాంగ్రెస్ దృష్టి మన సమస్యపై పడనే పడదు. పైగా అధికారంతో, రాజ్యకాంక్షతో మరింత బలిసిన కులమృగాలతో పోరాడడం అప్పుడు మరింత కష్టమైపోతుంది. ఆ పరిస్థితుల్లో గాంధీకి సైతం మనల్ని విముక్తుల్ని చేయాలన్న కోరిక వున్నా, మామూలు మనుషులు బ్రతికే కాలంకంటే మరింత ఎక్కువ కాలం ఆయన బ్రతికినా, కుల మృగాలతో ఆయన పోరాడలేకపోవచ్చు."[177]

## సమాజానికి ఎదురీత నేర్పిన అంబేడ్కర్

ఈ ప్రకటనలో చాలా కీలకమైన అంశాలు వున్నాయి. ప్రజాస్వామ్యంలో జన సమూహాలకే ప్రాధాన్యం. అప్పటికి దేశంలో ఏడుకోట్ల దళితులు (ఇప్పుడైతే 20 కోట్ల మంది) వున్నారనే విషయాన్ని ఆయన ముందు వెల్లడించారు. స్వాతంత్ర్యానికి ముందే సామాజిక అంశాన్ని ముందుకు తేనట్లైతే స్వాతంత్ర్యం వచ్చాక అగ్రకుల శక్తులు దళితులపై సామాజిక ఆర్థికదోపిడి కొనసాగిస్తాయని ఆయన ఆనాడే చెప్పారు. అధికారం బ్రిటీష్‌వారి నుండి కాంగ్రెస్ హస్తగతమయ్యే సమయంలోనే ఈ కీలకమైన పోరాటం దళితులు చేయాలని అంబేద్కర్ ఆనాడు బోధించారు. అంతేకాక అధికారం వచ్చిన తరువాత ఈ కులమృగాలతో పోరాడటం మరింత కష్టమని ఆయన హెచ్చరించారు. ఈ ప్రకటనలోని సత్యాలు డెబ్బై యేండ్ల తరువాత ఈనాటికీ నిలిచివున్నాయి. వాటి చారిత్రక అవసరం, చైతన్యాన్ని ఎలా గుర్తించాలో అంబేద్కర్ చాలా స్పష్టంగానే ప్రకటనలో తెలియజేశారు. సమకాలీన సమాజానికి ఎదురీదటంలోనే తత్వవేత్త యొక్క మహోన్నత వ్యక్తిత్వం దాగి వుంది. మన కళ్ళ ముందు అనేకమంది సంస్కర్తలు చెప్పే మాటలు అనేక సందర్భాలలో మనలను వాస్తవాల నుంచి ప్రక్కదారి పట్టిస్తాయి. భారతదేశానికి వస్తున్న స్వాతంత్ర్యం కుల భూస్వాములకు స్వాతంత్ర్యం. అయితే అందులో వున్న మర్మాన్ని అంబేద్కర్ ఒక తత్వవేత్తగా గమనించ గలిగారు. సోక్రటీస్ స్థాయికి భారతదేశంలో అంబేద్కర్ ఎదగడానికి కారణం ఆ నిజాయితీయే. సత్యనిష్టతో ఆయన చేసిన ప్రకటనలు, ప్రసంగాలు, బోధనలు ఇంకా మనల్ని ఉత్తేజితం

177. అఖిల భారత దళిత జాతుల మహాసభ, 'మా విముక్తి పోరాటం (Our Struggle for Emancipation)', రచన పి.ఆర్. వెంకటస్వామి, అనువాదం డా॥యెండ్లూరి, పేజి:58,59.

చేస్తున్నారయంటే ఆయనలో దాగివున్న తాత్విక దృక్పథమే ముఖ్య కారణం. తత్వవేత్త ప్రాణాపాయం ఎదురైనా చేయబోయే సిద్ధాంత ప్రకటనలను వెనక్కు తీసుకోడు, వెనుకడుగు వేయడు. కాలం గడచిన కొద్ది మెరుగుపెట్టిన బంగారంలా అంబేడ్కర్ ధగద్ధగాయమానం అవుతున్నారు. కారణం. ఆయన భారతదేశానికి వస్తున్న స్వాతంత్ర్యం అగ్రకులాల స్వాతంత్ర్యం, కుల భూస్వాముల స్వాతంత్ర్యం, కులాధిపత్య స్వాతంత్ర్యం అని తేల్చి చెప్పగలిగారు. 'అస్పృశ్యత పోకుండా స్వాతంత్ర్యం వస్తే మనం తీవ్రంగా చేస్తున్న కృషి అంతా వ్యర్థమౌతుంది' అని ఆయన ఆనాడే చెప్పారు. ఆయన భారత రాజ్యాంగ రచనలో నిర్దిష్ట స్థానాన్ని సంపాదించి, అస్పృశ్యతా నివారణకు చట్టాన్ని రూపొందించిన చారిత్రక కర్తవ్యాన్ని నిర్వహించగలిగారు. కాని ఆ చట్టం ఆచరణలో ప్రతిఫలించక పోయినట్లైతే కృషి వ్యర్థమౌతుందని కూడా ఆయన స్పష్టం చేసారు. 1947 ఏప్రిల్ 29 అస్పృశ్యతా నివారణ చట్టం రూపొందిన రోజు చారిత్రాత్మకమై ఘట్టమని ధనంజయ్ కీర్ వ్యాఖ్యానిస్తూ ఆనాడు వివిధ పత్రికల్లోని విశ్లేషణలను కూడా మనకు ఇలా అందించారు:

"And on April 29, 1947, the Constituent Assembly declared to the world: 'Untouchability in any form is abolished and the imposition of any disability on that account shall be an offence.' It was the good fortune of Sardar Patel to move the Clause. It was a glorious day in the history of India when the ruling power in India declared its will to wash out the stigma of Untouchability. The world Press described this event as the freedom of the untouchables, the day of emancipation of the outcastes, a historic act outlawing untouchability and a victory for human freedom! The New York Times said: 'The advance toward wiping out their ancient stigma has been matched in modern times only by our own abolition of slavery and the freeing of the Russsian serfs.' The News Chronicle, London, praised it as one of the greatest acts of history. The New York Herald Tribune described it as one of the fresh and clean beams of light in the post-war world." [178]

1947లో చేసిన చట్టం అమలులోకి రావాలంటే తప్పకుండా తాత్విక ఉద్యమం అవసరమని అంబేడ్కర్ చెప్పారు. ఆయన హెచ్చరికను యీనాటికీ దళితులు నిర్లక్ష్యం చేస్తున్నారు. అగ్రకులాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి పోరాట స్ఫూర్తిని కోల్పోయినంత కాలం, అస్పృశ్యత వారి గుండెల్లో పేరుకున్నంత కాలం అది ప్రతిఫలిస్తూనే వుంటుంది.

178. Dr.Ambedkar Life and Mission, Dhananjay Keer, Page: 393.

అందుకనే అస్పృశ్యతను చట్టపరంగానే కాక తాత్వికంగా కూడా మనం ఎదుర్కోవాలి. అది హిందూమతంలో సాధ్యం కాదు. అందుకే దళితులు హిందూమతాన్ని విడనాడాలి. అంబేద్కర్‌కు ముందు నడిచిన దళిత ఉద్యమాలన్నీ హిందూ సంస్కరణ వాదంగానే నడిచాయి. అందువల్లే అవి సత్ఫలితాలను సాధించలేదు.

## రవిదాస్ బ్రాహ్మణవాద వ్యతిరేక పోరాటం

14వ శతాబ్దంలో శిరోమణి రవిదాస్ వంటివారు ఆధ్యాత్మిక రంగంలో ఎన్నో మార్పులకు ప్రయత్నం చేసారు. గురు రవిదాస్ ఒక చమారు కుటుంబంలో జన్మించి తాత్వికంగా అత్యున్నత స్థాయికి ఎదిగి బ్రాహ్మణీయ ఆధిపత్యానికి ఆ రోజుల్లోనే సవాల్ విసిరారు. ఆయన సూక్తుల్ని ఇప్పటికీ సిక్కులు అనుసరిస్తున్నారు. గురు రవిదాస్ బ్రాహ్మణవాదానికి ఇలా సవాల్ విసిరారు:

"రవిదాస్ సుకర్మన్ కరణ్ సో నీఛ్ పూంచ్ హోజాయే
కరాహికు కర్మ ఊంచ్ భితో మహానీచ్ కహలాయె
*('సుకర్మ జేసేవాడెవ్వడైనా అతను అట్టడుగు వర్గంలో జన్మించినా వున్నతుడే. నీచకార్యాలు జేసే వాడు వున్నత కులస్థుడైనా వాడు నికృష్టుడే.')*

రవిదాస్ జన్మ కే కర్నె హోత్ న కోయి నీచ్
నర్‌కు నీచే కరె దరీహై వుచ్చే కరమ్ కి నీచ్
*('జన్మతః ఎవ్వడూ నీచుడుగాడు. జన్మించిన తరువాత అతని పనులు నీచమైనవైతే వాడు నీచుడే.')*

రవిదాస్ బాహ్మన్ మతిపూజియె జో హోవె గుణ్‌హీన్
పూజహీ చరణ్ చండాల్ కె జోహోవె గుణ్‌ప్రవీణ్
*('నీతి నియమాలు పాటించని బ్రాహ్మణ్ణి గౌరవించకు. ఛండాలుడు మహాసద్గుణ సంపన్నుడైతే అతన్ని గౌరవించు.')* [179]

రవిదాస్ ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, గుజరాత్, మధ్యప్రదేశ్ ప్రాంతాలలో కాలినడకన ప్రయాణించి, తన తత్వాన్ని ప్రజలకు వినిపించారు. సకల కార్యాచరణకు మనసే కారణమని అది తప్పుదోవ నడిస్తే చెడు పరిణామాలు తప్పవని ఆయన విశ్లేషించారు. సంసారికుడిగా వుండి కూడా ఆయన విశుద్ధ జీవితం గడిపారు. పుట్టుకను బట్టి ఎవ్వడూ కులబాహ్యుడు కాలేదని, ప్రవర్తనను బట్టే మనిషి యొక్క స్థాయిని

179. బౌద్ధ ధర్మ సారము - ఆచరణ, రచన ఆనంద్, అనువాదం యెండ్లూరి, పేజి: 157.

నిర్ణయించాలని ఆయన పోరాడారు. ఇలా కింద జాతుల నుంచి తొలుచుకొని వచ్చి తత్వశాస్త్రం చెప్పిన వారే అనేక అడ్డంకులను అగ్రకులాల నుండి ఎదుర్కున్నారు.

## పోతులూరి వీరబ్రహ్మం - కులవ్యతిరేక పోరాటం

పోతులూరి వీరబ్రహ్మం ఆంధ్రదేశాన్ని తన కులవ్యతిరేక తాత్విక ప్రచారంతో ఒక ఊపు ఊపారు. ఎందరో కింద జాతుల వారు ఆయనకు శిష్యవర్గంగా రూపొందారు. కక్కయ్యని సంబోధిస్తూ ఆయన పాడిన తత్వాల్లో కులవ్యతిరేక దార్శనికత వుంది:

*"పంచముడని నిను కించపరచిరని బాధపడకురా కక్కా*
*పంచముడని నిను కించపరచిరని బాధపడకురా కక్కా!*
*తిట్టిననోరే పొగడుతున్నప్పుడు వదిలేనురా వాళ్ళ తిక్కా*
*వదిలేనురా వాళ్ళ కిక్కా*
*॥పంచముడని॥*

*ఆదిలోన కులమతాలు లేవు వాడూవీడను తేడాలేదు*
*దేహానికి కానీ భూతాలకి లేదు; అంటరానితనం ఆత్మకు లేదు*
*॥పంచముడని॥*

*జగతికి వెలిగే సూర్య చంద్రులు మీ గూడాని వెలగనంటారా!*
*పవణాలమండే అగ్నిదేవుడు మీ గుడిసెలో మండనంటాడా!*
*చల్లగ వీచే వాయుదేవుడు మిమ్ము అంటుకుండ పోతున్నాడా!*
*ఆ దేవుళ్ళకే లేని అంటు ఈ మనుషులకేలరా కక్కా!*
*॥పంచముడని॥"*[180]

పోతులూరి వీరబ్రహ్మం చేసిన మహత్తరమైన కులవ్యతిరేక పోరాటానికి బెంబేలెత్తి ఆయన్ని సజీవసమాధి చేసేవరకు అగ్రకులాలు నిద్రించలేదు. భూస్వామ్య వ్యవస్థ చిట్టెం కట్టుకుపోయిన రాయలసీమ గడ్డమీద ఆయన ఆనాడు ఈ తత్వాలు పాడుతూ సమాజాన్ని ఉత్తేజితం చేశారంటే అది చారిత్రాత్మకమైన విషయం. ఒక తత్వవేత్తగా, ఒక సామాజిక పరిణామ కర్తగా పోతులూరి వీరబ్రహ్మం గారిని హిందూ చరిత్రకారులు గుర్తించి పేర్కొనక పోయినా ప్రజల నాలుకల మీద తత్వాలు ఇప్పటికీ

180. వీరబ్రహ్మం దళితతత్త్వం, పోతులూరి వీరబ్రహ్మ, దళిత కవిత్వం-1, సంపాదకత్వం డా॥కె. లక్ష్మీనారాయణ (లోకమిత్ర), పేజి: 6.

నర్తిస్తూనే వున్నాయి. జీవితాన్ని వడగట్టి అనుభవసారం నుంచి ఉద్యమాలు నడిపిన అట్టడుగు జాతుల తాత్వికులంతా ఎన్నో వేదనలకు గురైనవారే. కులం ఒక గంద్రగొడ్డలిగా గుండెమీద వ్రేటువేస్తున్నపుడల్లా, వీరు తిరుగుబాటు గీతాలు ఆలపిస్తూ వచ్చారు.

## పోతులూరి వీరబ్రహ్మం జీవన సత్యాలు

నిజానికి వీరబ్రహ్మం గారు చెప్పిన తత్వసూత్రాల్లో ఎన్నో జీవన సత్యాలు, మానవవాద సత్యాలు, మానవ పరిణామవాద సంస్కృతి ఇమిడివున్నాయి. చిన్న పదాలతో పాడుకోవడానికి అనువుగా ఆయన తాత్విక గానం చేశారు. బ్రాహ్మణులు సృష్టించిన ఈ కులం మానవజన్మకు వ్యతిరిక్తమైందని ఆయన చాటిచెప్పారు. జన్మరహస్యాన్ని సూక్ష్మంగా ఇలా నివేదించారు:

*"కులమెంచగానేల గుణమె కారణము*
*కులబిందు కులమాయె? కులమెక్కు వేది*
*యోని లింగము రెండు ఏకమై తరచగా*
*యోనిలో పిండమ్ము వెడలెనపుడు*
*యోని ప్రజాపతులు ఎవసి పుట్టిన కులము*
*ఘనమైన కులమేది? కాని కులమేది*
*చావు పుట్టుకలు రెండు సమమని తెలియక*
*తావుకొని ఈషణత్రయ బద్ధులైరి*
*పగలు రాత్రుల యందు భువిని యేమరకను*
*శివమూల మెఱిగితే సిద్ధుదే గాదా."* [181]

పోతులూరి వీరబ్రహ్మం గారు మానవతా దార్శనికుడు. కులతత్వాన్ని ఆయన ఎదిరించిన పద్ధతిలో 'కులం లేదు' అనేది నిరూపించబడింది. మానవుడు ముఖ్యం. మానవత్వం ప్రధానం. మనిషికి మనిషికి వుండే సంబంధాల్లో మానవుడే కేంద్రబిందువు కావాలి. అలా కావాలంటే మన కళ్ళముందున్న కులతత్వాన్ని ఎదిరించాలి. కులతత్వం ఒకనొక సందర్భంలో మనుష్యులపై రుద్దబడింది. మనిషి ఆ పరిధి నుంచి బయట పడలేకపోతున్నాడు. తాత్విక దృక్పథం వున్న కవులు లయబద్ధమైన గీతాలతో ప్రజల ముందుకు తెచ్చినపుడు వారు సత్యాన్ని తెలుసుకొంటున్నారు. ఈ క్రమాన్ని మనం చూసినపుడు పోతులూరి వీరబ్రహ్మం ఒక మానవతా దార్శనికుడిగా మనకు దర్శనమిస్తున్నారు.

181. అదే పుస్తకం, పేజి: 7.

## మానవతా దార్శనికుడు - కబీర్



క్రీ॥శ. 1455లో కాశీలో జన్మించిన కబీరు కూడా ఇలాగే మానవతా గానాన్ని ఆలపించి మనుష్యుల హృదయాల్ని ఆకట్టుకున్నారు. హిందూ ముస్లింలు వైరుధ్య పడుతున్న కాలంలో 'అన్ని మతాల సారం మానవత్వమే' అని ఆయన ప్రబోధించారు. కబీరు ప్రభావం ఆనాడు సమాజం మీద బలంగా పడింది. ఏ భక్తికైనా మనఃశుద్ధి అవసరమని, శుద్ధమనస్సు ఏదైనా సాధిస్తుందని కబీరు విశ్లేషించారు. అల్లాకి, విష్ణువుకి, గోవిందుడికి, ఖుదాకి తేడా లేదని ప్రచారం చేశారు. అలా భక్తివాదుల్లో కూడా మానవతా వాదులు వున్నారు. మానవుణ్ణి కేంద్రంగా చేసుకొని కులభావానికి అతీతంగా ఆయా ప్రాంతాల్లో, అయా భాషల్లో ఎందరో భక్తులు, భక్తికవులు తమ సిద్ధాంతాల్ని, ధర్మాల్ని పాటలుగా, సూక్తులుగా, నీతివాక్యాలుగా ప్రజలకు అందించారు. వీరి యొక్క నైతికవర్తన ప్రజలమీద విశేషమైన ప్రభావాన్ని చూపింది.

## సోక్రటీస్ తాత్త్విక నీతి

గ్రీకు తత్త్వవేత్తలలో ముఖ్యులైన సోక్రటీస్, ప్లేటో, అరిస్టాటిల్ కూడా నైతికవర్తనకి అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. నీతి యొక్క దార్శనిక వివరణ సోక్రటీస్‌తో ప్రారంభమైందని తత్త్వశాస్త్ర చరిత్రకారులు చెప్తున్నారు. సోక్రటీస్ బోధనల్ని ఆయన కాలం నుండి వేరు చేయలేమని, మానవ ప్రవర్తనా పరిష్కారానికి సోక్రటీస్ చూపిన మార్గం గురుశిష్య సంవాద రూపమని, సాంకేతిక పరిభాషలో దీన్నే 'వాదతర్కం' అనగా డైలెక్టిక్స్ (dialectics) అంటారని తత్త్వవేత్తలు వ్యాఖ్యానించారు. ఏ ప్రశ్నకైనా తాను సమాధానం ఇవ్వకుండా, ప్రత్యర్థి సమాధానమును ఆలకించి, అందుండే హేతు వివేచన చేసి వాదవివాదాల్లో గెలవడం అనేది సోక్రటీస్ పద్ధతి. ఆ కాలంలో హేతువాద తరంగం గ్రీకు ప్రజలపై ప్రవహించింది. ఫలితంగా సత్యమే బలమని వారు నమ్మారు.

సోక్రటీస్‌కు ముందు సోఫిస్టులు వుండేవారు. సోఫిస్టులు శారీరక బలానికి ప్రాముఖ్యతనిచ్చి బలమే ధర్మమని, సత్యమని నమ్మారు. తమ నమ్మకాల్ని వారు దార్శనికోక్తుల రూపంలో చెప్పారు. సోక్రటీస్ 'తర్కము, వైరుధ్యము నీతికి విరుద్ధంగా నడిచినచో నిలువజాలవు' అని చెప్పాడు. సోఫిస్టుల బోధనలు తర్కం దాటికి ఆగలేవని నిరూపించాడు. సోక్రటీస్ ధర్మమే జ్ఞానమని, జ్ఞానహీనుడిలో యుక్తమైన ఆచరణ వుండదని, జ్ఞానధనుడైనవాడు తప్పుతోవను పోడని చెప్పాడు. 'ప్రతి వ్యక్తి తన మంచినే కోరుకుంటాడు. వీలైనట్లైతే దాన్ని అందుకుంటాడు. ధర్మమనేది ఉత్కృష్టమైన సాధన' అని సోక్రటీస్ వాఖ్యానించాడు. సోక్రటీస్ తత్త్వశాస్త్రాన్ని నీతిశాస్త్రంగా మలిచాడు. అది అసంపూర్ణమే అయినా తరువాత కాలానికి అది ప్రేరణ అయింది.

## సోక్రటీస్ - అంబేడ్కర్ - బుద్ధుడు

డా॥బి.ఆర్.అంబేడ్కర్ కూడా సోక్రటీస్‌లానే సంఘనీతికి ఎక్కువ విలువ ఇచ్చారు. అయితే దాన్ని సమకాలీనంగా, తాత్వికంగా చెప్పారు. అంబేడ్కర్ మానవుల నైతికవర్తనకు సంబంధించి బుద్ధుడి నుంచి ఎక్కువ సూత్రాలను తీసుకున్నారు. బౌద్ధంలోని మజ్జిమ నికాయంలో చెప్పబడిన అనులోమ ప్రతిలోమ సిద్ధాంతాల్ని అంబేడ్కర్ అవాహన చేసుకున్నారు. బుద్ధుడు వేదనలేని జీవితానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాడు. మనస్సుని, శరీరాన్ని అదుపులో పెట్టుకోవడంపై ఆయన తాత్వికసూత్రాల్ని రూపొందించాడు. కోరిక వల్లనే దుఃఖం వస్తుందని, దాన్ని అదుపులో వుంచుకున్నట్లైతే ఇతరుల్ని పీడించడం వుండదని బుద్ధుడు యిలా పేర్కొన్నాడు:

"అవిజ్జయ వయేవ అనేస విరాగ – నిరోధ, సంకర నిరోధో
సంకర సిరోధ, విన్నాన నిరోధో, విన్నాన నిరోధ
నామరూప నిరోధో
నామ రూప నిరోధ సలాయతన నిరోధా
సలాయతన నిరోధ ఫస్సనిరోధా
ఫస్స్య నిరోధ వేదన నిరోధా
వేదన నిరోధ తన్హ నిరోధా
తన్హ నిరోధ ఉపాదాన నిరోధా
ఉపాదన నిరోధా భావ నిరోధో
భావ నిరోధా జితి నిరోదా జరామరణశోక పరిదేవ దుఃఖ
దోమనస్సుపాయస నిరుజ్జంతి
ఏవమె తస్స కేవలస్స దుఃఖ ఖండస్స నిరోధోహోతి

నీ నుండి పూర్తిగా అజ్ఞానాన్ని వైదొలగించుకొన్నట్లయితే దాని ప్రతిచర్య వుండదు. ప్రతిచర్య వుండనపుడు వుద్రేకత వుండదు. ఉద్రేకత వుండనపుడు శరీరం, మనస్సుపై ఎలాంటి దుష్ప్రభావము వుండదు. దుష్ప్రభావముండనపుడు అరు ప్రతిస్పందనలుండవు. ఆరు ప్రతిస్పందనలుండనపుడు దుశ్చర్య వుండదు. దుశ్చర్యలుండనపుడు దుష్ఫలితాలుండవు. రాగద్వేషాలుండవు. రాగద్వేషాలుండనపుడు చిక్కుల బంధన ముండదు. బంధానాలుండనపుడు బాధలు వుండవు. వేదన లేని జీవితం మానసికంగ, శారీరకంగా సుఖమయమౌతుంది." [182]

182. బౌద్ధ ధర్మ సారము – ఆచరణ, రచన: ఆనంద్, అనువాదం యెండ్లూరి, పేజి: 83.

# బుద్ధుడిని, సోక్రటీస్‌ని అంబేద్కర్ అన్వయించిన తీరు

బౌద్ధం నైతికతకు సంబంధించి మానసిక మూలాల్లోకి వెళ్ళి విశ్లేషించింది. తాత్విక ప్రపంచంలో నైతిక శాస్త్రాన్ని బోధించిన గొప్ప శాస్త్రాల్లో బౌద్ధం అగ్రస్థానంలో వుంది. ఈ సూత్రాల్ని సమాజానికి అన్వయించడంలో అంబేద్కర్ ముందు వరుసలో వున్నారు. తత్వశాస్త్రం యొక్క గొప్పతనాన్ని, మానవతావాద పునాదుల్ని మనిషి నుంచి, సమాజం నుంచి సోక్రటీస్ స్థాయిలో, బుద్ధుడి స్థాయిలో అంబేద్కర్ ఆధునిక యుగంలో వెలికితీసారు. అంబేద్కర్ సామాజికశాస్త్రంలోని నైతికతత్వాన్ని మనం అర్థం చేసుకో గల్గినట్లైతే భారత సామాజిక వ్యవస్థ నూతన అభ్యుదయం వైపు అడుగులు వేస్తుంది. ఇందులో ఎటువంటి సందేహం లేదు. తత్వశాస్త్రంలో నైతికాంశాల లోతుని అంబేద్కర్ బౌద్ధఅన్వయాల నుంచి విశ్లేషించారు. మనిషిలో వున్న సౌభ్రాతృత్వాన్ని, సౌజన్యాన్ని ఆయన సామాజిక తత్వశాస్త్రానికి అన్వయించి భారతరాజ్యాంగంలో కూడా పొందుపరచారు. ప్రపంచంలో ఏ జాతినైనా దాని పతనాన్ని నైతికవిలువలు కోల్పోయినపుడే చూడగల్గుతాం. రోమ్ సామ్రాజ్య పతనం కూడా నైతిక విలువలు కోల్పోయినపుడే ప్రారంభమైందని బెర్‌ట్రండ్ రస్సెల్ అభిప్రాయపడ్డారు.

ఏ ప్రభుత్వ పతనమైనా అందులో నైతిక విలువలు బాగా తగ్గినాకే జరుగుతుంది. అంబేద్కర్ బౌద్ధాన్ని దళితులను తీసుకోమని ఆదేశించడానికి అందులో నైతిక సూత్రాలు ఎక్కువ ఉండటమే కారణం. అంతేకాక అచరణకు సంబంధించి ఒక నిత్యజీవిత కార్యక్రమాన్ని బౌద్ధం ఇవ్వగలిగింది. దీని లోతును అంబేద్కర్ అధ్యయనం చేసి మానవ జీవనవ్యవస్థ ఒక తాత్విక దృక్పథం లేకుండా ముందుకు వెళ్ళదని, ఇప్పటికైనా భారతదేశంలో దళితులు బౌద్ధాన్ని అచరించడం వల్లే తమను తాము పునర్నిర్మించుకోగలుగుతారని చెబుతూ వచ్చారు. మార్క్సిస్టులకు పోరాట దృక్పథం వున్నా వారికి జీవనవిధాన సూత్రాలు లేవని ఆయన వ్యాఖ్యానించారు. బ్రాహ్మణవాదంచేత అనేక మార్మికతలకు గురిచేయబడిన బౌద్ధాన్ని ఆయన నిరాకరించారు. బౌద్ధంలోని మూలగ్రంథాలను అధ్యయనం చేసి బుద్ధుడు చెప్పిన వాస్తవ అంశాలను బయటకి తీశారు. పరిపూర్ణమైన బౌద్ధవాక్కుల్ని భారతదేశంలోని అణగద్రొక్క బడిన జాతులకు ఒక తాత్విక సూత్ర మాలికగా అంబేద్కర్ అందించారు. ఈ విషయంపై పరిశోధన గావించిన డా॥డి.ఆర్. జాతవ 'సోషల్ ఫిలాసఫి అఫ్ అంబేద్కర్' అనే గ్రంథంలో యిలా రాసారు:

"All that man is, is the result of what he has thought; he is founded on his thoughts; he is made up of his thoughts.

If he speaks or acts with an 'evil thought', 'pain' follows him; if he speaks or acts with a 'pure thought' 'happiness' follows him; therefore, 'pure thoughts', according to Dr. Ambedkar, are important and conducive to individual happiness and social wellbeing.

He says that all wise men are just, because they guard their thoughts carefully, and their thoughts, being 'well-guided', bring happiness to them and to the society, as a whole. This requires mindfulness. For, as rain breaks through an ill-thatched house, 'passion' will break through an unreflecting mind. It will not break through a 'well-reflecting mind'. It is essential to tame the mind. It, then, will bring happiness to oneself and to others, otherwise a wrongly 'directed mind' will do him (and society as well) 'greater mischief'. Obviously, 'In everything be thoughtful; in everything be mindful; in all things be earnest and bold,' are maxims, which give us the quintessence of the Buddhist way of life." [183]

## అంబేడ్కర్ బౌద్ధాన్ని ఎందుకు అనుసరించారు?

బౌద్ధం జీవితాన్ని, సంఘాన్ని పునర్నిర్మిస్తుంది కనుకనే అంబేడ్కర్ మార్క్సిజాన్ని కాదని బౌద్ధాన్ని ఎంచుకున్నారు. మార్క్సిజంలో పోరాట దృక్పథం ఎక్కువ వుండగా, బౌద్ధంలో పునర్నిర్మాణ మూలసూత్రాలు ఎక్కువ. మనిషి వత్తిడి నుంచి, భయం నుంచి, ఆధిపత్యం నుంచి కాక ప్రేమతో, సౌజన్యంతో, కరుణతో, స్వేచ్ఛతో తనకు తాను పునర్నిర్మించుకుంటాడని బౌద్ధం చెప్పిందని అంబేడ్కర్ విశ్లేషించారు. ప్రపంచం మొత్తం ఇవ్వాళ యుద్ధాన్ని ఎదుర్కొంటోంది. శాంతి కోసం పరితపిస్తోంది. బౌద్ధంలో అతి ప్రధానమైన విషయం స్నేహం. బౌద్ధం నాలుగు రకాల మిత్రుల గురించి చెప్పింది.

"సహాయక మిత్రుడు
మంచి, చెడ్డ కాలాలలో మిత్రుడు,
రుజుమార్గాన్ని చూపే మిత్రుడు
పూర్తిగా దయతో నిండిన మిత్రుడు
ఈ నలుగురు మిత్రుల నిజమైన విలువ ఎరిగి,
జ్ఞాని వారిని జాగ్రత్తగా కాపాడు కోవాలి,
ఒక తల్లి తన ప్రియమైన బిడ్డకులా

183. The Social Philosophy of Dr. Ambedkar, D.R. Jatava, Page: 15.

పండితుడు, శీల సంపన్నుడు అయిన జ్ఞాని
ఆకాశ దీపంలా వెలుగుతాడు." [184]

తత్వశాస్త్రాల్లో స్నేహం గురించి ఇంత లోతుగా విశ్లేషించిన వారు లేరు. మానవ జీవితంలోని అన్ని కోణాలను బౌద్ధం స్పృశించింది. పాశ్చాత్య తత్వశాస్త్రాలను ఒక పద్ధతి ప్రకారం అధ్యయనం చేసిన అంబేద్కర్ ఆ తత్వశాస్త్రాల మూలభూత అంశాలన్నింటిని బౌద్ధంలో చూశారు. అందుకే ఆయన దళితులను బౌద్ధాన్ని తీసుకోమని ప్రేరేపించారు.

## బౌద్ధమత స్వీకారానికి సమాయత్తత

బౌద్ధంలోని ప్రజాస్వామ్య దృక్పథం, జాతీయదృక్పథం, హేతువాద దృక్పథం, మానసిక పవిత్రత, విశుద్ధజీవనం, ఈర్ష్యారహితవర్తన అయన్ని ఆకట్టుకున్నాయి. హిందూమతంలోని మార్మికత, వర్ణతత్వం, అధీనభావం, ఆధిపత్య ధోరణులను బౌద్ధం ఎదిరించింది. బౌద్ధం అనే ఆయుధంతోనే అంబేద్కర్ హిందూమత పునాదుల్ని పెకలించ గలిగారు. ఆ ఆయుధాన్ని తన జాతికి కూడా అందించడానికి ఆయన ఎంతో కృషి చేశారు. ప్రాచీన మత ఛాందసత్వంలో కూరుకుపోయిన అస్పృశ్యులకి ఆయన బౌద్ధం ఇవ్వడం కోసం ఎన్నో ఉపన్యాసాల్ని అందించారు. అణగద్రొక్కబడిన జాతుల ప్రజలకు ఆత్మగౌరవం రావాలంటే వారు బౌద్ధం తీసుకోవాలని బోధించారు. అందుకు అస్పృశ్య జాతులంతా సమాయత్తం కావాలని, 1956 నాగపూర్‌లో బౌద్ధమత స్వీకారానికి ఆయన సిద్ధపడ్డారు. అందుకు నాగపట్నాన్ని నిర్ణయించుకోవడానికి కారణం నాగపట్నం నాగజాతి పరిపాలించిన పట్టణమని ఆయన విశ్లేషించారు. అక్టోబర్ 14న నాగపట్నం మహాసభలో ఆయన ఇచ్చిన దీక్ష, చేసిన ప్రసంగం ప్రపంచ చరిత్రలోనే ఒక సువర్ణ అధ్యాయాన్ని లిఖించడమే కాక, ఒక అగ్రగామి తాత్వికుడిగా ఆయన్ని ప్రపంచం ముందు నిలబెట్టింది. ఒక నాయకుడిగా, ఒక నిర్మాణకర్తగా, ఒక బోధకుడిగా, ఒక ప్రవక్తగా జాతికి దిశానిర్దేశం చేశారాయన. తత్వశాస్త్ర సారాన్ని అపోషణ బట్టిన సిద్ధాంతకర్తగా దక్షిణ ఆసియా దేశాల నుండే కాక ప్రపంచ దేశాల తాత్విక లోకం నుంచి జేజే కీర్తనలు అందుకున్నారు.

అలా ఐదు లక్షల మందిని ఒక్కసారిగా మతాంతరీకరించిన సంఘటన మరొకటి లేదు. అలా చేసిన నాయకుడు మరొకరు లేడు. ఏ నాయకుడైనా కీర్తికోసమో ప్రలోభాలకోసమో, ఆధిపత్యం కోసమో, మొండితనం కోసమో నిర్ణయాలు

184. బుద్ధుని దీర్ఘసంభాషణలు (దీఘనికాయ), అన్నపరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, పేజి: 520.

తీసుకున్నట్లైతే జాతికి సరైన మార్గం చేయలేదు. తనకు నష్టం జరుగుతున్నా భవిష్యత్తులో జాతికి మేలు జరిగే నిర్ణయాలు చేసిన వాడే గొప్పనాయకుడు. క్రైస్తవ, ఇస్లాం, సిక్కుమతాల నుంచి వచ్చిన అనేక వత్తిడిలను తట్టుకొని తన దేశానికి, తన జాతికి మేలు జరిగే పద్ధతిలో అంబేద్కర్ ఈ గొప్ప నిర్ణయాన్ని చేశారు. వెనుదిరగలేదు. ఈ సందర్భంగా ఆయన హిందువులకు యిలా సమాధానం యిచ్చారు:

"On his conversion Ambedkar was profusely garlanded by his closest devotees. D. Valisinha presented Dr. Ambedkar and Mrs.Savita Ambedkar with an image of Lord Buddha. Dr. Ambedkar then declared: 'By discarding my ancient religion which stood for inequality and oppression today I am reborn. I have no faith in the philosophy of incarnation; and it is wrong and mischievous to say that Buddha was an incarnation of Vishnu. I am no more a devotee of any Hindu god or goddess. I will not perform Shraddha. I will strictly follow the eightfold path of Buddha. Buddhism is a true religion and I will lead a life guided by the three principles of knowledge, right path and compassion." [185]

("ధమ్మదీక్ష రోజున అంబేద్కర్‌ను అనుయాయులు పూలమాలలతో ముంచెత్తారు. డా॥అంబేద్కర్, ఆయన భార్య సవితా అంబేద్కర్‌లకు డా॥వాలిసిన్హా ఒక బుద్ధ విగ్రహాన్ని బహూకరించాడు. అపుడు అంబేద్కర్ ఈ ప్రకటన చేశారు. 'అసమానత్వానికి, దోపిడీకి అయువుపట్టైన నా పాత మతాన్ని విడిచి నేను ఈ రోజు పునర్జన్మ ఎత్తాను. నాకు దేవుని అవతారాలపైన, విష్ణువుపైన నమ్మకం లేదు. నేనిక ఎంత మాత్రమూ హిందూ దేవదేవతలను ఆరాధించే భకుణ్ని కాను. శ్రాద్ధకర్మలు నిర్వహించను. బుద్ధుని అష్టాంగ మార్గాన్ని తప్పనిసరిగా అనుసరిస్తాను. బౌద్ధమే నిజమైన మతం. త్రిసూత్రాలైన జ్ఞానం, సన్మార్గం, దయలతో నా జీవితం ఇకపై గడుస్తుంది.' ")

"నాకు అవతారాల మీద నమ్మకం లేదు. సచ్ఛీలుడైన మానవ ప్రవక్త బుద్ధుణ్ని నేను అనుసరిస్తున్నాను. నా ప్రజలు కూడా ఆయన్ని అనుసరించాలని కోరుతున్నాను" అని కూడా ఆయన నిక్కచ్చిగా నివేదించారు. ఇక్కడే కాంగ్రెస్ నాయకుల అందరితో ఆయన విభేదించారు. మతం అంటే మానవ ధర్మం కావాలి, అది భ్రమల్ని కల్గించేదిగా, మూఢాచారాల్ని కల్గించేదిగా, మానవత్వాన్ని కూల్చేదిగా, మనిషిని నిర్వీర్యం చేసేదిగా ఉంటే ఆ మతాన్ని స్వీకరించిన ప్రజాసమూహాలు శుష్కించి పోతాయని అంబేద్కర్ ప్రకటించారు.

185. Dr. Ambedkar Life and Mission, Dhananjay Keer, Page: 500.

## బౌద్ధ రాజకీయ పోరాటం

నిజానికి బౌద్ధం ప్రధానంగా ఒక తాత్విక పోరాటమైనా, అది సమకాలీనంలో రాజకీయ పోరాటంగా ముందుకు వచ్చింది. రాజకీయవేత్తలతో బుద్ధునికి అనేక సంబంధాలు వున్నాయని రైస్ డేవిడ్స్ ఇలా చెప్పారు:

"The political data have been fully considered by Rhys Davids. They belong almost wholly to the age contemporaneous with Buddha. The Kosala sam. of the Sn.speaks of the familiar relations of Buddha with the king of Kosala, and mentions the war between Pasenadi and Ajatasattu. It may be noted that the relations between Buddha and Ajatasattu appear just the opposite of those established at the end of the Samanna phalasutta which may, therefore, be regarded later than the bulk of the Kosala sam. (The relations established in the Samannaphala apparently continued to the end, as is indicated by the Mahaparinibbana.)" [186]

నిజానికి భారతదేశంలో తాత్వికోద్యమాలే రాజకీయ పరిణామాలను నిర్ణయిస్తాయి. బౌద్ధం వచ్చిన తరువాత భారతదేశ రాజకీయ చిత్రపటం మారింది. ఒక తాత్వికుడి ప్రభావం రాజుమీద వుంటుంది, కాని ఒక రాజు ప్రభావం తాత్వికుడి మీద ఉండదు. రాజు భయంలో జీవిస్తాడు. రక్షకభటుడే అతని మీద కత్తి తీస్తే అతను ఏమీ చేయలేడు. తాత్వికుడికి భీతిలేదు. సత్యవర్తనుడైన వాడు సమాజానికి సందేశకుడు అవుతాడు. ప్రపంచం నుంచి మంచిని గ్రహిస్తాడు. సమకాలీనంగా ప్రపంచానికి మంచిని అందిస్తాడు. ధనానికి, వ్యామోహానికి, ఆధిపత్యానికి, అభిజాత్యానికి తాత్వికుడు లొంగడు. అతనిలోని సత్ప్రవర్తన అతడ్ని ముందుకు నడిపిస్తుంది. అందువల్లే బుద్ధుడికి సమకాలీన రాజులు, స్నేహితులు బౌద్ధులుగా, అనుయాయులుగా మారగలిగారు.

## బోధకుడే కాదు, పటిష్టమైన నిర్మాణకర్త కూడా

అంబేద్కర్ జీవితంలో శీలం చాలా ప్రాధాన్యాన్ని సంతరించుకొంది. మేధోసంపన్నత, అవిరళ కృషి, స్థిర సంకల్పం, మైత్రీ భావం, సమదృష్టి ఆయనను ఉన్నత శిఖరాలకు తీసుకు వెళ్ళాయి. ఈ గుణాలను ఆయన బౌద్ధం నుంచి సంతరించుకున్నారు. ఆయన తత్వశాస్త్ర పోరాటంలో మానవ హక్కుల పోరాటం ఒక

186. Studies in the Origins of Buddhism, G.C.Pande, Page: 47.

భాగం. మానవుడికి జన్మతః సంక్రమించిన జీవించే హక్కుకు భంగం కలగకూడదని, అతను ఏ దేశమైనా, ఏ జాతైనా, తాను పుట్టిన గడ్డలో స్వేచ్ఛగా జీవించ గలగాలని ఆయన ఆరాట పడ్డారు.

1953 జనవరి 12న ఉస్మానియా విశ్వవిద్యాలయం హైద్రాబాదు వారు అంబేద్కర్‌కి డాక్టర్ ఆఫ్ లిటరేచర్ పట్టా ఇచ్చారు. రెండవ రోజు హైద్రాబాదులో ఏర్పాటైన దళితుల మహాసభలో మాట్లాడుతూ 'యావత్తు భారతంలో దళితులంతా బౌద్ధం స్వీకరించాలని, బౌద్ధం సమసమాజానికి మార్గం వేస్తుంది' అని ఆయన ఉద్బోధించారు. బౌద్ధ సిద్ధాంతాలతో బొంబాయి సిద్ధార్థ కళాశాల, ఔరంగాబాదులో మిళింద విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు. మద్రాసు, బెంగుళూరు, హైద్రాబాదు, నాగపూర్‌లలో సైతం బౌద్ధసంస్కృతి పునాదుల మీద విశ్వవిద్యాలయాల రూపకల్పనకు అంబేద్కర్ కృషి చేశారు. నాగపూర్ కేంద్రంగా ఒక ప్రత్యామ్నాయ విద్యా వ్యవస్థకు, ఉద్యమానికి అప్పుడే పాదులు వేశారు. ఈ దూరదృష్టి అంబేద్కర్‌ని తాత్వికుడిగా నిలబెట్టింది. ఇప్పటికీ హిందూ సామ్రాజ్యవాదులు హిందూ పౌరాణిక విద్యని కళాశాలలలో ప్రవేశ పెట్టాలని గట్టి పట్టుదలతో వున్నారు. ముఖ్యంగా ఆర్య సామ్రాజ్య విస్తరణకు మూలభూతులైన రాముడు, కృష్ణుడు, యితరుల వీరగాథలను పాఠ్యాంశాలుగా చేర్చి నిజమైన చరిత్రని కనుమరుగు చేయాలని ప్రయత్నిస్తూనే వున్నారు. అంబేద్కర్ ఈ ప్రమాదాన్ని గమనించే విద్యాపరమైన ప్రత్యామ్నాయం కోసం, సెక్యులర్ విద్య కోసం, కులరహితమైన మానవతావాద ఉద్యమ విస్తృతి కోసం విద్యాలయాలను నిర్మించారు. అందులో తాత్వికత వుంది.

## దీర్ఘకాలిక నిర్మాణాత్మక ఉద్యమం

అంబేద్కర్‌ది నిర్మాణాత్మక ఉద్యమం. అది దీర్ఘకాలికం కూడా. హిందూ సామ్రాజ్యవాదానికి ప్రత్యామ్నాయంగా బౌద్ధాన్ని మళ్ళీ తీసుకువచ్చి, పూర్వ సామాజిక వైభవాన్ని భారతదేశానికి కల్గించాలని అంబేద్కర్ ముమ్మరంగా కృషి చేశారు. హిందూ సంస్కృతిలో వున్న ద్వేషానికి ప్రత్యామ్నాయంగా ప్రేమని, కరుణని, బుద్ధుడు బోధించిన మార్గాన్ని అంబేద్కర్ కొనసాగించారు. ప్రేమకు, కరుణకు మూలభూతమైన బుద్ధుని గురించి చెప్తూ జి.సి.పాండే ఇలా విశ్లేషించారు:

"Buddha was opposed to dogmatism which he sought to replace by a profoundly based critical attitude. He recognised certain problems to be logically indeterminate and

on these preserved silence. Buddha was very practical. He wanted action and not mere speculations which can in no way lead one to the goal.

"The greatness of Buddha's personality is manifest from the fact that no other individual has left as strong an impression on the history of Indian culture as he. He has been regarded as the very embodiment of knowledge (Bodhi) and Love (Karuna)." [187]

బుద్ధుని జీవితం నుండి గ్రహించిన అనేక విలువలను అంబేద్కర్ తన జీవితానికి అన్వయించుకొన్నారు. ఇద్దరిలో సున్నితత్వం, దుఃఖానికి ఇద్దరిలో స్పందన, ఇద్దరిలో దేశీయత, జాతీయత. ఇలా అంబేద్కర్‌కి, బుద్ధుడికి అనేక పోలికలు వున్నాయి. ఇద్దరూ నిరాకరించిన సమాజం ఒక్కటే. ఇద్దరూ కోరుకున్న సమాజం ఒక్కటే. ఎన్ని వేల సంవత్సరాల తేడా వున్నా తత్వవేత్తల భావజాలాలను బట్టి వారి జీవితాలు సమన్వయం అవుతాయి. బుద్ధుడు, అంబేద్కర్ ఇద్దరూ బ్రాహ్మణవాదానికి ఎదురు నిలిచినవారే. వారి చరిత్రలను లోతుగా అధ్యయనం చేసిన శరద్‌పాటిల్ తన 'దాస–శూద్ర స్లేవరీ'లో బుద్ధుడు బ్రాహ్మణేతరుడని, క్షత్రియ ఆధిపత్యాన్ని వ్యతిరేకించాడని, అప్పటికే భారతదేశంలో విస్తరించిన బ్రాహ్మణ ఆధిపత్యంపైన ఆయన యుద్ధాన్ని ప్రకటించాడని ఇలా విశ్లేషణాత్మకంగా వివరించారు:

"What was the philosophy of the eastern priest-kings or rather the way of life from which sprang their philosophy? The authority of Buddha can scarcely be held in doubt. Buddha was born and had spent his life in the non-Brahminic east, and his ideology is also classified as a non-Brahminic one. He opposed both the extremes of ascetic self-mortification and materialistic hedonism." [188]

భారత ఉపఖండంలో బుద్ధుని తరువాత అంత త్యాగపూరితమైన వ్యక్తిత్వం మరలా జన్మించక పోవడానికి కారణం అబ్రాహ్మణ మేథావులు బ్రాహ్మణవాదంలో కూరుకుపోవడమే. తద్భిన్నంగా బ్రాహ్మణవాదానికి ప్రత్యామ్నాయంగా అంబేద్కర్ ఆలోచించడమే కాక ప్రత్యామ్నాయ సమాజాన్ని రూపొందించడానికి మూలభూతమైన మనోవిశ్లేషణతో కూడిన, సామాజిక మూలాలతో కూడిన, జీవన ప్రమాణాలతో కూడిన, మానవహక్కులతో కూడిన, చారిత్రక దృక్పథంతో కూడిన ఒక పరిపూర్ణమైన

187. Studies in the Origins of Buddhism, G.C.Pande, Page: 393.
188. Dasa-Sudra Slavery, Page: 74.

తాత్వికుడిగా అంబేడ్కర్ ఆవిర్భవించారు. ఆయనలోని తలవంచని అంకిత భావం, పదవీవ్యామోహరహిత జీవన విధానం ఆదర్శప్రాయమైనవి.

## పాశ్చాత్య తత్వవేత్తలు-అంబేడ్కర్ అన్వయాలు

పాశ్చాత్య తత్వవేత్తల్లో కనిపిస్తున్న భావభౌతికవాద తాత్విక అంశాలను అంబేడ్కర్ సమకాలీన తత్వశాస్త్రానికి అన్వయిస్తూ పోయారు. మేథావికి, రాజ్యాధికారానికి జరిగే పోరాటంలో అంబేడ్కర్ అనేక సందర్భాల్లో ఒక మేథావిగా విజయం పొందుతూనే వచ్చారు. రాజ్యాధికారాన్ని కకావికలం చేసిన సందర్భాలను ఆయన సృష్టించ గలిగారు. ఏది భాషించినా లోతైన పరిశీలన, వాద ప్రతివాద నిపుణత ఆయన్ని మరో బుద్ధుడిగా భారతదేశంలో నిలబెట్టాయి. కేవలం హిందూ మతవాదుల సంకుచితత్వం వల్లే ఆయన్ని కొనియాడలేక పోతున్నాం. ఒక ప్రవక్తగా ఆయన్ని కీర్తించలేకపోతున్నాం. ఇది భారతదేశ మానసిక వైకల్యం. మనిషిని మేథోసంపన్నతి నుంచి కాక కులం నుంచి, పుట్టుక నుంచి, పుట్టిన కులం నుంచి చూశారు హిందూ మేథావులు. ఈ దౌర్భాగ్యం వలన ఎందరో తత్వవేత్తల సూక్తి నిచయాలు ఇప్పటికీ భారతదేశంలో *గుప్తనిధులుగా* దాగివున్నాయి. నిర్దాక్షిణ్యంగా భారతదేశం నుండి బౌద్ధాన్ని తరిమివేసిన హిందూ మతవాదులు నేడు ఆత్మహననానికి పాలుపడుతున్నారు. అంబేడ్కర్ 1956, అక్టోబరు15న నాగపూర్‌లో ఇచ్చిన ఉపన్యాసంలో ఇలా ఉద్ఘోషించారు:

“నాకున్నటువంటి విద్య వివేకాలు, ప్రజ్ఞానుభవాలతో ఎటువంటి సమస్యలనైనా ఎదిరించి పోరాడడం నాకేమంత కష్టమైంది కాదు. కాని ఒక పర్వతం వుంది. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులనే శ్రేణీయతలతో కూడిన కులవ్యవస్థ అనే భయంకరమైన పర్వతం మన నెత్తిపై వుంది. దీనిని క్రింద పడవేసి పేల్చివేయడమెలా అన్నదే మన ముందున్న ప్రశ్న. ఈ కారణం చేతనే మీకు బౌద్ధం గూర్చి పూర్తిగా తెలియచేయాలను కొంటున్నాను. ఇది నా విధిగా భావిస్తున్నాను కూడా.

బౌద్ధం మరణశయ్యపై ఉన్నదనో లేదా పూర్తిగా అంతరించి పోయిందనో కొందరు చెప్తారు. అదే నిజమైతే దాన్ని ఉన్నతమైన స్థితికి తీసుకొని రావాల్సిన బాధ్యత మనపై వుంది. ఇతరుల కేమాత్రం తీసిపోకుండా మనం గౌరవపాత్రులుగా మెలగాలి. మనకు విహారాలు, వనాలు వుండాలి. అందులో ప్రవచనాలను ఏర్పాటు చేసుకొంటూ బౌద్ధాన్ని తెలుసుకొంటూ వుండాలి.

నేను పుస్తకాలను వ్రాయడం ద్వారా లేదా మీ సందేహాలను తీర్చడం ద్వారా నా సాధ్యమైనంత మట్టుకు నేను చేస్తాను. ఈనాడు నేను మిమ్ము కోరేదల్లా మీరంతా

నాపై విశ్వాసముంచి నన్ననుసరించమనే. మీరు నాపై చూపించిన విశ్వాసాన్ని నా స్వప్రయోజనాల కోసం వాడుకోను. మీ అనుమానాలను తీర్చి మిమ్ము సంతృప్తులను గావించేందుకై ప్రయత్నిస్తాను.

ఒక మహత్తరమైన బాధ్యత మీ భుజస్కంధాలపై కూడా వుంది. చెడ్డపేరు తెచ్చే ఏ పనిని మీరు చేయకూడదు. మీకు గౌరవాన్ని తెచ్చి పెట్టే విధంగా మీరు మీమీ జీవితాలను దిద్దుకోవాలి. ఈ మతం మీ మెడకు బిగించిన త్రాడని మాత్రం భావించకండి.

బౌద్ధమత ప్రసక్తి వచ్చేసరికి మన భారతదేశం ఎడారిలా కన్పిస్తుంది. అలనాటి బౌద్ధ మత విశిష్టతను, అది పొందిన అత్యున్నతమైన స్థానాన్ని దృష్టిలో వుంచుకొని మీరీ మతాన్ని విశ్వాసంతో అనుసరించేలా ప్రయత్నించే బాధ్యత మీపై వుంది. మీరలా చేయని పక్షంలో ప్రజలీ 'ధమ్మదీక్ష' పట్ల నవ్వుతారు.

ఈ బౌద్ధమతం భారతదేశాని కొక్కదానికే కాదు, యావత్ర్పపంచానికీ లాభదాయకం కాగలదు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ప్రపంచ శాంతికి బౌద్ధమతమొక్కటే తప్పనిసరిగా అవసర పడుతుంది. మీరంతా అంటే బుద్ధుని అనుయాయులైన మీరంతా మీకు మీరుగా స్వేచ్ఛాజీవులయేందుకు ప్రయత్నించడమే కాక మీ దేశాన్ని కూడా అత్యున్నతమైనదిగా తీర్చి దిద్దేందుకు కృషిచేస్తూ, ప్రపంచం పట్ల కూడా శ్రద్ధ వహించేందుకీనాడు ప్రతినబూనాలి." [189]

అంబేద్కర్ బౌద్ధాన్ని తీసుకున్న సంఘటన భారతదేశాన్ని ఒక కుదుపు కుదిపింది. ఆనాటి ఆయన ఉపన్యాసంలో దార్శనికత వుంది. హిందూ సంస్కర్తగా జీవించడమే భారతదేశంలో కష్టం. అలాంటిది హిందూమతాన్నే కాలదన్నారంటే అది గొప్ప సాహస కృత్యం. పైగా ఆయన హిందూమతం యొక్క ప్రభావానికి గురైన బౌద్ధాన్ని కోరుకోలేదు.

## హిందూమతాన్ని పునాదులతో కూల్చే బౌద్ధం

హిందూమతాన్ని పునాదులతో కూల్చే బౌద్ధాన్ని ఆయన కోరుకున్నారు. బౌద్ధాన్ని ఒక సామాజిక విప్లవంగా కాక, ఒక ఆర్థిక రాజకీయ విప్లవంగా కూడా నడపాలని ఆయన భావించారు. బౌద్ధ సాంప్రదాయ వాదాన్ని, బౌద్ధ ఆచారవాదాన్ని ఆయన నిరాకరించి బౌద్ధ సామాజిక విప్లవాన్ని ముందుకు తీసుకొచ్చారు. ఇందులో

189. బౌద్ధధమ్మ విశిష్టతపై బాబాసాహెబ్ డా॥ అంబేద్కర్, సంకలనం:డి.సి.అహిర్, అనువాదం: పి.అబ్బాయి, పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ, హైద్రాబాద్, పేజి: 61,62.

రాజ్యాధికారాన్ని ఎదిరించడం ఒక్కటే కాక హిందూ వ్యవస్థ మొత్తాన్ని నిరసించారు. బౌద్ధాన్ని భారతదేశ దృక్పథంతోనే కాక ప్రపంచ దృక్పథంతో చూశారు. దళితుడిని ప్రపంచ మానవుడిగా చెయ్యాలంటే బౌద్ధం ఒక మార్గంగా ఉపయోగపడుతుందని ఆయన ఉద్దేశించారు. అందుకే ఆయన ఉపన్యాసాలన్నీ తాత్విక దర్శనాలే. బుద్ధుని తరువాత అన్ని తాత్విక నైతిక సూత్రాలు చెప్పినవాడు అంబేద్కరే. 1936లో ఆయన బౌద్ధాన్ని తీసుకోవాలని నిర్ణయం చేశారు. 1950 వరకు సుదీర్ఘమైన అధ్యయనం చేశారు. 1950 నుండి బౌద్ధాన్ని బోధించడం ప్రారంభించారు. 1954లో బర్మా బౌద్ధ మహాసభలో ప్రసంగించారు. 1956లో బౌద్ధ దీక్షను నాగపూర్‌లో ఐదు లక్షల మందికి ఇచ్చారు. ఆయన ఒక ప్రక్క రాజకీయ పోరాటాలు చేస్తూనే మరోప్రక్క తాత్విక పోరాటాన్ని మహత్తరంగా సాగించారు.

## సోక్రటీస్ స్థాయిలో అంబేద్కర్‌ను చూడలేని గుడ్డితనం

ఈ క్రమాన్ని మనం చూస్తే సోక్రటీస్ కాలంలో ఆయన రాజ్యదండనకు ఎదురు నిలబడి ప్రాణాలు అర్పించిన దానికంటె మిన్నగా అంబేద్కర్ ఆచరణ కనిపిస్తుంది. గ్రీకు తాత్విక చరిత్రకారులు సోక్రటీస్‌కి ఇచ్చిన స్థానం భారతీయ తాత్వికులు అంబేద్కర్‌కి ఇవ్వలేదు. పైగా ఆయన్ని తక్కువచేసి చూపించడానికి నిరంతరం ప్రయత్నించారు. నిజానికి సోక్రటీస్ సమకాలీనంలో ఆయన భావాలు రాయబడలేదు. ప్లేటో వాటిని అభివృద్ధి చేశాడు. సోక్రటీస్ కంటె కూడా ప్లేటో భావాలే వాటిలో ప్రతిఫలిస్తున్నాయి. ఆ విషయాన్నే 'ద హిస్టరీ ఆఫ్ వెస్టెర్న్ ఫిలాసఫీ'లో Bertrand Russell ఇలా వ్యాఖ్యానించారు:

"With Plato's account of Socrates, the difficulty is quite a different one from what it is in the case of Xenophon, namely, that it is very hard to judge how far Plato means to portray the historical Socrates, and how far he intends the person called 'Socrates' in his dialogues to be merely the mouthpiece of his own opinions. Plato, in addition to being a philosopher, is an imaginative writer of great genius and charms. No one supposes, and he himself does not seriously pretend, that the conversations in his dialogues took place just as he records them. Nevertheless, at any rate in the earlier dialogues, the conversation is completely natural and the characters quite convincing. It is the excellence of Plato as a writer of fiction that throws doubt on him as historian. His Socrates is a consistent and extraordinarily interesting char-

acter, far beyond the power of most men to invent: but I think Plato could have invented him. Whether he did so is of course another question." [190]

("ప్లేటో చెప్పిన సోక్రటీస్ చరిత్రలో ఒక సమస్య వుంది. ఇది గ్సెనోఫోన్ విషయంలో తలెత్తిన సమస్య కంటే భిన్నమైంది. ప్లేటో ఎంత వరకు చారిత్రక సోక్రటీస్‌ని చిత్రీకరించాడో ఎంత వరకు సోక్రటీస్ అనే వ్యక్తి జీవితాన్ని చిత్రీకరించాడో తెలుసుకోవడం చాలా కష్టం. ఎందుకంటే ప్లేటో రాసిన 'డైలాగ్స్'లో ఆయన సొంత అభిప్రాయాలు వున్నాయా అని అనిపిస్తుంది. ప్లేటో తత్వవేత్త, గొప్ప మేథావి. సొబగులు కూర్చగలిగిన సృజనాత్మక రచయిత. ఆయన 'డైలాగ్స్'ను సంభాషణలు జరిగినప్పుడు ఆయన యథాతదంగా సేకరించాడని ఎవరూ అనుకోరు. ఈ విషయంలో ప్లేటో కూడా పెద్దగా నటించలేదు. అయినప్పటికి తొలి దశలో జరిగిన సంభాషణలు పూర్తిగా సహజంగా వుంటాయి. పాత్రలు చక్కగా నప్పేవిగా వుంటాయి. నవలా రచయితగా ప్లేటోకున్న అద్భుత నైపుణ్యం ఆయన చరిత్రకారుడనే అర్హతపై అనుమానాలు రేకెత్తిస్తుంది. అయితే ఆయన సృష్టించిన సోక్రటీస్ ఎక్కడా తొణకని, అసాధారణమైన, ఎంతో ఆసక్తిని కలిగించే పాత్రగా దర్శనమిస్తాడు. చాలామందికి ప్లేటో సామర్థ్యం వుండదు. ప్లేటో మాత్రమే ఆ విధంగా సోక్రటీస్‌ను కనుగొనగలడు.")

సోక్రటీస్ ముఖం ద్వారా ప్లేటో తన భావాల్ని వ్యక్తీకరించాడనేది బెర్ట్రండ్ రస్సెల్ అభిప్రాయం. ఏదేమైనా సోక్రటీస్ ఆయన కాలంలో వున్న విశిష్ట వ్యక్తుల్లో ప్రథముడు అనేది చారిత్రక సత్యం. సోక్రటీస్ శిష్యుల్లో అత్యుత్తముడైన ప్లేటో తత్వశాస్త్ర విస్తృతికి ఎంతో దోహదం చేసే రచనలు చేశాడు. మానసిక ప్రపంచాన్ని విశ్లేషణ ద్వారా పెంచాడు. సోక్రటీస్ ఆత్మరక్షణ కోసం జైలునుంచి తప్పుకోవడానికి నిరాకరిస్తాడు. అది ఆయన వ్యక్తిత్వాన్ని పెంచింది. ఆయన జైలు నుండి మాట్లాడిన మాటలు మొత్తం ప్రపంచానికి ఆత్మగౌరవ సందేశాన్ని అందించాయి. జైలునుంచి తప్పించడానికి వచ్చిన క్రీటోతో ఆయన చేసిన సంభాషణలను ప్లేటో అద్భుతంగా వర్ణించారు. సోక్రటీస్‌లోని అంతర్మధనం ఒక జిజ్ఞాసకు దారితీసింది. ఏథెన్స్ వాసులు ఆయనకు మృత్యుదండన విధించిన తరువాత ఆయన ఇలా వ్యాఖ్యానించారు:

## సోక్రటీస్ ఆత్మగౌరవం

"మీ అన్యాయంలో నేను కూడా భాగస్వామిని కావడం కంటే చట్టం తరపున, న్యాయం తరపున నిలబడడమే మేలని భావించాను. నేను కారాగారాన్ని, చావుని

190. Socraties, History of Western Philosophy and its Connection with Political and Social Circumstances from the Earliest Times to the Present Day, Berdrand Russell, Page: 102.

అనాడు లెక్కచేయలేదు. అది మీకు తెలుసు. అది ప్రజాస్వామ్యం ఉండగా జరిగింది. ఆ తరువాత 30 మంది నియంతలు వచ్చారు. ఆ నియంతలు నన్నూ, మరో నలుగురినీ పిలిపించారు. వారు మా ఐదుగురిని సలామిస్ వెళ్ళమని ఆదేశించారు. సలామిస్‌కు వెళ్లి సలామీకి చెందిన నియోన్‌ని బంధించి తెమ్మన్నారు. నియంతలు అతడిని వధించాలనుకున్నారు. తమ నేరాలలో ఎంతమందిని వీలైతే అంతమందిని ఇరికించడానికి వారు ప్రయత్నించారు. ఆ వేళ కూడా నేను చావుకు భయపడను అన్న సంగతిని నిరూపించాను. మాటలలోనే కాదు. చేతలలో కూడా నేను భయపడింది కేవలం అపసవ్యమైన పనిని, అపవిత్రమైన పనిని చేయడానికి మాత్రమే. చావుకి కాదు. నియంతలు నన్ను తప్పుపని చేసేలా నిర్బంధించలేకపోయారు. సభాస్థలి నుంచి మేము బయటపడగానే మిగిలిన నలుగురు సలామిస్‌కు వెళ్లారు. నియోన్‌ను బంధించి తెచ్చారు. నేను మాత్రం వారితో వెళ్ళలేదు. నేను ఇంటికి వెళ్ళిపోయాను. నేను చేసిన ఆ పని వల్ల అనాడే నా ప్రాణం కోల్పోయి ఉండేవాడిని. అయితే 30 మంది నియంతృత్వం అతి త్వరలోనే అంతమైపోయింది. అందుకే బతికాను. ఈ విషయం కూడా చాలా మందికి తెలిసిందే.

నేను రాజ్యసేవలో ఉండి ఉంటే ఇంతకాలం బతికి ఉండేవాడినా చెప్పండి. ఎప్పుడూ సక్రమమైన దానిని, న్యాయాన్ని సమర్థించే సజ్జనుడిగా నేను రాజ్యసేవలో మనగలిగేవాడినా? ప్రజాసేవైనా, వ్యక్తిగతసేవైనా ఎల్లవేళలా నేను ఒకేలా ఉన్నాను. నన్నూ, నా శిష్యులనూ నీలాపనిందలకు గురిచేసిన వారు దిగజారిన నీచత్వానికి నేను ఎన్నడూ దిగజారలేదు. నిజానికి నాకు అధికారపూర్వకంగా చెప్పడానికి వీలైన శిష్యులు ఎవరూ లేరు. నేను తాత్విక కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నప్పుడు ఎవరైనా నా దగ్గరకు స్వేచ్ఛగా రావచ్చు, పోవచ్చు. నేను చెప్పేది వినవచ్చు. వినక పోవచ్చు. వారి ఇష్టం వచ్చిన వారు యువకులూ కావచ్చు, వృద్ధులూ కావచ్చు. నాకు డబ్బులు ఇచ్చినవారికే నేను బోధిస్తానన్నది లేదు. డబ్బులు ఇవ్వని వారికి బోధించనన్నదీ లేదు. వచ్చిన వాడు ధనవంతుడూ కావచ్చునూ, పేదవాడూ కావచ్చును. నన్ను ఎవరైనా ప్రశ్నించవచ్చు. నేను అడిగిన దానికి సమాధానం చెప్పవచ్చు. నేను చెప్పేది వినవచ్చు. అతడు ఆ తర్వాత సజ్జనుడైనా కావచ్చును. దుర్జనుడైనా కావచ్చును. ఈ విషయంలో నాపై అపనిందలు వేయడం వ్యర్థం. ఎందుకంటే నేను ప్రత్యేకించి పనిగట్టుకొని ఒకరికి చెప్పిందంటూ ఏమీ లేదు. మిగతా ప్రపంచానికి చెప్పనిది ఏదో తనకు మాత్రమే నేను చెప్పానని ఎవరైనా మీతో అంటే ఆ వ్యక్తి పచ్చి అబద్ధం చెబుతున్నాడని మాత్రం నేను మీకు చెప్పగలను." [191]

191. ఐదు సుప్రసిద్ధ ప్లేటో రచనలు, సోక్రటీస్ ఆత్మరక్షణ, క్రిటో, ఫేడో, అయోన్, మెనో – పేజి: 21,22.

నియతృత్వం తత్వవేత్తను బంధించ లేదని, తత్వవేత్తకు సత్యమే గీటురాయని, 'నా బోధలో స్వేచ్ఛా సమానత్వాలు వున్నాయి' అని మరణదండన విధించినప్పుడు సోక్రటీస్ చెప్పారు. అంతే కాకుండా తన సమాధానంలో 'ఈ వయస్సులో నేను నగరానికి నగరానికి తిరుగుతూ, నా ప్రవాసాన్ని మార్చుకుంటూ నేను వెళ్ళలేను, దేశబహిష్కరణ కంటే కూడా ఈ దశలో మరణమే నాకు అవశ్యకం' అని సోక్రటీస్ నివేదించాడు. 'నేను శిక్షకు అర్హుడనని అనుకోవడం లేదు. ఆ ఆలోచనకు నేను అలవాటు పడలేదు' అని ఆయన అన్నారు. "ఏడుస్తూ మొత్తుకుంటూ దీనంగా మిమ్మల్ని వేడుకుంటూ నేను ప్రవర్తించలేను. ఆ రకంగా ప్రవర్తించి నన్ను నేను కించపర్చుకోలేను. మీ తరహాలో మాట్లాడి బతకటం కంటే, నా తరహాలో వాదించి మరణించడం మేలు" అని నేను అనుకుంటున్నాను అని ఆయన నివేదించారు. ప్రమాద ఘడియల్లో నేలబారుగా, నీచంగా ప్రవర్తించడానికి నిరాకరిస్తానని ఆయన ఎలుగెత్తి చెప్పారు. "నేను పరుగెత్తలేను, కొంగుపట్టుకొని వేలాడలేను. అందుకనే తక్కువ వేదనతో అనుభవించే మృత్యువును నేను కోరుకుంటున్నాను" అని హృదయవిదారకంగా చెప్పారు.

## 'చచ్చిన జంతుమాంసం తినొద్దు!' అంబేడ్కర్ ప్రబోధం

సోక్రటీస్ మాటల్లోని ఆత్మగౌరవం తరతరాల తాత్వికులకు వెలుగుబాటగా నిలిచింది. అనేక సందర్భాల్లో హిందువులు చుట్టుముట్టినప్పుడు కూడా అంబేడ్కర్ తన పట్టుదలను వదలలేదు. ఆ సందర్భాలలో అంబేడ్కర్‌లో సోక్రటీస్ కనిపిస్తాడు. సోక్రటీస్ మాటల్లోని తీక్షణత అంబేడ్కర్ హిందువులతో చేసిన వాదనలలో కనిపిస్తుంది. సోక్రటీస్ తన మరణదండన సందర్భంలో "నన్ను శపించి అభిశంసించిన వ్యక్తులారా! మీరు ఒకసారి ఆలోచించండి. నేను మరణిస్తున్నాను, కాని నా మాటలకు ప్రవక్త వచనాలకు ఉండే శక్తి వుంది. నాకు మీరు విధించిన శిక్ష కంటే ఘోరమైన శిక్ష ఎదురుచూస్తుంది" అని ఏథెన్స్ సమాజాన్ని నిలదీస్తారు. సోక్రటీస్ మాటలు ఇప్పటికీ సమాజాన్ని కుదుపుతున్నాయి. ఒక సమాజం ఒక తత్వవేత్తని ఎందుకు నిందిస్తుంది? ఎందుకు వేధిస్తుంది? సమాజానికి ఎదురీది పోరాడే నిర్ణయాల్ని తత్వవేత్త ధైర్యంగా చేయగలుగుతాడు కాబట్టి అతనిపై ఆ సమాజం కక్ష పూనుతుంది. అంబేడ్కర్ నాగపూర్‌లో బౌద్ధదీక్ష ఐదు లక్షల మందికి యిచ్చినందుకు హిందూ సమాజం మొత్తం ఆయనపై కక్ష పూనింది. ఆ సందర్భంగా ఆయన మహోన్నతమైన సందేశాన్ని ఇచ్చారు. అందులో మనకు సోక్రటీస్ కనిపిస్తారు. ఆయన ప్రబోధాన్ని విందాం:

"ఈ మార్గాన్ని నేనెన్నుకోవడంలో నేనెన్నో నిర్దయ పూర్వకమైన విమర్శలకు లోనైనాను. కొన్ని విమర్శలు ఘాటుగా వున్నాయి. మరికొన్ని మోటుగా వున్నాయి.

అణగారిన నా ప్రజలను, పేదరికానికి లోనైన నా ప్రజలను నేనెన్నుకొన్న మార్గం ఈనాడు వారు అనుభవిస్తున్న సౌకర్యాలకు, రాయితీలకు దూరం చేస్తూ వారిని పెడత్రోవ పట్టిస్తుందని నన్ను నిందించారు. వారిని ఉద్ధరించడంలో నేనేమి చర్యలు తీసుకొన్నప్పటికి అస్పృశ్యులు అస్పృశ్యులుగానే వుండిపోతారంటూ కొందరు మరీ నొక్కి చెప్తున్నారు. మన పరిస్థితులను బాగుపరచుకొనుటకై ఇంతవరకు మనం అనుసరిస్తున్న మార్గాన్ని వదలి వేయడం మనకు తెలివైన పనికాదని చాలామంది సూచించారు. ఇటువంటి మోసపూరితమైన మాటలు షెడ్యూల్డు కులాల యువకుల్లోను, వయోవృద్ధుల్లోను అనుమానాలను, భయాలను రేకెత్తించే అవకాశాలున్నాయి. కాబట్టి ఈ ప్రశ్నకు నేను సమాధానమియ్యాలి. అనుమానాలను, భయాలను తొలగించడం ద్వారా మన ఉద్యమం బలపడుతుంది. ఈ సమస్యపై నేనెన్నో విషయాలను చెప్పాలనుకొంటున్నాను. ఆర్థికంగా మనం చితికిపోతామని, వెనుకబడిపోతామని చెప్పేవారు పాకీ పనులను, తోళ్ళను వొలిచి, వాటిని పదును పెట్టడం వంటి నీచమైన పనులను యింకెవరు చేస్తారోయని బాధపడిపోతున్నారు.

జంతువుల మృత కళేబరాలను తొలగించడానికెవరూ వుండరనే వారి అభ్యంతరం. చనిపోయిన ఆవుల్ని, గేదెల్ని, దున్నపోతుల్ని తీసివేసే పనిని మాల మాదిగలు మానుకొన్నారు. 'మాల మాదిగల్లారా! చనిపోయిన జంతువుల మాంసాన్ని తినకండి' అనే నినాదాన్ని నేనే యిచ్చాను. గత ముప్పై సంవత్సరాల క్రితం యీ వుద్యమాన్ని నేను ప్రారంభించాను. ఈ ఉద్యమం ఒక విధంగా మన హిందూ మిత్రులకు బాధ కల్గించింది. 'ఆవుల నుండి, గేదెల నుండి మీరు పాలను పితుక్కుంటారు. అవి చనిపోతే వాటి కళేబరాలను మేమే తియ్యాలని మీరు ఎదురుచూస్తుంటారు. ఎందుకు? మీ తల్లుల శవాలను దహనక్రియలకు మీరే మోసుకొని వెళ్లుచున్నప్పుడు మీ గోమాతల కళేబరాలను మీరే ఎందుకు మోసుకొని పోరాదు' అని వారి నడిగాను." [192]

సమకాలీన సమాజాన్ని ఎదురించడంలో అంబేద్కర్ మనకు సోక్రటీస్ అంతటివాడిలా కనిపిస్తారు. ఒక్కసారిగా హిందూ సమాజాన్ని ఇలా నిలవేసి ఆయన చేసిన విశ్లేషణలు వారు తిరిగి సమాధానం చెప్పలేనివిగా యీ నాటికీ మిగిలి వున్నాయి. ఒక సమాజంలో అంతర్భాగంగా జీవించే ఒక సమూహాన్ని మనుష్యులే కాదని తొక్కివేసిన ఆ దుర్భర జీవితాన్ని ఛేదించుకుని ఒక తాత్విక ప్రపంచంలో అడుగు పెట్టమని పిలుపునివ్వడంలో ఎంతో ముందుచూపు మనకు కనిపిస్తుంది. దానికి ఎదురైయ్యే ప్రమాదాలను ఆయన ఎదుర్కొనటానికి సిద్ధపడ్డారు. తత్వవేత్తల్లో వుండే పూర్తి పరిణితి ఈ పిలుపులో మనకు కనిపిస్తుంది. హిందూ మతాన్ని వదిలిపెట్టమని దళితులకు

192. బౌద్ధధమ్మ విశిష్టతపై బాబాసాహెబ్ డా॥ బి. ఆర్. అంబేద్కర్, పేజి: 46,47.

ఆయన ఇచ్చిన పిలుపు ప్రపంచ చరిత్రలోనే దళితులకు తాత్విక పరంగా ఒక మలుపు. పిలుపుకు ముందు సుదీర్ఘమైన చర్చలు, సంభాషణలు, అవగాహనలు, ఉత్తరప్రత్యుత్తరాలు జరిగాయి. బౌద్ధానికి బ్రాహ్మణవాదానికి, బౌద్ధానికి హిందూవాదానికి వున్న వైరుధ్యాలపై అంబేద్కర్ ఎన్నో స్పష్టమైన అభిప్రాయాలు చేయగలిగారు. 1950 సెప్టెంబర్ 20న అంబేద్కర్ బొంబాయిలో ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ "నేను రాజకీయ పోరాటాలను నిర్వహించాను. అస్పృశ్యుల సమస్యలపై నేను నిజాయితీగా పనిచేసి మీ శక్తి సామర్థ్యాలను, మీ కర్తవ్యాన్ని మీరు గుర్తెరిగేలా మిమ్ము తయారుచేశాను. ఇపుడీ కార్యక్రమాలను మీరు నిర్వహించగలరన్న విశ్వాసం నాకుంది. నేనిపుడు భారతదేశంలో బౌద్ధమతాన్ని పునరుద్ధరించి దానిని వ్యాప్తి చేయుటకై నా శేషజీవితాన్ని అంకితం చేయదలచాను. నిజానికి నా జీవిత అంతిమ ధ్యేయమిదే' అని అన్నారు.[193]

ఈ ప్రకటన చేసినప్పటి నుండి ఆయన తన మొత్తం కృషిని తాత్వికంగా మలిచారు. తాత్విక పునాదిలేని జాతి నశిస్తుందని, హిందూమతం కూడా అలా నశించిపోయేదే అని ఆయన ప్రగాఢంగా విశ్వసించారు. బౌద్ధం కులరహితమై, సమానహక్కులతో కూడిన ధర్మమని, హిందూ మతం కులవ్యవస్థను, అస్పృశ్యతను, అసమానతను, దోపిడిని ప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు. తత్వవేత్త ఒక సమాజం మురికికూపంలో వుంటే, దాన్ని బయటికి తీయడం కోసం అవసరమైతే ఎన్నో తీవ్రమైన నిర్ణయాలు చేయవలసి వుంటుదని అంబేద్కర్ స్పష్టం చేసారు.

అదొక యుద్ధక్రీడ, అది శాంతియుతమైందే, అయినా అది సమాజాన్ని పునర్నిర్మించేదిగా, సమాజాన్ని ఆలోచింప చేసేదిగా వుంటుంది. సోక్రటీస్ 'అపాలజీ'లో యిచ్చిన సందేశాన్ని బెట్రండ్ రస్సెల్ విశ్లేషిస్తూ ఆయన ఒక యోధుడిగా ఎలా ముందుకు వెళ్ళాడో చెప్పారు:

"He has been a soldier, and has remained at his post, as he was ordered to do. Now 'God orders me to fulfil the philosopher's mission of searching into myself and other men,' and it would be as shameful to desert his post now as in time of battle. Fear of death is not wisdom, since no one knows whether death may not be the greater good. If he were offered his life on condition of ceasing to speculate as he has done hitherto, he would reply: 'Men of Athens, I honour and love you; but I shall obey God rather than you, and while I have life and strength I shall never cease from the practice and teaching of philosophy, exhorting any one whom I meet...

193. అదే పుస్తకం, పేజీ: పరిచయం.

For know that this is the command of God; and I believe that no greater good has ever happened in the State than my service to the God." [194]

("ఆయన ఒక సైనికుడు. యుద్ధరంగంలో తనకు నియమించిన స్థానం వద్ద ఆజ్ఞాపించిన విధంగా వున్నాడు. ఇప్పుడు నేను 'నాలోకి నేను, ఇతరులలోకి నేను తాత్వికాన్వేషణ చేసే లక్ష్యాన్ని పూర్తి చేయమని దేవుడు నాకు ఆజ్ఞ ఇచ్చాడు.' యుద్ధం మధ్యలో అప్పజెప్పిన స్థానాన్ని వదలి పారిపోవటం సిగ్గుచేటు. మరణభయం వివేకం కాదు. ఎందుకంటే మరణం గొప్ప మంచి కాదో అవునో ఎవరికీ తెలియదు. 'ఇప్పటి వరకు నేను చేసిన సత్యాన్వేషణను మానేస్తే నాకు ప్రాణభిక్ష వుంటుందని షరతుపెడితే నేను ఈ విధంగా సమాధానం ఇస్తాను: ఎథెన్స్ ప్రజలారా, నేను మిమ్మల్ని గౌరవిస్తాను, ప్రేమిస్తాను. అయితే మీ కంటే దేవుడి ఆజ్ఞకే లొంగుతాను. నాలో బలం వున్నంత వరకు తత్వశాస్త్ర మథనం, బోధన ఆపే ప్రసక్తి లేదు. ఇతరులకు కూడా అదే సందేశాన్ని ఇస్తాను. ఇది దేవుడి ఆజ్ఞ. మీరు తెలుసుకోవాలి. నేను దేవుడికి చేసిన సేవ కంటే ఈ దేశానికి ఇంకో గొప్ప మేలు ఏదీ జరగలేదని నేను నమ్ముతాను.")

## సోక్రటీస్ మరణంలో యుద్ధ ప్రియత

సోక్రటీస్ మరణాన్ని కోరుకున్నా అందులో యుద్ధప్రియత వుంది. ఎందరో తాత్వికులు యుద్ధాన్ని జయించిన వారే కానీ, అంతర్గత యుద్ధాన్ని, సమాజానికి, తమకు జరిగే యుద్ధాన్ని వాళ్లు ఆపలేరు. సమాజం వెళుతున్న దిశగా వారు ప్రయాణం చేయరు. సమాజాన్ని నిలేస్తారు. దానితో పోరాడుతారు. అవసరమైతే మరణానికి వెనుకాడరు. కాని అంతిమంగా వారు విజేతలు, వారి పోరాటాన్ని సమాజం గుర్తిస్తుంది. సమాజం వారి మార్గాన్ని అనుసరిస్తుంది. వారు చనిపోయి కూడా వారి మాటను బ్రతికిస్తారు.

## బౌద్ధాన్ని సమకాలీనం చేసిన అంబేడ్కర్

అంబేడ్కర్ బుద్ధుణ్ని అనుసరించినా ఆయన బౌద్ధాన్ని సమకాలీనం చేస్తూనే వచ్చారు. బుద్ధుడు కూడా ఈ విషయాన్ని అంగీకరించాడు. తన బోధనలు నిరంతరం సమకాలీనం చేయబడాలని లేకపోతే అవి నశిస్తాయని చెప్పాడు. అవి అనుభవం పైన, హేతువాదంపైన ఆధారపడివున్నాయని బుద్ధుడు తన ధర్మసూత్రంలో ఇలా చెప్పాడు:

194. Socrates, History of Western Philosophy and its Connection with Political and Social Circumstances from the Earliest Times to the Present Day, Bertrand Russell, Page: 105.

"మహాపరినిర్వాణ సూత్రంలో ఆనందునితో బుద్ధుడు తన ధమ్మం హేతువాదంపైన, అనుభవంపైన ఆధారపడి వుందని, తన అనుయాయులు తన బోధనలను సరియైనవని అంగీకరించాల్సిన అవసరం లేదనీ, కేవలం తాను చెప్పాననన్న విశ్వాసంతో నమ్మాల్సిన పనికూడా లేదనీ చెప్పాడు. తన బోధనలు హేతువుపైన, అనుభవంపైన ఆధారపడి వున్నందున వాటిని కాలానుగుణ్యంగా మార్పు చేసుకొనే స్వేచ్ఛ వుందనీ, లేదా ఆయా కాల పరిస్థితుల ప్రాబల్యం వల్ల తన బోధనలలో ఆచరించడానికి వీలుపడవనుకొన్న వాటిని త్యజించవచ్చునని కూడా బుద్ధుడు చెప్పాడు. గతించిన కాలంలోని పనికిరాని సూత్రాలను ప్రస్తుత కాలానికి కూడా దిగుమతి చేసుకొంటూ బరువును పెంచుకోరాదని బుద్ధుడాశించాడు. తన ధమ్మం ఎల్లవేళలా నిత్య నూతనంగా వుండాలనీ, మనవాళికి ఉపయోగకరమైనదిగా వుండాలని వాంఛించాడు. అందుచేత బుద్ధుడు తన అనుయాయులకు అవసరాన్ని బట్టి తన మతసూత్రాలలో మార్పులు చేర్పులు చేసుకొనే స్వాతంత్ర్యానిచ్చాడు. ఇతర మతస్థాపకులు యింతటి ధైర్యసాహసాలను చూపలేదు. వారు తమ తమ మతాలను ఆధునీకరణ చేసేందుకు అనుమతించడానికి భయపడిపోయారు. అలా ఆధునీకరణ చేపట్టేందుకు (తమ అనుయాయులకు) స్వాతంత్ర్యాన్నిచ్చిన పక్షంలో తాము స్థాపించి, పెంచి పోషించిన మత సౌధాన్ని కూలద్రోయుదురేమో అని వారు భయపడ్డారు. బుద్ధునికి అటువంటి భయమేమాత్రం లేదు. తన మత పునాదుల పట్ల బుద్ధునికి అత్యంత విశ్వాసముంది. విగ్రహాలను ధ్వంసం చేసే ఎంతటి ఉగ్రవాదైనా తన మతసారాన్ని నాశనం చేయలేడని ఆయనకు తెలుసు. ఇవీ బుద్ధుణ్ణి సర్వోన్నతునిగా చేసినవి."[195]

ఏ మతమైనా, ధర్మమైనా అది సమకాలీనం అయితేనే సమాజ భవితవ్యాన్ని తీర్చిదిద్దగలుగుతుంది.

## బౌద్ధ స్వీకారం ద్వారా ఆర్థికాభివృద్ధి

బౌద్ధం ద్వారా అంబేద్కర్ దళితుల ఆర్థికాభివృద్ధిని కూడా కోరుకున్నారు. "హిందూ మతంలో వుండటం వల్ల 'మేము అస్పృశ్యులం, మేము ఎందుకూ కొరగాము' అనే న్యూనతాభావం వీరిలో వుండటం వలన వీరు సమాజంలో వున్న మిగిలిన విభాగాల్లోకి చొచ్చుకొని వెళ్ళలేక పోతున్నారు. ముఖ్యంగా వ్యవసాయం, వ్యాపారం, రాజకీయ నాయకత్వం, విద్యాధికత ఇవన్నీ పొందలేకపోతున్నారు. వీటిని

195. బౌద్ధధమ్మ విశిష్టతపై బాబాసాహెబ్ డా॥ అంబేద్కర్, పేజి: 41.

సాధించాలంటే తప్పకుండా వీరు హిందూమతాన్ని వదిలిపెట్టవలసి వుంది. హిందూమతం ఒక మూఢనమ్మకాల పుట్ట, భావవాద సంకెళ్ళమయం, మనిషి మెదడు మీద ఇనుప చట్రాన్ని బిగిస్తుంది. అందువల్ల ముందు హిందూమతాన్ని వీళ్ళు వదిలినట్లైతే విస్తృత సామాజిక శ్రేణుల్లోకి వీరు ప్రవేశిస్తారు. తద్వారా మానసిక వికాసం, మనోధైర్యం వీరికి ఏర్పడతాయి. వీరు ప్రపంచాన్ని మొత్తంగా అవగాహన చేసుకోగలుగుతారు. ఏ దేశంలో లేని అస్పృశ్యత ఇక్కడ ఎందుకు వుందో వీరు నిలదియ్య గలుగుతారు. ఆ విధమైన పరిణామానికి బౌద్ధం దోహదశక్తి అవుతుంది. ఏ మతమైతే మాకు స్వేచ్ఛనిస్తుందో, సమానత్వాన్నిస్తుందో, సాంఘికహోదాని ఇస్తుందో ఆ మతంలో చేరడానికి మేము వెనుకాడము" అని అంబేద్కర్ చెప్పినదాంట్లో అర్థం ఇదే.

## అంబేడ్కర్‌ది దీర్ఘకాలిక ప్రణాళిక

అంబేద్కర్ ప్రతి పనీ దీర్ఘకాలిక ప్రణాళికతోనే చేశారు. తన ప్రజలు అప్పటికి చదువులేని స్థితిలో వున్నా, రాబోయే కాలంలో దేశాన్ని అర్థంచేసుకునే వారు వీరే అనే స్పష్టమైన నిర్ణయంతో విస్తృతమైన వాఙ్మయాన్ని ఆయన సృష్టించారు. అప్పటికి వేల సంఖ్యలో కూడా దళితుల్లో చదవగల్గినవారు లేరు. కాని ఇపుడు కోట్లాది మంది ఆయన వాఙ్మయాన్ని చదివి భారతదేశ స్వరూప స్వభావాల్ని, హిందూమత మనస్తత్వాన్ని అర్థం చేసుకుంటున్నారు. అప్పటికి బౌద్ధ వాఙ్మయం కూడా హిందూ భావజాలంతో నిండిపోయింది. బుద్ధున్ని దశావతారాల్లో ఒకనిగా పరిగణించి, బౌద్ధమతాన్ని ధ్వంసం చేయడానికి హిందువులు అన్ని విధాల వారి శక్తిని ఉపయోగించారు. అందువల్ల బౌద్ధ సాహిత్యాన్ని కూడా సమకాలీనంచేయాల్సిన బాధ్యత అంబేద్కర్‌పై పడింది. అంబేద్కర్ అప్పటికే బౌద్ధాన్ని అనుసరిస్తున్న బౌద్ధులకు బౌద్ధసాహిత్య నిర్మాణ ఆవశ్యకతని నొక్కిచెప్పారు. బౌద్ధధర్మం క్లిష్టపరిస్థితిలో వున్నప్పుడు దాన్ని కాపాడవలసిన బాధ్యత బౌద్ధధర్మాన్ని అనుసరించే వారిపై వుందని ఆ కర్తవ్యాన్ని మనం నిర్వర్తించాలని ఆయన బోధించారు. అంతేకాక బౌద్ధం యొక్క గొప్పతనాన్ని ఆయన ప్రబోధించారు. బౌద్ధమతం యొక్క ప్రభావం ఆ తరువాత వచ్చిన అన్ని మతాల మీద వుందని చెప్తూ ముఖ్యంగా క్రైస్తవ మతం బౌద్ధాన్ని అనుసరించడం వల్ల విస్తృతి చెందిందని, ఇపుడు క్రైస్తవ మతంలోని సాంప్రదాయాలు ఎక్కువ బౌద్ధం నుంచే తీసుకున్నవని ఆయన ఇలా వివరించారు:

## బౌద్ధాన్ని అనుసరించిన క్రైస్తవ్యం

"అదే మీరు క్రైస్తవుల చర్చికి వెళ్ళండి. ఏం జరుగుతుందక్కడ? ప్రతి (ఆది)వారం అక్కడ ప్రజలు హాజరవుతారు. ప్రార్థనలు చేస్తారు. ఎవరో ఒక బోధకుడు బైబిల్ నుండి ఏదైనా ఒక విషయాన్ని ప్రస్తావిస్తూ యేసుక్రీస్తు ఏమి చెప్పాడో అది గుర్తు చేస్తూ అలా పాటించాలని ప్రసంగం చేస్తాడు. దాదాపు నూటికి తొంభై పాళ్లు సారంలోను, రూపంలోనూ బౌద్ధాన్ని క్రైస్తవ మతం అనుసరించినదని చెప్తే మీరాశ్చర్యపోతారు. ఇది మనలో చాలా మందికి తెలియదు. మీరు రోమ్ వెళ్ళి అక్కడ వున్న పెద్దచర్చిని చూస్తే మీకు భారుట్ వద్దనున్న 'విశ్వకర్మ' అనే పెద్దగుడి మీకు గుర్తుకు వస్తుంది.

విషా బిగ్నె అనే చైనా దేశస్థుడు బౌద్ధమతంపై ఒక గ్రంథాన్ని వ్రాశాడు. ఆయన మత ప్రచారకుడు కూడా. బౌద్ధానికి, క్రైస్తవానికి మధ్య పోలికలెలా వచ్చాయో అని ఎంతో ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తాడు. క్రైస్తవ మతాన్ని బౌద్ధం అనుసరించిందని చెప్పడాని కాయన సాహసించలేదు. బౌద్ధాన్ని క్రైస్తవ మతం అనుసరించిందని కూడా ఆయన అంగీకరించలేదు. అసలు జరిగినదంతా యిదే. మన మతాన్ని బౌద్ధులలో వ్యాప్తి చేయడానికిపుడు మనం క్రైస్తవం నుండి కొన్ని పద్ధతుల ననుసరించే కాల మాసన్నమయిందని అనుకొంటున్నాను. ప్రజలు ఎక్కడ తప్పు దారిని వెళతారోయని పోలీసు నిలబడి కాపలా కాస్తున్నట్లుగా బౌద్ధ ధమ్మం మనకు ప్రతిరోజూ అనుక్షణం మనలను వెన్నంటి వుంటున్నట్లుగా బౌద్ధుల కెరుకపరచాలి. ఇది చేయకపోతే ఈ మతం బహుశా శిథిలావస్థలోనే వుండి పోతుంది. బౌద్ధ దేశాలలో యిప్పటికీ కూడా బౌద్ధం పరిస్థితి ఆశాజనకంగా లేదనిపిస్తుంది. కాని దాని ప్రాముఖ్యత మాత్రం చెక్కు చెదరలేదు. ఇందులో అనుమానించాల్సింది లేదు." [196]

బౌద్ధాన్ని అనుసరించడం వల్లే క్రైస్తవ మతం ప్రపంచవ్యాప్తంగా విస్తృతమైంది. హిందూమతం కూడా బౌద్ధానికి ముందు 'కర్మ'కు పరిమితమై వుండేది. హిందూమతంలో బోధకులు బౌద్ధ అనుకరణ నుంచే పెరిగారు. ఇటువంటి బౌద్ధాన్ని దళితులు తీసుకోవడం వల్ల వారు ముందు తమ న్యూనత నుంచి, మానసిక దౌర్బల్యం నుంచి బయట పడుతారని విస్తృతమైన జీవన ప్రాతిపదిక వున్న ఆ మతంలో చేరాలని అంబేద్కర్ తన ప్రజలకు బోధించారు. వైదిక మత భావజాలాన్ని ఆచరణాత్మకంగా ఎదిరించిన బౌద్ధం వైదికమతం నిషేధించిన కులాలకు ఔషధం. అసలు బౌద్ధమతాన్ని స్వీకరించడం వల్లనే అస్పృశ్యతకు గురిచేయబడ్డారనే అంబేద్కర్ వాదన, చారిత్రక నిరూపణలు దళితుల్ని యుద్ధయోధులుగా మారుస్తాయి.

196. అదే పుస్తకం, పేజి: 66.

## హిందూమతంలో ఉండటం అంటే అందులో బంధీలుగా ఉండటమే

'హిందూ మతంలో వుండి మనం ఎన్ని పోరాటాలు చేసినా మళ్ళీ మనం హిందూ సామాజిక వ్యవస్థలో బంధీలుగానే మిగిలిపోవాల్సి వస్తుంది' అని అంబేద్కర్ విశ్లేషించారు. ఆయనది కేవలం మత మార్పిడికాదు. సామాజిక సాంస్కృతిక రాజకీయ ఆర్థిక పరిణామాలను అన్నింటిని ఆయన మతమార్పిడి నుండి విశ్లేషించారు. మతమార్పిడిని ఆయన ఒక 'మహావిప్లవంగా' భావించారు, ఆచరించారు, ఆచరింపజేశారు. గ్రామాల్లో చిన్న చీకటి గుహల్లో జీవించే దళితులు లక్షలాది ప్రజలుగా కూడటం, సమీకరించ బడటం ఆయన ఒక విప్లవంగా భావించారు. ప్రపంచ దేశాల్లో వస్తున్న సాంస్కృతిక విప్లవాల స్ఫూర్తిని దళితులు ఆయన కాలంలోనే అందుకున్నారు. ఒక దళితుడు బౌద్ధబోధకుడిగా మారే అవకాశం వుంది కాని, ఒక అస్పృశ్యుడు హిందూ మతంలో బోధకుడు కాలేడు. కులతత్వం యొక్క ఈ చక్రాన్ని ఆయన మతమార్పిడి వల్లే బద్దలు కొట్టాలనుకున్నారు. బ్రాహ్మణునికి తప్ప యితరులకు పీఠాధిపత్యం, ఆచారత్వం లేని హిందూమతం దళితుడిని ఎప్పటికీ విముక్తి చేయదని ఆయన నమ్మడమే కాక వాటిని శక్తివంతమైన సూత్రాలుగా మలిచారు. ఇప్పటి బౌద్ధారామాల్లా కాక బౌద్ధాన్ని వినూత్నంగా ముందుకు తీసుకెళ్ళాలని ఆయన సూచించారు:

"మిత్రులారా, నేనెవరినీ విమర్శించాలన్న కోరిక నాకు లేదని చెప్పాలనుకొంటున్నాను. కాని మతమనేది సామాజిక పునరుద్ధరణకు నైతిక బలమనుకొంటే మీరు నిర్విరామంగా ప్రజల చెవుల్లో మారుమ్రోగిపోయేలా ధమ్మాన్ని ప్రచారం చేయాలి. పాఠశాలల్లో పిల్లలెన్ని సంవత్సరాలు చదవాల్సి వుంటుంది? ఒక్కరోజు మీ పిల్లలను పాఠశాలకు పంపించి తరువాత వారిని మానిపించి యింటి వద్దనే వుంచుకొంటే వారు విద్యావంతులుగా ఎదిగిపోతారని మీరనుకోరు. విద్యావంతుడయ్యేందుకు పిల్లవాడు ప్రతిరోజు స్కూలుకు వెళ్తూవుండాలి. అక్కడ ఐదు గంటలుండాలి. ప్రతిరోజూ ఏకధాటిగా చదవాలి. అప్పుడు మాత్రమే పిల్లవానిలో కొంతమేరకు విజ్ఞానం పెరుగుతుంది. అదే పాండిత్యం. ఇక్కడ బౌద్ధారామాలు పాఠశాలల వంటివి కావు. భిక్షువులు తమ తమ ఆరామాలకు ఏ ఒక్కరోజైనా ప్రజలను పిలిచి నీతిని పురిగొలిపే ఏదైనా ఒక విషయంపై బోధించడాన్ని నేనెన్నడూ చూచి వుండలేదు." [197]

---

197. అదే పుస్తకం, పేజి: 65.

## బౌద్ధ నిర్మాణ సూత్రాలు - సామాజిక అవసరం

అంబేద్కర్ బోధించిన పద్ధతిలో బాల్యావస్థనుంచి బౌద్ధబోధనల్ని వ్యక్తిత్వంతో సమన్వయించినట్లైతే భారతీయుల జీవన చిత్రాలు మరింత పరిపూతంగా వుంటాయి. మహాపరినిర్వాణ సూక్తలో బౌద్ధసూత్రాలకు సంబంధించిన అంశాలు ఇలా చెప్పబడ్డాయి:

"The four earnest meditations.
The fourfold great struggle against sin.
The four roads to saintship.
The five moral powers.
The five organs of spiritual sense.
The seven kinds of Wisdom, and
The noble eightfold path." [198]

('నాలుగు ముఖ్యమైన ధ్యానాలు,' 'పాపానికి వ్యతిరేకంగా నాలుగంచెల పోరాటం,' 'అత్యున్నత స్థితికి నాలుగు మార్గాలు,' 'ఐదు నైతికశక్తులు (పంచశీల),' 'ఆధ్యాత్మిక స్పృహ కల్గించే ఐదు ఇంద్రియాలు,' 'ఏడు విధాల జ్ఞానం,' 'మహోన్నతమైన ఎనిమిది విధాల మార్గం–అష్టాంగ మార్గం.')

బౌద్ధం ఒక నిర్మాణాత్మకమైన జీవనశాస్త్రంగా రూపొందింది కాబట్టే అది ప్రపంచ మంతా వ్యాపించింది. ప్రపంచదర్శనంగా ఈనాడు విస్తృతి అవుతూ వెళుతూనే వుంది. ఈ క్రమం నుంచి అంబేద్కర్ దళితులకి ఈ విస్పష్టమైన ఆదేశాల్ని ఇవ్వగలిగారు. 1951లో 'మహాబోధి సొసైటీ ఆఫ్ ఇండియా' ఢిల్లీవారు ఏర్పాటు చేసిన సమ్మేళనంలో అంబేద్కర్ మాట్లాడుతూ తక్కిన వారు కలిసిరాకపోయినా దళితులకు మాత్రం బౌద్ధం తీసుకోవాల్సిన అవసరం వుందని నొక్కిచెప్పారు. ప్రపంచ మానవులుగా దళితులు ఎదగాలనేది ఆయన తపనలోని అంతరార్థం.

## మార్క్సిజాన్ని అనుసరించేవారు కూడా బౌద్ధాన్ని అనుస రించాలి

అయితే హిందూ మార్క్సిస్టులు ఇంత విస్తృతార్థంలో బౌద్ధాన్ని అర్థం చేసుకోలేకపోతున్నారు. మార్క్సిజం ఇంత విస్తృతమైన జీవన విధానాన్ని అందించలేదని వారు గ్రహించలేక పోతున్నారు. పేదరికం పోవడంతోపాటు మనిషి కొక విస్పష్టమైన వ్యక్తిత్వ శిల్పం వుండాలని, అది ఇతరులను బాధించేదిగానో, హింసించేదిగానో, అపహాస్యం చేసేదిగానో, అవమానించేదిగానో వుండకూడదని, అలా చేసినట్లైతే మరలా ఆ భావజాలం హిందూవాదంలోకే జారిపోతుందని, పోరాటం అనేది జీవితం నుంచి, సంఘం నుంచి నిరంతరం జరగవల్సిందని, సమానత్వం కోసం మానవుడు నిరంతరం పోరాటం చేయవల్సిందేనని, స్వేచ్ఛకోసం మానవుడు తపించవలసిందేనని, అది ఎవరి ఆధిపత్యంలో రాదని ఆయన చాలా స్పష్టంగా చెప్పారు.

198. Buddhist-Suttas, T.W.Rhys Davids, Page: 61.

## విద్యాలయాల నిర్మాణం-అంబేడ్కర్

ఆయన ఒకప్రక్క బౌద్ధవిప్లవాన్ని గురించి చెప్తూనే మరో ప్రక్క విద్యాలయాల నిర్మాణం మీద దృష్టిపెట్టారు. ఆయన కృషిని డా॥రాజేంద్రప్రసాద్ కూడా మెచ్చుకొనక తప్పలేదని ధనంజయ్ కీర్ ఇలా చెప్పారు:

"In July and August Ambedkar was busy with his educational activities. He had started a new college at Aurangabad, and the foundation-stone of the new building for the college at Aurangabad was laid a few days later, on September 1, by the president of the Indian Republic, Dr. Rajendra Prasad, who paid a glowing tribute to Ambedkar for his erudition and for his zeal in spreading education among the poor classes. He commended highly the aims and ideals of the People's Education society." [199]

అంబేడ్కర్ సామాజిక విద్యని, ధార్మిక విద్యని, మేధోసంపన్నమైన విద్యని ఒకే కాలంలో ప్రోత్సహించారు. కొన్ని వేల సంవత్సరాలు బుద్ధికి పదును లేని దళిత జాతుల బుద్ధికి పదును పెట్టే అన్ని కార్యక్రమాల పట్ల ఆయన ఉత్సుకతను చూపించారు. ఆయన జీవితక్రమాన్ని మనం పరిశీలిస్తే ప్రపంచ చరిత్రలో అంత విస్తృత జీవన క్రమం వున్నవారు మనకు కనిపించరు. *కొందరు తాత్వికులుగా, కొందరు శాస్త్రవేత్తలుగా, కొందరు పోరాటవీరులుగా, కొందరు విద్యావంతులుగా మనకి కనిపిస్తారు. కాని ఒక తాత్వికుడే పోరాటవీరుడైతే, అతనికి విద్యాసంస్కృతి పుష్కలంగా వుంటే, అతని జీవిత దర్శనం ఎలా వుంటుందో అంబేడ్కర్‌లో మనం చూస్తాం.* అయితే ఆయన జీవితం నల్లేరుమీద బండిలా సాగలేదు. ప్రపంచంలో ఎవ్వరూ ఎదుర్కొనలేని ద్వేషాన్ని ఆయన ఎదుర్కొన్నారు. కాంగ్రెసు పత్రికలు, భజంత్రీలు, స్తోత్రపరులు. ఆయన ముఖచిత్రం మీద బురద జల్లారు. ఆయన ఒక తాత్వికుడు గానే గాక రాజనీతిజ్ఞుడు కూడా. ఆయన చేసిన నిర్ణయాలు, విశ్లేషణలు కఠినతరమైనవి. మోసపూరితమైన కపటదారుల్ని విమర్శించడానికి ఆయన ఎప్పుడూ వెనుకాడలేదు. హిందూమతాన్నే కాదు హిందూ వేషధారుల్ని కూడా ఆయన వదలలేదు. ముస్లింలను వంచిస్తున్న జిన్నాను కూడా ఆయన వదలలేదు. ఆ క్రమంలో ఆయన తన మీద వచ్చిన విమర్శలను ధైర్యంగా ఎదుర్కొన్నారు.

## విమర్శను ఎదుర్కొని నిలిచిన అంబేడ్కర్

కర్కశమైన విమర్శలను, విమర్శకులను ఆయన ఎలా ఎదుర్కోగలిగారో ఆయన మాటలలోనే విందాం:

---

199. Dr. Ambedkar Life and Mission, Page: 431.

"నా మీద దుమ్మెత్తి పోస్తున్నది కాంగ్రెస్ పత్రికలు. వాటిని గురించి నాకు బాగా తెలుసు. ఈ పత్రికల విమర్శలకు నేను ఎలాంటి విలువా ఇవ్వను. ఈ పత్రికలు నా వాదనలను ఎప్పుడూ ఖండించలేదు. నేను చేసిన ఏ పని అయినా దుమ్మెత్తిపోయటమే వీటికి తెలుసు. నిందించటమే తెలుసు. నేను చెప్పింది చెప్పినట్టు రాయవు, లేనిపోనివి ఏవో రాస్తాయి. వక్ర భాష్యాలు చెప్తాయి. నేను ఏం చేసినా సరే ఈ కాంగ్రెసు పత్రికలు నాకు వ్యతిరేకంగా ప్రతిఫలిస్తాయని చెప్పుకోవచ్చు. ఇది నేనేమీ అనుచితంగా అంటున్న మాట కాదు. గడిచిన అనేక సంవత్సరాలుగా, కాంగ్రెస్ వారు తిట్టి పోస్తూ వచ్చిన జిన్నాను, నేను విమర్శిస్తే ఈ కాంగ్రెస్ పత్రికలు భరించలేక పోతున్నాయి. నా పట్ల ఈ కాంగ్రెస్ పత్రికల వ్యతిరేకత ఎంత వ్యక్తిగతమైనదో దీనిని బట్టే స్పష్టమౌతున్నది.

కాంగ్రెస్ పత్రికలు నన్నెంత తీవ్రంగా నీచంగా తిట్టిపోసినా, నేను మాత్రం నా విధిని నిర్వర్తించ వలసిందే. నేనేమి విగ్రహారాధకుడను కాను, వాటిని పగల గొట్టాలన్నదే నా విశ్వాసం. నేను గాంధీని, జిన్నాను ద్వేషిస్తున్నానంటే నేను భారత దేశాన్ని మరింతగా ప్రేమిస్తున్నందువల్లనే. ఇది ద్వేషం కూడా కాదు, అయిష్టతే! ఒక జాతీయవాది అసలైన విశ్వాసమదే. మనుష్యుల కంటే దేశమే మిన్న అని, గాంధీనీ, జిన్నానూ ఆరాధించడం, భారతదేశానికి సేవచేయడం అనేవి రెండు వేరువేరు విషయాలనీ, ఒక్కొక్కసారి ఇవి పరస్పరం విరుద్ధం కూడా కావచ్చుననీ, ఏదో ఒకనాడు, నా దేశ ప్రజలు గ్రహిస్తారన్న ఆశలు నాకున్నవి." [200]

## అంబేడ్కర్ మార్గంలో భాగ్యరెడ్డివర్మ

డా॥బి.ఆర్.అంబేడ్కర్ ఏం మాట్లాడినా, ఏం చేసినా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని చేసారు. ఈనాటికీ కాంగ్రెస్ మోసాలను అర్థం చేసుకోలేని దళితులు ఆ మత్తులో అంబేడ్కర్ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్ళలేక పోతున్నారు. దళితుల వెనుకబాటుకు కారణమైన హిందూమతం ఎంతప్రమాదకరమో, కాంగ్రెస్కూడా అంత ప్రమాదకరమని అయన స్పష్టంగా నమ్మారు. ఆ చైతన్యంతోనే ఆయన తన విశ్లేషణల్ని తన ప్రజలు భవిష్యత్తులోనైనా గ్రహించగలరనే నమ్మకాన్ని వ్యక్తంచేసారు. అంబేడ్కర్కి ముందు, అంబేడ్కర్కి సమకాలీనంలో ఆయా రాష్ట్రాలలో నడిచిన 'ఆదిఆంధ్ర', 'ఆదిద్రావిడ', 'ఆదిహిందూ' ఉద్యమాలకు ఈ తాత్విక స్పష్టత లేకపోవడం వల్లనే ఆ ఉద్యమాలు ఫలితాలను సాధించలేకపోయాయి. ఒక రకంగా అధునిక యుగంలో

200. ఉపోద్ఘాతం, రెనడే, గాంధీ, జిన్నా - డా॥బాబాసాహెబ్ అంబేడ్కర్ రచనలు-ప్రసంగాలు, సంపుటం-1, పేజి: 265.

అంబేద్కర్ వచ్చిన తరువాతే దళిత ఉద్యమానికి ఆధునిక రాజకీయ స్పష్టత వచ్చింది. అనేక రూపాల్లో అప్పటి వరకు పోరాడుతున్న దళితుల్ని ఒక వేదిక మీదకు అంబేద్కర్ తీసుకురాగలిగారు. అనేక మత్తుల నుండి వీరిని విముక్తి చేశారు. నిజాం రాష్ట్రంలో భాగ్యరెడ్డి వర్మ, అరిగే రామస్వామి వంటి వారు నడిపిన ఉద్యమాల్లో కూడా పరిమితులు వుండటానికి కారణం తాత్వికంగా వారికి స్పష్టత లేకపోవడమే. ఆ తరువాత అంబేద్కర్ ప్రభావం వీరందరి మీద పడింది. అంబేద్కర్ ప్రభావానికి బి.యస్.వెంకటరావు మరింతగా గురైయ్యారు. 1936 మే30న బొంబాయిలో జరిగిన మహర్ మహాసభకు అంబేద్కర్ ఆయనను ఆహ్వానించడమే కాక అధ్యక్ష స్థానం కూడా ఇచ్చారు. హైద్రాబాద్ రాష్ట్రంలో ఇరవై లక్షల మంది బడుగు వర్గాల మీద అంబేద్కర్ ప్రభావం బలంగా పడింది. ఏ జాతైనా పైకి రావాలంటే తాత్విక పునాది చాలా అవసరం. ఈ స్పష్టత వల్లే అంబేద్కర్ జాతీయోద్యమ కాలంలో ప్రజల్నే కాక మొత్తం భారతదేశంలో వున్న దళిత నాయకుల్ని సమీకరించ గలిగారు. దళితుల పోరాటాన్ని ఒక జాతీయోద్యమంగా కాక దాన్ని ఒక కులఉద్యమంగా చూడటంలోనే మార్క్సిస్టుల వెనుకబాటుతనం బైటపడింది.

అంబేద్కర్ తన పోరాటానికి జన సమీకరణతో పాటు ఆర్థికవనరులు కూడా తానే కూర్చుకోవడం ఒక ఛాలెంజ్ అయింది. నిర్భాగ్యులైన జనం నాయకుల్ని పోషించడంలో, వారి సాహిత్యాన్ని స్వీకరించి, ప్రోత్సహించడంలో వెనుకబడి వుంటారనేది మనకు తెలిసిన సత్యమే. ఈ వత్తిడిని అంబేద్కర్ తీవ్రంగా ఎదుర్కొన్నారు. బుద్ధుడికి మద్దతునిచ్చిన రాజులు ధనవంతులు. ఆయన భావజాలంలో నడవడమే కాక చైత్య (బౌద్ధ ఆశ్రమాలు) నిర్మాణాలకు ఎంతో సహకరించారు. పోషకులు లేక అంబేద్కర్ ఆర్థిక వనరులను సమీకరించడంలో ఎంతో తీవ్రమైన వత్తిడికి గురయ్యారు. అయితే చిత్తశుద్ధి, దీక్ష, పట్టుదల వుండటం వల్ల ఆయన ఎన్నో నిర్మాణాత్మకమైన కార్యక్రమాలు చేయగలిగారు. ఆయన ప్రతిభా ఉత్పత్తులను, చిత్తశుద్ధిని చూసే అనేక దాతలు ముందుకు వచ్చారనేది చరిత్ర చెప్తున్న సత్యం.

## నాయకత్వ నిర్మాణ దక్షత

డా॥ అంబేద్కర్‌లో మరొక గొప్పతనం వుంది. ఆయన తన కార్యకర్తల్ని, ప్రజల్ని ఎంతో ఉత్సాహపరిచేవారు. ఆయన దగ్గర నిరుత్సాహం లేదు. భవిష్యత్తుమీద ఆశ కల్పించేవాడుగా ఎప్పుడూ తన అనుయాయుల్ని నిరుత్సాహ పరచలేదు. ఆయన సమక్షంలో ప్రజలు ఎలా వుంటారో నరేంద్ర జాదవ్ 'ఔట్‌క్యాస్ట్'లో ఇలా వివరించారు:

"Dr Ambedkar's inspiring leadership had stimulated the rise of a whole army of local leaders and activists. All these men had two things in common - immaculately clean attire and impressive oratory. Their oratory drew on Babasaheb's concepts and teaching. Though most activists had only rudimentary education, fired by Ambedkar's ideology, they spoke logically and with great conviction. Their language was close to the rural idiom, and hence went straight to the hearts of their listeners. It didn't matter if someone said 'late India's Prime Minister' instead of 'India's late Prime Minister'. The audience was never pedantic. Those rough-and-ready speakers were one with their audience." [201]

"(ఉత్తేజపరుస్తున్న డా॥ అంబేడ్కర్ నాయకత్వం ఒక పెద్ద స్థానిక నాయకుల, కార్యకర్తల సైన్యం ఏర్పడటానికి దారితీసింది. వీరందరిలో రెండు సామాన్య లక్షణాలు కనిపిస్తాయి. అతి పరిశుభ్రమైన వస్త్రధారణ, అకట్టుకునే వాగ్ధాటి. వారి ఉపన్యాలకు మూలం బాబాసాహెబ్ బోధనలు, సిద్ధాంతాలు. అధికమంది కార్యకర్తలు అంత చదువుకున్న వారు కాకపోయినా అంబేడ్కర్ సిద్ధాంతంతో ప్రజ్వలింపబడి వారు గొప్ప నిబద్ధతతో, తార్కితతో ఉపన్యాసాలు ఇచ్చేవారు. భూమిభాషతో వారు ఇచ్చిన ఉపన్యాసాలు సూటిగా శ్రోతల హృదయాలను తాకేవి. వారి మాటలలో తప్పులు దొర్లినా ప్రజలు పట్టించుకొనేవారు కాదు. మోటుగా, ధాటిగా మాట్లాడే ఉపన్యాసకులు ప్రజలతో మమేకం అయ్యేవారు.)"

ప్రజల్ని ఉత్తేజపరిచే వాడే ప్రజానాయకుడు అవుతాడు. ప్రజా ఉద్యమాలు ప్రజాధనంతో నడవాలని అంబేడ్కర్ ఆలోచన. ఆయన నాలుగు నుంచి ఎనిమిది అణాల వరకు చందా వసూలు చేసేవారు. ఉద్యమం బ్రతకాలంటే చందాలు ఎంత అవసరమో వాటి లెక్కలు కూడా అంతే అవసరమని అంబేడ్కర్ వాటి విషయంలో జాగ్రత్తగా వుండేవారు. అంబేడ్కర్ అంటే ప్రజలలో ఎంతో గౌరవం వుండేది. అంబేడ్కర్ జయంతులు ఆనాడే చాలా పెద్ద ఎత్తున జరిగేవని ఒకనాటి అంబేడ్కర్ జయంతిని 'ఔట్‌క్యాస్ట్'లో జాదవ్ ఇలా వర్ణించారు:

"Important events on our social calendar were Ambedkar's birthday and public meetings. Ambedkar's birthday brought a huge procession, and those who participated were dressed in their festive best. At its head, the proces-

201. Laying a foundation, Making of the Second Generation, Outcaste A memoir, Narendra Jadhav, Page: 228.

sion had a massive photograph of Ambedkar on a bullock-cart or a truck. There were firecrackers, and euphoric youth playing lezim - a small, belled contraption - and throwing colours in the air. If ever someone had the audacity to join the procession drunk, he was given a beating he would never forget. Women activists, dressed all in white, were an important part of the procession." [202]

("మా సామాజిక క్యాలెండర్‌లో అతి ముఖ్యమైన పండుగలు అంబేద్కర్ జన్మదినం, ఆయన ఉపన్యసించే బహిరంగ సభలు. అంబేద్కర్ పుట్టిన రోజున ప్రజలు భారీ ఊరేగింపులు చేసేవారు. ఆకర్షణీయమైన పండుగ దుస్తులలో వారు ఆ ఊరేగింపులలో పాల్గొనేవారు. ఊరేగింపు ముందు ఎద్దులబండి లేక ట్రక్కుపై వుంచిన అంబేద్కర్ చిత్రం వుండేది. ఊరేగింపు పొడవున టపాసులు పేల్చేవారు. పరవశత్వంలో వున్న యువకులు 'లెజిం' అనే చిన్న వాయిద్యాన్ని వాయిస్తూ గాలిలోకి రంగులు చల్లేవారు. ఎవరైనా తాగి ఊరేగింపులో కలిస్తే అతనిని జీవితంలో మరచిపోని విధంగా చితకబాదేవారు. ఊరేగింపులో తెల్లటి వస్త్రాలు ధరించిన స్త్రీ కార్యకర్తలు ప్రముఖంగా కనిపించేవారు.")

ఒక ప్రజానాయకుడిగా బ్రతికున్నపుడే ఇంత ప్రజా గౌరవాన్ని పొందిన వారు తక్కువ. ఇలా అంబేద్కర్ ప్రజల గౌరవాన్ని పొందడానికి కారణం ఆయనలోని నిజాయితీ. అంబేద్కర్ దళితులలో రాజకీయ చైతన్యాన్ని కలిగించే క్రమంలో నిరక్షరాస్యుల్లో కూడా ఎంతో ఉత్తేజాన్ని కలిగించారు. సభలలో ఆయన తన పార్టీ గుర్తు ఏనుగు యొక్క పెద్ద పెద్ద కటౌట్లు పెట్టించి గుర్తును సులభంగా జ్ఞాపకం చేయగలిగారు. సభలకు ముందు సంగీత, జానపద గీతాలాపన, డప్పుల కార్యక్రమాలు జరిగేవి. ఈ కార్యక్రమాలు ప్రజల్లో ఉత్తేజం కల్గించేవి. అంబేద్కర్ మాట్లాడే సమయంలో మాత్రం గుండుపిన్ను పడితే వినపడేంత నిశ్శబ్దంగా వుండేది. అంబేద్కర్ తన ఉపన్యాసాల్లో హక్కుల కోసం పోరాటం, ఆత్మగౌరవం కోసం పోరాటం, రాజకీయ అధికారం కోసం పోరాటం, ఇలా అనేక రంగాల్లో పోరాటం చేయవల్సిన బాధ్యతని తన ప్రజలలో ప్రేరేపించేవారు. ఆయన హిందూ సంస్కృతికి ప్రత్యామ్నాయంగా అనేక రూపాల్ని ప్రజల్లోకి తీసుకువచ్చారు. గణపతి ఉత్సవాల్లో పాల్గొన కుండా దళితులు తమదైన సొంత సంస్కృతిని నిర్మించడంలో అంబేద్కర్ ఎంతో నిర్మాణాత్మకమైన కృషి చేశారు. ఎందరో నమ్మకమైన శిష్యులు అంబేద్కర్‌కు వుండేవారు. వారి అనుభవాలను సేకరించినట్లైతే 'ఔట్‌క్యాస్ట్' లాగా ఎన్నో ఉద్గ్రంథాలు వస్తాయి.

202. Ibid, Page: 229.

నరేంద్ర జాదవ్ తన తండ్రి అంబేద్కర్ నుండి ఎలా ఉత్తేజం పొందాడో, తన తండ్రి నుండి తాను ఎలా ఉత్తేజం పొందాడో 'జెటక్యాస్ట్'లో విశ్లేషణాత్మకంగా ఇలా వివరించాడు:

"The most profound way in which Babasaheb Ambedkar influenced my father's generation was to teach them the importance of education. 'Educate, Unite and Agitate' did not remain a mere slogan; it became the vow of the entire Dalit community. So Dada was always watchful about our studies. If we didn't study enough and scored low marks, he did not hesitate to thrash us. Though there was no effusive praise for a good report card, his face would light up looking at it. His eyes sparkled with such love and pride that we didn't mind his silent appreciation." [203]

("విద్య ప్రాముఖ్యతపై బాబాసాహెబ్ అంబేద్కర్ నా తండ్రి తరంపై చెరగని ముద్ర వేశారు. ఎంతో లోతుగా వారిని ప్రభావితం చేశారు. 'బోధించు, సమీకరించు, పోరాడు' అనేది కేవలం నినాదంగా మిగిలిపోలేదు. మొత్తం దళిత సమాజానికి ఆ మూడు ఆజ్ఞలు పవిత్ర ప్రమాణాలైనాయి. అందువల్లే మా తండ్రి మా చదువుల పట్ల ఎంతో జాగ్రత్త, ప్రత్యేక శ్రద్ధ వహించారు. మేము సరిగ్గా చదవక తక్కువ మార్కులు తెచ్చుకుంటే మమ్మల్ని తీవ్రంగా కొట్టడానికి ఆయన సందేహించే వారు కాదు. బాగా మంచి మార్కులు తెచ్చుకున్నప్పుడు ఆయన మమ్మల్ని ప్రత్యక్షంగా పొగిడేవాడు కాదు గాని ఆయన ముఖం దేదీప్యమానంగా వెలిగిపోయేది. ఆయన కళ్ళు ప్రేమతో, గర్వంతో తలతలలాడేవి.")

## శిష్యులు - విద్యావ్యక్తిత్వ శిల్పాలు

అంబేద్కర్ విద్యకు ఇచ్చిన ప్రాధాన్యతను ఆయన శిష్యులు తమ బిడ్డల పట్ల చూపించారు. ఒక జాతి తన నాయకుడ్ని బట్టే ముందుకు వెళ్ళుతుంది. విద్య చారిత్రక నేపథ్యాన్ని ఆయా జాతులకు ఎరుకపరుస్తుంది. దాని వల్ల వాళ్ళు తమ చరిత్ర పునాదుల్ని తెలుసుకుంటారు. ఎక్కడ అణచబడ్డారో, ఏయే యుగాల్లో నిర్వీర్యం చేయబడ్డారో తెలుసుకుంటారు. సామాన్యంగా అణగద్రొక్కబడ్డ జాతుల్ని చరిత్ర వక్రీకరిస్తుంది. విద్యలేని జాతుల్ని పరాధీనులుగా పేర్కొంటుంది. అంబేద్కర్ ఈ విషయంలో చైతన్యంగా వుండటమే కాక తానే చరిత్రను నిర్మించడం ప్రారంభించారు. విద్యకి, చరిత్రకి వున్న అవినాభావ సంబంధాన్ని ఆయన లోతుగా అధ్యయనం చేశారు. ఈ క్రమంలో నల్లవాళ్ళ చరిత్రను ఆయన విస్తృతంగా చదివారు.

203. Ibid, Indomitable Dada, Page: 237.

అంబేద్కర్ సంస్కృతిపై కూడా చాలా అవగాహన వున్న మేధావి. ముఖ్యంగా హిందూ సంస్కృతికి ప్రత్యామ్నాయాన్ని ఆయన నిర్మిస్తూ వెళ్ళారు. ఆయన మీటింగులు జరిగేటప్పుడు ముందు దళిత సాంస్కృతిక వాతావరణం ఎలా రూపొందుతుందో జాదవ్ 'ఔవుట్‌క్యాస్ట్'లో ఇలా తెలిపారు:

"Before the actual meetings started, there were musical programmes. People loved to hear martial songs presented by reputed shahirs or folk poets, who played on a simple drum called a duf, to accompany the songs. Later, these jalsas came to be replaced by bands. The bands did not play popular songs; their music was based on folk music, and it looked to Ambedkar's life and philosophy for its content, presented in the form of lilting songs. One of the chartbusters in Wadala went, 'Bhimrao is my soulmate....' It was even played at weddings and the listeners were spellbound every time they heard it." [204]

("అసలు ఉపన్యాసాలు ప్రారంభమయ్యే ముందు పాటల, వాయిద్యాల కార్యక్రమాలు జరిగాయి. ప్రముఖ జానపద గాయకులు, కవులు వీరగాథలను, పాటలను వినిపించేవారు. ఆ కార్యక్రమాలను ప్రజలు చూడటానికి ఎగబడేవారు. పాడేటప్పుడు కళాకారుల 'డఫ్' అనే సాధారణమైన డ్రమ్మును వాడేవారు. తరువాత బ్యాండు టీములు జానపద సంగీతాన్ని వినిపించేవి. అవి ప్రాచుర్యాన్ని పొందిన పాటలను పాడేవి కావు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలన్నీ అంబేద్కర్ జీవితాన్ని, సందేశాన్ని, తత్వశాస్త్రాన్ని ప్రతిధ్వనించేవి. వాటిలో 'భీమ్‌రావ్ నా ఆత్మ బంధువు...' అనే పాట మన ప్రజల నాలికపై వుండేది. పెళ్ళిళ్లప్పుడు ఆ పాటని ప్రముఖంగా వినిపించేవారు. ఆ పాట విన్న ప్రతిసారి మనవారు పరవశత్వంలో మునిగిపోయేవారు.")

హిందూ సంస్కృతి మానవుల్ని బానిసలుగా చేస్తుంది. దళిత సంస్కృతి మానవులను ఉత్తేజితం చేస్తుంది. శ్రమ సంస్కృతి నుండి పుట్టిన డప్పు, డోలక్కు, చిందు ఇవన్నీ దళితుల్లో దాగివున్న చైతన్యస్ఫూర్తిని రగిలిస్తాయి. మనిషిలో నిద్రాణమైన కళాస్రవంతిని ఉప్పొంగింప చేసే సాంస్కృతిక ప్రదర్శనలు అంబేద్కర్ కాలంలోనే అభివృద్ధి చెందాయి. దళిత పాంతర్స్, దళిత మహాసభ, దళిత సంఘర్షణ సమితి అంబేద్కర్ తరువాత తరంలో ఆ పరంపరను ముందుకు తీసుకెళ్ళాయి. దళిత సాంస్కృతిక భేరి అంబేద్కర్ కాలం నుండే మ్రోగడం ప్రారంభించింది. హిందువుల సభలలో భజనలు, భక్తిగీతాలు, నిర్వీర్య ప్రసంగాలు కొనసాగేవి.

204. Ibid, Laying a foundation, Page: 229.

## జాతిని ఉత్తేజపరిచిన అంబేడ్కర్ సభలు

కాని అంబేడ్కర్ సభలలో చైతన్య ప్రవాహం ప్రజలను ముంచెత్తేది. ఆయన మాట్లాడిన అంశాలు శ్రోతలను ఉత్తేజపరిచేవి. భవిష్యత్తు మీద ఆశలను కల్పించేవి. జీవితం మీద నమ్మకం కలిగించేవి. పోరాట స్ఫూర్తిని పెంపొందించేవి. ఆ వారసత్వాన్ని శక్తివంతంగా, భారతదేశ వ్యాప్తంగా ఇప్పటికీ దళిత కళాకారులు కొనసాగిస్తున్నారు. అంబేడ్కర్ వ్యక్తిత్వాన్ని పట్టుకున్న దళితులలో చాలా మార్పు వచ్చింది. ఒక జాతి యొక్క వస్త్రధారణ ఆ జాతి నాగరికతకు గుర్తు. డిగ్నిటితో కూడిన అంబేడ్కర్ వస్త్రధారణ దళితుల్ని ఉత్తేజపరిచి 'మనం విద్యావంతులమయితే మంచి వస్త్రాలను ధరించవచ్చు' అనే నమ్మకాన్ని కల్గించింది. ఒక పది యేండ్లలోనే భారతదేశ వ్యాప్తంగా దళితుల వస్త్రధారణలో విస్తృతమైన, అనూహ్యమైన మార్పు వచ్చింది. స్త్రీలలో, చిన్నపిల్లల్లో ఈ మార్పును మనం ప్రత్యేకంగా గుర్తించవచ్చు. జంతువుల్ని పూజించే హిందువులు, మనుషుల్ని ఇంత నిర్దాక్షిణ్యంగా ఎందుకు వెలివేస్తున్నారన్న ప్రశ్న పొటమరించింది. పెండ్లిళ్ళు, పండగలు మొదలైన వాటిని ఉత్సాహంగా దళితులు చేసుకోవడం ప్రారంభించారు. జాతిని అన్ని దిశలుగా వెలిగించటమే సంస్కృతి అవుతుంది. ఒక జాతిని మార్చడానికి ఒక నమ్మకమైన నాయకుడు అవసరం. అతను తన స్వార్థం కోసం కాక జాతి భవిష్యత్తు కోసం ఆలోచన-ఆచరణ చేస్తాడనే విశ్వాసం అతి ముఖ్యం. ఆ బలమైన విశ్వాసాన్ని మొట్టమొదట అంబేడ్కర్, తరువాత ఆయన అనుయాయులు దళితుల్లో కలిగించారు. హిందువులు తమ పండగలకు పరవాన్నాలు, లడ్లు ఇతర తినుబండారాలు ఎలా చేసుకుంటారో దళితులూ అలాగే చేసుకోగల్గుతున్నారు. జాతి వికాసానికి సంతోషం ముఖ్యం. సంతోషం లేని జాతి నిస్సహాయం అవుతుంది. ఒక జాతిలో వుండే ఉత్సాహం, చైతన్యం, ఆలోచన, మేథోవికాసం ఆ జాతుల్ని ముందుకు నడిపిస్తాయి. అస్పృశ్యులుగా చెప్పబడుతున్న దళితజాతిలో ఈ ఉత్సాహాన్ని అంబేడ్కర్ ఒక ఉద్యమంలా తీసుకొచ్చారు. తమ పిల్లలను చదివించుకోవాలనే ఒక తపన, ఒక త్యాగం, ఒక అంకితభావం దళిత ప్రజల్లో వచ్చింది. ఇది పెద్ద విప్లవం, ఈ క్రమాన్ని చాలామంది విప్లవంగా గుర్తించలేకపోయారు. ఈ విప్లవం చేయడానికి అంబేడ్కర్‌కి స్ఫూర్తినిచ్చిన మహాత్మా జ్యోతిబాపూలే సామాజిక విప్లవ ప్రదాత. ఈ విషయం 'ఔవుట్‌క్యాస్ట్'లో ఇలా విశ్లేషించబడింది:

" In a historic event in 1873, Jyotiba Phule, a teacher in a Christian school coming from the gardener community, established the first non-Brahmin social organization that emphasized education for the masses and advocated reduction

of Brahmin ritual power. Significantly, Phule educated his childless wife, Savitri, and made her a role model. Savitri started teaching other women in a school although passers-by often abused her for this radical behaviour by pelting stones and shouting obscenities. Over the years, Jyotiba established many schools for untouchables and women and emerged as a creative pioneer in mass education.

"Interestingly, when the Prince of Wales visited India in 1889, he was greeted with signs:

"Tell the grandma we are a happy nation.
"But 19 crores are without education." [205]

("1873లో జరిగిన ఒక చారిత్రక సంఘటనకు క్రిస్టియన్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న జ్యోతిబాపూలే ఆద్యుడయ్యాడు. ఆయన తోటమాలి కులస్తుడు. దేశంలో తొలి బ్రాహ్మణేతర సాంఘిక సంస్థను ఆయన ప్రారంభించాడు. ప్రజలందరికీ విద్య, బ్రాహ్మల మతగుత్తాధిపత్యంపై పోరాటం ఈ సంస్థ లక్ష్యాలు. పూలే తన భార్య సావిత్రికి స్వయంగా విద్యనేర్పడం గమనార్హం. సావిత్రి ఇతర స్త్రీలకు చదువు నేర్పించసాగింది. అయితే స్త్రీవిద్య కోసం కృషి చేస్తున్న ఆమెను బూతులు తిట్టి, రాళ్లు విసిరి కొందరు తరచూ అవమానించేవారు. పూలే అంటరానివారి కొరకు, స్త్రీల (బాలికల) కొరకు అనేక పాఠశాలలు ప్రారంభించి సార్వత్రిక విద్యకు నాంది పలికాడు.

ఆసక్తికరంగా వేల్స్ రాజకుమారుడు 1889 లో భారతదేశం సందర్శించినపుడు ఈ నినాదాలు ఆయనకు స్వాగతం పలికాయి.

'మీ నాన్నమ్మకు చెప్పండి. మా దేశం సంతోషంగా వుంది.
అయితే 19 కోట్ల మంది నిరక్ష్యరాసులు వున్నారు.' ")

## జ్యోతిభాఫూలే ఉద్యమ స్ఫూర్తి

భారతదేశంలో అత్యున్నతమైన పోరాటవీరుల్లో జ్యోతిరావ్‌పూలే ప్రముఖులు. ఆయన ఉద్యమం నుండి ఎన్నో పాఠాలను నేర్చుకున్న గాంధీ ఆయన పేరును ఎక్కడా పేర్కొనలేదు. చివరకు ఆయన బిరుదు 'మహాత్మా'ను కూడా తగిలించి గాంధీకి విపరీతమైన ప్రచారం హిందూ రాజకీయవాదులు తెచ్చారు. రాజకీయ

205. Ibid, Notes-1, Untouchability, Caste system and Dr. Ambedkar, Page: 269.

శంకరాచార్యులుగా గాంధీని తీర్చిదిద్దారు. చరిత్రకారులు గాంధీని అర్థం చేసుకోకుండా ఆయన్ని కొనియాడుతూ వచ్చారు. కాని అప్పట్లో అత్యున్నతంగా వెలుగొందిన గాంధీని ఇప్పుడు భారతదేశం మరచిపోతోంది. మహాత్మాపూలే ఆలోచనలు మాత్రం విస్తృతంగా పరుచుకుంటున్నాయి. మహాత్మాపూలే ఆనాడు విద్యకిచ్చిన ప్రాధాన్యాన్ని అంబేడ్కర్ గుర్తించి దాన్ని ఒక మహా ఉద్యమంగా నడిపించారు. పూలేను తన గురువుగా ప్రకటించుకోవడమే కాక తన గ్రంథాల్ని ఆయనకు అంకితం ఇచ్చి ఆయన గొప్పతనాన్ని వేనోళ్ళ చాటారు.

## మార్క్సిస్టులు అంబేడ్కర్‌ని అనుసరించాలి

అంబేడ్కర్‌లోని విశ్వమానవ దృక్పథం బ్రాహ్మణేతరులైన అనేకమంది తత్వవేత్తలను సమాజం ముందుకు తీసుకువచ్చింది. మనిషి నిర్మలంగా, కల్మషరహితంగా వున్నపుడే సత్యాన్ని సత్యంగా ప్రకటించగలడు. భారతీయ కమ్యూనిస్టులు భారతదేశ చరిత్రను ఆర్థిక కోణం నుంచే చూసి రాస్తున్నపుడు సామాజిక కోణం నుంచి అంబేడ్కర్ 'శూద్రులు ఎవరు?', 'అస్పృశ్యులు ఎవరు?' గ్రంథాలను ప్రచురించి భారతదేశ చరిత్ర అధ్యయనానికి ఒక నూత్న కోణాన్ని, పరిశోధనా దృష్టిని కలుగచేశారు. ప్రపంచవ్యాప్తంగా అనేక విశ్వవిద్యాలయాల్లో ఆయన లేవనెత్తిన ప్రశ్నల మీద ఈనాడు చర్చ జరుగుతోంది. భారత ఉపఖండంలో అణచబడిన జాతుల యొక్క నిజచరిత్ర ఈనాడు విశ్లేషణాత్మకంగా చర్చించ బడుతోంది. భారతీయ కమ్యూనిస్టులు ఆర్థిక విప్లవానికి చూపుతున్న చొరవ సామాజిక విప్లవానికి చూపలేక పోవడం వలన హిందూ సంస్కృతిని ఎదుర్కోలేక పోతున్నారు. ప్రత్యామ్నాయాన్ని నిర్మించలేక పోతున్నారు. అంబేడ్కర్ తరువాత ఆయన వారసులు భారతదేశంలో ఈ కర్తవ్యాన్ని శక్తివంతగా ముందుకు తీసుకెళ్ళుతున్నారు అనటంలో అత్యుక్తి లేదు. ఈనాడు ఆర్.ఎస్.ఎస్, విశ్వ హిందూ పరిషత్, బి.జె.పి తమ మతోన్మాద ఎజెండాని కర్కశంగా, క్రూరంగా అమలు పరుస్తున్న పరిస్థితులలో అంబేడ్కర్‌వాదాన్ని భారతీయ కమ్యూనిస్టులు శాస్త్రీయంగా అర్థం చేసుకోవాల్సి వుంది. హిందూమతాన్ని కూకటివేళ్ళతో పెళ్లగిస్తే తప్ప భారతదేశానికి విముక్తిలేదు. ఈ సమస్యను నిర్లక్ష్యం చేయడం వల్లే స్వాతంత్ర్యం సంపాదించినా భారతదేశానికి విముక్తి లేకపోయింది. ఇక్కడే మనకు అంబేడ్కర్ యొక్క దార్శనిక వ్యక్తిత్వం ప్రత్యక్షమవుతుంది. ఉద్యమం అంటే అది ఆర్థిక సంస్కరణలకే పరిమితం కాకూడదని జీవితంలోని అన్ని పార్శ్వాలను ప్రభావితం చేయాలని ఆయన పేర్కొన్నారు. హిందూవాదంలో సంస్కరణలు కల్ల.

హిందూ జీవన విధానంలోని అసమానతలను తొలగించాలంటే సమూలంగా హిందూ మతాన్నే తొలగించాలి. ఆ స్థానంలో బౌద్ధాన్ని పరివ్యాప్తి చేయాలని అంబేద్కర్ ప్రవచించారు.

## దళితులపై ఈనాటికీ హిందూ మత ప్రభావం

దళితులపై కూడా హిందూవాద ప్రభావం, ముఖ్యంగా చదువుకున్న వారిపై బలంగా వుంది. తాము ఏ సమాజం నుంచి వచ్చారో ఆ సమాజాన్ని వీరు విస్మరిస్తున్నారు. విద్యావంతులైన దళితుల్లో మూఢనమ్మకాలు, వారి స్త్రీలలో భక్తి పూజలు పెరుగుతున్నాయి. క్రైస్తవులైన దళితుల్లో కూడా వారి అభివృద్ధి అంతా దేవుడి వల్లే జరిగిందని చెప్పుకుంటున్నారు. సామాజిక ఉద్యమాల ప్రభావం వల్ల వారు ఎదిగిన సంగతి మరచి పోతున్నారు. ప్రపంచ సామ్రాజ్యవాదం ఎరవేస్తున్న వస్తు వ్యామోహానికి వీరు గురి అవుతున్నారు. తమ స్తోమతకు మించిన కోరికలతో అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు. విద్య నుంచి జ్ఞానానికి పరివర్తితం చెందాల్సిన దళిత విద్యార్థులు చెడువ్యసనాల వైపు, మూఢనమ్మకాల వైపు ప్రయాణిస్తున్నారు. తమ పిల్లలకి కర్తవ్యబోధ చేయకుండా వారిలో జీవితం పట్ల, సమాజం పట్ల అలసత్వాన్ని పెంచుతున్నారు. జ్ఞానతృష్ణ నుంచి పక్కకు తొలగి వ్యామోహాలకు దాసుల అవుతున్నారు.

## దళితులు-వ్యసనాలు

ఏ జాతికైతే చారిత్రక స్పృహ వుండదో ఆ జాతి భవిష్యత్తును నిర్మించుకో లేదు. ఒక నిర్దిష్టమైన తత్వశాస్త్రం లేకపోయినట్లైతే చెడు అలవాట్లతో జాతులు అంతరిస్తాయి. ఇవాళ దళితులు మద్య ప్రియులైయ్యారు. 'మొలాసిస్' నుండి తీసిన ఒక రకమైన సారాయికి వీళ్ళు అలవాటు పడ్డారు. తాటి చెట్టులోంచి తీసే కల్లుకు కుంకుడు కాయల నుండి తీసిన అరిష్ట కలిపి సేవించి వీరు ఆరోగ్యాన్ని కుల్లబొడుచు కుంటున్నారు. ఇవన్నీ మనం జాగ్రత్తగా గమనిస్తే కేవలం ఆర్థిక ప్రయోజనాలు, ఉద్యోగాలు ఒక జాతి విముక్తికి మొదటి మెట్లు మాత్రమే. తప్పకుండా ప్రతి దశాబ్దంలో ఆ జాతిలో వస్తున్న లోపాలని శాస్త్రీయంగా విశ్లేషించి వాటిని తొలగించుకొనే తాత్విక ఉద్యమాలు నడుపుకోవాల్సిందే. తాత్వికత లోపించిన జాతి లోపభూయిష్టమై నశిస్తుంది. అందుకే అంబేద్కర్ నైతిక విలువలతో నిండిన బౌద్ధాన్ని ఈ జాతులకు సూచించారు.

## బౌద్ధ తత్వవేత్తలు - జ్ఞానతృష్ణ

బౌద్ధం మనిషికి జీవన విధానాన్ని నేర్పింది. పంచేంద్రియాల్ని అదుపు చేసింది. క్షుద్ర విద్యల ద్వారా బ్రతకటం కాక శ్రమ ద్వారా బ్రతకటం నేర్పింది. మనిషిని

కొలబద్ధగా తీసుకొని అతనిలోని వివేచనకు పట్టం గట్టింది. మనిషి సుఖం కోసం నిత్యమోహితుడు అవుతుంటాడు. దాన్ని నియంత్రించగల ఆత్మస్థైర్యానికి బౌద్ధ సూత్రాలు సరైన మార్గాన్ని నిర్దేశిస్తాయి. జ్ఞాని అయినవాడు, అనుభవశాలి అయినవాడు, తెలివిగలవాడు ఇంద్రియలోలుడు కాలేడు. వాడు తాను నిర్దేశించుకున్న మార్గంలో ముందుకు నడుస్తాడు. బౌద్ధం నుండి వచ్చిన పూర్ణకాశ్యకుడు, మక్కలి గోశాలికుడు, అజితకేశ కంబళుడు, ప్రకుథ కాత్యాయనుడు, సంధ్యయ బేలట్టికృతుడు వంటి వారు సత్యాన్వేషణలో జ్ఞానం కోసం పరిత్యాగం చేసి ఎన్నో ధార్మిక విషయాల్ని సమాజానికి బోధించారు. సామాజిక స్పృహలేని మతధర్మ శాస్త్రాలు సమాజానికి దుఃఖమే కల్గిస్తాయి. బోధకులు తమను తాము పవిత్రులుగా భావించుకొని ప్రజలను నిందిస్తూ వారిని తక్కువవారిగా చూస్తుంటే వారిని ఎలా విముక్తి చేయగలరు? బోధకులు, ఉద్యమకారులు సమాజంలో చొచ్చుకుపోవాలి. సమాజాన్ని పట్టిపీడిస్తున్న రుగ్మతలను తెలుసుకొని వాటిని తొలిగించ గలగాలి.

## హిందూవాద దండనీతి

సమాజాన్ని అణగద్రొక్కిన చాతుర్వర్ణ వ్యవస్థ, బ్రాహ్మణవాదం సమాజంపై దండనీతిని, శిక్షలను అమలు జరిపాయి. అంబేద్కర్‌వాదం ఇందుకు భిన్నంగా సమాజంలోని ప్రజాస్వామ్యవాదానికి పతాకం ఎత్తింది. మనిషిని వివేచన ద్వారా మేలుకొల్పాలి గాని భయపెట్టి కాదని ఆయన వాదించారు. ముఖ్యంగా అంబేద్కర్ దళితులలో దాగున్న మానసిక బలహీనతలను పోగొట్టి వారిని శక్తివంతులైన మనుష్యులుగా తయారుచేయడానికే బౌద్ధాన్ని బోధించారు. అయితే హిందూవాదులు అదిమ జాతుల్ని తమ హిందూ ఆచారాలకు, కర్మకాండలకు మలిపి వారిని మళ్ళీ హిందువులుగా మార్చాలనే ప్రయత్నం నిరంతరంగా కొనసాగిస్తున్నారు. ఈ ప్రయత్నాల నుంచి మనం విముక్తి కావాలంటే మన మానసికశక్తిని, జ్ఞానసంపదని పెంపొందించే తాత్విక సామాజిక విప్లవాలను బలోపేతం చేయాలి. మరొక ప్రక్క క్రింద జాతులు కూడా కులతత్వాన్ని పెంచి పోషిస్తున్నాయి. కులతత్వం పెరిగే కొద్దీ అణగారిన జాతులకే ప్రమాదం. దళితుల్ని ప్రధాన స్రవంతిలోకి రాకుండా అది నిరోధిస్తుంది.

## దళితులపై హిందూ పునరుద్ధరణవాద ప్రభావం

హిందూవాదులు ఈ రోజు కేవలం కులవాదం ద్వారా రాజకీయ అధికారం పొందగలుగుతున్నారు. మిగిలిన కులాల వారిని భావబానిసలుగా, కేవలం అభ్యర్థించేవారిగా మలచి, వారికి చిన్న చిన్న వరాలు ఇచ్చి, తమ రాజకీయ ఆధిపత్యాన్ని

కులం పునాదుల మీద నిలుపుకుని కొనసాగిస్తున్నారు. సమాజంలో వుండే అనేక అంశాలను మతపరంగా మలచి, కులపరంగా మలచి బ్రాహ్మణవాదాన్ని బ్రతికించుకుంటూ వస్తున్నారు. ఇవాళ బ్రాహ్మణవాదం దళితులపై కూడా పనిచేయడానికి కారణం అంబేద్కర్ యిచ్చిన 'కులనిర్మూలన' పిలుపును వీరు ఆలోచించకపోవడమే, అందుకోకపోవడమే.

రాజకీయ జీవితం, రాజకీయ కార్యాచరణ లేని జాతులు బానిసలుగానే బతుకుతాయి. సంపన్నులైన క్షత్రియులు కూడా సుఖభోగాల వారసత్వం వలన కూలిపోయారు. బ్రాహ్మణవాదమే వీరిలో వ్యసనాలను ప్రేరేపించిందనేది మన ముందున్న చారిత్రక సత్యం. సోక్రటీస్, అరిస్టాటిల్ స్థాయిలో అంబేద్కర్ దళితులకు విముక్తి మార్గాన్ని ప్రవచించారు. ఆయన దేవుడు కాదు ఆరాధించడానికి. ఆయన గొప్ప తాత్వికులు. సమాజాన్ని పునర్నిర్మించే సూత్రాలను అందించారు. ఆయన తత్వశాస్త్రమే కాదు, జీవితాన్ని, సమాజాన్ని సమపాళ్ళలో చదివారు. ఆయన ప్రపంచ చరిత్రను అధ్యయనం చేసి ప్రపంచంలో బానిసలు విముక్తి కావడానికి ఉపయోగపడే మానసికశక్తులు ఏయే ఉద్యమాలలో నిక్షిప్తమై వున్నాయో వాటినన్నిటిని ఆవాహన చేసుకొని మహోన్నతమైన మార్గాన్ని మనకు అందించారు. ఆయన పారదర్శకత్వాన్ని, బౌద్ధాన్ని తీసుకోవడానికి అయన చెప్పిన, ప్రబోధించిన విశ్లేషణలను మనం పరిశీలించినట్లైతే ఒక మహోన్నతమైన ప్రవక్త ఆయనలో మనకు కనిపిస్తారు. బౌద్ధాన్ని దళితులు ఎందుకు స్వీకరించాలో అంబేద్కర్ ఇచ్చిన కారణాలు 'ఔవుట్‌క్యాస్ట్'లో యిలా విశ్లేషించబడ్డాయి:

"Following the Yeola conference, there were a number of other conferences in Nashik, in Pune, and then a major one in Mumbai in 1936. Hundreds of activists like me had thrown themselves into the organization of these conferences. We discussed every small event in detail and often debated the merits of adopting a new religion.

"Questioned about the advantages untouchables would gain by changing their religion, Babasaheb had a firm answer. 'What will India gain by independence? Just as independence is necessary for India, change of religion is necessary for Dalits. Hinduism made us untouchables, and giving up Hinduism is the only way to bring touchability to our lives. The underlying motive in both the movements is the desire for freedom.' " [206]

206. Ibid, Damu, The Struggle, Page: 164.

"(యోలా మహాసభల తరువాత నాసిక్, పూనాలలో అటువంటి సభలు చాలా జరిగాయి. చివరగా 1936లో బొంబై మహాసభ జరిగింది. నా వంటి వేలాది మంది కార్యకర్తలు ఈ సభల నిర్వహణలో పూర్తిగా నిమగ్నమౌతున్నారు. ఒక కొత్తమతాన్ని స్వీకరించడంలో ఎదురైయే సాధక బాదకాలను ఎంత విపులంగా మేము చర్చించాము.

మత మార్పిడి వల్ల అస్పృశ్యులకు కలిగే ప్రయోజనాలు ఏమిటని ప్రశ్నించినపుడు బాబా సాహెబ్ దృఢంగా సమాధానం ఇచ్చారు. 'స్వాతంత్ర్యం వల్ల భారత్‌కు ప్రయోజనం ఏమిటి? భారత్‌కు ఏ విధంగా స్వాతంత్ర్యం అవసరమో దళితులకు మత మార్పిడి అంతే అవసరం. హిందూ మతం మనల్ని అస్పృశ్యులుగా చేసింది. మన జీవితాలకు అస్పృశ్యత రావాలంటే హిందూ మత విసర్జన మన ముందున్న ఒకే ఒక మార్గం. ఆ రెండు ఉద్యమాల్లో స్వేచ్ఛ కావాలనే కోరికే ప్రధాన లక్ష్యంగా వుంది.")

'ఔట్‌క్యాస్ట్' రచయిత నరేంద్ర జాదవ్ అంబేడ్కర్ ఆలోచనలను చారిత్రకంగా అర్థం చేసుకున్నారు. అంబేడ్కర్ తరువాత ఆయన అనుయాయులుగా వచ్చిన మేథావులు ఆయన భావాల మీద విస్తృతమైన రచనలు చేస్తున్నారు. ఇది అంబేడ్కరిజంలో గొప్ప మలుపు.

## దళిత కవితోద్యమం - తాత్వికత

భారతదేశ వ్యాప్తంగా దళితుల నుండి శక్తివంతమైన కవిత్వం వస్తోంది. ఈ కవిత్వం మీద మారుతున్న సమాజ పరిణామం, దళితుల జీవన వ్యవస్థ సంస్కృతుల ప్రభావం బలంగా వున్నాయి. దళిత కవిత్వం ఎంత మానవీయమైందో, ఆర్థికమైందో దళిత కవిత్వం-1 పీఠికలో ఈ గ్రంథ రచయితే ఇలా చెప్పాడు:

"దళిత కవిత్వం ఎంత మానవీయమైందో, అంత తాత్వికమైంది. దళితుల జీవనం ప్రాకృతం, సాంస్కృతికం. దళితులు చరిత్రలో కరిగిపోని శిల్పాలు. వారిమీద ప్రవహించిన ధోరణులు అంతరించవచ్చు గాని, వారిలో ప్రభవించిన జీవధునులలో అనంత ప్రవాహశీలత వారి మనుగడ. జ్వలిత జ్వలనం వారి వ్యక్తిత్వం. పాట, మాట వారికి రెండుకళ్ళు, నిజాయితి వారి బాట. దళితులంటే ఎవరు? అనే ప్రశ్నకు సమాధానంగా బహిష్కృతులైన ఔషధులను దళితులు అనవచ్చు. ఏది వ్యథితమో? ఏది విస్తృతమో! అది దళితం. మానవ జీవన వ్యవస్థల మూలభూత ప్రవాహశీలత దళితుల తాత్విక జీవగర్ర. ఒకదాని నుండి ఒకటి ప్రభవించడం సృజనం. మాతృత్వం దాని ప్రధాన భూమిక. మాతృస్వామికత దాని వ్యవస్థ. భూమికుండే విశాలత,

స్వాభావికత, వెన్నెలకుండే తెల్లదనం, చల్లదనం దళితతత్వంలోని ప్రాకృతికం. ఒక నదిలోని ఒరవడి, ఒక జడిలోని ఒడుపు, ఒక ఒడిలోని ఒద్దిక, దాని లాలిత్యం. దళితతత్వం ఒకపాట, ఒక లయ, ఒక శ్రుతి, ఒక లయగతి, ఒక స్మృతిలయ, ఒక జ్ఞాపకం, మౌఖికతే దాని శిల్పం. శిల్పంలోని అనల్ప కల్పనా దృశ్యరూపం. దళిత కవితలో మూలం ప్రకృతి. ఇక్కడ మానవుడే శిల్పం. అనంత ప్రకృతులను తట్టుకున్న శిల్పం. అదే కవిత్వానికి జీవం. కవిత్వమంటే ఏమిటి? మృతం లేనిది. అనంత కాలాలకు అనుభూతమైంది. చావును జయించిన మాట, కాలాన్ని జయించిన పాట దళిత కవిత్వం." [207]

## దళిత కవిత్వంపై ఫూలే, అంబేద్కర్ సిద్ధాంతాల ప్రభావం

దళితకవిత్వం మీద అంబేద్కర్, మహాత్మాఫూలే ప్రభావం బలంగా పడింది. కవిత్వం అంటే జనజీవన సంస్కృతిలో వున్న బాధల్ని, వ్యథల్ని, కన్నీటిని వర్ణించడం. ఇంతవరకు సమాజంలో వున్నత వర్గాల కోసం రాయబడింది కవిత్వం. అట్టడుగు వర్గాల ప్రజల కోసం ఒక తాత్విక పునాది మీద కవిత్వం రాయబడటం మహాత్మాఫూలే కాలం నుండి విస్తృతం అయింది. ఈ క్రమాన్ని ఆంధ్రదేశంలో బలంగా తీసుకెళ్ళిన వారు కుసుమ ధర్మన్న, బోయి భీమన్న, గుర్రం జాషువా, రావూరి ఏకాంబరం, మోదుకూరి జాన్సన్, కొలకలూరి ఇనాక్ మొదలైన వారు ఎందరో వున్నారు. కొందరు కవిత్వంలో, కొందరు నాటకంలో, కొందరు కథలో దళిత సమస్యని బలంగా చెప్పారు. అలతి అలతి పదాలతో ప్రజలకు అర్థమయ్యే భాషలో చెప్పిన వారు బోయి భీమన్న ఆయన పాలేరు నాటకం ఎందరో పాలేరుల్ని ఐ.ఎ.ఎస్ అధికారులుగా మలచిందంటేనే ఆయన నాటక రచనాశక్తి ఎంత సజీవమైందో మనకు అర్థమౌతుంది. పాట, వచన కవితలో కూడా ఆయన బాణి దళితవాణిని పలికిస్తుంది. సమాజ గర్భం నుంచి ఆయన పదాలు తీసుకున్నారు. ఈ క్రింది 'గుడిసెలు కాలిపోతున్నై' అనే వచన కవిత మనకు దళిత జీవన వ్యవస్థల్ని దృశ్యమానం చేస్తుంది:

"గుడిసెలు కాలిపోతున్నై!
ఓహో! కాలిపోతున్నై
ఎవరి గుడిసెలో, పాపం!
మాల మాదిగలవే అయివుంటై,
గుడిసెలు మరెవరి కుంటై?

207. పీఠిక, దళిత కవిత్వం-1, కత్తి పద్మారావు, సంపాదకత్వం డా॥కె.లక్ష్మీనారాయణ (లోకమిత్ర).

చాల మందికే వుంటైలే
అసలు ఈ దేశ ధర్మమే అంత!
అయితే-ఈ గుడిసెలు
ఏడాది కొకసారైనా కాలిపోతుంటై!
ఒక సారి కాలిపోయిన గుడిసెలు
మరి మళ్ళీ కాలిపోవడానికి
ఎక్కడి నుంచి వస్తుంటై?
అవును - నిజమే!
ఎక్కడి నుంచి వస్తుంటై!
అదే మన ధర్మంలోని రహస్యం
ధర్మ సంస్థాప నార్థం
ఈ గుడిసెలు
మళ్ళీ మళ్ళీ అవతరిస్తుంటై!
పోతుంటై
పుట్టుకొస్తుంటై
ఈ విషవలయా సాగడం
ఎంతే వరకు
రహస్యం గుడిసెల వాళ్ళకు తెలిసే వరకు." [208]

1985లో జరిగిన కారంచేడు ఉద్యమం తరువాత ఆంధ్రప్రదేశ్‌లో దళిత సాహిత్యోద్యమం విస్తృతంగా వెల్లివిరుస్తోంది. దళిత కవిత్వం ప్రధానంగా మానవత్వాన్ని ప్రబోధిస్తుంది. తన ఉనికి మీద, తన జీవన వ్యవస్థల మీద ప్రశ్న లేవనెత్తింది. ప్రసిద్ధ దళిత కవి ఎండ్లూరి సుధాకర్ 'నెత్తుటిప్రశ్న'లో తన ఆవేదనను ఇలా శక్తివంతంగా చెప్పగలిగారు:

"నేనింకా నిషిద్ధమానవుణ్నే
నాది బహిష్కృత శ్వాస
నా నోటికి ఉమ్మిముంత కట్టి
నన్ను నలుగురిలో
అసహ్యమానవ జంతువుని చేసిన మనువు

---

208. గుడిసెలు కాలిపోతున్నై, భోయి భీమన్న, దళితకవిత్వం-1, సంపాదకత్వం కె. లక్ష్మీనారాయణ (లోకమిత్ర).

నా నల్లని నుదుటి మీద బలవంతంగా
నిషిద్ధముద్ర వేసినప్పుడే
నా జాతంతా
క్రమక్రమంగా హత్యచేయబడింది
ఇప్పుడు కొత్తగా చావడమేమిటి?
మా రహస్యపు చావుల్ని అక్షరీకరిస్తే
పత్రికల నిండా మా హత్యలే పతాక శీర్షికలవుతాయి
ఈ దేశంలోని ఏ నేలను తవ్విచూసినా
మా అస్థిపంజరాలు మట్టిగొంతుకల్తో సాక్ష్యమిస్తాయి
వేదంవిన్న నా చెవుల్లో సీసం పోసినప్పుడు
అదేదో భాష మాట్లాడితే నాలుక తెగ్గోసినప్పుడు
నా వీర్యం తీర్చిన దాహానికి నా తల నరికేసినప్పుడు
నన్ను చెట్టుకట్టి గొడ్డులా చావగొట్టినప్పుడు
నేనప్పుడే శవమైపోయాను
మా శవాలు కనీసం వార్తలు కూడా కాలేకపోయాయి." [209]

ఎండ్లూరి సుధాకర్ ఒక దళితుడిగా తన్నుతాను అభివ్యక్తి చేసుకొని చాలా శక్తివంతంగా కవిత చెప్పాడు. తెలుగులో మద్దూరి నగేష్‌బాబు, సతీష్‌చంద్ర, శిఖామణి, పైడి తెరేష్‌బాబు, కలేకూరి ప్రసాద్ వంటి వందలాది మంది కవులు తమ ముందు తరం జాషువ, కుసుమ ధర్మన్న, బోయి భీమన్న వంటి కవుల కొనసాగింపుగా సజీవమైన కవిత్వాన్ని ఆవిష్కరిస్తున్నారు. ఈ గ్రంథ రచయిత రాసిన 'నల్లకలువ', 'నీలికేక', 'ముళ్ళకిరీటం', 'భూమి భాష' ప్రతిష్టాత్మకమైన దళిత కవితా స్రవంతికి నూత్న బాటలు వేశాయి.

ప్రపంచవ్యాప్తంగా తత్వశాస్త్ర ప్రభావం లేకుండా కవులు లేరు. ఒక ఫ్రాయిడ్ ప్రభావంతో కొన్ని వేలమంది కవులు మనోవిశ్లేషణ చేశారు. మార్క్స్ ప్రభావంతో ఎంతో కవిత్వం వచ్చింది. మహాత్మాపూలే, అంబేద్కర్ ప్రభావం ఈ 50 ఏండ్ల భారతీయ సాహిత్యం మీద బలంగా వుంది.

## దళితుల రాజకీయ పార్శ్వం

దళితులకు సంబంధించిన అన్ని పార్శ్వాలను అంబేద్కర్ ప్రతిభావంతంగా వెలుగులోకి తీసుకువచ్చారు. మరీ ముఖ్యంగా రాజకీయ పార్శ్వం అంబేద్కర్ జీవించిన

209. అదే పుస్తకం, నెత్తుటి ప్రశ్న, ఎండ్లూరి సుధాకర్, పేజి: 75.

కాలంలోనే నిర్మాణాత్మకంగా హిందూ రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా నిలబడిందని ఉమాకాంత్ ఇలా అన్నారు:

"Dr. Ambedkar fought for the political rights of the Dalits and was able to secure separate electorates for the Dalits under the Communal Award in 1932. But bowing to pressure exerted by Gandhi's epic fast unto death, he agreed to reservation of seats within a joint electorate instead. He first formed the Independent Labour Party in 1936 and the All India Scheduled Caste Federation in 1942. Finally, he had a hand in forming the Republican Party of India before his death in 1956, but it was formally organized only in October 1957. The Republican Party of India held sway as a powerful voice of Dalits in Maharashtra, in Punjab, and to certain extent in Uttar Pradesh." [210]

అంబేద్కర్ తన రాజకీయ పోరాటంలో ఒక నిర్దిష్టమైన ప్రణాళికను ప్రకటించారు. ఆయన రాజకీయ పోరాట లక్ష్యం ప్రధానంగా సమసమాజం. 'ది స్టేట్ సోషలిజం' గురించి ప్రసిద్ధ సామాజిక చరిత్రకారుడు భూపతి నారాయణమూర్తి 'భోపాల్ డిక్లరేషన్'కు ఇచ్చిన సమాధానంలో ఇలా వివరించారు:

"డా॥బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక విప్లవకారుడే కాకుండా ఆర్థిక-రాజకీయ సమస్యలపై ఆయన ఎన్నో అంశాలను వివరించారు. వాటిలో ఒక భాగం స్టేట్ సోషలిజం. రష్యాలో లెనిన్ స్టేట్ కేపిటలిజం అనే సిద్ధాంత పత్రాన్ని రూపొందించారు. సోషలిజం స్థాపనకు తోడ్పడే స్టేట్ సోషలిజంపై ఆధారపడే రాజ్యాంగం రూపొందించాలని ఒక మెమోరాండాన్ని అంబేద్కర్ ప్రభుత్వానికి 1947లో సమర్పించారు. ఈ మెమొరాండమే ఆయన్ని రాజ్యాంగ రచనా సంఘానికి అధ్యక్షునిగా నియమించడానికి దారితీసింది.

అంబేద్కర్ ఆర్థిక సూత్రాలు:-

1. కీలక పరిశ్రమలను సొంతదారులనుండి స్వాధీనం చేసుకొని వాటిని ప్రభుత్వమే నడపాలి.
2. కీలకంగాని ప్రాథమిక పరిశ్రమలను సొంతదారుల దగ్గర నుండి లీజుకు తీసుకుని ప్రభుత్వమే సొంతంగాగాని, కార్పొరేషన్ల ద్వారా గాని నడపాలి.

210. Dalit International Newsletter, June 2004.

3. ఇన్సూరెన్సుపై ప్రభుత్వం గుత్తాధిపత్యం వుంటుంది. ప్రతి ఒక్కరూ తమ ఆదాయనిష్పత్తిలో ఇన్సూరెన్సు పాలసీ తీసుకునేలాగా పార్లమెంటు చట్టం చెయ్యాలి.

4. వ్యవసాయం ప్రభుత్వ పరిశ్రమగా వుంటుంది.

5. సొంతదారుల హక్కులైన ఆస్తులను, అవి పరిశ్రమలుగాని, ఇన్సూరెన్సు కంపెనీలుకాని, వ్యవసాయ భూములు, కౌలుదార్ల పొలాలు గాని రద్దుచేయాలి. వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. వారికి నష్టపరిహారం డిబెంచర్ల రూపంలో చెల్లించాలి.

6. డిబెంచర్లదారులకు ఎప్పుడు ఏ రూపంలో నష్టపరిహారం చెల్లించాలనే విషయాన్ని ప్రభుత్వం నిర్ణయిస్తుంది.

7. ఈ డిబెంచర్లు వారి వారసులకు సంక్రమిస్తాయి. కాని వారసులకు ప్రభుత్వం వారి పెద్దల నుండి స్వాధీనం చేసుకున్న పొలాలను గాని లేక షేర్లనుగాని తిరిగి తీసుకునే హక్కు వుండదు.

8. డిబెంచర్ల మీద ప్రభుత్వం చెల్లించాల్సింది డబ్బు రూపంలోనా లేక మరే రూపంలోనా అనేది ప్రభుత్వం నిర్ణయిస్తుంది.

వ్యవసాయ పరిశ్రమను ఈ క్రింది విధంగా ఏర్పాటు చేయాలి.

1. ప్రభుత్వం సొంతదారుల నుండి స్వాధీనం చేసుకున్న పొలాలన్నిటిని ఒక నిర్ణీత పరిమాణం (సైజు)లో విడదీసి వాటిని గ్రామస్థులకు సామూహిక వ్యవసాయానికి కౌలుకివ్వాలి.

ఎ) వ్యవసాయాన్ని సామూహిక పద్ధతులలో నడపాలి.

బి) వ్యవసాయాన్ని ప్రభుత్వ నిర్దేశ, నియమాల ప్రకారం నడపాలి.

సి) కౌలుదార్లు ఆదాయంలో ప్రభుత్వానికి నిర్ణయించిన భాగాన్ని చెల్లించగా మిగిలిన ఆదాయాన్ని పంచుకోవాలి. భూమిని కులమనే విభేదాలు లేకుండా గ్రామస్థులందరికి ఇవ్వాలి. యజమానులు, కమతందార్లు, మరియు భూమిలేని వారు అనే వర్గాలు వుండకూడదు.

2. ప్రభుత్వం ఈ సామూహిక భూములకు వ్యవసాయ నీటివనరులు, వ్యవసాయానికి కావాల్సిన పశువులు, విత్తనాలు, పనిముట్లు, ఎరువులు మొదలైనవి

సరఫరా చేయాల్సి వుంది. (ఆనాడు దేశంలో ట్రాక్టర్లు లేవు, పశువుల స్థానంలో ట్రాక్టర్లు చేర్చవచ్చు – రచయిత)

3. ఈ క్రింది విధంగా ప్రభుత్వం సామూహిక పొలాల నుండి వసూలు చేయాలి. ఎ. ఒక భాగం భూమిశిస్తు. బి. డిబెంచర్లకు చెల్లించాల్సినది. సి. ఒక భాగం పెట్టిన పెట్టుబడులలో కొంత వసూలు. డి) వీటిని ఉల్లంఘించిన కౌలుదార్లకు, సరఫరా చేసిన ఉత్పత్తి సాధనాలను సరిగా ఉపయోగించని వారికి, మరే విధంగా సామూహిక వ్యవసాయంపట్ల దురుద్దేశం గల వారికి తగిన శిక్ష విధించాలి.

4. ఈ పథకాన్ని వీలైనంత త్వరలో అమలు జరపాలి. గడువు 10 సంవత్సరాలు. ఈ పథకానికి అంబేడ్కర్ ఎంతో విశ్లేషణ, వివరణ ఇచ్చారు. అంతేగాక రష్యాలోని సమిష్టి వ్యవసాయ క్షేత్రాలను ఆయన సమర్థించారు. భూముల మీద తరతరాలుగా వస్తున్న వారసత్వపు హక్కు రద్దుకావాలి. ఈ సమిష్టి వ్యవసాయ క్షేత్రాల వల్ల భూమిపై వారసత్వపు హక్కు రద్దు అవుతుంది. పేదరైతులు, కౌలుదార్లు వుండనే వుండరు. భూమి సృష్టిలో పుట్టుకొచ్చింది. దీనిమీద వ్యక్తులకు హక్కు వుండకూడదు, గాలి, నీరులాగే భూమికూడా అందరికీ ఉపయోగపడాలి. 'దేవుడిచ్చిన భూమి మీద సమస్త ప్రజలకు హక్కువుండాలి. వ్యక్తుల పెత్తనం దేనికి?' అని గాంధీజి, వినోభాభావే వంటి వారు కూడా అన్నారు. పైన చెప్పిన అంబేడ్కర్ 'స్టేట్ సోషలిజం' సూత్రాలు అమలు జరిపితే అదే నిజమైన సోషలిజం. ఫలితంగా ఆర్థిక వ్యత్యాసాలు, కుల వ్యత్యాసాలు చాలా వరకు అవే రద్దు అవుతాయి".[211]

## అంబేడ్కర్ ఆర్థిక శాస్త్రం - ప్రామాణికత

అంబేడ్కర్ దళితుల ఆర్థిక శాస్త్రాన్ని శాస్త్రీయంగా బోధించారు. భారతదేశంలో భూమి చాలా ప్రధానమైంది. అట్టి భూమి దళిత ప్రజలకు చెందడం కోసం ఆయన తన 'స్టేట్ సోషలిజం' లో ప్రభుత్వాలకు నిర్మాణాత్మకమైన సూత్రాలను సూచించారు. ఆయన వీళ్ళ అభివృద్ధి కోసం ఒక రూపంలో కాదు, అనేక రూపాల్లో ఆలోచించారు. ముఖ్యంగా దళితులలో నీరసత్వం పోవడానికి వారు మిల్ట్రీలో అధిక సంఖ్యలో చేరాలని ప్రబోధించారు.

"Two weeks later Ambedkar addressed some meetings, stressing the need for joining the military forces. In a stirring appeal at one such meeting in Bombay, he said that although the Central Government had denied representation to the

211. దళిత శంఖారావం, అగస్టు 2004, పేజి: 8.

Depressed Classes in the Executive Council, he regretted that those who felt that the Government should not be helped, had lost the sense of proportion and relative value of things. He replied to them that if the Nazis overran the country, there would not be much of an expanded council left to fight for. He added that he was not prepared for a change of rulers and to start the struggle once again for self-goverment right from the beginning. He concluded his speech by urging the Mahar youth to suspend their studies and qualify themselves for military commissions and preserve their high martial traditions." [212]

## దళితులు యుద్ధజాతి

పూర్వచరిత్రలో చూసినపుడు కూడా దళితులది యుద్ధజాతి. అనేక యుద్ధాల్లో వీరు సైనికులుగా, మావటీలుగా పనిచేసేవారు. కొన్ని వేల సంవత్సరాలుగా వీరిలో వున్న నిస్సత్తువ పోవాలంటే తప్పకుండా యుద్ధంలో చేరాల్సిన అవసరం వుందని అంబేద్కర్ అభిప్రాయపడ్డారు. మిలటరీ వాళ్ళకు వుండే సదుపాయాల వల్ల వీళ్ళలో నాగరికత పెరిగే అవకాశం వుంది. రిటైర్డ్ మిలటరీ ఉద్యోగస్తులకు ఆ రోజుల్లో భూమి ఇచ్చేవారు. వారి పిల్లలకు చదువుకునే అవకాశం వుండేది. మిలటరీలో అనేక ప్రాంతాలలో పనిచేయడం వలన అనేక భాషలు, భావాలు, దేశంలో జరుగుతున్న పరిస్థితుల అవగాహన వీరికి ఏర్పడి గ్రామాల్లో వుండే పరిస్థితిని పునరుజ్జీవింప చేయాలనే ఆశయం, ఆకాంక్ష వీరిలో కలిగి ఒక ప్రత్యామ్నాయ జీవన విధానానికి అలవాటు పడతారని అంబేద్కర్ భావించారు. మిలటరీలో మనిషిని ఉత్తేజపరిచే చైతన్యం, కావలసిన ఆహారం వుంటాయి. క్రమశిక్షణ, పట్టుదల నేర్పించబడతాయి. ఈ లక్షణాలవల్ల సమాజంలో ఉత్తేజం వస్తుంది. నిజానికి దళితుల్ని యుద్ధాలలోకి తీసుకోక ముందు భారతదేశం ఎక్కువ ఓటమికి గురైంది. క్షత్రియులు శృంగార ప్రియులు కావటం, బ్రాహ్మణుల కుతంత్రాలలో మునిగిపోవడం వల్ల ఎక్కువ కాలం భారతదేశం ఇతర దేశాల ఆధీనంలో వుండవలసి వచ్చింది. ఈ క్రమం నుండి అంబేద్కర్ చరిత్రను అర్థం చేసుకొని మిలటరీలోకి, పోలీసులోకి ఎలా రిక్రూట్ కావాలో ఆయన తన ప్రజలకు బోధించారు. ఇన్ని కోణాల నుంచి ఆయన కృషిచేశారు కాబట్టి రాంమనోహర్ లోహియా అంబేద్కర్ గురించి ఇలా మహోన్నతమైన విశ్లేషణ చేశారు:

---

212. Dr. Ambedkar life and mission, Dhananjay Keer, Page:339.

## అంబేడ్కర్ దళితుల విముక్తిదాత - రామమనోహర్ లోహియా

"Dr. Ambedkar came as a Messiah for the Untouchables of India. He was one of the greatest nation builders. He was a great crusader for social equality. He was against oppression and exploitation of any kind in any shape. Because of caste-system, India was enslaved. Caste is the greatest hindrance in the progress of our country. Dr.Ambedkar fought gallantly against caste system so that there could be a feeling of brother-hood among all Indians. If the Indians wish to strengthen and maintain national unity, they have to destory the evil of caste. Without destroying caste, the Parliamentary democracy cannot survive in this country. Like Dr. Ambedkar, we must create among us courage, confidence, fearlessness and will to change the society. We must get rid of all disparities of caste, creed or colour. Dr. Ambedkar was such a great leader whose ideals, philosophy of life, wisdom and intellect, compassion, service and sacrifice will continue to show light to the Indians for centuries to come." [213]

("ఇండియాలోని అంటరాని ప్రజల విముక్తి ప్రదాతగా అంబేడ్కర్ నిలిచారు. జాతి నిర్మాతల్లో ఆయన ప్రముఖుడు. సాంఘిక సమానత్వాన్ని ప్రబోధించిన ధీరుడు. అన్నిరకాల అసమానత్వాలు, దోపిడీ, అణచివేతలను ఆయన వ్యతిరేకించారు. కులవ్యవస్థ వల్లనే ఇండియా బానిసత్వంలోకి నెట్టబడింది. దేశప్రగతికి కులమే పెద్ద అడ్డంకి. దేశ ప్రజలందరిలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందించేందుకు డా॥అంబేడ్కర్ సాహసోపేత పోరాటాన్ని సలిపారు. జాతీయ సమైక్యతను పెంపొందించాలంటే కులమనే దుష్టవ్యవస్థను నిర్మూలించాలి. కులాన్ని నిర్మూలించకుంటే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కుప్పకూలుతుంది. సమాజాన్ని మార్చేందుకు అంబేడ్కర్‌లా మనమూ ధైర్యాన్ని, విశ్వాసాన్ని, వెరపెరుగని పోరాటతత్వాన్ని సమకూర్చుకోవాలి. కులం, జాతి, రంగులపై నిర్మితమైన అసమానత్వాలను రూపుమాపాలి. మహాగొప్ప నాయకుడైన అంబేడ్కర్ అదర్శాలు, జీవితతత్వం, విజ్ఞత, వివేకం, ప్రేమ, త్యాగం, సేవానిరతి వంటి అంశాలు రాబోయే శతాబ్దాలలో కూడా భావి భారత తరాలకు దిక్సూచిగా తోవ చూపుతాయి.")

ఒక సమకాలీన నాయకుడి గురించి లోహియా ఇలా చెప్పారంటే ఆయన వ్యక్తిత్వం కూడా గొప్పదేనని మనకు అర్థమౌతుంది. ఒక జాతి విముక్తికై అన్ని

213. B.R.Ambedkar Statesman and Constitutionalist, S.R. Bakshi, Page:239.

కోణాలను పరిశీలించడమే అంబేద్కర్ గొప్పతనం. ఆయన ఏ విషయాన్ని తీసుకున్నా సమగ్రంగా పరిశీలిస్తారు. సత్యనిర్ధారణ కోసం లోతైన పరిశీలన చేయడం, ఒక పరిశోధిత అంశానికి మరొక పరిశోధిత అంశానికి వుండే అవినాభావ సంబంధాన్ని శాస్త్రీయంగా అన్వయించడం, అంతకు ముందు ఎంత ప్రాచుర్యంలో వున్న విషయమైనా అది సత్యం కాకపోయినట్లైతే దాన్ని ఖండించి నూతన సిద్ధాంతాన్ని చెప్పడం, అందుకు తగిన ఉపపత్తుల కోసం ఎంత జఠిలమైన సమాచారాన్ని అయినా ఒడిసి పట్టుకొని ముందుకు తీసుకరావడంలో ఆయన అనుసరించిన నూతన పరిశోధిత మార్గం భారతదేశానికి కొత్త వెలుగును చూపించింది. ఈనాటి అంబేద్కర్ వాదులు ఆయన పరిశోధన మార్గాన్ని, సత్య నిర్ధారితమైన ఆయన రచనామార్గాన్ని ప్రపంచ వ్యాప్తంగా కొనసాగిస్తున్నారు. నిజానికి 'అస్పృశ్యులు ఎవరు?,' 'శూద్రులు ఎవరు?' అను పీఠికలలో ఆయన తన రచనామార్గానికి మూలభూతం ఎవరో చెప్పారు.

## హిందూ ఆలోచనా విధానాల వర్గీకరణ

అంబేద్కర్ హిందూ వ్యవస్థలోని ఆలోచనా విధానాలను ఇలా వర్గీకరించారు:

"పండితుల సంగతి అలా ఉంచి, హిందూ ప్రజలు ఎలా ప్రతిస్పందిస్తారో ఊహించడం ఆసక్తికరంగా ఉండవచ్చు. ఈనాటి హిందువులు అయిదు నిర్దిష్టవర్గాలకు చెందుతారు. ఒక వర్గం హిందువులున్నారు. వాళ్ళు సనాతనులు; హైందవ సాంఘిక వ్యవస్థలో ఏదైనా దోషం ఉన్నదంటే వాళ్లు ఒప్పుకోరు. దాన్ని సంస్కరించాలని అంటే వాళ్ళ దృష్టిలో అది పరమ దైవధూషణ. ఆర్యసమాజికులనే మరోవర్గం హిందువులున్నారు. వాళ్ళు వేదాల్ని మాత్రమే విశ్వసిస్తారు. ఆర్య సమాజికులు సనాతన హిందువులతో ఒక్క విషయంలో విభేదిస్తారు. అదేమిటంటే వేదాల్లో లేనిదాన్ని వాళ్లు తిరస్కరిస్తారు. వేదాలకు మరలి రమ్మనమనేది వారి సువార్త. ఇక మూడోవర్గం హిందువులున్నారు – వాళ్లు హిందూ సాంఘిక వ్యవస్థ యావత్తూ తప్పేనని ఒప్పుకొంటారు; కాని దానిమీద ధాడి చేయాల్సిన అవసరం లేదు పొమ్మంటారు. దానికి వాళ్లిచ్చే వివరణ ఏమంటే – హిందూ సాంఘిక వ్యవస్థను చట్టం ఎలానూ గుర్తించదు. అది మృతవ్యవస్థ కాకపోవచ్చు గాని మృతి చెందుతున్న వ్యవస్థ అని."[214]

అంబేద్కర్ పరిశోధన పద్ధతిని కమల్‌కిషోర్ కదం ఇలా విశ్లేషించారు:

214. శూద్రులెవరు?, ప్రస్తావన, బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు-ప్రసంగాలు, సంపుటం-7, పేజి: 4.

"డాక్టర్ అంబేద్కర్ గతకాలపు మేథావుల అద్భుత సాహచర్యంలో ఉన్నాడు. ఆయన లేన్‌పూల్‌నూ, టాయన్ బినీ, బ్రైస్‌నూ, లార్డ్ అక్టన్‌నూ పాఠకుడికి ముచ్చట కలిగేట్టు ఉల్లేఖిస్తారు. తన వాదనల్ని వివరిస్తారు. గణాంక వివరాల పట్టికలూ, అంకెల వివరాలూ, అధికార పత్రాల ఉల్లేఖనలూ డాక్టర్ అంబేద్కర్ మేథా సంపత్తిని తెలియజేస్తాయి. విద్వాంసులకు ఆయన నమూనా, అలాగే న్యాయవాది వృత్తికినీ. డాక్టర్ అంబేద్కర్‌కి తార్కికత బలమైన అంశంగా ఉన్నా, దానికి కటువైన జీవితానుభవం నుంచి ప్రేరణ వచ్చింది. అయినా ఆయన ఎవరిపై కసి పెట్టుకున్న వాడు కాదు."[215]

## హిందూ మేథావుల చోరత్వం

హిందూ రచయితలు అంబేద్కర్ రచనల నుండి ఎన్నో విలువైన విషయాలను, విశ్లేషణలను తస్కరించారు. కనీసం ఫలనా పుస్తకం నుండి ఫలానాది తీసుకున్నామని వీరు మాట వరసకు కూడా చెప్పలేదు. మేథస్సును దొంగిలించటం, ఎవరి నుండి దొంగిలించామో వారిని ఎగతాళి చేయడం హిందూ మనస్తత్వంలోని ఒక ముఖ్యాంశం. తన గ్రంథాల నుండి హిందువులు ఎలా దొంగిలించారో అంబేద్కర్ 'పాకిస్తాన్-భారత విభజన'లో ఇలా చెప్పారు:

"అసలు కొరతను ఈ గ్రంథం తీరుస్తుంది. ఈ గ్రంథంలోని భావాల్నీ, ఊహల్నీ, వాదనల్నీ రచయితలూ, రాజకీయవేత్తలూ, పత్రికా సంపాదకులూ తమ వాదనల్ని సమర్థించుకోవడానికి ఎలా దొంగిలించారో నేను గమనించాను. ఏ ఆధారాల నుంచి తీసుకున్నారో, కృతజ్ఞతలు చెప్పే మర్యాద కూడా వాళ్ళు పాటించకపోవడం నాకు విచారం కలిగించింది. వాళ్ళు ఇందులోని వాదనల్ని ఎత్తి రాసేసుకోవడమే కాదు, భాషను కూడా సంగ్రహించారు. సరే, దాన్ని గురించి నేను పట్టించుకోలేదు. పాకిస్థాన్ సమస్య అనే చిక్కుముడితో వేగుతున్న భారతీయులకి గ్రంథం కొంత సేవ చేసిందన్నదే నాకు సంతోషం. ఈ గ్రంథం ప్రామాణికమైందని గాంధీ, జిన్నాలు ఇటీవల తమ సంభాషణల్లో చెప్పడం, దీన్ని చూసి తీరాలని అనడం చాలు ఈ గ్రంథం విలువను తెలియజెయ్యడానికి. భారత రాజకీయాల్ని, భారత చరిత్రనూ విశ్లేషణాత్మకంగా ప్రదర్శించిన గ్రంథం ఇది."[216]

అంబేద్కర్ ఒక్కొక్క గ్రంథాన్ని ఒక్కొక్క నూత్న సిద్ధాంత ప్రతిపాదన కోసం వ్రాశారు. ఆ సిద్ధాంతాలను ప్రతిపాదించడం కోసం ఆయన రాజీపడలేదు. పైగా సాధికారికంగా నిరూపించారు.

215. పాకిస్తాన్ లేదా భారతదేశ విభజన, ఆముఖం, కమల్ కిషోర్ కదం, బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు-ప్రసంగాలు, సంపుటం-8, పేజి iii.

216. అదే పుస్తకం, ఆముఖం.

## వేదాధికారాన్ని నిలదీసిన 'శూద్రులెవరు?'

ఆయన గ్రంథాల్లో అతి ముఖ్యమైన 'శూద్రులు ఎవరు?' వేదాధికారాన్ని నిలదీసింది. ఆర్య సమాజికులు చెప్తున్న 'వేదాల్లోనే అన్నీ వున్నాయి' అనే వాదాన్ని ఎద్దేవా చేసింది. వేదాల్లోనే నాలుగు వర్ణాలున్నాయనే వాదనను కొట్టివేసింది. ఆర్య సమాజ సిద్ధాంతాన్ని సమూలంగా ఈ గ్రంథం నాశనం చేస్తుందని అంబేద్కరే ఇలా చెప్పారు.

"ఇకపోతే, యీ గ్రంథం ఆర్య సమాజికుల్ని గట్టిగా దెబ్బకొడుతుంది. రెండు అత్యంత ప్రధానమైన అంశాలకు సంబంధించి నా అభిప్రాయాలు ఆర్యసమాజ సిద్ధాంతంతో తీవ్రంగా విభేదిస్తాయి. ఇండోఆర్యుల సమాజంలోని నాలుగు వర్ణాల యేర్పాటు ఆది నుండీ వున్నదని ఆర్య సమాజికులు విశ్వసిస్తారు. ఇండో ఆర్యనుల సమాజంలో మూడే మూడు వర్ణాలు మాత్రమే వున్న సమయం ఒకటి వున్నదని యీ గ్రంథం చూపుతుంది. ఆర్య సమాజికులు వేదాలు శాశ్వతమనీ, అనుల్లంఘనీయ మైనవనీ భావిస్తారు. కాని యీ గ్రంథం తద్భిన్నంగా చెబుతుంది. వేదాలలోని కొన్ని భాగాలు ముఖ్యంగా పురుషసూక్తం (ఆర్య సమాజికులకిది ప్రధానమైన ప్రాపు) బ్రాహ్మణులు స్వప్రయోజనాల కొరకు అల్లిన కల్లబొల్లి కల్పన అని యీ గ్రంథం చూపుతుంది. ఈ రెండు అభిప్రాయాలూ ఆర్యసమాజికుల పిడివాదాల మీద ఆటంబాంబుల్లా విరుచుకు పడతాయి.

ఆర్య సమాజికులతో ఈ విధంగా ఘర్షణపడుతున్నందుకు నేనేమీ విచారించను. వేదాలు శాశ్వతమనీ, ఆద్యంతరహితాలనీ, అనుల్లంఘనీయాలనీ, వాటి ప్రాతిపదికమీద లేచిన హైందవ సామాజిక వ్యవస్థలు అదే తీరుగా శాశ్వతమైనవనీ, ఆద్యంతరహితాలనీ, అనుల్లంఘనీయమైనవనీ, అంచేత మార్పులు అనావశ్యకమని ఆర్య సమాజికులు తమబోధల ద్వారా హిందూసమాజాన్ని 'నిలవనీరు'గా తయారుచేసి గొప్పకుత్సితం ప్రదర్శించారు. అటువంటి విశ్వాసాన్ని నరనరాలలోకి ఎక్కించుకోడం అన్నది సంఘానికి సంభవించే అత్యంత హీనమైన విషయం.

ఆర్య సమాజ సిద్ధాంతం సమూలంగా నాశనంకానిదే హిందూ సమాజం తనను సంస్కరింపబడాల్సిన అవసరాన్ని ఒప్పుకోబోదని నా నమ్మకం. ఈ గ్రంథం మరేయితర సేవచేసినా చేయకపోయినా, ఇది మాత్రం చేస్తుంది." [217]

---

217. శూద్రులెవరు?, ప్రస్తావన, బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు – ప్రసంగాలు, సంపుటం–7, పేజి: 5,6.

## షడ్దర్శనాలకు ఈశ్వరాన్వయం

ఆర్యసమాజికులు వైదికవాదాన్ని పునరుద్ధరించడానికి వేద సూత్రాలను తీసుకొని ఎన్నో దురన్వయాలను చేసారు. శూద్రుల్ని బ్రాహ్మణీకరించడానికి అనేక ప్రయత్నాలు చేసి కృతకృత్యులయ్యారు. ముఖ్యంగా షడ్దర్శనాలకు ఈశ్వరుణ్ని అన్వయించి ఆదిభారతీయ మూలసూత్రాలను తలక్రిందులు చేసారు. ఆర్యసమాజం వల్ల సమాజానికి తగులుతున్న దెబ్బని అంబేద్కర్ గ్రహించారు. వారు ప్రతిపాదించిన అనేక సూత్రాల్ని ఆయన నిర్ద్వంద్వంగా ఖండించారు. అందుకు ఆయన భారతీయ తత్వశాస్త్రాన్ని, వేదాల్ని క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. ఇండోఆర్యన్ సమాజం వారు త్రైవర్ణాలకు చెందిన వారని, ఆ సమాజంలో శూద్రవర్ణం లేదని, నాల్గవ వర్ణము కల్పించబడిందని, శూద్రవర్ణానికి ఇండోఆర్యన్ మూడువర్ణాలకి సంబంధం లేదని, ఆ నాల్గవ వర్ణం తరువాత రూపొందించబడిందని అంబేద్కర్ ప్రతిపాదించారు. తన సిద్ధాంతానికి ఆయన వేదాల నుండి అనేక ఉపపత్తులను చూపించారు.

## 'పురుషసూక్తం'లో సృష్టి సిద్ధాంతం

ఋగ్వేదంలోని పదవ మండలంలోని తొంభైయవ ఋక్కుతో ప్రారంభమైన పురుషసూక్తాన్ని ఆయన ఈ సందర్భంగా మన ముందు వుంచారు. ఆ సూక్తం యొక్క పూర్తి పాఠం ఇది:

"1. పురుషుడు (దేవుడు) వేయితలలు, వేయిపాదాలు గలవాడు. అతడు భూమియావత్తూ వ్యాపించి కూడా పది అంగుళాలు మాత్రమే ఉన్నవాడు.

2. ఈ సమస్త విశ్వమూ, భూతభవిష్యత్కాలాలూ అతడే. అతడు అమృతత్వానికి ప్రభువు. అతడు అన్నముచేత జగద్రూపం పొందాడు.

3. అతని మహిమ అంతటి గొప్పది. ఆ మహిమ కన్నా పురుషుడు ఇంకా గొప్పవాడు సర్వభూతాలూ అతని నాల్గవపాదం. మిగతా మూడు పాదాలు అమృతరూపమై దివి నున్నాయి.

4. ఆ మూడుపాదాలుగల పురుషుడు ఈ జగత్తు నధిగమించి ఉత్కృష్టుడయినాడు. అతనిలోని కొంత అంశ మరల ఇక్కడే వ్యాపించి ఉంది. అప్పుడది చేతనాచేతన రూపమై స్థావర జంగమ రూపంలో సర్వత్రా వ్యాపించింది.

5. అతని నుంచి బ్రహ్మాండం విరాట్ పుట్టుక జరిగింది. విరాట్ నుండి పురుషుడు పుట్టాడు. పుట్టి, ఆ బ్రహ్మాండంకంటే వేరుగా ఉండి భూమిని మేనుల్ని సృజించాడు.

6. పురుషాకారమైన హవిస్సుతో దేవతలు యజ్ఞం చేసినప్పుడు ఆ యజ్ఞానికి వసంత ఋతువు నేయి, వేసవికాలం సమిధ, శరదృతువు హవిస్సు అయ్యాయి.

7. అన్నిటికన్నా ముందుపుట్టిన ఆ పురుషుని దేవతలు యజ్ఞసాధనంగా ప్రోక్షించారు. ఆ దేవతలు, సాధ్యులు, ఋషులు జీవపురుషునితో మానసయజ్ఞం చేశారు.

8. పురుషుడు హవిస్సుగాగల ఆ యజ్ఞం నుంచి భోగ్యవస్తువులైన పెరుగు, వెన్న పుట్టాయి. వాయువు ఆధారంగా కలిగిన (ప్రాణులున్ను), క్రూర, సాధు జంతువులను ఆ పురుషుడు పుట్టించాడు.

9. ఆ యజ్ఞం నుంచి ఋక్, సామములు, ఛందస్సులు, యజుస్సులు పుట్టాయి.

10. ఆ యజ్ఞం నుంచి గుర్రాలు, పైనకింద దంతాలు కలిగిన జంతువులు పుట్టాయి. దాని నుండి గోవులు పుట్టాయి; మేకలు, గొర్రెలు పుట్టాయి.

11. అప్పుడు ప్రాణదేవతలు పురుషుణ్ణి ఎన్ని విధాలుగా సంకల్పించారు? ఈ ప్రజాపతికి ఏది ముఖం? ఏవి బాహువులు? ఏవి తొడలు? ఏవి పాదాలు?

12. ఈ ప్రజాపతికి ముఖం బ్రాహ్మణుడు; బాహువులు క్షత్రియుడు; తొడలు వైశ్యుడు; పాదాలు శూద్రుడు.

13. పురుషుని మనస్సు నుంచి చంద్రుడు, కంటి నుంచి సూర్యుడు, ముఖం నుంచి ఇంద్రుడు, అగ్ని, ప్రాణం నుంచి వాయువు పుట్టారు.

14. అతని నాభినుంచి వాయుమండలం, శిరస్సు నుంచి ఆకాశం, పాదాల నుంచి భూమి, చెవి నుంచి నాల్గుదిక్కులు పుట్టాయి. ఆ విధంగా దేవతలు ఈ లోకాలను కల్పించారు.

15. దేవతలు యజ్ఞం చేయటానికి సమకట్టి పురుషుని యజ్ఞపశువుగా భావించారు. చుట్టూ ఏడు కట్టెలను, మూడేడుల సమిధలను ఏర్పరిచారు.

16. దేవతలు మానసయజ్ఞం చేత యజ్ఞరూపుడైన పురుషుణ్ణి పూజించారు. ఆ ధర్మాలు మొదటివై ఒప్పాయి. ఎక్కడ ప్రాచీనులైన సాధ్యులు, దేవతలు ఉన్నారో ఆ స్వర్గాన్ని ఉపాసకులు కాంక్షిస్తారు." [218]

---

218. అదే పుస్తకం, పేజి: 12,13.

పురుషసూక్తంలో చెప్పబడిన ఈ జగత్తు సృష్టి సిద్ధాంతం ఈజిప్టు జాతుల సిద్ధాంతంలో, బైబిల్ జాతుల సిద్ధాంతంలో చెప్పబడింది. ఈ సృష్టి రహస్యాలు విద్యాసంబంధమైన విషయాలు తప్ప వాటికి మరే ప్రాముఖ్యత లేదని అంబేద్కర్ చెప్పారు. పురుషసూక్తం నిర్ణయించిన సమాజం దైవదత్తంగా చెప్పబడింది. ఈ సూక్తంతో ఆర్యులకు చాతుర్వర్ణ సిద్ధాంతం చెప్పడం సులువైంది. ఆపద్ధర్మసూత్రాల ప్రకారం శూద్రుల్ని దుష్కర్ములుగా వర్ణించారు. వేదాలు చదవడం, ఉపనయనం, యజ్ఞాలు చేయడం నుండి వాళ్ళను మినహాయించారు. పురుషసూక్తంలోని ఈ భాగాన్ని మనువు విస్తృతం చేశాడు. వర్ణవ్యవస్థ పునాదులు గట్టిపడ్డాయి. దానితోపాటు వేదాధికారం కూడా సుస్థిరపడింది. అంబేద్కర్ సిద్ధాంతీకరించినట్లు శూద్రులు బ్రాహ్మణులచే యజ్ఞోపవీతం నిరాకరింపబడి క్షత్రియ స్థానం, హోదా పోగొట్టుకొని అధమస్థానానికి తోయబడినవారు. శూద్రుడు బ్రాహ్మణుని ఏ అవయంపై దాడులు చేస్తాడో ఆ అవయవాన్ని నరికించి వేయాలని అదే అతని అపరాధానికి ప్రాయశ్చిత్తమని స్మృతులు పేర్కొన్నాయి.

## శూద్రులపై బ్రాహ్మణుల కఠిన శాసనాలు

బ్రాహ్మణ శాసనకర్తలు శూద్రుల మీద చేసిన చట్టాలను అంబేద్కర్ ఒక వరుసలో కూర్చి ఇలా ఇచ్చారు:

"1. సాంఘిక వ్యవస్థలో శూద్రుడు కట్ట కడపటిస్థానం తీసుకోవాల్సి ఉంది.
2. శూద్రుడు అపవిత్రుడు కాబట్టి అతడు చూస్తూ, వింటూ ఉండగా ఏ పుణ్యకర్మా ఆచరించకూడదు.
3. ఇతర వర్ణాల వారితో పాటుగా శూద్రుణ్ణి గౌరవించాల్సిన పనిలేదు.
4. శూద్రుని ప్రాణానికి విలువలేదు. ఎవరైనా ఎట్టి నష్టపరిహారం చెల్లించ నక్కరలేకుండా శూద్రుణ్ణి చంపి వేయవచ్చు. మహాఅయితే బ్రాహ్మణ క్షత్రియ వైశ్యుల విషయంలో కన్నా ఏదో కొద్దిపాటి మొత్తం చెల్లించాల్సి ఉంటుంది.
5. శూద్రుడు జ్ఞానం సంపాదించకూడదు. అతనికి విద్యాదానం పాపము, నేరమూను.
6. శూద్రుడు ఆస్తి సంపాదించకూడదు. బ్రాహ్మణుడు తనకు ఇష్టం వచ్చినప్పుడు ఆ ఆస్తిని తీసేసుకోవచ్చు.
7. శూద్రుడు రాజోద్యోగం చేయజాలడు.
8. ఉన్నతవర్గాల వారికి సేవ చేయడమే శూద్రుని విధి, ముక్తిమార్గం.
9. ఉన్నత వర్గాలవారు శూద్రులను వర్ణాంతర వివాహం చేసుకోకూడదు. శూద్ర స్త్రీని ముట్టుకొంటే తీవ్ర శిక్షార్హుడవుతారు.

10. శూద్రుడు దాస్యంలో పుట్టాడు. అతడిని సర్వదా దాసునిగానే ఉంచాలి." [219]

శూద్రుల గురించి డా॥బి.ఆర్.అంబేద్కర్ ఎన్నో సామాజిక సత్యాలను బయటకి తీసుకొచ్చారు. ధర్మశాస్త్రాల్లో సగానికి సగం శూద్రుల అణచివేత, మిగతా సగం అతిశూద్రుల అణచివేత. శూద్రుల్ని అణచివేసే ఈ మనుస్మృతిని ఇతరులకు బోధించరాదని వీరు ఇలా శాసించారు:

"విదుషా బ్రాహ్మణేనేద మధ్యేతవ్యం ప్రయత్నంః,
శిష్యేభ్యశ్చ ప్రవక్తవ్యం సమబ్నిన్యేన కేనచిత్

(ఈ శాస్త్రాధ్యయనము వలన ఫలము నెఱిఁగినవాఁడగు బ్రాహ్మణోత్తముఁ డీ ధర్మశాస్త్రమును బ్రయత్నముతోఁ జదువవలయును. శిష్యులకుఁ జెప్పవలయును. తదితరవర్ణస్థులు దీని నితరులకుఁ జెప్పరాదు.)" [220]

స్మృతులను బ్రాహ్మణులు ఇతరులకు చెప్పకూడదనే కుట్రకు అవే పూనుకున్నాయి. ఈ విషయాలు బయటపడకుండా బ్రాహ్మణులు జాగ్రత్తలు తీసుకున్నారు.

"ఆ సముద్రాత్తు వై పూర్వాదా సముద్రాత్తు పశ్చిమాత్
తయో రేవాంతరం గిర్యోరార్యావర్తం విదుర్బుధాః
తూర్పున సముద్రము వఱకును, పడమట సముద్రము వఱకు నుండు ప్రదేశమునకు నార్యావర్తమని పేరు. – మనుస్మృతి

(తూర్పున సముద్రము వరకును పడమట సముద్రము వరకు నుండు ప్రదేశమునకు నార్యావర్తమని పేరు.)" [221]

అంతేకాక బ్రాహ్మణులు తూర్పు సముద్రాల నుండి పశ్చిమ సముద్రాల వరకు మొత్తం ఆర్యావర్తమేనని స్వచ్ఛందంగా ప్రకటించారు.

"మంగళ్యం బ్రాహ్మణస్య స్యాత్ క్షత్రియస్య బలాన్వితమ్,
వైశ్యస్య ధనసంయుక్తం శూద్రస్యతు జుగుప్సితమ్

(పేర్లు పెట్టేటప్పుడు బ్రాహ్మణులకు శుభవాచకమైన పేర్లు, క్షత్రియులకు బలవాచకమైన పేర్లు, వైశ్యులకు ధనవాచకమైన పేర్లు, శూద్రులకు జుగుప్సాకరమైన పేర్లు పెట్టమని మనుస్మృతి ఆదేశించింది.)" [222]

---

219. అదే పుస్తకం, పేజి: 49.
220. మనుస్మృతి, పేజి: 31.
221. అదే పుస్తకం, పేజి: 42.
222. అదే పుస్తకం, పేజి: 44.

## శూద్రులను ఉక్కు పాదంతో అణచిన బ్రాహ్మణులు

పేర్లు పెట్టే విషయంలో కూడా బ్రాహ్మణులు ఎంత కుట్రపూరితంగా వ్యవహరించారో ఇక్కడ మనకు అర్థమౌతుంది. శూద్రులు తోయబడిన విషయాన్ని, చెప్తూ వారు ఎన్ని కోణాల నుండి అణచివేయబడ్డారో శాస్త్రబద్ధంగా, ఆచరణబద్ధంగా, సప్రమాణంగా అంబేద్కర్ నిరూపించారు. ఈ గ్రంథంలో ఆయన నిగ్గుతేల్చిన ఈ క్రింది అంశాలు భారతదేశాన్ని చీకటి యుగంలో నుంచి బయట పడేస్తాయి:

" 1. The Shudras were one of the Aryan Communities of the solar race;

"2. The Shudras ranked as Kshatriya Varna in the Indo-Aryan Society;

"3. There was a time when the Aryan society recognized only three Varnas, namely Brahmins, Kshatriyas and Vaishyas. The Shudras were not a separate Varna but a part of the Kshatriya varna;

"4. There was a continuous feud between the Shudra kings and the Brahmins, in which the Brahmins were subjected to many tyrannies and indignities;

"5. As a result of the hatred towards the Shudras due to their tyrannies and oppressions, the Brahmins refused to invest the Shudras with the sacred thread;

"6. Owing to the loss of the sacred thread the Shudras became socially degraded, fell below the rank of the Vaishyas and came to form the fourth Varna." [223]

("1. సూర్యవంశానికి చెందిన ఆర్య తెగల్లో శూద్రులు ఒకరు;

2. ఇండో-ఆర్యుల సమాజంలో శూద్రులది క్షత్రియ వర్ణం;

3. ఒకానొక సమయంలో ఆర్య సమాజంలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య అనే మూడు వర్ణాలు మాత్రమే వుండేవి. శూద్రులు ప్రత్యేక వర్ణం కాదు. వారు క్షత్రియుల్లో ఒక భాగం;

4. శూద్ర రాజులు బ్రాహ్మల మధ్య నిరంతర యుద్ధాలు జరిగేవి. బ్రాహ్మణులు అనేక బాధలు, అవమానాలు ఎదుర్కొన్నారు;

5. శూద్రులపై ప్రతీకారంగా బ్రాహ్మణులు వారికి జంధ్యధారణ నిరాకరించారు;

223. B.R.Ambedkar A Study in Social Democracy, G.S.Lokhande, Page: 82.

6. జంధ్యాన్ని కోల్పోయిన శూద్రులు సాంఘికంగా అణగదొక్కబడి వైశ్యుల కంటే కిందిస్థాయిలో నాలుగవ వర్ణంగా మారారు.")

## శూద్రులు తప్పక అధ్యయనం చేయాల్సిన గ్రంథం

శూద్రులు ఈ గ్రంథాన్ని సిద్ధాంత గ్రంథంగా అధ్యయనం చేసినట్లైతే ఈ యాభై సంవత్సరాల్లో ఎన్నో పరిణామాలు జరిగేవి. అంబేద్కర్ రాసిన గ్రంథాల్లో ఇది అత్యుత్తమమైంది, పరిశోధనాత్మకమైంది కూడా. దీని కోసం ఆయన అనేక స్మృతుల్ని పరిశీలించారు. శూద్రులకు వేసిన అనేక సంకెళ్ళను ఆయన ఈ గ్రంథంలో గుదిగుచ్చారు. తద్వారా శూద్రుల్లో చైతన్యాన్ని తీసుకరావడానికి ప్రయత్నించారు. శూద్రులకు విధించిన కట్టుడులన్నీ ద్వేషపూరితంగా వారిపై రుద్దినవని అంబేద్కర్ పేర్కొన్నారు. శూద్రులనే కాకుండా భారత రామాయణాలలో కూడా వీరిపై నిషేధాజ్ఞలు విధించబడ్డాయి. మహాభారతంలోని శాంతి పర్వంలో 'పైజవన' అనే శూద్రుని కథలో శూద్రునిపై విధించిన నిషేధాజ్ఞల గురించి అంబేద్కర్ ఇలా పేర్కొన్నారు:

"ఎంతటి కష్టం కలిగినా, అది ఎలాంటిదైనా, శూద్రుడు తన యజమానిని వదిలేసి పోకూడదు. యజమాని ఆస్తి పోగొట్టుకున్న పక్షంలో శూద్ర సేవకుడు, మరింత ఉత్సాహంతో అతనికి బాసటగా నిలవాలి. శూద్రునికి స్వంత ఆస్తి ఉండకూడదు. అతనికి ఉన్న యావదాస్తి అతని యజమానికే చెందుతుంది. మిగిలిన మూడు వర్ణాలకు యాగవిధి ఒక ధర్మంగా నిర్దేశించబడింది. శూద్రునికి కూడా ఈ నియమం వర్తిస్తుంది. 'ఓ భరతా! శూద్రుడు స్వాహా, స్వాహా' లాంటి మంత్రోచ్చారణకు అర్హుడుకాదు. ఈ కారణం వల్లనే శూద్రులు వేదాలలో నిర్దేశించిన విధానాలను అవలంభించకుండా దైవాలను పాక యజ్ఞాలనే చిన్న చిన్న క్రతువులతో ఆరాధించాలి. అటువంటి యజ్ఞాల్లో పూర్ణపత్రాలనేవి దక్షిణగా ప్రకటించబడ్డాయి."[224]

ఈ కథను గురించి అంబేద్కర్ చాలా చర్చించారు. నిజానికి పౌరాణిక గాథల్ని ఇంత లోతుగా అధ్యయనం చేసిన చరిత్రకారులు అరుదు. సామాజిక చారిత్రక కోణాలన్నింటిని కుల అణచివేతల నుండి చూశారు అంబేద్కర్. భారత రామాయణాల్ని ఆయన చూసిన దృష్టితో చూసి వాటి మీద సంపూర్ణమైన వ్యాఖ్యలు చేస్తే ఆనాటి బ్రాహ్మణాధిపత్య కర్కశత్వం మన కళ్లకు కట్టినట్లు తెలుస్తుంది. అందుకనే ఆయన ఈ సందర్భంగా 'బ్రాహ్మణ వాఙ్మయము' అని పేర్కొనారు. శూద్రరాజైన సుదాసునికి, బ్రాహ్మణ ఋషి అయిన వశిష్టుని మధ్య జరిగిన తీవ్ర సంఘర్షణను అంబేద్కర్ పేర్కొని

---

224. శూద్రులెవరు?, బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు-ప్రసంగాలు, సంపుటం-7, పేజి: 114.

శూద్రుణ్ణి బ్రాహ్మణులు ఎలా వెన్నాడి అణచివేశారో తెలియచెప్పారు. బ్రాహ్మణులు శూద్ర క్షత్రియులను (శూద్రులు) అణచివేయడమే కాక ఆయుధం చేతపట్టే అధికారం, వేదాధ్యయనం, వేదాలు చెప్పే అధికారం, క్రతువు చేయించే అధికారం, ఆస్తిహక్కు వారికి లేదని నియంత్రించారు. ఈ విషయాల్ని అంబేద్కర్ ఇలా వివరించారు:

"1. దాన స్వీకార అధికారము అంటే పనిచేయకుండానే ధనాన్ని స్వీకరించడం. దానాలు ఎవ్వరూ స్వీకరించరాదని, అట్లా స్వీకరించే హక్కు బ్రాహ్మణులకు మాత్రమే ఉన్నదని బ్రాహ్మణుల వాదన.

2. వేదాధికారము క్షత్రియులకు వేదాధ్యయనానికి మాత్రమే వుంది గాని అధ్యాపనానికి లేదు. ఆ హక్కు ఒక్క బ్రాహ్మణులకు మాత్రమే ఉంది.

3. క్రతువులను చేయించే అధికారం విషయంలో క్షత్రియునికి క్రతువు చేయించే అధికారమే కాని పౌరోహిత్యం వహించి క్రతువు చేసే అధికారం లేదని, అది ఒక్క బ్రాహ్మణులకే ఉందని బ్రాహ్మణుల వాదన." [225]

## ఇప్పటికీ బ్రాహ్మణవాద భావజాలంలోనే శూద్రులు

బ్రాహ్మణులు క్షత్రియుల్ని ఎంత వేధించారో, క్షత్రియులు శూద్రుల్ని అంత వేధించారు. చాతుర్వర్ణంలో అతి ప్రధానమైన అంశాలు నిర్దాక్షిణ్యమైన అణచివేత, హక్కులు హరించడం, మానవ విలువల్ని కొల్లగొట్టటం, మనుష్యుల్ని నిర్వీర్యం చేయడం. మనిషిలో వుండే ఉత్తేజాన్ని, జవజీవనాన్ని దెబ్బగొట్టి తగ్గించడమనేది చాతుర్వర్ణ లక్షణమని మనకు అర్థమౌతుంది. భారతదేశం నిర్వీర్యం కావడానికి అగ్రవర్ణస్తులు శూద్రులను, అతిశూద్రులను త్రొక్కివేయడమే ప్రధానమైన కారణం. ఈ లోతైన అంశాల్ని అంబేద్కర్ నిర్ద్వంద్వంగా బయటికితీసి ప్రకటించారు. హిందూ సమాజ అంతర్గర్భితమైన అణచివేతల క్రమాన్ని ఆయన సప్రమాణంగా వివరిస్తూ ముందుకు వెళ్ళారు. 'శూద్రులెవరు?' గ్రంథంలో ఆయన పేర్కొన్న సంఘటనలు అన్నీ చాలా సప్రమాణమైనవి, వివేచనకు మూలమైనవి. ఇప్పటికీ శూద్రులు బ్రాహ్మణుల ప్రాపకం కోసమే పరుగులిడుతూ వుంటారు. కాస్త డబ్బు సంపాదిస్తే హిందూ కర్మకాండలను బ్రాహ్మణులచేత చేయించాలని ఆరాట పడుతారు. స్త్రీలైతే భావ దారిద్ర్యం వల్ల ఏదో ఒక బ్రాహ్మణ స్వామి యొక్క మోసపూరిత మాటల్లో చిక్కుకుంటారు. పుట్టిన దగ్గర నుండి చనిపోయే వరకు అనేక క్రతువులకి బానిసలు అవుతుంటారు. ఏ వ్రతాలో, నోములో జరుపుకొని బ్రాహ్మణులకు దక్షిణలు ఇవ్వడం వల్ల ఆస్తిని పెంపొందించు

225. అదే పుస్తకము, పేజి: 146.

కోవాలని ఉవ్విళ్లూరుతుంటారు. పురాణ కథలను నమ్మి అభివృద్ధి చెందుతున్న విజ్ఞాన ప్రపంచాన్ని ప్రక్కకు నెట్టి అనేక మూఢనమ్మకాలకు బానిసలు అవుతుంటారు. తమను గెంటివేసిన బ్రాహ్మణ సంస్కృతిలోకే ఎగబాకాలని ప్రయత్నం చేస్తున్నారు. అందుకనే బి.సిల్లో ఎక్కువ మంది హిందువులుగా జీవిస్తున్నారు. ముక్కోటి దేవతల్ని పోషిస్తున్నది నిజానికి శూద్రులే. బాబాలు, గురువులు, పీఠాధిపతులు ఇబ్బడిముబ్బడిగా పెరిగి ప్రజల మీద పెత్తనం చేస్తున్న ఈ కాలంలో అంబేద్కర్ యొక్క ఈ పరిశోధన చాలా విలువైంది. ఇప్పటికీ బి.సి ఉద్యమకారులు ఈ వాస్తవాలను గ్రహించలేక పోతున్నారు. హిందూమతం నుండి బయట పడితేనే శూద్రులు, అతిశూద్రులు ఏకం అవుతారనే అతిముఖ్య మౌలికసూత్రం ఈనాడు బి.సిలకు తెలియాల్సివుంది. 'శూద్రులెవరు?' పుస్తకాన్ని చిన్న చిన్న గ్రంథాలుగా ప్రచురించి దానిలోని ఆంతర్యాన్ని బి.సిలకు బోధించవలసి వుంది. హిందూమత దుర్మార్గాలను మొదట గమనించినవాడు మహాత్మాపూలే. ఆయన బ్రాహ్మణవాద వాఙ్మయమంతా శూద్రులపై, అతిశూద్రులపై రుద్దబడిన దాస్యం అని స్పష్టంగా చెప్పారు. భారతీయ సామాజిక చరిత్రకు 'శూద్రులెవరు?' గ్రంథం అంబేద్కరిచ్చిన అపురూప కానుక.

## శ్రమ శ్రామికులది - దక్షిణ బ్రాహ్మణులది

శూద్రుల ఇండ్లలో జరిగే గృహప్రవేశం, గృహనిర్మాణం, పెండ్లిళ్ళు, గర్భధారణ మొదలైన అన్ని ఉత్సవాలకు బ్రాహ్మణులే వచ్చి దక్షిణ తీసుకెళ్ళతారని, శూద్రులు వారి యింటికి రాళ్ళు ఎత్తిన పనివారికి భోజనం కూడా పెట్టరని, వడ్రంగుల కంటే, మేస్త్రీలకంటే బ్రాహ్మణులకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారని మహాత్మాపూలే ఆనాడు బాధపడ్డారు. ఈ విషయాన్ని ఆయన కవితలో చెప్పారు.

పరుల కలిమి మీద బ్రతికే బ్రాహ్మణులకు, గృహనిర్మాణ సమయంలో చెమటోడ్చి పనిచేసిన శూద్రులకు గల తేడాను పూలే యిలా చూపించారు:

"వేసవి వేడిలో పునాది తవ్వాడు
తట్టలకొద్దీ సున్నం ఎత్తాడు
ఇటుకలు పరిచి రాళ్ళను పేర్చి
కొండల వంటి గోడలు కట్టీ
కాయకష్టమే చేసిన మేస్త్రీ
చెక్కలు చెక్కి కిటికీ నెత్తి
గుమ్మాలెత్తెను వడ్రంగి

కడుపు నిండితే చాలు వారికి
కష్టపడుటకు జంకరు వారు
శరీరమంతా స్వేదబిందువులు
శూద్రుని కష్టము..హృదయము ద్రవించు.

ఇంత కష్టంచేస్తే చివరికి బ్రాహ్మడు వచ్చి మంత్రతంత్రాలు చేసి, నూతన గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించి యజమాని ఇచ్చే షడ్రషోపేతమైన విందు ఆరగిస్తాడు. కష్టపడి గృహనిర్మాణం చేసిన శూద్రునికి ఏ విందూ లేదు." [226]

## బి.సిలు మహాత్మాఫూలే సిద్ధాంతాల్లో నడవాలి

ఫూలే యొక్క ఈ పరిశోధనా దృష్టి అంబేద్కర్ మీద ప్రతిఫలించింది. ఆ తరువాత 'శూద్రులు ఎవరు?' రాయడానికి ఆయనకి ఉత్సాహాన్ని, ప్రేరణని కలుగజేసింది. ఫూలే ఇచ్చిన చారిత్రక సామాజిక దృష్టి ఈనాడు బి.సిలకు అవగాహన అయితే కలిగే భారతదేశ సాంస్కృతీ పరిణామం బ్రాహ్మణాధిపత్యాన్ని త్రోసివేయగలదు. బి.సి ముఖ్యమంత్రులుగా వున్న ములాయంసింగ్ యాదవ్, లల్లూప్రసాద్ యాదవ్, నరేంద్రమోడి వంటి వారు మహాత్మాఫూలే ఆలోచనల్ని వంటపట్టించుకున్నట్లైతే రాజకీయాలలో బ్రాహ్మణాధిపత్యం కూకటివేళ్ళతో పెళ్లగించబడుతుంది. బి.సిల్లో ఈ దృక్పథాన్ని ముందుకు తీసుకెళ్ళే మేథావుల సంఖ్య కూడా పెరగాల్సి వుంది. బి.సి మేథావులు, నాయకులు, కార్యకర్తలు బి.సిలను బ్రాహ్మణవాదం నుండి బయటపడవేయడంలో అలసత్వం వహిస్తున్నారు. ఆర్థికమైన రాయితీలు ఎన్ని తెచ్చినా బ్రాహ్మణవాదం బి.సిలను ఆవరించి వున్నంత కాలం వారు సమసమాజ నిర్మాణంలో భాగస్వాములు కాలేరు. బి.సిలలో వున్న అజ్ఞత పోయి విజ్ఞత వచ్చేవరకు తాత్విక అధ్యయనం వారిలో జరగవలసి వుంది. శ్రామికుణ్ని గౌరవించే సంస్కృతి, బ్రాహ్మణుల మూఢాచారాల్ని ఎదిరించే జ్ఞానపిపాస ఈ కులాలకు అవసరం. వీరు శ్రామికవర్గమే కాబట్టి వీరి అవగాహన పెరిగే కొద్ది బ్రాహ్మణవాదం పారిపోతుంది.

ఏ జాతి అభివృద్ధి అయినా ఆ జాతి విద్యావంతులలో ముందు ప్రస్ఫుటమవ్వాలి. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగస్తులు, ఉన్నత పదవుల్లో వున్నవాళ్ళు మూఢాచార భావాల నుండి బయటపడాల్సి వుంది. సామాజిక ఉద్యమాల ఫలితాలను అనుభవిస్తూ 'అవన్నీ దేవుడి వల్ల జరిగాయి' అని అనుకుంటే వారు బ్రాహ్మణవాదాన్ని ప్రోత్సహించడమే

226. బ్రాహ్మణాధికారం - ఫూలే విశ్లేషణ, జోతీరావ్ ఫూలే (1829-90), రోజలిండ్ ఓ హాన్‌లన్, అనువాదం డా॥మానేపల్లి సత్యనారాయణ, పేజి: 101.

అవుతుంది. విద్యోన్నత వర్గాల్లో కూడా రాజకీయ స్పృహ లేకపోవడం, ఎవరు మనల్ని పరిపాలిస్తున్నారో, వారు ఏ కులాల నుండి వచ్చారో అర్థం చేసుకోలేకపోవడం బి.సిలలోని మానసిక వెనకబాటుతనానికి మూలం అవుతోంది. 'మహాత్మాఫూలే ఆలోచనా విధానం బుద్ధుడి తరువాత ఎంతో అత్యున్నతమైంది' అని అంబేద్కర్ గుర్తించి ఆయన ఆలోచనల్ని మన ముందుకు తీసుకొచ్చారు. శూద్ర అతిశూద్ర ఐక్యతకోసం మహాత్మాఫూలే, అంబేద్కరు చేసిన కృషి శాస్త్రీయమైందే కాక చారిత్రాత్మకమైంది కూడా.

## బి.సిల్లోనూ అస్పృశ్య భావం

అనేక సందర్భాల్లో బి.సిలు యస్.సిలను అస్పృశ్యులుగా చూడటం, వారికి క్షవరాలు చేయకపోవడం, వారి బట్టలను ఉతకకపోవడం, వారిని తమ ఇండ్లల్లో శుభకార్యాలకు పిలువకపోవడం మనం తరచూ చూస్తూనే వున్నాం. ఇవన్నీ బ్రాహ్మణవాదుల ప్రభావం వల్ల, బి.సిల అమాయకత్వం వల్ల జరుగుతున్న సంఘటనలు. నిజానికి అతిశూద్రుల్ని ఎంత హీనంగా చూస్తున్నారో బ్రాహ్మణవాదులు శూద్రులను కూడా అంతే హీనంగా చూశారు. ఇప్పుడు శూద్రుల్లో ఆధిక్యతను పొందిన వ్యవసాయ కులాల వారు కమ్మరి, కుమ్మరి, చాకలి, మంగలి వంటి వృత్తి కులాలను ఇంకా హీనంగా చూస్తారు. 'మనల్ని పై కులాలు హీనంగా చూస్తున్నాయి కాబట్టి మనం మనకంటే తక్కువ కులాలను హీనంగా చూడటం వల్ల మన అధికత్యను పెంచుకోవచ్చు' అనే భావం వీరి మనస్సుల్లో వుంది. అది పూర్తిగా పోవడం లేదు. 'కులం ఒకానొక కాలంలో మన మీద రుద్దబడిన అంశం. మానవులు అందరూ సమానమే' అనే సార్వత్రిక సూత్రం వీరికి అర్థం కావాల్సివుంది. బ్రాహ్మణవాదం పైనుంచి క్రింది దాకా పెనురుగ్మతగా మెదళ్లలో పాతుకుపోయింది. బి.సిలు మాతృస్వామ్య వ్యవస్థ నుంచి వచ్చారు. వీళ్లది గణసంస్కృతి అని చెప్తున్న సిద్ధాంతకర్తలు కూడా హిందూ భావజాలం యొక్క సమీకృత రూపం 'కులంలో వుంది, కులాన్ని వీడాలి' అని చెప్పలేక పోతున్నారు. ఇది ఇప్పటికీ చాలా లోతైన చర్చనీయాంశంగా వుంది. దళితుల మధ్య కులభేదాలు రావడానికి కూడా కులాధిపత్య భావమే కారణమనేది అర్థమౌతుంది. ఎస్.టి, ఎస్.సి, బి.సిలు లౌకికవాదంలో భాగస్వాములు అయితే తప్ప, హేతువాద భావజాలం, చార్వాకవాదం వీరికి బోధపడితే తప్ప వీరు ఒక మతం నుండి మరొక మతంలో కూరుకుపోయే ప్రమాదం కనిపిస్తుంది. అంబేద్కర్ చెప్పిన కులనిర్మూలనా దిశగా కాక కులతత్వం దిశగా వీరు నడిచినంత కాలం బ్రాహ్మణవాదం వీరి మీద పెత్తనం చేస్తూనే వుంటుంది. 'నా కంటె అణగద్రొక్కబడిన వాడిని పైకి లేపాలి' అనే

భావనే వీరిలో రాకపోగా 'నా కింద కొంత మంది బానిసలుగా వున్నారులే' అనే తృప్తి 'నేను మరొకడి కింద బానిసగా వున్నానే' అనే ప్రమాదాన్ని గుర్తించకుండా చేస్తోంది. ముఖ్యంగా క్రింద కులాల్లో పితృస్వామ్య వ్యవస్థ కూడా బలంగా వుంది. తన భార్యని అణగద్రొక్కడానికి, హింసించడానికి వెనుకాడక పోగా తన భార్యని ఒక సొత్తుగా భావించి వ్యవహరించే పద్ధతి బ్రాహ్మణవాదం నుంచే వీరికి సంక్రమించింది.

## బౌద్ధమే సరైన మార్గం

అందుకే అంబేద్కర్ వీరికి బౌద్ధధర్మాన్ని బోధించారు. 'సత్యంతో కూడిన సార్వత్రిక సూత్రాలు నశించవు' అని అంబేద్కర్ చెప్పడమే కాక బౌద్ధ ప్రాశస్త్యాన్ని ఇలా బోధించారు:

"You must bear in mind the following four facts in respect of Buddhism. You must never think that the teachings of Buddhism are of temporary value and are not likely to last longer. Even after a lapse of 2500 years the world respects the teachings of the Buddha. There are as many as 2000 institutions of the followers of Buddhism in the United States of America. In England a Buddha temple has been built at a cost of Rs.300,000. There are some 3000 or 4000 institutions founded in the name of Buddha in Germany.

The principles and teachings of Bhagwan Buddha are eternal but in spite of this fact Buddha did not claim any status for himself, nor did he claim his principles to be infallible. He never claimed divinty for his self or for his religion. Buddha did not say that he was the son of God or the last prophet-messenger of God. On the contrary he said, 'My father and my mother are ordinary mortals.' " [227]

("బౌద్ధానికి సంబంధించి నాలుగు సత్యాలను మీరు గుర్తుంచుకోవాలి. బౌద్ధం విలువలు తాత్కాలికమనీ, ఎక్కువ కాలం మనలేవనీ మీరు భావించకూడదు. 2,500 సంవత్సరాల తరువాత కూడా ప్రపంచం బుద్ధుని బోధలను గౌరవిస్తోంది. అమెరికాలో సైతం రెండువేల బౌద్ధ సంస్థలున్నాయి. ఇంగ్లాండ్‌లో 3లక్షల రూపాయల వ్యయంతో ఒక బుద్ధుని మందిరాన్ని నిర్మించారు. జర్మనీలో 3,000 లేక 4,000 బౌద్ధ సంస్థలు పనిచేస్తున్నాయి.

227. B.R.Ambedkar Statesman and Constitutionalist, S.R. Bakshi, Page: 135.

బౌద్ధ ధర్మ సూత్రాలు, బుద్ధుని బోధనలు అత్యంత విలువైనవి. అయినా బుద్ధుడు తనకు తాను గౌరవాన్ని ఆపాదించుకోలేదు. తాను చెప్పిందే సత్యమనీ చెప్పలేదు. అతని మతం, అతనూ దైవాంశ సంభూతులని ప్రకటించలేదు. తాను దేవుని కుమారుణ్ణనో, చివరి దైవదూతననో, ప్రవక్తననో బుద్ధుడు ప్రకటించుకోలేదు. తన తల్లిదండ్రులూ సాధారణ ప్రాణులేనని బుద్ధుడు ప్రకటించాడు.")

ఎస్.సి, బి.సిల్లో బౌద్ధాన్ని ఒక ప్రజాఉద్యమంగా నడపవలసి వుంది. చార్వాక సూత్రాల్ని ప్రతిఒక్కరి చేత కంఠతా చేయించడమే కాక వాటిని గోడల మీద రాయించాలి. భౌతిక జీవనవిధానం మీద ఒక అవగాహన లేకుండా క్రింద జాతులు అభివృద్ధి చెందలేవు. అభివృద్ధి ఒక మంత్రం కాదు. ఒక ఆచరణను తమకై తాము తెలుసుకోకుండా, తమలో వున్న సామర్థ్యాలను, మానవ విలువలను గుర్తించకుండా, ఎదుటివారిలో వుండే సౌజన్యాన్ని, సౌభ్రాతృత్వాన్ని అవగాహన చేసుకోకుండా సమాజాన్ని ముందుకు నడిపించలేము. బౌద్ధంలో ఈ స్నేహదృక్పథం వెల్లివిరిసింది. సామ్యవాదానికి ఒక నేపథ్యాన్ని, అనుకూల పరిస్థితులను బౌద్ధం చేకూర్చుతుంది. ప్రకృతిని, మనిషిని, సమాజాన్ని ప్రేమించే తత్వాన్ని పెంచుతుంది. ఇతరుల నుండి పొందడమే కాక ఇతరులకు ఏమైనా చేద్దామనే త్యాగపూరితమైన గుణాన్ని బౌద్ధం నేర్పిస్తుంది.

## ప్రత్యామ్నాయ మేమిటి?

బ్రాహ్మణవాదానికి ప్రత్యామ్నాయాన్ని అంబేడ్కర్ బౌద్ధంలో చూశారు. అందుకే ఆయన నిర్ద్వంద్వంగా తనను బౌద్ధవాదిగా ప్రకటించుకున్నారు. ఎస్.సి, ఎస్.టి, బి.సి సంఘాలు ఆర్థికరాయితీల కోసం పోరాడినంతగా తాత్విక పరిణామాన్ని కోరడం లేదు. 'మతాల జోలికి, మూఢాచారాల జోలికి వెళ్ళితే ప్రజలు మన వెనుకరారు' అనే అపోహ వీరిలో వుంది. వారిని కులం ఊబిలోనే వుంచి, వారి మెదడుల్ని మూఢభావాల ముళ్ళకంచెల్లోనే వుంచి, వారికి కొన్ని మేళ్ళు చేసినంత మాత్రాన సమాజం బాగుపడదనే అంబేడ్కర్ ఈ తాత్విక పరిణామానికి పూనుకున్నారు. ఇది ఆయన పరిణితికి ఒక గొప్ప నిదర్శనం. ఏ సమాజం హేతువాద దృక్పథం లేకుండా వుంటుందో, కార్యకారణ సమన్వయానికి పూనుకోదో ఆ సమాజం నిర్హేతుకంగా సంఘర్షణల మధ్య నలిగిపోతుంది. మనిషి మొదట తనను పీడిస్తున్న అభూతమైన అంశాల కోసం, లేని 'స్వర్గం' కోసం, లేని 'ఆత్మ' కోసం దిగాలు పడుతూ స్వాముల మీద, బాబాల మీద ఆధారపడే మనస్తత్వాన్ని తొలగించుకోవాలి. ఇది జ్ఞానబోధ వల్లే సాధ్యపడుతుంది. ప్రతి గ్రామంలో దేవాలయాలు కాక సామాజిక సేవాకేంద్రాలు, జ్ఞాన బోధ నిలయాలు

ఏర్పడాలి. ప్రతి ఊరులో లైబ్రరీలు నిర్మించడమే కాక సమాజంలో పుడుతున్న కొత్త జ్ఞానాన్ని ప్రజలకు అందించాలి. ప్రజలకు మురికినీళ్ళ వల్ల ఎన్ని రోగాలు వస్తాయో మురికి ఆలోచనల వల్ల అన్ని మానసిక రోగాలు వస్తాయి. జీవితాన్ని, సమాజాన్ని తీర్చిదిద్దే కార్యాలయాలు, కళాబృందాలు చాలా అవసరం. ప్రజలు మానసికంగా కళని కోరుకుంటారు. ఉత్తేజపరిచే కళలు వారి మనసులను ఆకర్షిస్తాయి. ఆ సాంస్కృతిక విప్లవాన్ని నిరంతరం కొనసాగించ వలసి వుంటుంది. ఈ దిశగా అంబేద్కర్ ఎంతో కృషి చేశారు. అంబేద్కర్ కోరింది మతవ్యాప్తి కాదు. మతం అవసరమే కాని అది నైతిక జీవనవ్యవస్థను పునరుజ్జీవింప చేసేదిగా వుండాలి. అందుకు ఆయన ఈ క్రింది సూత్రాలను చెప్పారు:

"All human beings are equal
Worth and not birth is the measure of man
What is important is high ideals and not noble birth
Maitri or fellowship towards all must never be abandoned. One owes it even to one's enemy.
Everyone has a right to learn. Learning is as necessary for man to live as food is.
Learning without character is dangerous.
Nothing is infallible. Nothing is binding forever. Everything is subject to inquiry and examination.
Nothing is final.
Everything is not permanent or sanatan. Everything is subject to change. Being is always Becoming.
War is wrong unless it is for truth and justice.
The victor has duties towards the vanquished." [228]

("మానవులందరూ సమానమే
మనిషి పుట్టుక ద్వారా కాక ప్రతిభ ద్వారానే అతన్ని అంచనా వేయాలి
ఉన్నతధర్మాలు ముఖ్యం, ఉన్నత పుట్టుక కాదు
మైత్రి లేదా స్నేహం అందరిపట్లా కొనసాగించాలి. మైత్రిని విడనాడరాదు.
చివరకు శత్రువు పట్ల కూడా మైత్రి చూపించాలి
ప్రతీ వ్యక్తికీ జ్ఞానం పొందే హక్కు వుంది. మనిషికి తిండి ఎంత అవసరమో, జ్ఞానమూ(బుద్ధి) అంతే అవసరం.
శీలం లేని జ్ఞానం ప్రమాదకరం
ఏదీ శాశ్వతం కాదు. నశించనిదంటూ ఏదీ లేదు.

228. The Essential Writings of B.R.Ambedkar, Valerian Rodrigues, Page: 174-175.

పరిశీలించి, పరిశోధించాలి

సంపూర్ణమైనదేదీ లేదు

సనాతనము, శాశ్వతం అనేదేదీ లేదు. ప్రతీదీ పరివర్తన చెందుతుంది. ఉనికిలో వున్న ప్రతిదీ మార్పు చెందుతుంది.

సత్యం, న్యాయం కోసం చేయని యుద్ధం తప్పు. గెలిచిన వ్యక్తి ఓడినవారి కోసం చేపట్టవలసిన బాధ్యతలుంటాయి.")

బుద్ధుని త్రిపీఠకాల నుండి గ్రహించిన ఈ సూత్రాలు మానవ జీవితాన్ని పునరుజ్జీవింప చేసేవిగా వున్నాయి. నిర్మాణాత్మకమైన సామాజిక వ్యవస్థకోసం అటు బుద్ధుడు ఇటు అంబేడ్కర్ నిరంతరంగా కృషి చేశారు. మరలా సమాజాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులే సమాజం మీద పెత్తనం కొనసాగిస్తున్నాయి.

బుద్ధుడు, అంబేడ్కర్ సమాజ పునర్నిర్మాణానికి అంకితమయ్యారు. అందుకే వారు దార్శనికులు. వారు తమ ముందున్న స్తబ్ధ సమాజాన్ని తిరస్కరించడమే కాక, ప్రత్యామ్నాయ రూపాన్ని, నిర్మాణాత్మక సూత్రాలను అందించారు. అంతేకాదు, తమ కాలంలోనే వారు ఆ సమాజాన్ని నిర్మించి చూపించారు. మనిషిని పునర్నిర్మించే ప్రతి శిల్పాన్ని వారు తాత్వికత నుండి అందించారు. చిట్టెంగట్టుకున్న జీవన వ్యవస్థలను మార్చడం అంత తేలికైన విషయమేమి కాదు. వారు అందుకు పూనుకొన్నారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారాలు తెరిచారు. ఆ బాటలో వాళ్ళు నడిచి చూపించారు.

## సోక్రటీస్ లానే అంబేడ్కర్ కూడా త్యాగాల నిధి

సోక్రటీస్ నుండి అంబేడ్కర్ అందుకుంది త్యాగం. సత్యవాక్యాన్ని నిగధించడం కోసం త్యాగదృష్టిని ఆయన ప్రదర్శించారు. 'హిందూమతాన్ని పూర్తిగా శిథిలం చేసే వరకు భారతదేశానికి విముక్తి లేదు' అనే మాటను చెప్పడం చాలా కష్టమైన పని. అందుకు చాలా త్యాగం కావాలి. ఆ ఒక్క మాటతో హిందూ సాంప్రదాయవాదులంతా ఆయన మీదికి ఉరికారు. ఎంతో ద్వేషాన్ని కుమ్మరించారు. అయినా ఆయన వెనుకాడలేదు. ఆ మాటను వ్యాఖ్యానించడానికి ఎన్నో గ్రంథాలను వ్రాశారు. వాటిని సత్యనిష్టంగా రూపొందించారు.

బ్రూనో భూమి గుండ్రంగా వుందనే సత్యాన్ని తనని మంటల్లో తగులబెడుతున్నా ప్రకటించడం ఎంత గొప్ప విషయమో అంబేడ్కర్ హిందూమతం మానవ సమాజానికి వినాశకరమైందని ప్రకటించడం అంత గొప్ప విషయం. తత్వశాస్త్రంలో ప్రధానమైన అంశం పరిశోధితమైన శాస్త్రీయ సత్యాన్ని సమాజానికి చెప్పగల్గడం. అనేక సందర్భాల్లో

సమాజం ఆ సత్యాన్ని త్రోసిపుచ్చి శాస్త్రవేత్తని అవమానిస్తుంది. మామూలు శాస్త్రం వేరు. సామాజిక శాస్త్రంలో ప్రజలు అంత తొందరగా కొత్త విషయాన్ని అంగీకరించరు. ముఖ్యంగా హిందూ సమాజంపై అంబేద్కర్ లేవనెత్తిన ప్రశ్నలు బ్రాహ్మణవాదానికి సవాలే కాక, ఆ నమ్మకాలను ఆధారంగా చేసుకొని జీవిస్తున్న అనేక మంది బ్రాహ్మణవాదులకు కంటగింపు అయింది. ఆయన్ని భౌతికంగా చంపలేకపోయినా మానసికంగా చంపడానికి అన్ని విధాల ప్రయత్నించారు. ఎన్నో నిందలు వేశారు. ఆయన మనుష్యులే ఆయనకు ఎదురు తిరిగేట్టు చేశారు. వీటన్నిటినీ తట్టుకొని ఆయన సత్యం చెప్పారు. అందుకే ఆయన సోక్రటీస్ అంతటివాడు అయ్యారు. ఆ స్థాయిలో భారతీయ సమాజం గుర్తించడానికి ముందు ఆయనను, ఆయన సేవలను దళిత సమాజం గుర్తించాలి. తరువాత బహుజనులు గుర్తించాలి. స్త్రీలు గుర్తించాలి. తరువాత ఆయనను యిప్పటివరకు నిరాకరించిన భారతీయ సమాజం కూడా గుర్తిస్తుంది. ఆయన అందించిన సూత్రాల పునాదుల మీద కొత్త సమాజాన్ని నిర్మించుకోకపోతే భారత ఉపఖండానికి ఇక మనుగడ లేదు అనేది చారిత్రక సత్యం.

అంబేద్కర్, సోక్రటీస్ యొక్క సమన్వయాన్ని మనం చర్చించ వలసి వుంది. అంబేద్కర్‌కి, సోక్రటీస్‌కి ఏమిటి సంబంధం? ఆయన గ్రీక్ తత్వవేత్త, ఈయన భారతీయ సామాజిక ఉద్యమకారుడు అని కొందరు అనుకుంటారు. కాని అంబేద్కర్ ఎంత ఉద్యమకారులో అంత తత్వవేత్త. ప్రధానంగా తత్వశాస్త్రం సాంఘిక జీవితంలో సంక్షోభాన్ని తెస్తున్న అంశాల మీద చర్చిస్తుంది. మనస్సుకి పదార్థానికి, శరీరానికి ఆత్మకి, మానవునికి ప్రకృతికి, వ్యక్తికి సంఘానికి, సిద్ధాంతానికి ఆచరణకి వుండవలసిన సంబంధాల చర్చను ముందుకు తెస్తుంది. ఈ తాత్విక కోణం సోక్రటీస్‌లో ఎంత వుందో అంబేద్కర్‌లోనూ అంతే వుంది. అయితే తత్వశాస్త్ర చరిత్రకారులు సోక్రటీస్‌కి ఇచ్చిన గౌరవం, ప్రతిపత్తి అంబేద్కర్‌కి ఇవ్వలేదు. కారణం భారతదేశంలో వున్న కులం. ఒక మహోన్నతమైన తత్వవేత్తగా ఆయన ఎదిగినా ఆయన్ని గుర్తించడానికి భారతీయ సమాజం నిరాకరించింది. నిజానికి భారతీయ తత్వశాస్త్రాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసిన వారిలో అంబేద్కరే మొదటివాడు. జాన్‌డ్యూయీ తత్వశాస్త్రాన్ని అంబేద్కర్ క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. అంబేద్కర్ గురువుగా భావించే జాన్‌డ్యూయీ తత్వశాస్త్రాన్ని యిలా క్లుప్తీకరించారు:

“డ్యూయీ లెక్కలో నూతన అవసరాల్లో ఉద్భవించిన పరిష్కరించబడని సమస్యలను తత్వశాస్త్రం ఎదుర్కొంటుంది. తత్వశాస్త్రం ముగిసిన ఆలోచన కాదు.

అది ఒక దృష్టికి అనుగుణంగా పరిణామం చెందుతున్న ఆలోచన. అది కష్టాలను నిర్వచించి, వాటిని ఎదుర్కొనే మార్గాలను సూచిస్తుంది." [229]

జాన్‌డ్యూయీ మాటల్లో 'నూతన అవసరాలను గుర్తించడం అనేది' ముఖ్యమైన అంశం. భారతదేశంలో ప్రధాన తాత్విక అవసరం కులనిర్మూలన. అందుకు పరిష్కారాన్ని అంబేద్కర్ బలంగా చెప్పగలిగారు. ఏ జ్ఞానమైనా అనుభవాన్నుంచి వస్తుందని అంబేద్కర్ నమ్మకం. సమకాలీనంలో ఒక సమూహాన్ని తన జీవన వ్యవస్థల నుండి నిషేధించడం ఆయన్ని కదిలించి వేసింది. అందుకే నిషేధం నుండి ఒక జ్ఞానజ్యోతి వెలిగింది. తత్వశాస్త్రానికి చారిత్రక సమన్వయాన్ని అంబేద్కర్ ఇక్కడే సాధించ గలిగారు. ప్రజాస్వామ్యాన్ని, సోషలిజాన్ని ఏకం చేయగలిగారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం వల్లనే కమ్యూనిస్టులు ఆయన్ని బూర్జువా తత్వవేత్తగా ప్రచారం చేశారు. జాన్‌డ్యూయీ, అంబేద్కర్ ఇద్దరూ మార్క్సిజం చెప్పిన సమసమాజానికి వ్యతిరేకులు కారు. దాన్ని సాధించే మార్గంలో ఎదురయ్యే ప్రజాస్వామ్యేతర నియంతృత్వానికి వాళ్ళు వ్యతిరేకం. స్టాలిన్ నియంతృత్వ పోకడల వలన వచ్చిన దుష్ఫలితాల తరువాత ప్రపంచంలో మెజారిటీ కమ్యూనిస్టు దేశాలు ప్రజాస్వామ్య పంథాలోకే వచ్చాయి. ఈ క్రమాన్ని జాన్‌డ్యూయీ, అంబేద్కర్ ఆహ్వానించారు. కమ్యూనిస్టులలో మరొక లోపం, మార్క్సిజాన్ని విమర్శించిన వారిని వారు నిర్హేతుకంగా దుయ్యబడతారు. దీన్ని అంబేద్కర్ వ్యతిరేకించారు. అంబేద్కర్ తత్వశాస్త్రం మీద ద్వేషం వల్ల భారతీయ తత్వశాస్త్ర అధ్యయనపరులు చాలా పోగొట్టుకున్నారు. ఆయన తత్వశాస్త్రం మానవ సంబంధాలను చిక్కపరిచేదని వారు గుర్తించలేకపోయారు. అంబేద్కర్ తత్వశాస్త్రాన్ని ఇప్పటికైనా మార్క్సిస్టులు అధ్యయనం చేస్తే వారు భారతదేశాన్ని సరైన పద్ధతిలో అర్థం చేసుకోగలుగుతారు. అంబేద్కర్ తన రచనల్లో శాస్త్రీయ దృక్పథం యొక్క అవసరాన్ని తెలియపర్చడమే కాక విద్యపై, సమాజ ఐక్యతపై ఎన్నో అద్భుత సూచనలను చేసారు. ఇంత అత్యున్నత తాత్విక భావజాలాన్ని అందించిన తత్వవేత్తని కేవలం కులం పేరు పెట్టో, మతం పేరు పెట్టో ద్వేషించడం వల్ల భారతదేశం అత్యున్నత తాత్వికున్ని కోల్పోయింది అనడంలో ఏ విధమైన సందేహం లేదు. భారతీయ తత్వశాస్త్రం లేని దేవుని గురించి, ఆత్మను గురించి, స్వర్గం గురించి ఎంతో అశేషమైన భావజాలాన్ని కుమ్మరించింది కాని, అది అంతా అభూతకల్పన అని చార్వాకులు అనాడే చెప్పారు. అంబేద్కర్ మానవ సంబంధాల్ని విశ్లేషించిన "In

229. తత్వవేత్తలు సిద్ధాంతాలు–జీవిత విశేషాలు, ప్రజాస్వామిక తత్వవేత్త 'జాన్ డ్యూయీ', త్రిపురనేని గోపీచంద్, పేజి: 43.

తాత్వికుడు. ఇది చాలా సంక్లిష్టమైన విషయం. ఆయన అంత సంక్లిష్టమైన విషయంలోకి జొరబడి సోక్రటీస్ స్థాయిలో కష్టనష్టాలకు ఓర్చి తన సామాజిక తత్వశాస్త్రాన్ని ప్రజలకు బోధించారు. సోక్రటీస్ కాలంలో రాజ్యం ఎంత కర్కశంగా వుందో అంబేద్కర్ కాలంలో కూడా రాజ్యం అంతే కర్కశంగా వుంది. గ్రీకులకు క్రీ.పూ.6వ శతాబ్దం ముందు అసలు తత్వశాస్త్రం లేదు. గ్రీకుల మొదటి తత్వవేత్త థేల్స్ ***(Thales)*** కాలం క్రీ.పూ 585. తరువాత తత్వవేత్తలు పైథాగొరస్ కాలం క్రీ.పూ 532, సోక్రటీస్ కాలం క్రీ.పూ 399. అంతకు ముందే భారతదేశం తాత్వికంగా అత్యున్నత స్థితిలో వుందని మౌలానా అబుల్ కలాం అజాద్ ఇలా విశ్లేషించారు:

"క్రీ.పూ. ఆరవశతాబ్దమున భారతదేశమున పూర్తిగా విభిన్న స్వరూపము మనకు గోచరించును. భారతదేశమున ఈ శతాబ్దము ఆరంభదశ కాదు. క్రమవృద్ధి నందిన తత్వసమాలోచన లభించును. గ్రీసులోవలె తత్వమునకు ఉషఃకాలము కాదు; తత్వజిజ్ఞాస నిండు ప్రకాశముతో వెల్గిన దినములు. అది మానవబుద్ధి తప్పటడుగులు వేసిన శైశవదశ కాదు. తత్వమును వెదకుటలో ఎన్నదగినది. విడువని, అలసటలేని సుదీర్ఘ పథమున ఒక విశిష్టస్థానము భారతీయ జిజ్ఞాస ఆక్రమించిన కాలమది."[230]

ఆ కాలాన్ని మళ్లీ 20వ శతాబ్దిలో అంబేద్కర్ తన మహోన్నతమైన వ్యక్తిత్వం ద్వారా మనకు అందించారు. బౌద్ధ తత్వశాస్త్రాన్ని సాకల్యంగా అధ్యయనం చేయడం వలనే ఆయనకు ఇది సాధ్యమైంది. ఈనాడు పాశ్చాత్యదేశాలు భారతీయ తత్వశాస్త్రాన్ని అధ్యయనం చేస్తున్నాయి. భారతీయులు ఇన్ని కోణాల్లో అధ్యయనం చేయడం లేదు. ఆనాడు గ్రీకు తత్వశాస్త్రం అంత శక్తివంతం కావడానికి కారణం తూర్పుదేశాల నుంచి వారు జ్ఞానాన్ని సమకూర్చుకోవడమే. తూర్పుదేశాల జ్ఞానాన్ని మనం అందుకోలేక పోతున్నాం. గ్రీకులు ఈ విషయంలో అప్రమత్తంగా వుంటూనే వచ్చారు. మనం సాంఖ్యుల్ని నిర్లక్ష్యం చేశాం, బుద్ధుణ్ని నిర్లక్ష్యం చేశాం, అంబేద్కర్ని నిర్లక్ష్యం చేశాం. కాని గ్రీకులు ఆనాటి నుండి ఈనాటి వరకు తూర్పుదేశాల జ్ఞానం పట్ల జిజ్ఞాసతోనే వున్నారని అబుల్ కలాం ఇలా చెప్పారు:

" జ్ఞానమునకు, తెలివికి తూర్పుసీమలకు యాత్ర అవసరమని గ్రీసులో సామాన్య విశ్వాసం. పలువురు తాత్వికులు జ్ఞానముకొఱకు తూర్పుయాత్ర సాగించినట్లు నిదర్శనములున్నవి. ఈజిప్టు ప్రష్యాదేశములలో డెమోక్రెటిస్ చిరకాలము గడపెనని విందుము. సామోసులో తన ఇల్లువిడిచిన పైథాగొరెస్ ఈజిప్టుకు వెళ్ళినట్లు

230. తత్వ నిర్వచనం, ప్రాక్పశ్చిమ తత్వశాస్త్ర చరిత్ర, ప్రథమ సంపుటము, ప్రాచ్యభాగం, అనువాదం సరిపెల్ల విశ్వనాథ శాస్త్రి, పేజి: 6.

తెలియుచున్నది. సోల్, ప్లేటోలు కూడా విరివిగా తూర్పుసీమలలో సంచరించినట్లు సువిదితం. అందుచేత పైథాగొరెస్ కాని మరియొక గ్రీక్ తాత్త్వికుడు కాని ఈ తొలిదశదినములలో భారతదేశమున సంచరించినట్లు భావించుటలో ఆశ్చర్యములేదు. కాని చారిత్రక ప్రమాణములు కానరావు. పైథాగొరెస్ తత్వచింతనలో భారతీయ తత్వజిజ్ఞాసాంకురములు కలవని సామాన్యముగా అంగీకరించినదే. అతని పేరు చెప్పకుండా అతని తత్వమును వర్ణించినచో అది ఒక భారతీయ తత్వజ్ఞాని చరిత అని ఏ భారతీయ తాత్త్వికుడైనా అనుకొనును. ఎలా ఎందుకు అనేవి ఈనాటికిని పరిష్కారము కాని సమస్యలుగా తత్వచరిత్రలో నిల్చినవి."[231]

తూర్పు దేశాల్లో తాత్త్విక జిజ్ఞాస గల భారతదేశమే ప్రధానమైంది. గ్రీకులు తత్వశాస్త్ర అధ్యయనం కోసం భారతదేశానికి వచ్చారు. ప్లేటో 'అదర్శరాజ్యం' మీద బౌద్ధ తత్వశాస్త్ర ప్రభావం వుంది. ఆయన 'అకాడమీ' రూపకల్పనలో కూడా బౌద్ధ సంస్కృతి ప్రభావం వుంది. అయితే భారతీయులు సోక్రటీస్‌కి ఎంతో గౌరవాన్ని ఇచ్చారు. అదే గౌరవాన్ని అంబేద్కర్‌కి భారతీయులు ఇవ్వలేక పోతున్నారు. జ్ఞానం ఎక్కడున్నా దాన్ని సంగ్రహించాలని జ్ఞానజిజ్ఞాసులు ఆశిస్తారు. కాని భారతీయులు కులాన్ని అడ్డుపెట్టి జ్ఞానాన్ని గుర్తించడానికి నిరాకరించారు. అయితే జ్ఞానాన్ని అపహరించడంలో మాత్రం వీరు ముందే వుంటారు. జ్ఞానాన్ని గుర్తించాలి. అయితే జ్ఞానజీవిని హిందువులు అతను పుట్టిన కులం చూసి నిందిస్తారు, తర్కించరు. తత్వవేత్తని ప్రేమించరు, ద్వేషిస్తారు. అంబేద్కర్‌ని తాత్త్వికంగా ఆదిలోనే వీరు గుర్తించి వుంటే భారతదేశం ఎంతో అభివృద్ధి సాధించి వుండేది. ఒక జ్ఞానాన్ని, ఒక జిజ్ఞాసని కులరహితంగా చూడగలగాలి. సమాజ భవితవ్యానికి సంబంధించిన సామాజిక నిర్మాణ రూపాన్ని అంబేద్కర్ అందిస్తున్నపుడు వీళ్ళు దాన్ని గుర్తించలేక పోయారు. ఆయన చెప్పిన ప్రధాన సూత్రం 'భారతదేశం హిందూమతాన్ని వదిలివేయాలి.' అది సమతని, సౌహార్ద్రతని నశింపజేస్తుందని ఆయన భావించారు. ఒక ఉన్నతమైన ఆదర్శసమాజాన్ని నిర్మించాలంటే తప్పనిసరిగా అంతకు ముందు వున్న పాత కట్టడాన్ని కూల్చివేయాలి. ఈ ఇంగిత జ్ఞానం మెజార్టీ భారతీయులకు ఇప్పటికీ నచ్చడం లేదు. అందుకే వారు వైరుధ్యాల మధ్య జీవిస్తున్నారు. ఒక సామ్యవాది, ఒక భౌతికవాది, ఒక సమతావాదో హిందువుగా జీవించలేడు. భారతీయ కమ్యూనిస్టులు ఈ వైరుధ్యం వల్ల నలిగిపోయారు. ఇండ్లలో కులం, మతం, సాంప్రదాయాలు కొనసాగుతుండగా వీళ్ళ భౌతికవాదం జీవనం, సామ్యవాద జీవనం రోడ్డుకే పరిమితమైనాయి. అందుకే

231. అదే పుస్తకము, పేజి: 14.

సమాజాన్ని ముందు తాత్వికంగా మార్చాలి. ఒక ప్రక్క రాజ్యాంగాన్ని ముందు ఉంచుకొని, మరొక ప్రక్క మనుస్మృతిని జీవన విధానంలో అనుసరిస్తున్నారు. ఈ వైరుధ్యం తొలగిపోవాలంటే భారతదేశానికి ప్రధాన ధర్మంగా బౌద్ధం ముందుకు రావాలి. ఈ విషయాన్ని అంబేద్కర్ స్పష్టంగా చెప్పారు.

భారతదేశంలో ప్రసిద్ధ 'కుసినార' బుద్ధుడు మహానిర్వాణం చెందిన స్థలమే కాక చరిత్రలో ప్రసిద్ధి చెందిన నగరం కూడా. చైనా యాత్రికుడు హుయాన్‌సాంగ్ ఈ కుసినార గురించి ఎంతో సమాచారాన్ని అందించారు. 1904,1912లలో జరిగిన తవ్వకాలను బట్టి కుసినార బుద్ధుని మహానిర్వాణ విహారంగా గుర్తించారు. బుద్ధుడు 25 సంవత్సరాలు జీవించిన శ్రావస్తి నగరం, జాతవనం, బుద్ధుడు పరివ్రాజకుడైన రాజగృహ, లిచ్ఛవి వంశానికి మూలం రాజధాని వైశాలి, శాక్యుల రాజధాని కపిలవస్తు, బుద్ధుడు గడిపిన కోశాంబి, ఆయనకు జ్ఞానోదయాన్ని ఇచ్చిన నలంద, బుద్ధుని అస్థికలు భద్రపరచబడిన సాంచి, బుద్ధుడు పర్యటించిన మధుర, అంబేద్కర్ బౌద్ధ దీక్షను ఐదులక్షల మందికిచ్చిన నాగపూర్, ఇంకా ఆంధ్రదేశంలోని అమరావతి ఇంకా అనేక ప్రాంతాలను బౌద్ధ విహారాలుగా అభివృద్ధి చేసి, భారతదేశాన్ని బౌద్ధదేశంగా తీర్చిదిద్దాల్సిన ప్రయత్నం జరగాల్సి వుంది. తత్వశాస్త్రం ఒక సామాజిక జీవనవిధానంగా అభివృద్ధి చెందడం వల్ల బౌద్ధం సామాన్యజనులకు అందుబాటులో వస్తుంది. ఒక దేశాన్ని సామ్యవాద దేశంగా తీర్చిదిద్దాలంటే తప్పకుండా భావజాల రంగం పరిపుష్టంగా వుండాలి. ఈ క్రమంలో గాంధీ, జిన్నాల కంటే అంబేద్కర్ ఉన్నతంగా ఆలోచించ గలగడానికి కారణం వారిద్దరికి వున్న అధికార దాహం, పెత్తన, ప్రచార వ్యామోహాలు ఆయనకు లేవు. ఒక ప్రక్క రాజకీయరంగంలో తీవ్రమైన పోరాటం చేస్తూ కూడా అంబేద్కర్ తాత్వికరంగాన్ని పరిపుష్టం చేయడంలో తన వంతు పాత్రను నిర్వహిస్తూ వచ్చారు. ఆయన్ని రాజకీయవేత్తగా, మానవహక్కుల పోరాటయోధుడిగా చూసినంతగా, తాత్వికునిగా గుర్తించకలేకపోవడం దేశీయ భావదారిద్ర్యాల్లో మొదటిది. సోక్రటీస్, ప్లేటో, అరిస్టాటిల్ అనాడు రాజకీయ వ్యవస్థల్ని ఎదిరించినంతగా ప్రత్యామ్నాయ రాజకీయ వ్యవస్థా నిర్మాణంలో భాగస్వాములు కాలేకపోయారు. అయితే అంబేద్కర్ ప్రత్యామ్నాయ రాజకీయ తత్వశాస్త్రాన్ని బౌద్ధ పునాదుల నుండే రూపొందించారు.

అంబేద్కర్ భారతదేశాన్ని బౌద్ధదేశంగా మార్చాలనుకోవడానికి ఆ ధర్మంలో వున్న మానవత్వమే కారణం. బౌద్ధం ప్రపంచంలో విస్తృతంగా వ్యాప్తి చెందడానికి కూడా ఆ మానవతా దార్శనికతే కారణం. ఆర్.కె.ముఖర్జి బౌద్ధ పరివ్యాప్తిని గురించి 'ది కల్చర్ అండ్ ఆర్ట్ ఆఫ్ ఇండియా'లో యిలా వివరించారు:

"In 372 A.D., Buddhism spread from China to Korea, and then made its first entry into Japan in 538 A.D. By the 7th century almost the whole of Central and East Asia had come under the spell of Buddhism. Apart from the border-land regions, Nepal, Tibet, Bhutan and Sikkim, where the Indian culture has always dominated the life, manners and thoughts of the people, the spread of Buddhism by way of the Mid-Asian caravan routes to Middle Asia, China, Mongolia, Korea and Japan, and by the sea-route to other parts of India, was 'a unique cultural movement that brought about and maintained the unity of Asian civilization for many centuries.' " 232

("క్రీ.శ. 372లో బౌద్ధం చైనా నుండి కొరియాకు వ్యాపించింది. క్రీ.శ. 538లో జపాన్‌లోకి ఆ మతం అడుగు పెట్టింది. ఏడవ శతాబ్ది నాటికి మధ్య, తూర్పు ఆసియా దేశాలు మొత్తం బౌద్ధం ప్రభావం క్రిందకు వచ్చాయి. భారతీయ సంస్కృతి, ఆలోచనలు, పద్ధతులు ప్రధానంగా కనిపించే సరిహద్దు ప్రాంతాలైన నేపాల్, టిబెట్, సిక్కిమ్‌లలోనే కాక బౌద్ధం వాణిజ్య రవాణా మార్గాల ద్వారా మధ్య ఆసియా, చైనా, మంగోలియా, కొరియా, జపాన్ దేశాలకు వ్యాపించింది. భారతదేశంలోని ఇతర ప్రాంతాలకు సముద్ర మార్గాల ద్వారా వ్యాపించింది. ఆసియా నాగరికతల మధ్య ఐక్యతను సాధించి అనేక శతాబ్దాలుగా ఆ ఐక్యతను పరిరక్షించిన ప్రత్యేక సాంస్కృతిక ఉద్యమంగా బౌద్ధం అభివృద్ధి చెందింది.")

తత్వశాస్త్రం సామాజిక తత్వశాస్త్రంగా మలచబడింది కాబట్టి బౌద్ధం అనేక దేశాలకు వ్యాపించ గలిగింది. భాషాపరమైన, దేశపరమైన అనేక అంశాలను అధిగమించి బౌద్ధం ప్రచారం అవడానికి ఆ మతం మానవుడి హృదయాన్ని తాకగలగడం, మెదడును మేల్కొలపడం కారణాలు. బుద్ధుని హేతువాదం అంబేద్కర్‌ని ఆకట్టుకుంది. కారణం లేనిదే ఏ క్రియ జరగదనే సూత్రాన్ని అనుసరించి ఆయన అస్పృశ్యుల గురించి, శూద్రుల గురించి అంత లోతుగా అధ్యయనం చేశారు. భారతదేశంలోని మనుష్యులు ప్రపంచ మానవులుగా రూపొందాలంటే తప్పకుండా బౌద్ధమే సాధనం అని ఆయన నమ్మారు. బుద్ధుణ్ని అనుసరించిన అంబేద్కరు తాను ఒక తత్వవేత్తగా రూపొందే క్రమంలో బౌద్ధాన్ని సమకాలీనం చేసారు. అంబేద్కర్ వచ్చేనాటికి ప్రపంచ బౌద్ధం కూడా సంక్షోభంలో వుంది. అనేక మతాల, మత ప్రవక్తల ప్రభావానికిలోనై చిక్కుముడులలో చిక్కుకు పోయి వుంది. బౌద్ధాన్ని హిందూ బౌద్ధంగా మార్చాలనే పెద్ద ప్రయత్నం భారతదేశంలో జరిగింది. బౌద్ధం నామరూపాల్ని

232. The Buddha And Karl Marx, Dr. D.R. Jatava, Page: 3.

తుడిపివేసి దశావతారాల్లో బుద్ధున్ని కూడా కలిపేసి ఆయన హిందూ అవతారమే అని ప్రచారం చేస్తున్న రోజుల్లో అంబేద్కర్ బౌద్ధానికి నూత్న రూపం ఇచ్చారు. అందుకు ఆయన చేసిన అధ్యయనం అపారమైంది. ఒకవేళ అంబేద్కరే బౌద్ధాన్ని తీసుకొని వుండకపోతే యీపాటికి భారతదేశంలో ఆ మతం పూర్తిగా మృగ్యమయి వుండేది. బౌద్ధాన్ని అది పుట్టిన దేశంలోనే శిథిలం చేయడానికి వంద వ్యూహాలు పన్నారు హిందూవాదులు. అయితే అంబేద్కర్ ఆ మత రక్షణను ఒక కర్తవ్యంగా భావించి పునరుజ్జీవింప చేశారు. అందుకు ఆయన ఒక నూత్న తత్వవేత్తగా ఆవిర్భవించారు. బుద్ధుడు తన కాలంలో అనేక చిక్కుబడిన తత్వశాస్త్రం ముదులు విప్పాడు. తనకు ముందున్న భౌతికవాద, మానసిక తాత్విక వాదాలన్నింటిని సమన్వయం చేశాడు. ఏ తత్వవేత్త అయినా సమకాలీనంలో తన ఉనికి వల్ల నూత్న పరిణామాలకు మూలకర్త కాగలగాలి. బుద్ధుడు తన కాలానికి నూత్న తాత్విక సిద్ధాంతాన్ని ఎలా రూపొందించాడో చెప్తూ డా॥జాతవ గారు ఇలా అన్నారు:

"Philosophy is a product of a particular period, of a definite people and that is why it always expresses the requirements of that period. If it is doomed at a certain stage, it is because it ceases to defend the interests of those people for whom it was originally propounded. The difference in time and place plays a significant role in the formation of a philosophical attitude.

"The period of Buddha was such that it required a particular mode of dealing with things and thoughts of people. In reality, the pre-Buddhist philosophy was constantly giving a false picture of the laws of social development and was indulging itself in contemplative thinking. It was partly idealistic, but mainly materialistic. The pre-Buddhist materialism was one sided. The Buddha gave a correct view of the material world. He stressed the need of remarking the world ; and for this purpose, knowledge of the real laws operating in the universe, society and man, was inevitable." [233]

బుద్ధుడిలో ఎంత సమకాలీనత వుందో అంబేద్కర్‌లో కూడా అంతే సమకాలీనత వుంది. బుద్ధుడు తనకు ముందు వున్నటువంటి తత్వశాస్త్రాలన్నిటినీ అనుభవైక వేద్యంగా చూశాడు. అంబేద్కర్ కూడా తన ముందు వున్న తత్వశాస్త్రాలన్నిటినీ తన జీవితానుభవం

233. Ibid, Page: 207.

నుండే చూశారు. బుద్ధుడు తనకు ముందున్న భౌతికశాస్త్రాన్ని యథాతథంగా తీసుకోలేదు. దానికి సామాజికశాస్త్రాన్ని అన్వయించాడు. అంబేద్కర్ కూడా తనకు ముందున్న, తన సమకాలీనంలో వున్న తూర్పుపశ్చిమ దేశాల తత్వశాస్త్రాలన్నిటినీ అధ్యయనం చేసి బుద్ధుడిలా మనిషి కేంద్రంగా తన తత్వశాస్త్రాన్ని చెప్పారు. బుద్ధుడు చేసినంత కృషి ఆయనా చేశారు. కాని బుద్ధుడికి ఇచ్చిన ప్రాధాన్యత అంబేద్కర్‌కి ఇవ్వలేదు. దీనికి కారణం భారతదేశంలో కులమే ఏ రంగాన్నైనా, ఏ శాస్త్రాన్నైనా నిర్దేశిస్తుంది. ఇపుడు కులాన్ని అధిగమించి ఇతర దేశాల విశ్వవిద్యాలయాలు చాలా లోతుగా అంబేద్కర్‌ని అధ్యయనం చేస్తున్నాయి.

## అంబేద్కర్ తాత్విక శిబిరాలు

అయినా యిప్పటికీ భారతీయ విశ్వవిద్యాలయాలు, మేధావులు అంబేద్కర్‌ని ఒక తాత్వికుడిగా సోక్రటీస్ స్థాయిలో, బుద్ధుడి స్థాయిలో గుర్తించడానికి నిరాకరిస్తూనే వున్నారు. దళితుల్లో విద్యాభివృద్ధి పెరుగుతున్న ఈనాడు వారు కేవలం సామాన్య విద్యావంతులైతే తప్పక హిందూ జీవన విధానంలోనే కూరుకు పోయే ప్రమాదం వుంది. ఈ నేపథ్యంలో మొదట అంబేద్కర్‌ని ప్రపంచ తత్వవేత్తల్లో ఒకడిగా గుర్తించడం ఒక బాధ్యతగా, ఆయన తత్వశాస్త్ర పునాదుల్ని అధ్యయనం చేయడం ఒక చారిత్రక కర్తవ్యంగా దళిత బహుజన మేధావులు గుర్తించినట్లైతే ప్రతి గ్రామంలో అంబేద్కర్ తాత్విక శిబిరాలు రూపొందే చారిత్రక క్రమం ముందుకు వస్తుంది.

ఒక తత్వవేత్తను గుర్తించడం చిన్న విషయం కాదు. వెయ్యి యేండ్లు బుద్ధున్ని విస్మరించడం వల్ల మన దేశం అమూల్యమైన తాత్విక సంపదను కోల్పోయింది. ఆ విషాదాన్ని మనం మననం చేసుకోవాలి. నిక్కచ్చైన మాటలు, నిర్దుష్టమైన తాత్విక సూత్రాలు ఎప్పుడూ మనిషిని, సమాజాన్ని ఉత్తేజపరుస్తూనే వుంటాయి. అవి కొంతకాలం మరుగునపడినా మళ్లీ పునరుద్భవం అవుతూనే వుంటాయి. తత్వశాస్త్రానికి మూలభూతమైన మానవత్వసాధన బౌద్ధంలో ఎంత వుందో అంబేద్కర్‌లోనూ అంతే వుంది. అందుకే అంబేద్కర్ తత్వశాస్త్రం మీద పరిశోధించిన తాత్వికులంతా ఆయన్ని బుద్ధుడి కంటే ఎక్కువ కొనియాడారు.

మానవత్వాన్ని, శాస్త్రీయజ్ఞానాన్ని బుద్ధిజం అందించిందని చెప్తూ బర్మా సుప్రీం కోర్టు న్యాయమూర్తి యూచాన్ హటూన్ (U Chan Htoon) 1958 ఆగష్టులో 'రెలిజయన్ ఇన్ ద ఏజ్ ఆఫ్ సైన్స్' మహాసభలో యిలా ఉపన్యసించారు:

"In contrast to all religions which demand an absolute faith and unconditional obedience to divine revelation, Buddhism is itself a system for the discovery of truth and reality by man's own efforts. It encourages rational criticism and objective analysis. Buddhist philosophy is fully in accordance with reason and experience; it agrees with the picture of the universe given by science and it does not ask us to believe in anything outside the normal cosmology because, in contrast to Christianity, it has from the beginning held out for a multiplicity of worlds. It has always stressed that our earth is not the only planet capable of bringing forth and sustaining life but that it is part of an immense system, of an immeasurably plurality of worlds, and stand intimate relation to system." [234]

("దైవశక్తికి పూర్తి విధేయత, షరతులు లేని విశ్వాసం చూపాలని చెప్పే ఇతర అన్ని మతాల కంటే బౌద్ధం భిన్నమైనది. మానవుడు స్వయంకృషితో సత్యాన్ని, వాస్తవాన్ని కనుగొనే వ్యవస్థ పేరే బౌద్ధం. వస్తుగతాశ్రయ విశ్లేషణ, హేతువాద విమర్శలను బౌద్ధం ప్రోత్సహించింది. హేతువు, అనుభవాలు బౌద్ధ తత్వశాస్త్రానికి పూర్తిగా ఆధారాలు. విశ్వాన్ని గురించి విజ్ఞానశాస్త్రం చెప్పిన వివరాలతో బౌద్ధం ఏకీభవిస్తుంది. అతీతమైన శక్తిని, అభౌతికశక్తిని నమ్మమని చెప్పదు. భూమి ఒక్కటే గ్రహమని బౌద్ధం చెప్పలేదు. క్రిస్టియన్ మతానికి భిన్నంగా మొదటినుండి బౌద్ధం భూమి ఈ మహావిశ్వంలో ఒక భాగమని, అందులో లయబద్ధంగా కొనసాగుతోందని, జీవాన్ని సృష్టించి, పరిరక్షించే గ్రహం భూమి ఒక్కటే కాదని, లెక్కలేనన్ని బహువిధాలైన ప్రపంచాలు ఒక బలీయమైన వ్యవస్థతో విడదీయలేని సంబంధాలు కలిగి వున్నాయని బౌద్ధం తెలుపుతుంది.")

ప్రపంచవ్యాప్తంగా కొన్ని వేల మంది తాత్వికులు, బోధకులు, ప్రచారకులు, రచయితలు, దీక్షాపరులు, అంకితభావులు బుద్ధుని గురించి మాట్లాడారు. ఆయన మాట్లాడిన కొన్ని మాటల్ని లక్షల మాటలుగా వ్యాఖ్యానించారు. మానవ సంబంధాలకు సంబంధించిన అన్ని కోణాలను, దిశల్ని పరివేక్షించారు. ఎందరు ఎన్ని చేసినా అంబేద్కర్ 'బుద్ధ అండ్ ధమ్మా'లో ఇచ్చిన స్పష్టత బుద్ధుని తరువాత మరే తత్వవేత్త ఇవ్వలేకపోయాడు. ఒక తత్వవేత్తని అర్థం చేసుకోవడానికి మరొక తత్వవేత్త కావాలి. అందుకు తపస్సు, జిజ్ఞాస, వివేచన అవసరం. మానవ సంబంధాల్ని నిత్యనూతనంగా చూడగల్గిన దృష్టికావాలి. కేవలం సమీక్షకుడిగా కాక నూత్నదర్శన ఆవిష్కర్తగా అంబేద్కర్

234. Ibid, Page: 208.

ఆవిర్భవించడానికి ఆయనలోని నిబద్ధత కారణం. బుద్ధుడి కంటే ఒక అడుగు ముందుకు వేసి అంబేద్కర్ హిందూమతాన్ని మొత్తంగా తోసివేశారు. ఇది ఒక యుద్ధంగానే జరిగింది. అంబేద్కర్ యుద్ధప్రియుడు కూడా. యుద్ధం వ్యక్తులతో కాదు, వ్యవస్థతో. ఈ వాస్తవాన్ని పాశ్చాత్య పరిశోధకులు గుర్తించినంత మన వారు గుర్తించలేక పోవడానికి వారి కుల అంధత్వమే కారణం అనాలి. నికోలస్ బి. డిర్క్స్ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అన్న యీ మాటలు చాలా విలువైనవి:

"As a secularist, he chose a religion that could be conceived as rational, ethical, and unburdened by sacerdotal hierarchy. But the conversion of this secular constitutional lawyer into a neophyte Buddhist was more than either a strategic political move or the outcome of basic philosophical frustration." [235]

అంబేద్కర్‌ని నికోలస్ శాస్త్రీయ పద్ధతిలో విశ్లేషించారు. ఒకే కాలంలో రాజకీయ సమీకరణ, ఆర్థిక పోరాటం, బౌద్ధ స్వీకరణ అనే మూడు పాయలుగా ఆనాటి దళిత విముక్తిని ఆయన సాధించగలిగారు. అయితే అదే కాలంలో ముస్లింలు రాజకీయ హక్కులకు ఇచ్చిన ప్రాధాన్యత సామాజిక సాంస్కృతిక సమస్యలకు ఇవ్వలేదు. ముస్లింల పై దమనకాండ చేశారు గాని వారి పట్ల అస్పృశ్యతా భావాన్ని హిందువులు ఎప్పుడూ చూపలేదు. వారి పండుగలలో వీరు, వీరి పండుగలలో వారు పాల్గొంటారు. ఇరువురి మధ్య ద్వేషం భగ్గుమన్నపుడు ఒకరినొకరు తునుమాడుకుంటారు కూడా. ఇద్దరిదీ మతోన్మాదమే. అందుకే అంబేద్కర్ ముస్లిం-హిందువుల పట్ల లౌకికవాదిగా వ్యవహరించారు. ఆయన ఎప్పుడు లౌకికవాదిగానే మాట్లాడారు. మతోన్మాదం ఎక్కడున్నా మానవుల సమైక్యతకు గొడ్డలిపెట్టని అంబేద్కర్ చెప్తూనే వచ్చారు. ముస్లింలకు హిందూ కులవ్యవస్థపై సరైన అవగాహన లేకపోవడం వల్ల వారు క్రింద కులాలతో మమేకం అవ్వడానికి చొరవ చూపలేక పోయారు. మత విద్వేషం రెండు ప్రక్కల కత్తులు నూరుతూనే వుంది. బ్రాహ్మణవాద వ్యతిరేక ఉద్యమ ప్రభావం దళితుల మీద బలంగా వుండటం వలన వారి పోరాటం మార్పుకి దోహదం కాగా ముస్లిం హిందువుల ఘర్షణలు మానవ విధ్వంసానికి దారితీస్తున్నాయి. అందుకనే మొదటి నుంచి అంబేద్కర్ ముస్లింలు దళితులకు మిత్రులు కావాలని చెప్తూనే వచ్చారు. కాని ముస్లింలు చొరవ చూపలేక పోయారు. ముస్లిం హిందూ నాయకులు రాజకీయ అధికారం కోసం

235. The Reformaton of Caste: Periyar, Ambedkar, and Gandhi, Hindu Nationalism, **Castes of Mind**, Nicholas B. Dirks, Page: 271.

చూపిన పట్టుదల సామాజిక ఉద్యమాల మీద చూపలేక పోయారు. వారికి భిన్నంగా అంబేడ్కర్ బౌద్ధం పునరుజ్జీవనం పట్ల ఎంతో మక్కువ చూపించారు. బౌద్ధంలోని లౌకికవాదం ఏనాటికైనా భారతీయుల ఐక్యతకు దోహదం చేస్తుందని అంబేడ్కర్ భావించారు. ముస్లింలు కూడా బౌద్ధాన్ని తెలుసుకోవాల్సిన అవసరం వుంది. తమ మతమే గొప్పది అనే భావన నుంచి ముస్లింలు బయటపడాలి. ముస్లిం స్త్రీ యింకా ఘోషాలో వుండటానికి, విద్యారోగ్యాలు ముస్లిం కాలనీలకు దూరంగా వుండటానికి కారణాలను ముస్లింలు పునరాలోచించుకోవాల్సి వుంది. జనాభా పెరగడం కాదు. జనం ఏ విధంగా జీవిస్తున్నారనేది ప్రధానం. ప్రపంచంలో ముందుకు వస్తున్న నూతన జ్ఞానాన్ని పొందడంలో ముస్లింలు ముందుకు రావాలంటే వారు బౌద్ధ సూత్రాలను అధ్యయనం చేయాలి. ఈ క్రమాన్ని అవిష్కరించడంలో అంబేడ్కర్ ఒక నూత్న ప్రవక్తగా మనకు కనిపిస్తున్నారు. అందుకనే బుద్ధిజం మతం కాదు, అది ఒక ధర్మం. అది మానవుల్ని నిరంతరం పునర్నిర్మిస్తూనే వుంటుంది. అది సామాజిక బాధ్యతని కూడా కలిగి వుంటుంది. అంబేడ్కర్ స్పష్టంగా చెప్పిన ఈ విషయాన్ని డా॥ జాతవ యిలా చెప్పారు:

"The Dhamma preached by the Buddha differs fundamentally from what is called Religion. Religion, it is said, is personal. It is mainly other-worldly. Contrary to this, Dhamma is social and is chiefly this-worldly. Dhamma is righteousness, which means right relations between man and man in all spheres of life. From this, it is evident that one man if he is alone does not need Dhamma. But when there are two men living in relation to each other they must find a place for Dhamma whether they like it or not. Neither can escape it. In other words, society cannot do without Dhamma." 236

అంబేడ్కర్ బౌద్ధాన్ని ఒక రాజనీతి శాస్త్రంగా చూశారు. ముందు వ్యక్తిని, సమాజాన్ని పునర్వ్యవస్థీకృతం చేయాలని చెప్పారు. బహుమతాల నియంతృత్వాల నుండి వ్యక్తిని, సమాజాన్ని బయటపడవేసి ప్రజాస్వామ్య సంస్కృతిని అభివృద్ధి చేయాలని ఆయన నిబద్ధతతో కృషి చేసారు. సహజంగా తాత్వికులు కొంత జటిలంగా వుంటారు, జటిలతకే గురిచేస్తారు కూడా. అంబేడ్కర్ స్పష్టతని కోరుకున్నారు. శామ్యూల్ అలెగ్జాండర్ నవ్యవాస్తవిక సిద్ధాంత ప్రభావం అనాడు ప్రపంచవ్యాప్తంగా తత్వశాస్త్ర

236. The Buddha and Karl Marx, Dr.D.R.Jatava, Page: 183.

విద్యార్థుల మీద వుంది. మానవుడిని, ప్రకృతిని సమతుల్యం చేసిన శామ్యూల్ అలెగ్జాండర్ 'మానవుడు, ప్రకృతి వేరుగా లేవు' అని చెప్పారు. అనేక పాశ్చాత్య తత్వశాస్త్రజ్ఞుల మీద బౌద్ధం ప్రభావం వుంది. భారతదేశంలోనే నూత్న తాత్విక సిద్ధాంతాలు పుట్టకుండా హిందూ పునరుద్ధరణవాదం అడ్డుకుంటూ వస్తోంది. హిందూ పునరుద్ధరణ వాదంలోని రాజ్యాధికార కాంక్షను అంబేద్కర్ గుర్తించారు. అధికారం దాని అంతఃసూత్రమని, దానికి ఆయుధమే సాధనమని, అందుకే హిందూ రాజకీయ వ్యవస్థను అన్ని దిశల నుండి మనం మూసివేయాలని, ఆ పని తీవ్రంగా చేయక పోయినట్లైతే మనం భారతదేశాన్ని పునరుజ్జీవింపచేయలేమని ఆయన ఖచ్చితంగా నమ్మారు. అది గుడ్డి నమ్మకం కాదు, అది పరిశోధనా పూర్వకమైన నమ్మకం. అందుకే ఈనాటి ఆయన వారసులు తప్పక ఆయన్ని అనుసరించాలి. భారతదేశంలో మోసపూరిత లౌకికవాదాన్ని ప్రచారం చేస్తున్న వారంతా రాజ్యాంగ సూత్రాల్ని నిర్వీర్యం చేయడానికి, మనువాదాన్ని బలపర్చడానికే అనేది మనం గుర్తించాలి. ప్రసిద్ధ బౌద్ధ పరిశోధకుడు 'ట్రెవర్‌లింగ్' బౌద్ధాన్ని ఒక వాస్తవ లౌకికవాద మతంగా ప్రచారం చేశారు:

**"Buddhism is, therefore, in a certain sense, secular. It is certainly secular, if the sacred is defined in theistic terms, for neither the Buddhist diagnosis, nor the putting into effect of the Buddhist prescription - morality and meditation - is in any way dependent on belief in a god or gods, or in a personal power of any kind, and Buddhism does not necessarily or in principle entail any practices of a traditional religious kind, cultic or ritualistic, such as sacrifices to the gods, reading the holy scriptures, sacred meals, prayers and so on. Indeed, in such matters, it was in origin anti-religious if anything. In matters of dogma it was non-theistic, except in the sense that the gods were accepted as part of the cosmic scenery; but they were also regarded as having no ultimate priority or significance."** [237]

అంబేద్కర్ బౌద్ధదర్శనంలో చూపిన ప్రజ్ఞ అపారమైంది. తన జాతిని విశ్వజనీనం చేయడమే కాక విశ్వజనీనమైన బోధకులుగా తీర్చిదిద్దాలని ఆయన కోరుకున్నారు. 1999లో నేను లండన్ వెళ్ళినపుడు ఆ నగరంలో ముఖ్య బుద్ధిస్టు అయిన గౌతమ్ ఇంట్లో జరిగిన సమావేశానికి ఒక బౌద్ధ బిక్కు వచ్చాడు. ఆశ్చర్యం! ఆ బిక్కు భారతదేశంలో ఒక దళిత కుటుంబంలో పుట్టాడు. ఆయన ఆ దశకు చేరడానికి

237. The Buddha, Buddhist civilization in India and Ceylon, Trevor Ling, Page:120.

కారణం బౌద్ధ ధర్మమే. అది అంబేద్కర్ చూపిన మార్గమే. 1998లో మలేషియాలో ఒక బౌద్ధ ఆశ్రమాన్ని సందర్శించినపుడు అక్కడ బిక్కుల్లో కూడా భారతీయ దళితులు వున్నారు. నాకు సంభ్రమం, వారిపై ఎంతో గౌరవం కలిగింది. అంబేద్కర్ చూపిన ఈ మార్గంలో ప్రపంచ బోధకులుగా దళితులు ఎదగ గలుగుతున్నారు. క్రీ.శ.520లోనే చైనా చక్రవర్తుల్ని భారతీయ బౌద్ధ బోధకులు ప్రభావితం చేసినట్లు చరిత్ర చెప్తుంది.

"బోధిధర్ముడను ప్రసిద్ధ భారతీయ బౌద్ధ భిక్షువు క్రీ.శ. 520లో చైనాకు వచ్చెను. ఇతడు మహా ప్రతిభావంతుడు. దూరప్రాచ్య దేశములలో ఎనలేని కీర్తిని గడించిన మహాపురుషుడు. ఇతడు కాంచీపురము వాడని, పల్లవ రాజవంశమునకు చెందినవాడని ఐతిహ్యము. ఇతడు మొదట నాంకింగ్‌కు వచ్చి అప్పటి చైనీయ చక్రవర్తియగు వూ-టిని కలసికొని, గుళ్లు, గోపురములు కట్టించుట మొదలగు వాని వలన ఫలము లేదని, వీటివలన సంసారము నశింపదని, నిజమగు సత్కర్మ గుహ్యము, జ్ఞానవంతము, మనోతీతము, ఐహిక నిర్వాహము వలన సమకూడదని చక్రవర్తికి బోధించెను. అపరిమిత శూన్యత్వమే బౌద్ధుల బోధ అని, అది పవిత్రమని అపవిత్రమని చెప్పవీలుకాదని, మానవ వ్యక్తి ఎవరో చెప్పలేమని బోధిధర్ముడు బోధించెను. 'మేము తెచ్చు సందేశము మత గ్రంథములలో లేనిది; అక్షరములపైన, మాటలపైన ఆధారపడనిది; తిన్నగా మానవుని ఆత్మను నిర్దేశించును; స్వ స్వభావములోనికి నిరీక్షించి బుద్ధత్వమును పొందుట.' " [238]

ఒక ధర్మశాస్త్రం, ఒక నీతిబోధ కొండలు లోయలు దాటి ఇతర దేశాలకు చేరిందంటే అందులో సజీవశక్తి వుంటేనే అది సాధ్యమౌతుంది. బౌద్ధం విశ్వమానవ వాదంగా ప్రవర్తిల్లడానికి కారణం దానిలోని మానవప్రేమ. మానవుడిని ద్వేషిస్తూ రాజ్యహింస పెరుగుతున్న దశలో బౌద్ధం ఈ ప్రేమ సిద్ధాంతాన్ని పరివ్యాప్తి చేసింది. ఎందరో సామాన్యులు పరివ్రాజకులు అయ్యారు. బోధకులుగా మారారు. బౌద్ధ తాత్వికులు రాజులలో వున్న అహంకారాన్ని, నియంతృత్వధోరణిని తొలగించి వారికి జ్ఞానాన్ని, ప్రేమతత్వాన్ని నేర్పారు. తన ప్రజలు కూడా బౌద్ధం తీసుకున్నట్లైతే ఒక్క భారతదేశంలోనే కాక వీరు విశ్వమానవులుగా ఎదుగుతారని అంబేద్కర్ బలంగా ఆశించారు. బౌద్ధంలోని ప్రేమసూత్రం ఆయన్ని ఆకట్టుకుంది. ప్రసిద్ధమైన 'ది వరల్డ్ బుక్ – ఎన్‌సైక్లోపిడియా' బౌద్ధాన్ని ఇలా వర్ణించింది:

---

238. చైనీయ దర్శనం, విజ్ఞాన సర్వస్వము, దర్శనములు – మతములు, సంపుటం 7, సంపాదకులు ప్రొఫెసర్ డా॥కొత్త సచ్చిదానందమూర్తి, సంగ్రాహకులు: శ్రీ మేడేపల్లి వరాహ నరసింహస్వామి, పేజి: 185.

" 'The secret of life is love. Never in this world does hatred cease by hatred; hatred ceases by love. As rain breaks in upon an ill-thatched hut, so passion breaks in upon the untrained mind.' So taught the Buddha. The well-trained mind holds a kindly attitude towards those above, around below him. Like a shining light the self-disciplined man radiates thoughts of love to all the world, even to those who have abused him and treated him with manifest injustice. Love of enemies is the crowning jewel of the Buddhist life. He who is perfect in self-control, unselfishness, knowledge, enlightenment, and love attains 'nirvana' which means extinction of anger, fear, passion, selfishness, and sin. Nirvana was the state of mind which the Buddha attained that night under the Bodhi-tree." [239]

ప్రపంచవ్యాప్తంగా విరాజిల్లిన మూడు మతాలు క్రైస్తవ్యం, ఇస్లాం, బౌద్ధాలలో బౌద్ధానికే తాత్విక లక్షణాలు ఎక్కువ వున్నాయి. ఇస్లాం, క్రైస్తవం దేవుడు వున్నాయని నమ్ముతాయి. కాని బౌద్ధం దేవుడు వున్నాడని చెప్పదు. అది మానవుడిని పునాదిగా చేసుకున్న ధర్మశాస్త్రం. మనిషి స్వీయానుభవానికి ప్రపంచ మనుగడని, ప్రకృతిని జోడించి బౌద్ధ సూత్రాలు వివేచన చేశాయి. అది ప్రపంచంలోవున్న మానవులందరికి అన్వయం అవుతుంది. అనేక మూఢాచారాలతో నలిగిపోతున్న మానవులలో రాజులు, చక్రవర్తులు, సామాన్య ప్రజలు, స్త్రీలు వున్నారు. ప్రతి మనిషి తన బలహీనతలతో పోరాటం చేస్తున్నాడు. ప్రకృతితో పోరాటం చేస్తున్నాడు. తనను పాలించే రాజ్యంతో పోరాటం చేస్తున్నాడు. అనేకమంది ఈ మూడింటితో రాజీ పడుతున్నారు. సంఘర్షణ పడేవాడు కొత్త సత్యాలను కనుగుంటున్నాడు. సమాజాన్ని నడుపుతున్నాడు. అది ప్రతి యుగంలోను జరుగుతూనే వుంది. ప్రతి దేశంలోను, ప్రతి సమాజంలోను, ప్రతి మనిషిలోను ఈ నిరంతర సంఘర్షణ జరుగుతూనే వుంది. అంబేద్కర్ ఈ విశ్వజనీనత నుండే బౌద్ధాన్ని స్వీకరించారు. ఇపుడు భారతీయులు మొత్తం భారతదేశాన్ని ఒక ఉమ్మడి ఆలోచనా వేదికపై తీసుకురావాలి. ఇది వారి తక్షణ కర్తవ్యం. ఆ క్రమాన్ని తప్పకుండా బౌద్ధం మాత్రమే నెరవేర్చ గలుగుతుంది. ముఖ్యంగా దళితులు ఏ మతంలో వున్నా బయటికి వచ్చి బౌద్ధాన్ని తీసుకోవాల్సిన చారిత్రక సందర్భం ఇది. అభినవ బుద్ధుడైన అంబేద్కర్‌ని సోక్రటీస్ స్థాయిలో గుర్తించి ప్రపంచ వ్యాప్తంగా ఆయన

239. The World Book Encyclopedia, The Quarrie Corporation, Volume- 2, Page:1000.

బోధనల్ని, అన్వయాలని సముజ్వలం చేసుకోవాల్సిన సందర్భం ఇది. ఒక తత్వవేత్తని గుర్తించడం అంటే ఒక అపార జ్ఞానసంపదను స్వంతం చేసుకోవడమే అనే దృక్పథంతో ఈ పని జరగాలి. దేశాల సరిహద్దులను చెరుపుకుంటూ భావాలు ప్రవహిస్తాయి. జ్ఞానం ఒకచోట నుండి మరోచోటకి ప్రవహిస్తుంది. ఈ క్రమంలోనే మనుష్యులు మనుష్యులుగా గుర్తింప బడుతున్నారు. మనిషి జ్ఞానం కూడా కుల మత భేదం లేకుండా గుర్తింపబడి, ఔన్నత్యాన్ని పొందవలసిన చారిత్రాత్మక క్రమం మన ముందు వుంది. అప్పుడు ప్రపంచానికి నలుగురు తత్వవేత్తలు ఒకే స్థాయిలో లభ్యమౌతారు. బుద్ధుడు, సోక్రటీస్, ప్లేటో, అంబేడ్కర్.

ఈ నలుగురి సిద్ధాంతాల నుండి ప్రత్యామ్నాయ సమాజ నిర్మాణానికి ఈ క్రింది సూత్రాలను మనం స్వీకరించి ఆచరణలో పెట్టవలసిన అవసరం వుంది...

1. భావపరంగా, అచరణపరంగా కులాన్ని రద్దుచేయాలి.
2. ఒక వంద సంవత్సరాలు కులాంతర వివాహాల్ని ఆచరించాలి.
3. మనిషికి మనిషికి మధ్య సంబంధాలను ప్రోత్సహించి దేవుడికి మనిషికి మధ్య పౌరోహిత్యాన్ని రద్దు చేయాలి.
4. మానవ సంబంధాల్ని పెంపొందించే మానవతా కేంద్రాల్ని రూపొందించాలి.
5. ప్రతి గ్రామంలో తత్వశాస్త్ర అధ్యయన కేంద్రాలను నిర్మించాలి.
6. సామాజిక తాత్విక గ్రంథాలయాలను ఏర్పరచాలి.
7. సామాజిక అధ్యయన కేంద్రాలను ప్రారంభించాలి.
8. కులాన్ని, దాని పుట్టుకను, దాని పునాదిని శాస్త్రీయంగా విశ్లేషించి కులాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలి.
9. హిందూ సామాజిక వ్యవస్థ నిర్మించిన నిచ్చెన మెట్ల సమాజాన్ని కూల్చివేసి సమసమాజాన్ని రూపొందించే ఆచరణాత్మక సూత్రాలను ముందుకు తేవాలి.
10. భూమిని జాతీయం చేయాలి.
11. పరిశ్రమల్ని జాతీయం చేయాలి.
12. ప్రభుత్వ విద్యని సార్వత్రికం చేసి ప్రైవేటు విద్యను రద్దు చేయాలి.
13. మనిషిని విశ్వజనీనం చేసే సామాజిక శాస్త్రాన్ని ఒకటవ తరగతి నుండి విశ్వవిద్యాలయం స్థాయి వరకు పెంచాలి.

14. అంబేద్కర్ అందించిన హిందూ ప్రత్యామ్నాయ సామాజిక సూత్రాలన్నిటినీ ప్రతి విద్యార్థి చేత అధ్యయనం చేయించాలి.

15. మానవ వనరుల్ని, ప్రకృతి వనరుల్ని, సామాజిక వనరుల్ని సమన్వయం చేసి దేశాభివృద్ధికి వినియోగించాలి.

16. మతాన్ని వ్యక్తిగతం చేస్తూ, మత విధానాల్ని ఆచరించని లౌకిక విధానాల్ని తీసుకురావాలి, ప్రోత్సహించాలి.

17. స్త్రీని అన్ని రంగాల్లో పురుషునితో సమానంగా అభివృద్ధి చేసే అన్ని తాత్విక సూత్రాల్ని, సామాజిక సూత్రాల్ని ఆచరణలో పెట్టాలి.

18. చార్వాకులు, జైనులు, బౌద్ధులు, సాంఖ్యుల తత్వశాస్త్రాలను పాఠ్యగ్రంథాల్లో ఒకటవ తరగతి స్థాయి నుంచి పోస్టుగ్రాడ్యుయేషన్ స్థాయి వరకు ఉంచి ఆ జ్ఞానాన్ని అభివృద్ధి చేయాలి.

19. దేశీయ అర్థశాస్త్రాన్ని సమాజానికి బోధించి దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించి, అభివృద్ధి చేయాలి.

20. అట్టడుగు కులాలు ప్రధాన స్రవంతిలో కలవడానికి సంబంధించిన సామాజిక ఆర్థిక రాజకీయ ఆచరణను వేగవంతం చేయాలి.

21. సోక్రటీస్ వంటి అత్యున్నత గ్రీకు తత్వవేత్తల స్థాయిలో వున్న మన అంబేద్కర్, ఫూలే వంటి వారి గ్రంథాలను ప్రతి గృహంలో వుండేటట్టు గృహ గ్రంథాలయాలను స్థాపించాలి.

22. సమాజ పురోగమనానికి అడ్డుకట్ట వేస్తున్న మనుస్మృతి వంటి గ్రంథాల ప్రచారాన్ని ఆపివేయాలి.

23. మానసిక శాస్త్రాన్ని, సామాజిక శాస్త్రాన్ని సమన్వయం చేసి వ్యక్తిత్వ నిర్మాణాన్ని, నాయకత్వ లక్షణాల్ని శిక్షణా శిబిరాల ద్వారా పెంపొందించాలి.

24. సాంస్కృతిక విప్లవోద్యమంలో భాగంగా కళాబృందాలు, పాటలు, ప్రాచీన కళా సంస్కృతుల్ని కొత్త జ్ఞానంతో జోడించి, పునరుజ్జీవన ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళ్ళాలి.

25. ప్రాథమిక స్థాయి నుండి కులరహిత విద్యాలయాలను స్థాపించి తరతమ భేదాలు లేని విద్యని పిల్లలకు అందించాలి.

26. ప్రతి విద్యార్థి విధిగా మిలిటరీలో ఒక సంవత్సరం పనిచేసి దేశరక్షణ బాధ్యతని, జాతీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి.

27. మానవ హక్కుల పోరాటంలో భాగంగా రాజ్యాంగ సూత్రాలను ప్రతి పౌరుడికి బోధించాలి.

28. మనిషి అధీనుడు అవుతున్న అన్ని మూఢభావాల నుండి, మూఢాచారాల నుండి విముక్తి చేసి జ్ఞానమార్గాన్ని బోధించాలి.

29. మానవుడిని మానవుడిగా నిలిపే, జ్ఞానవంతుడిగా నిలిపే, ఆలోచనావంతుడిగా నిలిపే అన్ని రంగాల్ని పునరుజ్జీవింప జేయడానికి బుద్ధుడు, అంబేడ్కర్, సోక్రటీస్, ప్లేటో స్థాయిలో మనం పూనుకోవాలి.

ఈ సూత్రాల ఆచరణకు ఈ గ్రంథం ప్రేరణనిస్తుందని ఆశిద్దాం. ఈ అధ్యయనం నిరంతరంగా, ఈ చర్చ నిర్విరామంగా కొనసాగుతూనే వుంటాయి. మానవ అభ్యుదయాన్ని కోరే ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వాములే.

జ్ఞానం నిత్యం ప్రవాహశీలమైంది. తిండి, బట్ట, నివాసంతో పాటు మెదడుకు మేత కూడా అవసరం. జ్ఞాన మీమాంస లేని జాతులు నశిస్తాయి. మూఢభావాల్లో కొట్టుకు పోతాయి. జ్ఞానం, విద్య, అవగాహన, నిర్మాణం ఉన్న జాతులు నిరంతరం శక్తిమంతం అవుతాయి. ఆ దిశగా మన సమాజం సాగాలనే జిజ్ఞాసతో ఇప్పటివరకు మీతో చర్చించాను. ఈ చర్చ, సమన్వయం మీలో జ్ఞానజిజ్ఞాసను పురికొల్పితే నేను నా ప్రయత్నంలో కొంత కృత్యుడనైనట్లే భావిస్తాను. ఆ దిశగా మనందరం కలిసి నడుద్దాం.

# ప్రభుదాసు, ప్రసాదుల అంకిత గాథ

ప్రసాద్, ప్రభుదాసులు అపూర్వ సోదరులు. ఎప్పుడూ కలిసే వుండేవారు. చర్చించుకునేవారు. అన్నదమ్ములు స్నేహితుల్లా, ఆత్మీయుల్లా వుండటం వారికి స్వభావ సిద్ధంగా వచ్చింది. వారిద్దరిలో ముందు అన్న, తరువాత తమ్ముడు 17 రోజుల వ్యవధిలో వారి ప్రేమకు గుర్తుగా మరణించారు. వారి మరణాలు ఒక చర్చనీయాంశం అయ్యింది. స్నేహితుల్ని, ఆత్మీయుల్ని, బంధువుల్ని ఒక కుదుపు కుదిపాయి. ప్రసాద్ కొన్నాళ్ళు అనారోగ్యంగా వున్నాడు. ఆయన మరణం కలిగించిన దుఃఖం నుంచి కోలుకోకముందే 'ప్రభుదాస్ చనిపోయాడు' అనే వార్త నవనాడులను కుంగదీసింది. ఉద్యమకారులలో ఎవరైనా మరణిస్తే నా ఆరోగ్యం ఒక్కసారిగా కూలిపోతుంది. అదే సోరియాసిస్ ఆర్థ్రాయిటీస్‌గా నన్ను కదలనీయకుండ చేస్తోంది.

*1985* కారంచేడు సంఘటనలో మేము చీరాల ఐక్యనగర్ కాలనీ దగ్గర బాధితుల శిబిరం ఏర్పాటుచేసినపుడు అక్కడ దళిత కార్యకర్తల నాయకుడిగా ప్రభుదాస్ ప్రత్యక్షమయ్యాడు. అప్పటికే అతను బ్యాంక్ ఉద్యోగి. చాలా సింపుల్‌గా ఉన్నాడు. ఆత్మీయంగా 'అన్నా' అని పిలిచాడు. ఆ రోజు నుండి చనిపోయే వరకు అదే పిలుపు. నిజానికి ప్రభుదాస్ నాకన్న ఒక సంవత్సరం పెద్ద. ప్రభుదాసు మరియు వాళ్ళ అన్న ప్రసాద్ నా జీవితంలో చాలా మలుపులకు కారణభూతులు. నేను కండిషన్ బైల్ మీద నర్సరావుపేట-క్రిష్టియన్ పేటలో వున్నప్పుడు వీరిద్దరు నాతోనే వుండేవారు. క్రిష్టియన్ పేటలో నా ప్రాణాలకు ముప్పువుందని దళిత కార్యకర్తలు కంటికి రెప్పలా కాపలా కాస్తూ వుండేవారు. అప్పుడు ఎన్.టి.రామారావు ప్రభుత్వం నా మీద కక్షగట్టి వుంది. ఆ ఊరులో కోడెల శివప్రసాద్ ఉన్నాడు. దళితుల పోరాటం కమ్మవారికి కంటగింపుగా వుంది. నన్ను అరెస్ట్ మీద అరెస్ట్ చేస్తున్నారు. ప్రభుదాస్, ప్రసాద్ సొంత అన్నదమ్ములకంటే కూడా ఈ అరెస్టులకు ఎక్కువగా తల్లడిల్లిపోతూ వుండేవారు. కమ్మ ప్రభుత్వం అప్పుడు ఫాసిస్టు ప్రభుత్వంగా వుండేది. తమకు ఎదురు తిరిగిన వారిని పోలీసులతోనే చంపించేవారు. ఆ కోవలోనే 'ఎన్‌కౌంటర్' దశరథరామ్, వంగవీటి మోహనరంగ వంటి వారు హత్యచేయబడ్డారు. ఇక దళితుల తరుపున పోరాడుతున్న నన్ను కూడా హతం చేయాలని ఆ ప్రభుత్వం అనేక సార్లు ప్రయత్నించింది. అరెస్ట్

అయినప్పుడల్లా ప్రజలు ఎక్కడికక్కడ సమీకృతం అయి పోలీసుస్టేషన్‌లను చుట్టుముట్టడం వల్ల, పోలీసుల్లో కూడా దళితులు ఉండటం వల్ల నేను రక్షించబడ్డాను. 1989లో నేను నర్సరావుపేటలో కండిషన్ బైల్‌లో వుండగానే అసెంబ్లీ ఎలక్షన్స్ వచ్చాయి. అప్పుడు ప్రభుదాసు, ప్రసాద్ ఇద్దరూ వచ్చి 'అన్నా ఈ ఎలక్షన్‌లో నీవు నిలబడాల్సిందే! నీవన్నా అసెంబ్లీలోకి వెళితే మన వాయిస్ వినిపించవచ్చు' అని పట్టుపట్టారు. 'ఒకవేళ ఓడిపోతే, ఉద్యోగం పోతుంది కదా!' అనే ప్రశ్న వచ్చినపుడు 'దళిత ఉద్యోగులంతా నిన్ను చూసుకోరా!' అని భరోసా ఇచ్చారు. వాళ్ళు చెప్పాకే నేను రాజకీయ రంగంలో అడుగుపెట్టాను. వారి ఒత్తిడి నా జీవితంలో ప్రధానమైన మలుపుకు దారితీసింది. నేను ఆ రోజు రిజైన్ ఇచ్చి వుండకపోతే ఇంత ప్రపంచం తిరగడానికి, ఇన్ని పోరాటాలు నడపడానికి, ఇన్ని ఉద్యమాలు చేయడానికి నాకు అవకాశం ఉండేది కాదు. నిజానికి వాళ్ళిద్దరు అప్పుడు ఆలోచించింది 'అన్నకి కాలేజి దగ్గర లైఫ్ రిస్క్ వుంది. కాలేజికి వెళ్ళకుండా వుంటే అన్న వేరెబౌట్స్ తెలుసుకోవడం కష్టం అవుతుంది' అని ఆలోచించారు. నర్సరావుపేటలో నేను కండిషన్ బెయిల్ మీద వున్నప్పుడే మరోసారి అరెస్టుచేశారు. అక్కడ ప్రజలంతా ఆందోళన చేసి బస్సుల అద్దాలు పగలగొట్టారు. క్రిస్టియన్‌పేటలోనే వున్న నా భార్య స్వర్ణకుమారి, పిల్లలు, మరదలు ఉమ, అక్క సుశీల ముందు పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళి అక్కడ నుండి నన్ను తీసుకెళ్ళిపోయారని తెలిసి రైల్వేస్టేషన్‌కు వెళ్ళారు. ప్రభుదాస్ వీరిని వెతుకుతూ స్టేషన్‌లో చూసి ఇంటికి తీసుకొచ్చి 'మీరు వండుకొని పిల్లలకు పెట్టండి వదినమ్మా' అని చెప్పి మళ్లా నన్ను ఎక్కడికి తీసుకువెళ్ళారో తెలుసుకోవడానికి బయటకు వచ్చాడు. అప్పుడు అది రాత్రి సమయం. ఆ రాత్రంతా స్వర్ణకుమారికి, పిల్లలకు ఆపద కలగకుండా బయటే కాపలా కాశాడు. అప్పుడు-మా మరదలు ప్రభుదాస్ భార్య విజయలక్ష్మి ఇంట్లో లేదు. ఊరు వెళ్ళింది. నన్ను పోలీసులు నర్సరావుపేట నుండి పొన్నూరు పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి ఒక బస్‌కేస్‌లో ఇరికించి రాజమండ్రి పంపారు. అప్పుడు ఎలక్షన్‌లో నిలబడుతున్నట్టు బెయిల్‌కు అప్లయి చేయడం జరిగింది. దీనిలో కీలకపాత్ర వహించింది ప్రభుదాసు-ప్రసాదులే.

ప్రసాద్ కంటే ప్రభుదాస్ నాతో బాగా సన్నిహితంగా ఉండేవాడు. అన్ని విషయాలు చర్చించేవాడు. కమ్మవారి రాజ్యాధిపత్యం బాగా నియంతృత్వ ధోరణిలో వుంది. దళితులేమో యింకా ఏ రంగంలోనూ అభివృద్ధి చెందలేదు. కమ్మ భూస్వాములకు పోలిస్టేషన్లు, మండలాఫీసులు వత్తాసుగా వున్నాయి. అనేకచోట్ల దళితులపై దాడులు జరుగుతున్నాయి. ప్రభుదాసు వంటి ఉద్యోగులు చాలా మంది

దళిత ఉద్యమంలోకి వచ్చారు. సత్తెనపల్లి కేంద్రంగా కొరబండి అంథోని పనిచేసేవాడు. పిడుగురాళ్ళలో సంగీతరావు గారు, రామకోటయ్యగారు, ఫిరంగిపురంలో కొండపల్లి విల్సన్ పనిచేస్తుండే వారు. జనరల్ క్యాడర్ కాకుండా ప్రతివూరులో ఉద్యోగవర్గం ప్రభుత్వానికి ఏ మాత్రం భయపడకుండా ఉద్యమానికి పనిచేస్తూ వుండేది. అటు శ్రీకాకుళం నుండి ఇటు చిత్తూరు వరకు దళిత మహాసభలకు ఉద్యోగులు ప్రెసిడెంట్, సెక్రెటరీలుగా కూడా వున్నారు. శ్రీకాకుళంలో పి.బెంజిమెన్ గారు, మోహన్‌రావు గారు, ఎన్.చంద్రశేఖర్ గారు, విశాఖపట్టణంలో కె.బి.ఆర్.అంబేద్కర్, పెంటారావు, తూర్పుగోదావరిలో ఎన్. గంగాధర్, కృష్ణాలో వేమూరి శాయి గారు, జోషి, సాల్‌మన్, అగస్టీన్, బండి భాస్కర్‌రావు, గుంటూరులో డా॥చంద్రన్ గారు, డా॥వేము భాస్కర్‌రావు గారు, కె.ఏబెల్, ప్రకాశంలో కోటి జేమ్స్ గారు, డి.జోషి గారు (అడ్వకేట్), ఎన్.బాబురావు, విజేంద్ర, సంపత్, నాగేంద్ర, వెంకటస్వామి, నెల్లూరులో జి. వెంకటస్వామి, రఘుపతిరావు గారు, పి. మస్తానయ్య గారు, ప్రసాదు, మాలకొండయ్య, చిత్తూరులో పి. గురప్ప, చెంగల్‌రాయుడు, ప్రసాద్ గారు, ప్రకాశం, నాగరాజు, మెదక్‌లో అనంతయ్య, అనంతపురంలో కత్తి నాగయ్య, బి.రంగారావు, నల్లగొండలో గురవయ్య – వీళ్ళందరూ ఉద్యోగులుగా, విద్యార్థులుగా వుండి దళిత మహాసభలో క్రియాశీలక పాత్ర వహించేవారు. వీరుకాక విజయనగరం జిల్లాలో పొట్లూరి ఈశ్వర్‌రావు, పశ్చిమగోదావరిలో చింతపల్లి గురుప్రసాద్, పిల్లి దేవిడ్‌కుమార్ (అడ్వకేట్), కృష్ణాలో నందేటి ప్రభాకర్, పిల్లి విద్యాసాగర్ (అడ్వకేట్), ఎ.వై ప్రభుదాస్ (అడ్వకేట్), గుంటూరులో వేము సమత ముఖ్యనాయక వర్గంలో వుండేవారు.

ఈ క్రమంలో కారంచేడు ఉద్యమం నుండి వచ్చిన క్యాడర్ బౌద్ధసూత్రాలు కలిగి వుండే వారు. ఆత్మీయత వుండేది. ఆనాడు వేలాది మామూలు ఉద్యోగులు కారంచేడు ఉద్యమంలోకి వచ్చారు. వాళ్ళు ఈనాటికీ ఉద్యమకారులుగానో, సింపతైజర్స్ గానో కొనసాగుతున్నారు. జనరల్ క్యాడర్‌తో పాటు ఉద్యోగులు కలిసి ఆనాడు దళిత ఉద్యమాన్ని నడిపించారు. అందులో ప్రభుదాసు ముఖ్యుడని చెప్పవచ్చు. ఆయనతో పాటు వాళ్ళ అన్న ఎప్పుడూ తోడు వుండేవాడు. గుంటూరు జిల్లాలో ప్రతి కార్యక్రమంలో వీళ్ళు వుండేవాళ్ళు. వీళ్ళు ఉద్యోగాలు చేసేదగ్గరల్లా ఉద్యమాన్ని అభివృద్ధి చేసారు. ఉద్యమం మీద వున్న అపోహలు పోగొట్టేవారు. ముఖ్యంగా నామీద ఏదైనా దుష్ప్రచారం వచ్చినప్పుడు దాన్ని శాస్త్రీయంగా ఖండించేవారు. నాయకత్వాన్ని రక్షించుకోవడమనే నిబద్ధతను పాటించేవారు. ఉద్యమం గురించి అనేక అంశాలను ముందుకు తెచ్చి చర్చించేవారు.

చుండూరులో ఉద్యమం నుండి కూడా మంచి కార్యకర్తలు వచ్చారు. పిల్లి సాగర్, వేము సమత, గుంటి సురేష్, రమేష్, కోడూరు బాబు వంటివారు త్యాగపూరితంగా వుండేవాళ్ళు. కొరవి వినయ్‌కుమార్, నేలపాటి షిమ్మీబాబు, దుర్గం సుబ్బారావు, బి.ఎం.లీలాకుమారి, భగత్‌సింగ్, ఆరాధ్యుల సత్యనారాయణ రాజు, మల్లెల వెంకట్రావు, ఎద్దు శాంతి బాబు, అక్కిదాసు జాషువ, విజేంద్ర రావు, తానంగి రాజు, డి. గోపి మొదలైన వారంతా కృషిచేశారు. వీరిలో కొందరు ఆర్గనైజర్లు, కొందరు రచయితలుగా, కొందరు నాయకులుగా, వివిధ రంగాల్లో దళిత ఉద్యమకారులుగా పనిచేస్తున్నారు.

ప్రభుదాసు కుటుంబాన్ని నిర్లక్ష్యం చేసేవాడు కాదు. ఆయన భార్య విజయలక్ష్మి కూడా బ్యాంక్ ఉద్యోగి. పిల్లల్ని బాగా చదివించుకొన్నారు. ఆ రోజుల్లోనే మంచి మంచి కాలేజీల్లో డబ్బుకు వెనుకాడకుండా చదివించారు. మంచి అన్యోన్య దాంపత్యం వారిది, ప్రతి విషయాన్నీ ఇద్దరూ చర్చించుకొంటూ సమన్వయంతో ముందుకు సాగేవారు. ప్రభుదాసుకి ఏ అలవాట్లు లేకపోవడం వల్ల వారి కుటుంబం ఆర్థికంగా కూడా స్థిరపడింది. ప్రభుధాసు మచిలీపట్నం, సత్తెనపల్లి, గుంటూరు, వినుకొండ, నర్సరావుపేట స్టేట్‌బ్యాంక్ బ్రాంచిల్లో ఉద్యోగం చేశాడు. నర్సరావుపేటలో డిప్యూటి మేనేజర్ హోదాలో మరణించాడు. ప్రసాద్ కూడా క్యాడర్ పట్ల ఉదారంగా వుండేవాడు. వాళ్ళ భోజనాలకు డబ్బులు ధారాళంగా ఇస్తూ వుండేవాడు. 1986లో పెద్దఎత్తున తుఫాను వచ్చింది. పశ్చిమగోదావరి జిల్లాలో దళితులందరూ అతలాకుతలం అయ్యారు. గుంటూరు జిల్లా నుండి సహాయం అందించాలని బట్టలు పోగుచేశాం. అన్నదమ్ములిద్దరూ కలిసి పదిరోజులకు జీపు మాట్లాడి మమ్మల్ని పంపించారు. ప్రభుదాస్-ప్రసాదులకు ఎప్పుడూ ఒక టీమ్ వుండేది. వరకుమార్, సత్యానందం, గోనా నాగేశ్వరరావు, భాస్కరరావు, క్రిష్టపర్, రాజారావు ఇంకా చాలామంది వుండేవారు. ఆ చుట్టుప్రక్కల గ్రామాల్లో ఎక్కడ ఏ అన్యాయం జరిగినా వెంటనే వెళ్ళి ఉద్యమం ప్రారంభించేవారు. ఆ ఉద్యమాలకు ప్రభుదాసు నాయకత్వం వహించేవాడు. వాళ్ళన్న ప్రసాద్ ఎప్పుడూ క్యాడర్‌గానే వ్యవహరించేవాడు. తమ్ముడంటే ఆయనకు అమితప్రేమ. వాళ్ళిద్దరి ప్రేమను కొలవడానికి మన దగ్గర కొలమానాలులేవు అనిపిస్తుంది. ప్రసాద్ ఎప్పుడూ ప్రభుదాసును కాసుకొని వుండేవాడు.

వారిరువురు చాలా విషయాలు చర్చించుకునేవారు. ఇరువురిలో సామాజిక ప్రతిస్పందన ఎక్కువ వుండేది. నేను 1989లో అసెంబ్లీ ఎలక్షన్స్‌లో నిలబడ్డప్పుడు ఒక పదిహేనురోజులు సెలవుపెట్టి నాతోనే వున్నారు. నర్సరావుపేట నుండి స్కూటర్

కూడా పొన్నూరుకు తెచ్చుకొన్నారు. ఆ ఎలక్షన్‌లో ఓడిపోయాక నర్సరావుపేట మిత్రులు మాకు చిన్న కోళ్ళఫారం పెట్టించారు. మా చార్వాకుడు దాన్ని చూసేవాడు. ఆ విధంగా మా కుటుంబం రెండవ దశ ఆ కోళ్లఫారంతోనే ప్రారంభమైంది. ఉద్యోగం లేకుండా ఒక ఫుల్‌టైమర్‌గా బ్రతకడం ఎంత కష్టమో ఆ తరువాతగాని మాకు తెలిసిరాలేదు. నెలసరి జీతం వస్తున్నప్పుడు కొంత వెసులుబాటుగా వుండేది. ఒక్కసారిగా ఇంత పెద్ద కుటుంబం శూన్యంలోకి వెళ్లినట్టు అయింది. మళ్ళీ అమ్మానాన్న తమ్ముళ్ళలకు వివిధ పనులు పురమాయించడం జరిగింది. అందుకే కష్టాల్లోను, సుఖాల్లోను, ప్రసాద్-ప్రభుదాస్‌లు ఎప్పుడూ నాకు గుర్తుండేవారు.

అనాడు దళిత ఉద్యమం బౌద్ధ సూత్రాలతో నడిచింది. ఉద్యమానికి ప్రతిజిల్లాలో ప్రత్యేకంగా ఆఫీసులు లేవు. నాయకుల కుటుంబాల వారే క్యాడర్‌కు షెల్టర్ ఇచ్చేవారు. మేం మీటింగులకు ఏ ప్రాంతానికి వెళ్ళినా లాడ్జిలో దిగలేదు. జిల్లా నాయకుల ఇండ్లలో, క్యాడర్ ఇండ్లలో దిగేవాళ్ళం. ఈ క్రమంలో ఆత్మీయ సంబంధాలు బలంగా ఏర్పడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా అన్నదమ్ముల టీంగానే దళితఉద్యమ నాయకులు వుండేవారు. ఇది కమ్యూనిస్టు పార్టీలకు భిన్నమైన నిర్మాణం. వాళ్ళు ఎక్కువ ఆఫీసుల్లోనే ఉద్యమాలు నడుపుతారు. దళితులు తమ ఇండ్లనే ఆఫీసులుగా నడుపుతారు. నర్సరావుపేట ప్రాంతంలో దళిత ఉద్యమాల్లో పనిచేసే క్యాడర్ ఎక్కువ ప్రభుదాస్, ప్రసాద్‌ల మీదే ఆధారపడేవాళ్ళు. వీళ్ళిద్దరు నర్సరావుపేట 'దళిత పులులు'గా కూడా ప్రసిద్ధి చెందారు. ఇద్దరికీ అంబేద్కర్ పట్ల స్పష్టమైన అవగాహన వుంది. సమాజం మారాలంటే క్రింది కులాల ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలని వీరి అవగాహన. ఇక ప్రసాద్ విషయానికి వస్తే కుమారుడు చక్రవర్తి ఒక సంఘటన గురించి చెప్తూ 'ఎవరో మా దగ్గరి బంధువులు నన్ను అహేతుకంగా విమర్శించినందుకు వారితో చనిపోయేవరకు కూడా పలకలేదు. ఉద్యోగం కూడా వదిలిపెట్టి త్యాగపూరితంగా మనకోసం పనిచేసేవాడిని తేలిక మాటలతో విమర్శించడం తగదని మా నాన్న చెప్పేవారు' అని గుర్తుచేసుకున్నాడు. 'నాన్నంటే ఇంట్లో అందరికి భయమే, ఎవరూ ఎదురుచెప్పేవారు కాదు. మరీ ముఖ్యంగా క్రమశిక్షణ విషయంలో ఆయన మాటే మాట' అని చక్రవర్తి చెప్పాడు.

ప్రభుదాస్ ప్రసాద్ ప్రవృత్తుల్లో చాలా తేడా వుంది. ప్రభుదాస్ ఇంట్లో చాలా సాఫ్ట్ వుండేవాడు. పిల్లలతో, భార్యతో చాలా ఫ్రెండ్‌లీగా వుండేవాడు. ఉదయాన్నే మార్నింగ్‌వాక్‌కు వెళ్ళి, కొలనులో ఈతకొట్టి, ఇంటికొచ్చి రాగిజావ తాగి, టైంకు

బ్యాంకు వెళ్ళేవాడు. ఇంట్లో పదార్థాలు తప్ప బయటివి తినడు. ఇవన్నీ ఆయనలో వున్న సుగుణాలు. వ్యక్తిగత క్రమశిక్షణను ప్రభుదాస్ తూచతప్పక పాటించేవాడు. ప్రభుదాస్ వ్యక్తిత్వాన్ని గురించి చెప్తూ విజయలక్ష్మి అటెండర్‌ను కూడా తమ్ముడని పిలిచేవారు, వాళ్ళు అన్న అని పిలిచేవారు. అస్సలు భేషజాలు ఏమీలేవని, అందరితో కలివిడిగా వుంటాడని, పిల్లలను వాళ్ళ అభిప్రాయల మేరకే చదివించాడని, చిన్నమ్మాయిని డాక్టర్ చేయించాలని వున్నా ఆ అమ్మాయి ఎం.పి.సి చేస్తానంటే అలాగే చదివించాడని విజయలక్ష్మి అన్నది. విజయలక్ష్మి భర్త వ్యక్తిత్వాన్ని గురించి చెప్తూ "ఒక్క పరుషమైన మాటకూడా ఆయన నన్ను అనలేదు. నేను వి.ఆర్.ఎస్ ఇచ్చేటప్పుడు నా ఇష్టమనడమే కాక బ్యాంకులో జరిగిన వీడ్కోలుసభలో నా వ్యక్తిత్వాన్ని గురించి చాలా గొప్పగా మాట్లాడాడు. ఇంటిని దిద్దుకోవడంలో, పిల్లల్ని సంరక్షించుకోవడంలో, తన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో కూడా నాది ప్రముఖపాత్ర అని చెప్పాడు. ఆయన్ని మర్చిపోలేకపోతున్నాను. ఆయన పంచిన ప్రేమ, ఆయన మరణం కలిగిస్తున్న దుఃఖం నన్ను వెంటాడుతున్నాయి" అని ఆమె దుఃఖ స్వరంతో చెప్పింది. అన్నదమ్ములు అర్థాంతరంగా చనిపోవడం వల్ల వారి కుటుంబాలు తీవ్ర సంక్షోభానికి గురౌతున్నాయి, వారి కుటుంబాలు కకావికలం అవుతున్నాయి. చాలామంది దళితులు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు. ప్రసాద్ అయితే చాలాసార్లు హాస్పిటల్లో చేరాడు. ప్రభుదాసు యాక్టివ్‌గా వుంటూ చనిపోయాడు. వారి మరణాలు వారి కుటుంబాలకు, బంధుమిత్రులకు గొప్ప షాక్! వారు దుఃఖసముద్రంలో మునిగిపోయారు. కిష్టాపర్ నాతో 'అన్నా! మాట్లాడుతూ, మాట్లాడుతూ ప్రభుదాసు నా చేతుల్లోనే పోయాడు! నేను కొన్ని రోజులు కోలుకోలేకపోయాను!' అని చెప్పాడు. అన్నదమ్ముల్ని రాఘవ ప్రసాద్, డాక్టర్ విఠల్, క్రిష్టాపర్ ఎక్కువగా కలుస్తూ వుండేవారు. ప్రభుదాస్ చనిపోవడానికి ముందు బెంగుళూర్‌లో వున్న కుమారుడి దగ్గరకు వెళ్ళివచ్చాడు. విజయలక్ష్మి బెంగుళూరులోనే వుంది. ఆ రాత్రి వెళ్ళి ఆమెని తీసుకురావాలి. ప్రభుదాస్ బెంగుళూరు వెళ్ళలేదు. విజయలక్ష్మి ప్రభుదాస్ మరణించినాక వచ్చింది. అందుకే ఆమె తట్టుకోలేక పోతుంది. ప్రభుదాస్ కనీసం బెడ్‌మీద పడుకోవడమో, అనారోగ్యంగా ఫీల్ కావడమో జరగలేదు. ఇది విచిత్ర పరిస్థితి. స్నేహితులు మనతో కలిసి జీవిస్తూ జీవిస్తూ షడన్‌గా అంతర్ధానం అవ్వడాన్ని తట్టుకోలేక పోతున్నాం. మా అమ్మగారు కూడా ఇలాగే మరణించారు. ఆమె కోడల్ని చూసిరావడానికని తుళ్ళూరు వెళ్ళింది. నేను నెల్లూరు మీటింగుకి వెళ్ళాను. ఆమె గుంటూరులో బస్సు నుండి బస్సు మారుతూ యాక్సిడెంట్‌కు గురై చనిపోయింది. అది ఇప్పటికీ మేము తట్టుకోలేక పోతున్నాం.

మా కాలనీలో వై. లెనిన్ అని మాతో కలసి వుండేవాడు. నలభై సంవత్సరాలు వుంటాయి. ఆయన ఒక సంవత్సరంలో కాన్సర్ వచ్చి చనిపోయాడు. 1995లో సెప్టెంబర్ 28న సత్తెనపల్లిలో జాషువ జయంతి సభలో వందన సమర్పణచేస్తూ వాగోలు అంబేడ్కర్ కుప్పకూలి చనిపోయాడు. ఇప్పటికీ ఆ మరణం నన్ను బాధిస్తూనే వుంది. అతనికి చనిపోయేటప్పటికి 38 యేండ్లు వుంటాయి. ఇటీవల 50 యేండ్ల లింకన్ గుండెపోటుతో మరణించాడు వీళ్ళందరూ ఉద్యమాలతో అనుబంధం వున్నవాళ్ళే. దళితకవులుగా ఎదుగుతూ నాగరాజు సుందర రాజు, శాంతయ్య, మద్దూరి నగేష్‌బాబు నలభై సంవత్సరాల లోపు మరణించారు. నగేష్‌బాబుది నర్సరావు పేట. ప్రతిభావంతమైన కవి. ఎంతో ప్రేమగా 'అన్నా' అని పలకరించేవాడు. నా పుస్తకానికి పీఠిక రాయలని పోట్లాడి మరీ రాశాడు. ఆయన చనిపోయిన వారానికి అక్కడ ఒక సభ జరిగింది. దానికి అన్నదమ్ములు (ప్రభుదాస్, ప్రసాద్‌లు) వచ్చారు. ఇద్దరూ ఒకేచోట కూర్చున్నారు. ప్రసాద్‌ను అంతకుముందు నేను నర్సరావుపేట వెళ్ళి చూసాను. కొంచెం లెగవలేకుండా వున్నాడు. అయినా వచ్చాడు. వాళ్ళ తపన అలాంటిది. మే 29న మా అమ్మాయి సృజన పెండ్లి రోజు 45 సెంటిగ్రేడ్ ఎండలో కూడా ప్రభుదాస్ పెండ్లిలో కనిపించాడు. వెంటనే నా పక్కనున్న ఒక సోదరుణ్ని లేపి ప్రభుదాసును కూర్చోపెట్టాను. పెండ్లికూతురు బాబాయిగా ప్రభుదాస్ వేదికమీద పూలు జల్లి వచ్చాడు. ఒక నెలలోనే అతను మరణించడం చాలా బాధ అనిపించింది. ముఖ్యంగా సత్తెనపల్లి కేంద్రంగా దళిత ఉద్యమానికి పనిచేస్తున్న కొరబండి ఆంథోనికి ప్రభుదాస్, ప్రసాద్ ఎంతో సహాయకరంగా వుండేవాళ్ళు. 2003 మే 9న కుమార్తె పెండ్లిని ఆర్. వరప్రసాద్, B.Tech (IIT, Madras) Software Engineer, Intosys, Chennai. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌తో చేశాక మే 10న నర్సరావుపేటలో గొప్ప రిసెప్షన్ ఇచ్చాడు. స్వయంగా నన్ను ఇంటికి వచ్చి పిలిచాడు. రిసెప్షన్‌కు నేను హాజరైయ్యాను. మనం ఆర్థికంగా ఎదిగాం కాబట్టి అగ్రకులాలకు తగ్గకుండా ఫంక్షన్స్ వుండాలని ఆ రోజు అన్నాడు. ప్రభుదాస్ గొప్ప ఆర్గనైజర్. ఏ సభ పెట్టినా బ్యానర్స్, టెంట్లు పెట్టి ఉత్సాహవంతంగా ఆర్గనైజ్ చేస్తాడు. పల్లెటూర్ల నుండి వచ్చేవారికి అన్నం కూడా ఏర్పాటు చేసేవాడు. కారంచేడు, చుండూరు ఉద్యమాలప్పుడు 'చలో ఢిల్లీ,' 'చలో హైద్రాబాద్,' 'చలో విజయవాడ,' 'చలో చీరాల'లకు పెద్ద ఎత్తున జనాన్ని తోడుకొని వచ్చారు. ముఖ్యంగా 'చలో చీరాల'కు నర్సరావు పేట ప్రాంతం నుండి లక్షల జనాన్ని తీసుకొచ్చారు. తలగుడ్డ చుట్టుకొని, అన్నదమ్ములిద్దరు కర్రలు పట్టుకొని జనాన్ని లైన్లో నిలబెట్టి నడిపించడం ఇప్పటికీ నా కండ్లలో మెదులుతోంది. జనంతోనే తినడం.

జనంతోనే వుండటం వారి ప్రత్యేకత. వాళ్ళు టీచర్స్ పిల్లలైనా ఏనాడూ గర్వంగా లేరు. సమాజంతో మమేకం అయ్యేవారు. విశాఖపట్టణం ఉక్కు ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కె.బి.ఆర్.అంబేద్కర్, శ్రీకాకుళం ఇంజనీరింగ్ శాఖలో పనిచేస్తున్న బి. మోహన్‌రావు వంటి వాళ్ళు తాము పుట్టిన మూలాలను మరచిపోకుండా పేదలతో మమేకమై పనిచేసేవాళ్ళు. గుంటూరు జిల్లా నర్సాయపాలెంలో పుట్టి శ్రీకాకుళం జిల్లాలో లెక్చరర్‌గా పనిచేస్తున్న ఎన్.చంద్రశేఖర్ గారు, అయన భార్య నాగమణి శ్రీకాకుళం దళిత క్యాడర్‌కు షెల్టర్, భోజన వసతి కల్పించేవారు. వీరిది కులాంతర వివాహం. ఈ సంస్కృతి హేతువాద ఉద్యమం నుండి దళితుల్లో వుండేది. సూర్యాపేటలో గాలి రామచంద్రయ్య గారు, వరంగల్లో వల్లంపట్ల నాగేశ్వరరావు గారు, మిర్యాలగూడలో ఉప్పల గోపాలరావు గారు వీరంతా క్యాడర్‌కి ఇండ్లలోనే షెల్టర్, భోజనాలు కల్పించారు. ఈ సాంప్రదాయాన్ని దళిత ఉద్యమంలో కొరబండి ఆంథోని, కోటి జేమ్స్, చింతపల్లి గురుప్రసాద్, పిల్లి డేవిడ్ కుమార్ వంటి వాళ్ళు బలంగా కొనసాగించారు. దళిత ఉద్యమం హేతువాదం నుండి ఎన్నో సుగుణాలను ఉద్యమ సంస్కృతిలో భాగంగా మోసుకొచ్చింది. ముఖ్యంగా దళిత ఉద్యమానిది ఆత్మీయబంధం. చాలా ఉద్యమాల్లో కొరవడిన ప్రేమ ఆ ఉద్యమాల పునాదిని దెబ్బతీసింది. కానీ దళిత ఉద్యమానికి ప్రేమే పునాది, ఆయుస్సుకూడా. హైద్రాబాదు లకిడికపూల్‌లో కాపురం పెట్టి ఎందరో దళిత కార్యకర్తలకు భోజనం, వసతి కల్పించడమే కాక వారికి ఆర్థిక సహాయం కూడా అందిస్తున్న కట్టా వినయ్‌కుమార్‌గారు ఈ సంస్కృతిలో బాగస్వాములుగా వున్నారు. చీరాల నడిబొడ్డులో 'అమ్మ' హాస్పిటల్ నిర్మించి దళిత ఉద్యమానికి సహాయసంపత్తిని అందిస్తున్న అమృతపాణి గారిని మరువరాదు. పశ్చిమగోదావరి జిల్లా నుంచి హేతువాద కార్యకర్తగా ఎదిగి కారంచేడు ఉద్యమకార్యాచరణలో భాగంగా దుడ్డు రమేష్ హత్యానంతరం సులోచనను చేసుకున్న భగత్‌సింగ్ కూడా క్యాడర్‌కు షెల్టర్ ఇవ్వడంలో తన వంతు పాత్రని విజయనగర కాలనీలో నిర్వహిస్తున్నాడు. దళిత ఉద్యమంలో భాగస్వామిగా ఎదిగిన బొనిగల రామారావు దళిత సామాజిక చరిత్ర కారుడు, కవిగానే గాక ఎందరికో దళిత కార్యకర్తలకు సహకారిగా వున్నాడు. మద్రాసు, బాంబేలో ఉద్యోగిగా వున్నపుడు కత్తి ధనరాజు దళిత ఉద్యమకారులకు తన ఇంట్లోనే వసతి, భోజనం కల్పించేవాడు. హేతువాద ఉద్యమం నుండి వచ్చి దళిత ఉద్యమంలో ఎదిగిన ఎస్. ప్రసాద్ ఎస్.ఐ పోస్టులో వుండి కూడా విజయవాడలో ఉద్యమనాయకుల పట్ల, కార్యకర్తల పట్ల ఎంతో శ్రద్ధగా వుంటాడు. నేను 2000లో అనారోగ్యానికి గురైనప్పుడు ఆరు నెలలు ఇంట్లో వసతి కల్పించి యాభైవేలు ఖర్చుపెట్టి పూర్తి 'పంచకర్మ' చేయించాడు. ఈ ఉద్యమంలో

ఇటువంటి అనుబంధం వుండబట్టే ఇప్పటికి నలభై పుస్తకాలు తేగలిగాను. అందరి కంటే చెప్పుకోదగిన వ్యక్తి ప్రభుదాసు భార్య విజయలక్ష్మి. ప్రభుదాసు-ప్రసాద్‌ల సంస్మరణ సభకు నేను వెళ్ళి ఈ పుస్తకం అంకితం యిస్తున్నట్లు నేను ప్రకటించాను. ప్రభుదాసుకు ఎల్.ఐ.సి నుంచి వచ్చిన మొదటి విడత మొత్తంలో మొదటిరోజే డ్రా చేసి నలభైవేల రూపాయలు ఈ పుస్తక ముద్రణకు ఆమె పంపించారు. నా జీవితంలో ఇంత బోల్డుగా సహాయం చేసిన వ్యక్తిని నేను చూడలేదు. మనం పుస్తకం అంకితం ఇస్తామని చెప్తాం. వాళ్ళతో కొన్ని సార్లు ముచ్చటిస్తాం. కొన్ని రోజులకు గాని ఎంతో కొంత సహాయం రాదు. కాని ఒకే ఒకసారి చెప్పివచ్చిన తరువాత తానే ఫోన్‌చేసి ముద్రణ ఖర్చును విజయలక్ష్మి పంపడం నన్ను కదిలించి వేసింది. ఈ పుస్తకం ముద్రించడానికి సుమారు 90 వేలు పట్టవచ్చు. కానీ మేజర్ పోర్షన్ ఆమె ఇచ్చివేసింది. ఒక సంవత్సరంగా ఈ పుస్తకం రాసి ఇది ఎప్పుడు ముద్రణ అవుతుందో అని నేను దిగులుపడటం కూడా జరిగింది. కానీ ఆమె సహాయంతో నాకు ఎంతో ఉత్సాహం వచ్చింది. విజయలక్ష్మి కొండమూరి దేవసాయం, మేరి గార్ల అమ్మాయి. వీరిది చిలకలూరిపేట వద్ద వింజనంపాడు. నాన్న టెలిఫోన్స్‌లో అధికారి. అమ్మ టీచర్. వీళ్ళ తాతకు నలుగురు అమ్మాయిలు, ఇద్దరు మొగపిల్లలు. ఆ రోజుల్లోనే వీళ్ళ నాన్నగార్ని వీళ్ల తాత చదివించాడు. విజయలక్ష్మి అన్నయ్య అనంద్‌కుమార్ యం.ఎ చదివారు. నాగార్జునసాగర్ ఎ.పి.ఆర్ లో తమ్ముడు చంటిబాబు బి.ఎ చదివాడు. టెలిఫోన్స్‌లో చేస్తూ అర్థాంతరంగా చనిపోయాడు. ఇంకో తమ్ముడు రజనీకాంత్ బి.ఎస్.సి, బి.ఇడి చదివి నర్సరావుపేట దగ్గర టీచర్‌గా చేస్తున్నాడు. ప్రభుదాసు ఈ కుటుంబానికి పెద్దగా వుండేవాడు. అతని పెద్ద బావమరిది నాతో మాట్లాడుతూ 'మా తమ్ముడు చనిపోయినప్పుడు ప్రభుదాస్ ఎంతో అండనిలిచి ధైర్యం చెప్పాడు. ఏదైన సంక్షోభం, కష్టం వచ్చినప్పుడు చాలా ధైర్యంగా వుంటాడు. ఆయన చనిపోడంతో మాకు పెద్ద అండ పోయినట్లు అయింది' అని కంటతడి పెట్టాడు. 'మా చెల్లిని (విజయలక్ష్మి) మా నాన్న చాలా గారాబంగా చూసేవాడు. ఒక్కతే ఆడపిల్ల, మా నాన్న పోలికతో వుండటం వల్ల మా కుటుంబం అంతా మా చెల్లి ప్రభావంలో వుండేవారం' అని అతను చెప్పాడు. విజయలక్ష్మి తన పెండ్లి గురించి చెప్తూ "మాకు తెలిసినాయన మంచి అమ్మాయి వుందని ప్రభుదాసు గారి కుటుంబానికి చెప్పారు, వెంటనే ప్రభుదాసు గారు ఎవర్నీ తీసుకురాకుండా తానే స్వయంగా వచ్చి నన్ను చూసారు. నాకు ఆయన పెండ్లి చూపులకు వచ్చినట్లు తెలియదు. ఆయన ఇంటికి వెళ్ళి పలనా అమ్మాయి నచ్చింది ఇక మీరు వెళ్ళి చూసిరండని తల్లిదండ్రులకు చెప్పారు.

అప్పటి నుండి ఆయన చూపిన అభిమానం, ప్రేమ చివరిదాక అలాగే కొనసాగించారు, ఆయన చాలా స్వతంత్ర భావాలతో వుండేవారు" అని భర్త అపురూప జ్ఞాపకాలను చెప్పింది. వాళ్ళ కుటుంబ ఆర్థిక నిర్మాణం చాలా మందికి ఆదర్శప్రాయమైంది. పెండ్లైన కొన్నాళ్ళకు విజయలక్ష్మికి కూడా బ్యాంకు జాబ్ వచ్చింది. ఆమెలో మప్పితంగా వుండే స్వభావం వల్ల ప్రభుదాస్ ఆమెకే ఇంటి బాధ్యతను అప్పగించాడు. ప్రభుదాస్ ఎప్పుడూ ఆమెను 'నువ్వు ఎందుకు అంత ఖర్చు పెట్టావు' అని ఆరాతియ్యలేదు. ఎకౌంట్ ఎన్నడూ అడగలేదని ఆమె చెప్పింది. ఆయన అడగడం లేదు కదా అని ఆమె ఎప్పుడూ దుబారాగా ఖర్చు పెట్టింది లేదు. బ్యాంకులో ఉద్యోగం చేస్తూ కూడా రెండు, మూడు వందల రూపాయలకు మించి ఎప్పుడూ చీరలు కొనుక్కోలేదు. పిల్లలను కూడా నిరాడంబరంగానే ఆమె పెంచింది. ప్రభుదాసు కూడా చాలా తక్కువ ఖరీదు కలిగిన బట్టలు వేసుకునే వాడని 'బ్యాంకులో మెసెంజర్స్ కూడా సఫారీలు వేసుకుంటున్నారు, మీరూ కొనుక్కోండి' అంటే ఆయన 'ఇటువంటి ఆడంబరాలు నాకు నచ్చవు అని నిరాకరించేవాడు' అని విజయలక్ష్మి చెప్పింది. 'స్థలం కొని ఇల్లు నిర్మాణం చేసిన తరువాత పిల్లల చదువుల మీద దృష్టి పెట్టడం వల్లనే వాళ్ళని ముగ్గుర్ని పోస్టుగ్రాడ్యుయేట్స్ చేయగలిగాము' అని ఆమె చెప్పింది. వాళ్ళ చినపాప వాళ్ళ నాన్న గురించి చెప్తూ నాన్న స్నేహపూరితంగా వుండేవారని, రోజు ఉదయం స్కూటర్‌మీద బస్‌స్టాఫ్ దగ్గర దించేవారని, డిన్నర్ కలిసిచేసే వాళ్ళమని ఆ సమయంలో ఆసక్తిగా చదువు గురించి, కాలేజీ గురించి, సబ్జక్టుల గురించి అడిగి తెలుసుకునేవారని చెప్పింది. 'మాకు ఎప్పుడైనా జ్వరం వచ్చినా, ఏదైనా నలతగా వున్నా బాగా కంగారు పడేవారు. ఎంతో శ్రద్ధ తీసుకునేవారు' అని చెప్పింది. ప్రభుదాస్ చాలా సెన్సిటివ్‌గా వుండేవాడని దీన్నిబట్టి మనకు అర్థమౌతుంది.

ఉద్యోగాలు వచ్చిన కుటుంబాల్లో ఆర్థికంగా స్త్రీలు చూపే సామర్థ్యాన్ని బట్టి కుటుంబాలు బాగా పైకి వచ్చాయి. అయితే కొందరు స్త్రీలు దుబారాతో కుటుంబాన్ని గుల్లచేసే స్వభావం కలిగిన వారూ వున్నారు. వారి వల్ల కూడా దళిత ఉద్యోగుల కుటుంబాలు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో చూసినా ప్రభుదాస్-విజయలక్ష్మిలు చాలామందికి ఆదర్శప్రాయులు అవుతారు. మన తల్లిదండ్రులు మనల్ని ఉద్యోగస్తులుగా రూపొందించారు. మనం మన పిల్లల్ని అత్యున్నతంగా చదివించాలి. ఆడంబరాలకు పోకూడదని మనవాళ్లలో చాలామంది గ్రహించలేక పోతున్నారు. విజయలక్ష్మి ఒక విషయాన్ని చెప్తే చాలా ఆశ్చర్యం వేసింది. ఏ సందర్భంలో కూడా ఆ దంపతులు అప్పుచేయలేదు. ఎందుకంటే ఇటీవల ఒక బ్యాంకు ఉద్యోగ సమావేశంలో

మాట్లాడటానికి నేను హాజరైయ్యాను. అందులో చాలామంది ఎస్.సి ఉద్యోగస్తులు బ్యాంకులు ఇచ్చే ఋణాలు చాలక ప్రైవేట్ అప్పులు కూడా చేసి కట్టలేకపోతే వడ్డీవ్యాపారులు బ్యాంకులకు వచ్చి బెదిరిస్తుంటే సెలవులు పెట్టి పారిపోయిన వారు వున్నారు. ఎందుకు ఇలా జరుగుతోంది? దళిత ఉద్యోగుల్లో చాలా సుందిలో డిసిప్లైన్ లేదు. వ్యసనాలకు బానిసలై తమ కుటుంబాలను కొల్లగొడుతున్నారు. పిల్లల్ని ఎక్కువ చదివించలేక పోతున్నారు. ఈ సమస్యలను కూడా ఈ పుస్తకంలో చర్చించాను. ఈ విధంగా సెల్ఫ్ డిసిప్లైన్ వున్న ప్రభుదాస్ కుటుంబం చాలా ఆదర్శవంతమైనదిగా మనకు కనిపిస్తుంది. ఈ క్రమశిక్షణే పిల్లలకు కూడా వచ్చింది. డిసిప్లైన్‌తో పాటు సెంటిమెంట్ కూడా పిల్లలకు అబ్బింది. ప్రభుదాస్ చనిపోయాడని తెలియగానే డబుల్‌చార్జ్ పెట్టుకొని కూతురు, అల్లుడు రెప్పపాటున వచ్చారు. నెల్లూరులో ఒక టీచర్ ఎంతో కష్టపడి కొడుకుని డాక్టర్ చేసి అమెరికా పంపించాడు. తల్లి చనిపోతే తనకు రావడానికి వీలులేదని కుమారుడు చెప్పడం ఆ టీచర్‌కు చెప్పలేని ఆగ్రహాన్ని, దుఃఖాన్ని కలిగించింది. దళితుల్లో విద్యాబుద్ధులతో పాటు సెంట్‌మెంట్ కూడా అవసరం. ఇటీవల కాలంలో వీరిలో కుటుంబ సంబంధాలు బీటలు వారుతున్నాయి. కారణం వ్యక్తిగత స్వార్థం. ఉమ్మడికుటుంబాల నుండి ఎదిగినవాళ్ళు కూడా ఆత్మీయతలను మరచిపోయి భార్యాభర్తలవరకే పరిమితమై ఆలోచించడం, ఇద్దరూ మళ్ళీ కొన్ని రోజులకు వైయక్తికంగా ఆలోచించడం వల్ల, ఎవరి స్వార్థం వాళ్ళు చూసుకోవడం వల్ల కుటుంబాలు పొడిపొడిగా వుండటం, ఆత్మీయ సంబంధాలు కోల్పోవడం జరుగుతోంది. దళితులు ఎంత పైకి ఎదిగినా వారి మాతృస్వామిక విధానాల్ని, ఆత్మీయ సంబంధాల్ని మరచిపోకూడదు.

ముఖ్యంగా దళితుల్లో కొంచెం కలిగినవారు దానగుణం నేర్చుకోవాలి. ప్రస్తుత రోజుల్లో కొంత దళిత సాహిత్యాన్ని బయటకి తీసుకురావాల్సిన అవసరం వుంది. కొన్ని మాన్యుమెంట్స్ రూపొందించుకోవాల్సిన అవసరం వుంది. ఈ రిచ్‌నెస్ వీళ్ళ మెదళ్ళలో రాకుండా మహత్తర సాంస్కృతిక నిర్మాణంలో వీరు భాగస్వాములు కాలేరు. ఏ జాతి కూడా తన సంస్కృతిని, అందులో దాగివున్న అంతర్గత విలువల్ని గుర్తించకుండా ముందడుగు వేయలేదు. అంతేకాదు, ఆ జాతి తనలోని జాఢ్యాలను కూడా తొలగించుకోవాల్సిన అవసరం వుంది. 'మా కులానికి ఆచారాలు వున్నాయి' అనే పేరుతో ఇప్పటికీ దళితులు హిందూ సంస్కృతిలో కొట్టుమిట్టాడుతున్నారు. వీరిలో దేవాలయాలకు, ఆచారాలకు ధారపోస్తున్న ధనంలో పదిశాతం అయినా సంస్కృతీ నిర్మాణానికి ఖర్చుపెడితే దళితులు తమదైన గౌరవ ప్రతిపత్తిని నిలుపుకో గలుగుతారు.

దళితుల్లో ఈ సంస్కృతీ వికాసం వచ్చేవరకు వీరు వివిధ రంగాల్లో అభివృద్ధి చెందలేరు. సంస్కృతిలో ప్రధానమైంది అక్షరం. ఏ జాతైతే తనను గురించిన అక్షరాల్ని రాబోయే కాలానికి, తరాలకు అందిస్తుందో ఆ జాతి ఒక చారిత్రక భూమిక, నేపథ్యాన్ని రూపొందించుకోగలుగుతుంది. ఆ చారిత్రక నేపథ్యం వారి ఆత్మగౌరవానికి ప్రతీక అవుతుంది.

చాలా కాలంగా నేను రాసిన గ్రంథాలను దళిత తల్లులకి, అమరులైన దళిత వీరులకు అంకితం ఇస్తున్నాను. వీరి చారిత్రక నేపథ్యాన్ని సమాజం ముందుకు తెచ్చి, మనవాళ్ళను మేల్కొపాలని మేథోశ్రమ చేస్తున్నాను. ధనవంతులకు, కోటీశ్వరులకు గ్రంథాలు అంకితం చేయవచ్చు కానీ మనం ఏ ఉద్దేశ్యంతో పుస్తకం రాశామో ఆ ఉద్దేశ్యం ఫలించదు. కృష్ణదేవరాయలు చేసిన అన్ని పనుల కంటే అల్లసాని పెద్దన్న 'మనుచరిత్ర'ను అంకితం తీసుకోవడం, ఆయనే స్వయంగా 'ఆముక్తమాల్యద'ను రచించడం చరిత్రలో పేరెన్నికగన్నాయి. ముఖ్యంగా లిపి వున్న జాతులు అక్షరాలు రాని జాతుల నుంచే విలువకట్టలేని విషయాలను గ్రహించి తమ పేరిటే రాసేసుకుంటాయి. అంతేకాక, తమను జ్ఞానులుగా పిలుచుకుని తాము ఏ జాతుల నుండి జ్ఞానాన్ని దొంగలించాయో ఆ జాతులకు అజ్ఞానులుగా ముద్రవేస్తాయి. అక్షరం శక్తి తెలియని జాతి తన చరిత్రను శక్తివంతగా నిర్మించుకోలేదు. డా॥బి.ఆర్.అంబేడ్కర్‌కు ఈ అక్షరం శక్తి తెలియబట్టే ఆయన తన సమకాలీనంలో వున్న ప్రతి విషయాన్ని డాక్యుమెంటేషన్ చేశారు. ఆయన రచనలు ఈ రోజు కొన్ని వేల సంవత్సరాలు వెనుకబడిన దళితుల జీవన వ్యవస్థల్ని పునరుజ్జీవింప గలుగుతున్నాయి. మన ఉద్యోగస్తులు తిండికి, వస్త్రాలకు, చందాలకు చాలా ఖర్చుపెడుతున్నారు. కానీ అక్షరాల ముద్రణకు ఒక్క శాతం కూడా ఖర్చు పెట్టడంలేదు. దానితో వీరి చరిత్ర, వీరి పూర్వచరిత్ర రికార్డు కావటం లేదు. అందుకే 1978లో 'లోకాయత ప్రచురణలు' స్థాపించి శ్రీ దేవరపల్లి మస్తాన్‌రావు గారు, చార్వాకుడుల అధ్వర్యంలో ఇంతవరకు 75 పుస్తకాలు తేగలిగాం. వాటిలో ఇప్పుడు 50 పుస్తకాలు రీ ప్రింట్‌కు సిద్ధంగా వున్నాయి. డొనేషన్ వచ్చిన పుస్తకాలకు చాలా తక్కువ రేట్లు పెట్టి సుమారు లక్షా ఇరవై వేల ఇండ్లల్లోకి ఈ పుస్తకాలను తీసుకెళ్ళగలిగాము. 'గృహగ్రంథాలయ ఉద్యమం' నిర్మించి ఒక ఐదువందల ఉద్యోగస్తుల ఇండ్లలో పుస్తకాల సెట్లు పెట్టగలిగాం. ఈ ఉద్యమాన్ని ఎక్కువ నిర్వహించిన సోదరుడు కట్ట వినయకుమార్ గారు. ఈ పుస్తక ఉద్యమాన్ని ఆయన ఒక రకంగా భుజాన వేసుకొని మోశారు. ఆయన సహకారమే లేకపోతే ఇన్ని పుస్తకాలు మేం తెచ్చివుండేవాళ్ళం కాదు. తరువాత డా. అమృతపాణి గారు ('అమ్మ' హాస్పటల్ చీరాల)

నిరంతరం సహకరిస్తున్నారు. ఆయనకు వెసులుబాటు వున్నప్పుడల్లా సహకారం అందిస్తూనే వస్తున్నారు. 'భూమి భాష' పుస్తకం దగ్గర నుండి పొన్నూరు వాస్తవ్యులు, ఆత్మీయులు మిర్యాల బసవకోటేశ్వర రావు గారు ఈ పుస్తక ఉద్యమంలో భాగస్వాములయ్యారు. ఈ పుస్తక ఉద్యమ ప్రారంభంలో డా॥ఎస్ చంద్రన్ గారు, డా॥వేము భాస్కర్‌రావు గారు ఎంతో సహకారం అందించారు. ఈ అంకిత కార్యక్రమ నిర్వహణకు విజయలక్ష్మి ఎంతో ఉదాత్తతతో ముందుకు వచ్చింది. ఆమె బోల్డునెస్ మరువలేనిది. నాకు సహకరించడమే గాక ప్రభుదాస్ బర్త్‌డేకి (నవంబర్ 5) అంధుల స్కూలు విద్యార్థులకు ట్రంకుపెట్టెలు, తలనూనె, సబ్బులు, దువ్వెనలు, పౌడరు పంచిపెట్టింది. ఆ పిల్లలకు బ్లైండ్‌స్కూల్లోనే లంచ్ ఏర్పాటుచేసి ప్రభుదాస్ బర్త్‌డే జరిపింది. ప్రభుదాస్ పేర ఒక సంస్థను కూడా పెట్టాలనే ఉద్దేశ్యం వ్యక్తపరిచింది. ఈ విధంగా దురదృష్టవశాత్తు భర్తలు చనిపోయినప్పుడు భార్యలు వారి ఆశయాల కోసం అంకిత భావాన్ని కలిగివున్నట్లైతే సమాజం ఎంతో ప్రవర్ధమానం అవుతుంది. భర్తల కోసం కుమిలిపోయి ఏడ్చి కృంగిపోయేకంటే వీళ్ళు వారి ఆశయాల పునరుజ్జీవనం కోసం మరింత సముత్తేజంగా కృషి చేయడం అవసరం. ఈ క్రమంలోనే ఈ అంకితం జరిగింది. ఉద్యమం క్రమంలో అన్నదమ్ములైన ప్రభుదాస్-ప్రసాద్ రక్తసంబంధం కంటే ఎక్కువ ప్రతిస్పందించారు. మానవతా గంధంతో పరిమళించారు. అనేక సందర్భాల్లో నేను నవ్వితే నవ్వారు, నేను జైళ్ళలో వుంటే మథన పడ్డారు. నా మీదకు శత్రువు దాడిచేసినపుడు ఎదురుపడి పోరాడారు. నా రచనలు పత్రికలో వచ్చినపుడు తమ జాతి ప్రకటన వచ్చినంత ఆనందాన్ని ప్రకటించారు. తమ కుటుంబ సభ్యులలో ఒకరిగా నన్ను మమేకం చేసుకొన్నారు. అందుకే వారు మరణించినప్పుడు నేను పడ్డ వేదన భాషకు అందనిది. మా అమ్మ మరణించినపుడు పడ్డ వేదన నన్ను చుట్టుముట్టింది. అందుకే అమరులైన వీరి జీవనక్రమానికి శాశ్వతత్వం కలిగించాల్సిన చారిత్రక బాధ్యత నాకుందని గుర్తించాను. ఎంతో శ్రమ కోర్చి వ్రాసిన ఈ గ్రంథాన్ని అంకితం ఇవ్వాలని నిర్ణయించుకున్నాను, వెంటనే ప్రకటించాను. అంబేద్కర్ ఆశయాలకు అంకితమైన వారికి ఈ గ్రంథం అంకితం ఇవ్వడం ఎంతో ఉత్తేజకరంగా వుంది. ఇలాగే మన దళితుల్లో వున్న ఔత్సాహికులు ముందుకు వస్తే 'లోకాయత ప్రచురణల' ద్వారా ఎన్నో పుస్తకాలు ముద్రించి సమాజానికి అందించాలనే కోరిక వుంది. విజయలక్ష్మి లాగా ఎక్కువ మంది ముందుకు వస్తారని ఆశిస్తున్నాను. 'లోకాయత ప్రచురణల' తరుపున విజయలక్ష్మి గారికి మరొకసారి అభినందనలు తెలుపుతున్నాను. వీరిస్మృతి ఈ అంకితంతో ఒక చెరగని చిత్రంగా ముద్రించబడుతుంది.

# ఆర్థిక సహకారానికి కృతజ్ఞతలు

**ఈ గ్రంథానికి ఆర్థిక సహకారం అందించిన బోధి నల్లా పల్లారావు బోధి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్మాతలు, కుమారులు ఎన్. గంగాధర్, శ్రీధర్, ఆనంద్ లకు కృతజ్ఞతలు తెలుపుతూ వారి తండ్రి పల్లారావు స్మృత్యర్థం వారి జీవిత విశేషాలను అందిస్తున్నాను.**

జననం: బోధి నల్లా పల్లారావు గారు 1932 జూన్ 1న తూర్పుగోదావరి జిల్లా కోనసీమలో జన్మించారు. ఆ ప్రాంతం బ్రిటీష్ వారి పాలనలో వుండబట్టి అచ్చటి దళితులకు కాస్త చదువు సంస్కారాలబ్బాయి. దీనితో వారు తమ సమస్యలను గుర్తించి, వాటికి స్పందించి పోరాడడమే ఒక పనిగా పెట్టుకొన్నారు. 'హక్కులనేవి అడుక్కొంటే వచ్చేవి కావు. బేరమాడితేనో, లేక బ్రతిమలాడితేనో వచ్చేవికావు. నిరంతరం పోరాటం వల్ల మాత్రమే అవి సాధ్యమౌతాయి' అని అన్నారు బాబాసాహెబ్ డా॥బి.ఆర్.అంబేద్కర్. ఆయన పిలుపుతో తమ స్వజాతీయుల సర్వతోముఖాభివృద్ధి కోసం అనేక ఉద్యమాలలో యావద్భారత దేశంలోని దళితులంతా పాల్గొన్నారు. తమ హక్కులకై కోనసీమ దళితులు చేసిన పోరాటాలు గణనీయమైనవి. 1944లో డా॥అంబేద్కర్ ఆంధ్రదేశ పర్యటన గావించినపుడు రాజమండ్రి, కాకినాడ, రామచంద్రాపురాలలో ఆయనకు లభించిన అఖండ స్వాగతమే యిందుకు నిదర్శనం. ఆనాటి దళిత ఉద్యమాలకు కోనసీమ పుట్టినిల్లుగా వుండేది. ఆనాటి నుండి నేటికీ తన ప్రాబల్యాన్ని చాటుకొంటూ వుంది కోనసీమ. అంతటి ఘన చరిత్ర కలిగిన కోనసీమ కాట్రేనికోన మండలంలో గెద్దనాపల్లి గ్రామం బక్కివారి పేటలో నల్లా గంగయ్య, నాంచారమ్మ అనే పుణ్యదంపతులకు రెండవ సంతానంగా జన్మించారు పల్లారావు గారు.

విద్యాభ్యాసం: ప్రాథమిక విద్యాభ్యాసం దొంతుకుర్రులోను, మాధ్యమిక పాఠశాల చదువులు ముమ్మిడివరంలోనూ, ఉన్నత పాఠశాల చదువులు రామచంద్రాపురంలోనూ ముగించి సాంకేతిక విద్యపట్ల ఆకర్షితులై కాకినాడ పాలిటెక్నిక్‌లో చేరి సాంకేతిక రంగంలో స్థిరపడ్డారు. ఊహ తెలిసినప్పటి నుండీ ఉద్యమాలలో పనిచేసినందున శ్రీ పల్లారావు గారు రామచంద్రాపురం చదువులతో బాగా రాటుదేలారు. దానికి కారణం

వారు వాడపల్లిగారు నిర్వహించిన హాస్టల్లో వుండి చదవడమే. వాడపల్లిగారు హాస్టలును విద్యార్థుల కోసం నడుపుతున్నా అది దళితుల సాంఘిక, ఆర్థిక, రాజకీయాలకు నిలయంగా వుండేది ఆ రోజుల్లో. అందువల్ల ఆ హాస్టల్లో చదివిన ప్రతి విద్యార్థి నాయకునిగా ఎదగగలిగాడు.

**ఉద్యోగం:** 1955 సం॥లో విద్యార్థి జీవితానికి స్వస్తి చెప్పి పల్లారావుగారు ఫుడ్ డిపార్ట్‌మెంట్ (నేటి ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా)లో చేరి ఉద్యోగంలో స్థిరపడ్డారు. 1961 ఏప్రియల్ 28న బౌద్ధులకు పుణ్యక్షేత్రమయిన అదుర్రుకు సమీపాన గల మోరిపోలం గ్రామ వాస్తవ్యులైన భూపతి వెంకన్న, మహాలక్ష్మి గార్ల ప్రథమ పుత్రిక విజయలక్ష్మి గారిని వివాహం చేసుకొని జీవితంలో స్థిరపడ్డారు. ఆ రోజుల్లో వారి వివాహం బౌద్ధ సాంప్రదాయం ప్రకారం జరగడం నాటి దళితులకు ఒక ఆదర్శప్రాయం.

**సేవా కార్యక్రమాలు:** పల్లారావు గారు ఉద్యోగరీత్యా ఇతర రాష్ట్రాలలో (మద్రాస్, కేరళ) వుంటున్నప్పటికి తాను పుట్టి పెరిగిన గ్రామాన్ని అభివృద్ధి విషయంలో నిర్లక్ష్యం చేయకుండా ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తూ, వీలయినపుడల్లా స్వగ్రామానికెళ్ళి తన ప్రజల కష్టసుఖాలను తెలుసుకొంటుండేవారు. యువకులను సంఘటితపరచి, యువజన సంఘాలను నెలకొల్పి, పెద్దలను సమావేశపరచి, సహకార సంఘాల ప్రయోజనాలను తెల్పి, వారిచే సహకార సంఘాలను స్థాపించి, సభ్యత్వ రుసుము పేరిట వచ్చే నెలనెలా సొమ్మును బ్యాంకులో వేసి, ఫిక్సిడ్ డిపాజిట్ చేస్తూ వారి ఆర్థికాభివృద్ధికై తోడ్పడ్డారు. ఇలా కూడబెట్టిన సొమ్ముతో, యువతీ యువకుల శ్రమదానంతో తమ గ్రామంలో ప్రాథమిక పాఠశాల భవనాన్ని పునర్నిర్మించారు. దళితులకు కావాల్సినవి బడులే కాని గుడులు కాదు కదా! భావి తరాల వారు తమ విధులను నెరవేర్చడంలో స్ఫూర్తి చెందుతారని ఆశించి తన గ్రామంలో డా॥అంబేడ్కర్ శిలా విగ్రహాన్ని నిర్మించారు పల్లారావు గారు.

**ధమ్మ కార్యక్రమాలు:** ఉద్యోగానికి న్యాయం చేకూర్చడంలో మూడున్నర దశాబ్దాల పాటు తన శక్తి సామర్థ్యాలను పూర్తిగా వెచ్చించి పల్లారావు గారు 1990 మేలో అసిస్టెంటు మేనేజరుగా పదవీ విరమణ చేసారు. అదే సంవత్సరం సెప్టెంబరు 29న, అదుర్రు బౌద్ధ స్థూపం వద్ద బంతె చంద్రబోధిగారి ఆధ్వర్యంలో ధమ్మదీక్షను గైకొని బౌద్ధుడై బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్ తాత్విక రంగానికి వారసుడైనారు. శ్రీ కదలి సత్యనారాయణ బోధి, శ్రీ దొమ్మేటి సత్యనారాయణ బోధి వంటి తదితర మిత్రులతో కలిసి కాకినాడలో బౌద్ధ ప్రేరణ సంఘాన్ని స్థాపించి, బౌద్ధ విహార్‌ను నిర్మించడంలో

పల్లారావు గారు ప్రముఖ పాత్ర వహించారు. బౌద్ధం పట్ల వీరికి చిన్నప్పటి నుండి మక్కువ. 1972లో వారు నిర్మించిన యింటికి "బుద్ధ నిలయం"గా పేరు పెట్టుకోవడం కూడా దీన్ని సూచిస్తుంది.

**కుటుంబం:** వీరికి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె. ముగ్గురు కుమార్లూ ఇంజనీర్లే. పెద్ద కుమారుడు శ్రీ గంగాధర్ APSEBలో DEగా ఉద్యోగం. రెండవ కుమారుడు శ్రీ శ్రీధర్ APSEB హైదరాబాద్‌లో ADEగా పనిచేస్తున్నారు. ఆఖరి కుమారుడు ఆనంద్ ఇంజనీరింగ్ చదువుల తదుపరి బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో మాస్టర్ డిగ్రీ పొందారు. వీరు మెరైన్ ఇంజనీరుగా పనిచేస్తున్నారు. కుమార్తె ఆదిలక్ష్మి గారు ఆర్ట్స్‌లో మాస్టర్ డిగ్రీ పొందారు. తమకంటే తమ సంతానాన్ని ఉన్నతమైన స్థితికి తీసుకొని రావడానికి ప్రతి తల్లిదండ్రులు ప్రయత్నించాలన్న డా॥అంబేద్కర్ ప్రబోధాన్ని పల్లారావు దంపతులు అక్షరాల పాటించారు. శ్రీమతి విజయలక్ష్మి పల్లారావు బోధి గారు తన విధి నిర్వహణను ఎంతో నిజాయితిగా, సమర్ధవంతంగా నిర్వహించారు. ఎన్నో సాంఘిక సంక్షేమ కార్యక్రమాల్లో, సామాజిక ఉద్యమాలల్లో పాల్గొన్నారు. అంతేకాక తమ సంతానానికి ఈ స్ఫూర్తిని ఇవ్వడంతో పాటు సామాజిక చైతన్యాన్ని కలుగ చేయడం ద్వారా సామాజిక ఉద్యమంలో చురుకైనా భాగస్వాములు కాగలిగారు.

తన స్వజాతీయుల సర్వతోముఖాభివృద్ధికి చేపట్టిన అనేక కార్యక్రమాలలో పాల్గొంటూ, వారికి తన పూర్తి సహకారాన్నందిస్తూ, ధమ్మ కార్యక్రమాలు నిర్వహిస్తూ, బౌద్ధ ధమ్మ వ్యాప్తికై ఒక దశాబ్దంపాటు నిర్విరామంగా సేవలందించిన పల్లారావు గారు 1999 ఫిబ్రవరి5న వారి స్వగృహంలో గుండెపోటుతో మరణించారు.

ఆయన కుమార్తులు 1999లో ఆయన పేరున ఒక ట్రస్టు రూపొందించి పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. దీని పేరు నల్లా పల్లారావు బోధి ఎడ్యుకేషనల్ ట్రస్ట్. దాని ఛైర్మన్ నల్లా గంగాధర్. తమ ఊరైన గద్దనాపల్లి బక్కివారి పేటలో మొదటి సంవత్సరం ఊళ్ళో వాళ్ళందరికి దుప్పట్లు ఇచ్చారు. 2వ సం॥ ఆయన పేరు మీద చీరలు ఇచ్చారు. 3వ సం॥ ఊరంతా ట్యూబ్‌లైట్లు వేయించారు. 4వ సం॥ స్కూలు పిల్లలకు ప్లేట్లు, గ్లాసులు అందజేశారు.

యన్. గంగాధర్ నాకు సొంత తమ్ముడి లాంటివాడు. ఆయన వినయం, అవగాహన, సిన్సియార్టీ నన్ను ఎప్పుడూ ముగ్ధుణ్ని చేస్తూ వుంటాయి. వారి తండ్రి గారి వారసత్వాన్ని ఈ తరంలో మరింత శక్తివంతంగా కొనసాగిస్తున్నాడు. గంగాధర్ 1985 కారంచేడు ఉద్యమంలో నాకు పరిచయమయ్యాడు. గంగాధర్ తూర్పుపశ్చిమ

గోదావరి జిల్లాలలో దళిత ఉద్యమాన్ని ఆధునిక భావజాలంతో నడిపి ఎన్నో సభలు నిర్వహించి అందులో నన్ను ముఖ్య అతిథిగా పిలిచేవాడు. ఎన్నో అంబేడ్కర్ విగ్రహాలు నా చేత ఆవిష్కరింప జేశాడు. రాజమండ్రిలో ఆయన చరిత్రాత్మకమైన ప్రత్యామ్నాయ సంస్కృతి మహాసభను నిర్వహించి ఆధునిక దళితుల చరిత్రలో ఒక ముఖ్యుడిగా నిలబడ్డాడు. ఆ మహాసభకు రూ. 40,000 తక్కువైతే భార్య నగలు కుదువపెట్టి సభకు హాజరైన వేలాది మందికి భోజనాలు పెట్టాడు. అంతేకాక రూ. 16,000లు చెల్లించి రాష్ట్రంలోనే మొట్టమొదటి సారి 180 బాకాలతో పెద్ద మైక్ సౌండ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి ఆనాటి మీటింగ్‌ను హోరెత్తించాడు. మొత్తం రాజమండ్రిలో బ్లూ తోరణాలను కొన్ని వేలు కట్టించి రాజమండ్రిని నీలినగరంగా చేశాడు. దళిత ఉద్యమంలోకి క్రొత్త టెక్నాలజీని ప్రవేశపెట్టి వేలాది బేనర్‌లను చిత్రాలతో సహా కట్టించాడు. 500 మంది కేడర్‌లను బ్లూ నిక్కర్లు, కర్రలతో ఒక స్క్వాడ్‌గా రూపొందించాడు. ఈయనతో పాటు నక్కా నగేష్, సంతోష్, ఉదయ్ కింగ్, ఏసు, ఎస్.వాసు మొదలైన కొన్ని వందల మంది కేడర్ ఆయనకు తోడుగా ఉండేవారు. లోతైన అధ్యయనం, అవగాహన కలిగి బ్రాహ్మణవాద ప్రత్యామ్నాయ సంస్కృతిని రూపొందించే దిశగా దళిత ఉద్యమాన్ని ఆయన ఎంతో పట్టుదలతో నడిపించాడు. 1998 తరువాత బామ్‌సెఫ్ (నాగపూర్) కన్వీనర్‌గా ఆయన ఎన్నో క్యాంపులను నిర్వహించి బ్రాహ్మణవాదానికి ప్రత్యామ్నాయ నిర్మాణక్రమాన్ని ప్రబోధిస్తున్నాడు. తమ్ముళ్ళు శ్రీధర్, ఆనంద్ అతనికి బాసటగా నిలబడి తమకు వస్తున్న ఆదాయంలో 50%పైన ఉద్యమానికి వెచ్చించే ఆదర్శాన్ని అలవర్చిన అన్న గంగాధర్. వ్యక్తిగతంగా సొంత కుటుంబ సభ్యునిలా నాకు ఎన్నో సందర్భాలు హార్ధికంగా, ఆర్థికంగా అండ నిలబడిన వాడు గంగాధర్. ఈ పుస్తకానికి కూడా ఆయన ప్రేమపూర్వక సహకారం నిండుగా ఉంది. రెండవ తరం అంబేద్కరైట్ కుటుంబం ఆయనది. ఎంత మంది ఇంటికి వెళ్ళినా గంగాధర్ భార్య రాణిమ్మ ఎంతో ప్రేమగా ఆదరిస్తుంది. పిల్లలకు పల్లవిజ, త్రిశరణ్ అని బౌద్ధ నామాలను పెట్టాడు. పెళ్ళిళ్ళు అన్నీ బౌద్ధ ఆచరణలోనే చేసుకున్నారు. తమ్ముడు గంగాధర్ పెళ్ళి నేను చేసాను. ఎంతో ఆనందం కల్గించింది. బౌద్ధ జీవిత విధానమే దళిత ఉద్యమానికి ఆయువు. ఎందరమో ఒకే కుటుంబ సభ్యులుగా జీవించే అవకాశం దళిత ఉద్యమం వల్ల కలిగింది.

2005 డిసెంబర్ 18న డా॥అవంత్స సోమసుందర్ సాహిత్య ట్రస్టు వారు 2005 కవిత్వానికి నాకు అవార్డు ఇచ్చిన సందర్భంగా రాజమండ్రిలో మున్సిపల్ గెస్ట్‌హౌస్‌లో గంగాధర్ పెద్ద ఎత్తున భోజనాలు అరేంజ్ చేశాడు. ఇందులో నక్కా

నగేష్, జి. కింగ్, జోజిరాజు, మోహన్ దాసు, దోరతి, శ్రీహరి, ఆదినారాయణ మొదలైన వాళ్ళంతా పాల్గొన్నారు. పిఠాపురంలో అవార్డు ఫంక్షన్ అయిన తరువాత ఆ రాత్రి జి.కింగ్ నాకు ఒక గౌరవ ప్రదమైన విందు ఇచ్చాడు. ఈ సందర్భగా అంబేడ్కర్ తత్వశాస్త్రం గ్రంథాన్ని బయటకి తీసుకొస్తున్నట్లు వారి దృష్టికి తీసుకెళ్ళాను. ఈ గ్రంథానికి ఇప్పటికే కె. విజయలక్ష్మి గారు 40 వేలు ఇచ్చినట్టు అయితే గ్రంథం మొత్తానికి సుమారు 90 వేల నుండి లక్ష వరకు అవుతుందని వారికి తెలియజేశాను. అయితే గంగాధర్ వెంటనే వారి అమ్మానాన్న పేరు మీద 20 వేలు విరాళం ప్రకటించాడు. ఎంతో ఆనందం వేసింది. సుమారు 350 పేజీలు మ్యాప్‌లితోలో ప్రింట్ చేయాలంటే సామాన్య విషయం కాదు. ఆ రాత్రి మున్సిపల్ గెస్ట్‌హౌస్‌లో జరిగిన మీటింగ్‌లో డా॥ఆవంత్స సోమసుందర్ గారు 'జ్ఞానపీఠ అవార్డు కత్తి పద్మారావు గారికి ఇవ్వడానికి నేను 62 పేజీల నివేదికను సమర్పించాను' అని పిఠాపురం సభలో చేసిన ప్రకటనను అందరూ హర్షించారు. సాహితీ కవితా రంగాలను కూడా దళిత ఉద్యమంతో పాటు ముందుకు తీసుకెళ్ళాలని రాజమండ్రిలో కార్యక్రమాలను ముమ్మరం చేయాలని ఆనాటి సమావేశంలో నిర్ణయించడం జరిగింది.

కత్తి పద్మారావు
5-12-2005

# ఈ గ్రంథ రచనకు ఉపకరించిన గ్రంథాలు

## BIBLIOGRAPHY


1. Ajit Muricken, Editor
   VIKALP Alternatives Volume:XI/No.4-2003,
   Vikas Adhyayan Kendra,
   D-1, Shivdham, 62, Link Road,
   Malad(W), Mumbai 400 064.
   Maharashtra, INDIA.

2. Bertrand Russell,
   Socraties,History of Western Philosophy
   and its Connection with Political and Social Circumstances
   from the Earliest Times to the Present Day,
   Reprinted in 1991 by Routledge,
   11 New Fetter Lane, London EC4P 4EE.

3. Dhananjay Keer,
   Dr. Ambedkar Life And Mission,
   Published By R.G.Bhatkal, For Popular Prakashan Pvt.Ltd.,
   35-C, Madan Mohan Malaviya Marg, Tardeo, Bombay-400 034.

4 George H.Sabine, Thomas L. Thorson,
   A History of Political Theory (4th Edition),
   Dryden Press, Hinsdale, Illinois (US).

5. Dr. D.R. Jatava
   Social Philosophy of B.R. Ambedkar,
   Published by Prem Rawat for Rawat Publications,
   3-Na-20, Jawahar Nagar, Jaipur 302 004 India.
   Phone: +91 141 651022 Fax: +91 141 651748.

6. Dr. D. R. Jatava
   The Buddha And Karl Marx (1968),
   Phoenix Publishing House,
   Jagdishpura, Lohamandi, Agra-2, U.P.(India).

7. Edited by Gerald James Larson & Ram Shankar Bhattacharya,
Encyclopedia of Indian Philosophies Volume IV,
Samkhya - A Dualist Tradition in Indian Philosophy,
First Published 1987,
Motilal Banarsidass, Bungalow Road,
Jawahar Nagar, Delhi 110 007.

8. Dhananjay Keer,
Shahu Chhatrapati A Royal Revolutionary,
Popular Prakashan Private Limited,
35C Tardeo Road, Popular Press Building, Bombay 400 032.

9. Economic And Political Weekly-January 3-9,2004,
A Sameeksha Trust Publication,
Hitkari Houses, 284 Shahid Bhagatsingh Road,
Mumbai - 400 001.

10. G.C.Pande,
Studies in the Origins of Buddhism,
Published by Motilal Banarsidass,
41U.A. Bungalow Road,
Jawahar Nagar, Delhi 110 007.

11. G.S Lokhande,
Bhimrao Ramji Ambedkar - A Study in Social Democracy,
Published by S.K.Ghai, Managing Director,
Sterling Publishers Pvt.Ltd,
AB/9 Safdarjagn Enclave, New Delhi-110016.

12. Gail Omvedt,
The Dalit Movement in India,
'Region, Religion, Caste, Gender and Culture in Contemporary India'
Social Change & Political Discourse in India Edited by T.V.Sathyamurthy.
Vol-3 Page:381, Oxford University Press,
YMCA Library Building, Jai Singh Road, New Delhi 110 001.

13. Jadunath Sinha
Indian Psychology Volume I, Cognition,
Published by Narendra Prakash Jain, Mothilal Banarsidass,
41 U.A. Bungalow Road, Jawahar Nagar, Delhi 110 007.

14. Dr. M.L. Kasare,
Economic measures and state socialism,
Economic Philosophy of Dr. B.R. Ambedkar,
B.I.Publications Pvt Ltd,
54 Janpath, New Delhi-110 001.

15. Nicholas B. Driks,
Castes of Mind-Colonialism and the Making of Modern India,
Published by Permanent Black,
D-28 Oxford Apartments, 11, I.P. Extension, Delhi-110092.
By arrangement with Princeton University Press,
41 William Street, Princeton, New Jersey 08540, USA.

16. Narendra Jadhav,
Out caste A memoir,
Laying a foundation, Making of the Second Generation,
Viking Penguin Books India (P) Ltd., 11 Community Centre,
Panchsheel Park, New Delhi 110 017, India.

17. R. Palme Dutt,
India To-Day,
Published by Mani Sanyal,
Manisha Granthalaya (P) Ltd,
54A, Hari Ghosh Street,
Calcutta-700 006.

18. Romila Thapar
Ancient Indian Social History Some Interpretations
Published by Sujit Mukherjee,
Orient Longman Ltd,
3/5, Asaf Ali Road, New Delhi-110 002

19. S.R.Bakshi,
Indian Freedom Fighters Series-28,
B. R. Ambedkar Statesman and Constitutionalist,
Anmol Publications,
4378/4B, Ansari Road,
Daryaganj, New Delhi-110002.

20. Shiv Khera,
You Can Win (Winners Don't do Different Th'ngs They Do Th'ngs Differently),
Published by Rajiv Beri for Macmillan India Ltd.,
2/10 Ansari Road, Daryagani, New Delhi 110 002.

21. Edited by S.S. Shashi (Dr.),
Ambedkar And Social Justice-Volume-1,
Emancipation As Justice, Babasaheb Ambedkar's Legacy and Vision,
Deluxe Edition: March 1992 (Chaitra 1914),
Published by the Director, Publications Division,
Ministry of Information and Broadcasting,
Government of India, Patiala House,
New Delhi-110001.

22. Sharad Patil,
Dasa-Sudra Slavery.

23. Trevor Ling,
The Buddha, Buddhist Civilization in India and Ceylon,
Maurice Temple Smith Ltd,
37 Great Russell Street, London WCI,
Lowe & Brydone (Printers) Ltd, Haverhill, Suffolk.

24. Edited by T.G.Vaidynathan and Jeffery J.Kripal,
Vishnu On Freud's Desk,
A Reader in Psychoanalysis & Hinduism,
Oxford University Press,
YMCA Library Building,
Jai Singh Road, New Delhi 110 001.

25. Valerian Rodrigues, Editor,
The Essential Writings of B.R.Ambedkar,
Published by Manzar Khan, Oxford University Press,
YMCA Library Building, Jai Singh Road, New Delhi-110001.

26. Will Durant,
A Story of Civilization - The Life of Greece,
Published by Simon and Schuster, Inc,
1230 Sixth Avenue, New York.

27. W.N.Kuber,
Ambedkar A Critical Study,
First Revised Edition: March 1991,
Published by P.P.C. Joshi,
People's Publishing House (P)Ltd.,
Rani Jhansi Road, New Delhi-110055.

28. Translated by Yuri Sdobnikov,
Karl Marx - A Biography,
Second revised edition 1977,
This is a translation of the second Russian Edition, Mos cow 1973, prepared by the Institute of Marxism-Leninism of the C.P.S.U.Central Committee.

29. అన్నపరెడ్డి వెంకటేశ్వర రెడ్డి,
బుద్ధుని దీర్ఘసంభాషణలు (దీఘనికాయ),
మిసిమి ప్రచురణలు, కళాజ్యోతి ప్రాసెస్ లిమిటెడ్, హైద్రాబాద్-20.

30. ఆనంద్, అనువాదం ఎండ్లూరి
బౌద్ధధర్మ సారము - ఆచరణ,
ప్రచురణ: సంమృద్ భారత్ పబ్లికేషన్, ముంబాయి
తరపున డా॥అంబేద్కర్ పబ్లికేషన్స్ సొసైటీ, హైదరాబాదు (స్థాపితం: 1960)
కాపీలు దొరుకుచోటు
డా॥ఇ.వి.చిన్నయ్య
2/206, సూర్య సరోజ్ అపార్ట్మెంట్స్,
హుడా కాంప్లెక్స్, సరూర్‌నగర్,
హైదరాబాద్ - 500 035.

31. ఎ. గాంధీ,
ఐదు సుప్రసిద్ధ ప్లేటో రచనలు, సోక్రటీసు ఆత్మరక్షణ, క్రిటో, ఫెడో, అయోన్, మెనో
G14, Pragathi Enclave, Bhagyanagar Colony,
Kukkatpally, Hyderabad-500072.

32. గుజరాత్ గాయం, నిరసన కవిత్వం
(Voice Against Fascism),
For Copies: Shariff, 40-9-79/A,
Sai Nagar, Vijayawada - 520008

33. సంపాదకులు ప్రొఫెసర్ డా॥కొత్త సచ్చిదానందమూర్తి,
సంగ్రాహకులు: శ్రీ మేడేపల్లి వరాహనరసింహస్వామి.
చైనీయ దర్శనం, విజ్ఞాన సర్వస్వము,
దర్శనములు - మతములు సంపుటం 7,

ప్రతులకు: తెలుగు భాషా సమితి
27, విశ్వవిద్యాలయ భవనములు, మద్రాసు-5

34. త్రిపురనేని గోపీచంద్,
తత్వవేత్తలు సిద్ధాంతాలు - జీవిత విశేషాలు,
ప్రజాస్వామిక తత్వవేత్త 'జాన్ డ్యూయీ',
పల్లవి పబ్లికేషన్స్, విజయవాడ- 520 002.

35. అనువాదం సరిపెల్ల విశ్వనాథ శాస్త్రీ,
తత్వ నిర్వచనం, ప్రాక్పశ్చిమ తత్వశాస్త్ర చరిత్ర,
ప్రథమ సంపుటము, ప్రావ్విభాగం,
ఆంధ్రసారస్వత పరిషత్తు, తిలక్‌రోడ్,
హైద్రాబాద్.

36. సంపాదకత్వం డా॥కె.లక్ష్మీనారాయణ (లోకమిత్ర),
వీరబ్రహ్మం దళితతత్త్వం, పోతులూరి వీరబ్రహ్మం, దళిత కవిత్వం-1,
శ్రీమతి కె. రమాదేవి, 19-437/ఎ-47-3/1, వినాయక్‌నగర్, పాతూరు, అనంతపురం జిల్లా.

37. రచన పి.ఆర్. వెంకటస్వామి, అనువాదం డా॥యెండ్లూరి,
అఖిల భారత దళిత జాతుల మహాసభ, మా విముక్తి పోరాటం,
(Our Struggle for Emancipation)
ప్రచురణ: డా॥అంబేడ్కర్ పబ్లికేషన్స్ సొసైటీ,
హైద్రాబాదు.

38. డా॥బాబాసాహెబ్ అంబేడ్కర్ రచనలు - ప్రసంగాలు, సంపుటం 1,
పేజి XII+XIV+618,
పబ్లిషర్: గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్.
కాపీలు దొరుకు అడ్రసు:
తెలుగు యూనివర్సిటీ,
లలిత కళా క్షేత్రం, పబ్లిక్ గార్డెన్స్,
హైద్రాబాద్ - 500 004.

39. హిందూ మతంలో చిక్కుముడులు. త్రిమూర్తి చిక్కుముడి, అనుబంధం:3,
డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు - ప్రసంగాలు, సంపుటం 4,
పబ్లిషర్: గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్.
కాపీలు దొరుకు అడ్రసు:
తెలుగు యూనివర్సిటీ,
లలిత కళా క్షేత్రం, పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్-500 004.

40. శూద్రులెవరు?
ప్రస్తావన, బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు - ప్రసంగాలు, సంపుటం 7,
పబ్లిష: గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్.
కాపీలు దొరుకు అడ్రసు:
తెలుగు యూనివర్సిటీ,
లలిత కళా క్షేత్రం, పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్-500 004.

41. డా॥బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు - ప్రసంగాలు, సంపుటం 8,
పాకిస్తాన్ లేదా భారతదేశ విభజన,
పేజి XII+XIV+618,
పబ్లిషర్: గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్.
కాపీలు దొరుకు అడ్రసు:
తెలుగు యూనివర్సిటీ,
లలిత కళా క్షేత్రం, పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్-500 004.

42. డా॥బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు - ప్రసంగాలు, సంపుటం 11,
బుద్ధుడు మరియు అతని ధమ్మం
పేజి XII+XIV+618,
పబ్లిషర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్.
కాపీలు దొరుకు అడ్రసు:
తెలుగు యూనివర్సిటీ,
లలిత కళా క్షేత్రం, పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ - 500 004.

43. జోతీరావ్ పూలే (1829-90), రోజలిండ్ ఓ హాన్‌లన్,
అనువాదం డా॥మానేపల్లి సత్యనారాయణ,
బ్రాహ్మణాధికారం - పూలే విశ్లేషణ,
ఆంగ్లమూలం: Caste, Conflict and Ideology: Mahatma Jotirao Phule and Low Caste Protest in Nineteenth Century Western India,
Rosalind O Hanlon,
Cambridge University Press, 1985
ప్రతులకు: హైద్రాబాద్ బుక్ ట్రస్ట్, 1-1-16/10సి జవహర్ నగర్,
హైద్రాబాద్ - 500 020.

44. డాక్టర్ బి.యస్.యల్.హనుమంతరావు,
ఆంధ్రుల చరిత్ర
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజ్ఞాన్ భవన్,
4-1-435 బ్యాంక్ స్ట్రీట్, హైద్రాబాద్ - 500 001

45. వ్యాఖ్య స్వామి చిన్మయానంద,
శ్రీ మద్భగవద్గీత - ప్రథమాధ్యాయము, పేజి: 20
Available at: Central Chinmaya Mission Trust,
Telugu Publications, Vedula Bazzar,
Proddatur-516 360, Cuddapah Dist., A.P.

46. మిసిమి మాసపత్రిక
Published by Bapanna Alapati At Kala Jyothi Process Pvt.Ltd.,
1-1-60/5, R.T.C X Roads, Musheerabad, Hyderabad-20.

47. ప్రచురణ: లౌకిక ప్రజాస్వామిక సాహిత్య సాంస్కృతిక వేదిక

# కత్తి పద్మారావు గారి జీవిత విశేషాలు

| | | |
|---|---|---|
| పుట్టినతేది, స్థలం | : | జులై 27,1953, గుంటూరు జిల్లా బాపట్ల మండలం ఈతేరు గ్రామం. |
| తల్లిదండ్రులు | : | కత్తి సుబ్బారావు, మాణిక్యమ్మ గార్ల ప్రథమ పుత్రుడు, తల్లిదండ్రులు ఇరువురు వ్యవసాయ కూలీలు. వాళ్ళు ఇండియన్ లీఫ్ టోబాకో (ఐ.యల్.టి.డి) కంపెనీ, చీరాలలో కార్మికులుగా కూడా పనిచేశారు. |
| ప్రాథమిక విద్య | : | 1958-1969 మున్సిపల్ ప్రాథమిక స్కూలు, శాంతినగర్, చీరాల మిషన్ స్కూలు, ఈతేరు. |
| హైస్కూలు విద్య | : | 1963-1969 శ్రీ దుగ్గిరాల గోపాలక్రిష్ణయ్య మున్సిపల్ హైస్కూల్, పేరాల. |
| సంస్కృత విద్య | : | 1969-1971 శ్రీ భావన్నారాయణస్వామి సంస్కృత కళాశాల, పొన్నూరు, శ్రీ మాతృశ్రీ ఓరియంటల్ కళాశాల, జిల్లెళ్ళమూడి, 1973 శ్రీ మూర్తిరాజు సంస్కృత కళాశాల, చినసెంద్రకొలను (పశ్చిమగోదావరి జిల్లా), 1975 శ్రీ భావన్నారాయణస్వామి సంస్కృత కళాశాల, పొన్నూరు. |
| పెళ్ళి | : | 1976 స్వర్ణకుమారితో చార్వాక ఆశ్రమంలో (నిడమర్రు) కొండవీటి వేంకటకవి గారి అధ్వర్యంలో, రామకృష్ణ గారి అధ్యక్షతన కులాంతర వివాహము. |
| ఉద్యోగాలు | : | ఆంధ్రోపన్యాసకులు, పి.బి.ఎన్ కళాశాల, నిడుబ్రోలు 1975-76.<br><br>సంస్కృత, ఆంధ్ర ఉపన్యాసకులు, శ్రీ భావన్నారాయణ స్వామి సంస్కృత కళాశాల, పొన్నూరు, 1976-83. అదే కాలేజిలో వైస్‌ప్రిన్సిపాల్ 1983-89. |

| | | |
|---|---|---|
| ఉద్యమాలు | : | ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘం నిర్మాణం, 1976. 1976 నుండి 1978 వరకు ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘం ఉపాధ్యక్షులు. 1978 నుండి 1985 వరకు అదే సంఘం ప్రధాన కార్యదర్శి. 1985 ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ నిర్మాణం. అప్పటి నుండి మహాసభ ప్రధాన కార్యదర్శి. 1988 పూర్ పీపుల్స్ పార్టీ నిర్మాణం. 1988 ఆలిండియా దళిత్ రిసెర్చ్ వింగ్ నిర్మాణం. అప్పటి నుండి సంస్థాపక అధ్యక్షులు. 1989 వైస్‌ప్రిన్సిపాల్ ఉద్యోగానికి రాజీనామ చేసి పొన్నూరు అసెంబ్లీ ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా పోటీచేశారు. 1994 బాపట్ల అసెంబ్లీ ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి రాష్ట్రంలో పార్టీ అభ్యర్థులందరికన్నా అత్యధిక ఓట్లు తెచ్చుకున్నారు. 1996 బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించబడ్డారు. |
| పత్రికా సంపాదకత్వం | : | 1980లో 'హేతువాదం' పత్రిక గౌరవ సంపాదకత్వం. 1988 'దళిత శక్తి' సంపాదకత్వం. 1989 నుండి 'దళిత రాజ్యం' సంపాదకులు. |
| లోకాయత ప్రచురణలు | : | 1979లో చార్వాకుడితో కలిసి 'లోకాయత ప్రచురణలు' స్థాపించి ఇప్పటికి 60 పుస్తకాలు తెచ్చారు. 40 పుస్తకాలు రీప్రింట్ చేశారు. |
| గృహ గ్రంథాలయ స్థాపన | : | అంబేడ్కర్ పేర 1976లో ప్రారంభించిన గ్రంథాలయంలో ఇప్పటికి 15వేల పుస్తకాలను కొని బాబాసాహెబ్ అభిమానులకు, రిసెర్చిస్కాలర్లకు అందుబాటులో వుంచారు. |
| కులాంతర వివాహాలు | : | తమ్ముడు చార్వాకుడికి ఉమతో (1986), చిన్నతమ్ముడు జాబాలికి రాధతో (1994) కులాంతర వివాహాలు. |

| | | |
|---|---|---|
| కులాంతర వివాహవేదిక | : | ఈ మూడు దశాబ్దాలలో వందలాది కులాంతర వివాహాలు నిర్వహించారు. కారంచేడు, చుండూరులో ఒకొక్క వేదిక మీద 69 సాముహిక వివాహాలు నిర్వహించారు. |
| లుంబినీవనం స్థాపన | : | 1987 పొన్నూరు అంబేద్కర్ కాలనీలో లుంబినీవనం స్థాపన. అక్కడ నుండే అధ్యయన తరగతుల, దళిత సాంస్కృతిక ఉద్యమ నిర్వహణ. |
| ముఖ్యమైన పోరాటాలు | : | 1985 కారంచేడు (ప్రకాశం జిల్లా) ఉద్యమం, 1986 కొత్తకోట (విశాఖపట్టణం) పోరాటం, 1987 నీరుకొండ (గుంటూరు) పోరాటం, 1988 పిప్పర (పశ్చిమ గోదావరి) పోరాటం, 1989 బండ్లపల్లి (చిత్తూరు జిల్లా) ఉద్యమం, 1991 చుండూరు (గుంటూరు) పోరాటం. |
| అరెస్టులు | : | 1985 కారంచేడు ఉద్యమానికి నాయకత్వం వహించినందుకు నాసాచట్టం క్రింద అరెస్టుచేయబడి విశాఖపట్టణం సెంట్రల్ జైల్లో ఉన్నారు. 1989లో తొమ్మిదిసార్లు రాజమండ్రి సెంట్రల్ జైల్లో బంధింపబడ్డారు. 1991లో నెల్లూరు జైల్లో ఉన్నారు. |
| ఆంధ్రప్రదేశ్ దళిత మహిళా సంఘం | : | ఆంధ్రప్రదేశ్ దళిత మహిళా సంఘాన్ని రూపొందించి రెండున్నర లక్షల మహిళలను సభ్యులుగా చేర్పించి, 'చలో గుంటూరు', 'చలో విజయవాడ', 'చలో ఏలూరు', 'చలో ఒంగోలు' నిర్వహించి, 2003 మార్చి 8న రాజధాని ఎన్.టి.ఆర్.గ్రౌండ్స్‌లో నిర్వహించిన 'చలో హైద్రాబాద్' మహాసభలో 50 వేల మంది మహిళల సమక్షంలో 'మనుస్మృతి'ని తగలబెట్టారు. |
| మేథో పోరాటంలో గెలుపు | : | 1984. పెదపులివర్రులో శంకరాచార్యపీఠం పెట్టిన పోటీలో పాల్గొని శంకరాచార్యుల సిద్ధాంతం అశాస్త్రీయమైందని నిరూపించి 10వేలు బహుమతిగా గెలుచుకున్నారు. |

| | | |
|---|---|---|
| విశ్వవిద్యాలయాల్లో ప్రత్యేక ఉపన్యాసాలు: | | ఆంధ్ర, నాగార్జున, వేంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయాలు నిర్వహించిన అనేక సెమినార్లలో పాల్గొని ప్రత్యేక ఉపన్యాసాలు ఇచ్చారు. |
| క్యాసెట్ సెంటర్ స్థాపన | : | 1982లో గాలి రామచంద్రయ్య, యం. వెంకటరెడ్డి గార్ల ఆధ్వర్యంలో 'వందనా క్యాసెట్ సెంటర్' ను నల్లగొండ జిల్లా సూర్యాపేటలో స్థాపించి వేలాది క్యాసెట్లను ప్రజల్లోకి తీసుకెళ్ళడం జరిగింది. 1986లో తెనాలి హేతుశ్రీ గారి ఆధ్వర్యంలో 'దళిత ఉద్యమ క్యాసెట్ సెంటర్'ను నిర్వహించడం జరిగింది. |
| చార్వాక మొబైల్ బుక్‌స్టాల్ | : | ఆంధ్రదేశంలో జరిగిన వేలాది సభల్లో మొబైల్ పుస్తకాల షాపులను పెట్టి లక్షలాది పుస్తకాలను ప్రజలకు అందించడం జరిగింది. |
| గృహగ్రంథాలయం | : | వేము మాధవ్ సహకారంతో దళిత ఉద్యోగుల ఇండ్లలో 1999 నుండి స్థాపిస్తున్న గృహ గ్రంథాలయాల సంఖ్య పెరుగుతోంది. |
| అంబేద్కర్ శిల్పశాల | : | 1997లో రత్నశిల్పి వుడయూర్ సహకారంతో 'అంబేద్కర్ శిల్పశాల'ను నిర్మించి వందలాది అంబేద్కర్, మహాత్మాపూలే విగ్రహాలను ప్రతిష్ఠాపించారు. |
| అంబేద్కర్ విగ్రహావిష్కరణలు | : | అటు పలాస (శ్రీకాకుళం) నుండి కుప్పం (చిత్తూరు) వరకు, ఇటు మెదక్ నుండి గుంతకల్లు వరకు వేలాది అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించారు. |
| ప్రపంచ మహాసభలు | : | 1998 మలేషియా రాజధాని కౌలాలంపూర్‌లో జరిగిన మొదటి ప్రపంచ దళిత మహాసభలో పాల్గొన్నారు. ఆ సమావేశంలో కారంచేడు సంఘటనపైన, బాబాసాహెబ్ డా॥బి.ఆర్.అంబేద్కర్ పైన సైద్ధాంతిక వ్యాసాలను సమర్పించారు. అంతేగాక కారంచేడు కేసుపట్ల రాష్ట్రకేంద్ర ప్రభుత్వాల నిరాశక్తతను, హైకోర్టు జడ్జిమెంటును ఖండించి తీర్మానాన్ని మహాసభ ఆమోదించేట్లు చేశారు. 1999 లండన్ పార్లమెంట్ |

హౌస్ ఆఫ్ కామన్స్‌లో 'ఫెడరేషన్ ఆఫ్ అంబేడ్కరైట్ అండ్ బుద్ధిస్ట్ ఆర్గనైజేషన్స్ (యునైటెడ్ కింగ్‌డమ్)' వారు నిర్వహించిన బాబాసాహెబ్ డా॥బి.ఆర్.అంబేడ్కర్ జన్మదిన పండుగలో పాల్గొని ఒక పేపరును సమర్పించారు. 2002 దక్షిణాఫ్రికా దర్బన్‌లో జరిగిన ప్రపంచ మానవ హక్కుల సమావేశాలలో పాల్గొని భారతదేశంలో దళితులు అనుభవిస్తున్న దోపిడి, కష్టాలపై పూర్తి వివరాలతో నిండిన డాక్యుమెంట్లను సమర్పించారు.

అవార్డులు : 1992లో అంబేడ్కర్ అవార్డు (హైద్రాబాద్).

2003లో సి.నా.రె సాహితీ పురస్కారం (శ్రీ నారాయణరెడ్డి కళాపీఠం).

2005లో విశాల సాహితీ పురస్కారం, వట్టికొండ విశాలాక్షి కల్చరర్ ట్రస్ట్, గుంటూరు.

2005లో ఆవంత్స సోమసుందర్ సాహితీ ట్రస్ట్ పురస్కారం, పిఠాపురం.

సన్మానాలు : ఆంధ్రదేశంలో అనేక ప్రాంతాల్లో వందలాది సన్మానాలు జరిగాయి.

# లోకాయత ప్రచురణలు

## కత్తి పద్మారావు గ్రంథాలు

1. జనగీతం (1979)
2. హేతువాద సత్యాలు (1980)
3. కులం పునాదులు (1981)
4. సాంఘిక విప్లవ రచయితలు (1983)
5. కుల సంఘర్షణలు (1983)
6. Women and Caste in India (1983)
7. జైలుగంటలు (1986)
8. దేశంద్దైరి (1987)
9. విముక్తి గీతం (1987)
10. సాంఘిక విప్లవమూర్తి డా॥ బి.ఆర్.అంబేద్కర్ (1990)
11. రిజర్వేషన్లు-హిందూమతోన్మాదం (1991)
12. Social and Philosophical Movements In India (1991)
13. Dalit Women (1991)
14. దళితుల చరిత్ర (మొదటి భాగం) (1991)
15. చార్వాక దర్శనం (1991)
16. రక్తక్షేత్రం (1992)
17. భారతీయ సంస్కృతిలో స్త్రీ (1992)
18. కులం - ప్రత్యామ్నాయ సంస్కృతి (1992)
19. దళిత సాహిత్యవాదం - జాషువ (1995)
20. Dr.B.R.Ambedkar-The Visionary (1995)
21. Caste and Alternative Culture (1995)
22. ప్రత్యామ్నాయ సంస్కృతిలో పెరియార్‌మేళా (1996)
23. జాషువా సామాజికతత్త్వం (1996)
24. నల్లకలువ (1996)
25. దళితుల చరిత్ర (రెండవ భాగం) (1996)
26. బి.సిల సామాజిక చరిత్ర-సాహిత్యం (1998)

28. Dalit Women (1998)
29. బౌద్ధ దర్శనం (1999)
30. దళితుల చరిత్ర (1999)
31. Journey Towards Dalit Dignity (1999)
32. అంబేడ్కర్ - గాంధీ (2001)
33. దళితుల చరిత్ర - 4 (2001)
34. అంబేడ్కర్ - మార్క్స్ - పూలే (2001)
35. ముళ్ల కిరీటం (2002)
36. అంబేడ్కర్ - బుద్ధుడు (2002)
37. పితృస్వామ్య వ్యవస్థలో స్త్రీ (2002)
38. భూమి భాష (2004)
39. ఆంధ్రుల సామాజిక ఆర్థిక పరిణామాలు (2006)

## ముద్రణలో వున్నవి

బ్రాహ్మణవాదం మూలాలు (500 పేజీలు)
తెలుగు భాష
సాంఖ్య దర్శనం
దళితుల చరిత్ర - 5
History of Dalits
Buddhist Philosophy

500 044.



అంబేడ్కర్ తత్వ శాస్త్రం

కత్తి పద్మారావు

'అంబేడ్కర్ తత్వశాస్త్రం' అనే ఈ గ్రంథం ఒక తపస్సు నుండి వచ్చిన గ్రంథం. రచయిత దళిత బహుజనుల వైతాళికుడు, సామాజిక భాషా శాస్త్రవేత్త, మేధావి, తత్వవేత్త, కవి, బోధకుడు అవ్వడం వలనే ఇంతటి శక్తివంతమైన గ్రంథాన్ని రాయగలిగారు.

ప్రపంచాన్ని మార్చిన సోక్రటీస్, ప్లేటో, బుద్ధుని తత్వశాస్త్రాలతో అంబేడ్కర్ తత్వశాస్త్రం తులనాత్మక పరిశీలన ఇందులో చేయబడింది. ఈ గ్రంథంలో సమకాలీన జీవన దర్శనం, తత్వబోధ, వ్యక్తిత్వ నిర్మాణం, సామాజిక తాత్విక విప్లవ సమన్వయం పాఠకుడిని ప్రపంచ వ్యక్తిత్వానికి పెంచి మహోన్నతుడిగా తీర్చిదిద్దుతుంది. రచయిత ఈ గ్రంథరచన కోసం చేసిన శ్రమ, పరిశోధన, రచనా శిల్పం ఉజ్వలమైనవి. ఒక తాత్వికుడు ఇతర తత్వవేత్తల గురించి రాయగలడని పద్మారావు ఈ రచనలో నిరూపించారు.

కత్తి పద్మారావుది ఇది నలభైవ గ్రంథం. కవిత్వం, సామాజికశాస్త్రం, చరిత్ర, తత్వశాస్త్రం, సాహిత్య విమర్శ ఆయన వ్రాస్తూ వచ్చారు. వాటన్నింటి సారం ఇందులో ద్విగుణీకృతమైంది. ముఖ్యంగా సామాజిక విప్లవోద్యమంలో మూడు దశాబ్దాలుగా ఒక సజీవశక్తిగా ఆయన పనిచేస్తున్నారు. ప్రపంచ దళిత మహాసభలకు మలేషియాలో కౌలాలంపూర్ (1998), హౌస్ ఆఫ్ కామన్స్‌లో అంబేడ్కర్ శతజయంతి ఉత్సవాలకు లండన్ (1999), మానవహక్కుల పోరాట సభలకు దక్షిణాఫ్రికాలోని డర్బన్ (2001) లలో పయనించి, సభలలో పాల్గొని, ఎన్నో విలువైన గ్రంథాలను సేకరించారు. భారతదేశంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఆ అనుభవసారం ఈ గ్రంథంలో వుంది.

పద్మారావు ఎన్నో పోరాటాలు నిర్వహించారు. సామాజిక పరిణామం కోసం తాత్విక విప్లవం చేసే ప్రతి కార్యకర్తకి, మేథోసంపన్నతను పెంచుకొనే ప్రతి చదువరికి వ్యక్తిత్వాన్ని సజీవంగా తీర్చిదిద్దుకోవడానికి ఈ గ్రంథం ఒక సాధనంగా ఉపకరిస్తుంది. ఈ శతాబ్దంలో వచ్చిన గ్రంథాల్లో ఉన్నతమైన వాటి పంక్తిలో 'అంబేడ్కర్ తత్వశాస్త్రం' నిలుస్తుందని ప్రామాణికంగా చెప్పవచ్చు.

– ప్రచురణకర్తలు